శ్రీ గురు చరితము

★ విషయసూచిక ★

			పేజీ నెం.
ఒకటవ	అధ్యాయము నామ	ధారకునకు స్వాములవారి దర్శనము.	1
2 వ	,,	గురుభక్తి ప్రభావము.	5
3 వ	,,	భక్త అంబరీషుని రక్షణ	20
4 వ	,,	అనసూయాదేవి పాతివ్రత్య ప్రభావము	26
5 వ	,,	శ్రీపాద వల్లభుల గోకర్ణక్షేత్ర ప్రవేశము	34
6 వ	,,	గోకర్ణక్షేత్ర చరితము	40
7 వ	,,	గోకర్ణక్షేత్ర మహాత్మ్యము	52
8 వ	,,	శ్రీపాదులవారు మందమతి బాలుని విద్యావంతుని గావించుట	65
9 వ	,,	శ్రీపాదులవారు భక్తుడగు చాకలివానిని అనుగ్రహించుట	74
10 వ	,,	స్వామివారు చనిపోయిన బ్రాహ్మణుని బ్రతికించుట	80
11 వ	,,	శ్రీపాదులవారు నరహరి రూపమున మరల అవతారమెత్తుట	85
12 వ	,,	నరహరి స్వామివారు తల్లికి జ్ఞాన బోధ చేయుట.	93

Scanned by CamScanner

			పేజి నెం.
25,26,27	,,	ఈ మూడు అధ్యాయములందు స్వామి వారు పంచమజాతివానిచే వేదముల చెప్పి గర్వితులైన బ్రాహ్మణుల గర్వమణుచుట.	199 205 212
28 వ	,,	భస్మమునుచల్లి స్వామివారుజాతిహీనునకు జ్ఞాన మొసంగుట.	217
29 వ	,,	స్వామివారు త్రివిక్రమభారతికి భస్మ మహిమను చెప్పుట	230
30,31,32	,,	ఈమూడు అధ్యాయముల పారాయణ కలిపి చేసిన స్వామివారు చెప్పిన పతివ్రతా ధర్మములు తెలియును.	245 256 265
33 వ	,,	వేశ్య తన పాతివ్రత్య ప్రభావముచే ముక్తినొందుట, రుద్రాక్షధారణ మహాత్మ్యము	278
34 వ	,,	రుద్రాభిషేక మహాత్మ్యము	287
35 వ	,,	స్వామివారు పతివ్రతకు సోమవార వ్రత మహాత్మ్యము చెప్పుట	297
36 వ	,,	పరాన్నభోజనం స్వసూకరోచ్ఛిష్టంతో సమానమని నిరూపించుట	321
37 వ	,,	స్వామివారు ఇంట్లోనాచరించదగిన విధులు చెప్పుట.	337
38 వ	,,	బీద బ్రాహ్మణుని కరుణించుట	346
39 వ	,,	స్వామివారు 60 ఏండ్ల గొడ్రాలికి	

Scanned by CamScanner

			పేజి నెం.
		మొసగుట ఈ అధ్యాయ పారాయణచే సంతానం లేనివారికి సంతానప్రాప్తి కల్గుట	355
40 వ	,,	స్వామివారు ఎండినచెట్టుకు నీరుపోయించి కుష్ఠురోగ నివృత్తి గావించుట.	367
41 వ	,,	సాయందేవుడు స్వామివారి శిష్యుడగుట	383
42 వ	,,	సాయందేవునితో స్వామివారు అవధూత బ్రహ్మచారి కాశీయాత్ర విధానం తెల్పుట	403
43 వ	,,	అనంత వ్రత మహత్మ్యము వివరించుట.	427
44 వ	,,	సాలెభక్తుని శ్రీశైలదర్శనము చేయించుట	442
45 వ	,,	స్వామివారు నందిబ్రాహ్మణునికి కుష్ఠురోగ నివృత్తిగావించి, అతనికి కవిని చేయుట.	453
46 వ	,,	నరహరియను కవికి దర్శన మిచ్చుట.	465
47 వ	,,	దీపావళి పండుగను స్వామివారు ఏడు గ్రామములకు ఏతెంచుట.	471
48 వ	,,	గురుసేవా తత్పరతను నిరూపించుట.	478
49 వ	,,	స్వామివారు తన పూర్వాశ్రమ భగిని రత్నాబాయిని కుష్ఠురోగ నివృత్తురాలం గావించుట.	486

Scanned by CamScanner

పేజి నెం.

మొసగుట ఈ అధ్యాయ పారాయణచే 355
సంతానం లేనివారికి సంతానప్రాప్తి కల్గుట

40 వ ,, స్వామివారు ఎండినచెట్టుకు నీరుపోయించి 367
కుష్టురోగ నివృత్తి గావించుట.

41 వ ,, సాయందేవుడు స్వామివారి శిష్యుడగుట 383

42 వ ,, సాయందేవునితో స్వామివారు అవధూత 403
బ్రహ్మచారి కాశీయాత్ర విధానం తెల్పుట

43 వ ,, అనంత వ్రత మహత్మ్యము వివరించుట. 427

44 వ ,, సాలెభక్తుని శ్రీశైలదర్శనము చేయించుట 442

45 వ ,, స్వామివారు నందిబ్రాహ్మణునికి కుష్ఠురోగ 453
నివృత్తిగావించి, అతనికి కవిని చేయుట.

46 వ ,, నరహరియను కవికి దర్శన మిచ్చుట. 465

47 వ ,, దీపావళి పండుగను స్వామివారు ఏడు 471
గ్రామములకు ఏతెంచుట.

48 వ ,, గురుసేవా తత్పరతను నిరూపించుట. 478

49 వ ,, స్వామివారు తన పూర్వాశ్రమ భగిని 486
రత్నాబాయిని కుష్ఠురోగ నివృత్తురాల
గావించుట.

Scanned by CamScanner

			పేజి నెం.
50 వ	„	సిద్ధనామధారక సంవాదము.	495
51 వ	„	స్వామివారు శ్రీశైలమునకేగి అచట పుష్పాసనము నధిష్టించి అంతర్ధాన మొందుట.	514
52 వ	„	గురుచరిత్ర పారాయణ విధానము	521

ప్రథమ దినము	1 నుండి 7 వరకు
2 వ దినము	8 నుండి 18
3 వ దినము	19 నుండి 29
4 వ దినము	30 నుండి 35
5 వ దినము	36 నుండి 38
6 వ దినము	39 నుండి 43
7 వ దినము	44 నుండి గ్రంథసమాప్తి పర్యంతము

సత్య దత్త వ్రత పూజా విధానము	524
సత్య దత్త వ్రత కథ మొదటి అధ్యాయము	530
„ „ 2వ „	533
„ „ 3వ „	534
„ „ 4వ „	537
„ „ 5వ „	540
శ్రీ దత్తాత్రేయ కవచమ్	544
శ్రీ దత్తస్తవ స్తోత్రం	547
దత్త భజనం	548

Scanned by CamScanner

శ్రీ గురుచరితము

మొదటి అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

ఓ గణపతి నీకు నమస్కారము. నీవు భక్తుల విఘ్నముల నివారించువాడవు. నీవు విశాలములైన చెవుల నెప్పుడునూ కదుల్చుచుందువు. అందుచే పుట్టిన గాలితో నిన్ను సమీపించి నీ పూజ చేయు భక్తుల విఘ్నములు దూరముగా పోగొట్టబడును జగములన్నియు నీ యుదరమున నున్నవి గాననే నిన్ను లంబోదరుడవని యందురు. దేవతలు గూడ కార్యారంభముల నిన్ను పూజింతురు. అట్టి నిన్ను ధ్యానించి ఈ గురుచరిత్రము నాంధ్రమున వ్రాయబూనితిని గాన నీ కార్యము నిర్విఘ్నముగ కొనసాగించుము.

ఓ సరస్వతి నీకు వందనము. శబ్దము నీ రూపము భక్తులకు నీవు జ్ఞాన మనుగ్రహింతువు. నీ సాహాయ్యములేనిది మానవుడొక శబ్దమైన నుచ్చరింప సమర్థుడుగాడు. నీవు ప్రతి వారి యందును పరా, పశ్యంతీ, మధ్యమా వైఖరి యను రూపములతో వెలుగొందుచున్నావు. నీ యనుగ్రహముండిననే నేను ఈ

Scanned by CamScanner

గురుచరిత్రమును వ్రాయగలను గాన, నాకు మంచి శబ్దము స్ఫురింపజేసి నాచే నీ గురుచరిత్రమును వ్రాయించుము.

త్రిమూర్తులకు నా నమస్కారము. త్రిమూర్త్యాత్మక దత్తాత్రేయ స్వరూపుడై, లోకమున కాదిగురువై భక్తుల ననుగ్రహించగలందులకు కలియుగమున నవతరించిన శ్రీపాద శ్రీవల్లభస్వామికి, శ్రీనృసింహ సరస్వతీ స్వామికి అభేదానుసంధానపూర్వకముగ నమస్కార మర్పించి గ్రంథము నారంభించెద.

సికింద్రాబాదు నుండి పూనాకు పోవు మార్గమున గుల్బర్గా జిల్లాలో గణగాపురము (గంధర్వనగరము) అను నొక గ్రామము కలదు. త్రిమూర్తి స్వరూపుడైన శ్రీనృసింహ సరస్వతి యను మహాత్ముడు క్రీస్తుశకము 15వ శతాబ్దమున నవతరించి ఆ క్షేత్రమున చాలాకాలము నివసించుటచే నా క్షేత్రము లోక ప్రఖ్యాతమై భక్త జనులకు కామధేనువై విరాజిల్లుచున్నది. భక్తితో స్మరించు వారికి భక్తుల రక్షించు శ్రీ నృసింహ సరస్వతి ప్రత్యక్షముగ నిప్పటికిని దర్శనమిచ్చి రక్షించును.

ఈ విషయమును నామధారకుడను నొక భక్తుడు విని స్వామి వారిని దర్శించని జన్మ మెందులకని భావించి సర్వమును త్యజించి తన గ్రామమును విడిచి గణగాపురము నుద్దేశించి ఒంటరిగా పోవుచు నిట్లు అనుకొనుచున్నాడు.

Scanned by CamScanner

దేవా! నీవు భక్తుల రక్షింతువని వింటిని. నన్నేందుల కనుగ్రహించవు. నా యందు దయ లేదా? "నీవు నా కేమి ఉపకారము చేసితివి. నిన్నేందులకు రక్షించవలె" నందువా? ఉపకారము నపేక్షించి ఉపకరించువాడు ఉదారుడుగ పరిగణింప బడునా? నీవు అహేతుక దయామయుడవు గావా? ధ్రువుని, ప్రహ్లాదుని, విభీషణుని ఎట్లు రక్షించితివో అట్లే నాకును దర్శనమిచ్చి



నన్ను రక్షింపుము. నీవు నా భక్తుడవు కావందువా? నేను నీ భక్తి చేయకున్నను మా పూర్వీకుడైన సాయం దేవుడు నీకు అనన్య భక్తుడు కాడా? అతను చేసిన భక్తికి నీవే మాకు ఋణపడియున్నావు. కాన నీవు నన్ను రక్షించి కాపాడుట ధర్మము. నాకు దర్శనమిమ్ము. లేనిచో నేను జీవింపజాలనని యిట్లు ప్రార్థించుచు గణగాపురమును గూర్చి పోవుచు భగవంతుడు దర్శన మివ్వలేదను చింతలో పరవశుడై పడిపోయెను. అప్పుడు స్వామివారు దర్శనమిచ్చి తన అభయహస్తము అతని శిరమున నుంచి అంతర్హితుడయ్యెను.

ఇది శ్రీ గురుచరిత్రమున మొదటి అధ్యాయము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ నామధారక భక్తాయ నిర్విణ్ణాయ వ్యదర్శయత్ ॥
తుష్టః స్తుత్యా స్వరూపం స శ్రీదత్తశ్శరణం మమ॥

తా॥ అరణ్యములో నామధారకునకు స్వామివారు దర్శన మిచ్చుట.

శ్రీ గురు చరితము

రెండవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

శ్రీ గురుభ్యోనమః శ్రీ గణేశాయనమః శ్రీ సరస్వత్యైనమః
శ్రీ గురుదత్తాత్రేయాయనమః శ్రీమహాలక్ష్మ్యైనమః

నామధారకుడను భక్తుడు భగవంతుని అనుగ్రహము నొంది లేచి గణగాపురమును గూర్చి పోవుచు శ్రమచేనొక చెట్టు క్రింద నిద్రించెను. నిద్రలో భస్మమును ధరించి జటాధారియై వ్యాఘ్రచర్మ ధరుడైన నొక సాధువును చూచెను. వెంటనే నిద్రనుండి మేల్కాంచి పోవుచుండగా స్వప్నములో చూడబడిన సత్పురుషుడు అతనికి దృష్టిగోచరుడయ్యెను. అప్పుడతనికి సాష్టాంగముగా నమస్కరించి మీ దర్శనముచే ధన్యుడ నైతిని. తమరెక్కడ నుండి వచ్చుచున్నారు? మీ నామమేమి?. సెలవిండని ప్రశ్నించ నా సాధు విటుల చెప్పదొడంగెను.

నా పేరు సిద్ధుడందురు. తీర్థయాత్రలు చేయుచు వచ్చుచున్నాను మా గురువులైన నరసింహ సరస్వతీస్వామి వారు

Scanned by CamScanner

భీమా అమరజా నదీ సంగమముల గాంధర్వ నగరమున నుందురు. వారు త్రిమూర్తి స్వరూపులు, భక్తులకు సమస్త సౌఖ్యములను, ఐశ్వర్యములను నిచ్చుటకు సమర్థులు. వారి భక్తులకు దైన్యము ఎప్పుడు నుండదు, అని చెప్పెను. ఆ మాటలు విని నామధారకుడు నేను కూడ స్వామివారి భక్తుడనే. నేనే కాక మా పూర్వీకులు గూడ స్వామివారి భక్తులై యున్నారు. అయినను నేనే మిక్కిలి దీనస్థితిలో నుండుటకు కారణమేమి? అని ప్రశ్నించ సిద్ధముని ఇట్లు చెప్పుచున్నాడు.

గురుమూర్తి భక్తవత్సలుడు. ఈ విషయమున సంశయము లేదు. నీకు దృఢమైన భక్తి వారియందు లేకపోవుటయే నీ దైన్యమునకు కారణమని తెలిసికొనుము నిజమయిన గురుభక్తి ఎవరికి గలదో వారికి దేవతలు గూడ నపకృతి చేయజాలరు. గురువు యొక్క కోపమునకు గురి అయిన వారిని దేవతలు గూడ రక్షింప సమర్థులు కారు అని సిద్ధముని యన నామధారకుడు సిద్ధమునితో స్వామీ! మీరు గురువు త్రిమూర్తి స్వరూపుడనియు, గురుభక్తుని జోలికి దేవతలు గూడ రాజాలరనియు చెప్పితిరి. ఈ విషయము స్పష్టముగ నాకు బోధపడునట్లు విశదీకరింపుడు అని ప్రార్థించ సిద్ధముని ఇట్లు చెప్పెను.

నామధారకుడా! వినుము. మంచి ప్రశ్న వేసితివి. సృష్ట్యాది యందు విష్ణుమూర్తి నాభికమలము నుండి బ్రహ్మ దేవుడు

Scanned by CamScanner

ఉద్భవించెను. అతని నాల్గు ముఖముల నుండి నాలుగు వేదము లుద్భవించెను. ద్వాపర యుగాంతమున విష్ణువు వేదవ్యాసుడయి జన్మించి ఆ వేదములలోని ధర్మములను పదునెనిమిది పురాణములుగ రచించెను. అందు బ్రహ్మవైవర్తమను పురాణమున చెప్పబడిన విషయమునునీకు చెప్పుచున్నాను. ఆ పురాణమందు బ్రహ్మదేవుడు కలిని గూర్చి, గురువుయొక్క మహాత్మ్యమును గూర్చి చెప్పెను. అదియే చెప్పుచున్నాను. వినుము. బ్రహ్మదేవుడు నారాయణుని ఆజ్ఞననుసరించి వేదములలో చెప్పబడిన విధమున జగత్తును సృజించి కాలమును, కృతయుగము, త్రేతాయుగము, ద్వాపరయుగము, కలియుగము అను నాలుగు యుగములుగా విభజించెను. అందు కృతయుగ దేవతను ప్రథమమున పిలిచి భూలోకమునకు వెళ్ళి నీవు నీ ధర్మమును ప్రకాశింప జేయుమనెను. జ్ఞాన వైరాగ్యములు కలిగి అసత్యమన్న నెంత మాత్రము నెరుగని, యజ్ఞోపవీతము, రుద్రాక్షలు ధరించి యున్న ఆ కృతయుగ దేవత బ్రహ్మకు నమస్కరించి ఇట్లనుచున్నది. స్వామీ, మీరు నన్ను భూలోకమునకు పొమ్మనుచున్నారు. భూలోకమున ప్రజలు సామాన్యముగ అసత్యపరులును, మూఢులుగను, నిందాప వాదములు చేయువారుగ నుందురు. అట్టి స్థలమునకు నేను ఎట్లు పోగలననెను. అప్పుడు బ్రహ్మ కృతయుగ దేవతతో త్రేతాయుగము వచ్చు పర్యంతమే నీవు భూలోకమున నుండుము. నీకేమియు కష్టము కలుగనీయనని చెప్పి పంపెను. కృతయుగము పూర్తికాగా త్రేతాయుగ దేవతను పిలిచి భూలోకమునకు పొమ్మనెను.

Scanned by CamScanner

యజ్ఞ సామగ్రుల హస్తములయందు ధరించి బ్రహ్మ ఆజ్ఞను శిరసావహించి భూలోకమునకు వచ్చెను. ఆ కాలమున ప్రజలు యజ్ఞముల నాచరించువారై ధర్మరతులయి యుండిరి త్రేతాయుగ కాలము పూర్తికాగా మిశ్రరూపమైన ద్వాపరయుగ దేవతను బ్రహ్మ ఆహ్వానించి భూలోకమునకు పంపెను. ఆ దేవత ఉగ్రతయు, శాంతియు, దయయు, పుణ్యపాపముల మిశ్రమమై యుండుట చేత ఆ కాలమున ప్రజలు కూడ మిశ్రమ స్వభావము కలవారుగనే యుండిరి. ద్వాపరయుగ కాలము పూర్తికాగానే బ్రహ్మ కలియుగ దేవత నాహ్వానించెను. అప్పుడు ఆ కలిదేవత వికారముతో నీచమైన పిశాచము వంటి కళావిహీనమయిన ముఖముతో అశుభమై అడుగడుగునకు తొట్రుపాటు పడుచు కలహ ద్వేషముల వెంట నిడుకొని కుడిచేత నాలుకను ఎడమచేత గుహ్యేంద్రియమును ధరించి, నవ్వుచు ఏడ్చుచు కోతివలే అనాకారమైన రూపముతో బ్రహ్మను సమీపించి ఏమి ఆజ్ఞ అని అనెను. అప్పుడు బ్రహ్మ ఆ కలి యొక్క రూపమును చూచి పకపక నవ్వి నీవు ఒక చేతితో నాలుకను వేరొక చేతితో లింగమును ధరించి వచ్చిన కారణమేమి? అనెను. ఆ మాట విని కలి ఇట్లనెను. నేను ఎంతటి వారినైనను, లింగముచేతను, జిహ్వచేతను జయించెదను. ఇది నా ప్రతిజ్ఞ. అందుకనియే నేను వాటిని పట్టుకొంటిని. నాకు ఎవరన్నను భయము లేదు అని అనెను. అప్పుడు బ్రహ్మ కలితో మంచిది, నీవు భూలోకమునకు వెళ్ళి కొంతకాలము నీ ప్రభావమును చూపుమని ఆజ్ఞాపించెను. దానికి కలి ఇట్లనెను స్వామీ! నన్నెందుకు

Scanned by CamScanner

భూలోకమునకు పంపెదరు. నేను ధర్మమును నశింపచేయువాడను. సిగ్గు అనునది నాకు లేదు నిద్రా కలహ శోకములు నా అనుచరులు. పరద్రవ్యాపహారులు పర స్త్రీ రతులు నా సోదరులు. దంభమాత్సర్యములు నా ప్రాణ స్నేహితులు. కొంగలవలె పైకి మాత్రమే యతుల వేషమును ధరించిన దాంభికులన్న నాకు పంచప్రాణములు, భూతద్రోహులు నాకాత్మీయులు. పుణ్య మాచరించువారు నాకు పరమ శత్రువులు, పవిత్రమయిన ఇట్టి భూలోకమునకు నన్నెందులకు పంపెదరు అని అనెను. అప్పుడు బ్రహ్మ ఇట్లు చెప్పెను.

ఇతర యుగముల యందు మానవునకు ఆయుష్యము మెండగుటచే వారు దీర్ఘకాలము తపమాచరించి సిద్ధి నొందుదురు కలియుగమున మానవులు స్వల్పాయుష్మంతులగుటచే స్వల్ప కాలముననే భగవద్భజన మాత్రముననే మానవులు కృతార్థులగుదురు. కాన నీవు నా యాజ్ఞ ప్రకారము భూలోకమునకు పొమ్ము. కాని బ్రహ్మజ్ఞానులు పుణ్యాత్ములు భక్తులు మొదలగు వారికి మాత్రము విఘ్నము చేయకుము, అని అనెను. ఆ మాట విని కలి ఇట్లనెను. స్వామీ: మీరు చెప్పిన వారు నాకు పరమ శత్రువులు, అట్టి చోటుకు నేనెట్లు పోగలను. వారి పేరు వినగనే నాకు భయమగుచున్నది. భూమండలమున భారతదేశము పుణ్యాత్ములచే నిండియున్నది, నేనక్కడికి పోయిన వారు నన్ను సంహరించెదరు, నా గతియేమి? అని అనెను. అప్పుడు బ్రహ్మ

Scanned by CamScanner

నవ్వుచు భయపడకుము. కాలము నీకు తోడగును. నీవు భూలోకమున నడుగిడినంత మాత్రముననే పుణ్యాత్ములకు గూడ పాపపు బుద్ధులు కలుగును. ధర్మ వాసన నశించును కాన వెడలుమనెను. ఆ మాట విని కలి యిట్లనెను. భూలోకమున తీర్థక్షేత్రముల యందు శివభక్తులు, ధ్యాననిష్ఠులు, ధార్మికులు నివసింతురు. వారు నాకు శత్రువులు. అట్టివారిని చూచినంత మాత్రముననే నాకు శరీరము కంపించును. నాసాగ్ర దృష్టి నిలిపి జపాదులచేయు వారిని చూచినంతనే నా ప్రాణము లెగసిపోవును దారాపుత్రాదుల యందు ఆసక్తి కలవారై మోహజాలమున చిక్కి యున్న వారు నాకు చాలా యిష్టులు వేదముల ద్వేషించువారు హరిహరుల భేదభావమున చూచువారు నాకు చాల ఆప్తులు, జితేంద్రియులు, రాగద్వేషరహితులునగు వారు నాకు పరమ శత్రువులు. అట్టి స్థలమునకు నే నెట్లు పోగలను? అప్పుడు బ్రహ్మ యిట్లనెను. నీ కోర్కె నెరవేరును. జన సామాన్యము నీకే వశులగుదురు. కాని కొందరు పుణ్యాత్ములు అనగా హరిహరుల నభేద దృష్టితో భజించువారును, నిజమయిన గురు భక్తులును, తల్లిదండ్రుల సేవించు వారును కొందరుందురు. నాయాజ్ఞను శిరసావహించి అట్టి వారి జోలికి నీవు పోకుము. ముఖ్యముగ గురుసేవా నిరతులగు వారిని నీవు పీడించకుము, అని చెప్పి కలి బ్రహ్మను గూర్చి స్వామీ గురువన నెవరో ఆ గురు సేవలోనున్న మహిమ యేమియో నాకు విశదముగా సెలవిండని ప్రశ్నించ బ్రహ్మ ఇట్లనుచుండెను.

Scanned by CamScanner



ఓ కలీ నీకు గురు మహిమను చెప్పుచున్నాను. సావధానుడవై వినుము. గురు అన్న శబ్దమందు. గ. ర. ఉ. అనునక్షరములు కలవు. 'గ' అనగా సిద్ధినిచ్చు గణపతి. 'ర' అనగా అగ్ని, 'ఉ' అనగా విష్ణువు. కాన "గురు" అను మంత్రము భక్తులకు సర్వాభీష్టముల నొసంగును. గురువు త్రిమూర్తి స్వరూపుడు. ఎట్లన గురువు జీవునకు బ్రహ్మతత్వమును ప్రకాశింపచేసి అజ్ఞానమను శత్రువు నుండి రక్షించును. సంసార బంధమును నశింపజేయును. భక్తునకు దేవుడు ప్రసన్నుడయిన ఆ దేవుని వలన నతడు సద్గురు సమావేశమును వరముగ కోరును. గురువే ప్రసన్నుడయినచో సర్వ దేవతలు కోరకుండగనే ప్రసన్నులగుదురు. గురువు యొక్క

Scanned by CamScanner

అనుగ్రహమునకు పాత్రులు కాని వారలకు దేవతల యనుగ్రహము స్వప్నమునందును లభించదు. కాన గురువును ప్రతి వారును భక్తితో సేవించవలయును అని బ్రహ్మ చెప్ప గురువునకు అంత గొప్పతనమెందులకు వచ్చెనని కలి ప్రశ్నించెను.

దానికి బ్రహ్మ ఇట్లు చెప్పుచుండెను. గురువు వలననే మనము తెలియని శాస్త్ర విషయములను తెలుసుకొన కలుగుచున్నాము. సంసారము నుండి మనల గురువే తరింపజేయగలడు. గురు సేవచే సర్వము సిద్ధించుననుటకు నీకొక కథను చెప్పుచున్నాను, వినుము.

పూర్వము గోదావరీ తీరమున ఆంగీరసుడను మహర్షి యొక్క ఆశ్రమముగలదు. అందు పైలుడను మహర్షి యొక్క పుత్రుడైన వేదధర్ముడను నొక మహాత్ముడు నివసించుచుండెను. అతని యొద్ద చాలామంది శిష్యులు వేదాధ్యయన మొనర్చుచుండిరి. ఒకనాడు వేదధర్ముడు తన శిష్యుల భక్తిని పరీక్షించదలచి వారలతో ఓ శిష్యులారా! నేను మీకొక విషయము చెప్పుచున్నాను. నేను ఎన్నియో జన్మములక్రింద పూర్వమొక పాపమాచరించితిని. నా తపస్సుచే అందు కొంత నశించెను. కొంత ప్రారబ్ధము మాత్రము నేననుభవించక తప్పదు. అట్టి పాప ఫలమును ఈ జన్మలో ననుభవించనేని నాకు మోక్షమునకు విఘ్నము వాటిల్లును. ఆ పాప ఫల మనుభవించుటకు, సర్వపాపముల నశింపచేసెడి కాశీ

Scanned by CamScanner

పట్టణమునకు పోదలచితిని. మీలో నెవ్వరికయినను నాయందు భక్తి విశ్వాసములున్నచో నన్ను కాశీ పట్టణమునకు తీసికొని పొండు అని చెప్ప శిష్యులందరు ఒకరి మొగమొకరు చూచుకొనుచుండిరి. కాని అందు దీపకుడను నొక శిష్యుడు మాత్రమే గురువును సమీపించి నమస్కరించి, స్వామీ మీరు చెప్పినది సత్యము. శరీరము స్వస్థముగ నుండగనె పాపమునకు ప్రతిక్రియ చేసికొనుట ధర్మము. ఉపేక్షించితి మేని ఆ పాపమే విషముతో సమమై అనేక జన్మలకు కారణమగును. కాన మీ వెంట వచ్చి మీరు ఆ పాపమునను భవించు సమయములో నేను మీకు సేవ చేసెదను. అప్పుడు వేదధర్ముడు దీపకునితో ఇట్లు చెప్పుచుండెను. దీపకా! ఇరువది యొక్క సంవత్సరములు కుష్ఠు రోగినై కండ్లు కాళ్లుగూడ స్వాధీనములో లేక పడియుందును. నీవు అట్టి సమయములో నన్ను రక్షించగల శక్తి యుండిననే ఈ కార్యభారమున కొడంబడుమనెను. ఆ మాట విని దీపకుడు గురువుతో స్వామీ, మీకు బదులు ఆ పాపఫలమును నేనే అనుభవించెదను. మీకు శ్రమ వద్దు, ఆ కుష్ఠురోగము నాకే వచ్చునటుల సెలవిండనెను. ఆ మాటవిని వేదధర్ముడు సంతోషించి కుమారా! ఎవరి పాపఫలము వారే అనుభవింపవలెను. ఒకరు మరియొకరి పాపఫలము ననుభవించుట ధర్మము కాదు. కాన నేను ఈ శరీరముతోడనే ఆ పాపఫలము ననుభవించెదను. రోగముననుభవించుట ఎంతకష్టమో అట్టివారికి సేవ చేయుటయు అంతకంటే ఎక్కువ కష్టము. కనుక ఈ విషయములో ఆలోచించి

Scanned by CamScanner

నీకు శక్తి కలదేని నన్ను కాశీకి తీసుకొని పొమ్ము. ఇంత మాత్రమే సాహాయ్యము చేసితివేని నా పాపఫలమచ్చుటననుభవించి శాశ్వత విముక్తి పొందెదను. అప్పుడు దీపకుడు గురువుతో స్వామీ మీరు నాకు కాశీ విశ్వేశ్వరునితో సమానముగాన అట్లే యొనర్చెదననగా గురుశిష్యులిద్దరు కాశీ జేరిరి. గురువు మణికర్ణికలో స్నానమొనర్చి





విశ్వనాథుని పూజించి తన సంచిత పాప ఫలమును అనుభవించుటకు సన్నద్ధుడయి కంబలాశ్వతరమను నొక దేవాలయమున నివసించిరి. వెంటనే అతని శరీరము కుష్టు రోగముచే నాక్రాంతమయ్యెను. నేత్రహీనుడయ్యెను. కాని దీపకుడు శ్రద్ధతో సేవించుచుండెను. శరీరావయవముల నుండి చీము నెత్తురు కారుచుండెను. అందుండి క్రిములుగూడ బహిర్గతములగుచుండెను. వేదధర్మునకు రోగబాధచే స్మృతి నష్టమయ్యెను. ఇట్టి స్థితిలో దీపకుడు గురువును విశ్వనాథునిగ భావించి బిచ్చమెత్తి అన్నము తీసికొని వచ్చి పెట్టుచుండెను. రోగముచే పీడింపబడినపుడు సాధువులు కూడ శాంతిని గోలుపోయి క్రూరస్వభావులగుట సహజమగుటచే శిష్యుడు తెచ్చిన భిక్ష మంచిదిగ లేదని తిరస్కార భావమున చిమ్మివేయును. శిష్యుని కొట్టును, అనరాని మాటలాడును. కాని ఒక్కొక్కప్పుడు మాత్రము కనికరించి శిష్య శిఖామణీ! నా నిమిత్త మింత కష్టమనుభవించుచుంటివా అని యోదార్చును. వెంటనే బుద్ధి మారి నన్ను ఈగలు బాధించుచున్నవి. వ్రణముల నీవు సరిగా కడుగుటయైనను లేదు అని అధిక్షేపించును. సేవ చేయుచున్న నతనిని భిక్షలేక కూర్చుంటివేమని విసిగికొనును. ఇట్లెన్ని విధముల పరీక్షించినను శిష్యుడది యేదియు మనసున నుంచుకొనక గురువునే మహేశ్వరునిగ భావించి సేవచేయుచుండెను. కాశీ క్షేత్రమందున్నను తీర్థయాత్రలు చేయుటగాని విశ్వేశ్వరుని దర్శించుటగాని చేయక గురుసేవా నిరతుడు మాత్రమే అయియుండెను. ఇట్లు కొంత కాలము జరుగ

Scanned by CamScanner

విశ్వనాథుడితని గురుభక్తికి మెచ్చి సమీపించి దీపకా! నీకు ఇష్టమైన వరమును అనుగ్రహించ వచ్చితి వేడుమనెను. అప్పుడు దీపకుడు "మృత్యుంజయా! మా గురువును విచారించి వారికి నభిమత మయినచో మీ వలన వరము కోరెద" అని చెప్పి దీపకుడు గురువును సమీపించి వినయముతో గురువరేణ్యా! విశ్వనాథుడు నాకు వరములీయ వచ్చెను మీయాజ్ఞ అయినచో మీరోగము ఉపశమించునట్లు వరమడిగెదనని చెప్పెను. ఆ మాట విని గురువు ఓరీ, నాకు సేవచేయుట నీకు కష్టమయ్యెనా? నాకు ఈశ్వరుని వరముతో పనిలేదు, నా పాపఫలమును పూర్తిగ నేనే అనుభవించెదను. వరములచే తాత్కాలికముగా తగ్గినటులుండు టయే గాని ఎప్పటికైనను కర్మ శేష మనుభవించక తీరదు అనెను. ఆ మాట విని దీపకుడు ఈశ్వరుని సమీపించి శంకరా మీ వరములతో మాకు పనిలేదు. మా గురువునకు అభిమతముగాని వరము నేనెట్లు కోరుదును. కాన తమరు వెళ్ళుడు అనెను. ఆమాట విని విస్మితుడై శివుడు కైలాసమునకు వెళ్ళెను. మరియొక దినమున విష్ణువు కైలాసమునకు రాగా శివుడు దీపకుని యొక్క గురుభక్తిని గూర్చి ప్రస్తావించెను. శివుని వాక్యములు విని విష్ణుమూర్తి అట్టి నిజమయిన గురుభక్తుని చూడ నుత్సహించి ఆ గురుశిష్యులున్న కంబళేశ్వర దేవాలయమునకు వచ్చి దీపకుడు చేయు గురు శుశ్రూష కచ్చెరువొంది దీపకుని పిలిచి దీపకా! నీ గురుభక్తికి సంతసించితిని, వరమును కోరుకొనుమనెను, అప్పుడు దీపకుడిటులలనెను. కోరిక లేని నాకు మీరు వరములిచ్చుట

యెందులకు? నేను ఏమియు మిమ్ముల గూర్చి తపము చేయలేదు. కోట్లకొలది సంవత్సరములు మునులు మీ వలన వరముల నపేక్షించి తపమాచరించుచున్నారు అట్టి వారికే మీ వరములు నొసగుడు అని అనెను. ఆ మాటలు విని విష్ణుమూర్తి నాయనా! ఎవడు గురుభక్తుడో వాడే మాకు భక్తుడు, కావునే నీ భక్తిచే ఆకర్షింపబడి వచ్చితిని. తల్లిదండ్రుల సేవించువారు, భర్తను సేవించు పతివ్రతలు మాకు భక్తులే. యోగీశ్వరులను, సాధువులను పూజించుటయు మమ్ములను పూజించుటయే గాన నీ భక్తికి సంతసించితిని. వరము కోరుకొనుమనెను. అప్పుడు దీపకుడు విష్ణుమూర్తితో మీరిచ్చు వరములు మా గురువే మాకు నీయ సమర్థుడు గురువే మాకు సర్వస్వము. అట్టి గురువు నుపేక్షించి మీవలన వరములు కోరువాడను కాననెను. అతని భక్తికి మిక్కిలి సంతసించి విశ్వనాథుని త్రిప్పి పంపినటుల నన్ను గూడ పంపకుము ఎట్లయినను నీకు వరములీయ వేడుక కలుగుచున్నది. అని మిక్కిలి నిర్బంధించ దీపకుడు అట్లయినచో నాకు వెనుకటి కన్న అత్యధికమగు గురుభక్తిని మాత్రము అనుగ్రహింపుమని ప్రార్థించుచు విష్ణుమూర్తి పాదములపై బడెను. విష్ణుమూర్తి అట్టి వరమిచ్చి దీపకుని లెవనెత్తి కౌగిలించుకొని ఆశీర్వదించి వెడలి పోయెను. అంత దీపకుడు గురువును సమీపించి నమస్కరింప శిష్యుడా నీవు ఇంతవరకు విష్ణువుతో నేమి ప్రసంగించితివి. వారి వలన నేమి యాశించితివి. అని యడుగ దీపకుడు స్వామీ! నేనేమియు కోరలేదు. వరము కోరుమని మిక్కిలి నిర్బంధించగా మీ పాదముల

Scanned by CamScanner

యందు దృఢ భక్తిని మాత్రమే యాచించితిని అనెను ఆ మాటలు విని వేదధర్మ్ముడు సంతసించి నీవు చిరంజీవివై కాశీయందుండుము. సమస్త సిద్ధులు నీ యింట నుండును. విశ్వనాథుడు నీ యధీనముననే యుండును. నిన్ను ఎవరు కష్టకాలమున స్మరింతురో వారి కష్టములు తొలుగును. నిన్ను స్మరించువారు దారాపుత్రాదుల తోడను, ధన కనక వస్తు వాహనాదుల తోడను సుఖముగ జీవింతురు అని చెప్పి మిక్కిలి ప్రేమతో దీపకున కాలింగన మొనర్చెను. దీపకుడు గురుస్పర్శ మాత్రముననే సమస్త విద్యాపారంగతుడయ్యెను. వేదధర్మ్మని శరీరము కుష్ఠురోగ రహితమై దివ్య శరీరమయ్యెను. శిష్యుని భక్తిని పరీక్షించగలందులకు గాను మహాజ్ఞానియై గొప్ప తపస్వియైన వేదధర్మ్ముడు కుష్ఠు రోగిగ కనబడెనే కాని అట్టి మహాత్మునకు పాపము శంకించ కూడ వీలు పడదు. అట్టి మహాత్ములు కాశీ యాత్ర సలుపుట కూడా కాశీక్షేత్ర మహిమను లోకమునకు ప్రదర్శించుట మాత్రమే అని ఇట్లు కలితో బ్రహ్మ గురుభక్తి ప్రభావము చెప్పెనని సూతుడు శౌనకాది మహర్షులతో చెప్పినటుల బ్రహ్మవైవర్త పురాణమున గలదు. బ్రహ్మవాక్యమును విని కలి భూలోకమునకు వచ్చెనని సిద్ధమునీశ్వరుడు నామధారకునకు గురుభక్తి ప్రభావము ఈ రెండవ అధ్యాయమున చెప్పెను.

ఇది శ్రీ గురుచరిత్ర యందలి గురుభక్తి ప్రభావమను

రెండవ అధ్యాయము సమాప్తము.

Scanned by CamScanner

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ యః కలిబ్రహ్మ సంవాద మిషేణాహ యుగస్థితిః ।
గురుసేవాంచ సిద్ధాస్యాత్ శ్రీ దత్తశ్శరణం మమ॥

తా॥ సిద్ధముని నామధారకునకు గురుచరిత్రమును గణగాపురమున అశ్వత్థ వృక్షము క్రింద బోధించుట.

శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః।
గురుస్సాక్షా త్పర బ్రహ్మ తస్మైశ్రీ గురవేనమః ॥

తా॥ వేద ధర్ముడను గురువును దీపకుడు సేవించుట.

Scanned by CamScanner

మూడవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

సిద్ధమునివలన గురుభక్తి ప్రభావమునంతయు వినిన నామధారకుడు స్వామీ నేను మీదాసుడను. మీ నివాసమెక్కడ అని ప్రశ్నించ సిద్ధముని అతనిని ఆలింగనమొనర్చి ఇట్లు చెప్పదొడగెను.

మా గురువు యొక్క నివాస గ్రామమే మా గ్రామము గురు మహిమామృతపానమే మాకు జీవనాధారము. ఈ పుస్తకమును చూడుము. ఇది గురుచరిత్రము. దీనిని పఠించువారికి భుక్తిముక్తులు కరతలామలకములు పుత్రార్థికి పుత్రుడును, ధనార్థికి ధనమును ముముక్షువునకు జ్ఞానప్రాప్తియు దీనిని పఠించుట వలన సిద్ధించును. ఈ గ్రంథమునెవరు శుచియై భక్తితో సప్తాహములో పఠింతురో వారి మనోరథములు నెరవేరును. అట్టివారికి గ్రహబాధలుగాని, రోగపీడలు గాని కలుగవు. అట్టివారు శతాయుష్మంతులగుదురు. బ్రహ్మ హత్యాది పాపములు గూడ ఈ గ్రంథము పఠించువారికి నశించును అని సిద్ధముని చెప్పగా

Scanned by CamScanner


నామధారకుడు స్వామీ ఎంతకాలము నుండియో ఈ గ్రంథమును పఠించ నిశ్చయించితిని. దప్పిక కొన్నవారికి అమృతము లభించినట్లు నేటికి మీదర్శనమయ్యెను. ఈ గ్రంథమును మీరే దయతో నాకు శ్రవణము చేయించి నన్ను ధన్యుని చేయుడని ప్రార్థించెను. అప్పుడు సిద్ధముని అతనితో ఇంత పర్యంతము నీకు దృఢమైన గురుభక్తి లేకపోవుటచేతనే కష్టముల ననుభవించు చుంటివి. దృఢమైన గురుభక్తి కలవానికి నెట్టి కొరతయు నుండదు అని చెప్పి తన యొక్క హస్తమును అతని శిరముననుంచి నామధారకా భయపడకుము. చింత వదలుము. లెమ్ము సంశయమును విడనాడి గురువును భజింపుము. గురుమూర్తి ఎన్నడును తన భక్తుని ఉపేక్షించడు. గురువన దయాసముద్రుడని తెలిసికొనుము, గురుచరణముల శరణు పొందినవారికి లభించని దెద్దియు లేదు మేఘము అంతటా వర్షించును, దానికి పక్షపాతము లేదు, కాని ఆ ఉదకము ఎత్తు ప్రదేశమున నిలువజాలదు. తటాకములయందే వచ్చి చేరును. దాంభికుడయిన భక్తుని చిత్తము ఎత్తు ప్రదేశము వంటిది, అక్కడ భక్తికి తావుండదు. కాన ఇప్పటికైనను నిశ్చలమైన భక్తితో గురువును భజింపుము. గురువును కల్పవృక్షము తోడను పోల్చుటకు వీలుకాదు. కల్పవృక్షము సంకల్పించిన ఫలములనే ఇచ్చును. గురువన్ననో శిష్యున కేది హితమో అదియే యొసంగును అని చెప్ప స్వామీ! నేనొక ప్రశ్న వేయుచున్నాను. భగవంతుడు భూలోకమున మానవుడై అవతరించుటకు కారణమేమి? అని ప్రశ్నించెను. అప్పుడు సిద్ధముని శిష్యోత్తమా ఈ గురుచరిత్రమును

Scanned by CamScanner

శ్రవణము చేయుము. నీ సంశయములన్నియు తీరును. భగవంతుడు రూపరహితుడైనను ధర్మమును పాలించుటకుగాను భక్తుల నుద్ధరించుటకు గాను అప్పుడప్పుడు భూలోకమున నవతరించుచుండును. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు సృష్టి స్థితి సంహారముల జరుపుచుందురు. ఈ ముగ్గురు పరస్పరము భేదము లేనివరయ్యు కార్యానుసారముగ రూపముల స్వీకరింతురు. అందులో విష్ణుమూర్తి జగత్తును పాలించవలసిన యధికారము గలవాడై యున్నందున విశేషించి యవతారముల ధరించు చుండును. అట్టి విష్ణువు యొక్క యవతారములకు కారణము ఈ క్రింది విధముగ చెప్పబడినది, వినుము.

పూర్వము సూర్యవంశమున అంబరీషుడను నొక విష్ణు భక్తుడు దృఢవ్రతుడై ఏకాదశీ వ్రతము నియమముతో జరుపుచుండెను. ఒకరోజున అతని యింటికి దూర్వాసుడు అతని వ్రతభంగ నిమిత్తమో యనునటుల వచ్చెను. ఆ రోజు ద్వాదశి ఒక ఘడియ మాత్రమే యుండెను. అంబరీషుడు ద్వాదశి ఘడియలలోనే పారణ చేయు నియమము గలవాడు. అతను దూర్వాసుని చూడగనే లోపల భయము నొందెను. కాని అతను అతిథి సత్కారము చేయువాడు గాన విధి పూర్వకముగ దూర్వాసునెదుర్కొని పాదప్రక్షాళన మొనర్చి స్వామీ ఈ రోజున ద్వాదశి స్వల్పముగనే కలదు, తమరు శీఘ్రముగ అనుష్ఠానము పూర్తిచేసి పారణమునకు దయచేయుడని వేడెను. దూర్వాసుడు నదికేగి ఎంతకాలమునకు

Scanned by CamScanner



Scanned by CamScanner

రాకపోయెను. అంబరీషుడు చేయునది లేక ద్వాదశి పారణము పండితుల అనుమతిపై ఉదకము తోడనే ఆచరించెను. అంతలో దూర్వాసుడు వచ్చి, మండిపడుచు అతిథియైన నన్ను అపమానము చేసి పారణ చేసితివి. ఇదిగో నిన్ను శపించెదనని కన్ను లెఱ్ఱ చేసెను. అంబరీషుడు చేయునది లేక తన మనస్సును విష్ణువునందు ఏకాగ్రముగ నిలిపెను వెంటనే విష్ణువు అదృశ్య రూపముగ వచ్చి శరణాగత వత్సలుడు గాన ఇద్దరకు మధ్య నిలిచెను. దూర్వాసుడు కోపముతో నీవు చేపవుగమ్ము, పందివిగమ్ము, రాజార్హత లేని క్షత్రియుడవు గమ్ము, అని ఎన్నియో శాపముల నిచ్చెను. వెంటనే విష్ణు ప్రత్యక్షముగ దర్శనమిచ్చి దూర్వాసునితో ఋషీశ్వరా! నీ శాపము చెల్లవలయును నా భక్తుడు రక్షింపబడవలయును. నీ శాపములు నేను వింటిని. అంబరీషుడు నన్ను ధ్యానించుచు నాలో లయించి యుండుట వలన నీ శాపముల నతడు వినలేదు. కాబట్టి నీ శాపముల ననుసరించి ధర్మసంరక్షణార్థము, భూభారము తీసివేయగలందులకు గాను భక్తుల రక్షించుటకు గాను నేనే అవతరించెదను, అని చెప్పెను.

ఈ పై నిమిత్తముచే భగవంతుడు విశ్వాత్ముడై సర్వ వ్యాపకుడైనను మత్స్య కూర్మాద్యవతారములను ధరించి శిష్ట సంరక్షణ దుష్ట శిక్షణము చేయుచుండెను. దశావతారములే కాక ఇంకెన్నియో అవతారములు గలవు. అట్టి అవతారముల రహస్యములను బ్రహ్మవిదులే తెలిసికొనుటకు సమర్థులు,

Scanned by CamScanner

మూఢులు గ్రహింపజాలరు. పూర్వ కాలమున త్రిమూర్తులు అనసూయాదేవి యను పతివ్రతా రత్నముయొక్క గృహమునకు మధ్యాహ్న కాలమున అతిథి రూపులై వచ్చి యుండిరి. వచ్చి ఆమెను పరీక్ష చేయనెంచి ఆమెకు వారు పుత్రులయిరి అని సిద్ధముని చెప్ప నామధారకుడు ఆశ్చర్యముతో స్వామీ: అనసూయాదేవి ఎవరో ఆమెకు త్రిమూర్తులు పుత్రులెట్లయిరో ఆ కథా భాగమును మీరు చెప్పుడని ప్రార్థించెను.

ఇది శ్రీ గురుచరిత్రమున మూడవ అధ్యాయము సమాప్తము

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ దూర్వాస శ్శాప మాశ్రుత్య యో ంబరీషార్థ మవ్యయః
నానావతార ధారీ స శ్రీ దత్త శ్శరణం మమ ॥

తా॥ భక్తుడైన అంబరీషుని రక్షించు నిమిత్తము దూర్వాసుని శాపములను విష్ణుమూర్తి స్వీకరించుట.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

నాలుగవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

శ్రీ దత్తాత్రేయాయ గురవేనమ :

శ్లో॥ దత్తాత్రేయం శివం శాంతం। ఇంద్రనీల సమ ప్రభం।
అనసూయాత్రి సంభూతం। జగద్గురు ముపాస్మహే ॥

నామధారకునితో సిద్ధముని చెప్పుచుండెను. నామధారకా! నీవు మిక్కిలి ధన్యుడవు నీవు ప్రశ్నించుటచే నాకు గురులీలలు స్మరించు భాగ్యము ఘటించినది. గురుచరిత్రమును చెప్పెద వినుము. పూర్వము సృష్ట్యాదియందు నారాయణుడు జలశాయి అయియుండ ఇతని నాభి కమలము నుండి బ్రహ్మాండ ముదయించెను. అట్టి బ్రహ్మాండములో నాల్గు ముఖములు గల బ్రహ్మ పుట్టెను. అతను దిక్కును కాలమును సృజించి విష్ణుమూర్తి ఆజ్ఞ ననుసరించి సృష్టి వృద్ధి కాగలందులకు మరీచి అత్రి, అంగిరస, పులస్త్య, పులహ, క్రతు, వశిష్ఠులు అను ఏడుగురు మహర్షులను మనస్సంకల్పముచే సృష్టించెను. అనంతరము బ్రహ్మ యొక్క కుడి శరీర భాగము నుండి స్వాయంభువ మనువు,

Scanned by CamScanner

ఎడమ సగభాగము నుండి శతరూపయను స్త్రీ రత్నమును జనించెను. వారికి దేవహూతి యను కన్య కలిగెను. ఆ దేవహూతిని కర్దముడను ప్రజాపతికిచ్చి వివాహము చేసిరి. కర్దమునకు దేవహూతి యందు తొమ్మిది మంది కన్యలు పుట్టిరి. అందు రెండవ కన్యక అయిన అనసూయను బ్రహ్మ మానస పుత్రుడయిన అత్రి వివాహమాడెను. అనసూయాదేవి యొక్క చక్కదనము వర్ణనాతీతము. ఆమె పాతివ్రత్యము నిరుపమానము. ఇంద్రాది దేవతలు ఆమె పాతివ్రత్య ప్రభావమును చూచి భీతిల్లి త్రిమూర్తుల సమీపించి ఇట్లు చెప్పిరి. అత్రి భార్యయగు అనసూయాదేవి పాతివ్రత్యము చూడ మాకు భయమగుచున్నది. ఆమె ఎవ్వరికైన వరమిచ్చినచో మా ఇంద్ర పదవియు దక్కదని తోచుచున్నది మనోవాక్కాయములతో నామె పతిని భజించును. అతిథులు స్వప్నమందయినను ఆమె గృహము నుండి విముఖులయి పోవుట చూడము. సూర్యుడు గూడ తన తీక్షణ కిరణముల నామెపై ప్రసరింపజేయుటకు భయపడుచున్నాడు. అగ్నియు ఆమెను దహింపజాలడు. భూమియు ఆమె పాదమిడుచోట మృదువయి యుండును. ఆమె యెవ్వరిని ఎప్పుడు శపించునో అను భయముతో మా ప్రాణములు పోవుచున్నవి. కాన జగదీశ్వరులారా! ప్రస్తుతము మాకు ఘటిల్లిన ఆపదను నివారించి మాకు పదభ్రంశము కాకుండునటుల చేయుడు. మీరు అనుగ్రహించనిచో మేము ఆమె యింటికి వెళ్ళి దాస్యము చేయవలసిన దుర్గతి యేర్పడును అనగా త్రిమూర్తులు వారి మాటలు విని కోపించి అంత పతివ్రతయా

Scanned by CamScanner

ఆమె! మేము వెళ్లి ఆమె వ్రతభంగ మొనర్చి ఆమెను యమలోకమునకు పంపెదము అని దేవతలను సమాధానపరచి అతిథి రూపముల ధరించి అత్రి మహర్షి ఆశ్రమమున లేని సమయమున ఆకలి గొన్న వారివలె ఆమె ఆశ్రమము సమీపించిరి.


అనసూయాదేవిని గూర్చి అమ్మా మాకు తొందరగా అన్నమిడుము. మీయింట అభ్యాగతులకు తృప్తిగా ఇచ్ఛానుసారముగా భోజనము లభించునని వింటిమి. నీ కీర్తి విని వచ్చితిమి. అనగా వారి మాటలు విని అనసూయాదేవి వారికి ప్రణమిల్లి పాదప్రక్షాళన మొనర్చి ఆసనముల కూర్చుండబెట్టి అర్ఘ్యపాద్యముల సమర్పించి గంధపుష్పాదుల పూజించి స్వామీ! అనుష్ఠానము చేసికొనుడు. మహర్షి శీఘ్రముగ రాగలడు. మీరు భుజించవచ్చును అనెను. ఆ మాట విని వారు మీ మహర్షి వచ్చు పర్యంతము ఉండజాలము. శీఘ్రముగ అన్నమిడుము. లేనిచో పోయెదమనిరి. అప్పుడు ఆమె అతిథి పూజాధురంధరురాలుగాన వారిని ఆసనముల కూర్చుండబెట్టి పత్రములుంచి అన్నము తెచ్చుటకు నుద్యుక్తురాలయ్యెను. అప్పుడు వారు ఆమెతో అమ్మా మాకొక కోరిక కలదు. మా యభీష్టమును తీర్చితివేని నీ యింట భుజించెదము. అది ఏమనిన నీవు నగ్నురాలవయి మాకు అన్నమిడవలయును. లేనిచో మీ యింట భుజించము వెళ్ళెదమనిరి. ఆ మాటవిని ఆ పతివ్రత తన మనములో వీరు సామాన్య మానవులుగ తోచరు ఏవరో కారుణిక మహాపురుషులుగ నుండనోపు

Scanned by CamScanner

ఇట్టి మహాత్ములు విముఖులయినచో ఈ ఆశ్రమము వనతుల్య మగును. వారి వాంఛను నేను నెరవేర్చని యెడల వారు విముఖులయిపోవుదురు. నా మనము నిష్కల్మషమై ఉన్నప్పుడు కాముడు నన్నేమి చేయగలడు. నా భర్త యొక్క తపమే నాకిత్తరి తారకము అని విచారించి స్వామి మీ కోరిక ప్రకారమే చేసెదను స్వస్థమనస్కులై భుజించుడని చెప్పి ఆమె పాకశాలలో కరిగి భర్త పాదముల మనమున స్మరించి ఈ వచ్చిన వారు నాకు బాలులగుదురు గాక యని చెప్పి వస్త్రమును విడిచి అన్నపు పళ్లెమును చేతనిడుకొని వారిని సమీపించగా ఇంతలో వారు అప్పుడు పుట్టిన పిల్లలవలె క్రిందపడి పొరలుచు ఏడ్చుచుండిరి.

ఆమె వారిని సమీపించి ఓదార్చుచు ఆ బిడ్డల నెత్తికొనగా ఆమె స్తనముల నుండి క్షీరము సమృద్ధిగ నుత్పన్నమయ్యెను. ఒక్కొక్కరికి వరుసగా పాలనిచ్చి తృప్తి పరచెను. నామధారక! ఆమె భాగ్యమేమని చెప్పగలను! త్రిభువనములు తనలో గల విష్ణువు ఆమె పయఃపానము చేసి తృప్తి పొందెను. సృష్టికర్తయగు బ్రహ్మయు ఆ సతి స్తన్యపానము చేసి తృప్తి పొందెను. పంచముఖుడై, ఫాలనేత్రుడయిన శివుడు ఆ సాధ్వీమతల్లి స్తన్యము గ్రోలి ఆనందము నొందెను. ఇది అంతయూ అత్రి అనసూయల యొక్క తపః ప్రభావము. ఆమె బాలకులను ఉయ్యాలలయందు పరుండబెట్టి మధురముగా ఉపనిషదర్థ గర్భితములగు గీతముల పాడుచు నిద్ర పుచ్చుచుండెను. ఇంతలో మధ్యాహ్నమగుట వలన తపోవనము

Scanned by CamScanner



Scanned by CamScanner

నుండి అత్రి మహర్షి ఆశ్రమమును సమీపింప, లోపల అనసూయచే పాడబడు గీతములు వినబడెను. ఆయన ఆశ్చర్యపడి ఆశ్రమము ప్రవేశించి అనసూయ వలన జరిగిన వృత్తాంతము తెలిసికొని జ్ఞాన దృష్టిచే వారు త్రిమూర్తులని గ్రహించి నమస్కరించెను. వెంటనే ఉయ్యాలలో బాలురై ఉన్న త్రిమూర్తులు వారి నిజ రూపములతో అత్రి అనసూయలకు ప్రత్యక్షమయి మీ తపః ప్రభావమునకు మెచ్చితిమి. ఏమయిన వరములు కోరుకొనుమనిరి. అప్పుడు వారు మీరు ఈ బాల భావముతో మాకు బిడ్డలయి యుందురుగాక అని వరమడిగిరి. అట్లే వరము ననుగ్రహించి వారి లోకమునకు వారేగిరి. త్రిమూర్తుల వరప్రసాదముగా ముగ్గురు బాలురు అత్రి అనసూయలకు కలిగిరి. ఆ బాలురలో విష్ణు అంశతో నేర్పడిన బాలుని దత్తాత్రేయుడనియు, బ్రహ్మ అంశముతో నేర్పడిన బాలుని చంద్రుడనియు, శివుని యంశతో కలిగిన బాలుని దూర్వాసుడనియు నామకరణ మొనర్చిరి. కొంత కాలము జరుగగా దూర్వాసుడు తన రుద్రాంశమును దత్తాత్రేయుని యందే యుంచి తల్లిదండ్రుల యనుమతిపై తపమునకు పోయెను. చంద్రుడును తన బ్రహ్మాంశమును దత్తాత్రేయున కర్పించి చంద్రమండలమునకు వెడలెను. అప్పటి నుండి దత్తాత్రేయుల వారే త్రిమూర్తి స్వరూపుడయి గురు సంప్రదాయమునకు మూలపీఠమయి బ్రహ్మ కల్పాంతము భక్తుల ననుగ్రహించుచుందురు. దత్తాత్రేయుల వారి ప్రాదుర్భావము షోడశావతారములుగ కల్ప భేదములను బట్టియు, సమయ సందర్భమును బట్టియు జరిగి యున్నటుల శ్రీ వాసుదేవానంద

Scanned by CamScanner

సరస్వతీ స్వాములవారు తమ స్తోత్ర సంగ్రహమను గ్రంథమునందు విశదీకరించి యున్నారు. గ్రంథ విస్తరభీతిచే నీ గురుచరిత్రమందు నా విషయము క్లుప్తీకరించబడినది.

దత్తాత్రెయులవారు అవధూతయై బాలోన్మత్త పిశాచ రూపముల సంచరింతురు. కృత యుగాదుల యందుపెక్కు మంది వారిని నవవిధ భక్తులతో నారాధించి ధన్యులయిరి. కార్తవీర్యార్జునుడు స్మరణ భక్తి చేసి ధన్యుడయ్యెను. ఆయురాజు అర్చనయను భక్తితో నైహికాముష్మిక సుఖముల చూరగొనెను. మదాలస యను పతివ్రతా గర్భ రత్నమయిన అలర్కుడను మహారాజు స్వామి వారిని వందన భక్తితో నారాధించి ముక్తుడయ్యెను. పరశురాముడు సఖ్య భక్తి చేసి దత్త దేవుని కృపకు పాత్రుడయ్యెను. ఇంతేకాక ప్రహ్లాదుడు యదుమహారాజు, వేదధర్ముడు పింగళుడను నాగుడు మొదలగు వారెందరో దత్తాత్రేయుని ఆరాధించి కృతార్థులయిరి, ఈ విషయము దత్త పురాణమందు విశదముగా వ్రాయబడినది అని ఇట్లు సిద్ధముని నామధారకునితో చెప్పెను. అప్పుడు నామధారకుడు సిద్ధమునితో స్వామీ దత్తాత్రేయుల వారు ఈ కలియుగమునందు. భక్తుల రక్షించు నిమిత్తము అవతరించిరని వింటిని అట్టి వారి అవతారలీలల నాకు విశధముగ చెప్పి ధన్యుని చేయుడని ప్రార్థించెను. ఆ వృత్తాంతమును సిద్ధముని పై అధ్యాయమున చెప్పగలడు.

Scanned by CamScanner

ఇది శ్రీ గురుచరిత్రమున నాల్గవ అధ్యాయము సమాప్తము
దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ అనసూయా సతీ దుగ్ధ స్వాదాయేవ త్రిరూపతః ।
అవతారదజోయోపి శ్రీదత్తశ్శరణం మమ ॥

తా॥ అనసూయాదేవిని పరీక్షింప త్రిమూర్తులు రాగా ఆమె తన పాతివ్రత్య ప్రభావము వలన వారల బాలురుగ నొనర్చుట.

"సో న్వేష్టవ్యః,స విజిజ్ఞాసితవ్యః, ఆత్మావారే? ద్రష్టవ్య
శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః" శ్రుతి

తా॥ ఆ యాత్మను వెదుక వలయును ఆ యాత్మను తెలిసికొన ప్రయత్నించవలయును. ఆయననే విచార దృష్టిచే తెలిసికొనిన నదియే పురుషార్థము. ఈ పురుషార్థమును సాధించుటకై సద్గురువు ద్వారా శ్రవణ మనన నిదిధ్యాసనములను గావింపవలయును.

శ్రీ గురు చరితము

అయిదవ అధ్యాయము

శ్రీ దత్తాత్రేయాయనమః శ్రీపాదశ్రీవల్లభ అవధూత పరబ్రహ్మణేనమః

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

సిద్ధముని నామధారకునితో ఇట్లు చెప్పుచుండెను. నారాయణుడు దూర్వాసుని శాపమును, భక్తుడయిన అంబరీషుని సంరక్షణమును కారణముగ జేసికొని అవతారముల స్వీకరింపవలసి వచ్చెను. మత్స్యమయి వేదముల నుద్ధరించెను. కూర్మమై అమృత మథన సందర్భములో దేవతలకు సహాయ పడెను. వరాహమయి భూమి నుద్ధరించెను. నరసింహ రూపమును దాల్చి భక్తుడయిన ప్రహ్లాదుని రక్షించెను. వామనుడయి యాచక రూపమున బలిని భిక్షమడిగెను. బ్రాహ్మణుడయి పరశువుచే దుష్ట క్షత్రియుల సంహరించి పరశురాముడను కీర్తి గడించెను. దాశరథియయి రావణుని సమూలముగ సంహరించెను కృష్ణుడయి గోష్ఠమున గోవుల కాచెను. దిగంబరుడయి కలియుగమున బుద్ధ రూపము దాల్చెను. యుగాంతమున కల్కియై అతడే అశ్వము నధిష్ఠించి ఖడ్గముచే మ్లేచ్ఛుల దునుమాడగలడు. కలియుగము రాగా

Scanned by CamScanner

దురాచార రతులై భక్తి యననేమియో తెలియని అజ్ఞానుల రక్షింపదలచి శ్రీదత్తాత్రేయుల వారు భూలోకమున నవతరించిరి. ఆ కథ చెప్పెద వినుము.

పీఠాపురమున ఒక సత్కుల ప్రసూతుడయిన ఆపస్తంబ శాఖకు సంబంధించిన రాజాయను పేరుగల నొక బ్రాహ్మణుడు కలడు. ఆయనకు సుమతియను పేరుగల నొక పతివ్రతయగు భార్య కలదు. ఆమె సాత్విక వృత్తి కలదై పతిని భక్తితో సేవించుచు అతిథి అభ్యాగతుల నాదరించుచు కాలము గడుపుచుండ ఒక అమావాస్య దినమున మధ్యాహ్న కాలమునకు దత్తాత్రేయుల వారు ఒక బ్రాహ్మణ రూపమున ఆమె యింటికి అతిథి అయి వచ్చిరి. ఆమె భర్త ఇంట లేకున్నను వారిని చూడగనే భక్తితో భిక్షము పెట్టెను. వెంటనే ఆమె భక్తికి సంతసించి త్రిమూర్తి రూపమున ప్రత్యక్షమయి, అమ్మా నీకిష్టమయిన వరమును కోరుకొనుము ఇచ్చెదమనిరి అప్పుడు ఆ పతివ్రత స్వామి వారికి నమస్కరించి వారినిట్లు స్తుతించెను. స్వామీ జయజయ జగన్నాథా! మీరు విశ్వకర్తలు, భక్త వత్సలులు, దయాస్వరూపులు, మీ వాక్యము వ్యర్థముకాదు. మీరే ధ్రువునకు ధ్రువలోకాధిపత్య మిచ్చితిరి. విభీషణునకు ఆచంద్ర తారకముగ లంకానగరాధిపత్య మొసంగితిరి. మీరు భక్తాధారులు. మీ బిరుదములు ప్రఖ్యాతములు కాన నా మనోవాంఛను పూర్తి చేయుడని వారి పాదములపై పడెను. అప్పుడు వారు ఆమెను లేవదీసి అమ్మా! నీ కోరిక

Scanned by CamScanner

ఏమియో చెప్పుమనిరి. అప్పుడు ఆమె స్వామీ ఇప్పుడు మీరు నన్ను అమ్మాయని సంబోధించితిరి. ఇది వరకు నాకు ఎంత మందియో పిల్లలు పుట్టి మరణించిరి. ఇద్దరు మాత్రము బ్రతికియున్నారు. కాని ఒకనికి పాదములు లేవు, మరియొకనికి నేత్రములు లేవు. అట్టి కుమారుల వలన నేను కష్ట జీవితమును గడుపుచున్నాను. సత్పుత్రుడు లేని జన్మ నిష్ఫలముగదా. ఆయుష్మంతుడయి, జ్ఞానియై, జగద్వంద్యుడయిన నీ వంటి కుమారుని నాకు అనుగ్రహించి నా జన్మను సఫలమొనర్చుడనెను. ఆ మాట విని భగవంతుడు ప్రసన్నుడై కలియుగమున సజ్జనులకు భక్తి మార్గమును ప్రచారమొనర్చుటకు ఇదియే తరుణమని భావించి తానే ఆ పతివ్రత గర్భమున జన్మించ నిశ్చయించుకొని ఆమెతో అమ్మా నీకోరిక నెరవేరును. ఉభయవంశముల తరింపజేయగల నావంటి కుమారుడే నీ గర్భమున నుద్భవించగలడు, కాని అతని వాక్యమును మీరనుసరింపవలయును. అతడు లోకమునకు జ్ఞాన ప్రదుడగును. అని చెప్పి భగవానుడంతర్హితుడయ్యెను. ఆమె విస్మితురాలై ఆ రూపమునే స్మరించుచుండెను. ఇంతలో భర్తరాగా జరిగిన విషయమును చెప్పెను. అప్పుడతడు సంతసించి వచ్చినవారు దత్తాత్రేయులే సుమా. మధ్యాహ్న కాలమునకు అతిథియై వారు బ్రాహ్మణ గృహములకే తెంచెదరు. వారు మాహూరు, కరవీరము, పాంబాలేశ్వరము మొదలగు క్షేత్రములనుందురు. భిక్షుక రూపమున అచ్చటచ్చట సంచరింతురు. నేను ఇంటలేకున్నను నీవు వారిని సత్కరించితివి. నాకు సంతసమయినది. అనెను. అప్పుడామె ఈ

రోజున అమావాస్య అయినను దేవతార్చనము, వైశ్వదేవము, పితృ తర్పణము కాకున్నను నేను వారికి భిక్షమిచ్చితిని, నా తప్పు క్షమింపుడనెను. అప్పుడా బ్రాహ్మణుడు ఆమెతో పితురుల నుద్దేశించి శ్రాద్ధముల నొనరించి ఏ ఫలము విష్ణువున కర్పింతుమో అట్టి దత్తాత్రేయుడే నేడు వచ్చి మన ఇంట భిక్ష మంగీకరించెను. అందుచే మన పితరులకు శాశ్వత స్వర్గము సిద్ధించెను.

త్రిమూర్త్యాత్ముడయిన దత్తదేవుని పూజించు భాగ్యము నీకు లభించెను. అందుచే నీవేగాక నిన్నుకన్న తల్లియు ధన్యురాలయ్యెనని తలచెదననెను. కొలది కాలమునకే ఆమె గర్భవతి అయ్యెను. నవమాసములు నిండ శుభ ముహూర్తమున ఆమె ఒక బాలుని కనెను. దైవజ్ఞులు ఆ బాలుని జన్మలగ్నమును పరిశీలించి ఈ పిల్లవాడు జగద్గురువు కాగలడు, సాధువులకు దీక్ష నొసంగును, అని చెప్పిరి. తల్లిదండ్రులు సంతసించిరి. ఆ బాలునకు పాదమందలి శంఖచక్రాది రేఖల చూచి పన్నెండవ రోజున శ్రీపాదుడను నామ మిడిరి. ఆ బాలుడు దిన దిన ప్రవర్ధమానుడగుచుండెను. ఎనిమిదవ యేట ఉపనయనము గావించిరి. సమస్త వేదములు వేదాంగములు ఆ బాలునకు కంఠగతములయ్యెను. అతని ధారణాశక్తి చూచి పరమేశ్వరుడే గావచ్చునని అందరును విశ్వసించిరి. పదహారు సంవత్సరములు సమీపించగా తల్లిదండ్రులు అతనికి వివాహము చేయ సమకట్టిరి. ఆ విషయమును గ్రహించి శ్రీపాదుల వారు నేను మానుష స్త్రీని వివాహమాడు వాడను గాను. విరక్తియను,

Scanned by CamScanner

కాంతయే నాకు సమ్మతమగు కన్యారత్నము. ఆమెనే వివాహమాడ నిశ్చయించితిని. ఇతర స్త్రీలందరు నాకు తల్లితో సమానులు. యోగలక్ష్మిని తప్ప ఇతరులనే కాంక్షించు వాడను గాను కావున నన్ను శ్రీవల్లభుడని తెలిసికొనుడు. నేను లోకమునకు జ్ఞానము ననుగ్రహించుచు ఉత్తర మార్గమున వెడలెదను. అప్పుడు పూర్వము వారు దత్తాత్రేయులవారు చెప్పిన వాక్యమును స్మరించి ఇట్టి మహాత్ముని వాక్యమునకు మన మడ్డుచెప్పుట ధర్మము గాదు. అట్లొనర్చితిమేని మనకే నష్టము వాటిల్లును. కాన నితనికి మన కష్టముల మాత్రమే విజ్ఞాపన చేసుకొందమని నిశ్చయించుకొని నేత్రముల వెంబడి బాష్పములు కార్చుచుండిరి. అప్పుడు శ్రీపాద శ్రీవల్లభుల వారు వారి నేత్రోదకముల తన హస్తముల తుడిచి తల్లితో అమ్మా చింతించకుము. నీ కోరిక ఏమిటో చెప్పుము. మనస్సును దృఢము చేసికొని సుఖముగ నుండుమనెను. అప్పుడు తల్లి తన కుమారునితో నాయనా నిన్ను చూచుకొని దుఃఖమును మరచితిని, వార్ధక్యమున మమ్ముల రక్షింతువనుకొంటిమి మాకా వృద్ధాప్యము వచ్చెను. ఉన్న ఇద్దరు నీ సోదరులలో ఒకడు కుంటివాడు. వేరొకడు గ్రుడ్డివాడు కదా! నీవా మమ్ముల విడిచి పోవుచుంటివి. మా గతి యేమి? అని దుఃఖించుచుండెను. తల్లి యొక్క వాక్యములు విని తన సోదరులయిన కుంటివాడిని గ్రుడ్డివాడిని సమీపంచి శ్రీపాదవల్లభుడు అమృత దృష్టితో చూచిరి. వారి చూపు సోకినంతనే స్పర్శవేది సోకినంతనే ఇనుము బంగారమయిన రీతిని కుంటివానికి పాదములు వచ్చెను, గ్రుడ్డివానికి

Scanned by CamScanner

నేత్రములు వచ్చెను. ఇద్దరును వేదశాస్త్ర పారంగతులయిరి. అప్పుడు శ్రీపాద శ్రీవల్లభుల వారు వారిని మరల దీవించి మీరు పుత్రపౌత్రాభివృద్ధి నొందగలరు. లక్ష్మీసంపన్నులయ్యెదరు. నా వాక్యము ననుసరించి మీరు తల్లిదండ్రుల సేవించి ధన్యులు కండని చెప్పి తల్లి తండ్రులతో ఈ పిల్లలు శతాయుష్మంతు లగుదురు. వీరల పుత్రికాపుత్రుల మీరు కన్నుల చూడగలరు. కాన చింతించవలదు, మీ యింట లక్ష్మి నిశ్చలముగ నుండును. మీ వంశమున వేదశాస్త్ర పారంగతులే జన్మించెదరు కాన తల్లీ నా యందు అనాదరణ భావముంచక నాకు అనుజ్ఞనిమ్ము. సాధువులను అనుగ్రహించుటకు గాను నేను ఉత్తర మార్గమున వెళ్ళుచున్నాను అని చెప్పి నమస్కరించి అదృశ్యుడై కాశీపురము చేరి అచ్చట నుండి బదరికాశ్రమము వెళ్ళి అచ్చట నరనారాయణుల దర్శించి భూమండల మందలి ముఖ్య క్షేత్రముల సంచరించి గోకర్ణ క్షేత్రము ప్రవేశించిరని ఈ కథా వృత్తాంతమును సిద్ధముని నామధారకునితో చెప్పెను.

ఇది శ్రీ గురుచరిత్రమున అయిదవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

Scanned by CamScanner

శ్రీ గు రు చ రి త ము

ఆరవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

శ్రీ గురు దేవదత్త:

నామధారకుడు శ్రీపాదుల వారు గోకర్ణ క్షేత్రమున ఎంత కాలముండిరి? అనేక క్షేత్రములుండ ఆ క్షేత్రమును వారు మిక్కిలి ప్రేమించుటకు గారణమేమి? సెలవిండని ప్రశ్నించెను. సిద్ధముని ఇట్లు చెప్పుచుండెను.

శ్రీపాదుల వారు స్వయముగ తీర్థ స్వరూపులయినను భక్తుల నుద్ధరించుటకు గాను పుణ్య క్షేత్రముల సంచరించిరి. గోకర్ణ క్షేత్రము భూతలమందలి అన్ని క్షేత్రములకన్న శ్రేష్ఠమగుట వలన అచ్చట వారు మూడు సంవత్సరములుండిరి. అట్టి క్షేత్రము యొక్క నిరూపమానమగు మహాత్మ్యమును చెప్పుచున్నాను. సావధానుడవై వినుము.

ఆ క్షేత్రమందు సాక్షాత్తు శివస్వరూపమయిన "మహా బలేశ్వరుడు" అను పేరుగల లింగము విష్ణుమూర్తి ఆజ్ఞ

Scanned by CamScanner

ననుసరించి గణపతిచే ప్రతిష్ఠింపబడెను. ఆ సందర్భమెట్టిదనిన, పులస్త్య బ్రహ్మకు కైకసి యను భార్య కలదు. వారి పుత్రుడు రావణుడను రాక్షసుడు. ఆమెకు నిత్యము శివపూజనొనర్చు ఆచారము గలదు. శివుని పూజింపనిదే ఆమె భుజించదు. ఒక దినమున ఆమెకు శివలింగము లభించనందున మట్టితో లింగము చేసి పూజించుచుండెను. ఇంతలో రావణుడు తల్లిని దర్శించుటకు వచ్చి వందన మొనర్చి నాకు తల్లివై యుండియు ఈ మట్టి లింగమును పూజించుటకు కారణమేమి అన నామె అతనితో శివుని పూజించుటచే కైలాసము ప్రాప్తించుననెను, అప్పుడు రావణుడు అమ్మా! వ్యర్థముగా నీ లింగము నెందుకు పూజించెదవు. నేను నీ కొరకు పార్వతీపరమేశ్వర సహితముగ కైలాసమునే కొనివచ్చి మన లంకలో ఉంచెదను నీవు నిత్యము యథేష్టముగ శివుని పూజించుకొనవచ్చునని చెప్పి కైలాసమునకు పోయి తన పది శిరస్సులు కైలాసమునకు మోకరించి ఇరువది భుజములతో కైలాసపర్వతమును ఎత్తుటకు యత్నించెను. కైలాసము చలించెను. అప్పుడు పార్వతి భయకంపితురాలై శివుని సమీపించి కైలాసము పడిపోవుచున్నది. మీరు స్వస్థముగ నుంటిరేల తగిన ప్రతిక్రియ చేయుడని ప్రార్థించెను. అప్పుడు శివుడు పార్వతితో "ఏమియు భయపడకుము. మన భక్తుడగు రావణుడు విలాసముగ క్రీడించుచున్నాడు", అని చెప్పి నవ్వుచు పార్వతి భయమును నివారించుటకు గాను తన ఎడమ చేతితో కైలాసమును కొంచెము క్రిందకు నొక్కెను. అప్పుడు రావణాసురుడు

Scanned by CamScanner

కైలాసము క్రిందపడి ప్రాణసంకటావస్థ నొంది ఎట్లో తప్పించుకొని బయటకు వచ్చి శివుని అఖండముగ స్తుతించెను.

తన శిరస్సును కోసి వీణగా చేసి ఒక భుజమును వీణాదండముగాను తన ప్రేవులను వీణకు తంత్రులుగాను చేసి అఖండమైన భక్తితో సప్త స్వర సహితముగ రాగముతో అద్భుతముగ సామగాన మొనర్చెను. అట్టి రావణుని నిరుపమానమైన భక్తికి సంతసించి శంకరుడు నీకు వరమిచ్చెదను. ఏమి నీ కోరిక అని అడుగ, రావణుడు ఇట్లనెను. శంకరా! మీయనుగ్రహము వలన నాకెట్టి కొదువయు లేదు. లక్ష్మి మా యింట దాస్య మొనర్చును. నవనిధులు మా లంకలో కాపురము చేయుచున్నవి. బ్రహ్మ నాకు వశవర్తియై నిత్యము మా యింట పంచాంగశ్రవణము చేయును. ముక్కోటి దేవతలు నాకు సేవకులే. అగ్నిదేవుడు మాయింట బట్టలనుతుకును. యముడుగూడ నాయాజ్ఞ లేనిదే ఎవ్వరిని ముట్టజాలడు. కుంభకర్ణుడు నా సోదరుడు. ఇంద్రుని జయించినట్టి ఇంద్రజిత్తు నాకుమారుడు, నాస్థానమా ఇతరులకు అజేయమగు లంకా పట్టణము, కామధేనువు మాయింటనే నివసించును. కాని మాతల్లికి నిత్యము మిమ్ముల పూజించు కోరిక కలదు. కాన కైలాస సమేతముగ మిమ్ముల మాలంకకు తీసుకొని పోవచ్చితిని. ఇదియే నా కోరిక. నా మనోరథమును సఫలము చేయుడు అనెను. ఆ మాట విని శివుడు రావణా ఈ కైలాసముతో నీకేమి ప్రయోజనము. నా ఆత్మ లింగమును

Scanned by CamScanner



నీకీయదలచితిని. అట్టి లింగమును త్రికాలములయందు పూజించి నా మంత్రమును జపించుము. మూడు సంవత్సరములట్లొ నర్చితివేని నీవే శివుడవగుదువు. నీ లంకయే కైలాసమగును. ఈ లింగమున్న చోట మృత్యుభయము లేదు. ఇట్టి లింగమును దర్శించినంత మాత్రమున సమస్త దోషములు నశించును. ఈ లింగమును మధ్యమార్గమున నెచ్చట నుంచక లంకకు గొనిపొమ్ము. అనగా రావణుడు సంతసించి శివునకు సాష్టాంగముగ నమస్కరించి శివుని వలన ప్రాణలింగమును స్వీకరించి లంకకు పయనమయ్యెను.

ఈ విషయము నారదుడు గ్రహించి చింతనొంది వెంటనే స్వర్గమునకు పోయి దేవేంద్రునితో ఇంద్రా! స్వస్థముగ కూర్చున్నావు. రావణునిచే నీ ఐశ్వర్యము అపహరింపబడెను. అతను శివుని మెప్పించి వారివలన ప్రాణలింగమును వరముగ పొంది

Scanned by CamScanner

పోవుచున్నాడు. ఇదివరకే రావణుని వలన బాధ నొందుచున్నాము. ఈ లింగమే లంకకు చేరెనేని మనకతడజేయుడగును మీరందరు ఆయనకు కింకరులై దాస్యము చేయవలసిన గతిపట్టును. అనగా ఇంద్రుడు భయపడి ఇట్టి స్థితిలో నా కర్తవ్య మేమియో చెప్పుమని నారదుని ప్రార్థించెను. నారదుడు ఇప్పుడు మనము బ్రహ్మను శరణు వేడవలయును. తగిన ఉపాయము వారు చెప్పగలరు అని చెప్పి ఇంద్రుని వెంటనిడుకొని నారదుడు బ్రహ్మలోకమునకు పోయి వారితో జరిగిన వృత్తాంతమంతయు చెప్పెను. బ్రహ్మయు తాను చేయునది ఏమియు లేనందున నారదుని, ఇంద్రుని వెంట పెట్టుకొని వైకుంఠమునకు పోయి జరిగిన వృత్తాంతమంతయు విష్ణుమూర్తితో చెప్పి ఇట్లనెను. ప్రాణలింగమే లంకను చేరినచో రావణుడు మీకును నవధ్యుడగును. కాన ఎట్టి ఉపాయముతోనైన ఇట్టి సంకటము నుండి త్రిభువనములను రక్షించి కాపాడుమని ప్రార్థించెను.

అంతట విష్ణువు మిక్కిలి కోపించి ఎంత నష్టము వాటిల్లెనని వెంటనే కైలాసమునకు పోయి శంకరా! ఎట్టి పనిచేసితివి. రావణుడు క్రూరుడుగదా. పాముకు పాలుపోసి నటుల దురాచారుడైన అతనికి ప్రాణలింగమును ఎట్లిచ్చితివి. దేవతల గతియేమి? అని అనెను అప్పుడు శివుడు నేనేమి చేయుదును. అతని భక్తికి నేను పరవశుడనైతిని. తన శిరమును ఛేదించి వీణగ చేసి సామగానమొనర్చెను. అతడడిగిన నా పార్వతినైనను

Scanned by CamScanner

ఇవ్వసమకట్టితిని. కాని నా ప్రాణ లింగమే యాచించెను అని అనెను. అప్పుడు విష్ణువు శివునితో ఇట్లు మీరు రాక్షసులకు దుర్లభములైన వరములనిచ్చుచుందురు. వారు దేవతలను, బ్రాహ్మణులను పీడించుచుందురు. అట్టి వారల సంహరించుటకు కష్టముల నేను పడుచుండవలయును. అయినదేమో అయినది ప్రాణలింగము నతనికిచ్చి ఎంతకాలమయినది! అతడు లంకను చేరియుండునా? అని ప్రశ్నింప శివుడు అయిదు గడియలయ్యెను. అతను మార్గమధ్యమున నున్నాడు. మీరేదైన ఉపాయమొనర్చి దేవతల సంకటము నుండి తొలగించుడనెను. వెంటనే విష్ణువు సూర్యుడు కనపడకుండునటుల తన సుదర్శన చక్రమును సూర్యునకు అడ్డుపరచి, నారదుని పిలిచి నారదా! నీవు మనోవేగమున పోయి రావణుని గమనమునకు విలంబమగునటుల చేయుము. నేను నా సుదర్శన చక్రముచే సూర్యుడస్తమించునటుల చేసితిని. రావణునకు సకాలమున సంధ్యావందనము చేయు నియమముగలదు. పై విషయము నేనాలోచించెదనని చెప్పి నారదుని పంపెను. తరువాత గణపతిని స్మరించెను. వెంటనే గణపతి రాగా అతనితో విష్ణుమూర్తి ఇట్లనెను. గణనాథా నిన్ను పూజించువారి కార్యములన్నియు ఫలించునట్లు చేసెదవు నిన్ను ఉపేక్షించు వారి కార్యములకు విఘ్నము చేసెదవు. రావణుడు నిన్ను పూజింపక శివుని ఎట్లో మోహింపజేసి అతని వలన ప్రాణ లింగమపహరించి లంకకు పోవుచున్నాడు. నీవు బాలవేషము ధరించి అతనిని మోసము

Scanned by CamScanner

చేయుము. అతనికి సంధ్యా కాలమున సంధ్యవార్చు నియమము కలదు. నేను నారదుని ముందుగా రావణునకు కాల విలంబమగునటుల చేయుమని పంపితిని. మూత్ర విసర్జన కాలమున రావణుడు పవిత్రమగు ప్రాణ లింగమును తన వద్దనుంచుకొనడు. శివుడు ప్రాణలింగమును మార్గమధ్యమున నెచ్చటను, భూమిమీద నుంచవలదని చెప్పెను. ఇట్టి స్థితిలో నీవు బాలుడవయి అతని దృష్టి పథమున బడుము. నిన్ను నమ్మి యతడు ప్రాణ లింగమును నీ చేతికి నిచ్చి సంధ్యావందన మొనర్చుటకు వెడలును. అప్పుడు నీవాలింగమును భూమియందు ప్రతిష్ఠించుము అని చెప్పి విఘ్నేశ్వరునకు ఫలములు మొదలగు భక్ష్యముల నొసంగి పంపెను.

నారదుడు మనోవేగమున వెళ్లి రావణుని సమీపించి ఏమియు తెలియని వానివలె వినయముతో రావణా! తొందరగ పోవుచున్నావు! ఎక్కడ నుండి వచ్చుచున్నావు ఏమి వృత్తాంతము? చెప్పుమనెను. అప్పుడు రావణుడు నేను కైలాసమునకు వెళ్లితిని. శివుడు ప్రసన్నుడయి నాకు ఆత్మలింగము నొసంగెను. అనగా నారదుడు నీవు గొప్ప అదృష్టవంతుడవు. ఆ లింగము యొక్క మహిమ నాకు పూర్తిగ తెలియును. నిజముగ అది ఆత్మలింగమో కాదో నాకు చూపుమనెను. రావణుడు శంకించుచు దూరముగ చేతిలోనున్న లింగమును చూపెను. నారదుడు దానిని చూచి ఇది ప్రాణలింగమే పూర్వము ఒక భయంకర మృగముండెను.

Scanned by CamScanner

దానికి మూడు శృంగములు కలవు. అట్టి మృగమును త్రిమూర్తులు వేటాడి సంహారించిరి. మూడు శృంగములందును మూడులింగములు వారలకు లభించెను. అట్టి లింగమును మూడు సంవత్సరములు ఎవ్వడు పూజించునో వాడు ఈశ్వరుడే కాగలడు. ఈ లింగమున్న స్థానము కైలాసమే కాగలదు. ఇంకను దీని మహిమ చెప్పెదనని చెప్పబోవుచుండ రావణుడు నాకిప్పుడు సమయము లేదు తొందరగ లంకకు పోవలసియున్నది. అనగా నారదుడు నీవు అనేక వేదములెరిగిన వాడవు. సంధ్యాకాలమా సంప్రాప్తమయ్యెను. సంధ్యా కాలమున మార్గమున నడచుట ధర్మము కాదు. నేను నాకు తోచిన విషయమును నీకు చెప్పితిని నేను మాత్రము సంధ్యావందనము కొరకు సముద్రమునకు పోవుచున్నాను అని చెప్పి నారదుడు పోయెను. అదే సమయమున గణపతి బ్రహ్మచారి వేషమును దరించి రావణునకు కనబడునంత దూరములో సమిధల నేరుచున్న వానివలె కనబడెను. రావణుడు "నేను సకాల సంధ్యావందనము చేయునియమము గలవాడను. వ్రతభంగము కాకూడదు. ఈ లింగమును దగ్గర నుంచుకొని సంధ్యావందనము చేయ వీలుగాదు. ఇచ్చటనొక బాలుడు తిరుగుచున్నాడు. బ్రహ్మచారిగ కనబడుచున్నాడు. కాన ఇతని చేతికి లింగమిచ్చి సంధ్యావందన మొనర్చెదను అని విచారించి ఆ బ్రహ్మచారిని సమీపించెను.

గణపతి రావణుడు తన దగ్గరకు వచ్చుట చూచి భయపడిన

Scanned by CamScanner

వానివలె పరుగెత్తసాగెను. రావణుడు ఆ బాలునకు ధైర్యము చెప్పి బాలుడా భయపడకుము. నీ తల్లిదండ్రులెవరు? అని ప్రశ్నించెను. అప్పుడు ఆ బాలుడు మా తల్లిదండ్రులు నీకేమయిన ఋణముండిరా వారితో నీకేమిపని అని అనెను. మా తండ్రి భస్మరుద్రాక్షల ధరించును బిచ్చమెత్తి జీవించును. ఆయన పేరు శంకరుడందురు. మా అమ్మను "ఉమ" యని పిలిచెదరు. నన్ను వదులుము. నాకు భయమగుచున్నది. మా యింటికి నేను పోయెదననెను. అప్పుడు రావణుడు బాలకా! మీ తండ్రి బిచ్చ మెత్తునని చెప్పితివి. మీకు సుఖమెక్కడిది. నా వెంట రమ్ము నాదిలంకా పట్టణము. మా యింట దేవతార్చనము చేయుచుండుము. నీకు మృష్టాన్నము లభించగలదు. అనగా నా మాట విని యాబాలుడు నన్ను వదులుము. మీ లంకలో రాక్షసులుందురు. వారు నన్ను భక్షించెదరు. నేను మీ లంకకు రాను నాకాకలి యగుచున్నది. మా యింటికి వెళ్లి శెనగలు తిని యాకలి తీర్చుకొనియెదను. అనగా రావణుడు అతనినెట్లో బ్రతిమిలాడి బాలకా ఇపుడే సంధ్యవార్చి వచ్చెదను. అంతవరకు ఈ లింగమును పట్టుకొని యుండుము. అన అప్పుడా బాలుడు నేను బాలుడను బ్రహ్మచారిని ఇంత బరువైన లింగమును మోయజాలను. నాచేయి వదులుము. పుణ్యముండును అని నిరాకరించినను ఎట్లో ఆ బాలుని బ్రతిమిలాడి అతని చేతికి లింగమునిచ్చి రావణుడు సంధ్యావందనము కొరకు సముద్రతీరమునకు పోవుచుండ, గణపతి రావణా నీవు శీఘ్రముగ

Scanned by CamScanner



రమ్ము. మూడు పర్యాయములు పిలిచెదను. అంతలో నీవు రావేని లింగమును భూమి యందుంచెదను. సంశయింపబనిలేదు అని కేక పెట్టెను. అప్పుడు దేవతలు ఏమి జరుగునో యని విమానములయందుండి నిరీక్షించుచుండిరి. రావణుడు ఆర్ఘ్యప్రదాన మొనర్చుచుండ లింగము భరువగుచున్నది. శీఘ్రముగ రమ్మనెను. రావణుడు హస్తసంకేతముతో వచ్చెదనని సూచించి అంగన్యాస పూర్వకముగా గాయత్రి అనుష్ఠానమును మౌనముగా చేయుచుండ వెనుకటి వలెనే రెండు పర్యాయములు పిలిచి రావణుడు ధ్యానమగ్నుడై వినియో వినకయో రానందున ఆకసమున విమానములందుండి నిరీక్షించెడి దేవతలు సాక్షులుగానుండ విష్ణుమూర్తిని మనసా స్మరించి సముద్ర తీరమందలి భూభాగమున నా లింగమును స్థాపించెను. దేవతలు సంతోషముతో పుష్ప వర్షమును గురిపించిరి.

ఇంతలో రావణుడు సంధ్యావార్చి శీఘ్రముగ వచ్చి లింగమును

Scanned by CamScanner

భూమియందుండుట చూచి ఓరీ మూర్ఖా! వంచకా నీవు బుద్ధి పూర్వకముగ నిట్లొనర్చితివి. అని ఆ బాలుని కొట్టపోవగా నేనేమి తప్పు చేసితిని. నన్నెందులకు కొట్టెదవు? మా నాయనతో చెప్పెదనని భయపడి ఏడ్చుచున్నవానివలె తప్పించుకొని పారిపోయెను. రావణుడు చేయునదేమియు లేక తన యిరువది చేతుల తోడను లింగమును పెకిలించ యత్నించెను భూమి కంపించెనే గాని లింగము కదలదాయెను. అంత బలశాలియైన రావణుని బలము సైతము ఆ ప్రాణలింగము పట్ల నిరర్థకమైనందున ఆ ప్రాణలింగమునకు మహాబలేశ్వరుడను సార్థకనామము లోకవిఖ్యాతమయ్యెను. అతని చేతి యొరిపిడికి ఆ లింగము గోకర్ణము యొక్క(ఆవు చెవి యొక్క) ఆకృతి నొందినందున గోకర్ణాకృతి లింగమచట నుండుటచే ఆ క్షేత్రమునకు గోకర్ణమను నామము గూడ సిద్ధించెను. రావణుడు చేయునది లేక అచటనే శివుని గూర్చి తపమాచరించి వరముల నొందెను. అప్పటి నుండియు దేవతలందరు శివునినచట భక్తితో నారాధించుచున్నారు. ఈ క్షేత్రము యొక్క మహిమ స్కాందపురాణమున విపులముగా వర్ణించబడినదని సిద్ధముని నామధారకుని గూర్చి గోకర్ణ క్షేత్రము యొక్క చరిత్రమును వర్ణించెను.

సిద్ధముని నామధారక సంవాద రూపమగు గురుచరిత్ర యందు నారవ అధ్యాయము సమాప్తము.

Scanned by CamScanner

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ ప్రకాశయామాస సిద్ధముఖాత్, స్థాపన మాడితః ।
మహాబలేశ్వరస్యైష, శ్రీదత్తశ్శరణంమమ ॥

భావము:- రావణుడు శివుని మెప్పించి వారి వలన ప్రాణ లింగమును స్వీకరించుట. రావణుడు ప్రాణలింగమును లంకకు తీసుకొని పోవుచుండ దేవతలచే ప్రార్థింపబడి గణపతి యుక్తితో రావణుని ప్రాణ లింగమును గ్రహించి సముద్ర తీరమున స్థాపించుట.

"ఓమ్ ఈశా వాస్యమిద్గం సర్వం యత్కించ జగత్యాం జగత్ ।
తేన త్యక్తేన భుఞ్జథా మాగృధః కస్య స్విద్ధనమ్"

ఈశావాస్య-ఉపనిషత్తు-౧

తా॥ ఈ జగత్తులో నామ రూపాత్మకమైన స్థావరజంగమ పదార్థములు ఏవేవి కలవో అవియన్నియు ఈశ్వరుని ద్వారా ఆచ్ఛాదనీయమైయున్నవి కనుక అట్టి నామరూపాత్మకమైన ప్రపంచమును త్యాగము చేసి తన వాస్తవికమైన స్వరూపము యొక్క పాలన చేయుము. గ్రద్ధ వత్తుగ లోలుపుడవు (లోభివి) గాకుము. ఎవ్వరి ధనమును ఆశించకుము.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

ఏడవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

మహాదేవం మహేశానం మహేశ్వర ముమాపతిం ।
మహాసేన గురుంవందే మహాభయం నివారణం ॥
హరహర మహాదేవ.

నామధారకుడు సిద్ధమునిని గూర్చి స్వామీ గోకర్ణ క్షేత్రమున నెవ్వరయిన వరములనొందిరా! చెప్పుడని ప్రశ్నించ సిద్ధమునీశ్వరు డిట్లు చెప్పుచుండెను.

నామధారకా: శిష్యశిరోమణిః గోకర్ణ క్షేత్రమహిమను చెప్పుచున్నాను. వినుము. పూర్వము ఇక్ష్వాకు వంశమున మిత్రసహుడను రాజు ఒకడుగలడు, అతను శూరుడు, స్వధర్మరతుడు బలాఢ్యుడు దయానిధియు. అతనొకనాడు అడవికి వేట నిమిత్తము వెడలెను. అచ్చటనొక భయంకరుడైన దైత్యుని చూచెను. తాను ధనస్సును ధరించి అతని మీద బాణముల వర్షింపజేసెను. ఆ రాక్షసుడు నేలకూలెను. అతను చచ్చుచు తన

Scanned by CamScanner

సమీపమున నున్న తన సోదరునితో నేనా చనిపోవుచున్నాను. నన్ను చంపిన ఈ రాజులకు నీవు ఎటులయిన అపకారము చేయుము, అట్లు చేసితివేని నా ఆత్మ శాంతించునని చెప్పి వాడు మరణించెను. వాడి సోదరుడు కామరూపధరుడు గాన నొక మానవ రూపము ధరించి రాజు వేట నుండి తన నగరమునకు వచ్చుచుండ రాజును కలసి నమ్రభావముతో మీ వద్ద సేవ చేయుచు భృత్యుడనై ఉండెదను. అంగీకరింపుడని ప్రార్థించెను. రాజు అతను కపటియని గ్రహించక అతని సేవకు అంగీకరించెను. వాడు రాజుకు నమ్మకము కలుగునటుల ప్రవర్తించుచు వినయముతో సేవించుచుండెను. ఇట్లుండ మిత్రసహుని యింట పితృశ్రాద్ధము సంప్రాప్తమాయెను. అతను వశిష్ఠాదుల భోక్తలుగ నిమంత్రణము చేసెను. శ్రాద్ధమునకు కావలసిన శాకపాకముల సమగూర్చు అధికారము నీ కపట సేవకుని పై నుంచెను. వాడు ఇదియే సమయమని గ్రహించి వంట వానిని వశపర్చుకొని నర మాంసమును శాకములలో నొకటిగ తయారు చేయించెను. భోజన కాలమున పత్రముల యందు శాకపాకముల వడ్డింపబడెను. వశిష్ఠుడు నరమాంసము శాకముగ వడ్డింపబడుట గ్రహించి రాజును గూర్చి మహర్షులమైన మాకు నరమాంసము వడ్డించితివి. కాన నీవు నర మాంసము భక్షించు బ్రహ్మరాక్షసివి అగుమని శపించెను. అప్పుడు రాజు నాకా విషయము తెలియదు. నేను బుద్ధిపూర్వకముగ నాపని చేసి యుండలేదు. నిష్కారణముగ నన్ను ఇట్లు శపించితిరి గాన తిరిగి శపింతునని ఉదకము

Scanned by CamScanner

పట్టుకొని శపింప నుద్యుక్తుడయ్యెను. అప్పుడు అతని భార్యయగు మదయంతి గురువును శపించు అధికారము మనకు లేదు, అని చేయి పట్టుకొని వారించ, రాజు చేయునది లేక మంత్రించబడిన ఆ శాపోదకమును వేరొకచోట పోసిన భూతహింస యగునని భావించి తన పాదముల మీదనే పోసికొనెను. అందుచే అతనికి ఆనాటి నుండియు కల్మాష పాదుడను నామము వచ్చెను. అప్పుడు అతని భార్యయగు మదయంతి వశిష్ఠుని గూర్చి స్వామి మమ్ముల నుద్ధరింపుడు. శాపమునకు అంతము సెలవిండని ప్రార్థింప వశిష్ఠుడు కొంత శాంతినొంది పన్నెండు సంవత్సరములకు ఇతను శాపము నుండి విముక్తి పొందగలడు అని చెప్పి వెడలెను.

మిత్రసహుడు బ్రహ్మ రాక్షస రూపము ధరించి నిర్మానుష్య ముగ అరణ్యమున మనుష్యులను,, పశువులను భక్షించుచు కాలము గడుపుచుండెను. ఒక రోజున అతను అరణ్య మార్గమున పోవుచున్న ఒక బ్రాహ్మణ దంపతుల చూచి వ్యాఘ్రము పశువు మీద పడునట్లు అందలి బ్రాహ్మణుని మీద పడెను అప్పుడు అతని భార్య గడగడ వణకుచు ఆ బ్రహ్మ రాక్షసుని పాదములపై బడి తండ్రీ నా సౌభాగ్యమును కాపాడుము. నా ప్రాణేశ్వరుని వదులుము. నన్ను భక్షించుము. భర్తలేని స్త్రీ జన్మ వ్యర్థము గదా, వేదశాస్త్ర పారంగతుడయిన ఈ నా భర్తను రక్షించినచో పుణ్యము ఘటిల్లును. నన్ను నీ కుమార్తెగా భావించుము అని

Scanned by CamScanner

ఎంత ప్రార్థించినను, ఆమె వాక్యమును పెడచెవిని పెట్టి ఆ బ్రాహ్మణుని భక్షించెను. అప్పుడామె తన భర్త మరణించుట చూచి ఆ బ్రహ్మరాక్షసునితో ఓరీ నీవు సూర్యవంశపు రాజువు శాపము వలన బ్రహ్మరాక్షసివైతివి పన్నెండు సంవత్సరములకు నీకు శాపవిమోచన మగును. నా భర్తను హింసించి నా సుఖమునకు భంగ మొనర్చితివి. కాన శాపాంతమయినను నీ భార్యతో నీవు కలసిన యెడల మరణించెదవు గాక అని శపించి తన భర్త ఎముకలతో సహగమనము చేసెను. పండ్రెండు సంవత్సరములకు శాపవిముక్తి నొంది తన పట్టణమునకు వెడలెను. అప్పుడు అతని భార్య మదయంతి కామాతురురాలై సమీపించ తాను బ్రహ్మ రాక్షసియై యున్న సమయమున బ్రాహ్మణ స్త్రీ చేత శపింపబడిన వృత్తాంతమును భార్యకు తెలియజేసి ఆమెను నివారించెను ఆమె కడు దుఃఖించెను. అతనిచే సంహరింపబడిన బ్రాహ్మణుడు బ్రహ్మ పిశాచమై వెంటబడెను. ఆ రాజు ఎవ్వరు ఏమి చెప్పిన ఆ దానములు చేసెను. తీర్థ క్షేత్రముల పర్యటించెను. కాని బ్రహ్మరాక్షసి ఘోరరూపమున అతనిని వెంబడించుచునే యుండెను. ఒకనాడు ఆ రాజు దైవ వశమున మిథిలానగర సమీపమున సంచరించుచు శ్రమచే ఒక వృక్షపు నీడకూర్చుండెను. అచ్చటికి సాక్షాత్తు రుద్రుడా అనునట్లు ప్రకాశించు గౌతముల వారు శిష్య సమేతముగా వచ్చిరి. రాజు వారి పాదములకు దీనుడై నమస్కరించ గౌతముడు రాజును గూర్చి మీరాజ్య మేమయ్యెను. నీవు

Scanned by CamScanner

చింతాక్రాంతుడవై ఇట్లు వనముల సంచరించుటకు కారణమేమి అని యడుగ రాజు దుఃఖితుడై తనకు బ్రహ్మహత్య పాతకము ఘటించిన వృత్తాంతమంతయు తెలియచేసి ఇట్లు చెప్పెను.

స్వామీ! ఈ బ్రహ్మహత్య నివృత్తి కొరకు నేను ఎన్నియో వ్రతము లాచరించితిని. అనేక క్షేత్రముల పర్యటించితిని. కాని ఈ బ్రహ్మహత్య నన్ను ఘోరరూపమున వెంబడించుచునే యున్నది. నేడు మీ దర్శనమయ్యెను. నా జన్మ ధన్యమయినది. నా కష్టములు నేటికయినను తొలుగునని నమ్ముచున్నాను అని చెప్పుచు వారి పాదముల మీద పడి దుఃఖించ, దయా సముద్రుడగు గౌతముడు అతనితో ఓ రాజా! భయపడకుము, శంకరుడు మృత్యుంజయుడు, నిన్ను రక్షించును. మహా పాపముల నశింపజేయు పరమపావనమయిన ఒక క్షేత్రమును గూర్చి నీకు చెప్పుచున్నాను వినుము. గోకర్ణమను క్షేత్రమొకటి కలదు. దానిని స్మరించినంతనే బ్రహ్మ హత్యాది పాతకములన్నియు నశించును. అది శివునకు నివాస స్థానమగు కైలాసముతో సమానము. గోకర్ణక్షేత్ర దర్శనము వలననే పాతకములు నశించును. ఇంద్రాది దేవతలందరు అచ్చట తపస్సు చేసి సిద్ధి నొందిరి. అచ్చట చేసిన తపస్సు క్షేత్ర ప్రభావము వలన లక్ష గుణితమగును. విష్ణుమూర్తి ఆజ్ఞననుసరించి గణపతి అక్కడ శివుని ప్రతిష్ఠించెను. బ్రహ్మ విష్ణువు, అష్టవసువులు, గోకర్ణము యొక్క పూర్వ ద్వారమున వసించి శివుని పూజించుచుందురు. వరుణుడు మొదలగు

Scanned by CamScanner

దేవతలు పడమటి ద్వారమున నివసించి చంద్రమౌళిని ప్రేమతో అర్చింతురు. కుబేరుడు, భద్రకాళి,సప్త మాతృకలు, మొదలగు వారు ఉత్తరపు ద్వారమున నివసించి అచ్చటి మహాబలేశ్వరుని ఆరాధింతురు. విశ్వామిత్రుడు, జాబాలి, జైమిని అచ్చట శివుని ఆరాధించి తపస్సిద్ధిగాంచిరి. శౌనకాది మహర్షులు నారదుడు మొదలగు దేవఋషులు సిద్ధులు సాధ్యులు. అచ్చట శివుని ఉపాసింతురు. అచ్చట శివుని పూజించు వారికి మహాబలేశ్వరుడు వారి మనోరథముల తప్పక నెరవేర్చును.

రావణుడు కుంభకర్ణుడు విభీషణుడు మొదలగు వారును నిత్యము వచ్చి శివుని ఆరాధించి పోవుచుందురు. భక్తులు తమ పేర్లతో అచ్చట శివలింగములను గూడా స్థాపింతురు. అందు అసంఖ్యాకములగు లింగములు కలవు. వేయేల ఆ క్షేత్రమందలి పాషాణములన్నియు లింగములే, అందలి ఉదకమంతయు తీర్థమే ఆ లింగము సప్తపాతాళముల నుండి మహోన్నతమై పూర్వ యుగములందు ప్రకాశించెడి కలియుగమున సూక్ష్మరూపముగ కనబడును. ఈ గోకర్ణక్షేత్రము పశ్చిమ సముద్ర తీరమున కలదు. అచ్చట చేయబడిన శివపూజలేమి, వ్రతము లేమి, బ్రాహ్మణ సంతర్పణములేమి స్వల్పముగ చేయబడినను అనంత ఫలప్రదములగును. శివరాత్రి మొదలగు పుణ్యకాలముల యందు అచ్చట మహాబలేశ్వరుని పూజించుట వలన వచ్చు ఫలము ఎవ్వరి కేనియు చెప్ప శక్యము కాదు. మాఘ

Scanned by CamScanner

మాసమున శివరాత్రియందు నిశీథకాలమున ఒక బిల్వ పత్రమును శివునికర్పించుట వలన వచ్చెడి పుణ్యమును ఆదిశేషుడయినను చెప్పజాలడు. ఇట్టి నిరుపమానమగు క్షేత్రమున్నను దీని మహిమనెవ్వరు వినరో అట్టివారు బధిరులుగ, మూఢులుగ భావింపబడుదురు. శివరాత్రినాడు అచ్చట చేసిన ఉపవాసము, జాగరణము స్వర్గ మార్గమునకు సోపాన మనవచ్చును. అచ్చటి తీర్థముల స్నానమొనర్చి మహాబలేశ్వర లింగమును పూజించి మానవుడు నిస్సంశయముగ పాపవిముక్తుడు కాగలడు. అని గౌతముడు చెప్ప మిత్రసహుడు ఆమునితో స్వామీ గోకర్ణ క్షేత్ర మహాత్మ్యమును మీరు విస్తరించి సెలవిచ్చితిరి. ఆ క్షేత్రమున నెవ్వరయిన పాప విముక్తి నొందినటుల నిదర్శనమేమయిన కలదా కృపతో సెలవిండని ప్రశ్నించ గౌతముడిట్లనెను.

రాజా వినుము అనేక వేలమంది అచ్చట పాపవిముక్తి నొందుట నాకు తెలియును. అందు నేను ప్రత్యక్షముగ కాంచిన ఒక దృష్టాంతము నీకు చెప్పుచున్నాను వినుము. నేనొక సంవత్సరము శివరాత్రికి అచ్చటకు యాత్రకు పోయితిని. అనేకవేల మంది యాత్రికులు వచ్చిరి. మధ్యాహ్న కాలమున నేనొక వృక్షచ్ఛాయయందు కూర్చొని యుంటిని. అచ్చటకొక చండాల స్త్రీ వృద్ధురాలు, అంధురాలు, కుష్ఠురోగముచే పీడితురాలై ఎండలో తూలుచు వచ్చి నాకు కొంత సమీపమున చెట్టు నీడను క్రిందపడి ప్రాణములత్యజించెను. అదే సమయమునకు కైలాసము

నుండి సూర్యునివలె ప్రకాశించు నొక విమానము వచ్చెను. అందుండి శివదూతలు నలుగురు మణికుండల కిరీటముల ధరించి శూలములు చేతపూని దేదీప్యమానమగు కాంతితో ప్రకాశించుచు వచ్చి మరణించిన చండాలస్త్రీని కైలాసమునకు కొనిపోవ నుద్యుక్తులయిరి. నేను విభ్రాంతినొంది వారలనిట్లు ప్రశ్నించితిని. శివదూతలారా! కుక్కను సింహాసనమున కూర్చుండబెట్టుదురా? ఇట్టి చండాల స్త్రీని మీరు విమానములో కైలాసమునకెట్లు తీసికొని పోవుదురు. ఈమె జన్మాదిగా పరమపాపి, పశుమాంసము భక్షించు చండాలురాలు, అంతియేగాక కుష్ఠురోగముచే పీడింపబడుచున్నది. ఈమె ఎక్కడ, కైలాసమెక్కడ. జ్ఞానముగాని జ్ఞాన సాధనముగాని దయా సత్యములుగాని ఈమెయందు వెతికినను కానరావు. శివపూజ ఎరుగదు. శివమంత్ర జపమనిన నేమియో నీమెకు తెలియదు. దానధర్మము గాని, శివరాత్రి ఉపవాసముగాని ఆచరించినదిగాదు. ఇట్టి స్త్రీకి కైలాస ప్రాప్తియెట్లు? ఇది నాకు కడు ఆశ్చర్యముగ నున్నది. నాసంశయమునకు తగిన సమాధానము చెప్పుడని శివదూతల నడుగ వారు నాతో నామె పూర్వజన్మ వృత్తాంతము నిట్లు చెప్పదొడగిరి.

గౌతమ మహర్షీ! వినుము. పూర్వ జన్మమున నీమెయొక బ్రాహ్మణ కన్య. పేరు సౌదామిని. చక్కని ఆకారము కలది యుక్తవయస్సు రాగా తండ్రి ఈమెను ఒక సామాన్య

Scanned by CamScanner

బ్రాహ్మణునికిచ్చి వివాహము చేసెను. కొలది కాలమునకే భర్త మరణించెను. అప్పుడు ఈమె తల్లిదండ్రుల గృహమున నివసించి యౌవనములో నున్నందున కామవికారము నాపుకొనలేక రహస్యముగ వ్యభిచారము చేయ ప్రారంభించెను. కొంత కాలమును తల్లి దండ్రులు ఈమె దుర్వృత్తిని గ్రహించి కులము నుండి బహిష్కరించి తాము ప్రాయశ్చిత్తము చేసికొని శుద్ధులయిరి. అప్పటి నుండియు ఈమె సిగ్గు విడిచి ఆ నగరమందే ఒక వైశ్యునితో రమించుచు, మద్య మాంసముల భక్షించుచు స్వేచ్ఛగ సంచరించుచుండెను. ఒక రోజు కల్లు త్రాగి ఒడలు తెలియక మాంసమును భక్షించనుద్దేశించి కత్తి చేతబూని తన పశువుల దొడ్డిలోనికి వెళ్ళి చీకటిలో మేకయని భ్రమించి ఆవు దూడను వధించి కొంత భక్షించి దాని తల మాత్రము ఇంట దాచెను. మరునాడుదయము, ఆవును పాలు పితుక గలందులకు వెళ్ళిచూడ అది మేకయే కనబడెను ఆవుదూడ లేదు. ఇంటిలోనికిపోయి శిరమును చూడ ఆవుదూడ తలగా గోచరించెను. ఆ సమయమున దాని నోటినుండి పశ్చాత్తాప పూర్వకముగ శివా! చంద్రమౌళి: ఎంత పాపమాచరించితిని, అను వాక్కు వెలువడెను. భర్త చూచి కోపించుననని భావించి ఆ శిరస్సును, ఎముకలను, చర్మమును దూరముగ భూమిలో పాతివేసి ఏడ్చుచు భర్త రాగా రాత్రి పెద్దపులి వచ్చి ఆవుదూడను మ్రింగివేసెనని అబద్ధమాడెను. ఇట్లు ఎన్నియో పాపము లాచరించి మరణించెను.

Scanned by CamScanner


యమదూతలు ఈమెను యమలోకమునకు తీసికొని వెడలిరి. అచ్చట యమయాతనల ననుభవించి గోహత్యాపాపమువలన చండాల స్త్రీ అయి ఈ జన్మలో జన్మించెను. సరిగ చూడని దోషముతో అంధురాలయ్యెను. వ్యభిచార దోషమును బట్టి కుష్ఠురోగి అయ్యెను. కొలది కాలము తల్లితండ్రులు పోషించిరి. వారును మరణించిరి. అచ్చటచ్చట యాచించి ఉదరపోషణము చేయుచుండెను. మార్గమున పడియుండి వచ్చుపోవు వారల యాచించుచుండెను. ఇట్లుండ వృద్ధాప్యము సమీపించెను. మాఘ మాసము వచ్చెను. ఎంతో మంది దారాపుత్ర సమేతముగ శివభజన లొనర్చుచు గోకర్ణ క్షేత్రమును గూర్చి పోవుచుండిరి. ఈమె గూడ వారితో పూర్వజన్మలో ఆవుదూడను చంపినపుడు శివశివ చంద్రమౌళి అని ఉచ్చరించిన పుణ్యవిశేషముచే గోకర్ణము పోవసంకల్పించెను. వారలతో కలసి ఎట్లో గోకర్ణము చేరెను. అచ్చట ఒకచోట కూర్చొని పుణ్యాత్ములారా! నేను పాపాత్మురాలను ఆకలి యగుచున్నది. ఏమి అయిన ధర్మమొనర్చుడు అని చేతులు చాచి శివరాత్రినాడు శివుని పూజించ వెడలు యాత్రికుల దీనస్వరముతో యాచించుచుండెను. శివరాత్రి యగుటచే యాత్రికులు ఉపవాస నియమము కలవారుగాన ఎవ్వరును ఏమియు ఈమెకు తినుటకు ఆహారము ఇవ్వరయిరి ఇంతలో రాత్రి అయ్యెను. ఒక భక్తుడు శివపూజకు పోవుచు ఈమె దీనాలాపమువిని తన చేతిలో నున్న మారేడు దళములలో నొక దానిని "ఇదియే నా వద్ద కలదు. ఇంకనేమియు లేదని చెప్పుచు


Scanned by CamScanner

ఆమె చేతిలో పడవేసెను. అప్పుడామె గ్రుడ్డిదగుట వలన చేతితో తడిమిభక్ష్య పదార్థము కాదుగదా నాకెందుల కని విసిరివేయ దైవయోగముచే నాబిల్వదళము అచ్చటనున్న శివలింగము పై బడుట తటస్థించెను.

ఆ రోజున ఆహారము లేకపోవుటచే ఉపవాసము నంభవించెను. ఆకలి బాధచే నిద్రపట్టనందువలన జాగరణముగూడ సంప్రాప్తమయ్యెను. బిల్వదళముచే శివుని పూజించిన ఫలముగూడ ఆమెకు సిద్ధించెను. ఈ విధముగ అయత్నముగ నామెకు శివరాత్రి వ్రతము నాచరించు భాగ్యము లభించెను. ఇప్పుడు ఈమె కీవిధముగా మరణకాలము సంప్రాప్తమయినది. కాన శివుడు సంతసించి ఈమెను కైలాసమునకు తోలుకొని రాగలందులకు ఈ విమానమునిచ్చి మమ్ముల పంపెను. ఈమె పాపములన్నియు నశించెను. శివుని ప్రేమకు పాత్రురాలయ్యెను. అని చెప్పుచు శివదూతలు కొంత అమృతమును ఆమెపై చిలకరించగా ఆమె దివ్యదేహమును ధరించెను. వారు అప్పుడామెను విమానము నధిష్ఠింపచేసి కైలాసమునకు కొనిపోయిరి. ఇది అంతయు నేను ప్రత్యక్షముగ చూచిన విషయము. కావున ఓరాజా నీవు సంశయమును విడనాడి గోకర్ణమునకు పొమ్ము. నీ పాపము క్షయించును. బ్రహ్మహత్య నిన్ను వదులును. అని చెప్ప గౌతముని ఆజ్ఞతో నా మిత్రసహుడు గోకర్ణక్షేత్రమునకు వెడలెను. అతను ఆ

Scanned by CamScanner





Scanned by CamScanner

క్షేత్రమును ప్రవేశించినంతనే ఆ బ్రహ్మహత్య అతనిని వదలెను కాన ఓ నామధారకా! గోకర్ణము అట్టి పరమపావనమగు క్షేత్రమగుటచే శ్రీపాద శ్రీవల్లభుల వారు అచ్చట మూడు సంవత్సరములు నిలుచుట తటస్థించినది. అని సిద్ధముని నామధారకునితో గోకర్ణక్షేత్రమును గూర్చి చెప్పెను.

ఇది గురుచరిత్రమున ఏడవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ చండాల్యాపి యతో ముక్తా
గోకర్ణేతత్ర యో వసత్
లింగతీర్థ మయే త్ర్యబ్ధం
శ్రీ దత్త శ్శరణం మమ॥

తా॥ చండాల స్త్రీ దైవయోగమున గోకర్ణ క్షేత్రమునకు వచ్చి శివరాత్రి శివునిమీద తెలియక బిల్వదళ మర్పించినందున విమానము నధిష్టించి కైలాసమున కేగెను.

"జన్మాద్యస్యయత:"

మహర్షి శ్రీ వేదవ్యాస రచిత బ్రహ్మసూత్రములు-౧-౧-౨

తా॥ జడ-చేతనాత్మకమై, చిత్రవిచిత్రమైన ఈ జగత్తు యొక్క ఉత్పత్తి, స్థితి మరియు ప్రళయము యెవ్వనిచే జరుగుచున్నవో అట్టి సర్వశక్తిమంతుడే పరబ్రహ్మ పరమాత్మయని చెప్పబడును.

Scanned by CamScanner

శ్రీ గురుచరితము

ఎనిమిదవ అధ్యాయము

శ్రీ గణేశాయనమః ఓం శ్రీ గురుదత్తాత్రేయాయనమః
ఓమ్ అవధూత చింతనమ్ శ్రీ గురుదేవదత్త జయఓమ్

శ్రీపాదుల వారు గోకర్ణ క్షేత్రమున మూడు సంవత్సరములు నివసించి అచ్చటి నుండి శ్రీశైలము గూర్చి వెళ్లిరి అచ్చట నాలుగు నెలలుండి నివృత్తిసంగమమను క్షేత్రమున స్నానమొనర్చి కురుపురము ప్రవేశించిరి. మహాత్ముల దర్శనమే సర్వతీర్థముల ఫలముల నొసంగును. అయినను వారు లోకోద్ధరణము కొరకు తీర్థక్షేత్రముల పర్యటన మొనర్చుచుందురు. కురుపురము కృష్ణానదీ తీరమున గలదు. శ్రీపాదుల వారు ఆ క్షేత్రముననుండ వారి మహిమ విఖ్యాతమయ్యెను. అచ్చట వారిని సేవించు భక్తులు సంతానకాములయి సంతానమును, దరిద్రులు సంపదలను పొందుచుండిరి. వారచ్చటనుండ వారు మరియొక అవతారమును స్వీకరించవలసిన సందర్భమేర్పడెను. నాయనా! నామధారకా! ఆ వృత్తాంతమును వినుము.

ఆ గ్రామమున వేదశాస్త్ర పారంగతుడగు నొక బ్రాహ్మణుడు

కలడు. ఆయనకు పరమ పతివ్రతయగు నొక భార్యగలదు. ఆమె పేరు అంబిక. అనేకమంది పుత్రులుపుట్టి మరణించిరి. చివరకు వారికొక కుమారుడు దైవానుగ్రహము వలన జన్మించి బ్రతికెను. కాని అతను మందమతి. ఎనిమిదవ ఏట తండ్రి ఉపనయన మొనర్చి వేదమును చెప్ప ప్రారంభించెను. కాని ఒక మంత్రమయినను ఆ బాలుడు నోటనుచ్చరించ సమర్థుడు కాకపోయెను. అప్పుడు తండ్రి అయ్యో ఎంత కష్టము పూర్వజన్మమున ఎట్టి పాపమొనర్చితినో, ఇటువంటి మూర్ఖుడగు పుత్రుడు ఏల జన్మించెను అని విచారపడి బాలుని శిక్షింపసాగెను. దానికి వాని భార్య మనకు లేకలేక ఒకడు మాత్రమే జీవించియున్నాడు. వాడు పురాకృత కర్మ వలన మందమతి యయ్యెను. మీరు వానిని కొట్టి ఏమి ప్రయోజనము? ఇక మీద వానిని దండించితిరేని నేను ప్రాణత్యాగ మొనర్చెదననెను. అప్పుడు ఆ బ్రాహ్మణుడు చేయునది లేక తన దురదృష్టమునకు వగచెను. కొలది కాలముననే ఆ బ్రాహ్మణుడు మరణించెను. విధవరాలైన ఆ బ్రాహ్మణ స్త్రీ దారిద్ర్యముతో బాధపడుచు యాచనవృత్తితో మూఢుడగు కుమారుని పోషించుచుండెను. బాలునకు వివాహ వయస్సు వచ్చెను గాని మూఢుడని ఎవ్వరును, పిల్లనివ్వరైరి. అందరును ఈ బాలుని చూచి మూఢా సిగ్గయిన లేదాః తల్లి యాచించి తెచ్చిన అన్నము తిని బ్రతుకుచున్నావు మీ తండ్రి వేదశాస్త్రజ్ఞుడయియుండ నీవు అతనికి కళంకము తెచ్చితివి. పశువువంటి నీ జన్మచే మీ పితరులును అధోగతి

నొందెదరు నీళ్లు మోసి అయినను జీవించుము? లేదా ప్రవాహములో పడి చనిపొమ్ము అని దూషించిరి.

ఆ బాలుడును వారి మాటలకు కడుదుఃఖించి తన తల్లితో అమ్మా నేను తెలివి తక్కువ వాడనగుటచే అందరు నన్ను నిందించుచున్నారు కాన నేను ప్రవాహములో పడి చచ్చెదను అనెను. తల్లియు దుఃఖ సముద్రమున మునిగి బాలునితో పాటు తానును కృష్ణలో పడి దేహత్యాగ మొనర్చగలందులకు సన్నద్ధురాలాయెను. ఇంతలో వారి అదృష్టవశమున శ్రీ పాదుల వారు అచ్చటకు స్నానము నిమిత్తము వచ్చిరి వారి పాదములకు ఆ బ్రాహ్మణ స్త్రీ నమస్కరించి స్వామీ మేము ఈ ప్రవాహమున పడి మరణించ నిశ్చయించుకొంటిమి. మాకు ఆత్మహత్యా దోషము లేకుండునటుల మీరనుగ్రహించుడని ప్రార్థించెను. ఆ మాట వినిదయానిధియగు శ్రీ పాదులవారు ఆమెతో మీకు ఏమి సంకటము ప్రాప్తమయ్యెను. దుస్త్యజములగు ప్రాణములనెందుకు విడువ సమకట్టితిరి అని ప్రశ్నించెను. అప్పుడు ఆమె స్వామీ ఈ బాలుడు నా కుమారుడు, మిక్కిలి మందమతి అందరు ఇతనిని దూషించుచున్నారు. వీని తండ్రి వేదశాస్త్ర పారంగతులు అట్టి వారి గర్భమున ఈ మందమతి ఏల జన్మించెను? నాకు జన్మాంతరమున నైన మీవంటి సత్పుత్రుడు కలుగుటకు ఏదయిన ఉపాయమున్న సెలవిండు. మా భాగ్యవశమున నేడు మీ దర్శనమయ్యెను. మీరు శరణాగత రక్షకులు. నేను ఈ

Scanned by CamScanner

సంసారములో జన్మించి ఒక్క సుఖమయిన 'నెఱుగను ఎందరో కుమారులు గలిగిపోయిరి. నా సౌభాగ్యమా నష్టమాయెను. అజాగళస్తనమును బోలిన ఈ మూర్ఖపు బాలుడు మాత్రము కలడు. వాడివలననేమియు ప్రయోజనము లేదు. రాబోవు జన్మలోనయిన ఎట్టిపుత్రుని వలన పితురులకు మోక్షము సిద్ధించునో, ఎవ్వనిని సర్వులు పూజింతురో అట్టి లోక పూజ్యుడయిన పుత్రుడు నాకు కావలయునను నాస కలదు. అందులకేమయిన ఉపాయమున్న సెలవిండని ప్రార్థించెను.

ఆ మాటలు విని శ్రీపాదుల వారు దయగలవారై అమ్మా నీవు శివుని ఆరాధించుము. నీవు కోరిన లక్షణములు గల హరియంతటి కుమారుడు నీకు వచ్చు జన్మమున గలుగగలడు. పూర్వమొక గోపిక ప్రదోషకాలమున ఈశ్వరా రాధనము చూచిన పుణ్యముచే కృష్ణుడామెకు పుత్రుడయ్యెను కాన నీవు ఈశ్వరుని ఆరాధించితివేని శ్రీమహావిష్ణువే తప్పక నీకు కుమారుడు కాగలడు. అని చెప్ప ఆ బ్రాహ్మణ స్త్రీ స్వామీ ఆ గోపిక ఎవ్వరు? ఎప్పుడు శివపూజ చూచెను. ఆ వ్రతమేమియో నాకు విశదముగా చెప్పుడని శ్రీపాదుల వారి పాదములయందు శిరముంచి నమస్కరించెను.

అప్పుడు శ్రీపాదుల వారిట్లు చెప్పుచుండిరి

స్కాందపురాణమున ఈశ్వరుని మహిమను ప్రకటించు ఒక


Scanned by CamScanner

కథ కలదు, అదియే నీకు చెప్పుచున్నాను. వినుము. ఉజ్జయిని అను ఒక పట్టణము గలదు. దానిని అతిధార్మికుడగు చంద్రసేనుడను నొక రాజు పాలించుచుండెను. అతని వద్ద చింతామణి యనునొక రత్నము కలదు. ఆ రత్నము యొక్క ప్రకాశము సోకినంతనే ఇనుము బంగారమగును. ఆ రాజు యొక్క భక్తికి సంతసించి శివుడతనికి ఆ రత్నము ననుగ్రహించెను. ఇతని వద్ద ఇట్టి రత్నముండుట ఇతర రాజులు గ్రహించి ఆ రత్నమును సామదానభేదములతో తీసికొనయత్నించిరి. రాజు అందుల కొడంబడనందున వారు చతురంగ సైన్యములతో పట్టణమునకకస్మాత్తుగ ముట్టడించిరి. ఆ రోజు త్రయోదశి శనివారమయ్యెను. రాజు శివభక్తుడగుటచే శివునినే అనన్యముగ శరణమొంది మనస్సును ఏకాగ్రపరచి ప్రదోష కాలమున శివాలయమునకు వెళ్లి అచ్చటి మహాకాళమను శివలింగమును భక్తితో నర్చించ ప్రారంభించెను. అదే సమయమున కొంతమంది గోప బాలురు అచ్చటికివచ్చి ఆ రాజు చేయు శివపూజను చూచిరి. వారికి గూడ అట్లే శివపూజ చేయ సంకల్పమయ్యెను. వెంటనే వారు వారి గొల్లపల్లె సమీపముననొక చెట్టుక్రింద స్థలమును శుభ్రపరచి ఒక గుండ్రని రాతిని శివునిగ నచ్చటస్థాపించి భక్తితో అచ్చట వారికి సంప్రాప్తములయిన పత్ర పుష్పములతో పూజించి ఉదకమునే నైవేద్యముగ సమర్పించి భక్తి చేయుచుండిరి. చీకటి పడినను కొడుకులు రానందున తల్లులు కేకలు వేయుచు రాగా అందరునూ వారి వారి గృహములకు తల్లులతో వెడలిరి.

కాని ఒక గోపబాలుడు మాత్రము మనస్సును శివుని యందులయింపచేసి ధ్యానములోనున్నందున తల్లి పిలుచుటయు వినడయ్యెను. తల్లివచ్చి అతనినికొట్టి పూజోపకరణములన్నియు చెల్లాచెదురు చేసెను. లింగమును దూరముగా విసిరివేసెను. అప్పుడు ఆ బాలుడు ధ్యానమునుండి బహిర్గతుడయి శివపూజ పాడయిపోయినందులకు విలపించుచు చిత్తమున శివుని స్మరించుచు ప్రాణముల త్యజించ నుద్యుక్తుడయ్యెను. వెంటనే శివుడు ప్రత్యక్షమయ్యెను. అద్భుతమగు శివాలయమచట వెలసెను. సూర్యునితో సమానమగు ప్రకాశముగల శివలింగమందుద్భవించెను. శివుడు అచట నిజరూపములో ప్రత్యక్షమయి బాలుని లేవదీసి భక్తాగ్రేసరా! నీ భక్తికి మెచ్చితిని. నీకిష్టమయిన వరము వేడుకొనుమనెను. అంత నా బాలుడు ఈశ్వరా! మా తల్లి తెలియక అజ్ఞానముతో నీపూజకు భంగమొనర్చెను. ఆమెను కోపించక రక్షింపుము అని ప్రార్థించెను. అప్పుడు శివుడు ఆ బాలునితో మీ అమ్మ నీవు చేయు శివపూజను చూచెను గాన ఆమె ధన్యురాలు. వచ్చు జన్మములో కృష్ణునకు తల్లి కాగలదు. నీవు ఇహలోకమున సమస్త సౌఖ్యముల ననుభవింతువు అని వరమిచ్చి ఆ లింగమందు శివుడంతర్హితుడయ్యెను. ఆ లింగము కోటిసూర్యులతో సమానముగ ప్రకాశించుచుండెను. ఆ ప్రకాశము భూమ్యాకాశము నిండిపోయెను. పట్టణముచుట్టు ముట్టడించిన రాజులు చీకటి రోజున పట్టణమున నట్టి ప్రకాశముండుటకు ఆశ్చర్యచకితులై

Scanned by CamScanner

తమలో తామిట్లనుకొనిరి. ఈ పట్టణము నేలు రాజు గొప్ప మహిమగలవాడుగ కనపడుచున్నాడు. ఇతనితో విరోధము మనకు చెల్లదు. అని భావించి తెల్లవారగనే రాజును సమీపించి రాజుతో సఖ్యమొనర్చిరి. ఆచంద్రసేన మహారాజు కూడను గోపాలబాలుని భక్తి విశేషము చూచి అచ్చట నూతనముగ వెలసిన శివాలయమునుగాంచి, సంతసించి, ఆ బాలుని గోపాలుర కధిపతిగ చేసి కొంత రాజ్యమతనికొసంగెను. అప్పుడు గోపాలబాలుడు తల్లిని సమీపించి శివుడిచ్చిన వరమును ఆమెకు చెప్పెను. కొంతకాలమున కట్లే ఆమె యశోద అయి పుట్టి పూజను చూచెనే గాని స్వయముగ చేయనందున కృష్ణుడామె గర్భమున జన్మించకున్నను ఆమెనే తల్లిగ భావించుటయు ఆమెయు, కృష్ణుడే నా కుమారుడని భావించుటయు జరిగెను. శివుడు ప్రసన్నుడయినచో దుర్లభమెద్దియు లేదు. కాన నీవుగూడను భక్తితో ప్రదోష వ్రతమాచరించితివేని నావంటివాడే నీకు రాబోవు జన్మలో పుత్రుడయి పుట్టును. అని చెప్పుచు ఆమె కష్టమును చూచి జాలినొంది ప్రసన్నుడయి ఆ మూర్ఖుడయిన బాలుని శిరమున తన దివ్య హస్తమునుంచుసరికి ఆ బాలుడు గొప్ప జ్ఞాని అయి వేదశాస్త్రవేత్త అయ్యెను. వేదశాస్త్రముల నిరర్గళముగ పఠించునా బాలుని చూచితల్లి విస్మితురాలయ్యెను. శ్రీపాదులు ఈశ్వరులే యను భావన ఆమెకు కలిగెను. క్షణక్షణమునకు నమస్కరించెను. స్వామీ! శివుడే మీరు. మీకన్నవేరుగ శివుడు లేడు. మిమ్ములనే ప్రదోషమున పూజిచెందను. మీ వాక్యమెన్నడును





Scanned by CamScanner

వ్యర్థముగాదు. అని చెప్పి అది మొదలుకొని ఆమె ప్రదోషముల యందు భక్తితో శివుని పూజించుచుండెను. బాలుడు విద్వాంసుడగుట అందరకు తెలిసెను. అతనికి వివాహ మయ్యెను. శ్రీపాదులవారి అనుగ్రహమున పుత్రపౌత్రాదులతో కూడుకొని ఆ బాలుడు ఐహిక ఆముష్మిక సుఖముల నొందెను. గాన ఓ నామధారకా! ఎవరు గురుకృపకు పాత్రులో అట్టి భక్తులకు దయా సముద్రుడగు సద్గురువు సర్వాభీష్టములొసంగి రక్షించును.

ఇది గురుచరిత్రమున ఎనిమిదవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ కృష్ణాద్వీపే కురుపురే కుపుత్రం జననీయుతం:
యోహిమృత్యో రపాచ్ఛీతత్ శ్రీ దత్తశ్శరణంమమ॥

తా॥ శ్రీ పాదులవారు మందమతియగు బాలుని విద్యా వంతునిగా నొనర్చుట.

గోపబాలుడు శనిప్రదోషమున బాలలీలగ శివుని పూజించుట శివుడు ప్రసన్నుడై వరమొసంగుట.

Scanned by CamScanner

శ్రీ గు రు చ రి త ము

తొమ్మిదవ అధ్యాయము

ఓం ఓం గణపతయే నమః శ్రీ దత్తాత్రేయాయ నమః

శ్రీపాద శ్రీవల్లభ శ్రీ గురుదేవతాభ్యోనమః

సిద్ధముని చెప్పిన విషయమును విని నామధారకుడు చేతులు జోడించి ఇట్లు ప్రశ్నించుచున్నాడు. స్వామీ సిద్ధము నీంద్రా కురుపురమున (కురుగడ్డ) ఆపయిన జరిగిన శ్రీ పాదుల వారి లీలల సెలవిండు అని ప్రార్థించ అతని మంచి భావమునకు సంతసించి సిద్ధముని ఇట్లు చెప్పుచుండెను. నామధారకా! వినుము.

ఆ గ్రామమున నొక రజకుడు కలడు. అతను శ్రీపాదుల వారి ముఖ్య సేవకుడు. శ్రీవారు నిత్యము ప్రాతఃకాలమున స్నానమునకు కృష్ణకు వెళ్లుదురు. ఎట్టి మహాత్ముని చూచినంతనే చూచువారికి గంగా స్నానముకంటె నధికమగు ఫలము సిద్ధించునో అట్టివాడయ్యు లోకానుగ్రహార్థము నిత్యము స్నానమొనర్చు చుండెను. వారు వచ్చునపుడు వారి వెంట నీ చాకలి వెళ్లి భక్తితో వారికి నమస్కరించి వారివస్త్రములను శుభ్రముగ నుతుకును.

Scanned by CamScanner

ఇంతియ కాక త్రికాలములయందు వారిని సమీపించి వినయంతో మనోవాక్కాయ పూర్వకముగ దండప్రణామమాచరించును. ఇట్లు కొన్ని దినములు జరిగెను. ఒక రోజున వారు సంతసించి ఓరీ! మంచి పుణ్యమొనర్చుచుంటివి. నీకు రాజ్యమొసంగెద సుమా అని అనిరి. వాడు దీనభావముతో మీరు సత్య సంకల్పులు. మీరు తలచిన నెద్దియు అసత్యముగాదు. అని చెప్పుచు సంతసించెను. ఇట్లెంతో కాలము జరిగెను. అతనికి శ్రీపాదుల వారియందు దినదినమునకు భక్తి అధికమగుచుండెను. వారిని దూరముగ చూడగనే నమస్కరించును. ఉదయముననే వారి ఆశ్రమమునకు వెళ్లి అక్కడ స్థలశుద్ధి చేయును ఇట్లెంతో కాలము జరిగెను.

వైశాఖ మాసము మధ్యాహ్న సమయమున ఒకనాడు వాడు కృష్ణానదిలో బట్టల నుతుకుచుండ మ్లేచ్ఛరాజు తన దారాపుత్ర సమేతముగ ఒక పడవయందు విహారముగ నానది మధ్యన పోవుచుండుట నతడు గాంచెను. నదికి రెండు తీరముల యందు ఏనుగులు, గుఱ్ఱములు, కాలిసైన్యము కనులకు పండువుగ వినబడుచుండెను. చాకలివాడు వాయిద్యముల ధ్వని విని తలయెత్తి చూచుసరికి అతని దృష్టికి పడవయందలి ఆమ్లేచ్ఛరాజు పరివార సమేతముగ గోచరించెను. అప్పుడు వాడిట్లనుకొనెను. వైభవము లేని జన్మ పశువుతో సమానము. నేను ఎంత దురదృష్టవంతుడనో, సౌఖ్యమన్నదే ఎరుగను.

Scanned by CamScanner

ఈరాజెంత ధన్యుడో! ఏ ఈశ్వరుని ఆరాధించెనో! ఏగురువును సేవించెనో! ఇంత ఐశ్వర్యము ననుభవించుచున్నాడు అని చింతించుచు మామూలు ప్రకారము తన గురువైన శ్రీపాదుల సమీపించి దండప్రణామమాచరించి నిలబడెను. అతనిని చూచుటతోడనే శ్రీపాదులవారు అతని మనోగతము గుర్తెరిగి, ఏమిరాః ఏదియెూ మనస్సుతో యెూచించుచుంటివి. నీహృద్గతమేమియో దాచక చెప్పుమనిరి.

అప్పుడా చాకలి స్వామీ ఈ దినమున కృష్ణలో నొక తురకరాజు విహారార్థముగ నొక పడవనధిష్ఠించి విహరించు చుండెను. ఏదేవుని పూర్వజన్మమున నారాధించుటచే నంతసుఖము అతనికి సిద్ధించెనో అని అనుకొంటిని. ఈ సంసారములో అజ్ఞానులమగు మాకు జితేంద్రియులము కాకపోవుటచే నిట్టి వాసనలు కలుగుట స్వభావము. స్వామీ మీపాదభక్తియే నాకు చాలును. అని అనెను. వాని మాటలు శ్రీపాదులవారు విని ఓరీ నీకు రాజ్యభోగేచ్ఛ కలిగినది కాన తప్పక ననుభవింతువు. మనమున కలిగిన కోరిక నెరవేరనిచో మనస్సు శాంతించదు. వాసనలు నిశ్శేషముగ పోవనిచో నవి జన్మాంతరమునకు దారి తీయును. కాన నీ భక్తికి సంతసించితిని. నీవు మ్లేచ్ఛరాజువై రాబోవు జన్మలో జన్మింతువు. అఖండ సౌఖ్యముల ననుభవింతువు. అనిరి. అప్పుడు రజకుడు వారితో స్వామీ మీ చరణములతో నాకు వియోగము కలుగకూడదు. రాబోవు జన్మమందును

Scanned by CamScanner



Scanned by CamScanner

మీదర్శనభాగ్యము నాకు ఘటించవలెను. ఇదియే నా కోరిక అన శ్రీపాదుల వారు నీవు వైడూర్య (బీదర్) నగరమునకు రాజువు కాగలవు. నేనును ఈ అవతారమును తొందరలో చాలింపబోవుచున్నాను. కారణాంతరమున నృసింహసరస్వతీ అను యతి రూపమున నవతరించుదును. నీవు మ్లేచ్ఛ రాజువయిన పిదప నీ కోరిక ప్రకారమే అంత కాలమున నన్ను దర్శించెదవు. నాదర్శన మాత్రముననే ఆ జన్మలో జ్ఞానము ఉత్పన్న మగును. చింతించకుము. ఆ జన్మలో అని అతనినోదార్చి సాష్టాంగముగ నమస్కరించిన ఆతనితో ఓరీ నీకు ఈ జన్మమందే రాజు కావలయునను కోరిక గలదా చెప్పుమనిరి. అప్పుడు వాడు స్వామీ వృద్ధుడనయిన నేను ఇప్పుడు రాజునయిన నేమి ఫలము? మీ ఆజ్ఞ ప్రకారము రాబోవు జన్మలోననే రాజ్య మనుభవించెదను. రాజునయ్యెదను. యౌవనమున గదా భోగములు సంతోషదాయకములు అనియన మంచిది. అట్లే నీవు తొందరగ జన్మాంతర మొందు మనిరి. వెంటనే వాడు ప్రాణముల త్యజించి వైడూర్య నగరమున మ్లేచ్ఛ కులమున రాజై పుట్టెను. ఇతని కథ ఈ గురుచరితమున ప్రసంగ వశమున ముందు చెప్పబడును.

శ్రీపాదులవారు కురుపురమున నిట్లెన్నియో మహిమల ప్రదర్శించిరి. అవి అన్నియు చెప్పవలయుననిన గొప్ప గ్రంథమగును. కాన నీగురుచరితమందు ఇంత మాత్రమే

Scanned by CamScanner

సంక్షిప్తముగ చెప్పబడినది. ఇట్లు కొంతకాల మక్కడ నివసించి తాను మరియొక అవతారమును స్వీకరించ దలచి ద్వాదశి కృష్ణ పక్షము ఆశ్వయుజ మాసము హస్తానక్షత్రమునాడు కృష్ణ యందు తన భౌతిక దేహమును అదృశ్యము చేసిరి. లోక దృష్టికి అదృశ్యుడయి ఉన్నను ఇప్పటికి త్రిమూర్తి స్వరూపుడయి ఆ కురుపురమున నుండియే ఉన్నారు. భక్తులగు వారికి దర్శనమిచ్చి వారల రక్షించుచుందురు. శ్రీపాదులవారి పాదుకలు ఇప్పటికి కురుపురమున ప్రతిష్ఠించబడి యున్నవి. ఆశ్వయుజ బహుళ ద్వాదశినాడు ఎందరో భక్తులు అచ్చటకు వెళ్లి వారి పాదుకల నారాధించి మనోభీష్టముల నొందుచుందురు. శ్రీ పాదులవారి నివాసముచే ఆ కురుపురము భూలోకమందలి క్షేత్రములన్నింటి లోను ప్రసిద్ధమయి విరాజిల్లుచున్నది.

ఇది గురుచరితమున తొమ్మిదవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ రజ కాయాపి దాస్యన్యో రాజ్యం కురుపురే ప్రభుః
తిరోభూదజ్ఞ దృష్ట్యాస శ్రీదత్తశ్శరణంమమ ॥

తా॥ శ్రీపాదులవారు కురుగడ్డలో నుండి ఒక చాకలి వాని భక్తికి ప్రసన్నులై నీవు రాబోవు జన్మలో "బీదర్"కు రాజువు కాగలవని చెప్పుట.

Scanned by CamScanner

శ్రీ గు రు చ రి త ము

పదియవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనమ్ శ్రీ గురుదేవదత్త జయఓమ్

ఓం శ్రీదత్తగురవే నమః ఓం శ్రీగణాధిపాయ నమః

నామధారకుడు సిద్ధమునితో శ్రీపాదులవారు కురుపురము నందు వారి అవతారమును పరిసమాప్తి నొందించిన పిదప ఆ క్షేత్రమున నెవ్వరయిన వారి వలన నభీష్టముల నొందిరా! సెలవిండని ప్రశ్నించ సిద్ధముని ఇట్లు చెప్పుచుండెను.

నామధారకా; వారి మహిమ నేనేమి చెప్ప సమర్థుడను. కార్యార్థము మరియొక అవతారమును స్వీకరించ నుద్దేశించి లోకదృష్టికి వారు ఆయవతారమును సమాప్తి నొందించినటుల కనబడుటయే దాని గుప్తరూపంబున ఇప్పటికీ అచ్చట నుండియే యున్నారు. పరమాత్మ స్వరూపులగు మహాత్ములకట్టి సామర్థ్యముండుట సహజము. కురుపురము భక్తులకు నిధి వంటిది. క్షేత్రదర్శనము వలననే భక్తులు వారి మనోరథముల నొందెదరు. శ్రీపాదులకు నివాస స్థానమయిన కురుపురము యొక్క మహిమ పూర్తిగ వర్ణింప సమర్థుడను కాకున్నను నీవు

Scanned by CamScanner

గురుభక్తుడవు అగుటచే నీకొక్క నిదర్శనము చెప్పెద. దృఢమయిన భక్తిగల ధీరుడు గుర్వను గ్రహమునకు పాత్రుడయి ఇహలోకమున సుఖమును పరలోకమున సద్గతియు నొందగలడు.

ఆ కాలమున కాశ్యప గోత్రోద్భవుడైన వల్లభేశుడను పేరు గల ఒక బ్రాహ్మణుడు కలడు. అతడు ఆచారవంతుడు. కుటుంబి. వాణిజ్యముచే జీవించువాడు. అతను ప్రతి సంవత్సరము కురుపురమునకు యాత్రగా వెళ్ళు నియమము గలవాడు. ఒక సంవత్సరము అతను వ్యాపారమునకు పోవుచు నాకు ఈ సంవత్సరమున నధికముగ లాభము వచ్చుచో కురుపురమున శ్రీపాదులవారి ప్రీతి కొరకు సహస్ర బ్రాహ్మణ సంతర్పణమును చేసెదనని మ్రొక్కుకొనెను. ఆ సంవత్సరము అతను ఎచ్చటనేమి వ్యాపారము చేసిన నచ్చట నత్యధికమగు లాభము కలిగెను. అందుచే నతడు కడు సంతసించి తాను సంకల్పించిన విధముగ కురుపురమున బ్రాహ్మణ సంతర్పణ చేయగలందులకు తగినంత ద్రవ్యమును వెంటనిడుకొని కురుపురమునకు పోవుచుండెను. కొంతమంది తస్కరులు ఈ విషయము గ్రహించి మేమును మీతోడ కురుపురమునకు వచ్చుచున్నామని కపట మైత్రిని ప్రదర్శించి అతని వెంట ప్రయాణమయిరి. ఆ బ్రాహ్మణుడు వారల విశ్వసించెను. రెండు మూడు రోజులు అట్లే అతని వెంట జని ఒక కీకారణ్యమార్గమున జనరహితమగు నొకచోట ఖడ్గముతో అతని శిరమును ఛేదించ

Scanned by CamScanner

నుద్యక్తులయిరి. ఆ వల్లభేశ్వరుడు జేయునది లేక శ్రీపాదుల వారి పాద పద్మముల ననన్యముగ ధ్యానించెను. ఇంతలో వారు అతని శిరమును ఖండించిరి. అప్పుడు భక్తవత్సలుడగు శ్రీపాదులు జటాధారియై భస్మము ధరించి శూలమును చేతపూని కృద్ధుడయి ఆ దొంగల సంహరించెను. అంతలో ఆ దొంగలలో నొకడు



Scanned by CamScanner

మాత్రము శ్రీపాదుల వారి పాదములపై బడి నేను నిరపరాధుడను వీరు దొంగలని తెలియక అజ్ఞానముచే వీరి వెంటవచ్చితిని. మీరు సర్వసాక్షులుగాన నన్ను రక్షింపుడని ప్రార్థించెను. శ్రీపాదుల వారు అతనికి అభయము నొసంగి కొంత భస్మమునతని చేతికిచ్చి ఈ భస్మమును మరణించిన బ్రాహ్మణుని కంఠమునకు పూసి తెగిన శిరమును కలుపుమని చెప్పిరి. వాడట్లు చేయ అమృత దృష్టితో శ్రీపాదులవారు ఒకసారి చూచుసరికి నిద్రపోయిన వానివలె ఆ మరణించిన బ్రాహ్మణుడు జీవించెను. శ్రీపాదులు అంతర్హితులయిరి. అంతలో తెల్లవారెను సూర్యోదయమయ్యెను. ఆ బ్రాహ్మణుడు వీరందరు ఎటుల చచ్చిరి? ఎవ్వరు వీరల సంహరించిరి అని అచట నున్నవానిని ప్రశ్నించ అతడిట్లు చెప్పెను.

బ్రాహ్మణోత్తమా! ఎవరో ఒక గొప్ప తపస్వి వచ్చి శూలముతో వీరల సంహరించెను. భస్మముతో మీ శిరమును సంధింపచేసి మిమ్ముల బ్రతికించెను. ఇపుడే అంతర్హితుడాయెను. దీనిని బట్టి చూడవచ్చినవారు ఈశ్వరుడయి ఉండ నోపునని తోచుచున్నది అని చెప్పెను. అప్పుడు ఆ బ్రాహ్మణుడు శ్రీపాదుల వారి దర్శనము తనకు కానందులకు కడు ఖిన్నుడయి అత్యధికమగు భక్తితో కురుపురమునకు వెళ్ళి అచటి శ్రీపాదుకల షోడశోపచారములతో పూజించి అనుకొన్న దానికి అధికముగ చతుస్సహస్ర బ్రాహ్మణులకు సంతర్పణము గావించెను.

Scanned by CamScanner

ఇట్లెంతమందియో ఆ క్షేత్రమున శ్రీపాదుల వారి పాదుకల నారాధించి ధన్యులయిరి.

కాన ఓ నామధారకా! కురుపురమున శ్రీపాదులవారు నేటికి కలరని విశ్వసింపుము వారియొక్క రాబోవు అవతారమును నీవు పై అధ్యాయమున వినగలవు.

ఇది గురుచరిత్రమున పదియవ అధ్యాయము సమాప్తము
దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ విశ్వాసఘాతిన శ్చోరాన స్వభక్తఘ్నా న్నిహస్యస : ।
జీవయామాస భక్తంస శ్రీదత్తశ్శరణంమమ ॥

భా॥ ఒక భక్తుడు వ్యాపారములో అధికముగ లాభము రాగా "కురుగడ్డ"లో శ్రీపాదస్వామి వారి సాన్నిధ్యమున బ్రాహ్మణ సమారాధన చేయగలందులకు ద్రవ్యము వెంట తీసుకొని యాత్రగ పోవుచుండ కొంతమంది దొంగలు తాము యాత్రికులమని చెప్పుట వెంటవచ్చి అతని తల నరుకుట అప్పుడు శ్రీపాదులవారు ప్రత్యక్షమై భస్మముతో భక్తుని బ్రతికించుట.

Scanned by CamScanner

శ్రీ గు రు చ రి త్ర ము

పదునొకండవ అధ్యాయము

శ్రీ గణేశాయనమః


శ్రీపాద శ్రీవల్లభ శ్రీనృసింహసరస్వతీ దత్తాత్రేయ పరబ్రహ్మణేనమః

నామధారకుడు సిద్ధమునితో స్వామీ దయామయుడయిన శ్రీపాదవల్లభుల వారు కురుపురమున వారి అవతారమును సమాప్తము జేసి ఎచట, నెవ్విధముగ, నేరూపముతో నవతరించిరో సెలవిండని ప్రశ్నించ సిద్ధముని ఇట్లు చెప్పుచుండెను.

నామధారకా వినుము, అంబిక యను బ్రాహ్మణ స్త్రీ శ్రీపాదులవారి ఉపదేశానుసారము శనిత్రయోదశి ప్రదోషమున ఈశ్వరునిభక్తితో నారాధించుచుండెనను విషయము నీవు విని యుంటివి. ఆమెయే మరణించి ఉత్తర దేశమున "కరంజ" నగరమున ఒక బ్రాహ్మణునకు కుమార్తె అయి జన్మించెను. ఆమెకు తల్లిదండ్రులు, అంబ యని నామకరణ మొనర్చిరి. ఆమెకు వివాహ వయస్సు రాగా మాధవుడను పేరుగల ఒక బ్రాహ్మణునికిచ్చి వైభవముతో వివాహము చేసిరి. పూర్వజన్మ సంస్కారము ననుసరించి ఈ జన్మయందును ఈ నూతన

Scanned by CamScanner

దంపతులు శని ప్రదోషమున శివుని భక్తితో నారాధించుచునే యుండిరి. కొంత కాలమునకు ఆమె గర్భవతి ఆయెను. శాస్త్ర విధి ప్రకారము సీమంతము పుంసవనము అను సంస్కారములు గావింపబడెను. ముత్తైదువులకు వాయనము లిచ్చిరి. నవమాసములు పూర్తికాగా నాపతివ్రత శుభదినమ్మున ప్రసవించెను.



బాలుని చూచి తల్లిదండ్రులు హర్ష నిర్భరులైరి. పుట్టిన బాలుడు తాను ఈశ్వరావతారమని తెలియజేయుట కోయన పుట్టుట తోడనే ఓం అను ప్రణవము నుచ్చరింపసాగెను అందరును ఆశ్చర్యచకితులైరి. బ్రాహ్మణుడు సంతోషముతో జాతకర్మ చేసెను. జ్యోతిష్కులు వచ్చి ఆ బాలుని జన్మకాలమును విమర్శించి ఇతను గురువులనియు, ఇతని వలన ఎందరో ఉద్ధరింపబడుదురనియు, ఈ బాలుని వాక్యము వేదముతో సమమనియు, ఇతని పాదము భక్తులకు చింతామణి యనియు, ఉండుచోట నవనిధులు, అష్ట సిద్ధులు దాస్యమొనర్చుచుండు ననియు, ఇతనికి భార్యగాని పుత్రులుగాని ఉండరనియు, జగద్వంద్యుడయి పతితుల పావనమొనర్చుటకు గాను అవతరించిన ఒక మహాత్ముడనియు చెప్పి ఆ బాలునకు నమస్కరించిరి. తల్లిదండ్రులు ఇట్లు చెప్పిన జ్యోతిష్కుల వస్త్రములతోడను భూషణములతోడను సత్కరించిరి. ఆ బాలుని కడు ప్రేమతో పోషించుచు దృష్టి దోషము తగులునేమో యని రక్షాబంధనము చేయించుచుండిరి. బాలుడు అప్పుడప్పుడు సహజముగ ప్రణవోచ్చారణము చేయుచుండుట చూచి అందరును అత్యాశ్చర్యము నొందుచుండిరి.

పన్నెండవ రోజున మాధవుడు ఆ బాలునకు నరుడయు హరిలక్షణము లుండుట చేసి 'నరహరి' యను నామకరణము చేసెను. బాలునకు సరిపోవు స్తన్యము తల్లివద్ద లేకుండెను అప్పుడామె భర్తతో నాపాలు మన బాలునకు సరిపోవుట లేదు.

Scanned by CamScanner

ఇతని ఆకలి తీరకున్నది. మీరు ఒక ఉపమాతను గాని ఒక పాలిచ్చు మేకను గాని ఏర్పాటు చేసిన బాగుండునని చెప్పుచుండ చంకనున్న ఆ బాలుడు ఆ మాట విని నవ్వుచు తల్లిస్తనముల తన చిన్నహస్తములతో స్పృశించెను. వెంటనే ఆమె స్తనములు పాలతో నిండుటయే గాక ఆమె ధరించిన రవికయు తడసి అందుండి పాలు భూమియందు పడెను తల్లిదండ్రులాశ్చర్యపడి దృష్టిదోషము తగులునను భయముతో ఈ విషయమును లోకమునకు ప్రకటింపరైరి.

బాలుడు అడుగులిడ సాగెను. కాని ఓంకారము తప్ప మరియే అక్షరమునయినను ఉచ్చరింపకుండుట చేత తల్లిదండ్రులు మనకు దైవయోగమున బాలుడు జన్మించెనాయని చింతించుచుండిరి. జ్యోతిష్కుల ప్రశ్నించిరి. వారు మీ కులదేవతల నారాధించుడు. ఆదివారమున అశ్వత్థ పత్రము నందు అన్నమిడి ఈ బాలునిచే భుజింప చేయుడు, అని ఏమేమియో ఉపాయముల బోధించిరి. తల్లిదండ్రులు అట్లొనర్చిరిగాని ఆ ఉపాయములన్నియు నిష్ప్రయోజనములయ్యెను. ఎవ్వరు ఏమి చెప్పిన ఆ శబ్దముల అర్థమును గ్రహించును వినును కాని ఓంకారము తప్ప ఇతరాక్షరమేమియు ఉచ్చరించకుండుటచే వారు ఈ బాలుడు మనము చెప్పిన విషయముల వినుచున్నాడు. నిజముగా మూగవాడగుచో వినజాలడు గదా! ఇదియేమి చిత్రమని ఆశ్చర్యపడుచుండిరి ఇంతలో ఏడు సంవత్సరములు పూర్తి అయ్యెను.

Scanned by CamScanner

గర్భాష్టమమున బ్రాహ్మణబాలునకు ఉపనయనము చేయువలయుగదా, మాటరాని మనబాలునకు ఉపనయనమెట్లు చేయగలము. అని తల్లిదండ్రులు చింతా నిమగ్నులయిరి అయ్యో! ఈశ్వరుని ప్రదోష కాలమున ఆరాధించితిమే. మన మొనర్చిన శివపూజ వ్యర్థమెట్లయ్యెను. మనకు ఈ బాలుడు ఒక్కడే గదా సంతానము ముందు మన గతియేమి? అని విలపించుచున్న తల్లిదండ్రుల చూచి బాలుడు దుఃఖించ వద్దని సంజ్ఞ చేయుచు అచ్చటనున్న ఒక ఇనుప వస్తువును చేతిలో స్పృశించ నది పదహారువన్నె బంగారమయ్యెను. దానికి వారాశ్చర్యపోయి ఇది నిజమా స్వప్నమాయని యనుకొనుచు ఏయే ఇనుప సామాగ్రుల నతని చేతికిచ్చిరో అవి యన్నియు సువర్ణ మయములయ్యెను. అప్పుడు ఆ బాలుని కౌగలించుకొని బాలకా! కులదీపకా! నీవు చూడ ఒక కారుణిక మహాపురుషుడుగ నగపడుచున్నావు. నీవు మౌనము ధరించుటకు కారణమేమి? మేము అజ్ఞానులము, అమృతము వంటి వాక్యములను నీ నోట విన ఆసపడుచున్నాము, అని దీనముగా పలికిరి. వారి మాటలు విని నవ్వుచు నడుములకు మేఖలాబంధము జంధ్యము పడిన వెంటనే మాటలాడుదునని సంజ్ఞలతో తెలియచేసెను. వారు సంతసించిరి. జ్యోతిష్కుల పిలిపించి ఉపనయనమునకు సుముహూర్తము నిశ్చయించిరి సంభారములను సమకూర్చిరి. వేదవేత్తల నాహ్వానించిరి. ఆప్తులు చుట్టములు నందరును వచ్చిరి. ఇరుగు పొరుగువారు ఈ బ్రాహ్మణునకు పిచ్చియా!

Scanned by CamScanner

మూగవానికి ఉపనయనమేల ఇంత ద్రవ్యమును ఊరకే వ్యయము చేయుచున్నాడు గాయత్రీ మంత్రమునెట్లు ఈ బాలునిచే నుచ్చరింప జేయుదురు? అని ఆక్షేపించుచుండిరి. కొంతమంది ఏమి ఎట్లయిన మనకేమి? మనకు మృష్టాన్నము తగిన దక్షిణ లభించును గదా! అని అనుకొనిరి.

ఈ విధముగా వచ్చినవారు ఎవరికి తోచినట్లు వారు అనుకొనుచుండ తల్లిదండ్రులు మాత్రము ఆ బాలుడు దేవుడను భావముతో ఇతరుల వాక్యములను లెక్కచేయక ఉపనయన మొనర్చుటకే బద్ధ దీక్షులయిరి. ముహూర్తదినము సంప్రాప్త మాయెను. అభ్యంగన స్నానము, పుణ్యాహవాచనము, చౌలము మొదలగు ఉపనయన పూర్వాంగ సంస్కారములు యథావిధిగ వేదవేత్తలయిన పురోహితులచే జరుపబడెను. ఇక బాలుని తల్లితో కలసి భుజించి రమ్మని ఆజ్ఞాపించిరి. అదియు జరిగెను ఉపవీతమును ధరింపచేసిరి. మౌంజీ బంధనము చేయబడెను. గాయత్రీ మంత్రముపదేశించిరి. ఇంతలో తల్లి మాతృభిక్ష నిచ్చుట ధర్మము గాన బాలుని సమీపించి కుమారా! భిక్ష మడుగుమనెను. వెంటనే బాలుడు "అగ్నిమీళే" అను ఋగ్వేదమందలి మొదటి మంత్రమును పఠించి భిక్షయాచించెను. తల్లి మొదటి భిక్షయిచ్చెను. తిరిగి ఇషేత్వా అను యజుర్వేద మందలి మొదటి పనసను చదివి రెండవ భిక్ష యాచించెను అగ్న ఆయాహి అని మూడవసారి సామవేదమంత్ర పఠనపూర్వకముగ మూడవ భిక్షనడిగెను సభలోనివారు ఆశ్చర్య చకితులైరి తండ్రి తన కుమారుడు

Scanned by CamScanner

పరమాత్మ యొక్క అవతారమని తలచి హర్షమొందెను. అందరును భక్తితో ఆ బాలునకు లేచి నమస్కరించిరి అప్పుడా బాలుడు తల్లిని సమీపించి అమ్మా నన్ను భిక్షమడుగుమంటివి. నీ వాక్యము వ్యర్థము కాకూడదు. నాకు ఆజ్ఞనిమ్ము నేను బ్రహ్మచారినై ఇంటింట భిక్షమడుగుచు వేదాంతమునందు నిరతుడనై లోకానుగ్రహార్థము తీర్థయాత్రలకు వెడలెదనని అనెను.

కుమారుని మాటలు విని తల్లి మిక్కిలి బాధపడి కన్నీరు కార్చుచు అట్లే భూమి మీద పడి మూర్ఛనంది తిరిగి లేచి ఆ బాలునితో నిట్లనెను. నాయనా! నీవు బాల్యమంతయు మౌనముతో గడిపితివి. ఇప్పుడు అమృతమువంటి నీ వాక్యములను విని మేము చేసిన శివపూజ ఫలించెనని సంతసించుచుంటిమి. నీవు మమ్ముల విడిచిపోయినచో మాకు దిక్కెవ్వరు అని పరిపరివిధముల విలపించుచుండ ఆ బాలుడు ఆలింగన మొనర్చి ఓదార్చుచు అమ్మా! నా మాట వినుము. వివేకము తెచ్చుకొనుము. నేను ధర్మరక్షణార్థ మవతరించితిని. నీకిక ముందు నలుగురు పుత్రులు కలిగెదరు. వారు నీసేవ చేసెదరు. సంశయింపకుము నీవు పూర్వమున ఈశ్వరుని ఆరాధించితివి గాన నేను నీ గర్భమున జన్మించవలసి వచ్చెను అని చెప్పుచు తన దివ్యహస్తమును ఆమె శిరమున ఉంచెను. అప్పుడామెకు ఆ బాలుడు పూర్వమున తనకు వర మొసంగిన శ్రీపాద శ్రీవల్లభ స్వరూపమున దర్శనమొసంగెను. వెంటనే ఆమె ఆనందబాష్పముల గార్చుచు ఆ బాలుని పాదములపై బడి నమస్కరించెను. అప్పుడా బాలుడు తల్లిని లేపి ఓదార్చి ఈ విషయమును గుప్తముగ నుంచుమని చెప్పుచు అమ్మా నేను సంసారమున

లిప్పుడగాను, నన్ను సన్యాసిగ గ్రహించుము, కారణాంతరమున తీర్థ పర్యటనముగావించెద. నాకాజ్ఞనిమ్మనెను కుమారుని మాటలు విని తల్లి కుమారునితో కుమారా మమ్ముల వదలి పోవుట ధర్మము గాదు. మాకా ఇంకొక పుత్రుడు లేడాయె. బాల్యముననే తాపసియగుట ధర్మమా. బ్రహ్మచర్యమొనర్చి అనంతరము గృహస్థుడవయి సమస్త ధర్మముల పుణ్యముల నాచరించి చిత్తశుద్ధిని సంపాదించి అనంతరము సన్యాసము స్వీకరించుట ధర్మము. అట్లు గాక బాల్యముననే తాత్కాలిక వైరాగ్యముతో సన్యసించు వారు పతితులయ్యెదరు. గృహస్థాశ్రమమున వాసనల నన్నిటిని పూర్తిచేసికొని సన్యసించుట ధర్మము, అని ఇట్లు చెప్పిన తల్లి వాక్యములు విని నవ్వుచు నరహరి యను నా బాలుడు తల్లికి తత్వము నుపదేశించెను. ఆ విషయమే పై అధ్యాయమున రాగలదు.

ఇది గురుచరితమున పదునొకొండవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ కరంజ నగ రేంబాయాః ప్రదోషవ్రతసిద్ధయే ।
యో భూత్సుతో న్యహర్యాఖ్యః శ్రీదత్తశ్శరణం మమ॥

తా॥ శనిప్రదోష వ్రతమాచరించిన "అంబా" అను పతివ్రత గర్భమున "కరంజ" మను నగరములో శ్రీపాదుల వారు తిరిగి జన్మించిరి. పుట్టుట తోడనే ప్రణవము ఉచ్చరింపసాగిరి.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

పన్నెండవ అధ్యాయము

శ్రీ దత్త ఓం శ్రీ గణాధిపతయేనమః

దత్తావతారమయిన ఆ బాలుడు తన తల్లితో ఇట్లు చెప్పుచుండెను.

అమ్మా వినుము. ఈ దేహమా అనిత్యము క్షణికమగు ఈ జీవితమును విశ్వసించుట ఏట్లు? మృత్యువు ఎప్పటికప్పుడు మానవుని మ్రింగచూచుచుండును. కాన ప్రతివారును ఒక్క క్షణమయినను వ్యర్థము చేయక ధర్మ సంగ్రహ మొనర్చుటయే యుక్తము. నేను చిరకాలము జీవింతును అని చెప్ప ధైర్యము కలవానికి నీవు చెప్పినట్లు ఆచరించుట తగును. అట్లు చెప్పగల వారెవ్వరు లేరు. కాన శరీరము దృఢముగ నున్నప్పుడే పుణ్యమాచరింపవలయును. మృత్యువు నెవ్వరూ జయింపలేరు. రోజులు గడిచిన కొద్దియు మన ఆయుష్యము క్షీణించుచుండును. కొద్ది నీరుగల గుంటలోని చేపయొక్క జీవితమును మానవ జీవితమునకు దృష్టాంతముగ తీసికొన వచ్చును. రావియాకు చివర నంటియున్న నీటి బిందు వేక్షణమున పడునో తెలియనట్లు

Scanned by CamScanner

మన జీవితము గూడ ఎప్పుడు పరిసమాప్తమగునో నెవ్వరు చెప్పజాలరు. కాని నిట్టి నశ్వరమగు దేహమును విశ్వసించరాదు వృక్షమున ఫలము పక్వమయిన తోడనే పడునటుల ఈ దేహము గూడను కర్మ పరిపాకము ననుసరించి పడిపోవును. అప్పిచ్చినవాడు రోజులను గణించు విధమున మృత్యు దేవుడు మన జీవిత దినములను లెక్క పెట్టుచుండును. జరిగిన రోజును మనము తిరిగి చూడము. ఇట్టి స్థితిలో తన ఆయుష్యము యొక్క గొప్పతనము గ్రహించక పుణ్యమాచరించక నెవ్వడు వ్యర్థముగ జీవితము గడుపునో వాడు పశువుతో సమానుడు. ఏ దినము పుణ్యము చేయక జరిగెనో ఆ రోజు జన్మమున వ్యర్థముగ గడచెనని గ్రహింపవలయును. తప్పక పుణ్యమాచరింప వలయును. యముడు మనకు చుట్టముగాదు. పుణ్యమాచరించని వారియందతడెంత మాత్రము దయచూపడు.

ఎవ్వరు దారాపుత్ర పశ్వాదుల శాశ్వతములని తలతురో వారు పశువులతో సములు. నీటిలో మొసలి పట్టునటుల ఈ సంసార సముద్రములో మనను ముసలితనమను మొసలి పట్టును, దాని పట్టు నుండి తప్పించుకొను వారెవ్వరు లేరు. కాన వివేకి యగు వాడు తారుణ్యముననే ధర్మమాచరింప వలసియుండ నీవు నాతో ఇట్లు పలుకుట బాగుండలేదు. ఈ సంసారము అసారము మాలతి కుసుమమువలె క్షణములో విరసమగును, అని ఇట్లు తల్లితో నానా విధముల


తత్వోపదేశమొనర్చెను. సభలోని వారందరు అతని వాక్యములకు విస్మితులయిరి! తల్లి యా బాలునకు నమస్కరించి దేవా నీవు మాకు జ్ఞానబోధ చేసితివి. నీవు మా కుల దేవతవు. మా కుమారుడవు గావు. మాకింకను నలుగురు పుత్రులు జన్మింతురని చెప్పితివి. నా మనస్సు విశ్వసించుట లేదు. నాకొక్క కుమారుడయినను పుట్టు పర్యంతము నీవు మావద్దనుండుము. నా వాక్యము నతిక్రమించి ఇప్పుడే మమ్ముల విడిచిపోయెదవేని మేము మా ప్రాణముల త్యజించెదము అనగా తల్లితో అమ్మా అట్లే ఉండెదను. నీమాట నీవు నిలుపుకొనవలయును. ఒకడేకాదు, ఇద్దరు పుత్రులు నీకు కలిగిన తరువాతనే నేను వెళ్లెదను అనెను. కాలము గడచుచుండెను. వేదవేదాంగములు పఠించువారు గూడ ఈ బాలునివద్దకు వచ్చి శిష్యులగుచుండిరి. ఇంతలో తల్లి గర్భవతి యయ్యెను. ఆమె కుమారుని దేవుడను భావముతో నిత్యము నర్చించుచుండెను. నవమాసములు పూర్తి కాగా ఆమె ఇద్దరు మగ పిల్లల గనెను. తల్లిదండ్రులు కడుసంతసించిరి గురువు యొక్క నోటి నుండి వచ్చిన వాక్యమెన్నడు నసత్యము గాదు. వారి వారి భావననను సరించియే వారికి ఫలప్రాప్తి యగుచుండును అప్పటికొక సంవత్సరము పూర్తియయ్యెను. జన్మించిన బాలునకు మూడవ మాసము వచ్చెను. తల్లి సంతోషముగా నున్న సమయమున నరహరి ఆమెను సమీపించి అమ్మా నీ కోరిక నెరవేరెను గదా! వీరిద్దరు పూర్ణాయుష్మంతులు. నీకిక ముందు మరి యిద్దరు మగ పిల్లలు తరువాత నొక

Scanned by CamScanner

ఆడపిల్లయు జన్మించును. సుఖముగ నుండుము. నాకాజ్ఞ నిమ్ము అనెను. అప్పుడు తల్లిదండ్రులు అతనికి నమస్కరించి నీవు మా కులదైవతమవు. మాయామోహములో పడియున్న మేము నీ మహిమలనేమి తెలిసికొన సమర్థులము. కుమారుడవని భ్రమించి నిన్ను ఒకప్పుడు నిష్ఠురముగ మాట్లాడి యుండవచ్చును. సకాలమునకు నీకాహారమివ్వక గాని, నిన్నెత్తుకొని లాలన చేయక గాని ఏ అపరాధముల నొనర్చితిమో వాటిని క్షమింప ప్రార్థించుచున్నాము. మేము చేసిన ప్రదోష పూజ ఫలించెను గాననే నీవు మాకు పుత్రుడవైతివి. మాకు ఇకముందు యమయాతనలు లేకుండ చేయుము. నీవా వెళ్ళుచున్నావు. నీ దర్శనము లేక మేము జీవించుట ఎట్లు? అని విలపించుచున్న తల్లిదండ్రులతో నాబాలుడు నన్ను చూడవలయునను కోరికతో ఎపుడు నన్ను స్మరింతురో అప్పుడు మీకు దర్శనమిచ్చెద అని వారల కభయమిచ్చి ఇకమీద మీయింట దైన్యముండదు లక్ష్మితో మీయిల్లు తులతూగుచుండును. దేహాంతమున మీరు కైలాసము నొందెదరు మీకికమీద జన్మలేదు నేను తీర్థ పర్యటన మొనర్చి ముప్పది సంవత్సరములకు తిరిగి మీ గ్రామమునకు రాగలను. అప్పుడు నా దర్శనము కాగలదు అని తల్లిదండ్రుల సమాధాన పరచి గృహము విడిచి ఉత్తర దిక్కుగ పయనమైరి.

తల్లిదండ్రులు, గ్రామవాసులు కొందరు ఆ బాలుని వెంటపోవుచుండిరి కొందరు ఈ తల్లిదండ్రుల యొక్క హృదయము

Scanned by CamScanner



పాషాణమా! ఈ బాలుని ఎట్లు ఉపేక్షించి పంపుచున్నారు అని ఆశ్చర్యపోవుచుండిరి. కొంతమంది మాత్రము ఈ బాలుడు వారికి కుమారుడన తగదు. ఇంతచిన్న వయస్సున సమస్త వేదముల సామాన్య బాలుడు పఠించ సమర్థుడా! కాన ఈశ్వరావతారమై ఉండనోపునని భావించి నమస్కరించిరి. అందరును వెనుకకు

Scanned by CamScanner

మరలిరి. పుత్రమోహముతో తల్లితండ్రులు మాత్రము వెంబడించుచుండ వారి వ్యామోహము నశింపజేయుటకు త్రిమూర్త్యాత్మక శ్రీదత్తాత్రేయ శ్రీపాద శ్రీవల్లభ రూపముతో వారి ఎదుట ప్రత్యక్షమయిరి. అట్టి రూపమును చూచి తల్లిదండ్రులు స్వామి జయజయ. త్రిమూర్తి స్వరూపా జగద్గురో నీవు విశ్వ తారకుడవు. నీవలన మేము ఉద్ధరింపబడితిమి అని చెప్పుచు తమ శిరములను వారి పాదముల యందుంచి నమస్కరించిరి. గురునాథుడు వారల లేవదీసి ఓదార్చి నేను తిరిగి మీకు దర్శనమిచ్చెద పొందని సాగనంప వారు తమ గృహమునకు సంతోషముతో వెడలిరి. అప్పుడు గురుమూర్తి బదరికాశ్రమమును గూర్చి పోవుచు కాశీ పట్టణమున కొంత కాలముండిరి. కాశీ పట్టణమును ఆనంద కాననమనియు, అవిముక్తపురి అనియు, వారణాసి అనియు పిలిచెదరు అక్కడ విశ్వేశ్వరుడు స్వయముగ నుండుటచే దానికంత ప్రసిద్ధి వచ్చెను. వారచ్చట కొంత కాలము వసించిరి. త్రిషవణ స్నానముల చేయుచు అష్టాంగ యోగము లభ్యసించిరి. ఆ కాశీపురమందు ఎందరో తాపసులు, సన్యాసులు, అవధూతలు కలరు. వారు ఈ బాలుడైన నరహరిని చూచి వారి తపోనిష్ఠ కచ్చెరు వొంది ఇట్టి వారి నెక్కడను చూడము. ఇంత వైర్యాగము వీరికి ఇంత అల్ప వయస్సున ఎట్లు సిద్ధించెను. స్వార్థము కొంచమయినను కనపడదు. త్రికాలముల యందును మణికర్ణికయందు నిత్యము స్నానము చేయుచున్నారు. నిజముగ నీబాలుడే సన్యాసమున కర్హుడు అని అనుకొనిరి. ఆ కాలమున

Scanned by CamScanner

కాశీపట్టణమున బ్రహ్మజ్ఞాని, వృద్ధుడు, గొప్ప తపస్వి అయిన కృష్ణ సరస్వతి యను నొక యతీశ్వరులు కలరు. వారు ఈ నరహరి బాలుని చూచి అచ్చటి వారితో నిట్లు చెప్పిరి.

ఈ బ్రహ్మచారిని మానవ మాత్రునిగ చూడకుడు. ఇతనొక ఈశ్వరావతారముగ తోచుచున్నాడు. వయస్సుకు పిన్న అయినను భక్తితో మనబోంట్లకును గూడ నమస్కా. రార్హుడు, జ్యేష్ఠుడు, కనిష్ఠుడు అను విమర్శను మూర్ఖులు మాత్రమే చేయుదురు విద్వాంసులమగు మనకది చెల్లదు. ఇట్టివారు సన్యాసాశ్రమస్థాపన కర్హులు. పరోపకారార్థము వీరు సన్యసించిరేని మన బోంట్లకు వీరియందు భక్తిసుస్థిరము కాగలదు. అని చెప్పి ఆ బాలుని సమీపించి నమస్కరించి ప్రభో మీరు లోకానుగ్రహార్థము సన్యాసము స్వీకరించి మమ్ములనుద్ధరించి మాచే పూజల స్వీకరించుడు. కలియుగము రాగా సన్యాసము పనికిరాదని కొందరనుచున్నారు. కాని శంకరాచార్యులవారు అట్టి వాదమును ఖండించి వర్ణాశ్రమ విభాగమున్నంత పర్యంతము కలియుగ మందును సన్యాసము అనుష్ఠేయమే అని సిద్ధాంతపరచిరి. సమర్థులగు మీరు, సన్యాసాశ్రమమును స్వీకరించిననే గాని లోకోపకారము కాదు. మీరు సంసారతారకులుగాన మిమ్ములనిట్లు ప్రార్థించుచుంటిమి అనిరి. వారి మాటల నాదరించి నరహరి బ్రహ్మచారి కృష్ణ సరస్వతి యను నాయతీశ్వరుని గురువుగ స్వీకరించి వారి వలన సన్యాసాశ్రమ స్వీకార మొనర్చిరి. అని

Scanned by CamScanner

ఇట్లు సిద్ధముని చెప్పగా నామధారకుడు త్రిమూర్త్యవతారమైన ఆ మహాత్మునకు గూడను మరియొక గురువు కావలసి వచ్చెనా! ఈ సంశయమును నివారింపుడని ప్రార్థించ రఘురాముడు భగవంతుడైనను వశిష్ఠుని ఎట్లు గురువుగ భావించెనో, కృష్ణావతారమున కృష్ణుడు సాందీపునకు శిష్యుడు ఎట్లయ్యెనో మనుష్యుడయి అవతరించి నందు వలన దత్తాత్రేయ అవతారమయిన ఈనరహరి బాలుడు గూడ లోక సంగ్రహార్థము జ్ఞాన వృద్ధుడును, వయోవృద్ధుడును అయిన కృష్ణ సరస్వతిని గురువుగ స్వీకరించెను. అని చెప్పస్వామి ఈ కృష్ణ సరస్వతికి సన్యాస మెవరిచ్చిరి. ఈ గురు సంప్రదాయమును సాంతముగ వివరింపుడని ప్రశ్నించెను. శిష్యుని వాక్యమును విని గురుసంప్రదాయము నిట్లు సిద్ధముని చెప్పుచున్నారు.

గురు సంప్రదాయమునకు మూలపీఠము శంకరుడు ఆయనకు విష్ణువు శిష్యుడయ్యెను. విష్ణువునకు బ్రహ్మ శిష్యుడు. అతని వలన నా బ్రహ్మ విద్యా సంప్రదాయము వశిష్ఠునకు సంప్రాప్తమయ్యెను. వశిష్ఠుని వలన శక్తియు, శక్తివలన అతనిపుత్రుడగు పరాశరుడును. పరాశరుని వలన సాక్షాత్తు నారాయణుని అవతారమగు వ్యాసుడును, వ్యాసుని వలన శుకుడను ఈ సంప్రదాయమును వంశక్రమమున పొందగలిగిరి. శుకునకు గౌడపాదుడు శిష్యుడయ్యెను. అతని శిష్యుడు గోవిందా చార్యుడు. వారి వలన సాక్షాత్తూ శివావతారమగు శంకరాచార్యుడు

Scanned by CamScanner

శిష్యుడై బ్రహ్మ విద్యా సంప్రదాయమును ప్రపంచమున ప్రఖ్యాతికి తెచ్చెను. శంకరాచార్యులకు శిష్యుడు విశ్వరూపుడు విశ్వరూపునకు శిష్యుడు బోధజ్ఞానగిరి. వారి శిష్యుడు సింహగిరి ఈశ్వరతీర్థులు వారి శిష్యుడు నృసింహతీర్థులు. వారి ద్వారా సర్వ విద్యా విశారదుడయిన విద్యారణ్య స్వామి ఈ బ్రహ్మవిద్యను గ్రహించి ప్రచారమునకు తెచ్చెను. వారి శిష్యుడు మలయానందుడు. వారి వలన నుపదేశము పొందినవారు దేవతీర్థుడు. దేవతీర్థుని శిష్యుడు యాదవేంద్ర సరస్వతి. వారి శిష్యుడే కృష్ణ సరస్వతి. వారివద్ద ఈ నరహరి బాలుడు తుర్యాశ్రమ స్వీకారమొనర్చి. వీరికి నరసింహ సరస్వతి, యను నామము ఆశ్రమ స్వీకారము మొదలుకొని వాడుకలోనికి వచ్చెను. వీరు కాశీ పట్టణముననే కొంత కాలము నివసించిరి. గొప్ప గొప్ప విద్వాంసులు గూడ వీరికి గురుభావముతో పూజించిరి. వీరికి అనేకమంది శిష్యులుగ నేర్పడిరి. ఇట్లు కొంత కాలము గడువగ అనేకమంది శిష్యులతో కలసి బదరికాశ్రమమువెళ్లి మేరు పర్వతమునకు ప్రదక్షిణక్రమముగ నవఖండమండిత మయిన ఈ భూమండల మందలి ముఖ్య క్షేత్రముల పర్యటన మొనర్చిరి. గంగా సాగర సంగమమునకు వచ్చిరి. అచ్చట నుండి బ్రహ్మ క్షేత్రమయిన ప్రయాగకు రాగా అచ్చట మాధవుడను పేరుగల నొక బ్రాహ్మణుడు స్వామివారినిదర్శించి ప్రణతుడై వారి వలనసన్యాసాశ్రమ స్వీకారమొనర్చెను. అతనికి దయామయుడగు స్వామివారు బ్రహ్మజ్ఞాన ముపదేశించిరి. ఎంత మందియో స్వామివారి వలన ఆశ్రమ స్వీకారము చేసియున్నను ఈ మాధవ సరస్వతి అనునతనియందు స్వామి వారికి మిక్కిలి ప్రేమ కలిగెను. ఇట్లు

Scanned by CamScanner

అతనికి సన్యాసమిచ్చి అనేక శిష్యసమేతముగ తిరిగియు భూపర్యటనమునకు బయలు దేరిరి. తరువాతి కథా వృత్తాంతమును పై అధ్యాయమున తెలిసికొందుము. ఇది గురుచరితమందలి పన్నెండవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ మూకో భూత్వా వ్రతాత్పశ్చాత్
వదన్వేదాన్ స్వమాతరం।
ప్రవ్రజన్ బోధయామాస
శ్రీదత్తశ్శరణం మమ

తా॥ ఉపనయనము పర్యంతము ఓంకారమే ఉచ్చరించుము. ఉపనయనము కాగా వేదలమునన్నిటిని పఠించి తల్లికి ఆత్మజ్ఞాన ముపదేశించి తల్లిదండ్రుల సమాధాన పరచి నరహరి బాలుడు సన్యాస రూపములో వెడలుట.

శ్లో॥ అనన్యా శ్చింతయంతో మాం, యే జనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం, యోగక్షేమం వహామ్యహమ్
శ్రీమద్భగవద్గీత ౯-౨౨

తా। ఏ జనులు ఇతర భావములేనివారై (అనన్యమనస్సుతో) నన్ను సదాస్మరించుచు ఉపాసింతురో, ఎల్లప్పుడు నాయందే నిష్ఠ గల్గియుందురో అట్టి వారి యొక్క యోగ క్షేమములను నేనే భరింతును.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

పదమూడవ అధ్యాయము

ఓం శ్రీగురుదేవదత్త

జయ జయ నృసింహ సరస్వతి శ్రీగణాధిపతయేనమః
ఓమ్ అవధూతచింతనం శ్రీగురుదేవదత్త జయఓమ్

నామధారకుడు సిద్ధమునితో చేతులు జోడించి వినయ పూర్వకముగ నిట్లనుచుండెను.

సిద్ధమునీంద్రా మీరు భవార్ణవ తారకులు. మీవలన గురుచరిత్రయను అమృతము త్రాగుచున్న కొలదియు తృష్ణ అధికమగుచున్నది. సమృద్ధిగ గడ్డి పట్టిన బీటిలో మేయుచున్న గోవు అందుండి బయటకు వెళ్ళదలచునా? తక్రమయినను లేని కడు బీదవానికి పాలసముద్రము సంప్రాప్తమయిన, దానిని వాడెట్లు వదల నిచ్చగించును. అట్లే నేను అజ్ఞానములో పడి అనేక కష్టముల నొందుచుండ మీరు నన్ననుగ్రహించి ఈగురు కథామృతమును శ్రవణము చేయించుచున్నారు. మీరు చేయు ఉపకారమునకు ప్రత్యుపకృతి చేయ సమర్థుడను గాను. నేనేగాక

Scanned by CamScanner

మావంశ పరంపరయు మీసేవ చేసినను మీ ఉపకారమునకు సరిపోజాలదు. మీబోధ వినినందువలన నాకు గురు భక్తి స్థిరమయ్యెను. నామనమున శాంతికి స్థానము లభించెను. గురుమూర్తియగు శ్రీనరసింహ సరస్వతి స్వామివారు మాధవుడను బ్రాహ్మణునకు ఆశ్రమ దీక్షనిచ్చి శిష్య సమేతముగ బయలు వెడలిరని చెప్పితిరి. ఆపై కథావృత్తాంతమును సెలవిండు అని ప్రశ్నించ సిద్ధముని ఇట్లు చెప్పుచుండెను.

శిష్యుడా నామధారకా! నీవును కడు ధన్యుడవు. కావుననే అత్యాసక్తితో గురులీలలు ప్రశ్నించుచుంటివి. కాన నానందమయ్యెను, వినుము.

స్వామివారు ఆప్రయాగ క్షేత్రముననే కొంతకాలముండి ఇంకననేక మందికి సన్యాసాశ్రమ దీక్షనిచ్చిరి. ఇది అంతయు వివరించి చెప్పవలయుననన నది గొప్ప గ్రంథమగును. గాన సంక్షేపముగ చెప్పుచున్నాను వినుము. స్వామివారి శిష్యులలో ప్రఖ్యాతిగాంచిన శిష్యులు ఏడుగురు. 1. బాలసరస్వతి, 2. కృష్ణ సరస్వతి, 3. ఉపేంద్ర సరస్వతి, 4. మాధవసరస్వతి, 5. సదానందసరస్వతి, 6. జ్ఞానజ్యోతి సరస్వతి, 7వ వాడను సిద్ధుడను పేరుతో వ్యవహరింపబడు నన్నుగా తలంపుము. వీరు ఒకరి కంటె ఒకరు అధికులు. ఇట్లు గురుదేవులు శిష్య సమేతులయి దక్షిణ దిక్కుగా పయనమొనర్చి తమ జన్మస్థానమగు కరంజ నగరమునకు

Scanned by CamScanner

వచ్చిరి. తల్లిదండ్రులు గుర్తించి పూజించిరి అప్పటికి వారికి స్వామివారు చెప్పినటుల నలుగురు కుమారులును, ఒక కుమార్తెయు కలిగిరి. నగర వాసులందరు స్వామివారి రాక తెలియుట తోడనే వచ్చి దర్శించి పూజించిరి. ప్రతివారును తమ ఇంటికి భిక్షకు దయచేయుడని ప్రార్థించిరి. సర్వేశ్వరుడగుటచే స్వామివారు బహురూపముల ధరించి ఆహ్వానించిన ప్రతివారియింటను భిక్షల ఏకకాలమున స్వీకరించిరి. అందరును స్వామివారిని చూచి శ్రీమహావిష్ణువే యతి రూపమున వచ్చెనని గ్రహించిరి. ఇట్టి మహాత్ముని సామాన్య మానవునిగ నెవ్వరు తలతురో వారు నిశ్చయముగ నరకమునే పొందెదరు. త్రిమూర్తి స్వరూపుడగు దత్తాత్రేయుడే కార్యార్థముగ నిట్లవతరించెనని తల్లిదండ్రులు భావించి భక్తితో పూజించిరి. పూజించు సమయమున వారలకు పూర్వజన్మ స్మృతి కలుగుగలందులకు తాము తన వెనుకటి అవతారమయిన శ్రీపాద శ్రీవల్లభుల రూపమున దర్శనమిచ్చిరి. తల్లి వారి పాదముల శిరముంచి నమస్కరించి, సర్వేశ్వరా మేము చేసిన ప్రదోష వ్రతమిట్లు ఫలించెను అని భావించి తన భర్తతో నేను పూర్వజన్మమున ఈ దేవుని ఆరాధించితి గాననే మనకు ఈ జన్మమున వీరు పుత్రులయి జన్మించిరి అని చెప్పెను.

అప్పుడు భార్యాభర్తలిరువురు వారిని శరణుపొంది యతిరాజా! మమ్ముల సంసార మహాసముద్రము నుండి కడతేర్చుడని దీనులయి

Scanned by CamScanner

ప్రార్థించిరి. అప్పుడు స్వామివారు ఇట్లు చెప్పుచుండిరి. ఏకులమున నెవ్వరయిన సన్యసించిన ఆకులమున నలుబది రెండు తరముల వారుద్ధరింపబడుదురు. ఆ వంశము వారికి యమభయము లేదు. పూర్వమున నరకమున నున్నవారుగూడ నరకము నుండి విముక్తులగుదురు. నేనె మీ వంశమున జన్మించ ఇక మీ విషయము చెప్పనేల. మీకు యమభయము లేదు. బ్రహ్మ పదవి మీకు లభించును. మీ పుత్రులు శతాయుష్మంతులయి అష్టైశ్వర్యములతో తులతూగెదరు. వీరికి పుత్రపౌత్రులను గూడ మీరు చూడగలరు. ఇట్లు ఇహలోకమున సుఖముల ననుభవించి అంత్యకాలమునకు ముక్తి క్షేత్రమయిన కాశీ పట్టణమున చేరి అచ్చట భౌతిక దేహముల త్యజించి, శాశ్వత పదవి నొందగలరు. గాన చింతింపకుడు. అని వారల నోదార్చిరి, ఆ సమయమున స్వామివారి పూర్వాశ్రమపు చెల్లెలు "రత్న" యను నామె వారిని సమీపించి స్వామి నేను తాపత్రయములచే తపించుచున్నాను. సంసార మహాసముద్రమున కామము మొదలగు మొసళ్లు నన్ను పీడించుచున్నవి స్వామీ నాకయితే తపమాచరించి సంసారము నుండి విముక్తురాలను కావలయునను సంకల్పము దృఢముగ కలదు. కాన నాకేమయిన ఉపదేశింపుడనెను, అప్పుడు స్వామివారు నవ్వుచు ఇట్లనిరి.

అమ్మా స్త్రీలకు తపస్సుతోనేమి ప్రయోజనము? భర్త యొక్క సేవచేతనే స్త్రీలు ఉత్తమ గతిని పొందగలరు. పతివ్రత యొక్క

పాతివ్రత్యముచే ఈశ్వరుడు సంతసించి ఆమెకు సద్గతి నొసంగును. కాన భర్తనే మనస్సున స్థిరముగ చేసికొని శివునిగా భావింపుము. సేవించుము. నీవు ఉద్ధరింపబడుదువు అని చెప్ప వారి మాటలు విని స్వామీ మీరు బ్రహ్మజ్ఞానులు గురువులు. మీకు నమస్కారము. మీరు భూత భవిష్యద్వర్త మానములు తెలిసిన వారు గాన ముందు జరుగఁబోవు నాజీవిత ప్రారబ్ధమును దయచేసి సెలవిండని ప్రార్థించెను, అప్పుడు స్వామివారు అమ్మా నీ ప్రారబ్ధము మంచిదిగాదు. పూర్వజన్మమున ఒక ఆవును తన్నితివి. నీ సమీపస్థులగు దంపతులకు అన్యోన్య కలహమును పుట్టించి వారల నెడబాపితివి. ఈ రెండు దోషముల యొక్క ఫలమును ఈ జన్మలో నీవు అనుభవించనున్నావు. ఆవును తన్నిన దోషముచే కుష్ఠ రోగము సంప్రాప్తము కాగలదు దంపతులకు విరోధము కలిగించిన దోషముచే నీ భర్త నిన్ను త్యజించును. సన్యాసి అగును. నిన్ను విడిచి వెళ్ళిపోవును అని చెప్పిరి. ఆ మాటలను విని ఆమెకడు దుఃఖించి వారి పాదముల మీద పడి స్వామీ నన్నుద్ధరింపుడని ఏడువసాగెను. అప్పుడు స్వామివారు ఆమెనోదార్చుచు మంచిది. నీకు వృద్ధాప్యము వచ్చిన తరువాతనే నీ భర్త నిన్ను త్యజించును. అప్పుడు నీకు కుష్ఠరోగము సంప్రాప్తమగును. అప్పుడు నీవు భీమానదీ తీరమున నున్న గాణగాపురమను క్షేత్రమునకు రమ్ము అచట నీవు నన్ను దర్శించెదవు. అచట నున్న పాపవినాశనమను తీర్థమున స్నాన మొనర్చినంతనే నీకు కుష్ఠరోగము పోవును, అని చెప్పి వారల

సమాధాన పరచి శిష్యసమేతముగా బయలుదేరి గోదావరీ తీరమున నున్న నాసికాత్ర్యంబకమను క్షేత్రమునకు వచ్చిరి. నామధారకా, ఆక్షేత్రమును పవిత్రమొనర్చుచున్న గోదావరీ మహానది యొక్క మాహాత్మ్యమును సంక్షేప్తముగా చెప్పెద వినుము.

పూర్వము ఈశ్వరుని జటాజూటమున నున్న గంగను ఋషీశ్వరులు ఉపాయముచే భూమికి తీసికొని రాగలిగిరి. పూర్వము గౌతముడను మహర్షి గలడు. గొప్ప క్షామము రాగా ఋషులందరు క్షుద్బాధితులయి గౌతముల వారి ఆశ్రమమునకే వచ్చిరి. గౌతముడు నిత్యము పిడికెడు ధాన్యము ఉదయమున ఆశ్రమ ప్రాంతమున చల్లి తపమునకు కూర్చుండును. మధ్యాహ్న కాలమునకు ఆ బీజములు ఫలించ ఋషులందరు నట్టి ధాన్యమును భక్షించి సుఖముగ జీవించుచుండిరి కొన్నాళ్ళకు! ఋషులు ఏకాంతమున కలిసి మనము ఏ విధముగ నయినను ఈ గౌతమునకు గొప్ప సంకటమును కలిగించవలయును, అట్లొనర్చితిమేని ఈ ఋషి గొప్ప ఈశ్వరభక్తుడు గాన గంగను భూమండలమునకు రప్పించగలడు. మనకు అట్టి మహానది స్నానము చేయు పుణ్యము లభించును. గంగ భూమికి ఏతెంచుట వలన ప్రస్తుత క్షామము గూడ నశించును, అని యోచించి వారు దర్భతో, ఒక మాయ గోవును సవత్సముగ నిర్మించి గౌతముడు వెదజల్లిన పైరు మీదికి పోవునట్లు చేసిరి. గౌతముడది చూచి తన చేత నున్న దర్భ పవిత్రమును పైరు మేయుచున్న గోవు మీద విసరివేసెను వెంటనే

Scanned by CamScanner

వజ్రముచే కొట్టబడినటుల ఆ గోవు క్రిందపడి మరణించెను. అచట నున్న ఋషులందరు గౌతముని సమీపించి నీవు గోహత్యా పాతకమొనర్చితివి, శివుని జటాజూటమందలి గంగను భూమికి రప్పించి అందు స్నానమొనర్చిననే నీ పాపము పోవుననిరి.

గౌతముడు అందుకుగాను ఈశ్వరుని గూర్చి సహస్రాబ్దములు తపస్సు చేసెను. ఈశ్వరుడు ప్రత్యక్షమయి వరము కోరుకొనుమన స్వామి చరాచరాత్మకమగు ఈ లోకము యొక్క ఉద్ధారము కొరకు తమ జటాజూటము నుండి భూమికి గంగను ప్రసాదించుదని ప్రార్థించెను. శివుడట్లే యొనర్చెను. ఆ ప్రవాహము గౌతమునిచే కొనిరాబడినందున గౌతమియనియు, గోహత్యా పాతకము నుండి గౌతముని విముక్తుని చేసినందున గోదావరి యనియు ప్రసిద్ధి నొంది యున్నది. ఇట్టి మహానది గాననే గురునాథుడు గోదావరి తీరము నందలి క్షేత్రముల పర్యటింపసాగెను. వారు మంజరీకమను గోదావరి తీరమందలి ఒక గ్రామమునకు వచ్చిరి అచట మాధవారణ్యుడనునొక ముని గలడు. అతను ఆ రోజున నిత్యము వలె తన ఇష్టదేవత అయిన నరసింహస్వామిని మానసోపచారములచే పూజింపుచుండ అతని చిత్తమున శ్రీనృసింహసరస్వతీ స్వామివారు ప్రత్యక్షమయిరి. అదేరోజున స్వామివారిని ప్రత్యక్షముగ దర్శించుటయు ఘటించినందులకు ఎంతయు ఆశ్చర్యపడుచు గద్గద ధ్వనితో ఈశ్వర స్వరూపులగు మీ పాద ద్వంద్వమును నేటికి దర్శింప గలిగితిని, ధన్యుడనయితిని,

అని నమస్కరించెను. స్వామివారును అతని భక్తికి సంతసించిరి నాయనా నీవు కృతార్థుడవైతివి. నీకు ఈ సంసారమున యాతాయాతములు (రాకపోకలు) నా ఈ దర్శనముచే పరిసమాప్తము లయ్యేను అని చెప్పుచు తన నిజరూపము నతనికి చూపిరి. అప్పుడతను హర్షనిర్భరుడై, వినయావంతుడై స్వామి జయ జయ మీరు జగద్గురువులు, లోకదృష్టికి మానవులుగా కనబడుచున్నను మీరు త్రిమూర్త్యవతారమైన శ్రీదత్తాత్రేయులే. విశ్వతారకులు మీచరణ దర్శనముచే కృతార్థుడనయితిని, అని స్తుతించెను. స్వామివారు సంతసించి అతనితో ఓ మాధవారణ్యా నీవు మంత్రసిద్ధి నొందితివి. శీఘ్రముగనే శాశ్వత బ్రహ్మ పదవి నొందెదవు, నీవు నిత్యము నరసింహోపాసన చేయుచున్నందున నేడు ప్రత్యక్షముగ నన్ను దర్శింపగలిగితివి, అని చెప్పి అతనిని ఓదార్చి అచట నుండి శిష్య సమేతముగా గోదావరి తీరమున నడచుచు వాసరయను బ్రహ్మేశ్వరి క్షేత్రమునకు వెళ్లిరి. అచ్చట గోదావరి యందు స్నానమొనర్చుటకు గాను శిష్య సమేతముగా ప్రవాహమును సమీపించుచుండిరి. అదే సమయమునకు ఉదరశూలతో బాధపడుచు నొక బ్రాహ్మణుడు నది ఒడ్డుపొర్లుచు నదిలోపడి ప్రాణత్యాగమొనర్ప నుద్యుక్తుడయ్యేను. అతడిట్లు అనుకొనుచుండెను.

నేను మహాపాపాత్ముడను. ఈ ప్రపంచమున నుండి యేమి ప్రయోజనము. ప్రాణులకు అన్నమే కదా జీవనాధారము. అన్నము

తినక ఎవ్వరు బ్రతుకజాలరు. అట్టి అన్నము నాకు శత్రువయ్యెను ఇట్టి నేను మరణించుటయే శ్రేష్ఠము, అని అనుకొనుచు గొప్ప పాషాణమును పొట్టకు కట్టుకొని భగవంతుని స్మరించుచు దేవా! నేను భూమికి భారమైతిని. నేను పూర్వ జన్మమున నెవ్వరికిని అన్నదాన మొనర్చనైతిని గాబోలు, బ్రాహ్మణుని సిద్ధాన్నమును అపహరించితినో! కపిల గోవు మేయుచుండ దాని నచట నుండి తరిమివేసితినో! విశ్వాసఘాత మొనర్చితినో! ఈశ్వరుని పూజించనైతినో! గురువుల నిందించితినో! తల్లిదండ్రుల నవమానపరచితినో! ఇంటికి వచ్చిన అతిథిని ధిక్కరించి వెడలగొట్టితినో! వనమును దగ్ధమొనర్చితినో తల్లిదండ్రుల త్యజించి భార్యతో మృష్టాన్నమును గుడిచితినో! ఏ పాపమువలననో నేనిట్టి కష్టమనుభవించుచున్నాను. స్వామీ నన్ను రక్షించి కాపాడుము అని పలుకుచు ప్రవాహములోనికి దిగుచుండ నదే సమయమున శ్రీ స్వాములవారు అతనిని చూచుట తటస్థించెను. అప్పుడు వారు శిష్యులతో ఎవ్వడో గంగలో పడి ఆత్మహత్య గావించుకొన బోవుచున్నాడు. మీరు వెళ్లి వెంటనే అతనిని ఒడ్డునకు తీసికొని రండు అని ఆజ్ఞాపించెను.

శిష్యుడు అట్లే పరుగున పోయి వానిని గురు సమీపమునకు తీసికొని వచ్చిరి. అప్పుడు వారు ఓ బ్రాహ్మణా! ఆత్మహత్య మహాదోషముగదా. ప్రాణములనిట్లు ఎందులకు నదిలో త్యాగము చేయ నుద్యుక్తుడవయితివి అనిరి అప్పుడు అతడిట్లనెను.

Scanned by CamScanner

యతీశ్వరా! నేను చెప్పి ప్రయోజనమేమి? నేను భూమికి భారముగ జన్మించితిని. పక్షమునకు గాని, మాసమునకుగాని ఒక్కసారి భుజించినను శూలబాధచే మరణబాధ నొందుచుంటిని. ఆ కష్టము భరింపలేక నీ శరీరమును త్యజించనుద్యుక్తుడనైతిని. శరీరము అన్నమయము గదా, అన్నము నాకు శత్రువయ్యెను. ఇక నేను జీవించుట ఎట్లు? అనెను. అప్పుడు గురుమూర్తి ఓయి భయపడకుము. నీ వ్యధ నేటితో తీరెను. నీవు మృష్టాన్నమును భుజించవచ్చును అని అనుచుండ అదే సమయమునకు ఆ గ్రామాధికారియగు ఒక బ్రాహ్మణుడు స్నానార్ధమచ్చటకు వచ్చుట తటస్థించెను.ఆ బ్రాహ్మణుడు గురుమూర్తిని చూచుట తోడనే భక్తితో సమీపించి మనోవాక్కాయ కర్మలతో వందన మాచరించెను. అప్పుడు స్వామి వారు ఆ బ్రాహ్మణుని చూచి నీ పేరేమి? నీ నివాస మెక్కడ అని ప్రశ్నింప అతను అయ్యా! నేను ఆపస్తంభశాఖీయుడను. బ్రాహ్మణుడను. కౌండిన్యస గోత్రమున జన్మించితిని. నా పేరు సాయందేవుడందురు. ''కడగంచి'' మాకు నివాసస్థానము ఉదరపోషణ నిమిత్తము ఈ గ్రామాధిపతి అయి యవనరాజు యొక్క సేవ చేయుచున్నాను. ఇచ్చటకు వచ్చి ఒక సంవత్సరము అయ్యెను. నేడు మీ దర్శన మాయెను. నేను ధన్యుడనైతిని. నా జన్మ కృతార్థమయ్యెను. నాజన్మాంతర దోషములు గూడ మీ దర్శనముచే నశించెను. మీబోటి మహాత్ముల అనుగ్రహమునకు పాత్రుడయిన వాడు తప్పక భవార్ణవమును దాటగలడు. అట్టి మీ దర్శనము నేడు అప్రయత్నముగ నాకు ఘటిల్లెను. గంగా


Scanned by CamScanner

దర్శనమువలన పాపము, చంద్రుని సాన్నిధ్యముచే తాపము, కల్పతరువువలన దైన్యము నశించును. మీబోటి సత్పురుషుల దర్శనము పాపముల, తాపముల, దైన్యములను గూడ నశింపచేయ సమర్థము అని చెప్పుచు భక్తితో వారి పాదముల స్పృశించి నమస్కరించెను. అప్పుడు స్వామివారు అతనిని ఓదార్చి సమీపమున కూర్చుండబెట్టుకొని అతనితో ఇట్లు చెప్పుచున్నారు.

నీవు ఈ బ్రాహ్మణుని ఇంటికి తీసికొనిపొమ్ము. ఇతను ఆకలితో బాధపడుచున్నాడు. శూల వ్యాధిచే పీడితుడు గూడను, అయినను శంకించక ఇతనికి ఈ రోజున ఇష్టాన్నమిమ్ము. నేటితో ఇతనిబాధశమించును. అనిరి ఆ మాట విని సాయందేవుడను ఆ బ్రాహ్మణుడు స్వామీ! నిన్నటి దినమున నెలకుగాను ఈ గ్రామమున నితడు భుజించెను అందుచే నింత బాధ నొందుచున్నాడు. నేడితనికి అన్నమిడితినేని తప్పక నాకు బ్రహ్మహత్య ఘటిల్లగలదు. ఏమి చేయుదుననెను, అప్పుడు గురుమూర్తి ఈ రోజున అన్నమే ఇతనికి ఔషధము కాగలదు నా ఆజ్ఞఅయ్యెను. గాన సంశయించక గారెలు పరమాన్నము సమేతముగా భోజనమిడుము, అనిరి. అందులకు సాయందేవుడు అంగీకరించి స్వామి మీరు గూడను శిష్య సమేతముగ మా యింటికి భిక్షకు ధయచేయుడని ప్రార్థించ అందులకు స్వామివారు అంగీకరించిరి.

సాయందేవుడు అతిహర్షము నొందెను. ఓ నామధారకా, ఆ

రోజున శిష్యులతో గురుమూర్తియు ఆ బ్రాహ్మణుడును కలసి సాయందేవుని గృహమునకు వెడలిరి. ఆ బ్రాహ్మణుడు, పతివ్రత యగు అతని భార్యయు కడు సంతసించిరి. భార్యాభర్తలిద్దరు గురుమూర్తిని ఉత్తమ విధిని పూజించిరి, అట్టి విచిత్రమగు పూజా విధానమును నీకు చెప్పుచున్నాను. వారు ప్రత్యేకముగా ముగ్గుతో రంగవల్లులు తీర్చిరి అష్టదళ పద్మముల చిత్రించిరి. పంచరంగులతో నా స్థలమును అలంకరించిరి. సాష్టాంగముగ నమస్కరించి గురుమూర్తిని శిష్యులమగు మమ్మును ప్రత్యేక చిత్రాసనముల కూర్చుండ బెట్టి షోడశోప చారములతో పూజలు గావించిరి, పంచామృతములతో గురుమూర్తి పాదములకు రుద్రాభిషేక మొనర్చిరి. ఆపాద తీర్థమును పాత్రాంతరమున గ్రహించి ఆ పాదతీర్థమునకు గూడ నీరాజనమిచ్చిరి. ఇట్లే మిగిలిన వారికి గూడ పూజలు గావించి పుష్పాంజలి సమర్పించి సాయందేవుడను ఆ భక్తుడు గురుమూర్తికి నమస్కరించెను. గురుమూర్తి అతని భక్తికి సంతసించి మీవంశము వృద్ధినొందును, మీ వంశము వారందరు నా భక్తులయి యుందురు, అని ఆశీర్వదించెను. అనంతరము ఆ పతివ్రత పత్రములిడి మాషాపూపములు భక్ష్యభోజ్య పరమాన్న సమేతముగ వడ్డించెను. స్వామివారితో పాటు ఉదరవ్యధతో బాధపడు ఆ బ్రాహ్మణుడు గూడ తనకా వ్యాధి యున్నదను సంగతియు మరచి యథేష్టముగ భుజించెను గురుమూర్తి కృపాదృష్టిచే నాటితో అతని వ్యాధి సమూలముగ పోయెను. పరశువేది సోకినంతనే ఇనుము బంగారమగునటుల



గురుమూర్తి దృష్టి మాత్రముచేతనే ఆ బ్రాహ్మణుడు నిరోగి అయ్యెను. సూర్యోదయమగుట తోడనే అంధకారము ఎటుల నశించునో గురు కృపచే శిష్యుని దైన్యము అట్లు నశించును. నామధారకా! ఏమి చెప్పుదు. గురుకృప ఎవ్వరి యందు ప్రసరించునో వారి జన్మాంతర దోషములే నశించును. ఇక వ్యాధి మాట

Scanned by CamScanner

చెప్పనేల. ఇది అంతయు గురుభక్తి ప్రభావము అని సిద్ధముని నామధారకునితో చెప్పెను.

ఇది గురుచరితమున పదమూడవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీ పాదవల్లభ దిగంబరా

ఈ శ్లోకము నిత్యము 108 పర్యాయములు పఠించిన రోగములు పోయి ఆరోగ్యము సిద్ధించును

శ్లో॥ భూమిం ప్రదక్షిణీకృత్య సశిష్యోవీక్ష్య మాతరం।
జహార ద్విజ శూలార్తిం శ్రీ దత్తశ్శరణంమమ॥

భా॥ నరహరి బాలుడు కాశీ పట్టణమున సన్యాసాశ్రమము స్వీకరించి బహు శిష్యసమేతముగ జన్మస్థానమున కేతెంచి అచ్చట ప్రతివారి ఇంటను భిక్షచేసి గౌతమీ తీరమున వాసరక్షేత్రమున ఉదరబాధతో చావనుద్యుక్తుడైన బ్రాహ్మణుని మృష్టాన్నము తినిపించి రోగవిముక్తిని జేసిరి

శ్లో॥ సర్వధర్మాన్ పరిత్యజ్య, మామేకం శరణం వ్రజ
అహంత్వా సర్వపాపేభ్యో, మోక్షయిష్యామి మా శుచః

తా॥ ధర్మాధర్మ విమర్శల నన్నిటిని వదలి నన్నొక్కన్ని మాత్రము శరణుబొందుము. నేనుసమస్త పాపముల నుండియు నిన్ను విముక్తునిగ జేసెదను. శోకింపకుము (చింతింపకుము).

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

పదునాల్గవ అధ్యాయము

ఓం దత్తాత్రేయాయనమః ఓం శ్రీగణాధిపతయేనమః
జయజయ సంకటహరణా శ్రీ నృసింహ సరస్వతి
ఓం అవధూత చింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

నామధారకుడు సిద్ధమునితో ఓ మునీశ్వరా! శ్రీనృసింహ సరస్వతీ స్వామివారు వాసర క్షేత్రమున శూల రోగముతో పీడితుడగు బ్రాహ్మణుని రోగవిముక్తుని చేసిరని చెప్పితిరి. ఆపై కథ సెలవిండని ప్రశ్నించ సిద్ధముని సంతోషముతో భక్తులకు కామధేనువగు శ్రీ గురుచరిత్రము నిట్లు చెప్పుచున్నారు శిష్యరత్నమాః వినుము.

ఏ సాయందేవుని యింట స్వామివారు శిష్య సమేతముగా భిక్ష చేసిరో అతని గురుభక్తికి అతను చేసిన పూజకు మిక్కిలి ఆనందించి సాయందేవుని దగ్గరకు పిలిచి నీ యొక్క భక్తికి మెచ్చితిని. నీ వంశము వారందరు నా భక్తి చేయుదురు. అని చెప్ప వారి మాటలు విని తన శిరమును వారి పాదముల యందుంచి స్వామి జయ జయ మీమహిమ వేదములకును వర్ణనాతీతము మీరు విశ్వవ్యాపకులు. బ్రహ్మ విష్ణు, శివాత్మకులు

Scanned by CamScanner

త్రిమూర్తి స్వరూపులయ్యు భక్తుల నుద్ధరించుటకు గాను మానవ రూపమును స్వీకరించితిరి మీరు మమ్ముల నాశీర్వదించితిరి. నా ప్రస్తుత పరిస్థితి తమకు చెప్పుచున్నాను. దయతో ఆలకింపుడు.

నేను ఏ యవనునివద్ద సేవచేయుచుంటినో వాడు మహాక్రూరుడు. ప్రతి సంవత్సరము తన సేవకులమీద ఏదియో నెపముంచి ఒక బ్రహ్మహత్య గావించును. నేడు అందునిమిత్తమే అతడు నా యందు మిక్కిలి కోపించి నన్ను వెంటనే రమ్మని కబురు చేసియున్నాడు. వాడు తప్పక నా ప్రాణముల నీ రోజున తీయును. మీచరణ దర్శనమయినది మిమ్ముల నేను శరణుపొందితిని. ఇక నాకు మరణమన భయములేదు. అనెను. స్వామివారు అతని వాక్యమును విని తన అభయహస్తమునతని శిరమున నుంచి సాయందేవా! భయపడకుము. చింతించకుము. నిర్భయముగ యవనుని యొద్దకుపొమ్ము. అతను నీకు అపకృతి చేయకుండుటయే గాక నిన్ను బహూకరించి పంపును నీవు తిరిగివచ్చు పర్యంతము నేను ఇచ్చటనే ఉండెద. నీవు వచ్చుట చూచియే నేను ఈ క్షేత్రమును విడిచి వెళ్లెదను. నీవు నా భక్తుడవు. సర్వాభీష్టముల నొందెదవు. మీ వంశము వారు గూడను దీర్ఘాయుష్మంతులయి, ఆరోగ్యవంతులయి నాకు భక్తులయి సుఖముగ నుండగలరు. అని చెప్పిరి.

సాయందేవుడు సంతోషముతో యవనుని సమీపించెను. సాయందేవుని దూరమునుంచి చూచి కోపముతో కాలాంతకుడు వలె యవనుడు మండిపడుచుండెను. సాయందేవుడు సమీపించు

Scanned by CamScanner

చుండ అతనిని చూచి దిగ్గునలేచి ఇంటిలోనికి పోయెను. సాయందేవుడు భయపడియు చిత్తమున గురుదేవుని పాదముల ధ్యానించెను, చదల పురుగునకు ఎంతకోపము వచ్చినను అగ్ని నేమి చేయగలదు? అట్లే మ్లేచ్ఛుడెంత క్రూరుడయినను గురుకృపకు పాత్రుడయిన వానిపట్ల అతని క్రౌర్యమేమి చేయసమర్థము? ఎంత విషము క్రక్కు సర్పమయినను గరుడుని హింసించగలదా? గురుకృపకు పాత్రుడయిన వానికి కలికాలము వలననే భయము లేదు. గురుస్మృతి దారుణములయిన భయముల పారద్రోలును. గురుభక్తుని కాలమృత్యువే బాధింపజాలదు. మృత్యుభయమే లేనప్పుడు యవనుడేమి చేయును. గురుభక్తుడు యమునివలనను భయపడ నవసరములేదు. యవనుడు ఇంటిలోనికిపోయి శరీరమును గూడ మరచి అట్లే క్రిందపడిపోయెను హృదయమున ప్రాణాంతకమయిన వ్యధను పొందసాగెను. స్మృతి భ్రంశమయ్యెను. ఏడ్చుచు ఎవరో ఒకరు వచ్చి నన్ను తీక్షణములయిన కత్తులతో పొడుచుచున్నారని అరవసాగెను. ఇంతలో నతనికి స్మృతివచ్చెను. బయటనున్న సాయందేవుడతనికి గుర్తుకు వచ్చెను. వెంటనే లేచి పరుగెత్తుకొని వచ్చి అతని పాదములపై బడి స్వామీ మీరెందుకు వచ్చితిరి. నేనేమియు మిమ్ముల పిలువనంపలేదు అని చెప్పి వస్త్రముల భూషణముల గూడ బహుమానముగ నిచ్చి మీరు మీ గృహములకు వెడలి సుఖముగ నుండుడని సాగనంపెను.

అతడు సంతోషముతో గంగాతీరమున నున్న గురుమూర్తిని సమీపించి సద్భావముతో నమస్కరించి జరిగిన వృత్తాంతమంతయు

Scanned by CamScanner



వారితో చెప్పెను. గురుమూర్తియు సంతసించి నేను దక్షిణదిక్కుగా తీర్థయాత్రలు సలుపవెళ్లుచున్నానని చెప్పిరి. వారి వాక్యములు విని సాయందేవుడు చేతులుజోడించి స్వామీ నేనును పాదసేవకుడనయి మీవెంటవచ్చెద. భవహరములగు మీ చరణముల విడిచి క్షణమయిన నుండజాల. సగరపుత్రుల

Scanned by CamScanner

నుద్ధరించ గంగ వచ్చినట్లు తమర్చిటకు వచ్చుట తటస్థించెను. కాన నన్నును మీ శిష్యునిగా స్వీకరించి వెంట తీసికొని పొండని చెప్పుచు వారి పాదములపై బడెను. వినయావనతుడయిన అతని ప్రార్థనను విని గురుమూర్తి కడు సంతసించి అతనితో ఇప్పుడిట్లు చేయదగదు, నేను కార్యార్థముగ దక్షిణ దేశమందలి తీర్థ క్షేత్రముల పర్యటించి పదిహేను సంవత్సరములకు మీ గ్రామ సమీపమున నొకచోట నివసించెదను. నీవప్పుడు కళత్ర పుత్ర సమేతముగా నా దర్శనమునకు రావచ్చును. చింతించకుము. నీ అరిష్టములన్నియు తొలగెను. సుఖముగ నుండుమని అతనిని ఓదార్చి అచ్చట నుండి శిష్య సమేతముగ బయలు వెడలి అనేక తీర్థముల పర్యటించి వైద్యనాథమను క్షేత్రమునకు వచ్చిరి. అచ్చట వారు కొంతకాలము ఏకాంతముగ నుండ నిశ్చయించిరి.

ఇది గురుచరితమునందలి పదునాలుగవ అధ్యాయము సమాప్తము
దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

ఈ అధ్యాయము 108 పర్యాయములు పారాయణ చేసిన సంకటములు తొలగును.

శ్లో॥ శిష్యత్వేనో రరీకృత సాయం దేవం ర రక్షయః
భీతం చ క్రూర యవనాత్ శ్రీ దత్తశ్శరణం మమ॥

భా॥ సాయం దేవుడను భక్తునకు తన యజమాని వలన రాబోవు మరణభయము నివారించుటయే గాక స్వామివారి అనుగ్రహమువలన యవనరాజు సాయందేవుని వస్త్రాభరణాదులచే సత్కరించి పంపుట.

శ్రీ గురు చరితము

పదునైదవ అధ్యాయము

ఓం దత్తాత్రేయాయనమః ఓం శ్రీగణాధిపతయేనమః

ఓం శ్రీ గురుభ్యోనమః

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

సిద్ధముని నామధారకునితో గురుమూర్తి వైద్యనాథ క్షేత్రమున కొంతకాలము గుప్తముగ నుండ దలచిరని చెప్పిరి అందులకు కారణమేమి యని యడుగ సిద్ధముని ఇట్లు చెపుచున్నారు.

స్వామివారి మహిమ నలుదిక్కుల వ్యాపించెను. అనేక మంది సకాములయి వారి దర్శనార్థము వచ్చుచుండిరి. అందులో సాధువులు కొంతమంది, అసాధువులు కొంతమంది. ధూర్తులు కొంతమంది. దుర్మార్గులు కొంతమంది వచ్చి మేము మీకు శిష్యుల మయ్యెదమని ప్రార్థించమొదలిడిరి.

పూర్వము పరుశురాముడు దుష్టక్షత్రియుల సంహరించి భూమినంతటిని బ్రాహ్మణులకు దానము చేసి ఒక సముద్ర తీరమున తపస్సు చేయ కూర్చొనియుండ అచటికి గూడ

Scanned by CamScanner

బ్రాహ్మణులు వెళ్ళి యాచించమొదలిడిరి. అప్పుడు ఆ ప్రదేశమును కూడ వారలకే ఇచ్చి యాచకుల బారినుండి తప్పించుకొనగలందులకు సముద్రమున నెక్కడో గుప్తముగ నుండిరను పురాణకథ గలదు అట్లే గురుమూర్తి భక్తులకు భుక్తిముక్తుల నొసగుటకు అవతరించినప్పటికి భక్తి లేనివారును, సకాములును యాచింపవచ్చుట చూచి వారు గుప్తముగ కొంతకాలముండ దలిచిరి. ఈశ్వర స్వరూపులయినవారు ఎట్టివరమునయినను ఎవ్వరికయినను ఈయసమర్థులు. కాని పాత్రానురూపముగ వరముల నొసంగుట యుచితమని భావించి వారు గుప్తముగ కొంతకాలముండదలచి ఒకనాడు శిష్యుల రప్పించి నేనీ క్షేత్రమున కొంతకాల మేకాంతమున నుండదలచితిని. మీరందరు తీర్థయాత్రలకు పొండు అనగా వారు స్వామివారి పాదములకు నమస్కరించి స్వామీ! గురురాజా! మమ్ముల నుపేక్షించు చున్నారెందులకు? మీ పాదదర్శనమువలననే మాకు సమస్త తీర్థయాత్రాఫలము లభించుచున్నది. గురు పాదములందే సమస్త తీర్థములు కలవని శ్రుతిస్మృతులు నిరూపించుచున్నవి. సమీపమున నిధియుండ ఎవ్వడయినను కాననముల కట్టెలకోసము పర్యటించునా? కల్పవృక్షమును వదలి ఎవరయిననూ కంటకవృక్షముల నాశ్రయింతురా? అని అనిరి వారి మాటలు విని స్వామివారిట్లు చెప్పిరి. మనము సన్యాసులము. సన్యాసి అయినవాడు అయిదురోజులకు మించి ఎచ్చటనుండరాదు. సన్యాసాశ్రమమును స్వీకరించిన పిదప తీర్థ పర్యటనము

Scanned by CamScanner

గావింపవలయును. చిత్తము స్థిరమయి బ్రహ్మను భవము కలిగిన తదుపరి ఒక్కచోటనుండుట సమంజసము. కాన నా వాక్యముననుసరించి మీ యాశ్రమధర్మ ప్రకారము తీర్థ క్షేత్రముల పర్యటించి బహుధాన్య సంవత్సరము శ్రీశైల క్షేత్రమున నన్ను కలియుడు, అని చెప్ప వారు స్వామీ! మీ వాక్యము మాకు ప్రమాణము గురువాక్యము నెవ్వడు శిరసావహించడో వాడు రౌరవ నరకమును పొందును. వారికి యమపురమే గృహమని పెద్దలు చెప్పుదురు. కాన మేము మీ ఆజ్ఞ ప్రకారము వెళ్ళెదము. కాని ఏయే క్షేత్రముల నెవ్విధమున యాత్రచేయవలయునో అదియును మాకు దయచేసి సెలవిండని ప్రార్థించ స్వామివారు శిష్యులతో తీర్థయాత్రా విధానమును చెప్పుచుండిరి.

బ్రహ్మాండగోళమున ప్రసిద్ధిగాంచిన తీర్థ రాజము కాశీ పట్టణము. అచ్చటకు పోయి భాగీరథియందు స్నానమొనర్చుడు. ఎన్ని ఆమడలు ఏ నదీతీరము వెంబడి యాత్రగావింతురో అన్ని క్రుచ్ఛ చాంద్రాయణాధి వ్రతములు చేసిన ఫలము లభించును. అచ్చట నుండి గంగాద్వారమునకు వెళ్లుడు. తరువాత యమునా నదీ తటాకయాత్ర చేయుడు. ఇట్లే సరస్వతీనది, వరుణానది, కుశావర్తము, శతుద్రువు, విపాశ శరావతి, వితస్థ, అశిక్ని, మరుద్వృధ, మధుమతి, ధృతవతియను నదులవెంట యాత్ర సలుపుడు. అట్టి నదులయందు స్నానము చేయుటచే బ్రహ్మహత్యాది మహాపాతకములు నశించును. చంద్రభాగ, రేవతి,

Scanned by CamScanner



గోమతి, వేదిక, కౌశికి, సాహస్రవక్త్ర పూర్ణ, బాహుదా, నదులను సేవించుడు, నదుల సంగమమెచ్చటనగునో అచ్చట స్నానము చేయుటచే త్రివేణి స్నానఫలము సిద్ధించును. వైరోచని. పుష్కరతీర్థము, కురుక్షేత్రము శ్రీశైలము, శ్రీరంగము రామేశ్వరము అనంతశయనము, మహాలయ తీర్థము. నైమిశారణ్యము, కేదారము, నర్మదానది, కోకాముఖమనే క్షేత్రము గోకర్ణము, అయోధ్య, మథుర, ద్వారక, ఇవి అన్నియు ముక్తి క్షేత్రములు

Scanned by CamScanner

గాన వాటిని గూడ సేవింపుడు. గోదావరి తీరమున ఆరు అమడలు యాత్రచేయువారు వాజపేయ వ్రతఫలము నొందుదురు. సవ్యముగ గోదావరి నదికి మూడు పర్యాయములు ప్రదక్షిణముగ యాత్రచేయువాడు మహాపాపములనుండి విముక్తి పొందుదురు. భీమేశ్వరము వఙ్జర ఈరెండు క్షేత్రములు ప్రయాగతో సమానములు కుశతర్పణమను క్షేత్రము బహుఫలప్రదము గోదావరి సాగర సంగమమున స్నానముచేయుటచే ముప్పదియారు కృచ్ఛ్రములు చేసిన ఫలము లభించును. పూర్ణ నదీయాత్రయు, కృష్ణవేణి నదీయాత్రయు సలుపుడు. తుంగభద్రానదియందు స్నానమొనర్చుడు. పంపా సరోవరము కడు పవిత్రమయినది. హరిహర క్షేత్రము సర్వపాపహరము. భీమా నదీతీరమున నున్న పాండురంగని దర్శించుడు. భీమా అమరజా నదీసంగమమున గంధర్వపురమను (గాణగాపురము) క్షేత్రము గలదు. అచ్చట కోటితీర్థములు కలవు. అచ్చటి అశ్వత్థవృక్షము కల్పవృక్షముతో సమానము. అశ్వత్థసమీపమున నృసింహ తీర్థము దానికి ఉత్తరమున క్రమముగా పాపనాశనము, వారణాసితీర్థము, రుద్రపాదతీర్థము, చక్రతీర్థము, కోటితీర్థము, మన్మథతీర్థము మొదలగు తీర్థములు కలవు. అచ్చట కల్లేశ్వరుడను ఈశ్వరుడు కలడు. ఆ క్షేత్రము గోకర్ణముతో సమానము. ఆక్షేత్రమునకు వెళ్ళి అనుష్ఠాన మొనర్చువారి మనోరథములు తప్పక ఫలించును. కాని నా క్షేత్రము సిద్ధభూమియని ప్రసిద్ధినొందినది.

కనుక ఓ శిష్యులారా! నేను చెప్పినటుల మీరు తీర్థయాత్రలు సలుపుడు. మీ జన్మాంతర పాపములన్నియు నశించగలవు. బృహస్పతి సింహరాశికి వచ్చినపుడు గంగ గోదావరియందు సంగమించును దానినే పుష్కరమందురు. అట్లే బృహస్పతి కన్యరాశికి వచ్చినపుడు గంగ కృష్ణనదిని చేరును. ఇట్లు మహానదులకు పన్నెండు సంవత్సరములకొకసారి పుష్కరమను పుణ్యకాలము వచ్చుటచే ఆ నదులయందప్పుడు స్నానములు మొదలగు పుణ్యకర్మల నాచరించుటచే నత్యధిక ఫలము లభించును. భీమానది కృష్ణనదియందు కలియుచోట ఎవ్వడు స్నానమొనర్చునో వాడు శుద్ధుడయి అరువది (60) పర్యాయములు వరుసగ విప్రుడయి జన్మించును పాతాళగంగయందు స్నానమొనర్చి మల్లికార్జునుని దర్శించువారికి ముక్తియే సిద్ధించును. కృష్ణాసాగర సంగమము, కావేరిసాగర సంగమము సర్వపాపముల నశింపచేయ సమర్థము. శేషాద్రి, కుంభకోణము కన్యాకుమారి, మత్స్య తీర్థము, పక్షితీర్థము, రామేశ్వరము ధనుష్కోటి, మహాలక్ష్మికి నివాస స్థానమయిన కొల్హాపురము (కరవీరము) ముఖ్యక్షేత్రముగాన ఆ క్షేత్రమును సేవింపుడు అట్లే కృష్ణనదీతీరమున భిల్లవటియను గ్రామము కలదు. అక్కడ భువనేశ్వరియను అమ్మవారు కలదు. ఆ క్షేత్రమును సేవింపుడు. కృష్ణనదీతీరమున అమరపురమను నొక క్షేత్రము కలదు. అచ్చట అయిదు నదులు కృష్ణతో సంగమించును. యుగాలయమను తీర్థము, శూర్పాలయమను మరియొక తీర్థము. ఇవి పరమ పవిత్రములు మలాపహా అనేది

కృష్ణతో సంగమించును. అది విశ్వామిత్రుడు తపమొనర్చిన స్థానము గాన పరమపావనము. కపిలాక్షేత్రమున కృష్ణానది ఉత్తరవాహిని అయి ప్రవహించును. అచ్చట చేసిన మంత్రజపము కోటిరెట్లుగా ఫలించును.

పిఠాపురము దత్తాత్రేయులకు నివాసము. మణిగిరియను క్షేత్రమున సప్తఋషులు తపమొనర్చిరి. అహోబిలమను క్షేత్రదర్శనముచేతనే అరువది (60) యజ్ఞములు జేసిన ఫలము లభించును. ఇవ్విధమున పైన చెప్పబడిన తీర్థక్షేత్రముల యాత్ర గావింపుడు. వర్షాకాలమున ప్రతి నదికి రెండు నెలల రజస్వలా దోషము తటస్థించును. గాన ఆ దినముల ఆ నదీ స్నానము చేయరాదు. భాగీరథి, చంద్రభాగ, సింధునది, గోదావరి, సరయు నర్మద మొదలగు మహానదులకు మూడుదినములు మాత్రమే రజస్వలాదోషము, ఏ దినమున నూతనోదకము వచ్చునో ఆ దినమునుండి నదికి రజోదోషము వాటిల్లెనని గ్రహించవలయును. వాపీకూప తటాకములకు ఒకదినము మాత్రమే రజోదోషము. ఈ నియమము యాత్రచేయువారికి వర్తించును. గాని ఆ తీర్థస్థులకు వర్తించదు. సాధారణమయిన యాత్రావిధిని చెప్పితిని. ఇంకను ఆయా క్షేత్రములకు వెళ్లునపుడు చేయవలసిన క్షౌరోపవాసాది నియమముల పాటించవలయును అని చెప్పి శిష్యుల తీర్థయాత్రకు సాగనంపిరి.

Scanned by CamScanner

నేను మాత్రము స్వామివారి సేవచేయుచు వారివద్దనే ఉంటిని అని సిద్ధముని నామధారకునితో చెప్పెను.

ఇది గురుచరిత్రమున పదునైదవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ ప్రేరయ తీర్థయాత్రా యై
తీర్థరూపో పి యః స్వకాన్ ।
సమర్ ధర్మ ముపాదిశ్య
శ్రీ దత్తశ్శరణం మమ ॥

భా॥ స్వామివారు వైద్యనాథమను క్షేత్రమున కొంత కాలము గుప్తముగ నుండదలచి శిష్యులను తీర్థయాత్రలకు గాను పొండని పంపుట.

ఈ అధ్యాయము పారాయణముచే తీర్థయాత్రలు చేసిన ఫలము రాగలదు.

శ్లో॥ సశిష్యః పర్యవీ క్షేత్రే వైద్యనాథ సమీపతః।
స్థిత్వోద్ధ ధారమూఢం యః శ్రీదత్తశ్శరణం మమ।

ఈ అధ్యాయము పారాయణచే సద్గురులాభము కలుగును.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

పదునారవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీగురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీ గురుదత్తాత్రేయాయనమః ఓం శ్రీ గణాధిపతయే నమః

ఓం శ్రీ గురుదేవదత్త

సిద్ధముని నామధారకునితో నిట్లు చెప్పుచున్నారు. స్వామివారు శిష్యులనందరను తీర్థయాత్రలకు సాగనంపిరి. నేను మాత్రమే వారి పాదసేవాతత్పరుడనై అక్కడ ఉంటిని. ఆ క్షేత్రము కడు మనోహరము. ఆరోగ్య భవానియను పరమేశ్వరి అచ్చట వెలసియుండుటచే ఆ క్షేత్రమహిమ జగద్విఖ్యాతము. ఆ క్షేత్రమున శ్రీ నృసింహ సరస్వతీస్వామి వారు ఒక సంవత్సరము గుప్తముగ నివసించిరి. వారచ్చటనున్న కాలములో నొక చిత్రముజరిగెను. చెప్పెదవినుము.

ఒక బ్రాహ్మణుడు ఒకదినమున స్వామివారివద్దకు వచ్చి, సాష్టాంగముగ నమస్కరించి, స్తుతించి, అజ్ఞాన మహాసముద్రములో మునిగియున్నాను. నన్ను తరింపజేయుడు. నేను బహుదినములు తపమొనర్చితినిగాని మనస్సునకు స్థిరత ఏర్పడలేదు, జ్ఞానములేని తపస్సు వ్యర్థము గదా! మీ దర్శనమువలన నామనస్సునకు

Scanned by CamScanner

హర్షోదయమయ్యెను. నాకు శీఘ్రముగ జ్ఞానోదయమగునటుల నేమిఅయిన ఉపదేశించి నన్ను తరింపచేయుడని ప్రార్థించెను. అప్పుడు స్వామివారు నవ్వి ఓయీ బహుదినములు తపమొనర్చితినంటివి. నీకింతపర్యంతము గురూప దేశమయ్యెనా! గురూపదేశము లేనిది తపమెట్లాచరించితివి. అని అడిగిరి. అప్పుడు ఆ బ్రాహ్మణుడు దుఃఖముతో కన్నుల నీరుకార్చుచు స్వామీ! నా వృత్తాంతము చెప్పెద వినుడు.

నాకును ఇదివరకొక గురువుండెను. కాని అతను నిష్ఠూరముగ మాట్లాడువాడు. దయఅనునది ఏ మాత్రము లేదు. విద్య చెప్పకపోగ అదిచేయుము, ఇది చేయు అని కఠిన సేవల విధించెను. నేను ఆ పనులచేయ నిరాకరించి వారిని త్యజించి మీ కడకు వచ్చితిని. వారి వాక్యమును వినకపోవుటచే వారికి నా మీద మరింత కోపము వచ్చెను. ఇది నా పూర్వవృత్తాంతము అని చెప్పెను.

అతని వాక్యమువిని స్వామివారు ఓరీ! మూఢుడా ఒకడు దేవాగారమున మలవిసర్జనముచేసి ఎవ్వరయిన నధిక్షేపించ అదినా ప్రారబ్ధమనినటుల ఒకడు తన ముక్కుల చెవుల కోసికొని ఇతరులకు అపశకునము కాగలందులకు వారలకెదురయినట్లు నీచరిత్ర నాకు తోచుచున్నది. గురువును. అవమానించిన నీకు జ్ఞానమెట్లు కలుగును? నీవు నిజముగ గురుద్రోహివి కాన గురువును నోట నిందించుచున్నావు. స్వముఖమున గురువుయొక్క దోషముల కీర్తించెడి నీకు మనస్థైర్యమెటుల లభించును. జ్ఞాన మెట్లు సిద్ధించును. గురుద్రోహియగు వాడు ఇహపరముల

Scanned by CamScanner

సుఖమునొందజాలడు. గురుసేవావిధిని తెలిసికొనినవాడే నిజమైన శిష్యుడు గురుభక్తునకు వాటంతటఅవి వశము కాగలవు. అని ఇట్లు గురుభక్తి ప్రభావమును వారు విస్తరించి చెప్పవాడును తాను చేసిన దానికి పశ్చాత్తప్తుడయి దీనవదనుడయి నమ్రుడయి ఇట్లు చెప్పుచుండెను.

సద్గురో! జయజయ మీరు నిర్గుణులు. నిరాకారులు నేను అజ్ఞానమను వలలో పడి గురుస్వరూపమును గుర్తించకపోతిని. నా యందు దయయుంచి నాకు జ్ఞానము కలుగునటుల చేయుడు గురువన నెవ్వరు?, గురుసేవ చేయవలసిన విధానమెయ్యది? మొదలగు విషయముల నాకు విశదీకరించి నా మనస్సును స్థిరపరచుడు. అని చెప్పుచు స్వామివారికి నమస్కరించెను.

గురునాథుడు అతని దీనాలాపములకు కరుణించి అతనితో గురుసేవా విధానమును ఇట్లు చెప్పిరి.

ఓ బ్రాహ్మడా! వినుము, తల్లిదండ్రులు మొదటి గురువులు. మనకు హితము నుపదేశించువారును గురుతుల్యులే. బ్రహ్మ విద్య నుపదేశించు నతడు త్రిమూర్తి స్వరూపుడగు దత్తాత్రేయునిగ భావించవలయును. సావధానముగ అట్టివారి సేవచేసి తీరవలయును. గురుసేవాఫలము నీకు గోచరము కాగలందులకు భారతమున చెప్పబడిన యొకకథను చెప్పుచున్నాను. వినుము.

పూర్వము ద్వాపరయుగమున ధౌమ్యుడను నొక మహర్షి

Scanned by CamScanner

కలదు. అరుణుడు, పైలుడు. ఉపమన్యువు అను ముగ్గురు శిష్యులు వేదాభ్యాసము నిమిత్తము వచ్చి వారి సేవ చేయుచుండిరి. పూర్వపు విద్యాపరిస్థితి ఎట్టిదనిన శిష్యుడు వచ్చుటతోడనే అతనికి విద్యచెప్పు సంప్రదాయము లేకుండెను. ఎంతో కాలము పరీక్షార్థము అతనివలన నానా విధములగు శుశ్రూషలు చేయించుచుందురు. ఇట్లు కొంతకాలము శిష్యుడు చేయు సేవచే అతని చిత్తము పరిపాకము నొందుట చూచి అప్పుడు వారు కృపా దృష్టితో శిష్యుని చూతురు. వెంటనే అతడు సర్వవిద్యా పారంగతుడగును. అది ప్రాచీన విద్యా సంప్రదాయము. ధౌమ్యుడు నట్టి సంప్రదాయము ననుసరించిన వాడేగాన ఒక రోజున అరుణుడను శిష్యుని పిలిచి శిష్యుడా! నీవు మా పొలమునకు పోయి చెరువు నీరు మంచిగ పొలము తడియునట్లు పెట్టుము. నీరులేనిచో సస్యము ఎండును. కాన శీఘ్రముగ పొమ్మనిరి. గురువు యొక్క వాక్యమును వినుటతోడనే శిష్యుడు సంతోషముతో క్షేత్రమునకు వెళ్లి చెరువు నీటిని కాలవ ద్వారా గురువు యొక్క పొలము పర్యంతము తెచ్చుచుండ మధ్యమార్గమున ఆ కాలువ కట్టతెగి ప్రవాహము పల్లమునకు పోవుచుండ అక్కడ దగ్గరనున్న రాళ్లను మట్టిని గండిపడినచోట వేసి ప్రవాహము క్రిందికి పోకుండునటుల ప్రయత్నించెను. కాని అతని ప్రయత్నము విఫలమయ్యెను. అప్పుడు వాడు శ్రీహరీ! ఏమి చేయుదును. గురుకార్యము చేయలేని ఈజన్మ ఉండి ఎందులకు? ప్రాణములత్యజించి అయినను గురుకార్యము నిర్వహించుటయే నా ధర్మము అని నిశ్చయించుకొని గురువును



ధ్యానించుచు తన శరీరము నాపడిన గండికి కట్టగ నుండునటుల ప్రవాహముతో పడుకొనెను. అప్పుడు ప్రవాహజలము స్వేచ్ఛగ గురువుగారి పొలములో ప్రవేశించెను. ఆ క్షేత్రమంతయు చక్కగా తడసెను.

అంతలో గురుమూర్తి ధౌమ్యుడు సూర్యుడస్తమించినను

Scanned by CamScanner

శిష్యుడు ఇంటికి రాకుండుటకు ఖిన్నుడై వ్యాఘ్రములచేత భక్షింపబడియుండునా అని శంకించుచు దీర్ఘస్వరముతో శిష్యుని పిలుచుచు క్షేత్రమును సమీపించెను. గురువుయొక్క పిలుపు చెవిని పడుటతోడనే నీటినుంచి లేచి శిష్యుడు భక్తిభావముతో గురువుయొక్క పాదములకు వందనమాచరించెను. గురువు జరిగిన వృత్తాంతము నతని వలన తెలిసికొని అతని గురుభక్తికి అతని ధైర్యమునకు విస్మితుడయి నీవు సమస్తశాస్త్ర పారంగతుడవగుదువుగాక అని ఆశీర్వదించెను. వెంటనే అతను విద్యానిధి అయ్యెను. నీవు ఇంటికి పొమ్ము. తగిన భార్యను వివాహమాడి సుఖముగ నుండుమని చెప్పి ఆ శిష్యుని పంపివేసెను. మిగిలిన ఇద్దరు శిష్యులు గురువును సేవించుచుండిరి. కొంతకాలము జరుగ ధౌమ్యుడు పైలుడను రెండవ శిష్యుని పరీక్షింపనెంచి ఒక రోజున అతని పిలిచి పుత్రకా! క్షేత్రమున పైరు పక్వమయినది. నీవు పొలమునకు పోయి అహోరాత్రములు కాపలా కాచి ధాన్యమును సిద్ధపరచుమనిరి. వాడును గురుని ఆజ్ఞ ననుసరించి క్షేత్రమునకు వెళ్లి పైరును రక్షించి ధాన్యము రాశిచేసి గురువును సమీపించి గురువుతో ధాన్యమును సిద్ధము చేసితిని. మీ ఆజ్ఞ అయినచో నింటికి తెచ్చెదననెను. అప్పుడు ధౌమ్యుడు అతనితో శిష్యశిఖామణీ! నాకొరకింత కష్టపడితివి. ధాన్యమును శీఘ్రముగ నింటికి తెమ్ము అని చెప్పి తనవద్దనున్న ఒక బండిని ఒక దున్నపోతును మాత్రము శిష్యునకు స్వాధీనము చేసెను. శిష్యుడు వారి ఆజ్ఞను స్వీకరించి మహిషమును బండి కాడికి కట్టి రెండవ మహిషము

Scanned by CamScanner



లేనందున రెండవ ప్రక్కకాడిని తన భుజమునందే ఉంచుకొని ఆ బండిని పొలమునకు తీసికొనిపోయి నలుబదిమణుగుల ధాన్యముతో ఆ బండిని నింపి తిరిగి ఆ బండిని వెనుకటి విధముగ గురుగృహమునకు తెచ్చుచుండెను. కాని ఆ మహిషముతో సమముగ తాను నడువలేకుండెను. త్రోవలో

Scanned by CamScanner

ఆమహిషము బురదలో దిగబడెను. అప్పుడు దాని కంఠపాశమును వదలి బండిని బురద నుండి తీయుగలందులకు ప్రాణమునయినను లెక్కచేయక ప్రయత్నించుచుండెను. అట్టి సమయమునకే ధౌమ్య మహర్షి అచ్చటకు వచ్చుట తటస్థించెను. వారు శిష్యుని సాహసమునకు వాని దృఢ భక్తికి సంతసించి అతనిని సమీపించి ఆలింగనము చేసికొనిరి. వెంటనే వాడును సర్వ విద్యా పారంగతుడాయెను. అతనిని ఆశీర్వదించి ఇంటికి పోయి వివాహమాడి సుఖముగ నుండుమని చెప్పి పంపివేసిరి.


ఇక మూడవ శిష్యుడు ఉపమన్యుడు గురు సేవానిరతుడు. కాని తిండిపోతు కనుక విద్యాభ్యాసమునకు అర్హుడు కాకుండెను. అతని మితాహారము నభ్యసింప చేయవలయునని గురువు తలచి ఒకరోజున అతనిని పిలిచి ఓరీ, నీవు నిత్యము ప్రొద్దున లేచి మన గోవులను అరణ్యమునకు తీసికొనిపోయి కాచుకొని రమ్ము అని శుశ్రూష విధించిరి. వాడు గోవులను మేతకు తీసికొని పోయెను. కాని ఆకలి అయినందున కొలది కాలమునకే గోవులను తిరిగి తీసికొని వచ్చెను. గురువు అతనిని చూచి ఓరీ ఇంత శీఘ్రముగ వచ్చితివేమి? సూర్యుడస్తమించు పర్యంతము గోవులను మేపి తీసికొనిరమ్ము అని పంపిరి, వాడు గురువు ఆజ్ఞ ననుసరించి గోవులను తీసికొనిపోవుచు ఆకలి యగుచున్నందున అచ్చట ఒక నది యందు స్నానమొనర్చి గోవులను మేతకు వదలి సమీపమున నున్న గృహముల మాధూకరము చేసి భుజించి సాయంకాలమునకు గురు గృహమునకు గోవులను

తెచ్చుచుండెను. గురువు మితముగ రాత్రి ఆహారము నొసంగుచుండెను. ఇట్లు కొన్ని రోజులు గడువ శిష్యుడు మామూలు ప్రకారమే పుష్టిగ నుండుట చూచి గురువతనితో ఓరీ! నీవు పగలంతయు ఆహారము లేక గోవులకాచుచుంటివి గదా! నీవింత పుష్టిగ నెట్లుండగలిగితివి అని ప్రశ్నించెను.

అప్పుడు వాడు స్వామీ! ఆవులు మేయుచుండ నేను నిత్యము మధ్యాహ్నకాలమున పరిసరములయందున్న గృహములయందు మాధూకరము చేసి భుజించుచుంటిని అని చెప్పెను. అప్పుడు గురువు కోపించి ఓరీ నన్ను విడిచి నీవు భుజించుట ధర్మమా! రేపటి నుండి నీవు యాచించిన మాధూకరమును నాకు తెచ్చియిమ్ము. అనంతరము గోవుల కాచుటకు పొమ్ము అని ఆజ్ఞాపించెను శిష్యుడటులనే చేయుచుండెను. గురువు ఇచ్చు ఆహారముచే ఇతని యాకలి తీరకుండెను. అప్పుడు వాడు గురువు ఇంట భుజించియు తిరిగి గోవులను తోలుకొనిపోవుచు మరికొన్ని యిండ్లలో మాధూకరము చేసి భుజించుచుండెను. ఇట్లు కొన్ని రోజులు జరుగ శిష్యుడు వెనుకటివలెనే పుష్టిగ నుండెను. దానిని చూచి గురువు అట్లుండుటకు కారణమేమని ప్రశ్నించ స్వామీ! మీరిచ్చిన పదార్థముచే నాకాకలి తీరనందున మరియొక పర్యాయము గూడను మరికొన్ని గృహములందు భిక్షము చేసి భుజించుచుంటిని అని నిజము చెప్పెను గురువు కోపించి రెండవసారి యాచించిన యన్నమును గూడ నాకే తెచ్చి యిమ్మనెను. వాడును అట్లే చేసెను అతనికి ఆకలి తీరకుండెను.

Scanned by CamScanner

మరుసటిరోజున గోవులకాచుటకు వెడలెను. ఆవుదూడలు పాలు త్రాగుచుండ వాటి మూతినుండి చొంగధారలు క్రిందపడుచుండెను. వాడప్పుడు దోసిళ్ళతో ఆ పాలచుంగను త్రాగ ప్రారంభించెను. రెండు పర్యాయములు తాను తెచ్చిన భిక్షమిచ్చుచుండెను అందుండి గురువిచ్చిన ప్రసాదమును తినును తిరిగి అడవులలో గోవత్సముల ముఖముల నుండి స్రవించు పయోధారల గ్రోలుచుండుటచే వీడు దినదినంబునకు మరింత పుష్టినొందు చుండెను. కొన్ని రోజులకు గురువు, వాడు అప్పటికిని పుష్టిగొనుండుట గమనించి కారణమడుగ వాడు తాను చేసిన పనిని చెప్పెను. గురువు అదివిని ఓరీ! మతిభ్రష్టుడా! ఉచ్ఛిష్టపయఃపానము చేయవచ్చునా! అట్లు చేయుట బహుదోషము. ఇకమీదట నట్లొనర్పకుము అనిరి. శిష్యుడును వారి యాజ్ఞకు బద్ధుడేగాన మరుసటినాటి నుండియు ఆ పని మానెను. ఆవుల కాచుచుండెను. కడుపులో ఆకలి మండిపోవు చుండెను. అచ్చట అనేక జిల్లేడు వృక్షములు అతనికి అగుపడెను. అందొక ఆకువిరచగా అందుండి క్షీరము స్రవించసాగెను ఇదియు క్షీరమే గదా! గురువు ఇది త్రాగవద్దని నిషేధించలేదు గాన దీనిని త్రాగి ఆకలిని తీర్చుకొనియెద అని నిశ్చయించుకొని ఆకులతో నొకదొప్పను తయారుచేసి అందు అర్కక్షీరములు నింపి త్రాగుచుండ దైవవశమున అవికంటిలోపడి రెండు నేత్రములు పోయి గ్రుడ్డివాడాయెను. గోవులను చూడలేకపోయెను. చింతాక్రాంతుడయి చేతనొక కఱ్ఱను పట్టుకొని గోవులేమయ్యెనో గదా: గురువు నన్ను కోపించును. ఏమి చేయుదును? అని



అటునిటు అంధుడయి తిరుగుచు ఒక గర్తమున పడెను. ఇంతలో సూర్యుడు అస్తమించెను ధౌమ్యులవారు శిష్యుడు ఎంతకును రాక పోయెను ఏమి కారణమాయని విచారించుచు అడవి మార్గమున వెదకుచు వచ్చుచుండ వారికి గోవులు మాత్రము గోచరమయ్యెను. శిష్యుడు కనబడనందున దుఃఖార్తుడయి దీర్ఘధ్వనితో కేకలు వేయసాగెను. గురువు యొక్క

Scanned by CamScanner

వాక్యము చెవినిపడి గర్తములో నుండిన శిష్యుడు దీనస్వరముతో స్వామీ! ఇచ్చట పడియుంటిని అని చెప్పెను. ధౌమ్య మహర్షి అచ్చటకు వచ్చి వానియందు కృప కలిగి వాని వలన జరిగిన వృత్తాంతమును విని, ఓరీ! ఒక పర్యాయము అశ్వినీదేవతల స్మరింపుమని చెప్పిరి వాడట్లె స్మరించినంతనే యథాపూర్వముగ దృష్టి వచ్చెను. వెంటనే వాడు గర్తము నుండి బయటకు వచ్చి భక్తితో నమస్కరించి స్తుతించెను.

అప్పుడు ధౌమ్యులవారు సంతసించి అతనిని ఆలింగన మొనర్చి ఓ శిష్యశిఖామణీ! నీ భక్తికి నీ కౌశల్యమునకు సంతసించితిని అని చెప్పి తన హస్తమును అతని శిరమున నుంచునరికి ఆ శిష్యుడును తత్క్షణము వేదశాస్త్ర పారంగతుడాయెను. అప్పుడు ధౌమ్యులవారు అతనితో గృహమునకు పోయి తగిన భార్యను పెండ్లాడి భూతలమున సుఖముగ జీవించుము నీకీర్తి భూతలమున ప్రఖ్యాతిగాంచును. నీకు నీతో సమానుడగు ఉత్తంకుడను శిష్యుడు నీవద్ద విద్యనభ్యసించి నీకు గురుదక్షిణగ పాతాళలోకము నుండి ఆదిశేషుని కుండలముల తెచ్చి సమర్పించును. అతనే జనమేజయునితో సర్పయాగము చేయించును. ఆ సమయమున తక్షకుడు ఇంద్రుని శరణుపొంది అతని పీఠమునకు చుట్టుకొనియుండ నీ శిష్యుడయిన ఉత్తంకుడు తన మంత్రమహిమచే "సహేంద్ర తక్షకాయస్వాహా యని ఇంద్రుని పీఠముతో సహా తక్షకుని ఆకర్షింప సమర్థుడగును, ఇటువంటి

శిష్యుని ద్వారా నీకీర్తి ఆచంద్రతారకముగ నుండగలదు అని చెప్పి అతనిని గూడ పంపివేసిరి.

స్వామివారు బ్రాహ్మణునితో పై విధమయిన ధౌమ్యుని కథ చెప్పి ఓ బ్రాహ్మణుడా! గురుభక్తి ప్రభావము వింటివి గదా! గురుద్రోహికి ఇహసుఖమే లేదు. పరసుఖ మెక్కడిది? అట్టివాడు గురుద్రోహమను పాపముచే కుంభీపాకమునే పొందును. గురువు సంతసించిన నేది సిద్ధించదు? కాన ఇప్పటికయినను అజ్ఞానమును విడనాడి చేసిన పొరపాటును దిద్దుకొని నీ గురువును సమీపించుము. అతడు నిన్ను తరింపచేయును గురువు సంతోషించిన మంత్రసిద్ధి వెంటనే కలుగును అని ఆజ్ఞాపించిరి. వారి వాక్యములు విని ఆ బ్రాహ్మణుడు స్వామీ! జయజయ. గురుతత్వమును బోధించితిరి. నేను నిజముగ గురుద్రోహినైతిని గురువు యొక్క చిత్తమునకు నొప్పి కలిగించితిని. నేనిప్పుడు వెళ్లినను నాయందెట్లు ప్రసన్నులయ్యెదరు. సువర్ణాదిధాతువులు అతికిన నతకవచ్చును. ముత్యపుచిప్ప పగిలిన ఎవ్వరయిన అతుకగలరా? గురుద్రోహినయిన నేను జీవించి ప్రయోజనమేమి? ప్రాణముల త్యజించెద అని చెప్పుచు ఆత్మహత్యకు నుద్యుక్తుడయ్యెను. అందుచే అగ్నిస్పర్శచే తృణము భస్మమయినటుల పశ్చాత్తాపముతో అతని పాపములన్నియు పటాపంచలయ్యెను. అగ్ని కర్పూరమును నిశ్శేషముగ దహించునటుల పశ్చాత్తాపముచే సర్వదోషములు సమూలముగ నశించును కాన గురుమూర్తి అతనికి కలిగిన పశ్చాత్తాపమునకు

Scanned by CamScanner

సంతసించి అతనిని దగ్గరకు పిలిచి నీ దురితములన్నియు పోయెను. నీవు గురువును హృదయమున స్మరించి ఆ రూపముతో నన్ను ధ్యానించుము అని చెప్ప అతడును సంతసించి వారి పాదముల శిరముంచి నమస్కరించెను. గురువును స్తుతించెను. శరీరము పులకరించెను. కంఠము గద్గదమయ్యెను. ఆనంద బాష్పములు నేత్రముల వెంట స్రవింపసాగెను. తత్క్షణమున గురుకృపచే అతనికి జ్ఞానోదయమయ్యెను. వేదశాస్త్రములయందు నిపుణుడయ్యెను. ఆ బ్రాహ్మణుని యొక్క అదృష్టమును ఏమని చెప్పవలెను? అప్పుడు గురుమూర్తి అతనిని ఓదార్చి నీవు సంశయించక ఇపుడు నీ గురువునొద్దకుపొమ్ము. నీవు వెళ్లినంతమాత్రముననే అతను సంతసించును. అతను వేరు నేను వేరు అను భేదమును విడనాడుము అని చెప్పిరి. వాడును అట్లే చేసి గురుకృపకు పాత్రుడయి ఇహపరసుఖముల నొందెను. ఇంతలో వైద్యనాథ క్షేత్రమున సంవత్సరము పూర్తి కాగా శ్రీనృసింహ సరస్వతీస్వామివారు ఆ క్షేత్రమును విడిచి కృష్ణానదీ తీరమందలి భువనేశ్వరియను పరాశక్తికి నివాసమయిన భిల్లవటి యను గ్రామముఖ్యేరి నదికి పశ్చిమ తీరముననున్న ఒక ఉదుంబర వృక్ష మూలమున కొంతకాలము నివసించిరి. ఆ కథ పై అధ్యాయమున చెప్పబడును.

ఇది గురుచరితమున పదునారవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్రీ గురు చరితము

పదునేడవ అధ్యాయము

ఓం శ్రీగురుదత్తాత్రేయాయనమ : ఓం శ్రీగణాధిపతయేనమ :

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

సిద్ధముని నామధారకుని గూర్చి నీవు నిజమయిన గురు భక్తుడవు కావుననే గురుచరిత్రమును విను భాగ్యము నీకు లభించెను. వర్షము వచ్చుటకు పూర్వము దానిని సూచించు చల్లని గాలి ముందు వచ్చునటుల గురుకృపకు పాత్రుడగుటకు పూర్వము వారి కథ వినుటయందు రుచియు అటులనే పుట్టును. సావధానుడవై గురుచరిత్రమును వినుము.

స్వామివారు భువనేశ్వరికి నివాసస్థానమయిన ఆ ''భిల్లవాటికా' యను క్షేత్రమున కృష్ణానదికి పశ్చిమ తీరమున ఒక మేడిచెట్టు క్రింద చాతుర్మాస్యవ్రతము నాచరించుచుండిరి. వారు నివసించుట చేత ఆ స్థానమునకు మహిమ మెండాయెను. అచ్చట వారు గుప్తముగ నుండి భిక్షావృత్తిచే జీవయాత్ర సలుపుచుండిరి. అని చెప్ప నామధారకుడు సిద్ధమునితో స్వామీ! అంతటి మహాత్ములు గుప్తముగ నుండుటకు కారణమేమి? భిక్షమెత్తి జీవించవలసిన

Scanned by CamScanner

అవసరమేమి అని ప్రశ్నించ సిద్ధముని ఇట్లు చెప్పుచుండెను.

శివుడు భిక్షమాచరించును. మహాత్ములు తీర్థయాత్ర చేయుట ఏమి, తపమాచరించుట యేమి. భిక్షమెత్తుట యేమి భక్తుల ననుగ్రహించుటకే గాని అందు వారి స్వార్థ మేమియు లేదు. భక్తి లేనివారి నుండి తప్పించుకొనందులకు గాను గుప్తముగ నుండనెంతురు. వారు ఎంత గుప్తముగ నుండదలచినను, కస్తూరి గుప్తముగ దాచినను దాని సుగంధమెటుల వెలువడునో అట్లే వారి మహిమయు ప్రఖ్యాతమగుచునే యుండును. ప్రస్తుతము ఈ భిల్లవటీతీరమున జరిగిన చరిత్రమును చెప్పెద వినుము.

కరవీరనగరమున వేదశాస్త్రపారంగతుడై స్వకర్మనిరతుడయిన ఒక బ్రాహ్మణుడు కలడు. అతనికొక కుమారుడుండెను. ఆ బాలుడు మందబుద్ధి చిన్నతనముననే తండ్రి మరణించెను. బాలునకు ఏడు సంవత్సరములు వచ్చెను. జ్ఞాతివర్గమువారు అతనికి ఉపనయనము చేసిరి. కాని పశుప్రాయుడగు నా బాలుడు గాయత్రీ మంత్రమునయినను సరిగ నుచ్చరింప సమర్థుడుగాడు. ఎన్ని పర్యాయములు చెప్పినను వెంటనే మరచిపోవును. అయిదారక్షరములు గల పదమునయినను కలిపి పలుకజాలకుండెను. అచ్చటి విద్వాంసులందరు ఆ బాలునితో ఓరీ దుర్మతీ అటువంటి విద్వాంసుని గర్భమున నెట్లు

Scanned by CamScanner

జన్మించితివి? పాషాణముతో సమమగు నీవు జన్మించి ఏమి ప్రయోజనము? నీ పుట్టుకచే నీ తండ్రి కీర్తికి గూడ కళంకము వాటిల్లెను. పందివలె ఊరక తిని తిరుగుచున్నావు. దురాచారుడవగు నీకు యమలోకమే ముందు నివాసము కాగలదు. ఇట్టి నీవు బ్రతికియు ఏమి లాభము. పెద్ద పాషాణమొకటి కట్టుకొని చెరువులో పడి చచ్చుటయే శ్రేష్ఠము విద్యగలవాని జీవితమే జీవితము.


విద్య తరుగని నిధి. విద్వాంసుడు అందరిచే పూజింపబడును. వయస్సుకు చిన్నవాడయినను విద్వాంసుడు వయోధికుల చేతను గౌరవింపబడును. సోదరులు లేకున్నను విద్యయే సోదరునిగ పని చేయును. విదేశములకు వెళ్ళినను పరిచయము లేనిచోట గూడ అతను మన్నన నొందును. విద్యగలవాడు జ్ఞాని కాగలడు. విద్య గలవాని యందు సమస్త దేవతలు ఉందురు. అందరి చేతను గౌరవింపబడును. చక్రవర్తియు విద్వాంసుని పూజించును. కాన విద్యాభ్యాసము ప్రతివారును చేయనగును. విద్యలేనివాడు పశువు అని అనిరి. వారి మాటలు విని ఆ మూఢబాలుడు వారితో స్వామీ మీరు చెప్పినది సత్యము, నేను పూర్వజన్మమున విద్యాదానము చేయనయితిని. కాననే ఈ జన్మ యందిట్టి మందమతి నయితిని. నేనేమి చేయుదును? ఏది అయిన ఉపాయము నాకు విద్య రాగలందులకు మీరుపదేశించిన నేనాచరించెద అని అన వారు అతనిని పరిహసించి కులనాశకా!


Scanned by CamScanner

కుక్షింభరుడా! నీకేమిటి? విద్య వచ్చుట ఏమి? పోపొమ్ము అని నిరాకరించిరి. అప్పుడు వాడు అనుతాపము నొంది విరక్తుడయి ఆ గ్రామమును వదలి ఛీ నేను జీవించి ఏమి లాభము నాకన్న కుక్కయు శ్రేష్ఠము. ప్రాణముల త్యజించెద ననుకొనుచు అడవి మార్గమున పోయి దైవవశమున భిల్లవటీ గ్రామమున ప్రవేశించెను. అచ్చట ప్రసిద్ధిగాంచిన భువనేశ్వరి అమ్మవారి దేవాలయ ద్వారమువద్ద కూర్చొని ఉపవాసము చేయుచుండెను. స్నానము లేదు. సంధ్యయు లేదు. ఇట్లు మూడురాత్రులు ఉపవాసము చేసెను. మనస్సున అమ్మవారిని ప్రసన్నురాలవయి విద్యనిమ్మని ఆర్తితో ప్రార్థించుచుండెను.

మూడు దినములయినను స్వప్నమందయినను దేవి ప్రసన్నురాలు కాకుండుటకు వాడు కోపించి తల్లీ నన్ను ఉపేక్షించుచున్నావా? అని చెప్పుచు ఒక పదునైన కత్తితో తన నాలుకను ఛేదించి దేవి పాదములముందుంచి ఇంతియే కాదు నీవు ప్రసన్నురాలవు కానిచో రేపు నా శిరమును కోసి నీ పాదములయందుంచెదనని శపథము చేసెను. భువనేశ్వరి అతనియందు జాలికలదై స్వప్నములో దర్శనమిచ్చి ఓరీ నా మీద నీకెందులకు కోపము. సాక్షాత్తు శివావతారమయిన ఒక మహానుభావుడు ఈ కృష్ణానది పడమటి తీరమున మేడి చెట్టు క్రింద కూర్చొనియున్నాడు. నీవు వారిని శరణుపొందుము. నీ కోరిక తీరును అని చెప్పి అంతర్ధానము నొందెను. వెంటనే ఆ

Scanned by CamScanner





బాలుడు మెలుకువనొంది సంతోషముతో నదిని దాటి అనాథరక్షకుడగు స్వామివారిని మేడిచెట్టు క్రింద చూచి వారి పాదములయందు శిరముంచి నమస్కరించెను. వెంటనే స్వామివారు ప్రసన్నులయి అతని శిరమున తమ హస్తముంచగా తెగిపోయిన నాలుకయు సరిగ వచ్చెను. వేదశాస్త్ర పురాణ తర్క

Scanned by CamScanner

వ్యాకరణముల యందు గొప్ప పాండిత్యము కలవాడయ్యెను. కాకి మానస సరోవరమును సమీపించినంతనే రాజహంస ఎట్లగునో అట్లే స్వామివారి హస్త స్పర్శ మాత్రముననే వాడు పండితుడయ్యెను. లోకపూజ్యుడయ్యెను. స్వామివారి ఆజ్ఞ గైకొని వాడు తన గ్రామమునకు వెళ్ళి ఇహపర సౌఖ్యముల నొందెను.

ఇది గురుచరిత్రమున పదునేడవ అధ్యాయము సమాప్తము

దిగంబరా దిగంబరా శ్రీ పాదవల్లభ దిగంబరా

ఈ అధ్యాయము విద్యాప్రదము

శ్లో॥ విద్యుత్సుతమ విద్యంయ ఆగతంలోకనిందితం ।
ఛిన్న జిహ్వాంబుధంచక్రే శ్రీ దత్తశ్శరణంమమ॥

శ్లో॥ యోం తః ప్రవిశ్యమమ వాచమిమాం ప్రసుప్తాం ।
సంజీవ యత్యఖిల శక్తి ధరస్స్వధామ్నా,
అన్యాంశ్చ హస్త చరణ శ్రవణ త్వగాదీన్
ప్రాణాన్నమో భగవతే పురుషాయతుభ్యమ్ ॥

శ్రీ మద్భాగవతము ౪-౯-౬

తా॥ ప్రభూ! మీరు సర్వశక్తి సంపన్నులు మీరే నా అంతఃకరణములో ప్రవేశించి తమ తేజస్సుతో నాలో నిద్రాణమగు వాణిని సజీవము చేసినారు అలాగే చేతులు, కాళ్ళు, చెవులు మొదలగు ఇంద్రియములు మరియు ప్రాణములు గూడా మీ వల్లనే చైతన్యవంతమగుచున్నవి సర్వాంతర్యామియగు మీకు ప్రణామము చేయుచున్నాను.

Scanned by CamScanner

శ్రీ గు రు చ రి త ము

పదునెనిమిదవ అధ్యాయము

ఓం శ్రీ గురుదత్తాత్రేయాయనమః ఓం శ్రీ గణాధిపతయేనమః

నామధారకుడు సిద్ధమునిని గూర్చి మీవలన గురుకథామృతమును పానము చేయుచుండ నాకు పిపాన యధికమగుచున్నది. భక్తునకు గురుకథామృతమే జీవనముగదా. కాన పైకథను నాయందు దయయుంచి చెప్పుడని ప్రార్థించ సిద్ధముని హర్షముతో నిట్లు చెప్పుచుండిరి.

శ్రోతలారావినుడు - శిష్యశిఖామణి ! నీవు ధన్యుడవు నీ ప్రశ్నయుకడు ధన్యము నీవలన గురుకథను చెప్పు భాగ్యము నాకు లభించుచున్నది. కొంతకాలము భిల్లవటియందు నివసించి అచ్చట నుండి వరుణాసంగమమను క్షేత్రమునకు వచ్చి క్రమముగా కృష్ణా తటమందలి ముఖ్య క్షేత్రముల తమ పాదముల స్పర్శచే పావనవెునరచ్చుచు కృష్ణాపంచనదీ నంగమమునకున్న అమరపురమను గ్రామమునకు వచ్చి అచ్చట పన్నెండు సంవత్సరములు స్వామివారు నివసించిరి. ఆక్షేత్రము కాశీపురమువలె మనోహరమయి యుండుటచేతను అయిదు

Scanned by CamScanner

నదులు కృష్ణానది యందు సంగమము నొందుటచేతను. ప్రయాగ కురుక్షేత్రము మొదలగు క్షేత్రములకంటె మిన్న అయినందుకు ఆక్షేత్రమున వారు అంతకాలము నివసించుట తటస్థించెను.

అచ్చట శివ, భద్ర, భోగవతి, కుంభి, సరస్వతి అను అయిదు నదులు కృష్ణయందు వచ్చి చేరును. ఇవి యన్నియు మహాపాతకనాశకములు. అమరపురమను గ్రామము నిరుప మానమగు పుణ్యక్షేత్రము. దక్షిణప్రయాగగ బ్రసిద్ధినొందినది. ఆసంగమమున నమరేశ్వరుడను శివుడు గలడు. అందుచే ఆపురమునకు అమరపురమని పేరు వచ్చెను. అమరేశ్వరుని సన్నిధిని లోకపావనమగు శక్తి తీర్థము గలదు. అందు నరువది నలుగురు యోగినీ శక్తులు అమరేశ్వరుని సేవించుచు నచ్చట నివసించుచుందురు. అందువలన ఆ తీర్థమునకు శక్తితీర్థమని పేరు వచ్చెను. ప్రయాగయందు మాఘమాసము నెల రోజులు స్నానము చేయుటచే వచ్చు పుణ్యము ఆ క్షేత్రమున ఒక స్నానమున మాత్రమే రాగలదు అక్కడ కృష్ణ దక్షిణవాహినియయి ప్రవహించును. అచ్చటి తీర్థముల యొక్క మహిమపూర్తిగా నెవ్వరికి వర్ణించతరము గాదు.

అమరపురమునకు ఉత్తరముగా కృష్ణ పశ్చిమవాహినియయి ప్రవహించును. అచ్చట శుక్ల తీర్థమను తీర్థము కలదు అచ్చట ఒక మేడి చెట్టు కలదు. ఆ మేడిచెట్టు యొక్క సమీపమున పాపవినాశనము, కామ్యతీర్థము, వరద తీర్థము, అను తీర్థములు దగ్గర దగ్గరగా గలవు. సంగమమున శక్తి తీర్థము అమరక

Scanned by CamScanner


తీర్థము కోటి తీర్థము అను ముఖ్యమయిన మూడు తీర్థములు కలవు. ఇట్టి పుణ్య తీర్థమగుటచే త్రిమూర్తి స్వరూపుడయిన శ్రీ నృసింహసరస్వతీస్వామివారు అచ్చట కొంతకాలము నివసించిరి. స్వామివారు నిత్యము మధ్యాహ్న కాలమునకు అమరపురమునకు భిక్షకు వెళ్ళుచుందురు.

ఆ గ్రామమున నొక వైదిక బ్రాహ్మణుడు కలడు. అతను మిక్కిలి సాధువృత్తము కలవాడు. అతని భార్యయూ పతివ్రతా శిరోమణి. బ్రాహ్మణుడు బీదవాడగుటచే నిత్యము యాయా వారవృత్తిచే జీవించును. వారి అంగణమున నొక తమ్మ పాదుండెను, అది కాయలు కాయుచుండును. ఏ దినమున దైవవశమున వారికి తినుటకు ఆహారము లభించకుండెనో ఆ దినమున నాతమ్మకాయలను మాత్రమే శాకముగ చేసి భుజించుచుండెడివారు. ఒకరోజున దైవవశమున శ్రీ గురుమూర్తి వారు వారి ఇంటికే మధ్యాహ్నమునకు భిక్షకు వెళ్ళుట తటస్థించెను. దంపతులు భక్తితో స్వామివారిని ఆహ్వానమొనర్చి షోడశోపచారము లతో పూజగావించి తాము ఆ రోజున సిద్ధపరచుకొనిన అట్టి శాకాహారముచేతనే కడు ఖిన్నులయి భిక్షగావించిరి. స్వామివారు భిక్షచేసి సంతృప్తినొంది వారి నోదార్చి నేడు నాకు సంతోషమయ్యెను. నేటితో మీదరిద్రము నశించెను అని చెప్పిపోవుచూ ద్వార సమీపమున నున్న ఆ తమ్మ చెట్టును మొదటికి విరచివేసి వెళ్లిరి. అదిచూచి ఆ బ్రాహ్మణుని యొక్క భార్యయూ వారి పుత్రులును ఇట్లు దుఃఖ పడసాగిరి.

Scanned by CamScanner

హా! దైవమా! ఎంతకష్టము! మనకింత దురదృష్టమా మనమా యతీశ్వరునకు ఏమి యపకారము చేసితిమి. ఇంత మాత్రము ఆహారము కూడ మనకు లేకుండ మన చెట్టును విరచి వెళ్లిరే! అని విలపించుచుండిరి. అప్పుడు ఆ బ్రాహ్మణుడు తన భార్యతో ఔషధముచే రోగమును నశింపజేయునటుల శ్రేయస్సునకు భంగము తెచ్చెడి రోషమును విడనాడుము. ప్రతివారికి ప్రారబ్ధమని ఒకటి ఉండును. జరుగు ప్రతి విషయము ప్రారబ్ధము ననుసరించియే జరుగుచుండును. ఈశ్వరుడు వారి వారి ప్రారబ్ధము ప్రకారము ఆయా కాలముల యందు సుఖ దుఃఖముల ననుభవింప చేయుచుండును. పిపీలిక మొదలుకొని సర్వజీవులకు ఎవ్వరి కెట్టి ఆహార మవసరమో అట్టి ఆహారము నతడొసంగు చుండును. ఆయురన్నం ప్రయచ్ఛతి. ఈశ్వరుడు ముందుగా అన్నమును సృజించియే జీవుల సృజించుచున్నాడు. ఈశ్వరుని దృష్టిలో కడు బీదవాడును చక్రవర్తియు గూడ సమానమే. ఎవ్వరికి పూర్వార్జితముగ నేది సిద్ధమయి యున్నదో అద్దానినే వారలకు ఘటింపజేయుచుండును మూర్ఖుడు తన పూర్వార్జిత కర్మను తాను మఱచి ఇతరుల మీద దోషముల నారోపించును, నీవును అటులే అజ్ఞానములోపడి స్వామివారిని నిందించుచున్నావు. స్వామివారు మనకు తారకుడయి నేను, నాదియను దృఢమయి మొలుచుకొనియున్న అహంకారమను గ్రంధిని భేదించి వేసిరి. అట్టి మహాత్ముని నిందించి పాపము నార్జించకుము అని భార్యను సమాధానపరచి విరువబడిన తీగను బయట పారవైచి గడ్డపారతో మొదలుగూడ వేరుతో సహా త్రవ్వ నారంభించెను.

Scanned by CamScanner



అట్లు త్రవ్వుచుండ ధనముచేత పూర్ణమయిన ఒక గొప్ప ఘటము అందుండి వెలువడెను. అది చూచి పరమానందముతో తన భార్యను పిలిచి ఇటు చూడుము యతీశ్వరులు మనయందు ప్రసన్నులయిరి. తీగను ఛేదించి మహానిధిని మనకు అనుగ్రహించిరి. వారు సాక్షాత్తు మహేశ్వరులయి ఉండవచ్చు

Scanned by CamScanner

మన దైన్యమును హరించుటకుగాను నేడు ఈశ్వరుడే నరరూపమున మన యింటికి వచ్చెను అని చెప్పి భార్యాసమేతముగ పూజాద్రవ్యముల వెంటనిడుకొని స్వామి వారున్న స్థలమునకు వెళ్లి వారిని పూజించిరి. జరిగిన వృత్తాంతమును వారితో చెప్పిరి. స్వామివారు ఈ విషయమును మీరు లోకమునకు తెలియజేయకుడు. అట్లొనర్చితిరేని లక్ష్మి మీయింట నుండనొల్లదు. మీ వంశము పుత్రపౌత్రాదులతో, అష్టఐశ్వర్యములతో తులతూగగలదు అని వారల నాశీర్వదించి పంపిరి.

నామధారకా! గురుకృపకు పాత్రుడయిన వానికి దైన్య ముండదు. కల్పవృక్షమే యింటనుండ దారిద్ర్యమచ్చట నివసించునా! ఎవరయిన భక్తితో సద్గురువును సేవించిన తప్పక వారు గురుకృపకు పాత్రులయి సర్వపూజ్యులు కాగలరు. ఇది అంతయు గురుభక్తి ప్రభావము కాననీవును స్థిరమైన భక్తితో సద్గురువును భజించి ధన్యుడవు కమ్ము.

ఇది గురుచరితమందలి పదునెనిమిదియవ అధ్యాయము సమాప్తం

దిగంబరా దిగంబరా శ్రీపాద వల్లభ దిగంబరా

ఈ అధ్యాయము దారిద్ర్యము పోగొట్టును.

శ్లో॥ నరసింహ వాటికాస్థోయం ప్రదదౌ శాకభుక్ నిధిం ।
దరిద్ర బ్రాహ్మణాయా సౌ శ్రీ దత్తశ్శరణం మమ ॥

Scanned by CamScanner

శ్రీ గు రు చ రి త ము

పందొమ్మిదవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీ గురుదత్తాత్రేయాయనమః ఓం శ్రీ గురుభ్యోనమః

ఓం శ్రీమహాగణపతయే నమః

నామధారకుడు సిద్ధముని చరణములకు నమస్కరించి చేతులు జోడించుకొని జయజయ యోగీశ్వరా! నీవు అజ్ఞాన ధ్వాంతమునకు మార్తాండుడవు. భవసాగరతారకుడవు. మోహమను రాత్రియందు నిద్రించుచున్న నన్ను లేపి మీరు గురులీలా మృతమును త్రాగించుచున్నారు. మీ వలన నేను ప్రబుద్ధుడ నయితిని. ముందురానున్న గురుమూర్తి కథను నాకు వినిపింపుడు అని ప్రార్థించెను. శిష్యుని వాక్యము విని సిద్ధముని సంతసించి గురుమూర్తి యొక్క నిరుపమానమగు మహాత్మ్యమును ఇటుల చెప్పదొడగెను.

స్వామివారు ఆ క్షేత్రమున కృష్ణానదీతీరమున నొక ఉదుంబర (మేడి) వృక్షము క్రింద నివసించిరి. లోకమున అనేక పుణ్య వృక్షములున్నను శ్రీదత్తాత్రేయ అవతారమగు శ్రీనృసింహసరస్వతీ

Scanned by CamScanner

స్వామివారికి ఉదుంబర వృక్షమన్న కడు ఆదరము. పూర్వము శ్రీమహావిష్ణువు నరహరి అయి అవతరించి తన నఖములచేత హిరణ్యకశిపుని ఉదరము చీల్చి అతని ప్రేగులు కంఠమున హారముగ ధరించెను. ఆదైత్యుని ఉదరమున కాలకూటముతో సమమగు విషముండుటచే స్వామివారికి దుస్సహమగు వేదన వాటిల్లెను. అప్పుడు లక్ష్మి అచ్చట నొక మేడిచెట్టు ఉండ ఆ వృక్షము యొక్క పక్వములగు ఫలముల కొన్నిటిని వారి నఖములకు అద్దెను. వెంటనే ఆ విషవేదన అంతయు శాంతించి నరసింహస్వామి శాంతినొందెను. సంతోషముతో లక్ష్మిని ఆలింగన మొనర్చెను. అప్పుడు లక్ష్మియు నరసింహస్వామియు ఆ మేడివృక్షము యెడ సంతసించి నీవిక మీదట కల్పవృక్షముగ భక్తులకు సర్వాభీష్టముల నిచ్చుచుందువుగాక. నిన్ను భజించువారి కామ్యములన్నియు తప్పక సిద్ధించగలవు. నీ దర్శనమువలననే ఉగ్రమయిన విషబాధయు తత్కాలమున శమించగలదు. నిన్ను పూజించి నీకు ప్రదక్షిణ మొనర్చువారు వంధ్యాత్వ దోషము నుండి విముక్తులై పుత్రవతులయ్యెదరు. నిన్ను సేవించువారి దైన్యము నశించి వారు శ్రీమంతులు కాగలరు. నీ నీడయందు ఎవ్వరు స్నానము చేయుదురో వారికి గంగాస్నానము చేసిన పుణ్యము కలుగును. నీ నీడనెవరు జపానుష్ఠానముల చేయుదురో వారికి అనంతమగు ఫలము సత్వరము సిద్ధించును. అట్టివారి వ్యాధులు నశించును. నిన్ను పూజించుటచే బ్రహ్మహత్యాది మహాపాతకములు సహితము పోగలవు. సమస్త దేవతలే గాక


Scanned by CamScanner

లక్ష్మీసమేతముగ నేనును నీ కధీనులమయి యుండెదము అని ఆ వృక్షమునకు వరములనిచ్చిరి.

స్వామివారు విష్ణ్వవతార మగుటచే దానివలన పూర్వము అనగా తాము నృసింహస్వామి అయి అవతరించిన సమయమున ఉపకృతి నొందిన కారణమును బట్టి వారికి ఈ వృక్షమనిన కడు ప్రేమ. అందుకనియే ఆ వృక్షసమీపముననే వారు నివాస మేర్పరచుకొనిరి. ఇట్లుండ మధ్యాహ్న కాలమునకు స్వామివారు అచ్చటనుండుట గ్రహించి శక్తి తీర్థమున గుప్తముగ నున్న చతుష్షష్టియోగినీ గణములు మహోత్సవముతో స్వామివారిని సమీపించి భిక్షకుగాను తమ నివాసమునకు గొనిపోయి గంధాక్షతలతో పూజంచి భిక్షమొనర్చి తిరిగి స్వామివారిని యథాస్థానమునకు చేర్చుచుండిరి. ఆ అమరపురమున నుండు బ్రాహ్మణులు తమలో తామిట్లను కొనుచుండిరి. ఎవ్వరో ఒక యతి కృష్ణాతీరమున అరణ్య మధ్యమున ఒక వృక్షము క్రింద నుండుచున్నట్లు తెలియుచున్నది. వారు ఎన్నడును మన గ్రామమునకు భిక్షకయినను రారు. వారికి నిత్యము భిక్ష ఎట్లు జరుగుచున్నదో విచారింత మనుకొని గూఢముగ నొక వ్యక్తిని అచ్చటనుంచిరి. మధ్యాహ్న కాలము రాగా అచ్చటనున్న వానికి హృదయము భీతావహమయ్యెను.

వాడు అచ్చట నుండజాలక గ్రామమునకు తిరిగి వెడలెను.

Scanned by CamScanner



ఏవ్వరు మహాత్ముల పరీక్షించదలతురో వారికి అధోగతియు యమలోక ప్రాప్తియు తప్పక కలుగును. దైవవశమున నచ్చట కొక గంగానుజుడను పేరు గల పొలపు కాపరియగు కర్షకుడొకడు వచ్చుట తటస్థించెను. అదే సమయమునకు యోగినీ గణములు స్వామివారిని సమీపించి భిక్షకుగొని పోవుచుండిరి. వారు

Scanned by CamScanner

స్వామివారిని వెంటనిడుకొని జలప్రవాహమును సమీపించ ప్రవాహము రెండుపాయలయి వారికి మార్గమిచ్చెను. గంగానుజుడు అది చూచి వీరెవ్వరో ఈశ్వరావతారమయి యుండవచ్చును. గానసే దేవకన్యలు ఈ మహాత్ముని గౌరవముతో తమ స్థానమునకు గొని పోవుచున్నారు అని భావించెను. తిరిగి స్వామివారు అదే ప్రకారము భిక్షచేసికొని కొంతసేపటికి వచ్చుటయు వాడు కనులార గాంచెను. మరునాడు అట్లే యోగినీగణములు మధ్యాహ్న కాలమునకు మహోత్సవముతో స్వామివారిని సమీపించి నమస్కరించి నీరాజనమిచ్చి తమ స్థానమునకు తీసికొనిపోవుటకు నదిని సమీపించ మామూలు ప్రకారమునది రెండుపాయలయి మార్గమొసంగ ఆ మార్గమున గురుమూర్తి యోగినీసమేతుడై పోవుటగాంచి ఆ గంగానుజుడు వారి వెంట తెలియకుండునట్లు ఆ మార్గముననే వెడలెను. అచ్చట నొక పట్టణము చిత్రములయిన రత్న ఖచితగోపురములచే అమరావతీతుల్యముగ సూర్యునివలె దేదీప్యమానముగ ప్రకాశించుచుండెను.

యోగినులు స్వామివారిని రత్నములచే మండితమగు నొక సింహాసనమున కూర్చుండబెట్టి పూజించి షడ్రసాన్నములతో భిక్ష గావించిరి. అప్పుడు గురుమూర్తి ఆ కర్షకుని చూచుట తటస్థించెను. స్వామివారు నీ వెవ్వడవు? ఎందుకొచ్చితివి? అని ప్రశ్నించ అతడు స్వామీ మీదర్శనార్థము వచ్చితిని. పరమేశ్వరా! మీరు మనుష్యమాత్రులుగారు సంసారమహాసముద్రమున మగ్నుడనయి

Scanned by CamScanner


యున్న నన్ను ఉద్ధరించుడు. మీరు విశ్వతారకులు. అజ్ఞానాంధుడనైన నాకు నేడు జ్యోతిస్వరూపులగు మీ దర్శనము దైవవశమున ఘటించెను. నా తప్పిదము క్షమించి నన్ను కాపాడి రక్షించుడని దీనత్వముతో స్వామివారి నతడు శరణుపొందెను. అతని భక్తికి స్వామి వారు సంతసించి అతని నోదార్చి నేటితో నీ దైన్యము తొలగెను. నీ అభీష్టములన్నియు నెరవేరగలవు. నేనీక్షేత్రమున నుండుదనుక నిచ్చట జరిగిన విషయమును ఎవ్వరికిని ప్రకటించకుము. నీకు సద్గతి లభించును. అని ఆశీర్వదించిరి. స్వామివారు మామూలు ప్రకారము ఔదుంబరవృక్షము చేరిరి. వాడును స్వామివారి వెంటవచ్చి వారికి నమస్కరించెను. ఆనాటినుండియు వాడు స్వామివారియందు అనన్యమయిన భక్తిగలవాడయి నిత్యము గురుసేవాపరాయణుడయి పుత్రపౌత్రాభివృద్ధితో సంతోషముగ నుండెను. ఇట్లుండ మాఘపూర్ణిమ సంప్రాప్తమయ్యెను. వాడాదినమున ఉదయమున స్వామి వారిని సమీపించి మామూలు ప్రకారము నమస్కరించి, స్వామి వారితో స్వామీ పెద్దలు మాఘమాసమున ప్రయాగస్నానము మహాపుణ్య ఫలప్రదమని చెప్పుచుందురు. ప్రయాగయననేమియో కాశీయన నేమియో, తెలియని జ్ఞానహీనుడను అని పలికెను.

వాని మాటలు విని ఓరీ ఈ కృష్ణానదీ సంగమమే మనకు ప్రయాగము. కోల్హాపురమే మనకు గయ. ఇచ్చట సమీపమున

Scanned by CamScanner

నున్న యుగాలము కాశి. ఇవి ఈ దక్షిణ క్షేత్రముననున్న కాశీ గయా ప్రయాగలు. అయినను నీ భక్తిశ్రద్ధలకు సంతసించితిని. కాన నీకు నేను కాశీ గయా ప్రయాగల ప్రత్యక్షముగ దర్శింపచేసెద నని చెప్పి స్వామివారు వ్యాఘ్రాసనమున పద్మాసనముతో గూర్చొని తన పాదుకల నతని గట్టిగ పట్టుకొనుమని ఆజ్ఞాపించిరి. వాడట్లొనర్చెను. కనులు మూసి తెరచునంతలో గురుశిష్యులిద్దరు ప్రయాగయందుండిరి. అచ్చట స్నానమొనర్చిరి. తిరిగి పూర్వపు రీతిని కాశీ చేరిరి. అచ్చట విశ్వనాథుని దర్శించిరి. అచ్చటనుండి మనోవేగముచే గయాక్షేత్రము చేరిరి. అచ్చటను స్నానమొనర్చి సాయంకాలమునకు తిరిగి తమనివాస స్థానమగు ఉదుంబరవృక్ష సమీపమునకు శిష్యసమేతముగ వచ్చి చేరిరి. ఇట్లు కొంతకాలము జరిగెను. అప్పుడు స్వామివారు ఇచ్చట నాకీర్తి వ్యాప్తమయ్యెను. నేనీక్షేత్రము వదలి మరియొకచోట గుప్తముగ నుండుట సమంజసమని భావించి అచ్చట నున్న అమరేశ్వరుని సమాధానపరచి ఆ క్షేత్రము విడచిపోవ నుద్యుక్తులుకాగా అచ్చటనున్న యోగినీగణములు స్వామివారి సంకల్పమును గ్రహించి స్వామీ! నిత్యము మీ దర్శనముచే మా తాపములన్నియు నశించుచున్నవి. మమ్ముల నుపేక్షించి పోవుట ధర్మమా! అని దీనత్వముతో పలుక భక్తవత్సలుడగు స్వామివారు ఆ యోగినీ గణములతో నిట్లనుచుండిరి.

నేను వెళ్లినను ఈ ఉదుంబరమే నాకు నివాసస్థానము.



ఇచ్చట అప్రకటముగ నుందును. ఇచ్చట ఎవ్వరువచ్చి ఈ ఉదుంబర వృక్షమున నన్ను పూజింతురో వారికి మీరు గూడను సాహాయ్య మొనర్చుచుండవలయును. నా పాదుకల నిచ్చట స్థాపించెదను. ఈ ఉదుంబర వృక్షమును, మిమ్ములను పూజించువారి సర్వకామనలు నెరవేరగలవు. ఇచ్చట అన్నపూర్ణను

Scanned by CamScanner

స్థాపించుచున్నాను. కాన నీ క్షేత్రమున నిరంతరము బ్రాహ్మణసమారాధనలు జరుగుచుండును. ఇచ్చటనున్న పాపనాశనము, కామ్యతీర్థము, సిద్ధతీర్థములందు స్నానమొనర్చి ఏడు పర్యాయములు ఈ ఉదుంబరవృక్షమును ఎవ్వరు ఉదకముతో తడుపుదురో అట్టివారికి వంధ్యాత్వము తొలగి దీర్ఘాయుష్మంతుడగు పుత్రుడు కలుగును. ఇచ్చట స్నానమాత్రముచే బ్రహ్మహత్యాది మహాపాతకములు నశించును. సూర్యచంద్రగ్రహణములు, సంక్రాంతి మొదలగు పుణ్యకాలములయందు ఇచ్చటి తీర్థముల స్నానమొనర్చిన వారికి అశ్వమేధయాగము కన్న నధికఫలము లభించును అమావాస్య సోమవారము, వ్యతీపాతయను పుణ్యకాలములయందు ఇచ్చటి తీర్థముల స్నానమొనర్చిన వారికి వెయ్యి కపిలగోవులను గంగాతీరముననున్న నొక సద్బ్రాహ్మణునకు దానమొసంగిన ఫలము లభించును. ఒక బ్రాహ్మణునికి ఇక్కడ అన్నదాన మొనర్చిన వారికి కోటి బ్రాహ్మణులను తృప్తిగ భుజింప చేసిన ఫలము వచ్చును.

ఈ ఉదుంబర వృక్షమూలమున చేయబడిన జపహోమ తర్పణములు కోటి గుణితములగును. ఒక పర్యాయము నిశ్చలమయిన చిత్తముతో నా పాదుకలకు ఏకరుద్రాభిషేకము చేయువారు అతిరుద్రము చేసిన ఫలమునొందగలరు. మందగతిగ నీవృక్షమునకు పాదుకలకు ప్రదక్షిణమొనర్చిన వారు అడుగడుగు

Scanned by CamScanner

నకు వాజపేయక్రతు ఫలమునొందుదురు. లక్షపర్యాయములు ఈ వృక్షమునకు ప్రదక్షణ మొనర్చువారికి కుష్ఠురోగము నశించును. అంగహీనులకు అంగ వైకల్యముగూడ పోవును. నేను లోకదృష్టికి ఇచ్చటనుండి భీమా అమరజానదీ సంగమమున నున్న గంధర్వనగరమునకు పోవుచున్నాను. కాని గుప్తముగ నిచ్చటగూడ నుండుదును. చింతింపకుడని వారల నోదార్చి అంతర్హితులయిరి. అయినను, గురునాథుడు సర్వగతుడగుటచే ఈ అమరపుర క్షేత్రమున నుండియే యున్నారు గురుమూర్తి చరిత్రము కామధేనువువలె భక్తితో శ్రవణమొనర్చువారికి సర్వాభీష్టముల నొసంగసమర్థము కాన భావికులగు ప్రతివారును స్వామివారిని సేవించి వారి వారి అభీష్టసిద్ధి నొందుదురుగాక.

ఇది గురుచరితమున పందొమ్మిదవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

నరసింహ వాడిలో యోగినీగణములు స్వామివారికి భిక్షయొనర్చుట.

శ్లో॥ భక్తాయ త్రిస్థతీ యాత్రాం దర్శయామాస యః క్షణాత్।
చకార వరదం క్షేత్రం శ్రీ దత్త శ్శరణం మమ॥

ఈ అధ్యాయపారాయణచే కాశీ గయా ప్రయాగల దర్శించిన ఫలము రాగలదు.

Scanned by CamScanner

శ్రీ గురుచరితము

ఇరువదియవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీ దత్తాత్రేయాయ నమః

ఓం జయజయ శ్రీ నృసింహ సరస్వతి. ఓం శ్రీగణాధిపతయే నమః

నామధారకుడు సిద్ధమునికి నమస్కరించి చేతులు జోడించి ఇట్లు ప్రశ్నించుచుండెను.

స్వామివారు గంధర్వనగరమును గూర్చి వెళ్ళియు ఆ అమరపురమున ఔదుంబర సమీపమున అదృశ్యరూపమున ఉండియే యున్నారని మీరు చెప్పియుంటిరి. స్వామివారు ఆక్షేత్రమును వదలివెళ్ళిన తరువాత నెవ్వరయిన అచ్చట స్వామివారిని సేవించి ఫలప్రాప్తినొందిరా! దయచేసి సెలవిండని ప్రార్థించెను. అప్పుడు సిద్ధముని ఇట్లు చెప్పుచున్నాడు.

గురులీలలు పూర్తిగ వర్ణించి చెప్ప నెవ్వరితరము అయినను నీకు నిదర్శనముగ అచ్చట జరిగిన నొక వృత్తాంతమును నీకు చెప్పుచున్నాను. సమాహితుడవయి వినుము.

"శిరోతలు" అను గ్రామము గలదు. అచ్చట వేద

Scanned by CamScanner

శాస్త్రపారంగతుడైన గంగాధరుడను నొక బ్రాహ్మణుడు కలడు. ఆయనకు సుశీలయను పతివ్రతయగు భార్య కలదు. వారికి అయిదుగురు పుత్రులు పుట్టుటయు మరణించుటయు సంభవించెను. ఎందరో దేవతల నారాధించిరి, గానివారికి నెట్టి ఫలము లేకపోయెను వ్రతములను ఉపవాసములను గూడ నాచరించిరి. ఏమియూ లాభములేకపోయెను. అప్పుడా బ్రాహ్మణుని భార్యపుత్రశోకముచే పీడింపబడి కర్మవిపాకమును చెప్ప సమర్ధుడయిన నొక బ్రాహ్మణుని సమీపించి పుత్ర దుఃఖము కలుగుటకు కారణమేమని ప్రశ్నించెను. అప్పుడా బ్రాహ్మణుడిట్లు చెప్పచుండెను ఎవ్వరు గర్భపాత మొనర్తురో పరద్రవ్య మపహరింతురో, గోవులగాని, అశ్వములనుగాని హింసింతురో అట్టివారు రాబోవు జన్మమున వంధ్యలగుదురు. ఒకవేళ పుత్రులు పుట్టినను మరణింతురు. నీవు పూర్వజన్మమున శౌనక గోత్రుడగు నొక బ్రాహ్మణునివలన నూరురూప్యముల నప్పుగాగొని, అతడెంత అడిగినను నీవు తిరిగి ఇవ్వనందున ద్రవ్యలోభముచే నతడాత్మహత్య చేసికొని పిశాచమయ్యెను. అతనే నీ సంతానమును హింసించు చున్నాడు. చేసిన కర్మ భోగముచేతనే క్షయించును. అని చెప్ప నామెకడు ఖిన్నురాలయి జన్మాంతరమున తానొనర్చిన పాపమునకు పశ్చాత్తాపమునొంది ఆ బ్రాహ్మణునకు నమస్కరించి, చేతులు జోడించుకొని స్వామీ! మహాపాపిని. నేను చండాలురాలను. విషము భక్షించితిని. తమరు దయయుంచి నా పాపము శమించుట కేదయిన ఉపాయమున్న సెలవిండని ప్రార్థించెను. అప్పుడా

బ్రాహ్మణుడు నీ నిమిత్తముగ చచ్చిన బ్రాహ్మణుడు పిశాచ మయ్యెను. అతనికి వంశీయులు లేక పోవుటచేత కర్మయు జరిగియుండలేదు. కాన నీవు అతనినుద్దేశించి ప్రేతకర్మ నాచరించుము. అతని ద్రవ్యమును నీవపహరించితివి గాన ఆగోత్రీయుడగు బ్రాహ్మణునకు అంత ద్రవ్యము నొసంగుము. కృష్ణానదీ తటమున పంచగంగా సంగమమున ఒక నెలరోజులు గురుమూర్తి పాదుకల నారాధించుము. ఆ స్థానము పరమపావనము. అట్లొనర్చితివేని శ్రీనృసింహసరస్వతీ స్వామివారి అనుగ్రహమువలన నీ దోషములన్నియు నశించుటయేగాక నీకు పూర్ణాయుష్మంతుడగు పుత్రుడు కలుగగలడు అని చెప్పెను. అప్పుడామె ఆ బ్రాహ్మణునితో అయ్యా! నేను కడు బీదరాలను. నూరురూప్యములు నాకెచ్చటనుండి దొరుకగలవు. మీరు చెప్పినటుల నెలరోజులు ఆ క్షేత్రమున నియమముతో శ్రీగురుమూర్తి యొక్క పాదుకల సేవించెద. అని చెప్ప బ్రాహ్మణుడును అందులకు సమ్మతించెను. అప్పుడామె సంతోషముతో నాక్షేత్రమునకు వెళ్లి సంగమముననను, పాప నాశనముననను, కామ్యతీర్థముననను స్నానమొనర్చి ఏడు పర్యాయములు కలశముతో ఉదకమును తెచ్చి ఉదుంబర వృక్షమును తడిపి శ్రీగురుపాదుకల భక్తితో పూజించి ఉపవాస నియమముతో ప్రదక్షణము చేయుచుండెను. ఇట్లు మూడు రోజులు గడచెను. మూడవ రోజు రాత్రి స్వప్నమున ఆమెకు పిశాచము కనబడి నాద్రవ్య మపహరించి నీవిచ్చట ప్రదక్షణల చేయుచుంటివా! నీ వంశ నాశనము చేసెద. నా ద్రవ్యమిమ్ము.

Scanned by CamScanner

నిన్ను సంహరించెద నని ఆమె మీద పడబోగా ఆమె భయముతో లేచి ఆ మేడిచెట్టును సమీపించెను. అచ్చట గురుమూర్తి ఆమెకు ప్రత్యక్షముగ కనపడ ఆమె వారి చాటునకు పోయెను. అప్పుడు స్వామివారు ఆమె కభయమిచ్చి నాభక్తురాలగు నీమెను ఎందుకు హింసించుచున్నావు. అని ఆ పిశాచమును ప్రశ్నించ ఆ పిశాచము స్వామీ ఈమె జన్మాంతరమున నా ద్రవ్య మపహరించెను. అందుమూలమున నేను మరణించుటయు పిశాచ మగుటయు సంభవించెను. మీరు యతీశ్వరులు. ఇట్టి మీరు నా శత్రువగు ఈమె యందు పక్షపాతము చూపుట ధర్మము గాదు. అనగా స్వామివారు కోపించి ఓరీ! నిన్ను శిక్షించెదను. ఆమె జోలికి పోకుము. నేను చెప్పినటుల ఆచరించితివేని నీకును ఈ పిశాచత్వము తొలగి సద్గతి లభించగలదు. ఆమెకు శక్యమయినంత ద్రవ్యము నిన్నుద్దేశించి దానము చేయును. అంతమాత్రమున తృప్తినొందుము. లేనిచో వెళ్లిపొమ్ము నా భక్తురాలగు ఈమెను నేను రక్షించెదనని చెప్ప ఆ పిశాచము వారి దర్శన మాత్రముచే మనశ్శాంతి నొంది స్వామీ నా అపరాధమును క్షమింపుడు. మీ యాజ్ఞకు నేను బద్ధుడను. నాకీ పిశాచత్వము లేకుండ జేయుడని ప్రార్థించెను. అప్పుడు స్వామివారు ఈమె పది దినములు నీ సద్గతి కొరకు కర్మనాచరించును. అందుచే నీకు పిశాచత్వము తొలగును. అని చెప్పి ఆమెతో అమ్మా నీకు ఉన్నంత ద్రవ్యముతో ఈ ప్రేతము నుద్దేశించి కర్మ నాచరింపుము. నీకు బ్రహ్మహత్యాదోషము నశించును. నీకు పూర్ణాయుష్మంతులగు పుత్రికాపుత్రులు పుట్టెదరు.

Scanned by CamScanner

ఇచ్చటి అష్టతీర్థముల స్నానమొనర్చి ఉదుంబరవృక్షమునకు నిత్యము ఏడు పర్యాయములు నీరుపోసి నాపాదుకల నారాధించుము. నీ మనోరథము నెరవేరును. అని చెప్పి స్వామివారు అదృశ్యమయిరి. ఆమెయు గురుమూర్తి చెప్పినటుల ఆచరించెను. పిశాచము సద్గతి నొందెను. ఆమెకు బ్రహ్మహత్యాపాతకము నశించెను. ఒక రోజున ఆమెకు స్వప్నమున స్వామివారు దర్శనమిచ్చి రెండు నారికేళ ఫలముల నామె యొడిలో నుంచి నీ వ్రతము సమాప్తమయ్యెను. ఈ ఫలముల భక్షించుము. నీకు సంతానవృద్ధి కలుగగలదు. అని సెలవిచ్చి అంతర్ధాన మొందిరి. ఆమె మెలకువనొంది భర్తతో స్వప్నవృత్తాంతమును చెప్పి స్వామివారిచ్చిన ఫలముల భక్షించి వ్రతసమాప్తి గావించి తమ గ్రామమునకు తిరిగి వచ్చెను. గురుకృపచే ఆమె గర్భవతి అయ్యెను. నవమాసములు నిండ ఇద్దరు పిల్లలు జన్మించిరి. బాలురకు ఎనిమిది సంవత్సరములు రాగా వారిద్దరిలో జ్యేష్ఠునకు ఉపనయనము రెండవవానికి చౌలకర్మయు జరుపముహూర్త మేర్పరచుకొనిరి. తగిన సంభారముల నన్నియు సమకూర్చుకొనిరి. రేపు ముహూర్తమనగా దైవవశమున ఆ ఇద్దరిలో పెద్దవాడు వ్యాధిగ్రస్తుడయ్యెను. ధనుర్వాతము చేత అతని అవయవ ములన్నియు బిగిసిపోయి మూడుదినములట్లే బాధనొంది మూడవరోజురాత్రి మృతుడయ్యెను. అప్పుడు తల్లి కడు దుఃఖముతో శిరమును వక్షస్థలమును బాదుకొనుచు నేల మీదపడి పొర్లుచు కంటికి కడవెడుగా కన్నీరు కార్చుచు పిల్ల వాని శవముమీద పడి

Scanned by CamScanner

బాలుని గుణముల స్మరించుచు భోరున ఏడువసాగెను. నాయనా!కుమారా! ఎచ్చటకు పోతివి? నేనేమి చేయుదును. నీ ముద్దుమాటల నేనెట్లు మరువగలను. ఎంతోమంది పిల్లలు మరణించినను నీవు గర్భమున పడిననాటి నుండియు ఆ దుఃఖమును మరచిపోయితిని. గురుమూర్తి వర మొసంగెను. దీర్ఘాయుష్మంతుడగు పుత్రుడు పుట్టునని విశ్వసించితిని. నీవు వార్ధక్యమున మమ్ముల కాపాడగలవని ఎంతయో ఆశ పెట్టుకొంటిని. అట్టి మమ్ముల అనాథులచేసి పోవుట ధర్మమా అని నానాప్రకారముల విలపించుచుండ చుట్టుప్రక్కలవారందరును ఆమెను సమీపించి అమ్మాదైవము నెవ్వరు తప్పించగలరు. లలాటమున లిఖితమగు బ్రహ్మ లిఖితమును మార్చ నెవ్వరితరము అవతారములే స్థిరముకానప్పుడు మానవులమగు మన జీవితమెంత శాశ్వతము దుఃఖించిన నేమి ప్రయోజనము. అని ఎంత ఓదార్చినను ప్రయోజనము లేకపోయెను. అప్పుడామె వారితో నేను అమరపురమున నృసింహసరస్వతీస్వామివారిని ఆరాధించితిని. వారు నాకు రెండు ఫలములొసంగి నీకు దీర్ఘాయుష్మంతులైన సంతానము కలుగగలదని వరమిచ్చిరి. వారి వాక్యమే వ్యర్థమయినచో నేను జీవించి ఏమి ప్రయోజనము. ఈ బాలుని తోడ నేనును నా ప్రాణము లర్పించెద. అని చెప్పి స్వామివారిని స్మరించి స్వామీ! నాకింత బాధ కలిగించుచున్నారా మీ వాక్యము సత్యమనియు మీరు సత్యసంకల్పులనియు నమ్మి విశ్వసించితిని

Scanned by CamScanner

మీరు విశ్వాసఘాత మొనర్చితిరి. మీరు త్రిమూర్తి స్వరూపులని నమ్మితిని. నన్ను రక్షించ సమర్థులుగాని మీరు ధ్రువుని, విభీషణుని, వారి వారి అభీష్టము లొసంగి రక్షించతిరని నమ్ముట ఎట్లు? నన్ను మీరెందులకు పేక్షించితిరి. ఎంతోమంది మీ పాదుకల నర్చించుచున్నారు. అట్లొనర్చువారికి మీరభీష్టములిచ్చెదరు. అని నమ్మితిని. నాకు తగిన శాస్తి అయ్యెను. నీవు విశ్వాసఘాతకుడవని తెలినది. ఇక మీద మిమ్ముల నెవ్వరు విశ్వసింతురు? బ్రహ్మహత్యాదోషముచే పీడింపబడి మిమ్ముల శరణునొందితిని. ప్రథమమున అంగీకరించి ఇప్పుడు విడనాడితిరి. ఒక గోవు వ్యాఘ్ర భయముచే పరుగెత్తివచ్చి ఒక యవనుని గృహము ప్రవేశించ వాడద్దానిని హింసించునటుల నాగతియు ఆయెను. దేవుని దర్శించనొక దురదృష్టుడు దేవాలయములోనికి పోవుచుండ ఆ దేవాలయమే విరిగి వాని మీద పడినట్లయ్యెను. ఓ గురుమూర్తి! నాగతి ఇట్లయ్యెనని ఆమె దుఃఖించుచుండ ఇంతలో తెల్లవారెను. గ్రామములోని బ్రాహ్మణులందరు వచ్చి ఎందుకు దుఃఖించెదరు? మూర్ఖత్వమును విడనాడుము. బాలుని శవమిమ్ము. నదీతీరమునకు సంస్కారమునకు తీసికొనిపోయెదమనిరి. ఆమె అప్పుడు ఆ శవమును గట్టిగ తన పొట్టకు వస్త్రముచే గట్టుకొని ఈ బాలునితో గూడ నన్నును కాల్చివేయుడు, అని చెప్పుచు బాలుని శవమును వారల కివ్వకపోయెను. అందరును ఆమె మూర్ఖత్వమునకు వింతపోవుచు చూచుచుండిరి. ఇంతలో మధ్యాహ్న కాలమయ్యెను.

Scanned by CamScanner

గ్రామస్థులందరు అచ్చటకు సమకూడిరి. కాని ఎవ్వరును ఆమె మనస్సునకు సమాధానము చెప్పరయిరి. అదే సమయమున ఆమె దృఢభక్తికి మెచ్చి భక్తవత్సలుడయిన శ్రీనృసింహ సరస్వతీ స్వామివారు ఒక బ్రహ్మచారి రూపమున నచ్చటకు వచ్చిరి. వారు ఆమెను గూర్చిచేయు హితబోధ పై అధ్యాయమున శ్రోతలు వినగలరు.

ఇది గురుచరితమున ఇరువదియవ
అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ పీతార్థంవాయిత్వా యో బ్రాహ్మణ్యైభక్తిభావితః।
దదౌ పుత్రౌ సగతిదః శ్రీ దత్తశ్శరణంమమ॥

భా॥ సంతానసష్టము కలవారు ఈ శ్లోకము జపించిన దీర్ఘాయుష్మంతుడైన పుత్రుడు కలుగగలడు.

శ్రీ గురు చరితము

ఇరువది ఒకటవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీ దత్తాత్రేయాయ నమః ఓం గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీదత్తాత్రేయాయ నమః ఓం శ్రీగురుమూర్తయే నమః

ఓం శ్రీగణాధిపతయే నమః

దుఃఖించుచున్న ఆ బ్రాహ్మణ స్త్రీని ఆ బ్రహ్మచారి సమీపించి ఇట్లు చెప్పుచుండిరి. అమ్మా! మూర్ఖురాలవయి ఎందులకు దుఃఖించెదవు. ఈ సంసారము క్షణభంగురము, పుట్టినదెవరు? చచ్చినదెవరు? శరీరములు జలబుద్బుదముల (నీటిబుడగలు) వలె కర్మవశమున పంచభూతముల సంయోగముచే జన్మించును. అట్టి కర్మ క్షయించగా నవి నశించును. మాయాపాశములోపడి పంచభూతవికారమయిన దేహమును పుత్రుడని, భార్యయని, భర్తయని, సోదరుడనియు తలతురు. సత్వరజస్తమో గుణములలో, సత్వగుణమును బట్టి దేవత్వము, రజోగుణముచే మనుష్యత్వము. తమోగుణముచే పశుపక్ష్యాది నీచజన్మ ప్రాప్తియు ఆత్మకు ఘటించుచుండును. వారి వారి కర్మననుసరించి సుఖదుఃఖముల నెంతవారును అనుభవింపక తప్పదు. మాయాపాశబద్ధులయి

Scanned by CamScanner

జీవులు కర్మానుభవము నొందుదురు. కల్పాంతము జీవించు దేవతలకు సహితము కర్మానుభవము తప్పదు. మానవులమాట చెప్పనేల. జీవుడు దేహము మీద నాధారపడును, దేహము కాలాధీనమయియుండును. కాలము కర్మకధీనమయి నడచును. కర్మానురూపముగ ప్రతి దేహధారియు పుట్టుట పెరుగుట నశించుట మొదలగు వికారముల నొందుచుండును. ఇట్టి దేహము స్థిరమని నమ్మరాదు. కాననే వివేకము కలవారు ఒకరు జన్మించిన సంతోషముగాని మరణించిన దుఃఖమును గాని పొందరు. ప్రతివారికి పుట్టుటకు పూర్వము దేహము లేకుండెను. మరణించిన తిరిగి అదృశ్యమగును. మధ్యన కొలది కాలము మాత్రమే గోచరించును. ఇట్టి దేహము స్వప్న శరీరము వలె నస్థిరమనియు. కల్పితమనియు భావించవలయును. కర్మ ననుసరించి కొందరు బాల్యముననే మరణించెదరు. కొందరు యౌవనమున మరికొందరు వృద్ధాప్యమున మరణింతురు. వారి వారి పూర్వార్జితము మీద వారి వారి జీవిత మాధారపడి యుండును. నిజమిట్లుండ నెవ్వరు మాయాపాశములోపడి నా తండ్రి, నాతల్లి, నాకుమారుడు నాసోదరుడు అను వ్యామోహములో నుందురో వారు మూఢులని తెలియునగును. రేతస్సుయొక్కయు రక్తము యొక్కయు సమ్మేళనమున జన్మించిన ఈ దేహము బాహ్యమునకు మనోహరముగ కనబడినను అసహ్యములగు మలమూత్రములు, మాంసము, ఎముకలు, మొదలగు పదార్థములచే నిండి యుండును. ఇట్టి దేహమును స్థిరమని తలచుట ఎట్లు? కాలమును

Scanned by CamScanner

జయించ నెవ్వరికిని తరముగాదు, స్వప్నమున కనబడిన పదార్థమును గూర్చి మెలుకువ నొందిన తరువాత లేదని ఎవ్వరయిన దుఃఖపడుదురా! వివేకి అయిన వాడెవ్వడు ఇంద్రజాలమువలె నస్థిరమగు దేహమును స్థిరమని నమ్మజాలడు. నీకు ఇంతకు పూర్వము ఎన్ని జన్మములు గడచెనో! ఆ యా జన్మలయందు ఎంతమందికి తల్లివైతివో ఎంతమందికి భార్యవయితివో! వారల కోసము నీవు దుఃఖించుచుంటివా అట్లే ఈ బాలుని యందును మమకారమును విడనాడుము. గ్రామస్థులు ఈ శవమునకు శాస్త్రరీతిని సంస్కారమొనర్చెదరు. అని ఆ బ్రహ్మచారి చెప్ప ఆమె వారి వాక్యములు విని తిరిగి వారితో నిట్లను చున్నది.

స్వామీ! మీరు కరుణతో నాకు తత్త్వము నుపదేశించితిరి. మీరుచెప్పినందతయు నిజమే గాని నామనమున అట్టి తత్త్వము నిలువకున్నది. మీరు ప్రారబ్ధమునకు బలము చెప్పుచున్నారు. ప్రారబ్ధమే ఎంతవారికి తప్పక ననుభవించవలసి యున్నచో ఇక ఈశ్వరుని భజించ నవసరము లేదు. ఒకడు జ్వరముచే పీడింపబడి వైద్యుని సమీపించి అతని వలన తగిన ఔషధమును స్వీకరించి ఆరోగ్యము నొందుట చూచుచున్నాము. ఎవరికయిన ఆపద వచ్చినపుడు సమర్థులయిన వారిని శరణుపొందుటయు వారివలన తమ ఆపత్తును తొలగించుకొనుటయు ఘనము లోకమున చూచుటలేదా! అట్లే నేనును పూర్వము దైవహీనురాలనయి త్రిమూర్తి స్వరూపుడగు నృసింహసరస్వతీ స్వామి వారిని శరణుపొందితిని. వారి వలన వరము నొందితిని. అప్పటి నుండియు నిశ్చింతగ

Scanned by CamScanner

నున్నాను. స్వామివారి వాక్యమును విశ్వసించిన నన్ను మూర్ఖురాలనుగ మీరెట్లు చెప్పగలరు? స్వామి నాకు విశ్వాసఘాత మొనర్చెను. కాన నిట్టి కీర్తి వారలకు రాగలందులకు గాను వారినుద్దేశించి ఈ దేహమును త్యజించ సమకట్టితిని. అని సమాధానము చెప్పెను. ఆమె వాక్యములు విని, ఆమె దృఢభక్తికి మెచ్చుకొని ఆమెతో నిట్లనిరి. అమ్మా స్వామివారియందు అట్టి దృఢ విశ్వాసము నీకున్నచో నిక్కడ నేడ్చి ఏమి ప్రయోజనము ఎచ్చట నీకు స్వామివారు వరమొసంగిరో అట్టి పంచనదీ సంగమమున నున్న ఉదుంబర వృక్షము వద్దకు నీ బాలుని కళేబరమును కొనిపోయి వారి పాదముల యందుంచుము. అని చెప్పి బ్రహ్మచారి వెళ్లిపోయిరి. ఆమెయు వారి వాక్యములు విని వారు చెప్పినటుల పిల్లవాని శవమును తన వస్త్రములో కట్టుకొని భర్తతోసహా ఉదుంబర వృక్షమును సమీపించి అచ్చట బాలుని శవముంచి పట్టరాని కోపముతో తన శిరమును ఆ పాదుకలకు వేసి కొట్టుకొనెను. ఆమె రక్తముచే పాదుకలు గూడ తడసెను పుత్రశోకము అన్ని దుఃఖములకంటె నధికము. అది క్షయరోగము వంటిది ఆమె అచ్చట విలపించుచుండెను. ఇంతలో గ్రామస్థులందరు వచ్చి అమ్మా దుఃఖించి ఏమి ప్రయోజనము. సూర్యుడు అస్తమించుచున్నాడు. ఈ అరణ్యమున రాత్రికాలమున మనుష్యులెవ్వరు నుండజాలరు. శవమునిమ్ము. సంస్కరించెదము. అని అనేకవిధముల బ్రతిమిలాడినను వారి మాటలనామె పెడచెవిని పెట్టి శవము నీయక అట్లే దుఃఖించు చుండెను. అప్పుడు

Scanned by CamScanner

గ్రామస్తులందరు ఈమె మనమాట వినుట లేదు. మనమిచ్చట నుండతగదు. రేపటి దినమున ప్రాతఃకాలమున వచ్చెదము. రాత్రి శవము దుర్గంధముచే వ్యాప్తమగును. అప్పుడు తప్పక ఇచ్చి వేయును. అని అనుకొని వారి గృహములకు వెళ్ళిరి. రెండు దినములనుండియుఆ దంపతులకు దుఃఖముచే నిద్రలేకుండెను. ఆరాత్రియు మూడు జాములు గడిచెను అప్పుడ కస్మాత్తుగ ఆమెకు నిద్రవచ్చెను. స్వప్నమున జటాధారి అయి, భస్మ విభూషితుడయి రుద్రాక్షమాలలధరించి వ్యాఘ్రచర్మ పరిధానుడయి హస్తములందు యోగదండమును త్రిశూలమును ధరించి స్వామివారు దర్శనమిచ్చి ఆమెతో అమ్మా నన్ను ఊరక ఎందులకు తిట్టిపోయుచున్నారు? నీ కుమారునకు చికిత్స చేయవచ్చితిని. మరణించుటయన ప్రాణవాయువు పోవుటయేగదా! నోరు తెరువుము ప్రాణము పోసెదనని చెప్పి కొద్ది భస్మమును ఆ శవముమీద చల్లిరి. ఇంతలో నామెకు మెలకువ వచ్చెను. భయభీతురాలయ్యెను. ఇది భ్రాంతియా! మరణించిన వారు బ్రతుకుట ఎందయిన కలదా! మన ప్రారబ్ధమిటులుండ దేవుడేమిచేయును. మనము మెలకువ గానున్నప్పుడేమి అనుకొందుమో అదియే స్వప్నమున కనబడును. మూర్ఖురాలనయి అజ్ఞానముతో స్వామివారి యందు దోషమారోపించితిని. అని పరిపరివిధముల చింతించుచు ఆ శవమును కొంచెము దూరముగ నుంచెను. అంతలో ఆ బాలుని శరీరమందు చైతన్యము ప్రవేశించెను. అవయవములు కదలసాగెను. ఇది ఏమి?

Scanned by CamScanner

భూతావేశమా! అని ఆమె శకించుచుండ బాలుడు లేచి కూర్చొని అమ్మా ఆకలియగుచున్నది. అన్నము పెట్టుమని అడుగుచు ఏడువసాగెను. వెంటనే ఆమెకు స్తనములనుండి క్షీరము స్రవించెను. అప్పుడామె సందేహము విడనాడి బాలుని ఎత్తుకొని స్తన్యమిచ్చెను. వానిని తీసికొని భర్తను సమీపించి జరిగిన వృత్తాంతమంతయు చెప్పెను. అప్పుడు దంపతులు ఉదుంబర వృక్షము వద్దకు వచ్చి ప్రదక్షిణమొనర్చి సాష్టాంగముగ నమస్కరించి ఇట్లు స్తుతించిరి.

ఓ త్రిమూర్తిస్వరూపా! జయజయ! నీవు భక్తవత్సలుడవు విశ్వతారకుడవు. నీ మహిమ వర్ణించ నెవ్వరికి తరముగాదు మా అపరాధముల క్షమించుడు. బాలుడు కోపము వచ్చినపుడు తన తల్లిని కఠోరముగ తూలనాడును. అటులనే మేముగూడ కష్టకాలమున నోటికివచ్చినటుల మిమ్ము దూషించితిమి. మా అపరాధముల మన్నించి రక్షించుడు. మీరే మాకు శరణ్యము. అని ప్రార్థించి బాలునితో సహా కృష్ణానదిలో స్నానమొనర్చి ఆ నీటితో రక్తముతో తడిసిన స్వామివారి పాదుకల ప్రక్షాళన మొనర్చి ఉదుంబర వృక్షమూలమున దీప మాలికల నర్పించి శమీపత్రముల చేతను ఇంకననేక పుష్పములచేతను స్వామివారి పాదుకల పూజించి నీరాజనమిచ్చిరి. ఇంతలో తెల్లవారెను. గ్రామస్థులు ఆ బాలుని శవమును సంస్కరించవలయునను భావముతో నచ్చుటకు వచ్చి బాలుడు జీవించి ఆడుకొనుచుండుట చూచి విస్మితులయిరి.

Scanned by CamScanner



నామధారకా! శ్రీ గురుస్థానము యొక్క మహిమ వింటివిగదా! గురుమూర్తి సర్వకాలములయందును ఉదుంబర వృక్షమూలమున నుందురు. వారిని ఆరాధించుటచే భక్తుల మనోరథములన్నియు నెరవేరును. వంధ్య పుత్రవతియగును: దరిద్రుడు శ్రీమంతుడగును: రోగపీడితులు ఆరోగ్యవంతులగుదురు. అపమృత్యుబాధలు తొలగును. భక్తిభావముతో గురుమూర్తి పాదుకల నెవ్వరు పూజింతురో

Scanned by CamScanner

వారి కోరికలను గురునాథుడు పూర్తి చేయును. అంగహీనులు, కుష్ఠరోగముతో బాధపడువారు అంగ వైకల్యము పోయి సువర్ణ దేహము కలవారు కాగలరు, హృదయశూల, గండమాల, అపస్మారము. మొదలగు రోగములు సహితము గురుపాదుకల నర్చించుటచే, నుపశమించును. ఉదుంబర వృక్షము కల్పవృక్షము గాన అట్టి వృక్షమును పూజించుటచే మందమతులు, మూగవారు, కుంటివారు మొదలగు వారు వారి వారి వైకల్యముల పోగొట్టుకొందురు. ఇట్లెంత వర్ణించి చెప్పగలను. గురుచరిత్రము కేవలము కామధేనువు ఇట్టి గురుచరిత్రమును శ్రద్ధతో వినువారు సర్వాభీష్టముల నొందగలరు, అని సిద్ధముని నామధారకునితో చెప్పెను.

ఇది గురుచరితమందలి ఇరువది యొకటవ

యధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాద వల్లభ దిగంబరా

శ్లో॥ తత్వం యో మృత పుత్రాయై బోధయిత్వాహ్యజీవయత్
మృతం కల్పద్రుమస్థ స్సః శ్రీదత్తశ్శరణం మమ॥

తా॥ 20,21 రెండు అధ్యాయములు ఒకరోజు పఠించవలెను. సంతానము లేని వారికి సంతానము కలుగును.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

ఇరువది రెండవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం గురుదత్తాత్రేయాయ నమః ఓం శ్రీ గణాధిపతయే నమః

ఓం శ్రీ గురుభ్యోనమః

నామధారకుడు సిద్ధముని పాదములకు నమస్కరించి చేతులు జోడించి సిద్ధమునీంద్రా! నరసింహసరస్వతీ స్వామి వారు అమరపురము విడచి గంధర్వనగరము ప్రవేశించిరని చెప్పితిరి. అచ్చటి వృత్తాంతమును నాకు సెలవిండని ప్రార్థించెను. అప్పుడు సిద్ధముని ఇట్లు చెప్పుచుండెను.

నామధారకా! నీవు గురుకృపకు పాత్రుడవయితివి. నీ జీవితము కడు ధన్యము. నీ ప్రశ్నవలన నాకు సంతోషమయ్యెను. కామధేనువుతో సమమగు గురుచరిత్రమును నీకు చెప్పుచున్నాను.

స్వామివారు గంధర్వనగరమున సంగమమున గుప్తరూపముగ నుండిరి. అచ్చట భీమానది ఉత్తరవాహిని అయి ప్రవహించును. అమరజా యను మరియొక నది అందు కలియుటచే ఆ సంగమస్థానము గొప్ప తీర్థ క్షేత్రముగ పరిగణించతగియున్నది.

Scanned by CamScanner

అచ్చట నొక అశ్వత్థవృక్షము కలదు. ఆ క్షేత్రము ప్రయాగతో సమానము. ఇంకను ఆ క్షేత్రమున అష్టతీర్థములు కలవు. వాటి మహిమ ప్రసంగవశమున నీకు ముందు చెప్పబడును. సమస్త తీర్థములును శ్రీ గురుమూర్తి పాదములయందే గలవు. అయినను వారు తీర్థ క్షేత్రపర్యటనము చేయుటయు. అచ్చట నివసించుటయు కేవలము భక్తజనుల తరింపజేయుటకు మాత్రమే వారా సంగమమున గుప్తముగ నున్నను వారి మహిమ అచిరకాలముననే ప్రకటితమయ్యెను. సూర్యుడు ఎంత గుప్తముగ నుండదలచినను అతని ప్రకాశము బహిర్గతము కాకుండునా! స్వామి వారు సంగమమున అరణ్యమున నివసించియు భిక్షార్థము మధ్యాహ్న కాలమునకు గంధర్వ నగరమునకు వెళ్ళుచుండిరి. ఆ గ్రామమున నూరు బ్రాహ్మణ గృహములు కలవు.

అదియొక బ్రాహ్మణ అగ్రహారము. వేదపాఠకులు అందు ఎందరో గలరు. అట్టి నగరమున మిక్కిలి బీదవాడగు బ్రాహ్మణుడొకడు కలడు. వారి యింట ఒక గొడ్డుబోతు ముసలి బఱ్ఱె కలదు. దానిని ఆ గ్రామస్తులయిన కర్షకులు మట్టి మోయుటకు ఇంకను అనేక పనులకు బాడుగకు కొనిపోవుచుందురు. ఈ బ్రాహ్మణుడు భిక్షాటనముతో జీవించును. దానితో పాటు ఈ బఱ్ఱె వలన వచ్చు బాడుగను కూడ తన ఖర్చులకు ఉపయోగించు కొనుచుండెను. స్వామివారు ఆ దంపతులు సాత్వికస్వభావము కలవారగుటచే తరచుగా వారి యింటికే భిక్షకు పోవుచుండిరి.

Scanned by CamScanner


గ్రామములోని ధనికులగు బ్రాహ్మణులు మనము శ్రోత్రియులము. ఆ యతీశ్వరుడెవరో తరచుగా ఆ బీద బ్రాహ్మణుని గృహమునకే భిక్షకు పోవుచున్నారు. మన యిండ్లకు వచ్చిన షడ్రసాన్నము లభించునుగదా. అని పరిపరి విధముల నిందా వాక్యముల పలుకుచుండిరి. భక్తవత్సలుడగు గురుమూర్తి ప్రపంచాతీతుడు. సేవకుల హితము నుద్దేశించి వారి వారి గృహముల పవిత్ర మొనర్చుటకుగాను భిక్షాటనమనుమిషతో వెళ్లుచుందురేగాని భక్తిలేనివారి యింట నడుగయిన నిడరు. నిత్యతృప్తుడగు గురుమూర్తికి షడ్రసాన్నములచే ఏమి ప్రయోజనము. కృష్ణుడు బీదవాడగు విదురుని గృహమునకు అతిథిగా వెళ్లెనే గాని ఆహ్వానించినను దుర్యోధనుని గృహమున విందు స్వీకరించెనా? గురుకృప సాత్విక స్వభావము కలవారి యందు మాత్రమే ప్రసరించును. గురుకృపకు పాత్రుడయిన వాడు ఇహపరసుఖముల చూరగొనును. శ్రీమంతులతో వారి కేమి ప్రయోజనము? వారు తలచిన క్షణార్థమున కడు బీదవానిని చక్రవర్తిగ చేయగలరు. కోపించినచో ఇంద్రునంత వానిని భస్మమొనర్చ సమర్థులు. తన భక్తులనొసట వ్రాయబడిన దుష్టలిపి నహితము తమ పాదస్పర్శమాత్రముచే మార్చివేయగలరు. అట్టి గురుమూర్తి యొక్క బిరుదావళుల నేనెంత వర్ణించగలను.

ఆ బ్రాహ్మణుడు ఎన్ని జన్మలయందో ఎంతయో పుణ్యమొనరించెను. గాననే గురుమూర్తి వారి యింటికి భిక్షకు

Scanned by CamScanner

వెళ్లుట తటస్థించెను. వైశాఖ మాసము, మధ్యాహ్న సమయము. బ్రాహ్మణుడు భిక్షాటనకు వెళ్లియుండెను. ఆ దినమున దైవవశమున నెవ్వరును ఆ ముసలి బఱ్ఱెను బాడుగకు గాను తీసికొని పోరయిరి అది వారి యింటి బయట కట్టివేయబడి యుండెను. అదే సమయమునకు గురుమూర్తి వారి యింటికి వచ్చి భిక్షాందేహి యని అనిరి. వారి మాట వినుటతోడనే, పతివ్రతయగు ఆ బ్రాహ్మణుని భార్య దిగ్గున వచ్చి స్వామివారికి నమస్కరించి స్వామీ నా భర్త యాయవరమునకుగాను వెళ్లియున్నారు. శీఘ్రముగ మంచిధాన్యము తీసికొని రాగలరు. ఈ ఆసనమున కూర్చుండి అంత వరకు అనుష్ఠానమొనర్చుచుండుడని వినయముతో ప్రార్థించెను. వారు అట్లే ఆసనమున కూర్చొని ఆమెతో అమ్మా! భర్తవచ్చెదరని చెప్పుచున్నావు. అంతవరకు నుండ జాలను. మీ యింట బఱ్ఱె కలదు కదా! పాలు ఇచ్చిన త్రాగిపోయెదమనిరి. అప్పుడు ఆమె స్వామీ! ఏమి చెప్పుదును. ఈ గేదె పుట్టుకనుండియు మా యింటనే పెరిగినది. కట్టుట ఈనుట ఎరుగదు. ముసలిదయినది. దీనిని దున్నపోతును పోషించినటుల పోషించుచున్నాము. నిత్యము గ్రామస్థులు దీనిని బాడుగకు తీసికొనిపోవుచుందురు. ఆ ద్రవ్యము మాకు కొంచెము ఆధారమగుచున్నది. నేడు మా దురదృష్టమున దీనిని ఎవ్వరును బాడుగకు తీసికొని పోలేరు. అందువలన నిది యింటి యందే ఉన్నది అనెను. అప్పుడు గురుమూర్తి నవ్వుచు అబద్ధములాడెదవేల? అది పాలనీయగలదు. నామాట నమ్మి పాలు పిండుము. ఆ

Scanned by CamScanner



క్షీరములనే నేను త్రాగి పోయెదను అనిరి. అంత ఆమె వారి వాక్యముల విశ్వసించి పాత్రను తీసికొని ఆ బఱ్ఱెను సమీపించ దాని రూపమే మారెను. రెండు పాత్రల నిండ క్షీరమిచ్చెను. ఆ బ్రాహ్మణుని భార్య అది చూచి ఏమి చిత్రము. వీరు ఈశ్వరులే కావచ్చును. అని భావించి ఆ క్షీరముల వేడిచేసి స్వామివారికి భిక్ష నొసగెను. గురుమూర్తి సంతసించి పోవుచు మీరఖండ

Scanned by CamScanner

లక్ష్మీసంపన్నులు కాగలరు. పుత్రపౌత్రాభివృద్ధిగా ఇహపర సౌఖ్యముల నొందగలరు. అని ఆశీర్వదించి తమ నివాస స్థానమయిన సంగమమునకు వెడలిరి. అప్పుడు గృహయజమాని యింటికి రాగ ఆమె జరిగిన వృత్తాంతమును అతనితో చెప్పెను. అప్పుడు అతను చాలా సంతసించి మన పుణ్యము మంచిది. నేటికి గురుమూర్తి అనుగ్రహము లభించెను. అని చెప్పుచు భార్యా సమేతముగ పూజాద్రవ్యముల వెంటనిండుకొని సంగమమునకు వెళ్లి అచ్చట అశ్వత్థవృక్షమూలమున కూర్చొనియున్న గురుమూర్తిని పూజించి స్తుతించెను. గురుమూర్తియు వారిని ఆశీర్వదించిరి. వారి వలన వరములనొంది ఆ దంపతులు తమ గృహము చేరిరి. కాన నోనామధారకా! గురుకృపకు పాత్రుడయినవాడు దారిద్ర్యము నొందక అష్టఐశ్వర్యములతో తులతూగుననుటలో నెట్టి సంశయము లేదు. ఈ అధ్యాయము నెవరు పఠింతురో విందురో వారుగురుకృపకు పాత్రులు కాగలరు.

ఇది గురుచరితమున ఇరువది రెండవ
అధ్యాయము సమాప్తము

దిగంబరా దిగంబరా శ్రీ పాద వల్లభ దిగంబరా

శ్లో॥ దోహయామాస భిక్షార్థం యోవంధ్యాం మహిషీం ప్రభుః।
దారిద్ర్యదావదావస్సః శ్రీదత్త శ్శరణం మమ॥

తా॥ గాణగాపురమున గొడ్డుబర్రెచే పాలను పిండించిరి.
ఈ అధ్యాయపారాయణచే పాడిపంటలు సమృద్ధి గాంచును.

Scanned by CamScanner

శ్రీ గు రు చ రి త ము

ఇరువది మూడవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీగణాధిపతయేనమః ఓం జయశ్రీ గురుదేవదత్తా

ఓం శ్రీ గురుభ్యోనమః

సిద్ధముని నామధారకునితో పై కథా వృత్తాంతము నిట్లు చెప్పుచున్నారు.

నామధారకా! గురుమూర్తి బీదబ్రాహ్మణుని గృహమున మహిషీ క్షీరముల భిక్షగ్రోలి వెళ్లినసంగతి వింటివి. ఆ బఱ్ఱె తిరిగి సాయంకాలమునకు మరునాడు దయమునకు గూడ మామూలు పాడిగేదెలవలె సమృద్ధిగ క్షీరములనిచ్చుచునే యుండెను. మామూలు ప్రకారము గ్రామస్తులయిన కర్షకులు ఆ గేదెను బాడుగకు గాను కొనిపోవ వచ్చిరి. అప్పుడా బ్రాహ్మణుడు వారలతో మా బఱ్ఱె సమృద్ధిగ క్షీరములనిచ్చుచున్నది. ఇప్పుడే ఈ రెండు పాత్రలనిండ పాలు పిండితిమి. కాన ఇట్టి బఱ్ఱెను బాడుగ కెందులకిచ్చెదము పొమ్మనిరి.

వారు ఆశ్చర్యపడి ఇది ఏమి ఆశ్చర్యము. కట్టనయినలేదు.

Scanned by CamScanner

ఈ ననయిన లేదు పాలనెటులనిచ్చెను? అని అనుకొనుచు తిరిగి వెళ్లిరి. ఈ వార్త గ్రామమంతయు వ్యాపించెను. ఆ గ్రామాధికారియగు రాజు ఈ చిత్రమువిని ఆశ్చర్యముతో బ్రాహ్మణుని గృహమునకువచ్చి అతనికి నమస్కరించి గొడ్డుబోతు బఱ్ఱెవలన పాలనెట్లు పిండితిరి. అని ప్రశ్నించెను. అప్పుడా బ్రాహ్మణుడు రాజుతో రాజా! ఒక స్వాములవారు సంగమక్షేత్రమున వచ్చియున్నారు. ఇది వారి మహిమ. వారు ఈశ్వరులయి ఉండవచ్చును. కొన్ని రోజులుగ మా యింటికి భిక్షకు వచ్చుచుండిరి. నిన్నటిరోజున నేను ఇంట లేని సమయమున వారు మా యింటికి భిక్ష కేతెంచిరి. ఆ సమయమున మాగేదె యింటనే కట్టబడియుండెను. వారు క్షీరముల భిక్షగ యాచించిరి. క్షీరములు మాయింటలేవని నాభార్య చెప్ప మీ యింట ఈ గేదె కలదు గదా క్షీరము లేదనుట ఎందుకు. దీనిపాలు పితికి ఇమ్ము అని ఆజ్ఞాపించిరి. వారి వాక్యమే కామధేనువయ్యెను. అప్పటి నుండియు మాగేదె క్షీరముల నిచ్చుచునే యున్నది. ఇది అంతయు ఆ మహాత్ముని ప్రభావమని చెప్పెను.

ఆ బ్రాహ్మణుని మాటలు విని రాజు పుత్రమిత్ర కళత్రాదులతో కలసి చతురంగసైన్యమును వెంటనిడుకొని వెళ్లి అచ్చటనున్న స్వామివారి పాదములకు నమస్కరించి ఇట్లు స్తుతించెను.

జగద్గురో జయజయ. మీరు త్రిమూర్తి స్వరూపులు. అపారమయిన మీమహిమను వర్ణించ నేనెంతవాడను. మీరు

Scanned by CamScanner

విశ్వతారకులు. మాయా మోహాంధకారములో పడియున్న నన్నుద్ధరింపుడు. ఇచ్ఛామాత్రము చేతనే విశ్వమును సృజించ సమర్థులు సామాన్యులదృష్టికి మనుష్య రూపముతో నగుబడుచున్నారు. మీరు విశ్వాతీతులు. ఇట్లు భక్తితో ఎంతయో స్తుతించెను. మాటిమాటికి వారి పాదములందు శిరముంచి నమస్కరించెను. అప్పుడు స్వామివారు అతని భక్తికి లోపల సంతసించి ఓదార్చి రాజుతో ఇట్లనుచున్నారు. ఓ రాజా! మేము అరణ్యమందు నివసించెడి తాపసులము, యతులము. నీవింత సంభ్రమముతో దారాపుత్రులతో సపరివారముగ నిచ్చటకు వచ్చుటకు కారణమేమి? అని ప్రశ్నించిరి. అప్పుడా రాజు చేతులు జోడించుకొని స్వామి! మీరు విశ్వతారకులు. భక్తుల నుద్ధరించు నిమిత్తము అవతరించిన నారాయణులే మీరు. ఇట్టి అవతార పురుషులైన మీరు ఈ అరణ్యమున నుండుట ధర్మముగాదు. మీ మహిమను వేదములు గూడ వర్ణింపజాలవు. మీరు మాయందు దయయుంచి మా నగరమునకు దయచేసి మమ్ముల పావనమొనర్చుడు. మీకచ్చట నొక మఠమును నిర్మించెదము. అచ్చట నివసించి మీరు అనుష్ఠాన మొనర్చుచు మమ్ములనుద్ధరింపుడని కడు భక్తితో ప్రార్థించెను. స్వామివారు ఆ రాజు యొక్క అవ్యాజమైన భక్తికి సంతసించి తమలోతాము పరేచ్ఛతో కొంతకాలమీ గ్రామమున నుండవలసిన సందర్భము కనబడుచున్నది. ఈ శరీరముద్వారా కావలసిన కొన్ని కృత్యములు కలవు గాన ఇతని మనోరథమును నెరవేర్చెద అని మనమున నిశ్చయించుకొని ఆ రాజుతో నీ భక్తికి మెచ్చితి, నీ

Scanned by CamScanner

మనోరథమెట్లో అటులనే ఆచరించుమనిరి. రాజు గురుమూర్తి వాక్యములకు కడుసంతసించి వారిని చక్కని పల్లకిలో కూర్చుండబెట్టి బ్రాహ్మణులు వేదఘోషచేయుచుండ మృదంగాది నానా విధ వాద్య ఘోషములతో గాణగాపుర గ్రామమునకు తీసికొనివచ్చుచుండ గ్రామస్తులందరు నీరాజనములు చేతపూని స్వామివారి కెదురై ఆహ్వానించిరి. గ్రామమునకు పశ్చిమభాగమున నొక ఉన్నతమైన యశ్వత్థ వృక్షముగలదు. ఆ వృక్షమున ఎంతకాలము నుండియో ఒక బ్రహ్మరాక్షసి నివసించుటచేత దాని భయముచే ఆ చుట్టు ప్రక్కల గృహములన్నియు పాడుబడియుండెను. స్వామివారు ఆ వృక్షసమీపమునకు వచ్చుటతోడనే ఆ బ్రహ్మరాక్షసి చెట్టునుండి దిగి గురుమూర్తిని సమీపించి చేతులు జోడించి స్వామీ! గాఢాంధకారమున పడియున్నాను. మీదర్శన మాత్రముచే నా పూర్వ దోషము లన్నియు నశించెను. మీరు నన్నుద్ధరించుడని ప్రార్థించెను. స్వామివారు తమ హస్తమును దాని శిరమున నుంచగా నదిమనుష్యరూపము నొంది స్వామివారి పాదములకు నమస్కరించెను. స్వామివారు దానితో నీవు సంగమమునకు వెళ్లిస్నానమొనర్చుము. స్నానమాత్రముననే ముక్తి నొందగలవనిరి. అదియు నట్లొనర్చెను. స్నానమాత్రము చేతనే దానికి ఆ కళేబరము పోయి జ్ఞానము కలిగి ముక్తి నొందెను. అందరును ఆశ్చర్యమునొంది స్వామివారు మనుష్యమాత్రుడు కాదనియు, త్రిమూర్తి స్వరూపుడనియు నిశ్చయించుకొనిరి. రాజు ఆ అశ్వత్థసమీపముననే స్వామివారికి ఒక మఠము నిర్మించెను. నిత్యము భక్తితో నానా

Scanned by CamScanner

విధోపచారములతో స్వామివారిని పూజించుచుండెను. స్వామివారు మఠమునుండి నిత్యము అనుష్ఠానముకొరకు సంగమమును గూర్చి పోవుచుండ రాజుగూడను వారివెంట సైన్యముతో పోవుచుండెను. తిరిగి మధ్యాహ్న కాలమునకు వారిని మఠమునకు తీసికొని వచ్చుచుండెను. అప్పుడప్పుడు స్వామివారిని పల్లకిలో కూర్చుండబెట్టి వారితో కలసి వనవిహారమునకు పోవుచుండును. స్వామివారు భక్తాధీనులు గాన భక్తునికెట్లు సంతోషమో అట్లే వారును ఆచరించుచుండిరి. స్వామివారి మహిమ దేశదేశాంతరములు వ్యాపించెను ఎంతోమంది స్వామివారి దర్శనార్థము వచ్చుచుండిరి. బ్రాహ్మణ సంతర్పణములు భక్తులచే అవిచ్ఛిన్నముగా జరుగుచుండెను. గాణగాపురమునకు కొలదిదూరమున కుమసియను గ్రామము గలదు. అచ్చట త్రివిక్రమభారతియను నొక స్వాములవారు గలరు. ఆయన వేదశాస్త్రములయందు గొప్ప పాండిత్యముగలవారు. నిత్యము నృసింహస్వామిని మానసికముగా నర్చించువాడు అట్టి త్రివిక్రమభారతియను నొక స్వాములవారు గలరు. ఆయన వేదశాస్త్రములయందు గొప్ప పాండిత్యముగలవారు. నిత్యము నృసింహస్వామిని మానసికముగా నర్చించువాడు అట్టి త్రివిక్రమభారతి ఇతరుల వలన శ్రీనృసింహసరస్వతీస్వామి వారి యొక్క మహిమను వినుట తటస్థించెను. అతనికి వీరియందు అసూయాభావము కలిగి స్వామి వారిని దాంభికుడనియు, యత్యాశ్రమమునకు విరుద్ధముగ ప్రవర్తించుచున్నాడనియు పరిపరివిధముల ఇతరులతో దూషణ వాక్యములు పలుకసాగెను.

Scanned by CamScanner

సర్వసాక్షియగు గురునాథుడు త్రివిక్రమ భారతీస్వామి చేసిన స్వనిందను వినుట తటస్థించెను. పై అధ్యాయమున ఆ రాబోవు కథను వినగలరు.

ఇది గురుచరితమున ఇరువది మూడవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ రాజ ప్రార్థితయే త్యాస్థాత్ మఠేయో గణగాపురే।
బ్రహ్మరాక్షస ముద్ధర్తా శ్రీ దత్తశ్శరణం మమ॥

ఈ అధ్యాయము పారాయణ చేసిన వాస్తుదోషములు పోవును. గ్రహబాధలు తగ్గును.

శ్లో॥ అహో బకీయం స్తన కాలకూటమ్
జిఘాం సయా పాయ యదప్యసాధ్వీ,
లేభేగతిం ధాత్ర్యుచితాం తతో న్యం
కం వా దయాళుం శరణం భజేమ

శ్రీమద్భాగవతము 3-2-23

"భా॥ పాపినియగు పూతన తన స్తనములకు విషమలదుకొని శ్రీకృష్ణుని చంపునుద్దేశ్యముతో పాలు గురిపెను. ఆమెకు గూడా భగవానుడు పాలు గుడిపించునట్టి తల్లికిచ్చు పరమగతి(ముక్తి) నిచ్చెను. మనమాయనలాంటి దయార్ద్రహృదయుని వదలి ఇంకెవరి శరణు వేడుదుము?" అని భగవంతుని శరణు పొందినవాని యొక్క మహత్తును ఉద్ధవుడు విదురునితో చెప్పెను.

Scanned by CamScanner

శ్రీ గురుచరితము

ఇరువది నాల్గవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీగురుదేవదత్త. శ్రీగణేశాయ నమః ఓం జయ జయ శ్రీగురుదేవదత్త

సిద్ధముని నామధారకునితో పై కథా వృత్తాంతము నిట్లు చెప్పుచుండిరి.


శ్రీ నరసింహసరస్వతీస్వామివారు, వారి దర్శనము నిమిత్తము మామూలు ప్రకారము ఆ గ్రామాధిపతి ఒక దినమున రాగా అతనితో కుమసి గ్రామమున నొక యతి నన్ను నిందించు చున్నటుల తెలియవచ్చినది. రేపటి దినమున మనమచ్చటకు పోవుదమని చెప్పిరి. స్వామివారి వాక్యమును విని ఆ రాజు సంతోషముతో మరునాడుదయమున హస్త్యశ్వరథ పదాతి సమేతముగా స్వామివారిని సమీపించి వారి నొక ఆందోళిక యందు కూర్చుండబెట్టి గీతవాద్యపురస్కృతముగ మహోత్సవముతో కుమసీగ్రామమును గూర్చి తీసికొనివెళ్లెను. అచ్చటనున్న త్రివిక్రమ భారతీస్వామివారు నిత్యమువలె స్నానమొనర్చి తన ఇష్టదైవమైన నృసింహస్వామి యొక్క మానసికారాధనకు కూర్చుండిరి. కాని ఆ

Scanned by CamScanner

నాడు వారి చిత్తము ఏకాగ్రము కాకుండెను. అప్పుడు వారు భగవంతునిగూర్చి నృహరే! నన్ను ఈనాడు ఉపేక్షించితిరేల నాతపమంతయు వ్యర్థమాయెగదా, ఏమి చేతును అని చింతించుచుండ అతని మనమున ఒక యతీశ్వరుడు నదీతీరము నుండి వచ్చుచుండుట గోచరమయ్యెను.

అప్పుడు వెంటనే దిగ్గునలేచి గ్రామబాహ్యమునకు పోయిచూడ వచ్చుచున్న స్వామివారేమి, రాజు అతని పరివారమేమి, గుఱ్ఱములు ఏనుగులేమి, సర్వము తనకు మానసికార్చన కాలమున గోచరించిన యతిరూపమున గానవచ్చెను. అప్పుడతను విభ్రాంతి నొంది సాష్టాంగ నమస్కారమొనరించి స్వామి! త్రిమూర్తి స్వరూపా! నీమహిమ తెలియజాలక నేను మిమ్ముల నిందించితి. ఇట్లనంతరూపములతో మీరు కనపడి, ఇంతమందిలో జ్యేష్ఠులెవరో కనిష్ఠులెవరో ఎవరిని నిజముగ శరణునొందవలెనో తోచకున్నది. ఈ చర్మచక్షుస్సుచే మిమ్ముల పరీక్షించ సమర్థుడగాను. మీరు సర్వవ్యాపకులు ఓ నృసింహసరస్వతీ! త్రిమూర్తి స్వరూపా! మీ నిజరూపము నాకు ప్రదర్శించి ధన్యుని చేయుడు. నేను ఇంతకాలము నుండి చేసిన తపస్సు నేటికి ఫలించినది కాననే మీ దర్శనమయ్యెను. మీరు విశ్వతారకులు. అని కడుదీనుడై ప్రార్థించ గురుమూర్తి ప్రసన్నుడై తన నిజరూపమున నతనికి దర్శనమిచ్చిరి. అప్పుడు త్రివిక్రమభారతి చతురంగసైన్యమును, ఆందోళికయందు గురుమూర్తిని చూచెను. అప్పుడు స్వామివారు అతనితో నీవు నన్ను

Scanned by CamScanner



దాంభికుడని నిత్యము నిందించుచుంటివని విని ఆ విషయమే నీతో ప్రసంగించ వచ్చితిని. నీవును నరహరి భక్తుడవు. లోకమున సత్పురుషుడవను ఖ్యాతినొందియున్నావు. నీ చిత్తమున శ్రీహరి కలడు. అతనే నీకు నిజమును జ్ఞప్తికి తేగలడు అని చెప్పిరి. గురుమూర్తి వాక్యమును విని త్రివిక్రమయతి నేను అజ్ఞానినై మూఢత్వముతో ఒనర్చిన అపరాధముల క్షమింపుడు. మీరు

Scanned by CamScanner

త్రిమూర్తి స్వరూపులు మీ మాయలో నిమగ్నుడనై యుంటిని. అట్టి నేను గుడ్లగూబ సూర్యుని ప్రకాశమును చూడలేనటుల మీ మహిమ గుర్తింపజాలనైతిని. గురుదేవా! నాయపరాధము క్షమించి నన్ను మీ సేవకునిగా స్వీకరింపుడు. అగాధమైన అవిద్యయను మహాసముద్రమున ప్రాక్తన కర్మలనెడు తరంగములచే అటూ ఇటూ కొట్టబడుచున్న నన్ను జ్ఞానమను నావయందు కూర్చుండబెట్టి మీ కృపయను అనుకూలవాతముచే నన్ను ఈ సంసారమను మహాసముద్రము యొక్క ఒడ్డుకు చేర్చుడు. ఎవడు మీ దయకు పాత్రుడో వాడి పురాతన దోషములు, దుఃఖములు నశించును. వాడు ఈ కలిని జయించి పరమార్థము నొందగలడు.

పూర్వము కృష్ణుడు అర్జునునకు విరాడ్రూపమును ప్రదర్శించేనని వింటిని. నేడు మీరు ప్రత్యక్షముగా నాకు విశ్వరూపమును ప్రదర్శించితిరి. భక్తవత్సలా! మీ మహిమ యపారము. మీ ప్రదర్శనముచే నేను కృతార్థుడ నైతిని. గంగ సగరచక్రవర్తి కుమారుల నుద్ధరించినటుల తమరు దీనుడనైన నన్ను ఉద్ధరించుటకొరకు ఇటు విచ్చేసితిరి. అని పరి పరి విధముల స్తుతించ గురుమూర్తియు అతని భక్తికి సంతసించి నీకు ఈ జన్మతో సద్గతి సిద్ధించెను. స్వస్థముగా నుండుమని అతనిని ఓదార్చి క్షణకాలమున సైన్య సమేతముగ గంధర్వపురము చేరిరి.

నామధారకా! గురుమూర్తి యొక్క మహిమ వర్ణించ నెవ్వరితరము! అట్టి మహాత్ముని ఎవ్వరు సామాన్య మనుష్య

Scanned by CamScanner

మాత్రునిగా తలతురో అట్టి పాపులు ఏడు జన్మల పర్యంతము యమయాతనల ననుభవింతురు. గురువు బ్రహ్మఅనియు, విష్ణువు అనియు, శివుడనియు, వేదశాస్త్రములు ఘోషించి చెప్పుచున్నవి. కాన ఓ నామధారకా! అట్టి గురుపాదముల యందు విశ్వాసముంచిన వారు ఇహపరసౌఖ్యముల నొందగలరు. ఈ గురుచరిత్రమను చలివేంద్రమును భగవంతుడు మనకు ప్రసాదించెను. కాన పూర్వసుకృతము గలవారు అనాయాసముగా సులభముగా లభించుచున్న కథామృతమును పానమొనర్చి ధన్యులగుదురు గాక.

ఇది గురుచరితమున ఇరువదినాల్గవ అధ్యాయము సమాప్తము.

ఇది గురుచరితమున జ్ఞానకాండము సమాప్తము.

శ్లో॥ విశ్వరూపం నిందకాయ శిబికాస్థః స్వలంకృతః
గర్వహా దర్శయత్ యః స శ్రీదత్తశ్శరణంమమ॥

భా॥ త్రివిక్రమ భారతికి విశ్వరూపమును స్వామివారు చూపి అతని గర్వము నణచుట.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

Scanned by CamScanner

శ్రీ గు రు చ రి త ము

ఇరువది అయిదవ అధ్యాయము

కర్మకాండ ప్రారంభము

ఓం శ్రీగణేశాయనమః శ్రీగురుదత్తాత్రేయాయ నమః

నామధారకుడు సిద్ధమునితో స్వామీ! గురుమూర్తి త్రివిక్రమ భారతికి విశ్వరూపమును ప్రదర్శించి తిరిగి గణగాపురము చేరిరని చెప్పితిరి. అటుపైన జరిగినగురుచరితమును నాకు వినిపించి ధన్యుని చేయుడని ప్రార్థించెను. సిద్ధముని ఇటుల చెప్పుచుండెను.

గురుచరితమును విస్తరించి చెప్పవలయుననిన గ్రంథము విస్తారమగును నీవు భక్తితో ప్రశ్నించుచుంటివి గాన అందలి సారమును సంక్షేపముగ చెప్పుచున్నాను.

వైడూర్యమను నగరమున ఒక యవనరాజు గలడు. అతడు బ్రహ్మద్వేషి, క్రూరుడు, హింసారతుడు, అతడు బ్రాహ్మణులను పిలిపించి మీకు వలసినంత ధనమిచ్చెద మీ వేదములను మాకు వినిపించుడు. వేదములను అర్థముతోసహా చెప్పువారిని విశేషముగా సత్కరించెదనని వారలతో ననెను. జ్ఞానులై వివేకముగల విద్వాంసులు అతని మాటలు విని మాకేమియు వేదములు రావు

Scanned by CamScanner

అని తప్పించుకొనిరి. మూఢులై కొంతమంది ద్రవ్యకాంక్ష కలవారై అతని వద్ద వేదమును అర్థముతో గూడ ఉపన్యసించుచుండిరి. వారు యజ్ఞప్రకరణమును వ్యాఖ్యానింప ఆ తురుకవాడు విని మీరు పశుహింస చేయుదురని మమ్ముల నాక్షేపింతురే! మీరెట్లు యజ్ఞములను పేరుతో పశువుల హింసించుచున్నారు? అని పరాభవించుచు ద్రవ్యమును మాత్రము వారి వారి యోగ్యత ననుసరించి ఇచ్చుచుండెను. వేదార్థములు చెప్పువారికి బిరుదములుగూడ ఇచ్చుచుండెను. ఎవరైతే దురాచారులై సంప్రదాయ విరుద్ధముగా మ్లేచ్ఛుల యెదుట వేదముల పఠింతురో అట్టి మూర్ఖులు కలిపురుషునకు ప్రియులు. వారికి ముందు యమరాజ్యమే నివాసస్థానము. ఇట్లుండ ఒక సమయమున ఇద్దరు బ్రాహ్మణులు ఆ రాజును సమీపించి, మేము వేదశాస్త్రముల సమగ్రముగా పఠించితిమి మాతో వాదించగలవారెవ్వరు లేరు. మీ రాజ్యములో మాతో వాదించగలవారెవ్వరయిన నుండిన పిలిపించుడు. అని తమ ఖ్యాతిని చెప్పుకొనిరి. ఆ తురకరాజు వారి వాక్యములు విని అభిమానియై తమ రాజ్యమందలి పండితులనందర నాహ్వానించి ఈ నూతన పండితుల నెవ్వరు గెలుతురో వారలకు గొప్ప బహుమానముల నిచ్చెదనని అనెను అచ్చటి బ్రాహ్మణులందరు ఆ రాజుతో వీరల గెలువగల సామర్థ్యము మాకులేదు. మాకంత పాండిత్యములేదు. మీరు వారలనే గౌరవించుడని చెప్పి తప్పించుకొనిరి. అప్పుడు రాజు నేనెట్లు యవనులకు రాజునో మీ ఇద్దరు బ్రాహ్మణులకు రాజులు

Scanned by CamScanner

అని చెప్పుచు వస్త్రభూషణములతో వారలనలంకరించి ఏనుగులమీద వాద్యఘోష పురస్సరముగా నూరేగించి వారల తన యాస్థాన విద్వాంసులుగా నుంచుకొనెను. వారు పాపభయము విడిచి నిత్యము మ్లేచ్ఛుని యెదుట వేదముల పఠించుచు బ్రాహ్మణుల నిందించుచు మదోన్మత్తులై యుండిరి. ఒక దినమున వారు రాజును సమీపించి మహారాజా మేము చదువుకొనిన విద్య అంతయు వ్యర్థమగుచున్నది. మీ ఆజ్ఞ అయినచో మేము దేశ దేశాంతరములకు వెళ్లి అచటనున్న విద్వాంసుల వాదమున గెలిచెదము. వాదించలేని వారిచే జయపత్రములు కొని తెచ్చెదము అని చెప్పిరి. రాజును చాల సంతసించి బ్రాహ్మణ పరాభవము చేయదగినదే. అట్లే యొనర్చుడని తగిన పరివారమును గూడ వారి వెంటపంపెను. ఆతామసులగు బ్రాహ్మణులిద్దరు దేశదేశాంతరములు పర్యటించి అచటనున్న విద్వాంసుల ఓడించుచు జయపత్రములు తీసికొనుచు క్రమముగా దక్షిణ దిక్కున నున్న త్రివిక్రమభారతి నివాసస్థానమైన కుమసీ గ్రామము చేరిరి. లోకులవలన నతను వేదవేత్తయనియు అనేక శాస్త్రముల యందు నిపుణుడనియు విని వారిని సమీపించి మీరు గొప్ప విద్వాంసులని విని వచ్చితిమి మీకు శక్తియున్నమాతో వాదించుడు, లేనిచో జయపత్రమిండని అడిగిరి. అపుడు త్రివిక్రమభారతీ స్వామివారు వారలతో నాకు మూడువేదములు రావు. ఒక్క వేదమును రాదు. వేదశాస్త్రముల తెలిసినవాడనైన యెడల మీ వలె రాజపూజ్యతనొంది యుందును గాని ఇట్లరణ్యమున భిక్షకుడనై

ఎందులకుందును. కనుక సన్యాసి వేషముతో భిక్షమెత్తి జీవించునేను మీతో సముడ కాజాలను. సర ఘును త్యజించి నిరభిమానియైన నాకు జయాపజయములతో ప. మేమి? ఉత్కృష్ట విద్వాంసులైన మీకు భిక్షకుడనగు నన్ను జయించుట వలన వచ్చు కీర్తియేమి? అని వినయముతో సమాధానము చెప్ప వారు మరింత అభిమానగ్రస్తులై మమ్ము గెలువగల వారెవ్వరును ఈ భూలోకమున లేరు. అన్ని రాష్ట్రముల పర్యటించితిమి. ఈ మా జయపత్రముల చూడుడు. మీకు విద్యాభిమానముండినచో వాదించుడు. లేనిచో నందరివలె జయపత్రమిండు వెళ్లెదమనిరి. స్వామివారు వారలకు తగు సమాధానము చెప్పజాలరైరి. వారు మీరు జయపత్రమీయనిచో మేము పోము. అట్లు పోయితిమేని మా రాజు వలన మాకు మాటరాగలదు. అని పట్టుపట్టిరి అప్పుడు స్వామివారు ఈ బ్రాహ్మణులు మదించియున్నారు. ఇట్లెంత మంది బ్రాహ్మణుల పరాభవించిరో! వీరల నేను గంధర్వనగరమున నున్న గురుమూర్తి సమక్షమునకు తీసికొనిపోయెద. అచ్చట వీరికి తగినశాస్తి జరుగగలదని మనమున నిశ్చయించి వారలతో నాకన్న గొప్పవారు మాగురువరేణ్యులు. గంధర్వ నగరమున గలరు. అచ్చటకు పోయెదము రండు. అచ్చట మీకు జయపత్రము లభించుటయో లేదా మీకోరిక నెరవేరుటయో కాగలదు అని చెప్పిరి. అప్పుడా బ్రాహ్మణులు అందులకంగీకరించిరి.

వారుత్తమయానము నధిష్ఠించి ప్రయాణమయిరి. స్వామి

Scanned by CamScanner

వారు వారికి త్రోవచూపుచు పాదచారియై నడచుచుండిరి. మహాత్ముడగు యతి నడచుచుండ వారెప్పుడు యానములందు గర్వముతో కూర్చుండిరో అప్పుడే వారి ఆయుష్యము అల్పమైపోయెను. వారు క్రమముగా గంధర్వనగరము సమీపించిరి.

త్రివిక్రమభారతి గురుమూర్తిని సమీపించి ఓ మహేశా! కృపాళో! భక్తవత్సలా! జగద్గురో! సంసారార్ణవతారకా! మిమ్ముల గుర్తించనివారు నిజముగా నధోగతి పాలగుదురు. అని చెప్పుచు రోమాంచము గలుగు గద్గద ధ్వనితో స్తుతించుచు నేత్రములవెంట ఆనంద బాష్పములు రాల్చుచు గురునాథుని పాదములకు నమస్కరించెను. అప్పుడు గురునాథుడు త్రివిక్రమభారతిని లేవదీసి ఆ లింగనమొనర్చి ఏమి కార్యము! ఎందులకు గానిటుల సంభ్రమముగా నిటకు వచ్చితివని ప్రశ్నించిరి. అప్పుడు త్రివిక్రమభారతి గురుమూర్తితో స్వామీ ఈ ఇద్దరు బ్రాహ్మణులు మదోన్మత్తులు. మాకు నాల్గువేదములు వచ్చును. మాతో వాదించవలసినది. లేనిచో జయపత్రమిమ్మని నన్ను ఒత్తిడి చేసిరి. నేను ఎంత చెప్పినను వారు నా వాక్యముల లెక్కచేయకున్నారు. కాన వారలను తమ సమక్షమునకు తీసికొని వచ్చితినని చెప్పెను. అప్పుడు గురుమూర్తి నవ్వుచు బ్రాహ్మణులను దగ్గరకు పిలిచి ఓ బ్రాహ్మణులారా! మీ రెందులకు వచ్చితిరి. వాదముల వలన నేమి ఫలము. ఇతరుల పరాభవించుటయే విద్యకు ప్రయోజనమా యతులమగు మాకు జయాపజయములు సమములు. యతిని జయించినందువలన

Scanned by CamScanner

మీకు వచ్చు పురుషార్థమేమి అనిరి. అప్పుడా మదించిన బ్రాహ్మణులు ఓ సన్యాసీ! మేము భూమండలమంతయు పర్యటించితిమి. మాతో వాదించు పండితుడే ఎందును కానరాడయ్యెను. మాతో వాదము చేయజాలక అందరును జయపత్రముల నొసగిరి. అట్లే మేము ఈ త్రివిక్రమభారతిని గూడ జయపత్రిక నిమ్మనగా కోపముతో మీ వద్దకు తీసికొనివచ్చిరి. మీకు పండితులమను అభిమానమే ఉన్నచో మాతో వేదశాస్త్రముల యందు వాదనమునకు ఉపక్రమించుడు. యతుల వేషము ధరించితిరే కాని మీ కేమివచ్చును అని ధిక్కరించి పలికిరి. వారి మాటలు విని గురుమూర్తి వారితో.

వ్యర్థముగా గర్వించకుడు. దేవదానవులెందరో గర్వముతో నశించిరి. బలిచక్రవర్తి గర్వముతో నధోగతి పాలయ్యెను. బాణాసురుడు లంకానాథుడగు రావణాసురుడు గర్వించి మృతినొందిరి. మేము వేదవేత్తలమని గర్వించుచున్నారు. వేదములనంతములు. బ్రహ్మాదులే వేదముల కంతము కనుగొనరైరి. మీకు హితము చెప్పెద గర్వమును త్యజించుడు. ఒక్క వేదమే సాంగముగా తెలియని మీరు చతుర్వేదవేత్తలగుట ఎట్లు? అని స్వామివారు ఎంత బోధించినను వారు గర్వముతో స్వామివారి వాక్యమును పెడచెవిని పెట్టి తమ పట్టు విడువరైరి.

ముందు కథను పై అధ్యాయమున వినగలరు.

ఇది గురుచరితము ఇరువది అయిదవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీ పాదవల్లభా దిగంబరా

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

ఇరువది ఆరవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీగురుదేవదత్తా ఓం శ్రీగణేశాయ నమః

ఓం శ్రీపరబ్రహ్మణే నమః ఓం శ్రీసద్గురుభ్యోనమః

గురుమూర్తి ఆ గర్వితులగు బ్రాహ్మణులతో ఇట్లు చెప్పుచున్నారు. మీరు వ్యర్థముగ భ్రమలో పడకుడు, వేదములు అనంతములు. అట్టి వేదములను నారాయణుడు వ్యాసుడయి అవతరించి విఖ్యాతిలోనికి తెచ్చెను. అందుకనియే వారికి వ్యాసుడను సార్థక నామమేర్పడెను. వ్యాసునకు నలుగురు శిష్యులు కలరు. 1 పైలుడు 2. వైశంపాయనుడు 3. జైమిని, 4. సుమంతుడు. పై నలుగురు శిష్యులకు నాలుగు వేదముల నుపదేశించెను. ఒక్కొక్క వేదము కల్పాంతము పఠించినను అంతమునొందదు. ఇట్టి స్థితిలో మీరు నాల్గు వేదములు పఠించితిమని ప్రగల్భములాడుచున్నారు. పూర్వము భరద్వాజుడను మహర్షి వేదములను సాంతముగ పఠించవలయునని దీక్షవూని ఘోరమయిన తప మొనరించెను. బ్రహ్మ ప్రసన్నుడయి వరము కోరుకొనుమన నాకు సమస్త వేదముల సాంగముగా పఠించు

Scanned by CamScanner

కోరిక గలదు. అనుగ్రహించుడని కోరెను. బ్రహ్మ భరద్వాజునితో అన్ని వేదములు పూర్ణముగ నాకే తెలియవు, నీకు వేదముల చూపెద, శక్యమయినచో పఠించుము. అని చెప్పి జ్యోతిర్మయమయి ప్రకాశించెడి వేద పర్వతముల భరద్వాజునకు చూపెను. అప్పుడు భరద్వాజుడు భయపడి స్వామీ అనంతములయిన ఈ వేదరాసుల నేనేమి పఠించ సమర్థుడను? తమరు అనుగ్రహించి ఏ కొంచెమో నాశక్తిని గ్రహించి ఇచ్చినచో పఠించెదనన అప్పుడు బ్రహ్మ మూడు వేదములనుండి మూడు పిడికెళ్లు మాత్రమే విడదీసి భరద్వాజునకిచ్చి పఠింపుమనెను. భరద్వాజుడు అప్పటినుండియు చిరంజీవి అయి దీక్షతో పఠించుచుండినను ఇప్పటికి గూడ అతను బ్రహ్మ ఇచ్చిన ఆ స్వల్పభాగముగూడ పూర్తిగ పఠించలేకపోయెను. వ్యాసుడు ఈ విషయమును కనిపెట్టి తన శిష్యులకు ఆ వేదమును క్లుప్తపరచి ఈ క్రింది విధముగ బోధించెను.

పైలుడను శిష్యుని పిలిచి అతనికి ఋగ్వేదము నుపదేశించెను. ఒక్కొక్క వేదమునకు ఒక ఉపవేదము గూడ నుండును. ఋగ్వేదమునకు ఆయుర్వేదము ఉపవేదము. ఋగ్వేద దేవత బ్రహ్మ. ఆత్రేయ గోత్రము. రక్తవర్ణము చక్కని కంఠము. వంకరలు తిరిగిన వెంట్రుకలు. రెండు మూరల ప్రమాణము గలవాడుగ నుండును. ఋగ్వేదములో అశ్వలాయన, సాంఖ్యాయన, శాకల బాష్కల, మాండూకేయ అని అయిదు శాఖలు కలవు. ఇట్టి వేదమును పైలుడు వ్యాసుని వలన గ్రహించెను. కాలక్రమమున

Scanned by CamScanner

కలి రాగా ఋగ్వేద శాఖలందు చాల భాగములోపించి ఏ కొద్ది భాగము మాత్రమే ప్రస్తుతము ప్రచారములోనున్నది. ఇట్టి స్థితిలో మేము వేదముల సాంతముగ పఠించితిమని చెప్పుటకు మీకు సాహసమెట్లు కలిగెను.

వ్యాసుడు రెండవ శిష్యుడగు వైశంపాయనుని పిలిచి అతనికి యజుర్వేదము నుపదేశించెను. యజుర్వేదమునకు ధనుర్వేదము ఉపవేదము. రుద్రుడు దేవుడు. భారద్వాజ గోత్రము. పద్మపత్రములవలె విశాలమయిన నేత్రములు తామ్రవర్ణము. అయిదు మూరల పొడుగు. ఇట్టి యజుర్వేదమునకు ఎనుబదియారు అవాంతర శాఖలు గలవు. చకరములు అహ్వారకములు కఠములు. వాజసనేయములు. మాధ్యం దినములు మొదలగునవి కలవు. యజుర్వేదము యజ్ఞముల చేయు విధానమును విశేషించి వర్ణించును. ఇట్టి వేదమునకు ఆపస్తంబ భోధాయన, సత్యాషాడ మొదలగు అవాంతర శాఖలు గలవు. మందబుద్ధి గలవారు పఠించుట కనుకూలమగునట్లు విస్తీర్ణమగు వేదమును వ్యాసుడు విభజించి శిష్యులకు బోధించెను. యజుర్వేదమునందు మంత్రమని, బ్రాహ్మణమని, సంహితయని, అరణ్యకమని విభాగములు గలవు. ఇట్టి విస్తీర్ణమగు యజుర్వేదమును వైశంపాయనున కుపదేశించి, మూడవ శిష్యుడయిన జైమినిని పిలిచి అతనికి సామవేదము నుపదేశించెను.

సామవేదమునకు గాంధర్వవేదము ఉపవేదము. విష్ణు


Scanned by CamScanner

మూర్తిదేవుడు, కాశ్యపగోత్రము. శుభ్రమయిన వస్త్రమును ధరించి శాంతి కలవాడై దండమును చేతబూని తెల్లని రూపముతో ఆరు మూరల పొడుగున సామవేద దేవత ప్రకాశించుచుండును. సామవేదమునకు వెయ్యిశాఖలు గలవు. నారాయణుడు తప్ప సామవేదమును పూర్తిగ పఠించితిమని చెప్పగలవారెవ్వరును లేరు. అట్టి సామవేదమున అశురాయణీయ, వార్తాంతవీయ, అని ఇట్లు ఎన్నియో భేదములు కలవు. ఇట్టి సామవేదమును పూర్తిగ పఠించనెవ్వరు సమర్థులు? పై విధమున వ్యాసుడు జైమినికి సామవేదము నుపదేశించి ఇక నాల్గవ వాడయిన సుమంతుని పిలిచి అధర్వణవేదము నుపదేశించెను.

అధర్వణవేదమునకు అస్త్రవేదము ఉపవేదము. ఇంద్రుడు దేవుడు. తీక్షణమయిన రూపము. నల్లని వర్ణము. ఏడు మూరల పొడుగు. ఇట్టి రూపముతో అధర్వణవేదదేవత శోభిల్లుచుండును. అధర్వణవేదమునకు పైప్పల, దాంత మొదలగు తొమ్మిది ప్రధానమయిన బేధములు కలవు. విధానకల్పము, నక్షత్రకల్పము, శాంతికల్పము మొదలగు అయిదు కల్పములుగా అది విభజింపబడి యున్నది. ఇట్టి అధర్వణవేదమును సుమంతుడు వ్యాసునివలన గ్రహించెను.

వేదములింత విస్తీర్ణములు. పూర్వము ఈ భరత ఖండమున బ్రాహ్మణోత్తములు వర్ణాశ్రమాచార నిరతులయి వేదముల పఠించుచుండిరి. ఆ కాలమున వేదములు మంచి ప్రచారములో

Scanned by CamScanner



నుండెడివి. కలియుగమురాగా బ్రాహ్మణులు వారి వారి ధర్మముల వదలుటచే వేదములు క్రమముగ లుప్తము లయినవి. బ్రాహ్మణులు కర్మభ్రష్టులయి మ్లేచ్ఛుల ముందర వేదముల నిశ్శంకముగ పఠించుటచే ఆ మంత్రముల సత్తయు లోపించినది. పూర్వము బ్రాహ్మణులందు వేదములు ప్రతిష్ఠింపబడియుండెను. కాననే వారు భూసురులని పేరునొందిరి. పూర్వపు చక్రవర్తులు

Scanned by CamScanner

బ్రాహ్మణులను పూజించుచుండిరి. చక్రవర్తులు తమ సర్వస్వమును బ్రాహ్మణులకునీయ సమకట్టి నను ఆకాలపు బ్రాహ్మణులు నిస్పృహులగుటచే రాజద్రవ్యమును గ్రహించక భిక్షాటనము చేతనే ఉదరపోషణ మొనర్చుకొనుచుండెడి వారు. అట్టి బ్రాహ్మణుల చూచి ఇంద్రాదిదేవతలుగూడ భయపడుచుండిరి. త్రిమూర్తులు వారికి అధీనులయి యుండిరి. వారు తలచిన తృణమును పర్వతము చేయగలరు. పర్వతమునుగూడ తృణముగ చేయ సమర్థులు. వారి యొక్క వాక్యము కామధేనువువలె అభీష్టముల నొసగ సమర్థమయి యుండెను. బ్రాహ్మణులు వేదభూషితులగుట వలన విష్ణువంతవాడు బ్రాహ్మణో మమదైవతమ్ అని చెప్పెను. అట్టి ప్రఖ్యాతిగాంచిన బ్రాహ్మణకులము నేడు వేదమార్గముల త్యజించి కుమార్గముల నాశ్రయించుచున్నది. బ్రాహ్మణులు హీనజాతి సేవచేయ సమకట్టుచున్నారు. వేదములను జీవనార్థము విక్రయించుచున్నారు. హీనులయెదుట పవిత్రములగు వేదముల పఠించుచున్నారు. అట్టివారి ముఖమును చూచినను పాపమే వచ్చును. వారు బ్రహ్మరాక్షసులయ్యెదరు. మీరు బుద్ధి హీనులయి వేదములనన్నిటిని పఠించితిమని గర్వించి బ్రాహ్మణుల క్షోభ పెట్టుచున్నారు. మీకిట్టి దుర్బుద్ధి గఱపినదెవ్వరో తెలియదు. మీరు ఆత్మస్తుతి చేసుకొనుచున్నారు. మా శిష్యుడగు త్రివిక్రమయతిని జయపత్రమిమ్మని బాధించితిరి. మీరు దురాగ్రహము విడిచి ఇచ్చట నుండి పొండు. లేనిచో మీ ప్రాణములకే ముప్పు వాటిల్ల కలదు. అని ఇట్లు హితబోధ చేసినను ఆ తామసబ్రాహ్మణులు స్వామివారి హితబోధను పెడచెవినిపెట్టి వారితో మీ వలన

Scanned by CamScanner

జయపత్రమును తీసికొనక మేము పోయినచో మారాజు ఎదుట మాకు గౌరవముండునా? జయపత్రమిచ్చిననే పోయెదమని మదోన్మత్తులయి పలికిరి. పైకథా వృత్తాంతమును తరువాతి అధ్యాయములో శ్రోతలు వినగలరు.

ఇది గురుచరితమందలి ఇరువది ఆరవ యధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ త్రివిక్రమేణ చానీతౌ గర్వితౌ బ్రాహ్మణ ద్విషా।
బోధయామాస తౌ యః సః శ్రీదత్త శ్శరణంమమ॥

తా॥ గర్వితులైన ఇద్దరు బ్రాహ్మణ పండితులకు స్వామి వారు వేదముల స్వరూపము చెప్పుట.

శ్లో॥ నైవాత్ర కావ్యగుణ ఏవతు చింతనీయో
గ్రాహ్యః పరంగుణవతా ఖలు సారఏవ
సిందూరచిత్రరహితా భువి రూపశూన్యా
పారం న కిం నయతి నౌరిహ గంతు కామాన్॥

-"అవధూతగీత"

తా॥ గుణవంతుడైన పురుషుడు గురూపదేశము తీసుకునటానికి గురువుకు కావ్యోత్పత్తి జ్ఞానము లేదని విచారించకూడదు. కేవలముగ గురువుచెప్పిన తత్వమందే లక్ష్యము వుంచవలయును. చూడుడీ! ప్రపంచ వ్యవహారంలో నదిదాటుటానికి నౌకా అనగా ఓడ చిత్ర విచిత్రరూప లావణ్యము లేనిది నది దాటేవాండ్లను దాటించదాయేమి.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

ఇరువది ఏడవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీదత్తాత్రేయాయ నమః ఓం శ్రీగణాధిపతయే నమః

ఓం శ్రీ గురుభ్యోనమః

సిద్ధముని నామధారకునితో నిట్లు చెప్పుచుండిరి.

ఆ బ్రాహ్మణులు మూర్ఖులయి మాతో వాదించుడు, లేదా జయ పత్రమునిండు అని ఎప్పుడు పట్టుదలతో పలికిరో స్వామివారు మీ మనోరథమే నెరవేరుగాక యనిరి.


నామధారకా ఎలుక తన మరణము కొరకు సర్పము నుంచిన బుట్టను కొరికి అందు ప్రవేశించినటుల, మిడుత ఆహారమని భావించి దీపజ్వాలమీద పడిన రీతిని ఈ తామస బ్రాహ్మణులు గురుమూర్తి ప్రభావము గ్రహింపజాలక మదోన్మత్తులయి తమ మరణమును తాము కొనితెచ్చుకొనుట కుద్యుక్తులైరి. అదే సమయమునకు ఆ వీధి నుండి ఒక చండాలుడు పోవుచుండెను. గురుమూర్తి తన శిష్యుని పంపి అతనిని సమక్షమునకు రప్పించెను. గురుమూర్తి అతనితో నీవెవ్వడవు. ఏజాతి వాడవు? అని ప్రశ్నించిరి. వాడు దూరముగ

Scanned by CamScanner

నిలువబడి గ్రామబాహ్యమున నున్న మాలపల్లె నా నివాసము. నాపేరు మాతంగుడు. కడజాతి వాడను. అని సమాధానము చెప్పి దూరమున నుండి దండ ప్రణామమాచరించెను.

గురుమూర్తి కృపాదృష్టితో నతని నొకసారి చూచి శిష్యునిచేతికి దండమునిచ్చి వాడున్న స్థలమునుండి వరుసగా ఏడు గీతలు గీయుమని చెప్పెను, శిష్యుడట్లొనర్చ స్వామివారు ఆ చండాలుని మొదటి గీతమీదకు రమ్మనిరి. వాడట్లొనర్చ స్వామివారు వానిని నీవెవ్వడవని యడిగిరి. నేను మైందుడనని చెప్పెను. రెండవ గీతమీదకు రప్పించ కిరాతుడననెను. మూడవ గీతమీదకు రాగా నదీ తీరముననుండు గంగాపుత్రుడను పేరుగల కాపునునేను. నాలుగవ గీతమీదకు రప్పింప తాను శూద్రుడననెను, అయిదవ గీతమీదకు రాగా అతనికి జ్ఞానోదయమయి నేను సోమదత్తుడనను వైశ్యుడనని చెప్పెను. ఆరవ గీతమీదకు రప్పించి అడుగవాడు తాను గోదావరి యను పేరుగల క్షత్రియుడనని చెప్పెను. ఏడవ గీతమీదకు రప్పించి నీవెవ్వడవని యడిగిరి. వాడు తాను బ్రాహ్మణుడననియు వేదశాస్త్రములు పఠించిన పండితుడననియు చెప్పెను.

అప్పుడు గురుమూర్తి కొంచెము భస్మముచేత తీసుకొని అభిమంత్రించి అతనిమీద చల్లి అతనితో వేదశాస్త్రములు పఠించితినని చెప్పుచున్నావు. వాదమునిమిత్తము వచ్చిన ఈ



బ్రాహ్మణులతో వాదించి వారిని పరాభవించుమని చెప్పిరి. గురుమూర్తి కృపాదృష్టిచే కాకి హంస అయిన విధమున కడజాతివాడును మహాపండితుడయ్యెను. వేదముల నిరర్గళముగా పఠింపసాగెను. ఇట్టి అద్భుతము ఆ బ్రాహ్మణులు చూచిరి. వారికి భయము కలిగెను. నోరాడక పోయెను. హృదయము కంపించెను. వెంటనే వారు గురుమూర్తి పాదముల మీద పడి స్వామీ! మేము

Scanned by CamScanner

గురుద్రోహులమము మహాపాప మొనర్చితిమి. మీరు సాక్షాత్తు ఈశ్వరావతారులు. తామసులమగు మాకు మీమహిమ గ్రహించు సామర్థ్య మెక్కడిది. మీరు త్రిమూర్తి స్వరూపులు. సృష్టిస్థితి సంహారములు చేయ సమర్థులు. మా అపరాధము క్షమించి మమ్ముల కాపాడి రక్షింపుడని ప్రార్థించిరి. అప్పుడు స్వామివారు మీరు ఎందరో బ్రాహ్మణుల పరాభవించితిరి గాన ఎవ్వరి ఆర్జితము వారు అనుభవించవలసినదే. మీరు పండ్రెండు సంవత్సరములు బ్రహ్మరాక్షసులై యుందురు. మీకు ఇప్పటికి పశ్చాత్తాపము కలిగెను గాన పండ్రెండు సంవత్సరములకు ఒక సద్బ్రాహ్మణుని వలన వేదములోని నారాయణానువాకమును వినగలరు. అప్పుడు మీకు పిశాచత్వము తొలగి సద్గతి లభించగలదు, అని చెప్పి వారలను పంపివేసిరి వారు గ్రామముదాటి బాహ్యప్రదేశమునకు వచ్చుట తోడనే హృదయశూలతో మరణించుట తటస్థించెను. గురువాక్యము ప్రకారము వారు పిశాచత్వము నొందుటయు పండ్రెండు సంవత్సరములకు తిరిగి వారు సద్గతి నొందుటయు తటస్థించెను.

ఎవ్వరు చేసిన కర్మఫలము వారనుభవించవలసినదే సుమా నామధారకా!

గురుమూర్తి యొక్క అనుగ్రహము వలన వేదవేత్త అయిన ఆ మాతంగుడు స్వామి వారికి నమస్కరించి స్వామీ గురుదేవా! మీరు త్రికాలవేత్తలు. నేను పూర్వము వేదవేత్తనయిన

Scanned by CamScanner

బ్రాహ్మణుడనయి యుండియు ఇట్టి నీచజన్మ మెందుకు ఎత్తవలసి వచ్చెను. దయయుంచి కారణము సెలవిండని ప్రశ్నించెను. అప్పుడు స్వామివారు పై అధ్యాయములో ఏ కర్మ చేసినవారు ఎట్టి జన్మనొందుదురో అట్టి కర్మవిపాకమును విపులముగా చెప్పగలరు.

ఇది గురుచరితమున ఇరువది ఏడవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీ పాదవల్లభ దిగంబరా

శ్లో॥ సప్తజన్మ విదం సప్తరేఖోల్లం ఘనతోదదౌ।
యోహీనాయ శృతిస్ఫూర్తిం శ్రీదత్తశ్శరణంమమ॥

తా॥ పంచమజాతి వానిచే వేదముల చెప్పించి బ్రాహ్మణుల గర్వమణచుట.

శ్లో॥ మహానుభావసంపర్క స్సంసారార్ణవలంఘనే
యుక్తసంప్రాప్యతేరామ యథానౌరివనావికాత్
"వాసిష్ఠసందేశము"

తా॥ మహానుభావుల సహవాసము, సముద్రమును ఓడ యెటువలె దాటించునో అటువలె, సంసార సముద్రమును సులభముగా దాటించును.

శ్రీ గురు చరితము

ఇరువది ఎనిమిదవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీ గురుదత్తాత్రేయాయ నమః ఓం శ్రీ గణాధిపతయే నమః

ఓం శ్రీ గురుభ్యోనమః

సిద్ధముని నామధారకునితో గురుమూర్తి యొక్క సత్కథను ఈ క్రింద విధమున చెప్పుచున్నాడు. అది వినువారికి సర్వదోషములు నశించును. జ్ఞాన ముదయించును.

నరసింహసరస్వతీస్వామివారు పతితునిగూర్చి త్రివిక్రమ భారతి మొదలగు శిష్యులు వినుచుండ కర్మవిపాకమును ఈ క్రింది విధముగ చెప్పుచున్నారు.

(జీవుడు తాను పూర్వ మార్జించిన పుణ్య పాపములను బట్టి ఉత్తమాధమ జన్మలనొందుచుండును.) బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు దురాచార రతులయ్యేరేని వచ్చు జన్మలో వారు చండాల జాతియందు జన్మింతురు. బ్రాహ్మణస్త్రీ యందు శూద్రుని వీర్యముతో జన్మించువాడు చండాలుడు. ఇది మాలజాతి. కర్మనుబట్టి చండాలత్వము వచ్చు పాపముల చెప్పుచున్నాను.

Scanned by CamScanner

బ్రాహ్మణుడు అనాచారుడయి యుండినచో నతడు వచ్చు జన్మలో చండాలుడై పుట్టును. తల్లిదండ్రులును గురువును, చేసికొనిన భార్యను, కులదేవతలను. త్యజించు వారు చండాలు రగుదురు. అబద్ధము నాడువారు, జీవహింస చేయువారు, కన్యావిక్రయ మొనర్చువారు. శూద్రుని ఇంట భుజించువారు, అసత్యప్రమాణము చేయువారు, దాసీలతో రతియొనర్చువారు, దేవపితృ కర్మలందు కోపముతో భాండముల పగులగొట్టువారు, చండాలురయ్యెదరు. అరణ్యమును దహించెడివారు, తల్లి దండ్రులను వేరుచేసి ప్రత్యేకముగ జీవించెడివారు, ఎద్దునెక్కి తిరుగువారు, తీర్థయాత్రలకు వెళ్ళి అచ్చట శ్రాద్ధమొనర్చనివారు, తీర్థక్షేత్రములందు ప్రతిగ్రహ మొనర్చువారు, ఈశ్వరున కభిషేక మొనర్పక కపిలగోవుపాలు త్రాగువారు, చండాలురయ్యెదరు. ఒక భార్యను వివాహమాడి అంతకు పూర్వమున్న భార్యను విడనాడినవారు. ఒక అతిథి ఇంటికి రాగా ఏమిచదివితివి వేదములు వచ్చునా? అని పరీక్షచేసి ఎంతో కష్టముతో అన్నమిడుదురో అట్టివారు చండాలురయ్యెదరు, తల్లిదండ్రులకు వృద్ధాప్యమున సేవయొనర్చనివాడు చండాలు డగుటయేగాక ఏడు జన్మలయందు క్రిమి అయి జన్మించును. యోగ్యుని త్యజించి, అయోగ్యుని పూజించువాడును, ఇతరుల యొక్క వృత్తికి భంగమొనర్చు వాడును, వాపీకూపతటాక ధ్వంసమొనర్చువాడును, ఇతరుల యొక్క వృత్తికి భంగమొనర్చు వాడును, వాపీకూపతటాక ధ్వంస మొనర్చువాడును, శివపూజకు విఘ్న మొనర్చువాడును, ఇద్దరు

భార్యలుండ వారియందు పక్షపాతముగ వర్తించువాడును, సంధ్యాకాలమున భుజించువాడును, అనిన మాటను నిలబెట్టుకొనజాలనివాడును, సంధ్యాకాలమున నిద్రించువాడును చండాలుడై జన్మించును. శూద్రులకు వేదముల చెప్పువాడును పర్వకాలములయందు స్త్రీసాంగత్య మొనర్చువాడును, శ్రాద్ధముల మానువాడును, తన పుణ్యముల తాను చెప్పుకొనువాడును, నడచు మార్గమున మలవిసర్జనము చేయువాడును, చలివేంద్రములను భంగము చేయువాడును, నాడీజ్ఞానములేక వైద్యము చేయువాడును, వేదమార్గమును విడనాడి జారణ మారణాది లోకోపద్రవ కర్మలనాచరించువాడును, చండాలు రగుదురు. గురువును మనుష్యుడని తలచువారును, ఇతర దేవతల పూజించుచు హరిహరుల నిందించువారును. కుక్క తిత్తియందలి గంగోదక మెట్లో అట్లుగ శూద్రునివలన మంత్రమును గ్రహించువారును, విధవాస్త్రీతో రతిచేయువారును, తన గురువును ఎవరైన నిందించుచుండ హర్షముగా వినువారును, బ్రాహ్మణుల ద్వేషించువారును, వేదములను చర్చించువారును. బ్రహ్మరాక్షసులయ్యెదరు. తన దేవుని తాను భజించుచున్నను ఇతర దేవతల తూలనాడు వాడు దరిద్రుడగుటయేగాక అపస్మార రోగపీడితుడగును. బ్రాహ్మణుల నవమానించి వేదముల దూషించువాడు మూత్రకృచ్ఛ్రరోగముచే పీడింపబడును. ఇతరుల యొక్క దుష్కృతములను, మర్మములను బయట పెట్టువాడు జన్మాంతరమున హృదయరోగముతో మహాకష్టము ననుభవించును.

Scanned by CamScanner

స్త్రీలకు గర్భపాత మొనర్చువారు మృతవంధ్యులై జన్మింతురు, అట్టి వారికి సంతానము నిలువదు. కాన గర్భపాత మొనర్చుట తగదు.

ఎవ్వరు ధర్మమును చెప్పిన వినరో, ఎక్కువ భుజించు వారిని చూచి హేళనచేయుదురో వారు చెవిటి వారుగను గ్రుడ్డివారుగను పుట్టెదరు. పతితునితో మైత్రి చేయువారు గార్ధభమయి జన్మించుదురు. హీనజాతివలన ఔషధమును స్వీకరించువాడు మృగమగును. బ్రహ్మహత్య చేయువారు క్షయరోగులుగను, కల్లుతాగువారు పిప్పిపళ్లు గలవారుగను. సువర్ణమును హరించువారు. పిప్పిగోళ్లు గలవారుగను, గురుభార్యతో రతి చేయువారు కుష్ఠురోగులుగను జన్మింతురు. గుఱ్ఱమును గోవును హత్యచేయువారు సంతానహీను లగుదురు. పశ్చాత్తాపము వలన పాపము తగ్గును. పాపము చేసినవాడు ముందుగ నరకము ననుభవించి అనంతరము రోగియై భూలోకమున జన్మించును. విశ్వాసఘాతము చేయువాడు వమనరోగముచే పీడింపబడును. ఒక సేవకుని వాని యజమాని నుండి తప్పించి తన వద్ద పనికి నియమించుకొనునో అట్టివాడు బంధ కారాగార శిక్ష అనుభవించును. ఘోరమగు నరకమును గూడ ననుభవించును. పర స్త్రీని అపహరించువాడు దారుణమయిన నరకము ననుభవించి మతిహీనుడయి పుట్టి అనేక కష్టముల నొందును. సర్పమును చంపువాడు సర్పమై పుట్టును. సువర్ణము నపహరించువాడు

Scanned by CamScanner

ప్రమేహ వ్యాధిగలవాడగును. పుస్తకము నపహరించువాడు జన్మాంధుడగును. వస్త్రము నపహరించువాడు బొల్లిరోగముగల వాడగును. గణద్రవ్యము నపహరించువాడు గండమాలరోగముతో పీడింపబడును. రోగముచే పీడితుడై మరణోన్ముఖుడైన వాని ద్రవ్యమపహరించువాడు చిరకాలము కారాగారశిక్ష ననుభవించునని బ్రహ్మాండపురాణమున చెప్పబడెను.

పరులద్వేషించువాడు, పరులు తనవద్ద దాచిన ధనము లేదని ఎగవేయువాడు జన్మాంతరమున అపుత్రుడగును. అన్నమును హరించువాడు గుల్మరోగముచే పీడింపబడును. ధాన్యము నపహరించినవాడు రక్తగాత్రుడగును. తైలము నపహరించువాడు దుర్గంధముగల శరీరముగల వాడగును. బ్రాహ్మణ ద్రవ్యము నపహరించువాడు బ్రహ్మరాక్షసి యగును. రత్నములు, మాణిక్యములు, మౌక్తికములు మొదలగువాటిని తస్కరించువాడు హీనజాతుడుగ జన్మించును. పత్రశాక, ఫలముల నపహరించువాడు తామరరోగి యగును. రక్తపానము చేయువాడు జోరీగయగును. కంచు, దూది, లోహము వీటిని అపహరించినవాడు నరకము ననుభవించి శ్వేతకుష్ఠు గలవాడై జన్మించును. దేవద్రవ్యము నపహరించువాడు, దేవకార్యములకు విఘాత మొనర్చువాడు, అభక్షణము చేయువాడు పాండురోగముగల వాడై జన్మించును. ధనము నపహరించినవాడు ఒంటెయై జన్మించును. ఫలముల నపహరించిన కోతియగును. నీటిని

దొంగిలించిన చాతకపక్షి యగును. గృహోపకరణముల నప హరించువాడు కాకియై జన్మించును. తేనె నపహరించువాడు తేనేటీగయగును. గోరసముల నపహరించువాడు కుష్ఠరోగియై జన్మించును. ఇక వ్యభిచార విషయము చెప్పెద వినుము.

పరస్త్రీని ఆలింగనమొనర్చినవాడు నూరుజన్మములు కుక్క అయి జన్మించి తరువాత సర్పమగును. పరస్త్రీ యోనిని వీక్షించువాడు అంధుడును, మూఢుడును, అయిపుట్టును. బంధుస్త్రీతో రతిచేయువాడు గార్దభమగును. ఎవరు దుర్బుద్ధితో పరస్త్రీల ముఖమును చూతురో వారు నేత్రరోగముకలవారై పుట్టుదురు.

ఇట్లు గురుమూర్తి కర్మవిపాకమును చెప్ప త్రివిక్రమ భారతీ స్వామివారు గురుమూర్తితో స్వామీ! మీరు ధర్మములను విస్తరించి ప్రతిపాదించితిరి. ఎవరయిన ఇట్టి పాపములు చేసిన అందులకేమయిన ప్రాయశ్చిత్తము గలదా సెలవిండని ప్రార్థించ గురుమూర్తి ఇట్లు చెప్పుచున్నారు.

ఎవరికి పశ్చాత్తాపము కలుగునో వారి పాపములు నశించును. చేసిన పాపమును సంస్కారరూపమున వారి వారి అంతః కరణములయం దణగి యుండును. ఘోరమహాపాపము లొనర్చినవారు కర్మవిపాకమునందు చెప్పబడినటుల యథావిధి ప్రాయశ్చిత్త మొనర్చుకొనవలయును. బ్రాహ్మణుల సభలో

Scanned by CamScanner

తనపాపమును చెప్పి వారు విధించినటుల తమ శక్తికొలది గోదానమో కృచ్ఛ్రచాంద్రాయణాది ప్రాయశ్చిత్తములో ఆచరించ వలయును. శక్తిలేనివారు ప్రతినిధిగ ద్రవ్యదానమొనర్చవలెను. అజ్ఞానకృతపాపములు పశ్చాత్తాపముచేతను గురుసేవ చేతను నశించును. సువర్ణ దానముచేతను తీర్థయాత్రలు చేయుటచేతను పాపములు నశించును. పదివేల గాయత్రీజపము చేసినచో సామాన్య పాపములు నశించును. గాయత్రీ హోమము చేతను వేదపారాయణ చేతనుగూడ కృచ్ఛ్రప్రాయశ్చిత్తము చేసిన ఫలము లభించును.

మూడురోజులు ఉపవాసము, మూడురోజులు పాలు, మూడు దినములు నెయ్యి త్రాగి యుండుట ఇట్టి వ్రతము కృచ్ఛ్రమనబడును. శక్తిలేనివారు నువ్వులు భక్షించవచ్చును. శక్తిగలవారు మారేడు, రావి, కమలములు, దర్భ, గరిక వీటితో భావితమయిన ఉదకమును మాత్రమే త్రాగి ఉపవసించ వలయును. ఇది వర్ణకృచ్ఛ్రమనబడును. పాపశాంతి కొరకు చాంద్రాయణవ్రత మాచరించవలయును. అది యెట్లనిన అమావాస్య ఉపవాసముండి తిథిక్రమమున దినదినమునకు కుక్కుటాండ ప్రమాణమగు గ్రాసమును ఏకోత్తరవృద్ధిగ భక్షించుచుండవలయును. ఇట్లు పూర్ణిమవరకు పూర్తిచేసి కృష్ణపక్షమున చంద్రకళ రోజురోజుకు క్షీణించినటుల గ్రాసమును దినదినమునకు తగ్గించుచు అమావాస్యనాడు ఉపవసించ వలయును. ఇది చాంద్రాయణ మనబడును. ఈ వ్రతముచే సమస్త పాపములు నశించును. కాశీ క్షేత్రమున నెలరోజులు

Scanned by CamScanner

నివసించుటచే సర్వపాపములు నశించును. సేతుబంధమున సముద్రస్నానముచే భ్రూణహత్యాది మహాపాతకములు నశించును. మితాహారుడయి పురుషసూక్తమును ఆరు నెలలు పఠించుచో నెట్టి పాపములయిన పోగలవు. అఘమర్షణసూక్తము, నారాయణోపనిషత్పఠనము, విష్ణుసూక్తజపము ఏడు జన్మముల పాపములనుగూడ పోగొట్టును. ప్రాయశ్చిత్తము చేసికొనువాడు పూర్వదినమున ఉపవాసముండి పంచగవ్యప్రాశన మొనరింప వలయును.

గోమూత్రము, గోమయము, గోక్షీరము, గోఘృతము, గోదధి వీటిని ఒక పాత్రలో కలిపి అందు కుశోదకమునుగూడ చేర్చి వైదిక మంత్రములచే నభిమంత్రించి ఆచార్యునిద్వారా మంత్ర పూర్వకముగా పుచ్చుకొనవలయును. అందుచే పాపము లుపశమించును. గురువను గ్రహము చేతను స్వధర్మ నిరతుడయి వేదవేత్తయగు బ్రాహ్మణుని అనుగ్రహము చేతను పాపులు పునీతులు కాగలరు. అని గురుమూర్తి త్రివిక్రమభారతితో చెప్పి ఆ పతితుని చూచి ఓరీ! నీవు పూర్వము తల్లిదండ్రుల ద్వేషించిన పాపమున చండాలుడవయితివి. నీవు నెలరోజులు ఇచ్చటి సంగమక్షేత్రమున స్నానమొనర్చితివేని నీ పూర్వదోషము నశించును. రాబోవు జన్మమున బ్రాహ్మణుడవయి పుట్టగలవనిరి. అప్పుడు వాడు స్వామివారితో మీ దర్శనము వలననే నా పాపములన్నియు నశించెను. శరణాగత రక్షకులగు మీ దృష్టి పడిన మాత్రముననే

Scanned by CamScanner

నేను పవిత్రుడనయితిని. పరశువేది స్పర్శచే బంగారమయిన యినుము తిరిగి ఇనుమగునా? మీరు సర్వము తెలిసిన మహాత్ములు. నన్ను దయతో నభిమంత్రించి బ్రాహ్మణులలో కలుపుడు అని ప్రార్థించ స్వామి వారు నవ్వి జాతిహీనుడవయిన నిన్ను బ్రాహ్మణునిగ నెవ్వరంగీకరింతురు? హీనజాతి రేతస్సు వలన జన్మించి, ఆ జాతిలో పుట్టి పెరిగిన నీకు బ్రహ్మత్వము లభించనేరదు.

పూర్వము గాధిపుత్రుడగు క్షత్రియుడయిన విశ్వామిత్రుడు తనకు బ్రహ్మత్వము రాగలందులకుగాను తప మొనర్చి నాకు బ్రహ్మర్షిత్వమిండని దేవతల ప్రార్థించ వారు "నీగురువగు వశిష్ఠుని ప్రార్థించుము అతడంగీకరించిన మాకును అంగీకారమే" అనిరి. అప్పుడు విశ్వామిత్రుడు వశిష్ఠుని సమీపించి "నేను బహుకాలము తపమాచరించితి నన్ను బ్రహ్మర్షిగ చేయుడ"ని యాచించెను. అప్పుడు వశిష్ఠుడు ఓవిశ్వామిత్రుడా! అపవిత్రమయిన ఈ క్షత్రియశరీరమును త్యజించి బ్రాహ్మణకులమున పుట్టి ఉపనయన సంస్కార మొందినచో నీకు బ్రహ్మత్వము వచ్చుననిరి. అంతదనుక నిన్ను బ్రాహ్మణుడవని అనజాలను వారి వాక్యములు విని కోపించి విశ్వామిత్రుడు వశిష్ఠుని నూర్గురు పుత్రుల సంహరించెను. అయినను బ్రహ్మజ్ఞానియగు వశిష్ఠుడు తామసమును పొందలేదు. ఒకనాడు విశ్వామిత్రుడు గొప్ప శిలను చేపూని దానితో వశిష్ఠుని చంపచూచెను. అంతలో దైవవశమున నిట్టి విచార ముదయించెను. నే నితనిని సంహరించుటచే బ్రహ్మహత్య వచ్చునే గాని బ్రహ్మర్షిత్వము రానేరదు.

Scanned by CamScanner

ఈ వశిష్ఠుడు నన్ను బ్రహ్మర్షియని యంగీకరించిననే దేవతలు నన్ను అట్లనుటకు సమ్మతించెదరు. కాన ఇట్టి మహాత్ముని చంపుట తగదు, అని భావించి పశ్చాత్తాపము నొంది వశిష్ఠుని పాదము శరణునొందెను. వశిష్ఠుడతని మనః పరివర్తనము గుర్తించి రాజర్షియని మాత్రము సంబోధించెను. అప్పుడు విశ్వామిత్రుడు వశిష్ఠునితో స్వామీ! నాకు బ్రహ్మర్షిత్వము ననుగ్రహింపుడని ప్రార్థించెను.


వశిష్ఠులవారప్పుడు అతనితో సూర్యకిరణములచే నీ ప్రస్తుత దేహమును భస్మమొనరించి తపోబలముచే నూతన శరీరమును సృష్టింపుము. అప్పుడు నిన్ను బ్రహ్మర్షియని పిలిచెదనని చెప్ప విశ్వామిత్రుడటులచేసి అది మొదలుగ బ్రహ్మర్షియని ప్రసిద్ధి నొందెను. అంతంత వారే బ్రహ్మత్వమును అంతకష్టముచే పొందియుండ నీవు నన్ను బ్రాహ్మణులలో కలుపమనుచున్నావు. అది సాధ్యమా! నేను చెప్పినటుల చేసితివేని రాబోవు జన్మలో బ్రాహ్మణుడవగుదువు అనిరి. కాని దరిద్రునకు నిధి దొరికిన వదలజాలని విధముననను చక్కని పచ్చిక బయలులో మేయుచున్న గోవు అందుండి వెడలుట కిచ్ఛ యించనటులను గుర్వనుగ్రహమున తాత్కాలికముగ జ్ఞాన ప్రాప్తినొందిన ఆ పతితుడు స్వగృహమునకు పోవ నిష్టపడక పోయెను.

ఇంతలో నతని భార్యయు పిల్లలు అతనిని వెదకుకొనుచు వచ్చి అతనిని సమీపించి ఇక్కడకు వచ్చితివేమి? నీకు మతిపోయెనా? పోవుదము రమ్మనవాడు నన్ను సమీపించకుడు.

Scanned by CamScanner

దూరముగ పొండని తరిమి వేయుచుండెను. అప్పుడతని భార్య స్వామివారిని చూచి స్వామీ! నా భర్తకు మతిపోయినట్లున్నది. ఇంతమంది పిల్లల నెవరు పోషించగలరు? తగిన సమాధానము చెప్పి మా వెంట పంపుడు లేనిచో నేను మీ యెదుట ప్రాణ మర్పించెదననెను. అప్పుడు గురుమూర్తి నవ్వి ఆ పతితునితో ఓరీ నీవింటికి పొమ్ము. దారాపుత్రుల క్షోభపెట్టిన నీ కేమి సద్గతి రాగలదు. సంసారమున జన్మించినవారు వారి వారి ధర్మముల నాచరించుచు ఇంద్రియముల సంతోష పరచవలయును. అట్లయిననే వారు సంసార సముద్రమును దాట గలరు. సూర్యచంద్రులు సాక్షిగ ఒక స్త్రీని కామించి వివామమాడి త్యజించుట మహాపాతకము. అట్టివారికి సద్గతి ఎన్నటికిని కలుగజాలదు. అని గురుమూర్తి చెప్ప వాడును స్వామీ! మీ యనుగ్రహము వలన జ్ఞానినయి తిరిగి యెటుల హీనత్వము పొందగలనని దీనముగ వేడెను. అప్పుడు స్వామివారు తనలో నేనుమంత్రించి చల్లిన భస్మ మహాత్మ్యముచే ఇతనికి ఇంతటి వివేకము కలిగెను.

ఇట్టి భస్మమును కడిగించితినేని ఇతనికి తాత్కాలిక జ్ఞానము నశించగలదు. అని భావించి తన శిష్యునితో ఆ గ్రామమున లుబ్ధుడయిన జ్ఞానశూన్యుడయిన బ్రాహ్మణునెవనినయిన వెతికి తీసుకొనిరమ్మని చెప్పిరి. వాడు అట్లే వాణిజ్యముచే జీవించెడి ఒక లుబ్ధబ్రాహ్మణుని పట్టుకొని వచ్చిరి. గురువతనితో నీవు కుండలతో నీరు తెచ్చి ఇతనికి స్నానము చేయించుమనిరి. ఆ బ్రాహ్మణు డట్లొనర్చ స్వామి వారు చల్లిన మంత్ర భస్మము క్షాళితమయ్యెను.



వాడి జ్ఞానము లోపించెను. అప్పుడు వాడు భార్యపుత్రులయందు మమకారము కలవాడయి పుత్రుల నెత్తుకొని ఇదేమిటిఇంత భ్రమ ఏల కలిగెను. అని తాను చేసిన దానికి వగచుచు భార్యాపుత్రులతో కలసి సుఖముగ నింటికి పోయెను.

Scanned by CamScanner

అచ్చట నున్న వారందరు ఆ చిత్రము చూచి కడు విస్మితులయిరి. అప్పుడు త్రివిక్రమభారతీస్వామి గురుమూర్తి చరణములకు నమస్కరించి జాతిహీనున కింత జ్ఞానమెట్లు కలిగెను? స్నానము చేయించినంత మాత్రమున జ్ఞానహీనుడెట్లయ్యెను? ఈ సంశయమును తీర్పుడని వేడుకొన గురుమూర్తి నేను భస్మమును మంత్రించి అతనిమీద చల్లితిని, అందువలన అతనికి జ్ఞానోదయమయ్యెను. భస్మము క్షాళితముకాగా ఆ జ్ఞానము నశించెను. భస్మము అంతమహిమకలది. కావుననే శివుడద్దానిని నిత్యము ప్రేమతో ధరించుచున్నాడు. అట్టి భస్మమునకు మహాత్ముల కరస్పర్శచే నత్యధిక ప్రభావము కలుగును. అని చెప్ప త్రివిక్రమభారతి స్వామివారిని గూర్చి భస్మము యొక్క మహాత్మ్యమును సాంతముగా నుపదేశింపుడని ప్రార్థించెను. స్వామివారు పై అధ్యాయమున భస్మమాహాత్మ్యమును తెలపుదురు.

ఇది గురుచరితమున ఇరువది ఎనిమిదవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ త్రివిక్రమాయాహ కర్మగతిందత్త విదా పునః।
విముక్తం పతితం చక్రే శ్రీదత్తశ్శరణం మమ॥

తా॥ స్వామివారు చల్లిన భస్మప్రభావముచే కలిగిన తాత్కాలిక జ్ఞానమును తిరిగి నీటితో అతనిని స్నానము చేయించుటచే లుప్తపఱచుట.

Scanned by CamScanner

శ్రీ గు రు చ రి త ము

ఇరువది తొమ్మిదవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం దత్తాత్రేయాయ నమః ఓం శ్రీగణాధిపతయే నమః

గురుమూర్తి త్రివిక్రమభారతి తో భస్మ మహాత్మ్యమును ఈ క్రింది విధముగ చెప్పుచున్నారు.

త్రివిక్రమా! సావధానుడవయి వినుము. పూర్వము కృతయుగమున వామదేవుడను ఒక మహర్షి గలడు. అతడు గృహదారవర్జితుడు, నిస్పృహుడు, బ్రహ్మవేత్తయు, జడలు ధరించి భస్మభూషిత సర్వాంగుడయి, వ్యాఘ్రచర్మ ధరుడయి భూమియందలి నానా క్షేత్రముల సంచరించుచు దైవవశమున క్రౌంచారణ్య మార్గమున పోవుచుండ అతని నొక మహాభయంకరమైన రాక్షసి చూచెను. చూచుటతోడనే హింసాస్వభావముగల ఆ రక్కసి ఆకలితో అతనిని భక్షింప నోరు తెరచుకొని పండ్లు పటపట కొఱకుచు సమీపించెను. వామదేవుడు గొప్ప జ్ఞానియగుటచే ఉగ్రరూపమున ఆ బ్రహ్మరక్కసి వచ్చుచున్నను కొంచెమయినను భయపడక నిలుచుండెను. బ్రహ్మరక్కసి వచ్చి వామదేవుని పట్టుకొనెను. అప్పుడు వామ దేవుని శరీరమందున కొంత భస్మము ఆ రక్కసి

Scanned by CamScanner

కంటుటచే దానికి పూర్వస్మృతి కలిగెను. దాని పాపము నశించెను. సత్పురుషుల దర్శనమగుచో నెట్టివాడును తత్కాలమున పునీతుడు కాగలడు. ఏది అయిన ప్రయత్నముచే సాధించనగును, కాని సత్పురుషుల దర్శనభాగ్యము లభించుట కడు దుర్లభము. ఆ ఘోరమగు రాక్షసికి అట్టి మహాత్ముని స్పర్శమాత్రముచే ఏనుగు, గుఱ్ఱముల, మానవులగూడ భక్షించినను తరగని ఆకలి తత్కాలమున నశించెను. సముద్రమంతా త్రావినను తీరని దప్పికయు తీరిపోయెను, అందుతోపాటు దాని రోషముగూడ అర్థక్షణమున నశించెను. అప్పుడా బ్రహ్మరాక్షసి మునిపాదములయందు పడి స్వామీ ఘోరసంసారమున పడియున్న నన్నుద్ధరింపుడు. మీ దర్శనభాగ్యముచే నా పాపరాసులన్నియు నశించెను. హే జగద్గురో! నేను నేడు పావితుడనైతిని. అనెను. అప్పుడు వామదేవులవారు ఆ రక్కసితో నీవెవ్వడవు? మనుష్య సంచారములేని ఈ ఘోరారణ్యమున ఎందులకు సంచరించుచుంటివి. అని అడిగెను. మునివాక్యములు విని బ్రహ్మరాక్షసి తన వృత్తాంతము నిట్లు చెప్పుచుండెను.

స్వామీ! మీ కృపచే నిప్పుడు ఇంత వరకు పూర్వము నేననుభవించిన ఇరువది అయిదు జన్మలు స్ఫురణకు వచ్చెను. ఇప్పటికి ఇరువది అయిదు జన్మల క్రింద నేను దుర్జయుడనను పేరుతో యవన దేశమునకు రాజునయి ఉంటిని. దురాచారుడనయి ప్రజల పీడించితిని. అనేకమందిని హింసించితిని. మదోన్మత్తుడనయి

ఎందరో స్త్రీల వరించితిని. బలాత్కారముగ గూడ ఎందరో స్త్రీలనపహరించి భోగించితిని. రాజుల జయించి వారి భార్యలతో వ్యభిచరించితిని. రూపవంతులయిన స్త్రీలను ద్రవ్యముతో వశపరచుకొంటిని. ఒకరోజు భోగించిన స్త్రీని తిరిగి చూడక కారాగారమున నుంచెడివాడను. అవివాహితులేకాదు, సువాసినులేకాదు. రజస్వలలేకాదు, విధవలేకాదు ఇట్లు విధి నియమము లేక ఎంత మందియో స్త్రీలను చెరచితిని. నా భయమునకు ఆదేశమందలి బ్రాహ్మణులు భయపడి దేశాంతరముల పాలయిరి. ఎంతో మంది బ్రాహ్మణస్త్రీలను, క్షత్రియస్త్రీలను, శూద్రస్త్రీలను, రజకస్త్రీలను, చండాలవనితలగూడ పాడుచేసితిని. ఇక వార వనితలసంగతి చెప్పజాలను. మద్యముత్రాగి మాంసము తినుచు ఉన్మత్తుడనయి ఇటుల లెక్కలేని పాపముల సంపాదించిన నాకు క్షయరోగము వచ్చెను. శత్రురాజులు నా మీదకు దండెత్తివచ్చి నన్ను సంహరించి నా రాజ్యమపహరించిరి. యమదూతలు నన్ను యమలోకమునకు కొని పోయిరి. పదివేల సంవత్సరములు పితరులతో కూడ దారుణ నరకయాతనల ననుభవించి తరువాత దేవతామానముతో వేలకొలది శిశ్నములుగల ఘోరమగు ప్రేతనయి దుర్గతినను భవించితిని. అటుపైన భూలోకమున వ్యాఘ్రమయితిని. తరువాత అజగరమయితిని. అయిదవ జన్మమున నక్కనయితిని. ఆరవ జన్మమున ఊరపంది నయితిని. ఏడవ జన్మమున కుక్కనయితిని. ఎనిమిదవ జన్మలో నక్కనయితిని. తొమ్మిదవ జన్మమున లేడిని, పదవ జన్మమున

Scanned by CamScanner

కుందేలును, పదకొండవ జన్మమున వానరమును, పన్నెండవ జన్మమున గ్రద్దను, పదమూడవ జన్మమున కప్పను, పధ్నాలుగు కాకిని, పదిహేను ఎలుగబంటిని, పదహారు అడవికోడిని, పదిహేడు గ్రుడ్డిగాడిదను, పదునెనిమిది పిల్లిని, పంతొమ్మిది కప్పను, ఇరువది కాకిని, ఇరువదియొకటి చేప, ఇరువదిరెండు ఎలుకను, ఇరువదిమూడు గుడ్లగూబను, ఇరువదినాలుగు ఏనుగును, అయి పుట్టితిని. అట్టి నేను ఈ ఇరువది అయిదవ జన్మమున ఈ కీకారణ్యమున ఎంతో కాలము నుండి బ్రహ్మరాక్షసినయి తిరుగుచున్నాను. రాత్రి పగలు ఆకలిదప్పులతో బాధపడుచు దుఃఖించుచున్నాను. మిమ్ములచూచి దుర్బుద్ధినయి భక్షించు నుద్దేశ్యముతో మీ మీదపడితిని. మీ స్పర్శమాత్రముననే నాకు జాతిస్మరణ కలిగెను. మీరు విశ్వతారకులు. ఘోరమగు సంసారయాతన నుండి నన్నుద్ధరింపుడు. మీ మహాత్మ్యమును తెలుసుకొను సామర్థ్యము నాకు లేదు. నన్నుద్ధరించుటకుగాను తమరిచ్చుటకు వచ్చినటుల నాకు తోచుచున్నది. అని ప్రార్థించెను.

అప్పుడు వామదేవుడు సంతసించి నీవు నన్ను స్పృశించినపుడు నా శరీరమందలి భస్మము నీకు అంటుట తటస్థించెను. అందుచే నీకింతజ్ఞానోదయమయ్యెను. భస్మమహిమ అపారము కాననే ఈశ్వరుడు భస్మమును సర్వాంగములయందు ధరించును. భస్మ మహిమను శంకరుడే గుర్తెరుగును. భస్మమహిమ నీకు తెలియగలందులకు ఒక కథ చెప్పెద వినుము.

Scanned by CamScanner

పూర్వము ద్రవిడ దేశమున కర్మభ్రష్టుడయిన ఒక నీచ బ్రాహ్మణుడు కలడు. వాడు శూద్రస్త్రీరతుడయి ఉండుటచే బ్రాహ్మణులు, తల్లిదండ్రులు, దాయాదులు వానిని బహిష్కరించిరి. చౌర్యముచే ధనమార్జించుచు పరకాంతలతో వ్యభిచరించుచుండెను. ఇట్లుండ ఒకనాడు ఒక శూద్రుడు ఇతనిని చంపి కొనప్రాణముతో నున్న నతని నూరిబయట ఒక గోతిలో పడవేసెను. అదే సమయమునకు అచ్చట సమీపమున నున్న ఒక భస్మరాశిలో దొర్లుచున్న ఒక కుక్క ఇతను మరణించెనని తలచి భక్షించగలందులకు వచ్చి ఇతని శరీరము మీద నెక్కెను. ఆ కుక్క శరీరమందలి భస్మము ఇతడు మరణించు సమయమునకు వక్షఃస్థలముునను లలాటమందు, భుజములయందును పడెను. యమకింకరులు పాశములతో నితనిని యమలోకమునకు కొనిపోవ వచ్చిరి. అంతలో శివదూతలు విమానముతో వచ్చి యమదూతలతో వీడు భస్మభూషితుండయి కైలాసనివాసమునకు యోగ్యుడయి యుండ నితనిని మీరెట్లు విచారణలేక యమలోకమునకు కొనిపోవ వచ్చితిరి, అని కోపముతో వారల హింసించ యమదూతలు చేయునదిలేక యమలోకమునకు పోయి యమునితో నో యమధర్మరాజా! ఇక ముందు మాగతియేమి? మీ యాజ్ఞ ననుసరించి మేము ఒక పాపాత్ముని తీసికొనిరాగలందులకు భూలోకమునకు పోతిమి. శివదూతలు పరుగెత్తుకొనివచ్చి మమ్ముల కొట్టి తరిమి వేసిరి. ఇక మీద భూలోకమున కెట్లు పోగలము. అని చెప్ప యముడు సత్వరముగా శివదూతలున్న చోటికి వచ్చి మీరు

Scanned by CamScanner

మాకింకరుల కొట్టుటకు కారణమేమి? గంగలో ఇసుక రేణువులవలె అనేక పాపములతో కూడిన ఇతడు శివపురవాసమున కెట్లర్హుడు? అని కోపముతో పలికెను. యముని వాక్యమును విని శివదూతలు ఇటుచూడుము. అనిరి.

ఇతనిలలాటమున, వక్షఃస్థలమున, బాహుమూలమున, మణిబంధములయందును భస్మము ప్రకాశించుచుండ మీ దూత లెట్లు ఇతనిని కొనిపోవ వచ్చిరి? శివుడు భస్మాంకితులయిన మానవులకు శాశ్వత కైలాసమిచ్చెద, అట్టివారిని మీరు కైలాసమునకు తప్పక కొనిరండని మాకాజ్ఞ ఇచ్చెను. మేము దయతో మీ దూతలను ప్రాణములతో వదిలితిమి. ఇక మీ దూతలకు భస్మదిగ్ధగాత్రుల జోలికి పోవద్దని బుద్ధిచెప్పుము. భస్మము ధరించువారికి ఎట్టి దోషములు నుండవు. అట్టివారు స్వర్గమునకే అర్హులు. అని శివదూతలు చెప్పిరి. అప్పుడు యముడు శివదూతలకు ప్రదక్షిణ నమస్కారము లొనర్చి తన కింకరులతో కలసి యమలోకమునకు వచ్చి వారలతో ఓ దూతలారా! వినుడు. ఇక మీదట భస్మము ధరించువారి జోలికి పోకుడు. అట్టివారు యమలోకమునకు అర్హులుకారు. భస్మత్రిపుండ్రముల రుద్రాక్షమాలల నెవ్వరు ధరింతురో అట్టివారిని దూరముగ త్యజించుడు. అని ఆజ్ఞాపించెను.

వామదేవుడు బ్రహ్మరాక్షసితో భస్మమహిమ వింటివి గదా! నేను ఆదరముతో నిత్యము భస్మముధరింతును. ఈశ్వరునకు

Scanned by CamScanner

ప్రియమయిన భస్మమును ఎవ్వరు ధరింపరు? భస్మమహాత్మ్యమును పూర్తిగ వర్ణించ నెవ్వరితరము? అని చెప్ప నా బ్రహ్మరాక్షసి వామదేవునితో మహాత్మా నన్నుద్ధరించుడు. నేను ఇరువది అయిదు జన్మల క్రిందట మహాపాపినయి యుండియు నీరులేనిచోట బావులు త్రవ్వించితి. బ్రాహ్మణునకు వృత్తి కల్పించితిని. ఆ పుణ్యప్రభావముచేతనే నేటికి మీదర్శన మయ్యెను. ఆ జన్మమున నేను మరణించ యమదూతలు నన్ను తీసికొనిపోయి యముని వద్ద నుంచిరి. యముడు చిత్రగుప్తుని పిలిచి నా పుణ్య పాపముల విచారించెను. అప్పుడు చిత్రగుప్తుడు నాపాపముల చెప్పి నేనాజన్మ యందొనర్చిన ఆ కొలది పుణ్యమును పేర్కొనెను. అప్పుడు యమధర్మరాజు నాతో నీవు ఇరువది అయిదు జన్మములు పాపఫల మనుభవింతువు, ఇరువది అయిదవ జన్మమున నీ పుణ్యము ఫలించునని చెప్పెను. కాననే నేడు మీ పాదముల దర్శించు పుణ్యము నాకు లభించెను. స్వామీ! వామదేవా! నన్నుద్ధరించుడు. భస్మమన నేమో అది యెట్లు తయారు చేయవలయునో దానినెట్లు ధరించవలయునో విస్తరముగ సెలవిండని ప్రార్థించ వామదేవుడు బ్రహ్మరాక్షసితో నిట్లు చెప్పుచుండెను.

పూర్వము మందరపర్వతమున శివుడు పార్వతీసమేతుడై సభ చేసెను. ప్రమథగణములు త్రింశత్కోటి దేవతలు, అష్టదిక్పాలకులు శివుని సేవించుచుండిరి. గంధర్వులు, ఖేచరులు, పన్నగులు, విద్యాధరులు, కింపురుషులు, సిద్ధులు, సాధ్యులు,

Scanned by CamScanner

మొదలగు వారందరాసభకు వచ్చిరి. వశిష్ఠుడు, నారదుడు, బృహస్పతి, పితృగణములు మొదలుగా గలవారును ఆ సభకు వచ్చిరి. ఊర్వశి మొదలగు అప్సరసలు సప్త మాతృకలు చండిక మొదలగు శక్తులు ఈశ్వరుని సేవించుచుండిరి. మహాకాళుడు మహానీలుడు నందికేశ్వరుడు మణిభద్రుడు, వీరభద్రుడు మొదలగు వారు దండముల ధరించి శివుని సేవించుచుండిరి. భృంగిరిటుడు, భూతనాథుడు మొదలగు రుద్రగణములు శివుని పార్శ్వమున నుండిరి. కొందరు ఆయుధముల ధరించియు, కొందరు అస్త్రముల ధరించియు, నానావర్ణములు, నానారూపములతో ప్రమథగణములు శివుని సేవించుచుండిరి. ఇట్టి గణములతో కూడుకొని శివుడు సింహాసనమున కూర్చుండెను. ఆ సింహాసనము ఏడు ప్రభలు కలదై యుండెను. మొదటి ప్రభ రత్నఖచితమయి ఎఱ్ఱని కాంతితో, రెండవది సువర్ణనిర్మితమయి పచ్చగను, మూడవ ప్రభ రత్న చిత్రితమయి నల్లని వర్ణముతో, నాల్గవది తెల్లని కమలములచే నలంకరింపబడి యుండెను. అయిదవ ప్రభముత్యములు వైఢూర్యములచే నలంకరింపబడి యుండెను. ఆరవ, ఏడవ ప్రభలు కూడ నానావిధములయిన రత్నములతో నిర్మింపబడి యుండెను. అట్టి సింహాసనమున కోటి సూర్యులతో సమానముగ ప్రకాశించు శివుడు కూర్చొని యుండెను. జడలను ధరించి కపాలమును చేతపూని, చంద్రుడు శిరోభూషణముగా గలవాడయి సర్పములనే కుండలములుగ చెవుల ధరించి, నల్లని కంఠముతో నాగాభరణుడయి శివుడు ప్రకాశించుచుండెను. పెద్దపులి చర్మమును

Scanned by CamScanner

ధరించి కర్పూరముతో సమానమగు తెల్లని ఆకారము కలవాడయి భక్తవత్సలుడగు పశుపతి సింహాసనమున కూర్చొని యుండెను. అట్టి శివునకు సర్వాంగముల యందును సర్పములే భూషణముగా శోభిల్లుచుండును. పదిభుజములు కలవాడయి త్రిశూలము నొక చేతను, డమరు నొకచేతను, ఖడ్గము నొకచేతను, పానపాత్రము నొకచేతను మృగము నొకచేతను, ఖట్వాంగము నొకచేతను, పరశువు నొకచేతను, బాణము నొకచేతను, అంకుశము నొకచేతను ధరించి యుండెను.


శంకరునకు అయిదుముఖములు కలవు. ఒక ముఖము పాల మీది నురుగువలె, కళంకములేని చంద్రునివలె భస్మభూషితమయి ప్రకాశించుచుండెను. ఇది పడమటి ముఖము రెండవ ముఖము ప్రాతఃకాల సూర్యునివలె, దానిమ్మపుష్పము వలె ప్రకాశించును. ఇది ఉత్తరపు ముఖము. మూడవ ముఖము అర్ధచంద్రుడు భూషణముగా గలిగి జడల ధరించి ప్రకాశించు చుండెను. ఇది తూర్పుముఖము. నాల్గవ ముఖము కోరలతో భయంకరమయి నల్లని వర్ణము కలదయి ప్రకాశించును. ఇది దక్షిణముఖము. ఈ ముఖము నుండి అగ్ని జ్వాలలు వచ్చుచుండును. అయిదవ ముఖము వ్యక్తావ్యక్తముగను, సాకారనిరాకారముగను సగుణనిర్గుణముగను ఉండును. ఇది ఇతరులకు అలక్ష్యముగను భక్తులకు మాత్రమే కనపడుచుండును. ఇట్లు అయిదుముఖములతో ప్రకాశించు సర్వేశ్వరుడు పార్వతీ

Scanned by CamScanner

సమేతుడు సింహాసనమున కూర్చొనియుండెను. పార్వతీమాత సౌందర్యము వర్ణనాతీతము. ఆభరణములు లేకనే ప్రకాశించు తల్లి నానాలంకార శోభితురాలయి యుండెను. ముక్తాహారములు రత్నఖచిత కిరీటము ధరించి, కంఠమును పుష్పహారములతో ప్రకాశించుచుండెను. అందలి మకరందము నాస్వాదించుటకయి ఝుంకారములు చేయుచు పరిసరప్రదేశముల తుమ్మెదలు గుంపులు గుంపులుగా తిరుగుచుండెను. అట్టి జగన్మాత యొక్క నాసికయందు ముక్కెర జాజ్వల్యమానముగ ప్రకాశించుచుండెను. చక్కని అధరోష్ఠము రత్నముల వరుసవలె దంతములు కలిగిన పరమేశ్వరి దానిమ్మ పుష్పము వంటి వస్త్రము ధరించి పచ్చని రవికను తొడుగుకొని యుండెను. రత్నఖచితమైన నూపురములు పాదములందును, రత్నకంకణములు మణిబంధముల యందును గలిగి ఇటుల సర్వాలంకారభూషితురాలగు జగన్మాతయైన శంభుని కాంత యొక్క సౌందర్యము నెవ్వరు వర్ణించ సమర్థులు. ఇట్లు సభ తీర్చియుండ సనత్కుమారులవారు లేచి శివుని సమీపించి సాష్టాంగముగ నమస్కరించి వినయముతో ఇట్లు ప్రశ్నించిరి.

శంభో! జయజయ ఉమాకాంతా! నీవు విశ్వకర్తవు. భక్తులకు ధర్మార్థకామ మోక్షముల నొసంగు దాతవు. మీ వలన ఇది వరకు సమస్త ధర్మముల విని యుంటిని. ఇవి అన్నియు బహుప్రయాస సాధ్యములు. కాన తమరు దయయుంచి సంసార తారకము సర్వపాపక్షయకరము స్వల్పసాధ్యము బహుఫలప్రదము అయిన

Scanned by CamScanner



తరణోపాయము ఏది అయిన ఉన్న సెలవిండు, మర్త్యులకు శుభకరమును, హితకరమునైన పరమ ధర్మమును తమ వలన వినగోరితినని ప్రశ్నించ ఈశ్వరుడు సభలోని వారందరు వినుచుండ నిట్లు చెప్పెను.

Scanned by CamScanner

ఋషులారా! వినుడు. భస్మధారణము వేదశాస్త్ర సమ్మత మయిన పరమధర్మము. అందుచే శీఘ్రముగ అనంత పుణ్యము లభించును. అనిచెప్ప సనత్కుమారుడు స్వామీ! భస్మమెట్లు తయారు చేయవలయును? ఎట్లు ధరించవలెను. ఆ విధానమును దయతో సెలవిండని ప్రార్థింప శివుడిట్లు చెప్పెను.

గోమయముతో భస్మముతయారు చేయువలయును. అగ్నియే భస్మమునకు దేవత భస్మవిధానము జాబాలోపనిషత్తు నందు విపులముగ చెప్పబడినది.

పూర్వము దేవతలచే జరుపబడిన యజ్ఞగుండములందలి భస్మము బహుపుణ్యప్రదము. వేదమంత్రములతో ఆ భస్మమును తీసికొని అందు నుదకముంచి దానిని అంగుష్ఠముతో కలిపి మూడు రేఖలుగ ముఖమున కనుబొమ్మలతో సమానముగ ధరించవలయును. మొదలు మధ్య అనామికలతో రెండు రేఖల దిద్ది అంగుష్ఠముతో ఆ రెండు రేఖల మధ్యనుండి మధ్యరేఖ భస్మముతో దిద్దవలయును. ఇట్లు చేయుటయే త్రిపుండ్రము అనబడును. ఇందులో మూడు రేఖలును వరుసగా అకార ఉకార మకారములుగను, గార్హపత్య దక్షిణాగ్ని ఆహవనీయములను త్రేతాగ్నులుగును, సత్వరజస్తమో గుణములుగను, ఋగ్వేద యజుర్వేద సామవేదములుగను, బ్రహ్మవిష్ణు మహేశ్వరులుగను భావించవలయును. ముక్తి కాముడయి భస్మమును ధరించువానికి జన్మరాహిత్యము కాగలదు. సకాముడు పూర్ణకాముడగును.

Scanned by CamScanner

బ్రహ్మచారులు, గృహస్థులు, వానప్రస్థులు అందరును భస్మము ధరించదగును, ఉపపాతకములు మహాపాతకములు భస్మము ధరించుటచే నశించును. స్త్రీ హత్య, వీరహత్య, ఆత్మహత్య మొదలగు పాపములు కూడను భస్మధారణముచే నశించును, విధిపూర్వకముగ సమంత్రకముగ శ్రద్ధాభక్తులతో భస్మము ధరించవలయును. భస్మము యొక్క మహిమ యపారము. విధి తెలియనివారు శ్రద్ధాభక్తులతో ధరించినను ముక్తి నొందగలరు. పరద్రవ్యాపహారము, పరస్త్రీ సాంగత్యము. పరనింద మొదలగు పాపములు గూడ భస్మధారణచే పోవును, ఇతరుల పీడించుట, అన్యుల క్షేత్రారామములను భంగమొనర్చుట, అసత్యమాడుట, చాడీలు చెప్పుట, వేద విక్రయము, కూటసాక్ష్యము. మొదలగు పాతకములు గూడ నశించును. నీచప్రతిగ్రహములవలన వచ్చిన పాపము పోవును. కన్యావిక్రయము, మాంస, గోరస, లవణాదుల విక్రయించిన పాపము పశ్చాత్తాప పూర్వకముగ భస్మము ధరించుటచే నశించును.

పునీతులయినవారును భస్మమును ధరించుట శ్రేయో దాయకము, భస్మము ఎన్ని పాపములనో నశింపచేయునుగాని, శివనిందయు, శివభక్తుని నిందయు, చేయువారి పాపముల నశింపచేయదు. కంఠమున రుద్రాక్షమాలయు. ఫాలమున భస్మముగల వాడు లోక పూజ్యుడగును. భస్మమును ధరించుటచే సర్వతీర్థములందు స్నానము చేసిన ఫలము వచ్చును. అట్టివాని

Scanned by CamScanner

పితరులు గూడ తరించెదరు. భస్మము ధరించువారు ఇహలోకమున సుఖముగ దీర్ఘాయుష్మంతులయి జీవింతురు. భస్మము ధరించుటచే సమస్త వ్యాధులు నశించును. అట్టివాడు దేహాంతమున విమానము నధిష్ఠించి స్వర్గమునకు పోవును. స్వర్గమున కొంత కాలము నుండి అచ్చట నుండి బ్రహ్మాలోకమునకు వెళ్లి అచ్చటి భోగములననుభవించి అచ్చటి నుండి వైకుంఠమునకు వెళ్లి అచ్చట మూడు బ్రహ్మాకల్పములుండి అచటినుండి కైలాసమునకు వెళ్ళి అచ్చట శివునితో సాయుజ్యము పొందును.

కాన నో సనత్కుమారా! సర్వోపనిషత్తులయొక్క సారము నీకు చెప్పితిని. కాన మీరందరు భస్మమును ధరించి ధన్యులు కండని చెప్పెను. అప్పుడు శివుని యాజ్ఞను శిరసావహించి సనత్కుమారుడు మొదలగు వారు వారి వారి స్థానములకు వెళ్ళిరి.

అని వామదేవుడు బ్రహ్మ రాక్షసితో భస్మ మహిమను నీకు చెప్పితిని. నా శరీరమందలి భస్మము కొంచెమంటిన మాత్రముననే నీకింత జ్ఞానము కలిగెను. అని చెప్పుచు కొంత భస్మమును చేతతీసికొని అభిమంత్రించి ఆ ముని బ్రహ్మారాక్షసికివ్వగా నదియు భక్తితో తన శిరమున త్రిపుండ్రవిధానముగా భస్మమును ధరించెను. వెంటనే దాని పిశాచ శరీరము పోయెను. దివ్యదేహధారి అయ్యెను. అప్పుడది బ్రహ్మానందముతో వామదేవునకు ప్రదక్షిణ నమస్కారము లొనర్చి, ఇంతలో ఆకాశము నుండి సూర్యునివలె ప్రకాశించెడి

Scanned by CamScanner

విమానము రాగా దాని నధివసించి స్వర్గమున చూరగొనెను.

వామదేవుని వలన నట్టి నీచకార్యమునకు నిట్టి సద్గతి లభించెను. వామదేవుడు కేవలము శివుని అవతారము. జగదుద్ధరణకుగాను మానవుడయి అవతరించెను. భస్మమహాత్మ్యము వర్ణనాతీతము. అట్టి భస్మము మహాత్ముల హస్తములనుండి లభించిన దాని మహిమ మరీ వర్ణనాతీతము. మంత్రములెన్నియో కలవు గాని గురూపదేశము ద్వారా లభించిన మంత్రమే సాధకునకు ఫలప్రదమగును. కాన వేదశాస్త్రములు "నాస్తితత్త్వం గురోఃపరం" అని చెప్పెను. ఈ విషయమంతయు సూతుడు శౌనకాదిమహర్షులకు చెప్పెనని గురుమూర్తి తన శిష్యుడగు త్రివిక్రమ భారతీస్వామివారికి చెప్పిరి. త్రివిక్రమభారతియు స్వామివారి వలన భస్మమహిమను విని వారికి నమస్కరించి అజ్ఞగైకొని స్వస్థానమునకు వెళ్లెనని సిద్ధముని నామధారకునితో చెప్పెను.

ఇది గురుచరితమందలి ఇరువది తొమ్మిదవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

ముప్పదియవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీ దత్తాత్రేయాయ నమః ఓం శ్రీగణాధిపతయే నమః

ఓం శ్రీ గురుభ్యోనమః

నామధారకుడు సిద్ధముని పాదములకు నమస్కరించి స్వామీ యోగీశ్వరా! జయజయ. మీ కృపవలన అవిద్యాసాగరమున మునుగుచున్న నేనుద్ధరించబడితిని. మీసాంగత్యము వలన పరమార్థము లభించెను. మీరు విశ్వపాలకులు. గురుచరిత్ర సుధారసమును నాకు పానము చేయించుచున్నారు. పతితుని ముఖమునుండి చతుర్వేదముల పఠింపచేయుటయు, త్రివిక్రమభారతికి భస్మమహాత్మ్యమును బోధించుటయు మీ వలన వింటిని. ఆపై కథా వృత్తాంతమును దయతో సెలవిండని ప్రార్థించెను. అప్పుడు సిద్ధముని సంతోషముతో నామధారకుని ఆలింగనమొనర్చి శిష్యాగ్రణీ! నీవు కడు ధన్యుడవు. కాననే గురుకృపకు పాత్రుడవయితివి. నీగురు భక్తికి సంతసించితిని. పై కథా వృత్తాంతమును చెప్పెద వినుము.

Scanned by CamScanner

గురుమూర్తి మహిమ సర్వత్ర విఖ్యాతమయ్యెను. మందుడ నయిన నేను త్రిమూర్త్యవతారమయిన స్వామివారి మహిమను పూర్తిగవర్ణించనెంత సమర్థుడను? వారు మానవ దేహము ధరించి పావనమగు తమ చరిత్రమును లోకమునకు ప్రదర్శించిరి. అనేకమంది భక్తులు వారి ఖ్యాతి విని దూరము నుండి వచ్చి వారిని సేవించి వారి వలన అభీష్టసిద్ధి నొందుచుండిరి. దీనులు శ్రీమంతులగుచుండిరి. వంధ్యలు పుత్రవంతులయిరి. అంధులు చక్షుష్మంతులయిరి. అపస్మారాది రోగములు వారి దర్శనమాత్రముననే పలాయితము లగుచుండెను. పరశువేది తగిలిన మాత్రముననే ఇనుము బంగారమగునటుల వారి కృపాదృష్టిచే భక్తుల సర్వాభీష్టములు సిద్ధించెననుటలో చిత్రమేమియులేదు. ఇక నచ్చట జరిగిన చిత్రమయిన గురులీలను చెప్పెద సావధానముగ వినుము.

మాహూరను పట్టణమున గోపీనాథుడను పేరుకల ఒక ధనికుడయిన బ్రాహ్మణుడు కలడు. అతనికి కొంతమంది పుత్రులు పుట్టి మరణించిరి. అప్పుడు దంపతులు దత్తాత్రేయుని ఆరాధించగా నొక పుత్రుడు కలిగెను. వానిని తల్లిదండ్రులు సంతోషముతో పోషించిరి. అయిదు సంవత్సరములు రాగా ఉపనయనమొనర్చిరి పన్నెండవ సంవత్సరమున అతనికి వివాహము చేసిరి. తల్లిదండ్రులు తమ పుత్రుని, కోడలిని చూచుకొని సంతోషపరవశులయిరి. ఆ నూతన దంపతులు రతీమన్మథులవలె అన్యోన్యము అనురూపము

Scanned by CamScanner

గలవారయి సమవయస్కులయి పరస్పర ప్రేమతో శోభించుచుండిరి. ఇట్లు కొంతకాలము సుఖముగ గడిచెను. దంపతులు పరస్పర విరహమును సహించక అన్యోన్యప్రేమతో సుఖముగ కాలము గడుపుచుండ దైవవశమున ఆ బాలుడు రోగగ్రస్తుడయ్యెను. తల్లిదండ్రులు ధనికులగుటచే అనేక చికిత్సల చేయించిరి. కాని నిష్ప్రయోజనమయ్యెను. అన్నమునందును రుచి తగ్గెను. అతని భార్యయు పతివ్రత కావున భర్త ఎంత భుజించునో తానును అంతమాత్రమే తినుచుండెను. ఇట్లు మూడు సంవత్సరములు గడచెను. వ్యాధి దినదినమునకు ప్రబలమగుచుండెను.

భర్త ఎట్లు క్షీణించుచుండెనో అట్లే అతని భార్యయు భర్త పాదోదకమునే త్రాగుచు క్షీణించుచుండెను. బంధువులు నివారించినను వారి మాటలు లెక్కచేయకుండెను. ఆభరణముల త్యజించి భర్తనే ప్రాణముగ సేవించుచుండెను. ఎన్నియో జపముల హోమముల చేయించిరి. కాని ప్రయోజనము లేకపోయెను. శరీరమున దుర్గంధము వ్యాపించెను. వైద్యులు చికిత్సకు వచ్చుట మానిరి. జ్యోతిష్కులు నిరాశగ చెప్పిరి. వైద్యుల నడుగ ఈరోగము ముదిరినది. భగవంతునికి తప్ప మానవమాత్రులకు దీనిని నయముచేయ సాధ్యము కాదనిరి. వైద్యుల మాటలు విని ఆ బాలుని తల్లిదండ్రులు స్వామీ! నిన్ను ఆరాధించగా ఈ పుత్రుడు మాకు నిధి వలె లభించెను. సంతోషపడితిమి. ఈ బాలుని నీవు రక్షించనిచో మావంశము నిర్వంశమగును. మేము ప్రాణముల

Scanned by CamScanner

త్యజించెదము. అని పరిపరివిధముల దుఃఖించుచుండ ఆ రోగగ్రస్తుడగు బ్రాహ్మణ బాలుడు తల్లిదండ్రుల నాలింగనమొనర్చి నా కొరకు దుఃఖించి ఏమి ప్రయోజనము? జన్మాంతరము ఎంత ఋణము మీ వద్ద తీసికొంటినో అది తీరువరకే మీకును నాకును సంబంధము. అని చెప్ప మహాదుఃఖముతో తల్లిదండ్రులు బాలుని మీద పడి ఏడ్చుచు నాయనా! మా ఆశ నిరాశ చేసి మమ్ముల దుఃఖ సముద్రమున ముంచి పోవుట న్యాయమా? వార్ధక్యమున మమ్ము రక్షించు వారెవరు? అని యన నా బాలుడు సర్వము ఈశ్వరాధీనమయి యుండును. మనుష్య ప్రయత్నము ఎందులకు కొరగాదు. తల్లివలన ఒక ఘడియ త్రాగిన పాల ఋణమును కూడ కుమారుడు తగిన ప్రత్యుపకార మొనర్చియు తీర్చుకొనజాలడు. మీకు కష్టముల నిచ్చుటకుగాను నేను మీ గర్భమున జన్మించితినేగాని నా వలన కొంచమయినను సుఖమును పొందరయితిరి. నేనేమి చేయుదును? అని తల్లిదండ్రుల నూరడించి, తన భార్యతో ప్రాణేశ్వరీ! నా నిమిత్తము వ్యర్థముగా నింత కష్టపడుచున్నావు. నాజీవిత దినములు పూర్తి అయినవి. నీకు జన్మాంతరమున నేను వైరినయి యుండవచ్చు. కాననే ఈ జన్మమున నీకింత కష్టము కలిగించుచుంటిని. నా జీవితానంతరము నీవు మా యింటనే యుంటివేని మాతల్లిదండ్రులే నిన్ను పుత్రునిగా భావించి కాపాడగలరు. ఇచ్చట నుండుట కష్టమని తోచినచో మీ పుట్టినింటికి పొమ్ము దురదృష్టవంతుడనగు నన్ను వివాహమాడుటచే చక్కని నీ సౌందర్యము, సౌభాగ్యము నశించెను. అని చెప్ప పతి

Scanned by CamScanner

వాక్యములు విని ఆ పతివ్రత మూర్ఛిల్లి కొంతసేపటికి తేరుకొని దుఃఖముతో భర్తపాదముల తన శిరముంచి ఇట్లనుచున్నది. స్వామీ! ప్రాణరక్షకా! నేను త్యాగార్హురాలనుకాను. స్త్రీలకు భర్తయే గతి. మీ దేహమెచ్చట నుండునో నా శరీరము అక్కడనే యుండును. మిమ్ముల వదలి నేనుండను. ఇందెట్టి సందేహము లేదు. అని అనెను. ఆ దంపతుల వాక్యములు విని తల్లిదండ్రులు అట్లే నేలమీద పడి దుఃఖించు చుండిరి. అప్పుడు సావిత్రియను నా పతివ్రత తన యత్తమామలతో నిటుల చెప్పుచున్నది.

మీరు చింతించకుడు. నా భర్త జీవించగలడు. నా ప్రార్థన నంగీకరించుడు. నేనొక క్షేత్రమునకు పోదలచితిని. నా భర్తతో సహా నన్ను అచ్చటకు పంపుడు, లోకులు గంధర్వ నగరమున నరసింహసరస్వతియను పేరుతో దత్తాత్రేయుల వారే అవతరించి యున్నారనియు, వారి మహిమ అపారమనియు చెప్పుచున్నారు నేను నాభర్త నక్కడకు తీసికొన పోయెద వారి దర్శనమాత్రముననే నాభర్త కారోగ్యము సిద్ధించగలదు. అని అత్తమామల ప్రార్థించ వారందుల కంగీకరించిరి. రోగియగు నాకుమారుని ఒక ఆందోళికయందు పరుండబెట్టి కొద్ది పరివారముతో ఆమె వెంట పంపిరి, ఆమె భర్తను తీసికొనిపోవుచు అత్తమామలతో మీరు స్థిరముగ నిర్భయముగ నుండుడు. భగవంతుడు నాప్రాణప్రియుని రక్షించును. అని ధైర్యముచెప్పి వారలకు నమస్కరించ వారలు సౌభాగ్యవతిని కమ్ము. ఈ బాలుడు చిరంజీవి యగుగాక అని

Scanned by CamScanner

ఆశీర్వదించి సాగనంపిరి.

హా! ప్రాణనాథా! నా గతి యిట్లయెనా? పూజ కొరకు దేవాలయమునకు పోవ ఆ దేవాలయము కూలి అతడు చచ్చెననునటుల. ఒకడు ఎండలో డస్సి ఒక వృక్షచ్ఛాయ నాశ్రయింప నా వృక్షము విరిగి అతడు మరణించి నటుల. దప్పి తీర్చుకొనుటకు కొలనులో నడుగిడ నందొక మొసలి వానినే భక్షించి నటుల నాస్థితి సంభవించెను. ఎంత దురదృష్టవంతురాలను, పరమపాపిని, పతివ్రాత కురాలను. అత్తమామలగూడ విడచి యింత దూరమువచ్చితి. ఏమి చేయగలను అని దుఃఖించుచుండ నగరవాసులందరు అచ్చటకు వచ్చి ఆమెను ఓదార్చిరి. అచ్చట ముత్తైదువలు ఆమెను సమీపించి అమ్మా దుఃఖించి ఏమి ప్రయోజనము? కర్మను తప్పించుకొన గలవారెవ్వరు? అని బోధించిరి. ఇట్లెంతమంది చెప్పినను ఆమె భర్తయొక్క గుణముల స్మరించుచు ఓసోదరసోదరీమణులారా! నేనేమి చెప్పుదు? ఇచ్చట స్వామివారు గలరనియు, వారి దర్శనముచే నాభర్తకు ఆరోగ్యము చేకూరునని నమ్మి ఇంత దూరము నాభర్తను తీసికొని వచ్చితిని. ఇప్పుడు నాకెవ్వరుశరణు. నా ప్రాణేశ్వరుని వదలి నేనెట్లు జీవించగలను. నేను బాల్యము నుండియు గౌరీశంకరుల పూజించితిని. వివాహసమయమున సుమంగళీత్వము కొరకు గౌరీపూజ యొనర్చితిని. ఎవ్వరేమి వ్రతము చెప్పిన దానిని స్థిరసౌభాగ్యము నుద్దేశించి చేసితిని. అంతయు వ్యర్థమయ్యెను.

Scanned by CamScanner

నాకంఠ సూత్రము అపహరింపబడెను. గౌరమ్మవారికి నామీద ఆగ్రహము వచ్చెను. నా పుణ్యమంతయు నీటగలిసెను. ఇక నేనెక్కడకు పోవుదును? నాభర్త అందరితో సమానుడుకాడు. నా భర్తయే నాకు ప్రాణము. నేనేమి చేయుదునని భర్తముఖము చూచుచు పరిపరివిధముల దుఃఖించుచుండెను.

భర్త శవముమీదపడి ఏడ్చుచు జరిగిన దినముల స్మరించుచు ఆహా! ఎంత దురదృష్టవంతురాలను! ప్రాణేశ్వరా! నన్నెందులకు వదలి వెళ్లితిరి! నన్నుపేక్షించుట ధర్మమా! నిన్ను చంపుటకు గాను నీ తల్లిదండ్రులకు ఎడముగా ఇంతదూరము కొనివచ్చితి. దశరథుడు శ్రావణుడను మునిపుత్రుని సంహరించి తల్లిదండ్రులకు దుఃఖము కలుగజేసినటుల నేనును అట్లొనర్చితిని. ఈవార్త విని మీ తల్లి దండ్రులు ప్రాణత్యాగ మొనర్తురు. ఈ విధమున ముగ్గురి ప్రాణముల హరించిన మహాపాపి నగుచున్నాను. లోకులందరు నన్ను పతిఘాతినిగా చెప్పుదురు. నేను నీకు భార్యనుకాను. తీక్షణమయిన కత్తివలె నీప్రాణ మపహరించితిని. తల్లిదండ్రులు నీ మరణసమయమున దగ్గరనున్నచో ఇంత దుఃఖముండదు. అందుకు నేను విఘ్న మొనర్చితిని. నేనెక్కడకు పోదును. ఎంత దురదృష్టవంతురాలను. నిన్ను వదిలి వేరుశయ్య యందు పరుండి ఎరుగను. ఈ విషయములను స్మరించిన నాగుండె పగులుచున్నది. ఇక నేనెట్లు జీవించగలను. ప్రపంచములో బాలవిధవఅను జనాపవాద మేరీతి భరింపగలను. కేశవపనమొనర్చుకొని నేనెటుల

Scanned by CamScanner

నుండగలను. నీ ప్రేమను ఆధారముగ చూచుకొని నాతల్లిదండ్రులు ఎన్ని పర్యాయములు నన్ను పిలువవచ్చినను నేను వెళ్ళనయితిని. మీ సుఖమునకు ఉపేక్ష కలుగునని నా తల్లిదండ్రుల గూడ త్యజించితిని. ఛత్రమువలె రక్షకులై మీరుండ నేను లోకమున మాన్యత నొందితిని. ఇప్పుడు నిందాస్పదురాలనయి నేనెటుల జీవింతును? అత్తమామల ముఖమెట్లు చూడగలను. నన్ను చూచుటతోడనే వారు మరణింతురు. గృహమరణ్యమగును, నిన్ను ఆరోగ్యము కొరకు తీసికొనివచ్చి నీ ప్రాణము తీసిన రాక్షసి నయితిని. అని నానా విధముల దుఃఖించుచుండెను. ఆ సమయమునకు ఒక సిద్ధపురుషుడు భస్మరుద్రాక్షభూషితుడయి త్రిశూలమును హస్తమునందు పూని అచ్చటకు వచ్చి ఆమెతో నిట్లనుచున్నారు.

మూర్ఖురాలా! ఎందుకు దుఃఖించెదవు. లలాటమునందు లిఖితమయిన దానిని ఎవరయిన తప్పింపగలరా! ఎవరి ఆర్జితమును వారు తప్పక అనుభవించవలసియే యుండును. ఎవరి కర్మ వారి వెంటనే నడుచుచుండును. ఎనిమిది దినములు దుఃఖించినను పోయిన ప్రాణములు రాగలవా? ఎవరు ప్రపంచమున చిరకాలము జీవించెదరు? మృత్యువునకు వశము కాని వారెవ్వరో చెప్పుము నాభర్త నాభర్త యని దుఃఖించుచున్నావు. భర్త ఎక్కడనుండి వచ్చెను. నీవెక్కడనుండి వచ్చితివి నది యందు కఱ్ఱలకువలె, వృక్షమునందు పక్షులకువలె ఒక సమయమునందున సంయోగము,



మరుసటి సమయమున వియోగము కలుగుచుండును. చచ్చువాడెవడు? పుట్టువాడెవడు? నీటియందు బుడగలవలె కర్మయోగమున పంచభూత సమ్మేళనముతో శరీరము లేర్పడుచుండును. తిరిగి నశించుచుండును. అస్థిరములగు దేహములందు పుత్రుడని, భర్తయని, భార్యయని భ్రమను కల్పించుకొని మాయామోహములో పడి మానవులు మునిగి

Scanned by CamScanner

తేలుచుందురు. ఆత్మ స్వరూపమును తెలిసికొనలేక పంచ భూతాత్మకమగు నశించు దేహమును భర్తయని తలచుచున్నావు. మాయయందలి సత్వరజస్తమో గుణములు జీవునకు కర్మానుసారముగ సుఖదుఃఖముల నొసగుచుండును. ఇట్టి కర్మానుభవము ఋషులకు దేవతలకును తప్పదు. ఎంత వారును కాలమునకు బలి కావలసినదే. మానవుల మాట చెప్పనేల. ఇట్టి సంసారము మాయాకల్పితమని గుర్తెరిగినవారు ఒకరు పుట్టిన సంతసించరు, మరొకరు మరణించిన దుఃఖించరు. దేహము ప్రారబ్ధము ననుసరించును. కొందరు గర్భముననే, మరి కొందరు బాల్యమునను, యౌవనమున, వార్ధక్యమున మరి కొందరు మృతినొందుదురు. పూర్వార్జిత పుణ్యపాపముల ననుసరించియే సుఖదుఃఖములేమి, స్త్రీపురుషుల సంయోగ వియోగములేమి జరుగుచుండును.

ఒకవేళ పుణ్యకర్మల నాచరించి దుష్కర్మల నశింపజేయవచ్చునేమో గాని కాలము యొక్క బారినుండి తప్పించుకొనుటకు దేవ దానవులకు గూడ తరముగాదు. ఇది వరకు ఎన్నియో జన్మలు నీకును గడచియుండును. నీ వెంతమందికో భార్యవయి యుండవచ్చును. ఈ శరీరము చర్మము, రక్తము, మాంసము, ఎముకలు, శ్లేష్మము, మలము, మూత్రములచే నిండి కడు జుగుప్సితమయి యుండును. ఇట్టి పాంచభౌతిక దేహము వలన నేమి ప్రయోజనము. జన్మ వచ్చినందుకు

Scanned by CamScanner

ప్రతివారును సంసార సాగరము నుండి తరించు మార్గమే చూచుకొనవలయును, అని యిట్లు స్వామివారు ఆ పతివ్రతకు బోధించ ఆమెకు సగము దుఃఖము తగ్గెను. కొంచము జ్ఞానముదయించెను. అప్పుడామె చేతులు జోడించి ఆ సాధువుయొక్క పాదములకు నమస్కరించి స్వామీ! నన్నుద్ధరింపుడు. తరించుమార్గము చూచుకొనుమని సెలవిచ్చితిరి. అదెట్లో నాకు సెలవిండు. అట్లే ఆచరించెద. అని చెప్ప ఆ సాధువు ఆమె వాక్యములు విని ప్రసన్నుడయి స్త్రీలు తరించవలసిన విధానమును చెప్పబోవుచున్నారు. ఆ విషయము పై అధ్యాయమున రాగలదు.

ఇది గురుచరితమున ముప్పదియవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

గీ॥ గురునివద్ద జేరి కుటిలంబులును మాని
పటుతరముగ వారి పాదయుగము
నమ్మియుండు వాడు ననవరతంబాత్మ
పదము గాంచునంచు బలుకు శృతులు

-"గురువాక్సుధారసము"

శ్రీ గురు చరితము

ముప్పది ఒకటవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీ దత్తాత్రేయాయ నమః ఓం శ్రీగణాధిపతయే నమః

ఓం శ్రీ గురుభ్యోనమః

యోగీశ్వరుడు ఆ పతివ్రతతో స్త్రీల ధర్మముల నిట్లు చెప్పుచున్నాడు. ఓ సాధ్వీమణీ నీకు సువాసినుల ధర్మము, విధవాస్త్రీల ధర్మము చెప్పుచున్నాను వినుము. స్కాంద పురాణమున కాశీ ఖండమందు స్త్రీల ధర్మములు విపులముగా చెప్పబడినవి ఆ విషయమునే చెప్పుచున్నాను. పూర్వము కాశీ పట్టణమున అగస్త్య మహర్షి యుండెను. అతని భార్య లోపాముద్ర పతివ్రతారత్నము వారిద్దరు కాశీ పట్టణమునకు అలంకారముగ నుండిరి. వింధ్య పర్వతము అగస్త్యునకు శిష్యుడయి యుండెను. పర్వతములు దేవతారూపమున శిలారూపమునగూడ నుండును. ఒక సమయమున నారదుడు లోకముల పర్యటించుచు వింధ్య పర్వతము వద్దకు వచ్చి నీకు ఎందును కొదవలేదు. కాని ఎత్తులో మాత్రము మేరుపర్వతమునకు తీసిపోదువనెను. అప్పుడు వింధ్యపర్వతమునకు రోషమువచ్చి క్షణమున మేరు పర్వతముకన్న

Scanned by CamScanner

నెత్తుగ పెరుగసాగెను. సూర్య మండలమును దాటి స్వర్గమును సమీపించెను. అందుచే వింధ్యపర్వతమునకు దక్షిణ దిగ్భాగమున సూర్యరశ్మి లేకపోవుటచే ఆదేశమంతయు అంధకార బంధుర మయ్యెను. యజ్ఞములు లోపించెను. అప్పుడు ఋషులందరు ఇంద్రుని సమీపించి జరిగిన వృత్తాంతమును చెప్పిరి. ఇంద్రుడు తాను చేయునది లేక దేవతల వెంట నిడుకొని బ్రహ్మలోకమునకు వెళ్ళి వింధ్య పర్వతము పెరుగుదలను గూర్చి, దాని వలన లోకములకు గలిగిన అనర్థము గూర్చియు బ్రహ్మతో చెప్పెను. అప్పుడు బ్రహ్మదేవుడు ఆలోచించి దేవతలతో నిట్లనెను.

కాశీ పట్టణమున వింధ్య పర్వతమునకు గురువయిన అగస్త్య మహర్షి నివసించుచున్నారు. మీరు వారి వద్దకు వెళ్ళి దక్షిణదిక్కున తగిన సత్పురుషులు లేకున్నారు. మీరు దయతో అచటి వారల నుద్ధరించుటకు గాను అచ్చటకు వెళ్ళి నివసించుడని వారల ప్రార్థించుడు. అప్పుడు అగస్త్యుల వారు దక్షిణదిక్కుకు ప్రయాణము చేయుచు వింధ్య పర్వతమును సమీపించెదరు. అప్పుడు వింధ్యము శిరసా నమస్కరించును. అప్పుడు అగస్త్యుడు నీవికమీద లోకోపద్రవము చేయక భూమిమీద పడియుండుమని ఆశీర్వదించును. మీకార్యము నెరవేరును. అని బ్రహ్మ చెప్ప ఇంద్రుడు బృహస్పతి మొదలగు వారితో కలసి కాశీ పట్టణము వచ్చి అగస్త్యులవారి ఆశ్రమము ప్రవేశించిరి. అగస్త్యుడు బృహస్పతి పురోహితుడు గాగల దేవతలను అర్ఘ్యపాద్యములిచ్చి పూజించెను. అప్పుడు బృహస్పతి దేవతలు వినుచుండనిట్లు చెప్పెను.

Scanned by CamScanner

ఈ లోపాముద్రాదేవితో సమమగు పతివ్రత ఎచ్చటను లేదు. అనసూయ, సావిత్రి, అరుంధతి. శతరూప, పార్వతి, మేనక, సునీతి, మొదలుగాగల జగద్విఖ్యాతి గాంచిన పతివ్రతలకన్న నీమె కడుమిన్న. సందర్భమువచ్చెను కాన ఓ దేవత లారా! మీకు పతివ్రతాలక్షణముల చెప్పెద వినుడు.

భర్తయొక్క ఉచ్ఛిష్ట భోజనము పతివ్రతకు ముఖ్యమగు ఆహారము. భర్తయొక్కయు, అతిథుల యొక్కయు పూజ అహోరాత్రములు చేయుచుండవలయును. భర్త ఆజ్ఞ లేనిదే దానధర్మములు చేయరాదు భర్త నిలుచున్న తాను కూర్చుండరాదు. ఆయన కూర్చుండిన వారి ఆజ్ఞ లేనిదే దానధర్మములు చేయరాదు. భర్త నిలుచున్న తాను కూర్చుండరాదు. ఆయన కూర్చుండిన వారి ఆజ్ఞ ననుసరించి కూర్చుండ వలయును. భర్త నవమానపరచరాదు. భర్తను హరియను భావముతో సేవింపవలయును. శయన కాలమున అతని సుఖింపచేసి అతను నిద్రించిన తరువాత నిద్రించవలెను. భర్తయొక్క పేరు భార్య చెప్పరాదు. భార్య ధరించు కంచుకము భర్త యొక్క శరీరమున కంటరాదు. అట్లయినచో భర్త ఆయుష్యము క్షీణించును. భర్త నిద్ర నుండి లేచుటకు పూర్వమే తాను మేల్కొని గృహమును శుద్ధిపరచ వలయును. శంకరుడను భావముతో అర్ఘ్యపాద్యములిచ్చి భర్తను పూజింపవలయును. భర్తగృహమున ఉన్నపుడు భూషణముల ధరింపవలయును. అతను గ్రామాంతరము వెళ్లినపుడు భూషణముల ధరింపరాదు. భర్త కోపించిన క్షమింపుడని

Scanned by CamScanner

ప్రార్థింపవలయును. అతను కోపమున అనిన మాటల మనసున ఉంచరాదు. భర్త గ్రామాంతరమునుండి రాగా ఎన్ని కార్యములున్నను వాటిని త్యజించి భర్తను ఎదుర్కొనవలయును. భర్త ఆజ్ఞ ననుసరించియే భార్య నడచుకొనవలయును. పరగృహములకు పోరాదు. అట్లొనర్చిన అనేక దోషములు వాటిల్లును. అవసరమైన కార్యముండి వెళ్ళినను వెంటనే రావలయును. స్వతంత్రముతో పరగృహముల చరించు స్త్రీ గుడ్లగూబ అయి జన్మించును.

ఈ లోపాముద్రయను పతివ్రత పరగృహమునకు పొరపాటుగనైన పోదుగాననే ఇంత ఖ్యాతి ఈమెకు వచ్చెను. భర్త యొక్క పూజాద్రవ్యములను తాను స్వయముగ సమకూర్చ వలయును. భర్త చిత్తము ననుసరించి హితమగునటుల పాకము చేయవలయును. భర్త గ్రామాంతర మేగినప్పుడు గోవున కాహారమిడి గోశేషమును భుజింపవలయును. గృహమును శుభ్రముగా నుంచవలయును. భర్త ఆజ్ఞ లేనిదే వ్రతోపవాసముల చేయరాదు. నగరమున ఉత్సవము జరుగుచున్నను వెళ్లరాదు. భర్త సంతోషముగా నున్నపుడు తాను దుఃఖితురాలై యుండరాదు. భర్త విచారముగా నున్నతరితాను హర్షముగా నుండరాదు. రజస్వల అయిన రోజున మౌనముగా నుండవలయును. వేదధ్వని వినరాదు. నాల్గవ రోజున స్నానమొనర్చి భర్త ముఖము చూడవలయును. భర్త గ్రామమున లేనిచో భర్త రూపమును హృదయమున స్మరించి సూర్యుని దర్శించి గృహము ప్రవేశించవలయును. భర్త యొక్క అయుష్యాభి

Scanned by CamScanner

వృద్ధికిగాను కుంకుమ, పసుపు, మంగళసూత్రము మొదలగువాటిని ఆదరముతో ధరించుచుండ వలయును, దరిద్రులతోడను, నీచజాతి స్త్రీలతోడను, పతిని నిందించు స్త్రీలతోడను, పతివ్రత సంభాషించరాదు. అత్తమామల, బావమరదుల, ఆడబిడ్డల త్యజించి విభక్తముగా నుండగోరు స్త్రీ రాబోవు జన్మమున ఆడకుక్క అయి జన్మించును. దిగంబరముగా స్నానముచేయరాదు. రోలురోకలి మొదలగువాటి మీద కూర్చొనరాదు. భర్తతో వివాదమాడు స్త్రీ దుఃఖమనుభవించును. భర్త అభాగ్యుడయినను నపుంసకుడయినను రోగి అయినను అతనిని పతివ్రత దేవునిగ భావించవలయును.

భర్తకు అభిమతములగు భూషణములను వస్త్రములను మాత్రమే ధరింపవలయును. ఇంటికి అవసరమయిన వస్తువులేమి అయిన నున్న తాను స్వయముగ చెప్పరాదు. పిల్లలచే చెప్పించ వలయును. సమక్షమున నెవ్వరు లేనిచో సంజ్ఞతో కావలసిన పదార్థము భర్తయొక్క మనస్సుకు వచ్చునటుల చేయవలయును భర్తకు దైవవశమున నేదిలభించునో అంతమాత్రముచేతనే తానును సంతృప్తి నొందవలయును. ఇరుగుపొరుగు శ్రీమంతుల చూచి భర్త అసమర్థుడని నిందింపరాదు. యాత్రికులు యాత్రకు పోవుచుండ అట్టి ఇచ్ఛ పతివ్రతకు జనించరాదు. పతిసేవయే యాత్రగను పతిపాదోదకమే తీర్థముగను పతివ్రత భావించవలయును. అట్టి పతివ్రతను చూచి త్రిమూర్తులు

Scanned by CamScanner

సంతోషించెదరు. పతికి కోపముతో ప్రత్యుత్తరమిచ్చు స్త్రీ కుక్క అయి జన్మించును. ఆ పై జన్మమున నక్కఅయి గ్రామ బాహ్యమున సంచరించును. అత్తమామల యెదుట పెద్దగా మాటలాడరాదు. పెద్దగా నవ్వరాదు. భర్త కోపించి కొట్టిన, కోపముతో చచ్చిపొమ్మని దూషించినచో ఆ స్త్రీ వ్యాఘ్రమై పుట్టి కష్టమనుభవించును. పరపురుషుల ప్రేమతో చూచు స్త్రీ పుట్టు గ్రుడ్డిదై జన్మించును. భర్త లేకుండ చూచి పిండివంటల చేసికొని భుజించు స్త్రీ గ్రామ సూకరమై జన్మించును. పై జన్మమున కపోతపక్షియై దాని మలమునే అది తినుచుండును. భర్తతో నిష్ఠురముగ మాటలాడు స్త్రీ ఏడుజన్మములు మూగదై పుట్టును. పరపురుషుల కామముతో వీక్షించు స్త్రీ అంగహీనురాలై దారిద్ర్య మనుభవించును. కాన పరపురుషుల పతివ్రతలు కన్నెత్తి చూడరాదు.

భర్త సంతోషించిన త్రిమూర్తులు సంతోషించెదరు. ఋజువాక్యములతో భర్తను సంతోషపరచు వారి పాద సంవాహన మొనర్చుచుండవలయును. స్త్రీకి బంధువులుగాని ఆప్తులుగాని సోదరులుగాని, తల్లిదండ్రులుగాని ఏమియు నీయజాలరు. పతివ్రతకు భర్తవలననే సర్వము లభించగలదు. గురువు, దేవుడు, తీర్థము. సర్వము పతివ్రతకు భర్తయే భర్తజీవించి యుండ స్త్రీ పవిత్రురాలుగ భావింపబడును. భర్త మరణించిన ఆమె అస్పృశ్యురాలుగను, అమంగళిగను, ప్రేతతో సమముగ పరిగణింపబడును. సంతానములేని స్త్రీ కడు దూష్యముగ

Scanned by CamScanner

భావింపబడును. ప్రయాణము చేయువారికి విధవ ఎదురైనచో మరణము తప్పదు, కాని పుత్రవతియగు విధవయైనచో ప్రమాదము లేదు. విధవవలన నాశీర్వచనము నొందరాదు. ఇట్టి దోషము వైధవ్యమున నుండుటచే పతివ్రతలగు స్త్రీలు భర్తతో సహగమన మొనర్చెదరు. భర్త లేనిచో వైభవము లెందులకు పనికివచ్చును? దేహముతో నేమి ప్రయోజనము? చంద్రునివెంట చంద్రిక పోయినరీతిని. మేఘముతో కూడా మెరుపు అస్తమించిన రీతిని పతివ్రత భర్తతో పాటు తన జీవితమును త్యజించును. గాననే శ్రుతి స్మృతులు సహగమనము మహాధర్మమని ప్రతిపాదించినవి. సహగమన మొనర్చు స్త్రీ నలువది రెండు తరముల వారిని తరింపజేయును. భర్తతో సహగమనమునకు పోయెడి స్త్రీ అడుగడుగునకు వెయ్యి అశ్వమేధ యాగముల ఫలము నొందును. ఏస్త్రీ సహగమన మొనర్చునో ఆమెభర్త పాపియై యమపాశములచే గట్టబడి యమలోకమునకు గొనిపోవ బడుచున్నను పతివ్రత తన ప్రభావముచే గరుడుడు సర్పము నీడ్చుకొనిపోవునటుల భర్తను యమపాశములనుండి తప్పించి స్వర్గమునకు గొనిపోవగలదు. యమదూతలు ఆమెను చూచి దూరముగా పారిపోవుదురు.

యమదూతలు మనకు కాలమువలనగాని, మరి ఎవ్వరి వలనగాని భయములేదుగాని పతివ్రతలనిన భయమగును. అని అన్యోన్యము చెప్పుకొందురు. సూర్యుడు తన తీక్ష్ణకిరణముల పతివ్రతమీద ప్రసరింప జేయజాలడు. అగ్ని కాల్చజాలడు. అట్టి పతివ్రత భర్తతో సహస్వర్గమున శాశ్వతసుఖము ననుభవించును.

Scanned by CamScanner

ఏ స్త్రీ సహగమన మొనర్చునో ఆమెకు శరీరమున కెన్నిరోమములు కలవో అన్ని కోట్ల సంవత్సరములు భర్తతో సహ స్వర్గసుఖము లనుభవించగలదు. ఏ కులమున పతివ్రత జన్మించునో ఆ కులము ధన్యము. ఆమె భర్త ధన్యుడు ప్రసంగవశమున దురాచారులగు స్త్రీలను గురించి చెప్పెద వినుడు. వ్యభిచారిణియగు స్త్రీ ఇహపరముల అనర్థమునే పొందును. తాను నరకమున పడుటయేగాక తన పాపముచే స్వర్గముననున్న ఇరువదియొక్క తరముల వారిని గూడ ఘోర నరకముల పడవేయును. పతివ్రత పాదస్పర్శచే భూమి పవిత్రమగును. సూర్యుడు చంద్రుడు తమకిరణములచే పతివ్రతను స్పృశించి పావనులమైతిమని తలంచెదరు. పతివ్రత దృష్టిపడిన మాత్రమున మానవులు పవిత్రులయ్యెదరు. ప్రతియింటను స్త్రీలుకలరుగాని ఏమి ప్రయోజనము. కులము నుద్ధరించెడి స్త్రీ ఏ ఇంట నుండునో అదియే ఇల్లు. పతివ్రత భార్యగా కల జన్మమే జన్మము. ఎన్ని జన్మలయందో పుణ్యము చేసిననే అట్టి పతివ్రత భార్యగాలభించును. అట్టి భార్యవలననే పుణ్యము సిద్ధించును. ఎవని యింట సాధ్వియగు భార్యలేదో వాని గృహము అరణ్యము, వాని జన్మ వ్యర్థము. భార్యలేనివాడు కర్మలకనర్హుడు. గంగాస్నానము వలన వచ్చెడి పుణ్యము పతివ్రతల దర్శనము వలన వచ్చును.

అని ఇట్లు పతివ్రతా ధర్మముల నా యోగీశ్వరుడు ఆ పతివ్రతతో చెప్పెను.

ఇది గురుచరితమందలి ముప్పది ఒకటవ అధ్యాయము సమాప్తము.

Scanned by CamScanner

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ అశ్వత్థ సేవామాదిశ్య పుత్రో యో దాత్ఫలప్రదః।
చిత్ర కృత్ వృద్ధి వంధ్యాయై శ్రీదత్తశ్శరణం మమ॥

తా॥ 60 ఏండ్ల గొడ్రాలి భక్తికి సంతసించి ఆమెకు సంతాన మొసగుట.

ఈ అధ్యాయ పారాయణముచే సంతానము లేని వారికి సంతాన ప్రాప్తి కాగలదు.

గీ॥ పద్మనయను మీది భక్తి యోగంబెల్ల
ముక్తియోగమనుచు మొదలెరుంగు
వారి వారి వారి వారి జేరిన వారి
త్రోవ బోవవలదు దూతలారా.

-శ్రీబమ్మెఱ పోతనామాత్య
శ్రీమదాంధ్రభాగవతము షష్టమస్కంధము

తా॥ కమలాక్షుండగు భగవంతునియందు గల భక్తి యోగము కేవల మోక్షప్రదంబని ముఖ్యముగా దెలిసిన వారున్ను, అట్టి తెలిసిన వారి నాశ్రయించిన వారున్ను, ఆశ్రయించినవారి ననుసరించిన వారున్ను, అనుసరించిన వారిని జేరినవారున్ను, పున్నటువంటి మార్గముననేపోవద్దని యమధర్మరాజు యమదూతలకు ఆజ్ఞాపించెను. అనగా భగవద్భక్తులగు సత్పురుషుల నాశ్రయించిన నాలుగవ మెట్టువారికే యమ బాధ లేకయుండగా అట్టి సత్పురుష సాంగత్యము నిరంతరము జేయువారికి యమ బాధలు లేవని చెప్పనక్కరలేదు. గనుక నిత్యము సత్సాంగత్యము జేయుచుండవలెను.

Scanned by CamScanner

శ్రీ గు రు చ రి త ము

ముప్పది రెండవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీదత్తాత్రేయాయ నమః ఓం శ్రీగణాధిపతయే నమః

ఓం శ్రీ గురుభ్యోనమః

యోగీశ్వరుడు ఆ పతివ్రతతో నిట్లు చెప్పుచున్నారు. కాశీపట్టణమున బృహస్పతి అగస్త్య మహర్షి యొక్క ఆశ్రమమున పతివ్రతా ధర్మములను సహగమన పద్ధతిని చెప్ప దేవఋషులందరు తిరిగి ఇట్లు బృహస్పతిని ప్రశ్నించిరి. మహాత్మా మీరు సహగమనము మహాధర్మమని చెప్పితిరి. ఒకవేళ భర్త దూరదేశమున మృతినొందును. లేదా భర్త మరణించు సమయమునకు భార్య గర్భవతిగగాని, పసిబాలుని తల్లిగగాని యుండినచో సహగమన మెట్లు చేయనగును. ఈ సంశయమును వారింపుడని ప్రశ్నించ బృహస్పతి ఇట్లు చెప్పుచుండెను.

దేవతలారా! వినుడు. శవము లభించని పక్షమునను, భార్య గర్భవతిగ నున్నను, స్తన్యపాన మొనర్చు పసిబాలుడున్నను సహగమన మొనర్చరాదు. అట్లొనర్చిన దోషమే వాటిల్లును. అట్టి

Scanned by CamScanner

స్త్రీ యావజ్జీవ వైధవ్యమును పరిపాలించవలయును, అట్లొనర్చిన సహగమనము చేసిన ఫలము రాగలదు. భర్త మరణించిన తరువాత స్త్రీలు కేశములనుంచుకొనరాదు. అట్లొనర్చినచో ఆమె కేశములు భర్తకు పాశములగును నిత్యము శిరస్స్నాన మొనర్చవలయును. దినమునకొక పర్యాయమే భుజించవలయును. శాకాహారమయినను, ఫలాహారమయినను, క్షీరపాన మయినను చేసి జీవించవలయును. ప్రాణములు నిలుచుటకు ఎంత అవసరమో అంతమాత్రమే భుజింపవలయును. మంచమున పరుండరాదు. మంగళస్నానముల చేయరాదు. గంధ పుష్ప తాంబూలముల విసర్జించవలయును. సంతానములేని విధవలు భర్తకు పితృతర్పణాదులు తిలలతో నాచరింపవలయును. దేవుని పూజించునపుడు తన భర్తృరూపమున భావించి పూజింపవలయును. వ్రతోపవాసముల యథాశక్తి నాచరింపవలయును. తన భర్తకు ప్రియమయిన వస్తువుల బ్రాహ్మణులకు దాన మివ్వవలయును. మాఘ, కార్తిక, వైశాఖ మాసములయందు స్నానాదిధర్మముల నాచరించవలయును. వైశాఖమాసమున జలదానము, కార్తిక మాసమున దీపదానము, మాఘమాసమున ఘృతదానము చేయుచుండ వలయును. ఎండకాలమున నిర్జల స్థలముల చలివేంద్రముల నేర్పాటు చేయువలయును. శివుని పూజింపవలయును. శివుని అభిషేకమునకు గాను జలమును తీసికొని ఇవ్వవలయును. అతిథులకు యథాశక్తి అన్నదానమును చేయుచుండవలయును. తీర్థయాత్ర లొనర్చువారికి ఛత్రపాదుకల

Scanned by CamScanner

నొసంగవలయును. బ్రాహ్మణులకు ఉదకపాత్రములను కదళీఫలములను, గుడోదకములు దాన మొనర్చుచుండ వలయును. ఏ దానము చేసినను భర్త యొక్క నామమును ఉచ్చరించి సంకల్పపూర్వకముగా చేయవలయును. కాంస్య పాత్రనిండ నెయ్యి యుంచి బ్రాహ్మణునికి దాన మొనర్చుచుండవలయును.

తాను భూమియందు శయనించుచు మంచమును బ్రాహ్మణునికి దాన మొనర్చవలయును. శక్తి యుండిన సాలంకృత గోదానము చేయవలయును. ఖర్జూరంబులు, అపూపములు, శక్తి ననుసరించి బ్రాహ్మణునకు ఇచ్చుచుండవలయును, చలికాలము శీతనివారణము కొరకు, కట్టెలు, కంబళ్ళు, మొదలగు వాటిని దానము చేయుచుండవలయును. శక్తిగల వారు సంవత్సరగ్రాసముతో సద్బ్రాహ్మణునకు గృహదాన మొనర్చ వలయును. గంధపుష్పములతో కేశవుని పూజింపవలయును. పార్వతీపరమేశ్వరులకు రుద్రాభిషేకవిధిగ పూజలు చేయుచుండ వలయును. శివాలయములందు శంకరునికి ప్రీతిగ దీపమాల లర్పించ వలయును. రవికలు తొడగరాదు. తెల్లని వస్త్రమునే ధరించవలయును. ఎఱ్ఱని వస్త్రములు, నల్లని వస్త్రములు, చిత్రవర్ణములుగల వస్త్రములు ధరించిన దోషము వాటిల్లును. పుత్రవతి అయినచో పుత్రుని ఆజ్ఞ ప్రకారము నడుచుకొనవలయును. ఈ విధముగ వేదశాస్త్రములందు చెప్పబడిన రీతిని ఎవ్వరాచరింతురో అట్టి వారికి గూడ సహగమనము ఆచరించిన ఫలము వచ్చును.

Scanned by CamScanner

అట్టి స్త్రీ తన పుణ్యప్రభావములచే తన భర్త నరకమునున్నను అతనిని స్వర్గమునకు తీసికొనిపోగలదు. పతివ్రతయగు స్త్రీ భాగీరథితో సమానము. ఆమెభర్త శంకరునితో సమానము. గాన నిట్టి దంపతులే లోకపూజ్యులు.

అని ఇట్లు బృహస్పతి దేవతలతో చెప్పెనని ఆ యోగీశ్వరుడు పతివ్రతతో చెప్పి, అమ్మా నీకు చెప్పవలసినదంతయు చెప్పితిని నా వాక్యములు వింటివి. రెండు మార్గములు పురుషార్థ సాధనములే. ధైర్యమున్నచో సర్వోత్తమమగు సహగమన మాచరింపుము. లేనిచో వైధవ్య ధర్మాచరణ మాచరింపుము. అట్లయినను నీవు కృతార్థురాలవు కాగలవు. అని చెప్పి తన హస్తమును ఆమె శిరమున నుంచిరి.

అప్పుడామె వినయముతో నాతపసితో ఇట్లనుచుండెను.

స్వామీ! యోగీశ్వరా! మీరే నాకు తల్లిదండ్రులు. నేను విదేశమునకు వచ్చితిని. బంధువు లెవ్వరు నాకిచట లేరు. మీరే అంతకాల బంధువులుగను, స్నేహితులుగను, ఆప్తులుగను, నాభాగ్యమున తటస్థించితిరి. మీరు రెండు మార్గములను నాకు సూచించితిరి. అసిధారతో సమమగు వైధవ్య ధర్మములు కష్టసాధ్యముగ గన్పట్టుచున్నవి. యౌవనమున నున్న నేను, ఈ కలియుగమున నిందాపవాదములకు పాత్రురాలనగుట కిష్టములేదు, గాన భర్తతో సహగమన మొనర్చుటయే నాకు

Scanned by CamScanner

సమ్మతము. అని చెప్పి వారి పాదములకు నమస్కరించెను. యోగీశ్వరుడు ఆమెను లేవదీసి అభయమిచ్చి అమ్మా అట్లయిన సహగమన మొనర్చుము. భర్తయొక్క స్థానము పొందుటయే సమ్మతమేని, నేను చెప్పినటుల చేయుము. నీవు గురుమూర్తిని చూడవలయునని భర్త యొక్క ఆరోగ్యము నపేక్షించి భక్తితో నింతదూరము వచ్చితివి. విధి నెవ్వరు తప్పించగలరు. కాలము దుర్జయము. బ్రహ్మాదులుగూడ కాలము దాటజాలరు. బ్రహ్మలిఖితము అపరిహార్యము. దుఃఖించి యేమి ప్రయోజనములేదు.

హరిశ్చంద్రుడంతటి వాడు చండాలుని గృహమున నీరు మోసెను. బలి పాతాళమునకు త్రొక్కబడెను. రావణుడంత వాడు కాలముచే కబళింపబడెను. దుర్యోధనుడు బంధుసమేతముగా భారతయుద్ధమున కాలగ్రస్తుడయ్యెను. స్వచ్ఛంద మృత్యువు అయిన భీష్ముడు యుద్ధమున పడవేయబడెను. పరీక్షిత్తు సర్పముచే కఱవబడెను. అనంతావతారములే పుట్టి పుట్టి లయము నొందుచుండును. మానవులు, దానవులు దేవతలు అందరు కాలమున కధీనులే. కాలము అందరిని జయించును. కాలము నెవ్వరు జయింపజాలరు. కాననే కాలమజేయమందురు. కాలము అందరిని జయించునది అయినను అట్టి కాలమును జయించగల శక్తి గురుమూర్తికి మాత్రము కలదు. కాని ఆ గురుమూర్తియు, భావికులపట్ల ప్రసన్నుడగును. అమ్మా నీకొకమాట చెప్పెద అట్లు చేయుము. సంగమమున గురుమూర్తి యున్నారు. నీవా

Scanned by CamScanner

ఇంతదూరము వచ్చితివి. కాన వారిని దర్శించి మాత్రము నీవు నీప్రియునితో అగ్నిప్రవేశమొనర్చుము, అని చెప్పి కొంత భస్మమును ఆశవమునకు పూసి నాల్గు రుద్రాక్షలు నామె కొసంగి ఆమెతో రెండు కర్ణములకును రెండు రుద్రాక్షలు కంఠమునకును కట్టుము. ఇంకొకమాట చెప్పెద, నీవు గురుదర్శనమునకు వెళ్ళినపుడు శిష్యులు వారి పాదములకు రుద్రాభిషేకము చేయుచుందురు. ఆ తీర్థము నీవు చల్లుకొని ఈ ప్రేత సర్వాంగములపై చల్లుము. సువాసినులకు వాయనము లొసంగుము. బ్రాహ్మణులకు యథాశక్తి దానము లొనర్చి సహగమన మొనర్పుమని ఆయోగి చెప్పి అచ్చటినుండి వెడలిపోయెను.

ఆ పతివ్రతయు వారు చెప్పినటుల షోడశకర్మాధికారి యగు బ్రాహ్మణుని రప్పించి తాను స్నానమొనర్చి పట్టువస్త్రము ధరించి అలంకార మొనర్చుకొని భర్తశవమునకు చేయవలసిన ఔపాసనాది సంస్కారముల జరిపించితానే, చేత నగ్గిపూని, శవమును నదీతీరమునకు గొనిపోవుచుండెను. తారుణ్యముతో భూషణ భూషితురాలై ఆమె లక్ష్మివలె ప్రకాశించుచుండెను. వేలకొలది స్త్రీలు అచటకు వచ్చి ఆమె దృఢనిష్ఠకు సంతసించి తలలూవుచుండిరి. కొంతమంది అయ్యో ఎంత దురదృష్టవంతురాలు, ఏమియు సుఖమెరుగదు, ఆనందముతో భర్తతో శరీరము నగ్నియందర్పింప బోవుచున్నది అనిరి. మరికొంతమంది ఆమెకు బోధించెదము, వ్యర్థముగా ప్రాణము

Scanned by CamScanner

లర్పించుట ధర్మముగాదు, పుట్టినింటికి బొమ్మనెదము. అని ఆలోచనలు సలుపుచుండిరి. కొంతమంది నిజమైన పతి వ్రతయన నీమెయే. ఈమె ఎంత ధన్యురాలు. ఈమెను కనిన తల్లిదండ్రులెంత ధన్యులో. సహగమనముచే నిరువదియొక్క తరముల తరింపజేయుచున్నది.అని ప్రశంసించుచుండిరి. ఆమె శవమును వాహకుల ద్వారా నదీతీరమునకు తెచ్చెను. అచ్చట చితి ఏర్పరుపబడెను. ఆమె ముత్తైదువలకు వాయనము లొసగెను. కంఠసూత్రములు, కుంకుమ, పసుపు, కాటుక వీటితో కూడా మూసి వాయనములిచ్చెను. బ్రాహ్మణులకు ద్రవ్యదానము చేసి అందరిని ప్రార్థించి నమస్కరించి చిరునవ్వుతో ఆజ్ఞ యిండు నేను పితృగృహమునకు పోయెద. దీపావళి సమీపించుచున్నది. అందుకుగాను తల్లిదండ్రులు నన్నాహ్వానము చేయుచున్నారు. శంకరుడు నాకు తండ్రి. గౌరియే నాకు తల్లి అని ఇట్లు గ్రామస్థులతో చెప్పి తన వెంటవచ్చిన వారితో మీరు మీ గ్రామములకు పొండు. చింతించకుడు. అత్తమామ లడిగినచో సుఖముగ నిచ్చట నున్నామనుడు. లేనిచో వారల చంపిన పాపము మీకు రాగలదు. అని చెప్ప వారందరు దుఃఖనిమగ్నులైరి. అప్పుడామె యోగి చెప్పిన వాక్యముల స్మరించి వారిచ్చిన రుద్రాక్షల రెంటిని శవము కర్ణములకును మరిరెంటిని కంఠమునకు కట్టి అచట బ్రాహ్మణులతో ఓ బ్రాహ్మణులారా! నాకొక సంకల్పము గలదు. మీయాజ్ఞ అయినచో నేను గురుమూర్తిని దర్శించి వచ్చి సహగమన మొనర్చెదనని వారల ప్రార్థించ వారును అమ్మా

Scanned by CamScanner

తొందరగా రమ్ము. అస్తమయమునకు పూర్వమే శవమునకు సంస్కారము జరుపుట ధర్మము. అని చెప్పిరి. వారి యాజ్ఞతో నామె శ్రీ నృసింహసరస్వతీస్వామి వారున్న సంగమ క్షేత్రమునకు ప్రయాణమయ్యెను.

అనేకమంది స్త్రీలు పురుషులు కుతూహలముతో నామె వెంట వచ్చుచుండిరి. ఆమె స్వామివారి దర్శనమునకు పోవుచు ఇట్లనుకొనుచుండెను. స్వామీ! నేను దౌర్భాగ్యురాలను, కాననే నన్ను పేక్షించితివి. నీవు శరణాగత రక్షకుడవు. దాతవు గూడను. నీకీర్తి జగద్విఖ్యాతము.కాని దురదృష్టురాలనగు నాయందు నీకనుగ్రహ మెట్లు రాగలదు. నీవు ఇచ్ఛా మాత్రముచే జగత్తును సృజించ సమర్థుడవు. స్థితి కాలమున పోషింతువు, ప్రళయ కాలమున లయింప జేయుదువు. విశ్వపాలకుడవు. త్రిమూర్తి స్వరూపుడవు. అష్టసిద్ధులు, నవనిధులు నీకు దాస్య మొనర్చుచుండును. కాని నేను కుబుద్ధినగుట చూచి నన్ను పేక్షించితివి. లోకమున ఎవరైన నొకరికి అపకారము చేసినచో వారు రాజునకావిషయము చెప్ప రాజు దండార్హుని దండించును. రోగగ్రస్తుడగు వాడు వైద్యుని శరణు పొందవైద్యుడు తగిన ఔషధ మొసంగి రోగ నివారణ చేయును.అ ట్లే నీవు త్రిమూర్తి స్వరూపుడవు. భక్త జనాధారుడవని నీ కీర్తి విని ఇంతదూరము వచ్చితిని. నిన్నే స్మరించుచు స్వకీయుల గూడ మరిచి ఇరువది గ్రామముల దాటి నీ దర్శనముచే నా భర్తకు ఆరోగ్యము గలుగ గలదను ఆశతో

Scanned by CamScanner

వచ్చితి. ఇందు నాదేమి అపరాధము గలదు. నాతో సమానులగు స్త్రీలు వారి వారి భర్తలతో పుత్రపౌత్రులతో సుఖించుచున్నారు. నేను దురదృష్టురాలను. శిలతో సమమగు నాయందు మీకృప ఎట్లు ప్రసరించును. నా కోరిక లన్నియు నెరవేరెను. మనోరథము ఫలించెను. నీఖ్యాతియు లోకప్రసిద్ధిగాంచెను. మీయాజ్ఞగైకొని మీకీర్తిని తీసికొని భర్తతో పరలోకమునకు పోయెద. అని ఇట్లు చింతించుచు సంగమమును సమీపించి అచ్చట అశ్వత్థమూలమున కూర్చునియున్న స్వామివారిని చూచి దూరమున నుండి సాష్టాంగముగా నమస్కరించెను.

అప్పుడు వారు సువాసిని! నీవు దీర్ఘసౌభాగ్యవతివి కమ్మని దీవించిరి. మరల నమస్కరించ అష్టపుత్రవతివి కమ్మనిరి. అచటి వారందరును పక పక నవ్వుచు స్వామీ! ఈమె భర్త మరణించెను! శవమును శ్మశానమున నుంచి మీ యాజ్ఞను గైకొని భర్తతో సహగమన మొనర్చగలందులకుగాను నీమె వచ్చెనని చెప్పిరి. అప్పుడు స్వామివారు నవ్వి ఈమెకు స్థిర సౌభాగ్యముండ భర్త ఎటుల మరణించెను. నానోట నసత్యమెన్నడు రాజాలదు. శవమును తీసికొనిరండు చూచెదమనిరి. వెంటనే కొంతమంది స్వామివారి శిష్యులు పరుగెత్తుకొని పోయిరి. ఇంతలో నలుగురు బ్రాహ్మణులు అచటకు వచ్చి స్వామివారి పాదములకు రుద్రసూక్తముతో నభిషేక మొనర్చి స్వామివారిని షోడపశోపచారములతో పూజించిరి. ఇంతలో బ్రాహ్మణులు శవమును తెచ్చి గురుసన్నిధానమున నుంచిరి,

Scanned by CamScanner

అప్పుడు స్వామివారు శవముమీది కప్పబడిన వస్త్రమును బంధనముల తొలగింపజేసి, తమ శిష్యులద్వారా పాదతీర్థమును శవముమీది చల్లించిరి. అనంతరము వారు కృపాదృష్టితో ఏకాగ్రముగా శవమువైపు దృష్టి ప్రసరింపజేసిరి. వారి అమృతదృష్టి పడుటతోడనే శవమునందు చైతన్యము ప్రవేశించెను. జీవము వచ్చెను. అవయవముల కదల్చుచు నిద్రపోయి లేచినవాని వలె నా బ్రాహ్మణ కుమారుడు సావధానుడై లేచి కూర్చుండి సిగ్గుపడుచు ఇదియేమిటి? నావస్త్ర మేమయ్యెను? నగ్నుడనైయుంటి నెందులకు? అని అనుచుండ భార్య వానికి వస్త్ర మిచ్చెను. ఆ వస్త్రము ధరించి ఆ బాలుడు కూర్చొని తన భార్యతో ఇదియేమిటి? నన్నెక్కడకు తెచ్చితివి? ఈ యతీశ్వరులెవరు? ఇంత నిద్ర నాకెటుల వచ్చెను. నన్నెందులకు లేపవయితివి? అని ప్రశ్నించ ఆమె చిరునవ్వులు నవ్వుచు భర్తతో జరిగిన వృత్తాంతమంతయు చెప్పెను. భార్యాభర్త లిరువురు లేచి స్వామివారి పాదములయందు శిరముంచి ఆనందాశ్రువులచే పాద ప్రక్షాళన మొనర్చిరి. అచట కూడిన జనులందరు ఆనందభరితులైరి. ఆ దంపతులు స్వామి వారి నిటుల స్తుతించిరి.

స్వామీ! మేము పాపాత్ములము. ఓ త్రిమూర్త్యవతారా మీ పాదముల మరచితిమి. మీరు జగద్గురువులు. శరణాగత వరవ్రతులు. సచ్చిదానంద స్వరూపులు! పరాత్పరా! త్రాహిత్రాహి. గురునాథా! కృపాబ్ధే! భక్తాభీష్ట వరప్రదా, జయజయ. త్రాహిత్రాహి.

Scanned by CamScanner



మీరు శంకరులు. భక్తుల రక్షించుటకుగాను ఇట్లు మానవులై అవతరించితిరి. ఓ దేవశిఖామణీ భక్తుల నిరంతరము ఆపదలనుండి మీరు రక్షించుచుందురు. సర్వభూతాంతర్యామీ! దేవా! మీకు నమస్కారము. మీరు మాయను నడపించువారలు. మనోవాక్కులకగోచరులు. ఈ త్రిభువనములు మీలీలలే. మాకు జన్మలేకుండునటుల చేయుడు. మీరు నిష్కళంకులు, జీవమాత్రుల

Scanned by CamScanner

కృపతో రక్షించువారలు. ఇహపరముల నొసంగువారలు చిన్మాత్రాకారులు, కరుణాసాగరులు. స్వామీ! నృసింహసరస్వతి మాయపరాధముల క్షమించి రక్షింపుడని భక్తితో దంపతులు స్తుతించ స్వామివారు సంతసించి ఇట్లనిరి. మీదోషములన్నియు పోయెను. మీరు పూర్ణాయుష్మంతులై అష్టపుత్రుల బడసెదరు. దేహాంతమున ముక్తి పొందగలరు అని ఆశీర్వదించిరి.

అక్కడివారందరు జయజయ ధ్వానములు చేసి స్తుతించిరి. అందొక ధూర్తుడగు బ్రాహ్మణుడు స్వామివారిని గూర్చి స్వామీ! నాకొక సంశయము గలిగెను. నివారించుడు, వేదశాస్త్రములు బ్రహ్మలిఖితము తప్పదని చెప్పుచున్నవి. ఈ బ్రాహ్మణుడపమృత్యువుచే మరణించక రోగగ్రస్తుడయి మరణము నొందెగదా! కాలమృత్యువుగదా! తిరిగి ఎట్లు జీవించెను? బ్రహ్మలిఖిత మేమయ్యెను? అని ప్రశ్నించ స్వామివారు ఆ బ్రాహ్మణునితో నిట్లనిరి. ఈ బ్రాహ్మణునకు ఈ జన్మమున బ్రహ్మలిఖితము ముప్పది సంవత్సరములైనను ముందు రాబోవు జన్మమున శతాయుష్మంతుడు కానున్నందున బ్రహ్మను ప్రార్థించి రాబోవు జన్మయందలి శతాయుష్యము ఈ జన్మకు సంక్రమించునటుల చేసితినని చెప్పిరి. అచ్చటివారందరు. స్వామివారి అమానుష్యమైన అత్యద్భుతమగు ప్రభావమునకు సంతసించి వారి వారి గృహములకు వెళ్లిరి. స్వామివారు ఖ్యాతి దిగంత విఖ్యాతమయ్యెను దంపతులు స్నానమొనర్చి స్వామి వారిని భక్తితో పూజించిరి

Scanned by CamScanner

ఇంతలో సూర్యాస్తమయము కాగా గురుమూర్తి ఆ దంపతులతో గూడా గాణగాపురమున నున్నమఠమునకు వచ్చిరి. ఇట్టి గురుచరితము నెవరు భక్తితో విందురో, పఠింతురో వారలకు గురుమూర్తి సమస్త కోరికల నిచ్చును. అని ఇట్లు సిద్ధముని నామధారకునితో చెప్పెను.

ఇది గురుచరితమున ముప్పదిరెండవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ విధవాధర్మమాదిశ్య అనుగమంచాక్ష భస్మతః।
అజీవయ న్మృతం విప్రం శ్రీదత్తశ్శరణంమమ॥

తా॥ స్వామివారు పతివ్రత యొక్క భక్తికి సంతసించి మరణించిన ఆమె భర్తను జీవింపజేయుట.

నోటు: 30,31, 32, కలిపి పారాయణము చేయవలెను.

శ్లో॥ మనోగతి రవిచ్ఛిన్నా హరౌప్రేమ పరిప్లుతా।
అభిసంధి వినిర్ముక్తా భక్తి ర్విష్ణు వశంకరీ॥

-నారద పాంచరాత్రము

తా॥ మనస్సు ప్రేమార్ద్రమై తైలధారారూపంబున నిష్కామముతో భగవంతుని వంకకు నిరంతరము ప్రవహించుట భక్తి యగును.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

ముప్పది మూడవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

నామధారకుడు సిద్ధముని పాదములకు నమస్కరించి భక్తి యుక్తుడయి స్వామీ! గురుమూర్తి బ్రాహ్మణ దంపతులతో కలసి మఠమునకు వచ్చిరని చెప్పితిరి. పై కథావృత్తాంతమును చెప్పుడని ప్రార్థించ సిద్ధముని ఇటుల చెప్పుచున్నారు.

మరునాడుదయము దంపతులు గురుమూర్తివద్ద చేతులు జోడించుకొని కూర్చుండియుండిరి. అప్పుడా పతివ్రత స్వామీ! నేను దుఃఖముతో బాధపడునపుడు ఒక యతివచ్చి కొన్ని ధర్మముల నుపదేశించి నాల్గు రుద్రాక్షల నొసగెను, ఆ రుద్రాక్షలను నాభర్త చెవులకు, కంఠమునకు, రెండేసి కట్టుమని, స్వామివారి పాదతీర్థముచే శవమును ప్రోక్షించుమనియు, గురుమూర్తి దర్శనమొనర్చి సహగమనము చేయుమనియు చెప్పి వెడలెను. ఇప్పటికి ఆ రుద్రాక్షలు నాభర్త కంఠమున నున్నవి. వారెవరో తెలియదు అని అనెను. అప్పుడు స్వామివారు నవ్వుచు మీభక్తికి చూచి నేనే ఆ రూపమున వచ్చితిని. రుద్రాక్షల మహిమ అద్భుతము సుమా! నీవు భక్తురాలవు గాన రుద్రాక్షల మహిమ చెప్పెద వినుము.

Scanned by CamScanner

శ్రద్ధతోగాని, శ్రద్ధలేకగాని రుద్రాక్షల నెవ్వరు ధరింతురో వారిని పాపము స్పృశించదు. రుద్రాక్ష 'ధారణముచే కడు పుణ్యము సిద్ధించునని శ్రుతిస్మృతులు చెప్పుచున్నవి. సహస్ర సంఖ్యాకములైన రుద్రాక్షల నెవ్వడు ధరించునో వాడు రుద్రునితో సమానుడు. సహస్రము లభించనిచో రెండు భుజములయందును పదునారు, పదునారును శిఖయందొకటియు చేతులకు ఇరువదినాల్గు, కంఠమున ముప్పదిరెండు చెవులయందు ఆరు, ఆరు, మస్తకమున నలుబదిరెండు. వక్షస్థలమున నూటెనిమిది ఇట్లెవడు ధరించునో వాడు కుమారస్వామితో సమానుడు. రుద్రాక్షలతోపాటు ప్రవాళములు, స్ఫటికములు, వైడూర్యములు, మౌక్తికములు కలిపియు మాలగ ధరించవచ్చును. రుద్రాక్షలు ధరించువారికి సద్గతి నిశ్చయము. రుద్రాక్షమాలతో జపమొనర్చుటచే అనంతఫలములభించును. రుద్రాక్షలు ధరించనివాని జన్మ వ్యర్థము. రుద్రాక్షలు చెవులయందు ఆభరణముగ ధరించి స్నానమొనర్చుటచే గంగాస్నాన ఫలము లభించును. రుద్రాధ్యాయముచే రుద్రాక్షల నభిషేకించిన రుద్రుని పూజించిన ఫలము వచ్చును. రుద్రాక్షలలో ఏకవక్త్రములు పంచవక్త్రములు, ఏకాదశ ముఖములు ఇట్లనేక రకములుండును. రుద్రాక్షలు ధరించుటచే చతుర్విధ పురుషార్థములు సిద్ధించును. ఈ రుద్రాక్షల మహిమ తెలియ గలందులకు ప్రాచీనమైన ఆఖ్యానమును చెప్పుచున్నాను వినుము.

పూర్వము కాశ్మీరదేశమున భద్రసేనుడను రాజు గలడు.

Scanned by CamScanner

అతనికి సుధర్ముడను పేరుగల మంత్రి గలడు. రాజుకు తారకుడను కుమారుడును, మంత్రికి సద్గుణుడనువాడును జన్మించిరి. ఆ బాలురు చిన్ననాటి నుండియు అన్యోన్యము స్నేహితులై కలసి క్రీడించుచుండిరి. కలసియే చదువుచుండిరి. బాలురిద్దరు బాల్యమునుండియే రుద్రాక్షలు ధరించుచు భస్మత్రిపుండ్రములను ధరించి నియమముతో శివుని పూజించు చుండిరి. తల్లిదండ్రులు బంగారు ఆభరణములచే అలంకరించినను వాటిని త్యజించి రుద్రాక్షలనే ఆదరముతో ధరించుచుండిరి. ఇట్లుండ ఒకదినమున వారి ఇంటికి పరాశరమహర్షి దైవవశమున వచ్చెను. రాజు మహర్షిని అర్ఘ్యపాద్యములతో పూజించి సింహాసనమున కూర్చుండబెట్టి స్తుతించి, చేతులు జోడించుకొని వారితో నిట్లు విన్నపము చేసికొనుచున్నాడు.

మునీశ్వరా! మా పిల్లలకు ఏమి అయిన పిశాచ మావేశించెనేమొ తెలియదు. మేము ఆభరణముల నలంకరించ వాటిని దూరముగా పారవేయుచున్నారు. రుద్రాక్షలనే ఎప్పుడు ధరించుచున్నారు. మా మాటల వారలు లక్ష్యము చేయుటలేదు. మీరు భూతభవిష్యత్తులు తెలిసిన మహానుభావులు. మీరు చెప్పిన విందురేమో! ఈ పిల్లల పూర్వజన్మ వృత్తాంతమును మాకు దయతో సెలవిండని ప్రార్థించెను. అప్పుడు పరాశరముని ఆ రాజుతో ఇట్లు చెప్పుచుండెను.

రాజా! నీకుమారుని యొక్కయు, మంత్రికుమారుని


Scanned by CamScanner

యొక్కయు విస్మయకరమైన పూర్వజన్మ వృత్తాంతమును చెప్పెద వినుము. అది వినిన ఈ పిల్లలు రుద్రాక్షలు ప్రేమతో ధరించుటకు కారణము నీకే తెలియును.

పూర్వము నందిగ్రామమున నొక వారవనిత కలదు. ఆమె రూపలావణ్యములు వర్ణనాతీతములు. ఐశ్వర్యమున కంతులేదు. నవయౌవనమున నుండియు వేశ్యఅయినను పతివ్రతయను కీర్తి నొందెను. అన్నవస్త్రములచే సాధువుల నారాధించును. ఆమె తన భవనమున కెదురుగా నొక నాట్యమండపమును నిర్మించెను. అచ్చట సర్వాభరణ భూషితురాలై సఖీజనముతో కలసి నిత్యము నృత్య మొనర్చుచుండును. ఆమె ఒక కుక్కుటమును ఒక మర్కటమును ప్రేమతో ఆ నాట్యమంటపమున పోషించుచుండెను. ఆమె శివభక్తురాలగుటచే వాటికి కంఠమున నలంకారముగ రుద్రాక్షమాలలు కట్టి వాటికి గూడ నృత్యకళ నేర్పుచుండెను. ఇట్లుండ ఒక గొప్ప శివభక్తుడగు వైశ్యుడు రుద్రాక్షమాలల ధరించి భస్మభూషితుడై రత్నకంకణములచే శోభిల్లెడి తన హస్తమున నొక దివ్యమైన రత్నలింగమును ధరించి ఆ మార్గముననే పోవుచుండ ఆ వేశ్యాంగన అతనికి నమస్కరించి గౌరవముగా తీసికొనివచ్చి నాట్యమంటపమున కూర్చుండబెట్టెను. ఆమె వైశ్యునివద్ద నున్న కంకణమును, రత్నలింగమును చూచి వాటిని అతనివలన తీసికొనవలయునని కోరి తన చెలికత్తెతో నిటుల చెప్పెను.

నీవు ఆ షావుకారు ఆ రత్నలింగమును అమ్మునేమో

Scanned by CamScanner



తెలిసికొనుము, నేను దానిని వెల చెల్లించి తీసికొందును. లేదా అతనికి నాతో సుఖించ కోరికయున్నచో మూడురోజులతనికి భార్యయై సుఖమిచ్చెద అడుగుమనెను. అపప్పుడా చెలికత్తెవైశ్యునితో ఆ విషయము చెప్ప ఆ వైశ్యుడు నవ్వి ఆమె పతివ్రతయని పేరుపొందినది. అట్టి మీ నాయిక మూడు దినములు దృఢవ్రతురాలై పత్నీసుఖమిచ్చిన నేనీ లింగమును, కంకణమును నిచ్చెద కాని మీరు వ్యభిచారమే వృత్తిగా గలవారు మీవాక్యము సత్యమని ఎట్లు నమ్మగలం? లోకుల మోసగించు మీజాతికి ధర్మమెక్కడిది. దినమున కొకనిని మీరు వరించెదరు. అని యన ఆ వేశ్యకాంత అతనితో నేను నిజముగ మూడు దినములు మీకు మనో వాక్కాయములతో ధర్మపత్నినయి యుండి రమింపజేసెద. ఇందులకు సూర్యచంద్రులే సాక్షులు అని చెప్పుచు ఆ లింగముపై చేయి యుంచి ప్రమాణము చేసెను. దానిని నమ్మి అతను ఆ

రత్నకంకణమును ఆమె చేతి కిచ్చుచు, ఈ లింగము నాకు ప్రాణముతో సమము. దీనికి హాని సంభవించిన నేను ప్రాణముల త్యజించెదను గాన భద్రముగా నుంచుమని చెప్పెను. ఇంతలో సూర్యుడస్తమించెను. ఆమె వైశ్యుని శయనాగారమున కాహ్వానించెను. వైశ్యుడామెతో ఈ లింగము పవిత్రమైనది గాన రతి సమయమున ఆ స్థానమున నుండ తగదని చెప్ప ఆమె ఆ లింగమును నాట్యమండపముననే మధ్యస్తంభ సమీపమున భద్రపరచి వైశ్యునితో సహ తన శయన గృహము ప్రవేశించెను.

వారు గృహమున క్రీడాసక్తులయి యుండ దైవ వశమున నాట్య మండపమునకు నిప్పంటుకొనెను. క్షణములో నా మంటపము కర్పూరము వలె దగ్ధమయ్యెను. అది చూచి వైశ్యుడు హాహాకార మొనర్చుచు వచ్చి నా ప్రాణలింగము నశించ నేనెట్లు బ్రతుకగలనని దుఃఖించెను. సమీపస్థులు నిప్పు చల్లార్చి చూచిరి, గాని లింగము కనిపించదాయెను కాలిపోయెను. దానితో పాటు అక్కడ కట్టిన కుక్కుట మర్కటములు కూడ భస్మమైపోయెను. వైశ్యుడు విలపించుచు, కాష్ఠములచే చితిపేర్చి అగ్ని ప్రజ్వలింపచేసి యందు దుమికి మరణించెను. నాగరికులందరు విస్మయముతో దుఃఖించుచుండిరి. అప్పుడా వేశ్య హాదైవమా ఏమి ఆయెను! నాకు ఈ దినమున పతిహత్య సంభవించెను. నా ప్రాణేశ్వరుడు నశించిన నేనెట్లు బ్రతుకగలను నేను పతివ్రతనని ప్రసిద్ధినొందితి కాన నేనిప్పుడు అగ్నియందు నితనితో సహగమన మొనర్చుట

ధర్మము అని నిశ్చయించి అచ్చటనున్న బ్రాహ్మణులకు నమస్కరించి తనకున్న భూషణముల వస్త్రముల ధనముతో సహా దానమొనర్చి, చందనకాష్టములచే అగ్నిని ప్రజ్వలింపజేసి నేను భర్తతో సహా సహగమన మొనర్చుచున్నాను. ఆజ్ఞ యిందని అచటివారల ప్రార్థించెను. ఆమె మాటలు విని ఆమె బంధువులు సోదరులు ఇదియేమి ధర్మము? మతి హీనురాలా! మనము వేశ్యకులము వారలము గదా, అసంఖ్యాకులు మనగృహములకు వచ్చెదరు. ఇతనే నీకు భర్త ఎట్లు కాగలడు? వేశ్యా ధర్మము నీకు తెలియదు. రోజుకొక నూతనుడు మనతో రతిచేయ వచ్చుచుండును. లింగమేమిటి? ధర్మమేమిటి? లోకులు నిన్ను చూచి పరిహసించెదరు అని అనిరి.

ఆమె వారి వాక్యముల నిరాదరించి అచటివారితో నేను ఇతనికి మూడు దినములు భార్యగా నుందునని సూర్యచంద్రుల సాక్షిగ ప్రమాణము చేసితిని. కావున ధర్మమునుబట్టి నేనితనికి ధర్మపత్నినే యగుదును. అట్టి నాభర్త మరణించిన నేనెట్లు జీవించెద? భర్తతో సహగమన మొనర్చి స్త్రీ అడుగడుగునకు అశ్వమేథఫలము నొందగలదని శాస్త్రములు చెప్పుచున్నవి. ఏ స్త్రీ సహగమన మొనర్చునో ఆ స్త్రీ తండ్రి యొక్కయు భర్త యొక్కయు, తల్లి యొక్కయు, ఇరువది తరములు తరింపజేయును. అని శృతులు చెప్పుచుండ అట్టి పుణ్యమును వదిలి నేను ఈ అపారమగు సంసారమున జీవించి ఏమి ఫలము? ఎప్పటికి అయినను మరణించక తప్పదు. కాన సహగమన మొనర్చెదనని చెప్పి అగ్నికి

Scanned by CamScanner



నమస్కరించి ప్రదక్షిణ మొనర్చి ఈశ్వరుని స్మరించి అగ్ని సమీపమునకు పోయి దానిలో దుమికెను.

వెంటనే పంచవక్త్రుడు నాగయజ్ఞోపవీతియగు సదాశివుడు నందివాహనమధిష్టి:ంచి ప్రత్యక్షమై తన పది భుజములతో నామెను పట్టుకొనెను. అగ్ని శమించెను. అప్పుడు శివుడామెకు ప్రసన్నుడై వరము కోరుకొనుమనెను. నీ ధైర్యమును పరీక్షించుటకుగాను నేనే వైశ్యుడనై వచ్చితిని. ఆ లింగము నారూపమే. నేనే మాయతో అగ్నిని కల్పించితి. నీ మనస్థయిర్యము కనిపెట్టగలందులకు నేనగ్నిప్రవేశమొనర్చితి. నీవు నిజమగు పతివ్రతవు, నీభక్తికి సంతసించితి. దీర్ఘా యుష్యమును, ఐశ్వర్యమును, ఆరోగ్యమును ఇంక ఏమి అయిన కోరికలున్నచో కోరుకొనుమనెను. అప్పుడా వేశ్య శివునితో స్వామీ తుచ్ఛములగు స్వర్గమర్త్య పాతాళముల యందలి సుఖములతో పనిలేదు. నన్ను బంధుమిత్ర పరివార సమేతముగా కైలాసమునకు కొనిపొందు. మీ సన్నిధిని, మీ

Scanned by CamScanner

పాదకమలములకు భృంగమునై యుండెద. సంసార సముద్రమునుండి నన్ను తరింపజేయుడని ప్రార్థించెను. శివుడు అట్లే ఆమెకు పరివారముతో గూడ కైలాసమిచ్చి అంతర్హితుడయ్యెను.

ఓ రాజా! నాట్యమంటపమున మరణించిన కుక్కుట మర్కటములే మర్కటము నీకుమారునిగను, కుక్కుటము మంత్రికుమారునిగను జన్మించినవి. పూర్వజన్మమున రుద్రాక్షల ధరించుటచే ఆ సంస్కారమునుబట్టి వీరలు జ్ఞానవంతులై శివభక్తులై రుద్రాక్షలనే ప్రేమతో ధరించుచున్నారు. రుద్రాక్షల ధరించువారి పుణ్యమునకు మితిలేదు, అని పరాశరుడు ఆ రాజు నకు చెప్పెనని గురుమూర్తి దంపతులకు చెప్పిరి. ఇట్లు సిద్ధముని నామధారకునితో గురుచరితమును చెప్పెను.

ఇది గురుచరితమందలి ముప్పది మూడవ యధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ వేశ్యాసత్యైతురుద్రాక్ష మహాత్మ్యయుతత్కృతం॥
ప్రసాదం ప్రాహయస్సత్యై శ్రీదత్తశ్శరణంమమ।

తా॥ రుద్రాక్షలు ధరించిన పుణ్యముచే కోడి, కోతిరాజు యొక్కయు మంత్రి యొక్కయు కుమారులై పుట్టట, వేశ్య తన పాతివ్రత్య ప్రభావముచే ముక్తి నొందుట.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

ముప్పది నాల్గవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీ గణేశాయ నమః శ్రీ నృసింహ సరస్వత్యై నమః

గురుమూర్తి దంపతులతో నిట్లు చెప్పుచున్నారు. పరాశరుని వలన నారాజు తన కుమారునియొక్క పూర్వజన్మ వృత్తాంతము రుద్రాక్ష మహాత్మ్యమును విని భక్తితో చేతులు జోడించుకొని ఇట్లు ప్రశ్నించెను. స్వామీ, మీ వలన రుద్రాక్షమహాత్మ్యమును వింటిని. పూర్వజన్మమున నజ్ఞానముచే రుద్రాక్షల ధరించిన పుణ్యమున వీరు జ్ఞానము గల వారైరనియు, భక్తిగలవారై భస్మ రుద్రాక్షల ప్రీతితో ధరించుచుండిరనియు సెలవిచ్చితిరి. తమరు త్రికాలజ్ఞులు కాన నాకుమారుని భవిష్యత్తు తమవలన వినగోరుచున్నాను. కాన తాము దయయుంచి చెప్పుడని ప్రార్థించెను.

అప్పుడు పరాశరమహర్షి రాజుతో ఓ రాజా నీవు నీకుమారుని భవిష్యత్తును ప్రశ్నించుచున్నావు. నేను నిజము చెప్పిన నీకు దుఃఖము కలుగును. కాన నేనెట్లు చెప్పగలనన నారాజు మహర్షితో స్వామీ, ఎట్టి దుఃఖమునకును కష్టమునకును ప్రతీకార మొనర్చి మమ్ము రక్షించు సామర్థ్యము తమకు గలదు గాన సంశయింపక

Scanned by CamScanner

సెలవిండని ప్రార్థింప నాపరాశర మహర్షి ఇట్లు చెప్పుచున్నారు. నీకుమారునకు బ్రహ్మ పన్నెండు సంవత్సరములు మాత్రమే ఆయుష్యము లిఖించెను. అందు ఇంకను ఏడు దినములు మాత్రమే మిగిలియున్నవి. ఎనిమిదవ రోజు నీకుమారుడు మృతిచెందును అని చెప్పెను. ఆ మహర్షి వాక్యము విని రాజు అట్లే మూర్చిల్లి తిరిగి లేచి ఏడ్చుచు మహర్షి పాదములమీద పడి స్వామీ మిమ్ము శరణుపొందుచున్నాను. రక్షించుడు రక్షించుడు అని దీనుడై ప్రార్థించెను. రాజు భార్యయు దుఃఖార్తురాలై పరాశరమహర్షి పాదములపై పడి పుత్రుని రక్షింపుమని దీనురాలై ప్రార్థించెను.

అప్పుడు ఋషి వారల నోదార్చి అభయమిచ్చి మీరు భయము విడనాడి ఉమాకాంతుని సదాశివుని శూలపాణిని ఆరాధించుడు. శివుని మీరు అనన్యభక్తితో శరణుపొందితి రేని శివుడే మీకుమారుని రక్షించును. ఆ విధానము చెప్పెద వినుమని పరాశరుడు ఆ రాజుతో శివమహిమ నీక్రింది విధమున చెప్పుచున్నాడు.

ఎవ్వనిచేతను జయింపబడని కాలమును జయించుట కొక ఉపాయము గలదు. స్వర్గమర్త్య పాతాళములందు ప్రసిద్ధిగాంచిన దేవుడు శివుడు. అట్టి శివుడు సచ్చిదానంద స్వరూపుడు. నిష్కళంకుడు. అట్టి శివుడు సృష్ట్యాదియందు మాయయందలి రజోగుణముతో బ్రహ్మదేవుని సృజించి అతనికి సృష్టి విధానము తెలియగలందులకు నాలుగు వేదములను ఉపనిషత్తులను గూడ

Scanned by CamScanner

ననుగ్రహించెను. అట్టి వేదములలో ప్రధానమయిన యజుర్వేదమందు శివునిమహాత్మ్యమును ప్రకటించు రుద్రాధ్యాయము గలదు. రుద్రుడవ్యయుడు నాశరహితుడు. అట్టి రుద్రుని స్వరూపమును వర్ణించు రుద్రా ధ్యాయముయొక్క మహిమ నిరుపమానము బ్రహ్మదేవుడు తన దక్షిణముఖముతో యజుర్వేదమును అందలి రుద్రాధ్యాయ సహితముగా సృష్ట్యాదియందు ఋషుల కుపదేశించెను. బ్రహ్మవలన మరీచ్యాది మహర్షులు, వారిద్వారా వారి శిష్య ప్రశిష్యులును ఈ రుద్రాధ్యాయమును ఉపదేశమొందిరి. ఈ విధమున శివుని మహిమను వర్ణించు రుద్రాధ్యాయము జగత్తున ప్రసిద్ధిచెందెను. రుద్రాధ్యాయముతో సమమగు మంత్రము వేరొండు లేదు. అది పఠించువారికి చతుర్విధ పురుషార్థములనివ్వ సమర్థము. గొప్ప పాపము లొనర్చువారుగూడ రుద్రమును జపించిన పవిత్రులై పరమపదవి నొందుదురు. బ్రహ్మదేవుడు రుద్రాభిషేకము చేయబడిన ఉదకమును అమృత తీర్థముగా చేసెను. అట్టి తీర్థమున స్నానము చేసినవారికది తారకము కాగలదు. అట్టితీర్థము దుష్కర్మల నశింపజేయును. దానిని సేవించువారు సంసారము నుండి తరించెదరు. సుకృతము గాని దుష్కృతముగాని ఎవరు పూర్వజన్మమున చేయుదురో వారు వాటి ఫలమును ఈ జన్మమున తప్పక అనుభవింతురు.

పూర్వము బ్రహ్మదేవుడు సృష్ట్యాదియందు తన

Scanned by CamScanner

వక్షఃస్థలమునుండి ధర్మమును, పృష్ఠభాగమునుండి అధర్మమును నిర్మించెను. అందు అధర్మమాచరించువారు ఇహపరముల దుఃఖముల ననుభవించెదరు. అధర్మమునకు మహాభయంకరములగు కామ, క్రోద, లోభ, మోహ, మద, మాత్సర్యములు పుత్రులు. వ్యభిచారము కామము యొక్క పుత్రుడు. ఇట్లే కామముద్వారా చేయబడు దుష్కార్యములుగూడ కామముయొక్క పుత్రులనియే తెలియవలెను. క్రోధముతో చేయబడు హింస బ్రహ్మహత్యాది పాశములు క్రోధముయొక్క సంతానము. దేవబ్రాహ్మణ ద్రవ్యాపహరణము, కన్యా విక్రయము, దాతృత్వము లేకుండ ద్రవ్యము కూడబెట్టుట ఇవి లోభ సంతానములు.

యమధర్మరాజు ఒక దినమున తన దూతల పిలిచి మీరు నాయాజ్ఞ ననుసరించి భూలోకమున అధర్మమాచరించు వారిని నాలోకమునకు గొనిరండని ఆజ్ఞాపించెను. యముని యాజ్ఞను శిరసావహించి యమదూతలు పాశముల చేతపూని భూలోకమునకు వచ్చిరిగాని ప్రతివారును రుద్రమును పఠించు చుండుటచే వారల సమీపించజాలక భయపడి యమలోకమునకు పరుగిడిపోయి యమునితో ఇట్లు చెప్పసాగిరి.

యమధర్మరాజా! జయజయ. మీయాజ్ఞ ననుసరించి మేము భూలోకమునకు వెళ్లితిమి. కాని అచ్చటవారు పఠించు రుద్రాధ్యాయమను అగ్నిచే దహింపబడి వారల సమీపించజాలక

Scanned by CamScanner

తిరిగివచ్చితిమి. ఇకమీదట మేము భూమికి పోజాలము మాగతియేమి? గ్రామగ్రామముల, నదీతీరముల, దేవాలయముల యందు రుద్రాధ్యాయమును బ్రాహ్మణులు పఠించుచుండ నా గ్రామమును సమీపించు శక్తిగూడ మాకు లేకపోయెను. ఎన్ని ప్రాయశ్చిత్తములు చేసినను పోని పాపముల నాచరించిన వారును రుద్రపారాయణ మొనర్చి పునీతులగుచున్నారు. రుద్రము మాపాలిటి కాలకూటము. అట్టి భూమికి మేమెట్లు పోగలము. ఓ యమధర్మరాజా! బ్రహ్మదేవుడు నిర్మించిన రుద్రమను విషము మమ్ముల బాధింపకుండ చేయుమని యమదూతలు ప్రార్థించిరి. దూతల వాక్యములు విని యముడు కోపముతో శిరము కంపింపజేసి వెంటనే బ్రహ్మలోకమునకు వెళ్లి బ్రహ్మకు ప్రణమిల్లి ఇట్లనెను.

పద్మాసనా! చతుర్ముఖ! జయజయ. నేను మీయాజ్ఞకు బద్ధుడనయి యమలోకాధిపత్య మొనర్చుచున్నాను. నా దూతలు పాపాత్ములకొని రాగలందులకు భూలోకమునకు పోయిరి. మహాపాపులుగూడ మీరొసగిన రుద్రపారాయణమను అగ్నిచే దగ్ధులై భీతిల్లి వచ్చిరి. నా నరకము శూన్యమయినది. శూన్యమగు నరకమున నేనేమి రాజ్యము చేయగలను. ఇవ్విధమున నందరు ముక్తినొందినచో సృష్టి ఎట్లు జరుగగలదు. కాన ఏమి అయిన ఉపాయ మాలోచించి సృష్టిపరంపర నిర్విఘ్నముగ జరుగునట్లు చేయుడు. మీరు మానవులకు రుద్రము నెందులకిచ్చితిరి. అని ఇట్లు అడుగ బ్రహ్మదేవుడు కొంచెమాలోచించి యమునితో నిట్లు చెప్పుచున్నాడు.

Scanned by CamScanner

ఇప్పటినుండియు ఎవరు నియమములేక దుర్మార్గులై భక్తిహీనులై శయనించుచు, నడచుచు, శుచిత్వములేక జపింతురో, పఠింతురో వారి పాపములు నశింపక పోగా అట్టివారు మహాపాపులుగ పరిగణింపబడుదురు. కాన నట్టివారు యమయాతన కర్హులేగాన వారల నీవు నీదూతల ద్వారా యమలోకమునకు గొనిపోయి శిక్షించుము. భక్తితో నియమముతో పఠించువారు వందనీయులుగాన వారిజోలికి మాత్రము పోవలదని నీ దూతల కాజ్ఞాపింపుము. రుద్రజపముతో సమానమగు పుణ్యము మరి యొుండులేదు. పూర్వజన్మార్జిత పాపముచే మానవుడు అల్పాయువగును. అట్టి పాపముగూడ రుద్రజపముచే నివర్తించును. సంపత్తియు, జ్ఞానము, బలము, వర్చస్సు, మేధ ఇవి అన్నియు రుద్రపారాయణముచే లభించును. రుద్రాభిషేక తీర్థముతో స్నానమొనర్చువారు పావనులయ్యెదరు. రుద్రమును జపించువాడు చిరంజీవియగును. అట్టివానిని చూచి మృత్యువు భయపడును. శతరుద్రముతో శివు నభిషేకించువారు శతాయుష్మంతులగుదురు. కాన ఓ యమధర్మరాజా! ఈ విషయమును నీవు గ్రహించి నీదూతలతో నికమీద భక్తితో రుద్రపారాయణ చేయువారి జోలికి మాత్రము పోవద్దని చెప్పుమనయముడు బ్రహ్మకు నమస్కరించి సెలవు తీసికొని యమలోకమునకు వచ్చి తన దూతలకు నట్లే చెప్పెను.

కాన ఓ రాజా! నీ కుమారునకు రానున్న మృత్యువు తొలగి దీర్ఘాయుష్యము సిద్ధించవలయునన్న నీవు నూరుమంది

Scanned by CamScanner

సద్బ్రాహ్మణుల నాహ్వానించి వారిచే పదివేల రుద్రములచే శివునకభిషేకింపచేయుము. అట్లొనర్చితివేని నీకుమారుడు పదివేల సంవత్సరములు జీవించును. అఖండైశ్వర్యముతో రాజ్యమను భవించును, అని పరాశరుడు చెప్ప రాజు పరాశరమహర్షినే యాచార్యునిగ నియమించి వారు చెప్పినటుల గొప్ప మంటపమేర్పరచి శతసంఖ్యాక బ్రాహ్మణుల రప్పించి నూరు కలశములతో నుదకము తెప్పించి అఖండధారగ నహోరాత్రులు ఏడుదినములు శివునకభిషేకము చేయించెను. నిత్యము అభిషేకతీర్థముతో రాజకుమారునకు స్నానము చేయించుచుండిరి. ఎనిమిదవ దినము సంప్రాప్తముకాగా బాలునకు మృత్యువు సమాసన్నమైనందున యమదూతలు పాశములతో రాగా వారిని చూచి అతడట్లే మూర్ఛనొందెను. పరాశరుడును, రుద్రము జపించు బ్రాహ్మణులును బాలునిమీద మంత్రాక్షతలజల్లిరి. అందుచేత యమదూతలు బాలుని సమీపించజాలక దూరమునుండి పాశముల బాలుని మీద వేయ ప్రయత్నించు చుండిరి. ఇంతలో కైలాసము నుండి శివదూతలు దండహస్తులై వచ్చి యమదూతలను పారద్రోలిరి. శివదూతలచే కొట్టబడుచు యమదూతలు చేయునది లేక యమలోకమున కేగిరి. అప్పుడు పరాశరుడు రుద్రాభిషేకతీర్థముచే బాలుని ప్రోక్షించి రక్షించెను. బాలుడు లేచి కూర్చుండెను. బ్రాహ్మణులు వేదమంత్రములతో రాజకుమారు నాశీర్వదించిరి. రాజు మహానందముతో పరాశరుని బ్రాహ్మణులను పూజించెను. సత్కరించెను. అన్నదాన మొనర్చెను. మహోత్సవ మొనర్చి సభచేసి

Scanned by CamScanner



పరాశరుని సింహాసనమున కూర్చుండబెట్టి పూజించుచుండ నారదుడచ్చోటికి దైవ వశమున వచ్చెను. నారదుని చూచుటతోడనే సభలోని వారందరు దిగ్గున లేచిరి. రాజు నారదున కెదురేగి స్వాగత మొనర్చి తీసికొని వచ్చి ఉత్తమాసనమున కూర్చుండబెట్టి చేతులు జోడించుకొని వినయావనతుడై వారితో ఓ దేవర్షీ! నారదమహర్షీ! మీరు సమస్తలోకములయందు అవ్యాహతముగ

Scanned by CamScanner

తిరుగుచుందురు. ఎందైన ఏమియైన అపూర్వవిషయము గలిగిన సెలవిండని ప్రార్థించెను.

అంత నారదుడిట్లనెను. ఓ రాజా నేనిప్పుడు కైలాసమునుండి వచ్చుచున్నాను. అచ్చట నేనొక అపూర్వము చూచితిని. చెప్పెద వినుము. మహామృత్యువు దూతలతో గూడ నీకుమారుని గొనిపోవరాగ శివదూతలు వచ్చి వారల పరాభవించి వెడలకొట్టిరి. అప్పుడు యమదూతలు చేయునది లేక యమలోకమునకు పోయి యమధర్మరాజుతో జరిగిన విషయము చెప్పిరి. యముడు కుపితుడై వీరభద్రుని సమీపించి మా దూతలు నిజకర్మచే గతాయువగు రాజపుత్రుని గొనిపోవరాగా మీ శివదూతలు నిష్కారణముగ మాదూతల నెందుకు దండించిరని ప్రశ్నించ వీరభద్రుడిట్లనెను. ఆ రాజకుమారునకు పదివేల సంవత్సరములు ఆయుష్యముండ నీవు చిత్రగుప్తునితో సరిగ నాలోచింపక దూతల నెటుల పంపితివి? నీ పుణ్యము మంచిదిగాన మాదూతలు మీ దూతల ప్రాణములతో వదలిరి. అని చెప్పెను. అప్పుడు వెంటనే యముడు చిత్రగుప్తుని పిలిపించి రాజకుమారుని ఆయుష్యపరిమితి చక్కగా విచారించి చెప్పుమనెను. చిత్రగుప్తుడు తన పుస్తకముల తెరచి చూడ అందు ఆ బాలునకు పన్నెండు సంవత్సరములే ఆయుష్యమనియు, కారణాంతరమున ఆగండము తప్పిన పదివేల సంవత్సరములు జీవించుననియు వ్రాయబడియుండెను. ఆ విషయము యముడు చూచి వీరభద్రుని తన పొరపాటునకు క్షమాపణ కోరుకొని తన పురమున కేగెను.

Scanned by CamScanner

ఈవిషయము నేను కనులార గాంచినది అని చెప్ప ఆ రాజు నారదుని పూజించెను. నారదుడు అటనుండి వీణ మీటుచు ఆకాశమార్గమున నేగెను. పరాశరమహర్షియు రాజుచే పూజింపబడి తన యాశ్రమమునకు పోయెను. బ్రాహ్మణులందరు రాజుచే సత్కరింపబడి వారివారి గృహముల కేగిరి. ఆ రాజకుమారుడు రుద్రాధ్యాయమహిమచే మృత్యువును జయించి పదివేల సంవత్సరములు నిష్కంటకముగ రాజ్య పరిపాలన మొనర్చెను. ఇది అంతయు రుద్రాధ్యాయమహిమయని శ్రీ నృసింహ సరస్వతీస్వాములవారుఆ దంపతులతో చెప్పిరి. స్వామివారికి రుద్రాధ్యాయమన్న కడు ప్రేమ. కాన గురుమూర్తిని భక్తులు రుద్రాభిషేకముతో నర్చించెదరు. అని ఈ కథావృత్తాంతమును సిద్ధముని నామధారకునితో చెప్పెను. గురుమూర్తి చరిత్రను భక్తితోవినువారు భవసాగరమును సులభముగా దాటుదురు.

ఇది గురుచరితమున ముప్పది నాల్గవ అధ్యాయము సమాప్తము

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ శతరుద్రీయ మహాత్మ్యం మృతరాట్ సుతజీవనం।
సత్యే శశంస సగురుః శ్రీదత్తశ్శరణంమమ॥

తా॥ రుద్రాభిషేకము యొక్క ప్రభావము వలన మృతుడైన రాజకుమారుడు జీవించుట.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

ముప్పది అయిదవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీదత్తాత్రేయాయ నమః ఓం శ్రీగణాధిపతయే నమః

ఓం శ్రీ గురుభ్యోనమః

నామధారకుడు సిద్ధమునితో స్వామీ! గురుమూర్తి దంపతులతో రుద్రాధ్యాయమాహాత్మ్యమును చెప్పిన విషయమును మీ వలన వింటిని. ఆపయిన జరిగిన కథా వృత్తాంతమును సెలవిందు అని ప్రార్థించ సిద్ధముని ఇట్లు చెప్పుచుండెను.

ఒక దినమున నాదంపతులు ఉదయమున లేచి స్నాన మొనర్చి గురుమూర్తిని దర్శింపవచ్చిరి. అప్పుడు ఆ పతివ్రత స్వామివారిని చేతులు జోడించుకొని ఇట్లు వేడెను. స్వామీ ముందు నాకు సద్గతి కలుగగలందులకు ఏది అయిన మంత్రముపదేశింపుడు అని ప్రశ్నించగా గురుమూర్తి ఇట్లు చెప్పుచుండిరి.

స్త్రీలు తరించుటకు పతిసేవయే చాలును. స్త్రీలకు మంత్ర ముపదేశింపరాదు. అట్లెవరయిన ఉపదేశించిన ఉపదేశించిన వారి మంత్రమునకు గూడ మహాహాని వాటిల్లును. ఈ విషయము

Scanned by CamScanner

నీకు తెలియగలందుకు పురాతనమగు నొక ఇతిహాసమును చెప్పుచున్నాను వినుము.

పూర్వము దేవదానవులకు ఘోరమగు సంగ్రామము జరిగెను. యుద్ధమున దేవతలచే మృతినొందిన రాక్షసుల వారి గురువగు శుక్రాచార్యులు తన మృతసంజీవిని విద్యచే జీవింప జేయుచుండిరి. అట్లు జీవించి తిరిగి రాక్షసులు దేవతలమీదికి యుద్ధసన్నద్ధులగుచుండిరి. దేవేంద్రుడది గ్రహించి కైలాసమున కేగి ఈశ్వరునితో శుక్రాచార్యుని వలన దేవతలకు కలుగుచున్న అపకారమునుగూర్చి చెప్పెను. శివుడు కోపించి నందీశ్వరునితో శుక్రాచార్యుని అట్లే పట్టుకొని రమ్మని చెప్ప నందీశ్వరుడు శుక్రుడున్న స్థానమునకు వెళ్ళి ధ్యాన నిష్ఠుడయిన శుక్రుని అట్లే పట్టుకొనిరాగా శివుడతనిని అగస్త్యుడు సముద్రమును పానము చేసినటుల భక్షించెను. కాని మంత్రప్రభావముచే శుక్రుడు మరణించక కొంతకాలమునకు శివుని మూత్రద్వారమునుండి శుక్రరూపమున బయటకు వచ్చెను. అంతకు పూర్వము భార్గవుడను పేరుగల ఇతడు శివుని శుక్రసంపర్కముచే శుక్రుడని లోకవిఖ్యాతుడయ్యెను. ఇట్లు బయటకు వచ్చి తిరిగి యథాపూర్వముగ రాక్షసుల బ్రతికించుచుండె. అట్లు జరుగకుండ మీరేమయిన విఘ్నమాచరింపవలయును. మీరు మమ్ముల నుపేక్షించుట ధర్మముగాదు. మీరు మాకు పూజ్యులు. బుద్ధిసూక్ష్మమున మీరు శుక్రునికి తీసిపోరు.

కాన ఎట్లయిన మమ్ముల రక్షింపుడని ప్రార్థించెను. అప్పుడు

Scanned by CamScanner

బృహస్పతి సంతసించి సంజీవినీ మంత్రము శుక్రునివద్దనే కలదు. మనము ఏది అయిన ఉపాయముచే ఆ మంత్రప్రభావము నశించునటుల చేయవలయును. నేను నా కుమారుడగు కచుని అతని వద్దకు విద్యార్థిగ పంపెద. అతను ఎట్లయిన శుక్రుని వద్దనుండి మంత్రమును గ్రహించి రాగలడు. అని దేవేంద్రుని సమాధానపరచి బృహస్పతి తన కుమారుడయిన కచుని పిలిచి నీవు దేవకార్యముకొరకు విద్యార్థి రూపము ధరించి శుక్రుని వద్దకు పొమ్ము. దేవతల నిందించి అయినను అతని విశ్వాసము సంపాదించి మనోవాక్కాయకర్మలతో నాతని సేవించి అతని వద్దనుండి సంజీవినీ మంత్రమును ఎటులయిన గ్రహించి రమ్ము అని చెప్పెను. కచుడు బృహస్పతి చెప్పినటుల విద్యార్థి రూపముతో శుక్రాచార్యుని గృహమున కేతెంచి అతనికి నమస్కరించి చేతులు జోడించుకొని నిలువబడెను. శుక్రుడు నీవెవ్వడవు? ఎందులకుగాను వచ్చితివని ప్రశ్నింప కచుడు శుక్రునితో స్వామీ! నేను మీ కీర్తి విని విద్యార్థినయి వచ్చితిని. బ్రాహ్మణబాలుడను. మీరు అనాథరక్షకులు. భక్తులకు చింతామణివంటివారు. మీ చరణ సేవ చేసెద. నన్ను శిష్యునిగ పరిగణింపుడని ప్రార్థించెను. ఆ మాటలు విని శుక్రుడు విచారించుచుండ అచ్చట శుక్రాచార్యుని కుమార్తె అయిన దేవయానియను కన్యారత్నము కచుని చూచి అతని నిరుపమానమగు సౌందర్యమును చూచి ఇతను నాకు పతి అయిన బాగుండును అని మనమున భావించి తండ్రితో ఈ బాలుని మీరు శిష్యునిగ నంగీకరింపుడు అని చెప్ప పుత్రికయందలి

వాత్సల్యముతో శుక్రుడు కచుని శిష్యునిగ నంగీకరించెను.

ఇట్లు కొన్ని రోజులు జరుగ రాక్షసులు ఈ కచుని దేవపక్షమువానిగను కపటవేషముతో తమ గురువువద్దనుండి విద్యారహస్యముల గొనిపోవ వచ్చినవానిగను గ్రహించిరి. శుక్రుడు కచునకు విద్యచెప్పిన తమకు భంగము వాటిల్లునని భావించి ఒకనాడు సమిధల తెచ్చుటకుగాను కచుడు వనముల కేగ అతనితో బాటు దైత్యులుగూడ వెళ్ళి అరణ్యమున అతనిని సంహరించి సమిధల తామేః తెచ్చియిచ్చిరి. సాయంకాలమయినను కచుడు రానందుకు దేవయాని చింతించి తండ్రిని సమీపించి కచుడేమయ్యెను? అతను రానిది నేను భుజించను అని యన శుక్రుడు తన ధ్యానదృష్టితో కచుడరణ్యమున మృతడయియుండుట తెలిసికొని సంజీవనీమంత్ర ప్రభావముతో బ్రతికించెను. కచుడు శుక్రుని ఆశ్రమమునకు సుఖముగ తిరిగి వచ్చెను.

ఇట్లు కొంతకాలము జరుగ రాక్షసులు ద్వేషపూరితులయి ఒకనాడు కచుని అరణ్యమున సంహరించి శుక్రుడు తిరిగి బ్రతికించునేమో యను సందేహముతో వాని శవమును ముక్కలు ముక్కలుగా ఖండించి దశదిక్కుల చిమ్మివైచిరి. సాయం కాలమయినను కచుడు తిరిగి రానందులకు దేవయాని తండ్రిని సమీపించి కచుడు నా ప్రాణస్నేహితుడు అతను ఇంకను తిరిగిరాలేదు. అతను రానియెడల నేను విషమును భక్షించి మరణించెదనని చెప్పెను. శుక్రుడు పుత్రికయందలి వ్యామోహముచే,

Scanned by CamScanner

వాత్సల్యముచే దివ్యదృష్టితో కచుడు ఖండ ఖండములుగ ఖండింపబడెనని గ్రహించి తన మంత్రప్రభావముచే తిరిగి బ్రతికింపజేసెను. కచుడు ఆశ్రమమునకు చేరెను, దేవయాని సంతోషించెను. అప్పుడు రాక్షసులు గుమిగూడి మనము కచుని సంహరించినను పుత్రికయందలి ప్రేమచే మాటి మాటికి బ్రతికించుచున్నాడు. ఒక ఉపాయము చేసెదముగాక. అని నిశ్చయించుకొని ఏకాదశీదినమున కచుని అరణ్యమున సంహరించి భస్మమొనర్చి ఆ భస్మమును పానీయమున కలిపి శుక్రునిచే త్రాగించిరి శుక్రుడును విచారించక విశ్వసించి త్రాగెను. మామూలు ప్రకారము కచుడు రానందున దేవయాని దుఃఖించుచు తండ్రిని సమీపించి తండ్రితో నా ప్రాణస్నేహితుడు నేడు రాడాయెను. ఏమయ్యెనో ఏమోయని దుఃఖించెను. అప్పుడు శుక్రుడు జ్ఞానదృష్టితో బాహ్యమున చూచెను. ఎక్కడను కచుడు కనబడకపోయెను. అప్పుడు అంతర్దృష్టిచే చూడ తన ఉదరముననే జీర్ణమయి యుండి నటుల గోచరించెను. అప్పుడు కుమార్తెతో కచుడు నా ఉదరమున జీర్ణమయి యున్నాడు. నేనతనిని బ్రతికించితినేని నేనే మరణించవలసి వచ్చును. అతనితో నీకేమి ప్రయోజనము అని యన ఆమె నేనతనిని కామించితిని. అతనికి భార్యనయి మేమిద్దరము నీవద్దనే యుండెదము. అట్టి నా ప్రియుని బ్రతికించనిచో మీఎదుట నేనిక్కడే ప్రాణముల వదలెదను. అని దుఃఖింపసాగెను. ఆమాట విని కుమార్తెతో అతనిని బ్రతికించినచో నేను మరణించెదను. అప్పుడు నిన్ను కన్యాదానమొనర్చువారెవరు? అని యన దేవయాని అందరిని జీవింపజేసెడి మీకు మరణమెట్లు

రాగలదు. ఇది ఏమి విచిత్రము అని అనెను. అందుకు శుక్రుడు పుత్రీ, జీవింపజేసెడి సంజీవినీ మంత్రము నా వద్దనే గలదు. నేను మరణించిన నన్ను బ్రతికించు వారెవ్వరు. అని యన కుమార్తె బద్ధహస్తురాలయి తండ్రీ! మీరా మంత్రమును నాకుపదేశింపుడు. కచుని బ్రతికించుడు, కచుడు మీ ఉదరమును చీల్చికొని రాగా నేను మీరుపదేశించిన మంత్రము పఠించిమిమ్ముల బ్రతికించెదనని పాదములకు నమస్కరించెను.

అప్పుడు శుక్రుడు పుత్రీ స్త్రీలకు మంత్రోపదేశము చేయరాదు. పతిభక్తియే స్త్రీలకు ధర్మము. అట్లెవరైన స్త్రీలకు మంత్రోపదేశము చేసినచో ఆ మంత్రప్రభావమునకే కీడు వాటిల్లును. అని అనెను. అప్పుడు దేవయాని మీరు మంత్రమును సుఖముగ నుండుడు. ఇక నేను బ్రతుకను, అని క్రిందపడి మూర్ఛిల్లెను శుక్రుడు పుత్రికయందలి వ్యామోహముతో కుమార్తెను లేవదీసి చేయునదిలేక సంజీవినీ మంత్రమును ఆమెకు ఉపదేశించెను. కచుడును ఉదరమునుండి ఆ మంత్రమును వినుట తటస్థించెను. ఉదరముననున్న కచుడు జీవించి శుక్రుని పొట్టను చీల్చికొని బయటకు వచ్చెను. అప్పుడు దేవయాని మంత్రము నుచ్చరించి తండ్రిని బ్రతికించెను. అప్పుడును కచుడు మంత్రమును వినుట తటస్థించినందున కార్యము సానుకూలమయ్యెను అని సంతసించి శుక్రుని సమీపించి నమస్కరించి ఆచార్యా నామనోరథము నెరవేరినది. నేనిచ్చట నున్న రాక్షసులు ద్వేషముతో నన్ను

Scanned by CamScanner

హింసించుచున్నారు. కాన మీ యాజ్ఞ అయినచో వెళ్లెదననెను. శుక్రుడును సంతసించి పొమ్మనెను.

కచుడు పోవుచుండ దేవయాని అతని వస్త్రమును పట్టుకొని నేను నిన్ను ప్రేమించితిని. నీ ప్రాణముల మూడు సారులు కాపాడితిని. నన్ను వివాహమాడి ఇచ్చటనే సుఖముగ నుండుమని బలాత్కరించెను. అప్పుడు కచుడు నీవు గురుపుత్రివిగాన నాకు సోదరివగుదువు. ప్రాణముల రక్షించినందున తల్లితో సమానురాలవు కాన నేనెట్లు నిన్ను వివాహమాడగలను అని నిరాకరించెను. ఆమె కోపించి నీ విద్య వ్యర్థమగుగాక! కపటముచే మాతండ్రివద్ద విద్యాభ్యాసమొనర్చితివి గాన ఈ విద్యను నీవు విస్మరింతువుగాక అని శపించెను. అప్పుడు కచుడు నీవు అనవసరముగా నన్నిట్లు శపించితివిగాన నీకిక మీద బ్రాహ్మణుడు భర్తగ లభించడు. బ్రాహ్మణేతరుడే నిన్ను వరించును. ఇదిగాక మీ తండ్రి శాస్త్రవిరుద్ధముగ పుత్రికావ్యామోహముతో నీకు మంత్రోపదేశము చేసెనుగాన ఈ సంజీవినీ మంత్రమున కికమీద ఎట్టి ప్రభావమును లేకపోవునుగాక. అని శపించి స్వర్గమునకు పోయెను. దేవతలందరు కచుని ఉపకారమునకు సంతసించిరి.

కాన ఓ సాధ్వీ! స్త్రీలకు మంత్రోపదేశము కూడదు. పతిసేవయే వారలకు పరమధర్మము. గురువులయొక్క ఆజ్ఞ ననుసరించి వ్రతముల ఉపవాసముల సేయవచ్చుననిరి. అప్పుడా సావిత్రియను పతివ్రత స్వామీ! ఏమి అయిన వ్రతము నుపదేశింపుడు

Scanned by CamScanner

మీపాదస్మరణ పూర్వకముగ మీ రుపదేశించిన వ్రతమును శ్రద్ధతో నాచరించి తరించెదమని ప్రార్థించెను. అప్పుడు గురుమూర్తి సంతసించి మీ దంపతులకు సర్వసౌఖ్యముల నొసగునట్టియు, స్త్రీలకు స్థిరసౌభాగ్యము ఘటింపజేయునట్టియు ఒక వ్రతము చెప్పెద వినుమని ఇట్లు చెప్పిరి.

పూర్వము ఋషులీవిషయముననే సూతుని ప్రశ్నింప సూత మహర్షి ఋషుల కేమి చెప్పెనో దానినే మీకు చెప్పుచున్నాను. స్త్రీలుగాని, పురుషులుగాని, నిర్వికల్పుడు, నిరామయుడు అయిన ఈశ్వరుని ఆరాధించుచో సర్వాభీష్టముల నొందగలరు. నిరక్తులుగాని. విషయాసక్తులు గాని ఎవ్వరయిన భక్తితో పూజించుచో ఈశ్వరుడు వారిపట్ల ప్రసన్నుడగును. సంసార సముద్రమున అనాయాసముగ తరించగోరు వారు సోమవార వ్రతముచే శివుని ఆరాధించి సంతోషపెట్టవలయును. ఈశ్వరారాధనమువలన సర్వాభీష్టములు సిద్ధించును. ఈశ్వరారాధనా రూపమైన సోమవారవ్రతము వ్రతములలోకెల్లనుత్తమమైనది. సోమవారవ్రత మాచరించువారు ఉపవాసముండిగాని నక్తభోజన మొనర్చికాని శివుని ఆరాధించవలయును. బ్రహ్మచారులు, గృహస్థులు, స్త్రీలు, కుమారికలు, భర్తృహీనులైన విధవలు గూడ నీ వ్రతము నాచరింపనర్హులు. ఈ వ్రత ప్రభావము తెలియుగలందులకుగాను స్కాందపురాణ మందలి ఒక ఇతిహాసమును చెప్పెద వినుము.

Scanned by CamScanner

పూర్వము చిత్రవర్మయను రాజు ఆర్యావర్తమును పాలించు చుండెను. అప్పుడు పుణ్యాత్ముడు, ధార్మికుడు, శూరుడు ఇట్టి రాజు అఖండైశ్వర్యములతో తులతూగుచు చాలాకాలము సంతానములేక శివుని పూజించి అతని అనుగ్రహమున ఒక కుమార్తెను పొందెను. రాజు కుమార్తె యొక్క సౌందర్యాతి శయమునకు సంతసించి జ్యోతిష్కుల పిలిచి కుమార్తెయొక్క జన్మలగ్నము పరీక్షించి జాతకము చెప్పుడని వారల ప్రార్థించ వారిట్లుచెప్పిరి.

ఈ బాలిక పార్వతివలె సర్వమంగళ రూపముతో దమయంతినిబోలి యుండును. కీర్తిలో భాగీరథికి సరి. గుణములలో లక్ష్మితో సమురాలు. సీతతో పాతివ్రత్యమున తులతూగును. ఈమె భర్తతో కలసి పదివేల సంవత్సరములు భూమిని పరిపాలించును. అని చెప్పిరి. రాజు సంతసించి జాతకము చెప్పినవారల యథేచ్ఛగ ధనముచే సత్కరించెను. తన కుమార్తెకు సీమంతినియని నామకరణమొనర్చి సుఖముగ నుండ ఒక దినమున ఒక బ్రాహ్మణుడు రాజసభకు వచ్చి సీమంతిని జాతకము చూచి నిర్భయముగ ఓ రాజా నీ కుమార్తె సర్వసులక్షణములు గల దైనను పదునాల్గవ సంవత్సరమున వైధవ్యము రాగలదు. అని చెప్పిపోయెను. రాజు ఆ మాటలు విని మూర్ఛనొంది లేచి దుఃఖించి సర్వము ఈశ్వరాధీనము నేనేమి చేయుదునని తలచుచుండెను.

Scanned by CamScanner

ఇట్లుండ సీమంతినికి ఏడు సంవత్సరములు రాగా రాజు ఇటుల చింతింపసాగెను. బ్రాహ్మణుడు ఈమెకు పదునాల్గు సంవత్సరములకు వైధవ్యము వచ్చునని చెప్పెను. నేనీ బాలికకు వివాహమెట్లు చేసెదనని భార్యతో గూడ విచార నిమగ్నుడగు చుండెను. సీమంతిని ఒక దినమున చెలికత్తెలతో కలసి ఉద్యానవనమున విహరించుచు చెలికత్తెలద్వారా తనకు 14వ సంవత్సరమున వైధవ్యము వచ్చునని తెలిసికొని అల్ప వయస్కురాలైనను కడు దుఃఖించుచుండెను. ఒకనాడు దైవవశమున యాజ్ఞవల్క్యుని భార్య మైత్రేయియను సతీరత్నము తమ భవనమునకు రాగా సీమంతిని ఆమె పాదములకు నమస్కరించి ఆమెతో తల్లీ నన్నుద్ధరింపుము. నాకు స్థిరసౌభాగ్యము లభించెడి ఉపాయమేమి అయిన నన్న ఉపదేశింపుమని దీనురాలై ప్రార్థించ ఆ బ్రహ్మవాదియగు మైత్రేయి సీమంతినితో అమ్మా నీవు సోముని సేవించుము. శివుని అనుగ్రహముచే స్థిర సౌభాగ్యము నీకు సిద్ధించును. అన ఆబాలిక తల్లీ ఆ వ్రతమేమిటో, ఎట్లానర్చ వలయునో, ఆనతిమ్మని ప్రార్థించ మైత్రేయి సీమంతినితో నిట్లు చెప్పుచున్నది.

నీవు సోమవారవ్రత మాచరింపుము. మనస్సు స్థిరము చేసికొని సోమవారం ప్రాతఃకాలము స్నానముచేసి ఉపవాస విధిగ గౌరీహరుని భక్తితో నారాధించుము. శివపూజయొక్క మహిమచెప్పెద వినుము. అభిషేకముచే పాపములు నశించును. పీఠపూజచే సామ్రాజ్యము

Scanned by CamScanner

లభించును. గంధాక్షత పుష్పాదులచే పూజించిన సౌభాగ్యము, సౌఖ్యము లభించును. ధూపముచే సౌందర్యము, దీపముచే కాంతియు, నైవేద్యములచే భోగములు, తాంబూలార్పణముచే లక్ష్మియు, నమస్కార మాత్రమున చతుర్విధ పురుషార్థ సిద్ధియు, మంత్ర జపము వలన అష్ట ఐశ్వర్య ప్రాప్తియు, హోమముచే కోశసమృద్ధియు. స్తోత్రమొనర్చుటచే సర్వసమృద్ధియు, బ్రాహ్మణ భోజనముచే సర్వదేవతా తృప్తియు కలుగగలదు.

ఓ కన్యకా! నీవు ఈ విధముగ సోమవారవ్రత మాచరించుము. నీ క్లేశములు తొలగును. దురితము నశించును. భయము సంభవించినను హరుడు రక్షించి కాపాడును. గౌరీ హరుల పూజచే సర్వపాపములు క్షయించును. అని మైత్రేయి చెప్పి వెడలెను. అప్పటినుండియు సీమంతిని శ్రద్ధతో సోమవార వ్రత మారంభించి చేయుచుండ తండ్రియు చూచి సంతసించెను.

సీమంతిని తండ్రియైన చిత్రవర్మయు దైవము మీదనే భారముంచి యుక్త వయస్సున తన కుమార్తెకు వివాహమొనర్చుట ధర్మమని తలచి మంత్రులద్వారా విచారించి నలుని వంశమందు జన్మించిన ఇంద్రసేన మహారాజు పుత్రుడయిన చంద్రాంగవర్మకిచ్చి గొప్ప వైభవముతో తన కుమార్తెకు వివాహము జరిపెను. వివాహమునకు వచ్చిన రాజుల గౌరవించెను. బ్రాహ్మణుల సత్కరించెను. అల్లుడయిన చంద్రాంగదునకు పారిబర్హముగ ననేక

Scanned by CamScanner

రత్నములు దాసదాసీజనముల గూడ నొసంగెను. వివాహమున కేతెంచినవారందరు రాజుచే సత్కరింపబడి వెళ్లిరి.

చిత్రవర్మ కుమార్తెయందలి వ్యామోహముతో తన అల్లుడైన చంద్రాంగదుని తన ఇంటనే ఉంచుకొనెను. ఇట్లుండ సీమంతినికి 14 సంవత్సరములు పూర్తికాగా నొకరోజున చంద్రాంగదునకు యమునా నదియందు జలక్రీడచేయ కోరిక కలిగెను. కొంత పరివారముతో నతడు నదికేగి యొక పడవ నెక్కి జలక్రీడ నొనర్చుచుండెను. పరివారము నదికి ఉభయ తటముల నిలువబడియుండిరి. అదేసమయమున ప్రవాహమధ్యమున ఆ పడవ మునిగెను. జనులు హాహాకారమొనర్చిరి. నావికులు నదిలోదూకి ఎంతయోశోధించిరిగాని చంద్రాంగదుని శరీరము కనబడలేదు. వెంటనే కొంతమంది చిత్రవర్మని సమీపించి మీ అల్లుడు చంద్రాంగదుడు యమునానదిలో మునిగిపోయెను. ఎంతవెతికినను కనబడలేదు. అని చెప్పిరి. ఆ మాటలు విని రాజు మూర్ఛిల్లెను. సీమంతిని ప్రాణములు విడువ నుద్యుక్తురాలయ్యెను. అందరు యమునానదికి వచ్చిరి. ఎంత శోధించినను వారలకు శవమయినను గోచరము కాలేదు. అప్పుడు సీమంతిని ఇటుల దుఃఖించెను.

దేవా! త్రిపురాంతకా! శరణువేడిన నన్నురక్షించవైతివి. నేనార్చిన వ్రతమిట్లు నిష్ఫలమయ్యెను. నన్నుపేక్షించుట ధర్మమా!

Scanned by CamScanner

ఇట్లొనర్చుట నీ కపకీర్తిగదా! నాకు 14 సంవత్సరములకు వైధవ్యము వచ్చునను భీతితో మైత్రేయిని ప్రార్థించ ఆమె సోమవారవ్రతమాచరించుము. నీకు సౌభాగ్యము వర్ధిల్లునని చెప్పనేనట్లొనర్చితిని శంకరా! ఇక నా గతి యేమి? అని దుఃఖించుచుండ, మంత్రులు పురోహితులు ఆమెకెంతయో బోధించిరి. ఇంతలో ఈ వృత్తాంతము తెలిసి చంద్రాంగదుని తండ్రియగు ఇంద్రసేన మహారాజు భార్యతో గూడ శోకసాగరమున మునిగి అచ్చటకు వచ్చెను. అందరును హాహాకారములు చేయుచు శిరమును వక్షఃస్థలమును బాదుకొనుచు దుఃఖింపసాగిరి. సీమంతిని హా! ప్రాణనాథా! ఎటకేగితివని దుఃఖించుచు నేను జీవించి ఏమి ప్రయోజనము. సహగమన మొనర్చెదననెను అచ్చట విద్వాంసులు శవము కనిపించనిది సహగమనమెట్లు చేయనగును. అతను జీవించెనో మరణించెనో మనమెట్లు నిర్ణయించగలము అని చెప్పిరి. విధిలిఖితము తప్పింపరాదు కాన మీరుదుఃఖించక మీ గృహమునకు పొందు అని చెప్పిరి. ఇంద్రసేనుడు పుత్రదుఃఖముతో కృశించుచు రాజ్యమునందు దృష్టియుంచక యుండుటచే దాయాదులు అతనిని భార్యసమేతముగా కారాగారమున నుంచి రాజ్యమపహరించిరి. ప్రాణముల త్యజించ నుద్యుక్తురాలగు సీమంతినితో తండ్రి అమ్మా! నాకు నీవు తప్ప వేరు సంతానము లేదు. లోకులు నిందించిన నిందింతురుగాక! నీవు ఒకసంవత్సరము వైధవ్యాచరణ మొనర్చుచు నుండుము. అని బ్రతిమాలుకొనెను. ఆమెయు తండ్రి మాటలు విని శోకార్తురాలయ్యెను. సోమవార

వ్రతము మాత్రము నియమముతో యథాపూర్వకముగ నాచరించు చుండెను.

ఇక నారాజకుమారుడు యమునానదిలో నిమగ్నుడు కాగా దైవవశమున నచ్చట నాగకన్యకలు విహరించుచుండిరి. వారు ప్రవాహమున కొట్టుకొనిపోవుచున్న రాజకుమారుని చూచి అతని సౌందర్యమున కాశ్చర్యముచెంది అతనిని నాగలోకమునకు గొనిపోయి అమృతము ప్రోక్షించి జీవింపజేసి నాగలోకమునకు రాజయిన వాసుకి ఎదుటకు తీసికొని వెళ్లిరి. అప్పుడు చంద్రాంగదుడు రత్నఖచితములైన గోపురముల తోడను సువర్ణ భవనములచేతను చంద్రకాంతి వలె ప్రకాశించెడి పాతాళలోక రచనను చూచి అత్యాశ్చర్యపడెను. వాసుకియొక్క సభయందు సభ్యులందరును సర్పములే. మధ్యపీఠమున సూర్యకాంతితో సమముగ ప్రకాశించుచు పచ్చని వస్త్రము ధరించి అనేక ఫణములతో వాసుకి కూర్చుండి యుండెను. నవయౌవనముతో సర్వాభరణభూషితులగు. నాగకన్యకలు సర్పరాజును సేవించుచుండిరి. అట్టి నాగరాజును ఈ రాజకుమారుడు చూచి సాష్టాంగముగ నమస్కరించెను. వాసుకియు నాగకన్యకలను శుభలక్షణములుగల ఈ కుమారుడెవ్వడు? మీకెచ్చట లభించెను? అని ప్రశ్నించ వారు ప్రభో! ఇతనెవరో మాకు తెలియదు. మేము యమునా నదిలో విహరించుచుండ మాకితను గోచరించెను. మీవద్దకు తెచ్చితిమనిరి. అప్పుడు వాసుకియే అరాజకుమారునితో నీ పేరేమి? నీదేశమేమి?

Scanned by CamScanner

ఇచ్చుటకు వచ్చుటకు కారణమేమి. అని ప్రశ్నించ చంద్రాంగదుడిట్లు చెప్పుచుండెను.

భూలోకమున నిషధదేశమున నలుడను పుణ్యశ్లోకుడుండెను. అతని వంశమున ఇంద్రసేనుడను రాజునకు నేను జన్మించితిని. నేను మామగారి యింటనుండ దైవవశమున జలక్రీడయొనర్చుచు యమునాజలమున మునిగితిని. ప్రవాహమున కొట్టుకొనిపోవుచుండ నన్ను నాగకన్యక లిచటకు తెచ్చిరి. మీదర్శనముచే నాజన్మ సఫలమయ్యెను. కృతార్థుడనయితిని. పూర్వార్జిత పుణ్యముచే తిరిగి జీవించు భాగ్యము నాకు కలిగెను అని వినయముతో చెప్పెను. ఆ మాటలు విని నాగరాజు సంతసించి పుత్రా భయపడకుము అని ధైర్యము చెప్పి మీరు భూలోకమున ఏదేవుని ఆరాధింతురో చెప్పుమనియున చంద్రాంగదుడిట్లు హర్ష నిర్భరమానసుడయి చెప్పుచుండెను.

మాకు దేవుడు శంకరుడు. అట్టి సదాశివుడు దేవాధి దేవుడు. శివుని వామాంగమున గౌరి ప్రకాశించుచుండును. ఏదేవుడు తన రజోగుణముచే బ్రహ్మను సృజించి అతనిద్వారా జగమును సృజింపజేయుచున్నాడో అట్టి సదాశివుల మేము పూజింతుము. ఏదేవుడు తన సత్వగుణముచే విష్ణువునునిర్మించి జగమును పాలించుచుండెనో అట్టి శివుని మేమారాధింతుము. ఏదేవుడు తన తమోగుణముచే ఏకాదశరుద్రుల నిర్మించి ప్రళయకాలమున

Scanned by CamScanner


జగముల సంహరింపజేయునో, ఎవరు పంచ భూతాత్మకుడో, సర్వవ్యాపకుడో,, చిన్మయుడో, నిరంజనుడో, మనోవాక్కులకుగూడ గోచరముకాడో, ఎవడు తక్షక శేషుల కుండలములుగ ధరించునో, వ్యాఘ్రచర్మము ధరించి త్రినేత్రుడయి చంద్రుని శిరోభూషణముగ ధరించునో, అట్టి మహేశ్వరుని మేము పూజింతుము. అని చెప్ప అతని వాక్యములకు నాగరాజు కడు సంతసించి ఆ రాజకుమారుని ఆలింగన మొనర్చి అతనితో రాజకుమారా నీవిచ్చటనే యుండి ఈ పాతాళ లోకాధిపత్య మొనర్చుము. ఈ పాతాళము కల్పవృక్షములతోడను, అమృతముతో నిండిన వాపీకూపతటాకాదుల తోడను శోభిల్లుచుండును. ఇచ్చట నుండువారికి స్వప్నావస్థ యందేని రోగభయముగాని, మృత్యుభయముగాని లేదు. కాన సుఖముగ నీవిచ్చటనే ఉండుమని ప్రార్థింప ఆ రాజకుమారుడు ఆ నాగరాజుతో ఓ నాగరాజా! నా తండ్రికి నేనొక్కడనే పుత్రుడను. నాకు నూతనముగ వివాహమయ్యెను. ఆమెయు పదునాలుగు సంవత్సరముల వయస్సుకలది అయినను శివుని నిత్యమారాధించు చుండును. నేను యమునానదిలో మరణించితినని తలచి వారెట్లుండిరో? మీపాదకమలముల దర్శించితిని. నా ప్రాణముల రక్షించితిరి. నాస్వకీయుల జూడవలయునని నామనము తహతహలాడుచున్నది. అని చెప్ప వాసుకియు సంతసించి అనేక భూషణములను, వస్త్రములను, రత్నములను, కల్పవృక్ష ఫలములను భార్యకుగాను కొంత అమృతమును ఇచ్చిఒక నాగకుమారుని సహాయునిగ నిచ్చి, మనోవేగముగల ఒక

Scanned by CamScanner

అశ్వమునధిష్ఠింపజేసి అతనిని సాగనంపుచు అతనితో నీకవసరమైనపుడు నన్ను స్మరించుము. నీ కార్యము సఫలము చేసెదనని చెప్పి పంపివేసెను.

రాజకుమారుడు అశ్వము నధిష్ఠించి నాగపుత్రునితో సహ క్షణకాలమున యమునానదీతీరమునకు తానెచ్చటమునిగెనో అచ్చటకే వచ్చెను. ఆరోజు సోమవారమయినందున సీమంతినియు చెలికత్తెలతో కలసి నదీ స్నానమొనర్చుటకుగాను అచ్చటకే దైవవశమున వచ్చి ప్రవాహము నుండి వచ్చుచున్న రాజకుమారుని చూచి చెలికత్తెతో సఖీ ఒక నాగపుత్రునితో కలసి ఎవ్వరో మనోహరమయిన రూపముతో అశ్వము నధిష్ఠించి వచ్చుచున్నారు. ఎవరయిన రాక్షసుడు మనుష్యరూపమున వచ్చుచుండెనా! ఇతని రూపము చూడ పూర్వమెప్పుడో చూచిన జ్ఞాపకము కలుగుచున్నది. నాభర్తవలె నున్నాడు. ఇదేమియని భయపడుచు అట్లే నిర్విణ్ణురాలయి చూచుచుండెను. రాజపుత్రుడును నదీ తీరమునకువచ్చి దూరముగనున్న సీమంతినిని చూచి ఈమె ఎవ్వరయి యుండవచ్చును. ముఖముచూచిన నాప్రియురాలు జ్ఞప్తికి వచ్చుచున్నది. కంఠ సూత్రముగాని ముక్తాహారములుగాని కుంకుమ మొదలగు శుభలక్షణములుగాని కనపడవయ్యె. ఈమె ఎవ్వరయి యుండవచ్చు అని విచారించుచు అశ్వమునుండి దిగి ఆ సీమంతినిని దగ్గరకు పిలిచి నీవెవ్వరవు? నీభర్త ఎచ్చట? ఇంత బాల్యమున నీముఖమున శోకలక్షణములు కనబడుచున్నవి. నీవృత్తాంతము చెప్పుమని ప్రశ్నించ ఆమె సిగ్గుపడుచు తనచెలికత్తెకు

Scanned by CamScanner





సూచించ ఆమె ఇట్లు చెప్పుచుండెను.

ఈమె పేరు సీమంతిని అందురు. చిత్రవర్మయొక్క కుమార్తె. చంద్రాంగదుని భార్య. కొంతకాలము క్రింద దైవ వశమున ఈమె భర్త జలక్రీడకుగాను వచ్చి, యమునా నదిలో మునిగిపోయెను.

Scanned by CamScanner

వైధవ్యముతో దుఃఖితురాలయ్యు ఈ దినము సోమవారమగుటచే ఈమె స్నానార్థమిచటి కేతెంచెను, ఈమె యొక్క అత్తమామలు పుత్రదుఃఖముతో దుఃఖించుచుండ దాయాదులు వారి రాజ్యమపహరించి వారిని కారాగారమునందుంచిరి. ఇట్టి కష్టములు సంప్రాప్తమయినను ఈమె సోమవారమున శూలపాణిని ఆరాధించుట మానలేదు. అని ఇట్లు చెప్పుచుండ సీమంతిని స్వయముగ అతనితో మీరెవ్వరు? మమ్ముల ప్రశ్నించుటకు కారణమేమి? గంధర్వులా! సిద్ధులా! కిన్నరులా! మనుష్యరూపముతో కనబడుచున్నారు. మీరు స్నేహభావముతో నన్ను ఇట్లు ప్రశ్నించుచున్నారు. మీపేరేమి? అని పలుకుచు తన భర్తస్మృతికి వచ్చినందున దుఃఖము నాపజాలక అట్లె భూమిమీదపడి మూర్ఛిల్లెను.

ఆ దృశ్యము చూచి రాజకుమారుడు చకితుడై నేత్రముల వెంబడి అశ్రువుల ప్రక్షాళనమొనర్చుకొని ఆమెను సమీపించి చేయిపట్టుకొని దుఃఖించకుము. నాపేరు సిద్ధుడందురు. నీభర్త సుఖముగనే ఉన్నాడు నేను చూచితిని. నీవ్రతపుణ్య ప్రభావమువలన మూడుదినములకు నీవద్దకు రాగలడు. అతను నా ప్రాణ స్నేహితుడు. ఈ విషయమున సంశయింపకుము. శివునిమీద శపథము చేసి చెప్పుచున్నాను. అని రహస్యముగ ఆమెతో పలికి ఈ విషయు మతిరహస్యముగాన నెవ్వరకు బహిర్గతము చేయవలదని చెప్పి అశ్వము నధిష్ఠించి నాగపుత్రునితో కూడ తన రాజ్యమునకు పోయెను.

Scanned by CamScanner

సీమంతిని నేత్రములనుండి కన్నీరు కార్చుచు తనభర్త రూపమునే స్మరించుచు, ఆ వచ్చిన యువకుడు తన భర్తయేయని పోలికనుబట్టి సంశయించుచుచు, నాకంత అదృష్టమా! మరణించినవారు జీవించివచ్చుట ఎచ్చటనైనా గలదా! ఎవరయిన ధూర్తుడు ఇట్లు కపటవేషము ధరించియుండునా! లేక మైత్రేయి చెప్పిన వ్రతమును నేను నియమముతో నాచరించుటచే గిరిజానాథుడు ప్రసన్నుడయ్యెనా? శివుడు ప్రసన్నుడయినచో దుఃఖమెట్లుండగలదు! దుర్లభమెద్దియులేదు. అని చింతించుచు చెలికత్తెతో కలసి తన గృహమునకు సీమంతిని వెడలెను.

రాజకుమారుడు తన నగరమును సమీపించి నాగపుత్రుని శత్రురాజులవద్దకు వెళ్ళిమీరు చంద్రాంగదుడు మరణించెనని భావించి అతనిరాజ్యమపహరించి వృద్ధులయిన అతని తల్లిదండ్రుల బంధించితిరి అతను పాతాళమునకు వెళ్లి సర్పరాజుతో స్నేహమొనర్చి నాగబలమును వెంటనిడుకొని వచ్చుచున్నాడు. మీకు ప్రాణములమీద తీపియుండెనేని వారల బంధవిముక్తుల చేసి వారి రాజ్యము వారి కొసగి అతనిని శరణునొందుడు లేనిచో మిమ్ములనతడు సర్వనాశనము చేయగలడు. అని చెప్పి పంపెను. వారు ఆ సందేశము విని భయపడి తాము చేసిన దుష్కృత్యమునకు వగచి అతని నిందకు భయపడి వృద్ధులైన రాజదంపతుల కారాగార విముక్తుల చేసి వస్త్రభూషణాదులతో నలంకరింపజేసి సింహాసనమున కూర్చుండబెట్టి పాదములకు నమస్కరించి మా

Scanned by CamScanner

అపరాధముల మన్నించి మా ప్రాణరక్షణ చేయుడని వేడుకొనిరి.

నాగపుత్రుడు ఇంద్రసేన మహారాజుతో మీ కుమారుడు పాతాళ లోకము నుండి క్షేమముగా వచ్చి వున్నాడని చెప్ప అట్టి అమృతతుల్యమగు వాక్యము విని హర్షోద్రేకముతో మంత్రుల పిలిపించి నగరము నలంకరింపజేసి పరివార సమేతుడై భార్యతో కలసి కుమారుని చూడ నగర బాహ్యమునకు వచ్చెను. ప్రజలందరు ఆనందభరితులైరి. వాయిద్యములు మ్రోగెను. జయజయ ధ్వానములు చెలరేగెను. చంద్రాంగదుడు తండ్రిని ఎదుర్కొని ప్రేమతో నమస్కరించెను. తండ్రి యును కుమారుని ఆలింగనమొనర్చి ఆనందాశ్రువుతో తడుపుచు కుమారా! నీ వియోగముచే నేను శవమునైతిని. పోయిన ప్రాణము వచ్చినటుల తిరిగి నేడు నిన్ను చూడగలిగితిని. చిరంజీవివి కమ్మని దీవించెను. అప్పుడు చంద్రాంగదుడుతల్లిని ఆలింగనమొనర్చుకొని అమ్మా! నేను పుత్రుడనుగాను. నీకు శత్రువును. నేను పాతాళమున సుఖముగనే ఉంటిని. మీకాదుఃఖము కల్గించితిని. తల్లి హృదయము నవనీతమువలె మృదువుగ నుండును. ఎవ్వడు కఠినహృదయుడయి తల్లి దుఃఖమును గుర్తించడో వాడు మలముతో సమముగ చెప్పబడును అట్టివానిని మానవుడనుట చెల్లదు. తల్లికి దుఃఖము కలిగించు మూర్ఖుడు ఏడు జన్మములు సంతానవర్జితుడయి దారిద్ర్యముతో బాధనొందును. తల్లి ఋణము తీర్చుకొనుట కెవ్వరికిని శక్యముగాదు. తల్లియన సాక్షాత్తు భవానియని శాస్త్రములు చెప్పినవి.

Scanned by CamScanner

కాన తల్లికి మించిన దైవము లేదు. అని ఇట్లు తల్లినోదార్చెను. మహోత్సవముతో ఇంద్రసేన మహారాజు తన కుమారుని నగరమును ప్రవేశింపజేసి రాజ భవనమునకు గొనిపోయెను. వెంటవచ్చిన నాగకుమారుని వస్త్రభూషణములచే సత్కరించి అతని లోకమునకు పంపిరి.

అప్పుడు ఇంద్రసేనమహారాజు చిత్రవర్మ మహారాజు వద్దకు దూతల ద్వారా మీకుమార్తె వ్రత ప్రభావమున నా కుమారుడు జీవించి వచ్చెను. అనువార్తను తెలియజేసెను. దూతలద్వారా చిత్రవర్మ తనయల్లుడు సుఖముగ వచ్చుట తెలుసుకొని శుభవార్తను చెప్పిన దూతను వస్త్రభూషణములచే నలంకరించి ఇంద్రసేన మహారాజును సకుటుంబముగ రప్పించి మహోత్సవముతో సీమంతినిని వారికి అప్పగించెను. చంద్రాంగదుడు తాను పాతాళము నుండి తెచ్చిన అమృతమును రత్నములను కల్పవృక్ష ఫలమును భార్య కొసగెను. మహోత్సవముతో చంద్రాంగదుడు భార్యతో తనపురమునకు విచ్చేసెను.

సోమవార వ్రత ప్రభావము వలన నాదంపతులు పదివేల సంవత్సరములు సుఖముగ రాజ్యపాలనమొనర్చిరి. గౌరీహరుల నర్చించుటచే సీమంతిని అట్టి ఫలము నందెను. కాన ఓ సువాసినీ! నేను నీయందలి ప్రేమతో ఇట్టి వ్రతముపదేశించితిని. దీని నాచరింపుము. మీకు సంతానము, సౌభాగ్యము అఖండితమయిన లక్ష్మియు కలుగగలదని ఆశీర్వదించిరి.

Scanned by CamScanner

అప్పుడా దంపతులు గురునాథుని ఆజ్ఞ గైకొని తమ గ్రామమునకు పోవుటకు సిద్ధమగుచుండ వారి తల్లిదండ్రులు పుత్రదర్శన లాలసులయి అచ్చటకు వచ్చి జరిగిన విషయము విని ఆనందభరితులయి గురుమూర్తిని పూజించి మహోత్సవ మొనర్చి అఖండముగ బ్రాహ్మణ సమారాధనము గావించి గురుమూర్తి ఆజ్ఞ గైకొని ఆ దంపతులతో సహా తమ గ్రామమునకు వెళ్ళిరి. గురుమూర్తి యను గ్రహము వలన ఆ దంపతులు అష్టపుత్రబహుధనముతో సుఖముగ జీవించుచు ప్రతి సంవత్సరము గురుమూర్తిని గణగాపురమున దర్శించి వెళ్లుచుండిరి. ఇట్లు సమస్తసుఖములను వారు గురు కృపచే నొందిరి.

కాన ఓ నామధారకా! ఎవరయితే శ్రద్ధాభక్తులతో గురువు నారాధింతురో వారిపట్ల గురుమూర్తి ప్రసన్నుడగుననుటలో సంశయమేమియులేదు. చక్కెర వలె నతిమధురమయిన ఇట్టి గురుచరిత్రమునీకు చెప్పితి. చేతికంకణము చూచుటకు అద్దము కావలయునా? ప్రత్యక్షముగ అనుభవగోచరమయిన సద్గురుమూర్తి యొక్క కీర్తిని విశేషించి చెప్పనవసరముండదు. ఓ శ్రోతలారా! మీకు హితము చెప్పెద వినుడు. గురునాథుని భజించుడు. సర్వార్థసిద్ధి నొందుడు. ఈ గురుచరితమను చలివేంద్రము నిర్మింపబడినది. సర్వసులభము ఇందలి కథామృతమును యథేష్టముగ పానమొనర్చి ధన్యులు కండు.

Scanned by CamScanner

ఇది గురుచరితమున ముప్పదిఐదవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ కచాఖ్యానంస్త్రియో మంత్రానర్ఘ తార్థసుభాగ్యదం
సోమవ్రతంచయః ప్రాహశ్రీదత్తశ్శరణం మమ

తా॥ పతివ్రతకు సోమవార వ్రత మహాత్మ్యమును స్వామివారు చెప్పుట.

శ్లో॥ సత్యమేవేశ్వరో లోకే సత్యం పద్మాశ్రితాసదా।
సత్యమూలాని సర్వాణి సత్యాన్నాస్తి పరంపదమ్॥
-శ్రీమద్వాల్మీకిరామాయణము అయోధ్యాకాండము

తా॥ సత్యమే సర్వలోక వ్యవహారములకు మూలకారణమైనది. మానవుని సంపదయు సత్యముపైననే ఆధారపడియున్నది. సత్యము అను సూక్ష్మధర్మము సర్వపదార్థములలో అనుస్యూతమైయున్నది. లోకమున సత్యమును మించిన ఉత్తమ ధర్మము మరొక్కటి లేదు. అనగా సత్యము కంటె మానవునికి పరమ ప్రాప్యమగు ధర్మము వేరు లేదు. ఇది లేనినాడు ఇతర ధర్మము లెన్ని యున్నను నిష్ప్రయోజనములే.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

ముప్పది ఆరవ అధ్యాయము

ఓం అవధూతచింతనం శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓం శ్రీ గణేశాయ నమః శ్రీనృసింహసరస్వత్యై నమః

నామధారకుడు సిద్ధముని పాదములకు నమస్కరించి జయజయ సిద్ధమునీంద్రా. మీరు భవసాగరతారకులు. బ్రహ్మజ్ఞానులు. అజ్ఞానతిమిర భాస్కరులు. అజ్ఞానమను రాత్రియందు గాఢముగ నిద్రించుచున్న నన్ను గురుచరిత్రమను భేరి మ్రోయించి మెలకువ నొందించితిరి. ఓ చిన్మయాత్మ స్వరూప! మీవలన నేను సంసారపారము నొందుచున్నాను. అని స్తుతించ సిద్ధముని అతని భక్తికి సంతసించి అభయమిచ్చి పైకథావృత్తాంతము నీకిందివిధముగ చెప్పుచున్నారు.

నామధారకా! జ్ఞానప్రదమగు గురుచరితమును చెప్పుచున్నాను వినుము. గంధర్వపురమున జరిగిన గురుమహాత్మ్యమును అంతయు చెప్ప సమర్థుడగాను. అందలి సారమును మాత్రమే చెప్పెద.

ఆ నగరమున నొక వైదిక బ్రాహ్మణుడు కలడు. అతడు

Scanned by CamScanner

విద్వాంసుడు. విరక్తుడు. కర్మమార్గనిష్ఠుడు, ప్రతిగ్రహమొనర్చడు. పరాన్నము భుజించడు. యాయావరవృత్తితో జీవనము జరుపుచుండును. అతిథుల పూజించుచుండును. అతని కొక భార్యగలదు. భర్త అట్లుండుట కామె కిష్టములేక ఎల్లప్పుడు ముఖము మాడ్చుకొని, కోపస్వభావముగా నుండును. ఆ గ్రామమున కెందరో భక్తులు వచ్చి మృష్టాన్నములతో బ్రాహ్మణులకు సమారాధనలు చేసి దక్షిణలిచ్చుచుందురు. అప్పుడు ఊరివారందరు సమారాధనలకు వెళ్ళి అచ్చటి పక్వాన్నములను ప్రశంసించుచుండ ఆ బ్రాహ్మణుని భార్య ఆ మాటలు విని ఇట్లు విలపించసాగెను.

అయ్యో! దైవమా! నేనెంత దురదృష్టవంతురాలను, దరిద్రుడైన ఇట్టి భర్తను పెండ్లాడినందున స్వప్నమందైన మృష్టాన్నము భుజించి ఎరుగను. కష్టములు మాత్రమే అనుభవించుచున్నాను. నాపూర్వార్జితమును బట్టి ఇట్టి హీనుని భర్తగ పొంది దారిద్ర్యమే నిత్యమనుభవించుచుంటిని. గ్రామములోని స్త్రీ పురుషులందరు నిత్యము సమారాధనలకు వెళ్ళి తృప్తిగ మృష్టాన్నముల కుడుచుచున్నారు. వారు పూర్వమెంత సుకృతమొనర్చిరో! ఎవరైన వచ్చి పిలచినను నాభర్త సమారాధనకు పోడుగదా! దైవమా! నేనేమిచేతును అని విలపించుచుండును.

ఇట్లుండ గణగాపురమున కొక ధనికుడగు బ్రాహ్మణుడు వచ్చి బ్రాహ్మణుల దంపతీ సమేతముగ సమారాధన చేయదలచి

Scanned by CamScanner

ఈవైదిక బ్రాహ్మణునిగూడ భార్యాసమేతముగ భోజనమునకు రమ్మని ఆహ్వానించెను. అప్పుడతని భార్య భర్తను సమీపించి మీరు ఆమంత్రణము నంగీకరించుడు నాకు అందరితోపాటు మృష్టాన్నము తినవేడుక గలదు.మంచి దక్షిణయు, నూతన వస్త్రములు గూడ మనకు లభించగలవు. మీకు పూర్తిగ ఇష్టము లేకున్న మీ ఆజ్ఞ అయినచో నేనైన పోయెద ననెను. ఆ బ్రాహ్మణుడు భార్యతో నేను పరాన్నము భుజించను. నీకంతగ కోరిక యున్నచో వెళ్లుమనెను. అప్పుడామె సంతర్పణచేయు బ్రాహ్మణుని సమీపించి నాభర్తరాడుకాని నేనుమాత్రము మీ సమారాధనమునకు వచ్చెదనన అతడు నేను దంపతులను పూజించి సమారాధనచేయు సంకల్పము చేసితిని గాన నీభర్త రానిచో నీకు సమారాధనమున స్థానములేదు. వచ్చిన త్రోవ వెళ్లుమనెను, ఆ మాటల కామె కడువగచి నారాయణా ఏమి ప్రారబ్ధము. నేనేమిచేయుదును. ఎంత దైవహీనురాలను. ఇట్టి భర్తను చేసికొనుట వలన స్వప్నమందైన రుచికరమైన అన్న మెరుగనైతిని, అని చింతించుచు శ్రీనృసింహసరస్వతీస్వామి వారికడకేగి నమస్కరించి వారితో నిట్లు చెప్పదొడగెను.

స్వామీనాభర్త నామాట వినడు. ఈ గ్రామమున గొప్ప సమారాధన జరుగనున్నది. దంపతులకు వస్త్రదక్షిణలతో భోజనము పెట్టెదరట. సమారాధన చేయువారాహ్వానించినను నాభర్త అందులకంగీరించుట లేదు. తమరు నాయందు దయయుంచి


Scanned by CamScanner

నాభర్తను పిలిచి సమారాధనకు వెళ్ళవలసినదని ఆజ్ఞాపించి నాయాత్మకు సంతోషము గలిగించుడు అని దీనురాలై ప్రార్థించెను.

ఆమె వాక్యములకు స్వామివారు నవ్వుకొని బ్రాహ్మణుని పిలిచి అతనితో నీవు నాయజ్ఞప్రకారము బ్రాహ్మణ సమారాధనకు భార్యతో కలసి పొమ్ము. భార్యయొక్క మనోవాసనను పూర్తిచేయుట భర్తకు ధర్మము. కుల స్త్రీ యొక్క మనస్సు కష్టపెట్టరాదు. అని చెప్ప నా బ్రాహ్మణుడు గురుమూర్తితో నిట్లనెను. స్వామీ! నాకు పరాన్నము తినకూడదను నియమముగలదు కాని గురువాక్యమును విననివారు రౌరవనరకమున బడుదురుగాన మీయాజ్ఞ ననుసరించి అట్లే వెళ్లెదననెను. భార్యయు ఆనందించెను. భార్యాభర్తలు సమారాధనకు వెళ్లిరి. యజమాని పితృప్రీతిగ సంకల్పించి దంపతుల పూజించి కూర్చుండబెట్టి పక్వాన్నములతో సహావడ్డించి భుజింపుమనెను. అందరును భుజించ ప్రారంభించిరి.

ఆ బ్రాహ్మణస్త్రీకి మాత్రము, తనతోపాటు పంక్తుల యందు కుక్కలు, పందులుగూడ ఏకపంక్తిని భుజించునటుల గోచరించ ఆమె అసహ్యపడి లేచి అందరితో పెద్దగ మీరే శ్వసూకరములతో కలసి వాటి ఉచ్ఛిష్టముల భుజించుచున్నారు" అని ఆక్షేపించి తనభర్తతో గూడనట్లే చెప్పనతడు నిన్ను పెండ్లాడుటచే నాకీగతి పట్టినది అని చెప్పుచు పంక్తినుండి లేచెను. అప్పుడు భార్యాభర్త లిరువురు గురుమూర్తి వద్దకు వచ్చిరి. స్వామివారు ఆ బ్రాహ్మణునితో

Scanned by CamScanner



నీమనోరథము ఫలించెనా? వ్యర్థముగ భర్తను పీడించితివి. పరాన్నసుఖము తెలిసినదా? అని అడిగెను. ఆమె గురుమూర్తి పాదములకు నమస్కరించి స్వామీ! నా అపరాధమును క్షమించుడు. లోభముతో నాభర్తకుగూడ దోషము ఘటింపజేసితిని. బలాత్కారముగ నాభర్తను పరాన్నమునకు గొంపోతిననెను.

Scanned by CamScanner

బ్రాహ్మణుడు గురుమూర్తితో నీ దుర్మార్గురాలి వలన నాకిట్లే అనేక దోషములు వాటిల్లుచున్నవి. నా నియమము నేడు భంగమయ్యెను. అనియన గురుమూర్తి బ్రాహ్మణునితో నీవు భీతిల్లకుము. నేటితో ఆమె కోరిక పూర్తి అయ్యెను. ఇందుచే నీకేమియు దోషము వాటిల్లదు. ఇక నుండి ఆమెయు నీ యాజ్ఞ ననుసరించును అని చెప్పి తిరిగి ఇట్లను చుండిరి.

దైవపితృకార్యములయందు బ్రాహ్మణుడు లభించక కర్మకు లోపప్రసక్తి వచ్చెనేని తప్పక భోజనమునకు వెళ్లుట బ్రాహ్మణునకు ధర్మము. లేనిచో దోషము వాటిల్లును అని చెప్ప బ్రాహ్మణుడు వినయావనతుడయి స్వామీ! ఎవరి ఇంట భుజించనగునో, ఎవరియింట భుజించరాదో ఆ విషయమును పూర్తిగ నాకు సెలవిండని చెప్ప గురుమూర్తి ఇటుల చెప్పుచుండెను.

బ్రాహ్మణోత్తమా! వినుము. శిష్యుడు గురుగృహమున సంశయింపక భుజియింపవచ్చును. మేనమామ, పిల్లనిచ్చిన మామ, సాధువులు సోదరులు మొదలగువారి యింట భుజించవచ్చును. శ్రాద్ధములందు కర్మలోప ప్రసక్తి వచ్చిన భుజించి మరునాడు గాయత్రీజప మొనర్చిన శుద్ధుడగును. తల్లిదండ్రులచే సేవ చేయించుకొనువాని గృహమున, లోభి గృహమున భుజింపరాదు. కళత్రాదుల పీడించి బయట ధర్మమొనర్చు వారియింట కుడువరాదు. గర్వియింటను, శస్త్రముతో జీవించువాని యింట,

Scanned by CamScanner

మల్లయుద్ధము చేయువాని యింట, బహిష్కృతుని యింట, యాచక వృత్తితో జీవించువానియింట ఇతరులకు మంత్రోపదేశమొనర్చి తద్వారా జీవించు బ్రాహ్మణునింట. క్రోధియింట, కులస్త్రీని త్యజించినవానియింట, భర్తను త్యజించిన స్త్రీయింట భుజించరాదు. స్త్రీజితునియింట, దొంగతనముచేసి జీవించువానియింట, జూదమాడువాని యింట, స్నానమొనర్చక భుజించువానియింట, సంధ్యావార్చని వాని గృహమున, దానము చేయువారిని వద్దని అడ్డు చెప్పువారింటను, శ్రాద్ధముల ఆచరించని వారింటను, వడ్డీవ్యాపారముతో జీవించు వారింటను, ద్రవ్యాశతో జపమొనర్చు వారింటను, విశ్వాస ఘాతకునింటను, సాధువుల ద్వేషించువాని యింటను, గురునింద యొనర్చు వానియింట, కులదేవతల త్యజించువానియింట, విధినిషేధములు లేక అన్నిచోట్లను భుజించువాని యింట, పుత్రహీనుని యింట, కుమార్తెను అల్లుని అవమానపరచు వానియింట, ఆశ్రమ ధర్మముల విడిచి అద్వైతము చెప్పువారి యింట. అనుభవము లేక బాహ్యమునకు అద్వైతము పలుకు వారింట భుజించరారు.

ఇట్టి స్థలముల పరాన్నము భుజించుటచే ఇంద్రియ వైకల్యము అల్పాయుష్యము బుద్ధిమాంద్యము ఘటిల్లును. పరాన్నము భుజించువారి పాపము వీరికి వచ్చును. పరాన్నము భుజించుట వలన వచ్చు పాపము గోభూసువర్ణదానముల స్వీకరించుట వలన వచ్చు పాపముకన్న నధికము. అమావాస్య నాడు పరాన్నము

Scanned by CamScanner

భుజించుచో మాసమొనర్చిన పుణ్యము నశించును. శూద్రునిచే నాహూతుడయి బ్రాహ్మణుడు బ్రాహ్మణగృహమునకు భోజనమునకు పోరాదు. సంతానము కలుగు పర్యంతము కుమార్తెయింట భుజింపరాదు. సూర్యగ్రహణములయందు, సూతకములందు దానము పట్టరాదు. ఎవరైతే ఆచారమును పాలింతురో వారికి దైన్యము లేదు. దేవతలందరు వారికి అధీనమయి యుందురు. అట్టివారు సర్వసుఖముల ననుభవింతురు. ప్రస్తుతము కలికాలమున బ్రాహ్మణులు మదాంధులయి స్వాచారధర్మముల త్యజించిరి. కాననే దరిద్రులయి బాధపడుచున్నారు. అని గురుమూర్తి చెప్ప బ్రాహ్మణుడు గురుమూర్తితో స్వామీ! మీరు త్రిమూర్త్యవతారులు. భక్తజనాధారులు, దయయుంచి ఆచార ధర్మముల బోధించుడని ప్రార్థించ గురుమూర్తి అతనితో మంచి ప్రశ్నచేసితివి. పూర్వము నైమిశారణ్యమునకు పరాశరమహర్షి రాగా ఋషులు వారిని సత్కరించి ఆచారముల ప్రశ్నించిరి. అప్పుడు పరాశరుడు ఆ మహర్షుల కేమిచెప్పెనో ఆ విషయమే నీకు నేను చెప్పుచున్నాను. సావధానుడవయి వినుము అని ఈ క్రింది విధముగ చెప్పుచుండెను.

ప్రతివారును బ్రాహ్మముహూర్తమున మెలకువగాంచి వెంటనే గురువును స్మరింపవలయును. అట్లే బ్రహ్మ విష్ణుమహేశ్వరులను సూర్యాది నవగ్రహములను, సనకాదులను, నారదతుంబురులను, సిద్ధులను, సాధ్యులను, పితృదేవతలను సప్తసముద్రములను,

Scanned by CamScanner

సప్తద్వీపములను. సప్తర్షులను, భూదేవిని, గోవును, నమస్కరించి ప్రక్కనుండి లేచి మలమూత్రోత్సర్జన మొనర్చి, పాదప్రక్షాళనము గావించుకొని ఆచమన మాచరించ వలయును. ఇట్లే స్నానమునకు పూర్వము, తరువాత. అధోవాయువు విసర్జించినపుడు. భోజనమునకు పూర్వము, తరువాతను తుమ్ము వచ్చిన తరువాతను ఆచమన మాచరించ వలయును. ఆచమనము కొరకు ఉదకము సమీపమున దొరకనపుడు కుడి చెవిని కుడిచేతితో స్పృశించ వలయును. దక్షిణకర్ణమున ఉదక దేవతలుందురుగాన ఆచమన ఫలము వచ్చును. అరుణోదయమువరకు మానసికస్నాన మాచరించి ఇష్టదేవతల స్మరించవలయును. అరుణోదయముకాగా ఉపవీతమును నివీతిగ ధరించి మలమూత్రోత్సర్జస మాచరింప వలయును. నిలువబడి మలమూత్రోత్సర్జన మొనర్చువారు నరక మనుభవింతురు. నిర్ఋతి దిక్కుగావెళ్లి వస్త్రముచే శిరస్సు కప్పుకొని మౌనముగ మలమూత్రోత్సర్జన మొనర్చవలయును.

పగలు ఉత్తర ముఖముగను, రాత్రి దక్షిణ ముఖముగను కూర్చుండవలయును. సూర్యచంద్రుల, నక్షత్రముల చూడరాదు. నీరు లభించనపుడు గంగను స్మరించి మట్టిపెల్లతో శౌచమాచరించవలయును. తిరిగి ఉదకము లభించగా యథావిధిగా శౌచము చేసికొనవలయును. అంతదనుక నేమియు భుజింపరాదు. పుణ్యవృక్షములక్రింద, దేవాలయ సమీపమున మలమూత్రముల విసర్జింపరాదు. శుభ్రమైన మృత్తికను తీసి కొని మలమూత్ర స్థానముల, పాదముల హస్తముల శుభ్రముగ కడుగుకొనవలెను.

Scanned by CamScanner

రాత్రియందు, సంకటములయందు, మార్గమందు యథాశక్తి శౌచ మాచరించవలయును. ఇట్లు శౌచమాచరించుటచే ధర్మము సిద్ధించును. పై విధమున శౌచవిధి నాచరించి తరువాత ఉదకము కుడి చేతి లోనికి ఉద్ధరిణితో తీసికొని కేశవాది నామముల నుచ్చరించుచు ఆచమనము చేయవలయును. ఈ విధానము గురువు వలన గ్రహించవలయును. స్నానము, వమనము, భోజనము, ఫలహారము, శ్మశానగమనము, ఇతరుల పాదప్రక్షాళనము ఈ నిమిత్తముల యందు ఆచమన మాచరించ వలయును. ఆచమనము చేయుటచే ఆయుష్యము, ఆరోగ్యము వృద్ధినొందును. ముఖ దుర్గంధ నాశనము కొరకు దంత ధావనము చేయవలయును. ముళ్ళ చెట్లు నారికేళ వృక్షము, ఖర్జూరము, మొగలి మొదలగు చెట్ల కాష్టములతో దంతధావనము చేయరాదు. చండ్ర, మేడి, మఱ్ఱి, ఉత్తరేణి మొదలగు పుణ్య వృక్షముల పుల్లల తీసికొని దంతధావన మొనర్చి ఆ పుల్లలను నైరుతి దిక్కుగ పారవేయవలయును. అనంతరము పన్నెండు పర్యాయములు గండూషము లాచరింపవలయును. తరువాత స్నానము చేయవలయును.

ప్రాతఃస్నానముచే తేజస్సు బలము, ఆయుష్యము వృద్ధిగాంచును. దుఃస్వప్న దోషము నశించును. ప్రజ్ఞ వృద్ధి గాంచును. దారిద్ర్యము, చింతలు శోకము తొలగును. సంకటములందు, రోగము వచ్చినపుడు, జలము లభించనపుడు,

Scanned by CamScanner

అశక్తి యందు భస్మస్నానము, గోధూళిస్నానము, భౌమస్నానము, (మట్టి) ఆచరించవలయును. విష్ణుస్మరణము. గురుదర్శనము. తల్లిదండ్రుల పాదతీర్థమును ప్రోక్షించుకొనుట ఇవి చేయుటచే స్నానము చేసిన ఫలము సిద్ధించును. దృఢగాత్రుడు జలస్నానమే చేయువలయును. అశక్తులు గృహస్థులు ఉష్ణోదకముతో స్నానమాచరింప వచ్చును. ఉష్ణోదకముతో స్నానముచేయునపుడు సంకల్పము తర్పణము చేయరాదు. ఉష్ణోదకమును, శీతోదకముతో కలిపి గాయత్రి మొదలగు మంత్రములతో నభిమంత్రించి స్నానమాచరింప వలయును. పుత్రోత్పత్తి, సంక్రాంతి, శ్రాద్ధము, వ్రతములు, పర్వకాలములయందు వేడి నీటి స్నానము నిషిద్ధము. నదియందు నదికి (ప్రవాహమునకు) ఎదురుగ స్నానము చేయవలయును. ఇతరత్ర తూర్పుముఖముగ నిలువబడి స్నానమాచరించవలయును. స్నానమాచరించి ఆచమన మొనర్చి ధౌత వస్త్రము ధరించవలయును. మంగళ స్నానము (తలంటు) ఆదివారమున జ్వరప్రదము, సోమవారమున కాంతిహానియు, మంగళవారము మరణమును, బుధవారము ఐశ్వర్యమును, గురువారము ధనహానియు, శుక్రవారము పుత్రహానియు, శనివారము సంపత్తును ఇచ్చునుగాన విచారించి ఆచరించ వలయును. ముత్తైదువులగు స్త్రీలు నిత్యము శిరఃస్నాన మాచరించరాదు. అశక్తి యందు గంగను స్మరించుకొనుచు ఆర్ద్ర (తడి) వస్త్రముతో శరీరమును శుభ్రపరచుకొనినచో స్నానఫలము

Scanned by CamScanner

రాగలదు. కాషాయము రక్తము జీర్ణవస్త్రము వీటిని ధరించి చేయబడు పుణ్యము రాక్షసులకు పోగలదు.

బ్రాహ్మణులకు శ్వేతవస్త్రము శ్రేష్ఠము విష్ణుభక్తులగువారు, గోపిచందనముతో ఊర్ధ్వపుండ్రములను, భస్మముతో త్రిపుండ్రములను ధరించవలయును, ఆయుష్కాముడు మధ్య వ్రేలితోడను, ముముక్షువు భగవన్నామ స్మరణమొనర్చుచు అనామికతోగాని తర్జనితో గాని ఊర్ధ్వపుండ్రము ధరించవలెను. ఇట్లు ఊర్ధ్వపుండ్ర త్రిపుండ్రముల ధరించినచో హరిహరులు సంతోషించెదరు.

దర్భలతో పవిత్రము ధరించి పితృతర్పణముల చేయవలయును. దర్భ లభించనిచో గరిక మొదలగు తృణములు దర్భకు ప్రతి నిధిగ వాడవచ్చును. దర్భకు మూలమున రుద్రుడు, మధ్యమున విష్ణువు, అగ్రభాగమున శివుడు నివసింతురు, కాన దర్భపాపనాశనము. దానము చేయునపుడు జపాదులందు, వేదాధ్యయనము, హోమములయందు పితృకర్మలయందు సువర్ణ రజతముద్రికల ధరించవలయును. బంగారు ఉంగరము దేవకర్మలందును, వెండి ఉంగరము పితృకర్మల యందును ప్రశస్తము. బంగారు ఉంగరము అనామిక వ్రేలికిని. వెండి ఉంగరము తర్జనియందును ధరించవలయును. యోగ పట్టమును ధరించవలయును. నవరత్నముద్రికను ధరించువారికి పాపముండదు. యోగపట్టమును ధరించుట, గయశ్రాద్ధము.

Scanned by CamScanner

పాదుకలు ఇవి జీవత్పితృనకు నిషిద్ధములు. స్నానమొనర్చి తిలకము ధరించి సంధ్యావందన మాచరించవలయును.

ప్రాతఃకాలమున నక్షత్రములుండగ ప్రారంభింపబడు సంధ్య ఉత్తమమనియు, నక్షత్రములు లోపించిన తదుపరి చేయబడు సంధ్య మధ్యమమనియు, ప్రొద్దెక్కి చేయుబడు సంధ్య అధమమనియు, అట్లే సాయంకాలము సూర్యప్రకాశ ముండగ ప్రారంభింపబడు సంధ్య ఉత్తమము. సూర్యుడు అస్తమించిన తరువాత ఆచరింపబడు సంధ్య మధ్యమము నక్షత్రోదయము తరువాత చేయబడునది అధమము. అట్లే మధ్యాహ్న కాలమున మాధ్యాహ్నికసంధ్యను ఆచరింపవలసియున్నది. శిఖ బంధించి ఆచమన మొనర్చి ప్రాణాయామముచేసి ఉదకముతో తన అవయువములను, ప్రోక్షించుకొనవలయును. అనంతరము మంత్రించిన ఉదకమును పానమొనర్చవలయును.

సూర్యునకు అర్ఘ్యమును మూడుపర్యాయములు ఇవ్వవలయును. నిత్యము మందేహులను రాక్షసులు ముప్పది మూడు కోట్లమంది సూర్యగమనమును నిరోధింతురు. మనచే నివ్వబడు అర్ఘ్యము వజ్రాయుధమయి వారల పారద్రోలును. కాన అర్ఘ్యము సూర్యునకు ప్రతివారు ఇచ్చుట శ్రేయస్కరము. అర్ఘ్యమిచ్చిచేత ఉదకము తీసికొని ఆ సూర్యుడేనేను. సూర్యుడే పరమాత్మ అని భావించుచు ఆ ఉదకమును తన చుట్టు

Scanned by CamScanner

ప్రదక్షిణముగ పడునట్లు త్రిప్పవలయును. అనంతరము గాయత్రీ జపమాచరించవలయును. కాష్ఠాసనమున జపించుటచే దుఃఖము యశోహానియు, ఋణబాధయు రాతిమీద జపించుటచే వ్యాధియు, కుశాసనమున వశీకరణమును, పాపనాశనము, రోగనివృత్తియు, భస్మముయందు ఆరోగ్యము, కంబళమున సుఖము. కృష్ణాజినమున జ్ఞానము వ్యాఘ్రాజినమున లక్ష్మియు, మోక్షము సిద్ధించును గాన విచారించి తగు ఆసనమున కూర్చొని మనస్సును ఏకాగ్రపరచి మంత్రజప మాచరించవలయును.

మంత్రము జపించువారిని పాపమునుండి రక్షించును. 'మ' యన మనస్సు. 'త్ర' యనత్రాణము అని అర్థము. పఠించువారిని రక్షించునది గాన మంత్రమని సార్థకనామ ధేయమయ్యెను. 'జ' అన జన్మవిచ్ఛేదకము 'ప' అన పాప నాశనము. అని ఇట్లు జపశబ్దార్థము శాస్త్రములచే నిర్వచించబడెను. గాయత్రీమంత్రము అన్ని వేదములకు మూలము. గాయత్రీ మంత్రజపముచే వేదపాఠఫలము లభించును. గాయత్రీ జప మొనర్చని వారి జన్మ వ్యర్థము. జపమాలను చేత ధరించి మంత్రజప మొనర్చవలయును. మాలను ప్రాతఃకాలమునాభికమలమందును, మధ్యాహ్నమున హృదయస్థానమందును, సాయంకాలము ముఖసమీపము నందును ఉంచుకొని జపింపవలయును. ప్రవాళములు (పగడములు) స్ఫటికములు మౌక్తికములు స్వర్ణమణులు, రుద్రాక్షలు, కుశగ్రంథులు వీటితో చేయబడిన మాలలు క్రమముగ

Scanned by CamScanner

శ్రేష్ఠములు. మాలను త్రిప్పునప్పుడు శబ్దము కారాదు. మంత్రమును ఇతరుల వద్దకూలిగా ద్రవ్యమును తీసికొని జపించరాదు. జపించునపుడు గోళ్ళతో శరీరమును గోకికొనుట. ఇతరులతో సంభాషించుట చేయరాదు. అగతిగ నట్లు జరిగిన భగవంతుని స్మరించవలయును.

జపించునపుడు నిద్ర, ఆవలింతలు, అధోవాయువులు వచ్చినచో కుడిచెవి స్పృశించి సూర్యునిగాని గోవునుగాని చూడవలెను. మంత్రము జపించి సూర్యునిస్తుతించి దిగ్దేవతలకు తల్లిదండ్రులకు గురువునకు నమస్కారము లాచరించి తన గోత్రము నుచ్చరించి తానాచరించిన సంధ్యాకర్మ ఫలమును ఈశ్వరున కర్పింపవలయును. అనంతరమగ్నియందు అష్టదేవతలకు హోమముచేయవలయును. తరువాత వేదముగాని గీత మొదలగు భక్తి గ్రంథములగాని పఠించవలెను. పితరుల, దేవతల, ఋషుల తర్పణములచే తృప్తిపరచవలయును. ఈ విధానము శాస్త్రము తెలిసిన పెద్దల ద్వారా గ్రహించవలెను. దీపావళి నాడు యముని స్మరించి అతని నామముల నుచ్చరించుచు యముని ప్రీతిగ తర్పణ మిచ్చిన పాపములు రోగములు నశించును శనిపీడ తొలగును. అపమృత్యువు గూడ తొలగును. మాఘమాసమున కృష్ణాష్టమినాడు భీష్మునకు ప్రీతిగ తర్పణమిచ్చిన సంవత్సర పాపము నశించును. ఇటుల నిత్యము ఎవరు సత్కర్మ నాచరింతురో వారు ఇహపరముల సుఖముల ననుభవింతురని శ్రీగురుమూర్తి

Scanned by CamScanner

బ్రాహ్మణునకు చెప్పెనని సిద్ధముని నామధారకునకు నిత్యము మానవులచే నవశ్యకర్తవ్యమైన ఆచారపద్ధతి నుపదేశించెను.

ఇది గురుచరితమున ముప్పది ఆరవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ బ్రాహ్మణ్యాదుస్స్వభావంయోనివార్యాహ్నిక ముత్తమం,
శశంస బ్రాహ్మణాయాసౌ శ్రీదత్తశ్శరణంమమ.

భా॥ పరాన్న భోజనము శ్వసూకరోచ్ఛిష్టముతో సమానమని నిరూపించుట.

సూ॥ త్రి సత్యస్య భక్తిరేవ గరీయసీ, భక్తిరేవ గరీయసీ॥

-నారదభక్తి సూత్రములు -౮౧

తా॥ భగవంతునకు నామరూపాదులు లేవు. అయినను బోధనార్థము భగవంతుడు పరము, నిత్యము, సత్యము అని వచించిరి. అట్టి భగవంతునకు భక్తి సేయుటయే, అనగా వానిని త్రిశుద్ధిగా ప్రేమించుటయే ఉత్తమ భజనంబగును, ముమ్మాటికినదే యుత్తమము.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

ముప్పది ఏడవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓం

శ్రీ దత్తాత్రేయాయ నమః శ్రీ గణపతయే నమః శ్రీ గురుభ్యో నమః

నామధారకుడు పై కథను చెప్పుమన సిద్ధముని ఇట్లు చెప్పుచున్నాడు. సాక్షాత్తు నారాయణ స్వరూపుడైన గురుమూర్తి బ్రాహ్మణునితో తిరిగి ధర్మముల చెప్పుచున్నారు.

నీచజాతి వాని వలన వేదముల పలికించిన గురుమూర్తికి ధర్మముల చెప్పుటలో నేమి ప్రయాస! గురుమూర్తి గృహస్థ ధర్మముల చెప్పుచున్నారు. ప్రతి వారును ఇంట మంచి గంధము, నేతిని, మణులను, తిలలను, కృష్ణాజినమును ఉంచుకొన వలయును. గోవును పోషించవలయును. దేవపూజ నిత్యము తప్పక చేయవలయును. దేవాగారమును శుభ్రముగ నుంచుకొన వలయును. ఆసనమున సుఖియై కూర్చొని త్రికాలముల దేవుని పూజించవలయును. అవకాశము లేనిచో ప్రొద్దున షోడశో పచారములతోను మధ్యాహ్నమున పంచోపచారములతోడను సాయంకాలమున నీరాజన మాత్రమైనను సమర్పించి భగవంతుని

Scanned by CamScanner

ఆరాధించవలయును. మానవుడై జన్మించి భగవంతుని పూజించనివాడు ఘోర నరకమున పడును. అగ్ని యందుగాని జలమునందుగాని సూర్యునియందుగాని దేవుని పూజింపవచ్చును. మానసిక పూజ స్వర్గాపవర్గముల నొసంగును. మధ్యములకు మండలమున పూజయు, అధములకు విగ్రహముల పూజయు అవసరము. గోవును, బ్రాహ్మణునిగూడ భగవద్భావముతో పూజింపవచ్చును. గురువును పూజించుటచే త్రిమూర్తులు సంతసింతురు. కలియుగమున మానవులకు గురువు నందు భగవద్భావము కలుగుట దుర్లభమని తలచి అట్టి వారికి గాను భగవంతుడు సాలగ్రామశిల, నర్మదబాణము, ఇట్లు శిలారూపం దాల్చెను. కాన సాలగ్రామార్చనము. శివలింగార్చనము చేయవలయును సర్వపాపములు క్షయించును.

గురూపదేశమంది అతను చెప్పిన విధమున విగ్రహారాధన మొనర్పవలయును. భక్తితో నారాధించువారికి శిలయు, కాష్ఠము గూడ దేవుడై అభీష్టముల నొసంగును.

పీఠమున కూర్చుండి సంకల్పము నాచరించి, ప్రాణాయామ మొనర్చి పూజాద్రవ్యముల స్వయముగ పరిశీలించి ఉదకముతో ప్రోక్షించవలెను. తన ఇష్టదేవతా విగ్రహమును ఎదుట సింహాసనమున నుంచి దక్షిణమున శంఖమును, వామ భాగమున ఘంటను ఉంచవలెను. దేవుని మీదనున్న వెనుకటి నిర్మాల్యమును

Scanned by CamScanner

త్రాలగించి దీపము వెలిగించి గణపతిని పూజించి గురువును స్మరించి పీఠపూజ నాచరించవలయును. ముందుగా ద్వారపాలకుల పూజించి తన ఇష్టదేవతారూపమును హృదయమున భావించి ఆ రూపమే బాహ్యామునఁనున్న విగ్రహమందు ఆహ్వాన మొనర్ప వలయును. భగవంతుడే స్వయముగ వచ్చి తన ఎదుటనున్నటుల భావించుచు వరుసగ సింహాసనము, పాద్యము, అర్ఘ్యము, ఆచమనీయము, మధుపర్కము స్నానము, మొదలగు ఉపచారము లతో పూజించి ఆవుపాలు మొదలగు పంచగవ్యములతో వేదమంత్రముల పఠించుచు అభిషేక మొనర్చి శుద్ధ వస్త్రముతో భగవంతుని విగ్రహము తుడిచి పీఠము మీద నుంచి శ్రద్ధతో వస్త్రము, గంధము, యజ్ఞోపవీతములిచ్చి పూజించి అనంతరము సుగంధద్రవ్యములతో పుష్పములతో, అక్షతలతో పూజింపవలెను.

తెల్లని పుష్పములు శ్రేష్ఠములు, పచ్చని, ఎరుపు పుష్పములు మధ్యమములు. నల్లని విచిత్రపు రంగులుకల పుష్పములు అధమములు. పురుగులు తినిన పుష్పములు, వాడి క్రిందబడినవి, క్రిందటిరోజున త్రెంపబడిన పుష్పములు దేవపూజకు వర్జ్యములు. మారేడుదళములకు పై నియమము వర్తించదు. పద్మములు, నాగకేసరములు సంపెంగ, మల్లె, జాజి, కలువ ఈ జాతి పుష్పములు పూజకర్హములు. జిల్లేడు పుష్పము విష్ణుపూజ కర్హముగాదు. బూరుగుపువ్వు పూజ కర్హము కాదు. శివుని వెలగ, మొగిలి, దానిమ్మ, వకుళము ఈ పుష్పములతో

Scanned by CamScanner

పూజింపరాదు. గణపతిని తులసితోడను దేవిని గరికతోడను పూజింపరాదు, ఇట్లు విచారించి దేవుని పూజించి ధూపమర్పింప వలెను. అనంతరము దీపము సమర్పించి నైవేద్యము భగవంతుని ఎదుట నుంచవలయును. దేవుడు భుజించినటుల భావించి అనంతరము భగవంతుని హస్తప్రక్షాళన మొనర్చి తాంబూలమును ఫలసమేతముగ నర్పించి నీరాజన మీయవలయును. అనంతరము భగవంతుని పాదముల యందు పుష్పాంజలి సమర్పించి ప్రదక్షిణ మొనర్చి సాష్టాంగముగ నమస్కరింపవలెను. అట్లే తల్లిదండ్రుల, గురువుల, బ్రాహ్మణుల గూడ నమస్కరింపవలయును.

నమస్కార విధానము చెప్పెద వినుము. తల్లిదండ్రుల సమీపించి పాదములకు నమస్కరించవలయును. పూజ్యులు, పెద్దలు వచ్చుట చూడ ఎదురేగి నమస్కరింపవలయును. సభకు ఒక్క పర్యాయమే నమస్కరింపవలెను. గురువులకు నమస్కరించునపుడు తన కుడిహస్తముతో గురుని కుడిపాదమును, ఎడమ హస్తముతో ఎడమపాదమును స్పృశించి సాష్టాంగముగ మోకాలు, వక్షఃస్థలము, ముఖము భూమికి తగులునటుల సాగిలబడి నమస్కరించవలయును. మోకాలు మొదలు పాదాంతము తన హస్తముతో స్పృశించవలెను. తల్లి, తండ్రి, గురువు, పోషకుడు, భయహర్త, అన్నదాత, సవతితల్లి, పురోహితుడు, జ్యేష్ఠభ్రాత, పితృభ్రాత, మాతృభ్రాత, జ్ఞానవృద్ధులు వీరందరుగూడ గురువుతో సమానులుగాన నమస్కారమునకర్హులు.

Scanned by CamScanner

అజ్ఞానులు, తనకన్న తక్కువ వయస్సుగలవారు స్నానము చేయువారు, సమిధలు, పుష్పములు మొదలగు వస్తువుల గొనివచ్చువారు, హోమము చేయుచున్నవారు, ధనగర్వితులు, కోపముతో నున్నవారు. మూర్ఖులు వీరికి నమస్కరింపరాదు. శవమునకు నమస్కరింపరాదు. ఏకహస్తముతో నమస్కరింపరాదు.

ప్రతివారును అయిదు విధములైన పాపములను నిత్యము గావింతురు. అవి పంచసూనములని అనబడును. ఇట్టి పాపముల చేయనిగృహస్థే ఉండడు అవియేవన కత్తి, తిరుగలి, రోకలి వీటితో నిప్పుతో, నీటితో చీపురుకట్టతో జరుగు పాపములు, ఈ పాపములు పోగలందులకు వైశ్వదేవము చేయవలయును. అనగా వంట చేయబడిన పదార్థమును దేవతలకు పితరులకు, భూతములకు, ఋషులకు, అతిథులకు కూడ నర్పించి శేషించిన పదార్థము యజ్ఞశేషమని భావించి భుజించవలయును. అట్లొనర్చుటచే నిత్యము గృహస్థునిచే చేయబడు పంచసూనములను పాపముల వలన కలుగు దోషము నశించి దేవతల వలన చిత్తశుద్ధి కలవాడగును.

భోజనకాలమున ఎవరైన నతిథిగా వచ్చిన కులముగాని గోత్రముగాని ప్రశ్నించక భగవంతుడను భావముతో భోజన మిడవలయును. యమధర్మరాజు అతిథి పూజ చేయువారిని నాలోకమునకు గొనిరావద్దని తన దూతలతో చెప్పెను. అతిథి పూజచే సర్వదేవతల పూజించిన ఫలము వచ్చును. అతిథికి

Scanned by CamScanner

పాదప్రక్షాళన మొనర్చిన పితృదేవతలు తృప్తులగుదురు. అతిథి భుజించిన బ్రహ్మ విష్ణు మహేశ్వరులు తృప్తిగాంతురు. అతిథిగాని బ్రహ్మచారిగాని భిక్షకువచ్చిన వైశ్వదేవము నైవేద్యము కాకున్నను తప్పక భిక్షనివ్వవలయును. అట్టివారికి ఇవ్వబడిన ఒక కబళము మేరువంతయగును. వారు త్రాగు పానీయము సముద్రమంతగా వృద్ధియగును. అట్టి అతిథిని విడనాడి భుజించువాడు మరుజన్మ యందు కుక్కయై తరువాత గాడిదయై పుట్టును. వడ్డించునపుడు పంక్తిభేదము చేయుట మహాపాపము భుజించువారు పాదములు, చేతులు, ముఖము నీటిచే కడుగుకొని భుజించవలయును. మౌనముగా తూర్పుముఖముగా కూర్చుండి భుజింపవలయును.

వడ్డించుచోట నీటితో అలికి ముగ్గువేసి అందు దేవతల నాహ్వానించి అచ్చట పత్రముంచి వడ్డించవలయును. మండలము చేయక భుజించువారి యన్నరసము, రాక్షసుల, పిశాచముల పాలగును. పితృకార్యములందు ఉత్తరపు ముఖముగ భుజింప వలయును. మూలలకు ముఖముండునటుల కూర్చొని భుజింపరాదు. గృహస్థుడు వెండి బంగారము తామ్రపాత్రలందును, పద్మపలాశ పత్రములందును భుజింపవచ్చును. లోహపాత్రలందు, వస్త్రమందు, భూమిమీదను భుజించరాదు. కాంస్యపాత్రయందు భుజించుటచే ఆయుష్యము వర్చస్సు వృద్ధి యగును. కాంస్య పాత్ర భోజనము, అభ్యంగనము, తాంబూలము ఇవి విధవలకు, యతులకు నిషిద్ధము. పతితుల ప్రక్కన నిడుకొని భుజించరాదు.

Scanned by CamScanner

కొంచెము అన్నమును భుజించునపుడు కుడిప్రక్కన నేలమీద చిత్రగుప్తుని పేరుతో బలిగా నర్పించి భుజింపవలయును. భగవంతుడే తనలో నుండి భుజించుచున్నాడనియు, తినబడు అన్నము బ్రహ్మ స్వరూపమనియు భావించుచు భుజింపవలయును. ముఖములో నిముడునంత మాత్రమే ముద్ద చేసి నోట పెట్టుకొనలయును. నెయ్యి, పాయసము, లవణము పత్రములో శేష ముంచరాదు. ఎడమ పాదమున చేయి పెట్టి భుజింపరాదు. మోకాలుకు బయట చేయి పెట్టుకొని భుజించరాదు. చప్పుడగునటుల తినరాదు నీరు త్రాగరాదు. నిలువబడిగాని తిరుగుచు గాని నీరు త్రాగరాదు. రజస్వలను, కుక్కను, చండాలుని చూచుచు భుజించరాదు.

స్త్రీలు నల్లని వస్త్రము ధరించిగాని, గోచి లేక గాని వడ్డించరాదు, భుజించి లేచి గండూషము లాచరించి హస్తము కడుగుకొన వలయును. పాదప్రక్షాళన మొనర్చవలయును. ఆహారము జీర్ణము కాగలందులకు అగస్త్యుని, కుంభకర్ణుని, బడబాగ్నిని స్మరించ వలయును. తామస పదార్థముల భుజించరాదు. కుక్కలు, కాకులు, పిల్లులు స్పృశించిన అన్నము తినరాదు. చద్ది అన్నము తినరాదు. రాత్రులందు సప్తమీ ఆదివారములందు ఉసిరిక పచ్చడి తినరాదు. భుజించి తాంబూలము వేసికొనవలయును. యతులు, బ్రహ్మచారులు, విధవలు, రజస్వలలైన స్త్రీలు తాంబూలము వేసికొనరాదు. సాయంకాలము పురాణములు సద్గ్రంథములు

Scanned by CamScanner

పెద్దల వలన వినవలయును.

సూర్యుడస్తమించు సమయమునకు తిరిగి సంధ్యావార్చి హోమ మొనర్చి గురువందన మాచరింపవలయును. రాత్రులందు లఘువుగ భుజించవలయును. జాము ప్రొద్దుపోవు వరకు సద్గ్రంథములు పఠించి తాను దినమంతయు చేసిన కర్మనంతను ఈశ్వరున కర్పించి శయనించవలయును. తూర్పు, దక్షిణముల శిరముంచిగాని, ప్రవాసములందు పడమరగ శిరముంచిగాని శయనించవలెను. ఉత్తరముగ శిరముంచి ఎన్నడును శయనింపరాదు. భర్తతో శయనించు స్త్రీ నీలవస్త్రము ధరింపరాదు రతికాలమున దీపముండరాదు. రజస్వల అయిన స్త్రీతో నాల్గవ దినమున రమించిన అల్పాయుష్మంతుడగు కొడుకు కలుగును. అయిదవ దినమున కన్యక, ఆరవ దినము పుత్రుడు జన్మింతురు. స్త్రీ పురుషులు రతికాలమున ఎట్టి భావము గలవారుగ నుందురో అట్టి సంతానమే కలుగును అని ఈ విధమున గురుమూర్తి బ్రాహ్మణునితో ఆచార ధర్మముపదేశించి ఆచారమును పరిపాలించు వారింట దైన్యముండదు. వారు ఆయుష్మంతులై పుత్రపౌత్రాభివృద్ధి నొంది సుఖింతురు. వారికి కలికాలభయము లేదు. వారు కాలమృత్యువు గెలుతురు. అపమృత్యువు వారలనేమి చేయగలదు! కాన బ్రాహ్మణా నీకు ఆచార ధర్మము చెప్పితిని. నీవు పరాన్నమిక మీద విసర్జించి ధర్మమాచరించి సుఖింపుమని ఆశీర్వదించిరి. బ్రాహ్మణుడును భార్యతో కలసి గురుమూర్తికి నమస్కరించి ఆజ్ఞ

Scanned by CamScanner

త్రీసికొని వెళ్ళి అట్లే ఆచరించి ఇహపర సౌఖ్యముల నొందెను. ఇట్టి గురుచరితము నెవ్వరు శ్రద్ధతో విని ఆచరించెదరో అట్టివారు మూర్ఖులు సహితము ఉత్తమజ్ఞాన సంపన్నులు కాగలరని సిద్ధముని నామధారకునితో చెప్పెను.

ఇది గురుచరితమున ముప్పది ఏడవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ సకృదేవ ప్రసన్నాయ తవాస్మీతిచ యాచతే ।
అభయం సర్వభూతేభ్యః దదామ్యేతద్వ్రతం మమ ॥
- శ్రీ మద్వాల్మీకి రామాయణము యుద్ధకాండము

తా॥ ఒక్కసారి నాకు ప్రసన్నుడైన వానికి నేను నీ వాడను నీ భృత్యుడనగు నన్ను బ్రోవుము అని వాగ్రూపమున ప్రార్థించిన వానికి భయహేతువులైన సర్వభూతముల నుండి భయము లేకుండునట్లు బ్రోతును. ఇది నా దీక్ష. అనగా ఎట్టి తారతమ్యమును గమనింపక, ఆశ్రయించినదే తడవుగా ప్రతివానికిని రక్షణ నిత్తునని భావము.

(శరణాగతుని విషయమున తన కర్తవ్య నిష్ఠకు ప్రతిజ్ఞా రూపము ఇందు శ్రీరాముడు తెలుపుచున్నాడు. దీనిని శ్రీరామ చరమ శ్లోకమందురు.)

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

ముప్పదిఎనిమిదవ అధ్యాయము

ఉపాసనాకాండ ప్రారంభము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓం

శ్రీ దత్తాత్రేయాయ నమః శ్రీ గణపతయేనమః శ్రీ గురుభ్యో నమః

జయ జయ శ్రీనృసింహసరస్వతీ జయ జయ

నామధారకుడు సిద్ధముని పాదములకు నమస్కరించి గురుమహాత్మ్యమును వినిన కొలదియు ఇంకను వినవలయునను తృష్ణ అధికమగుచున్నది. కాన దయయుంచి తరువాత జరిగిన గురుచరిత్రను నాకు వినిపించి నా మనస్సును శాంతి పరచుడని ప్రార్థించ సిద్ధముని ఇట్లు చెప్పుచున్నాడు.

నీ ప్రశ్న వలన నాకును కడు సంతసమైనది. నీ నిమిత్తము గురుకథను మధ్య మధ్య మరచుచున్న నాకు తిరిగి స్మరించు భాగ్యము ఘటించుచున్నది.

గంధర్వపురమున జరిగిన చిత్రమైన గురులీల నొకటి

Scanned by CamScanner

చెప్పుచున్నాను వినుము. గురుమూర్తి మహాత్మ్యమును విని అనేకమంది ధనికులైన భక్తులు గణగాపురము వచ్చి గురుమూర్తిని దర్శించి వారికి శిష్య సమేతముగ పక్వాన్నములతో భిక్షలు చేయుచుండెడివారు. ఇట్లు నిత్యము అచట బ్రాహ్మణ సమారాధనలు జరుగుచుండెడివి. బ్రాహ్మణ సమారాధనమే లేని దినమే కాన రాకుండెను.

ఇట్లుండ నొకదినమున కాశ్యపగోత్రజుడైన భాస్కరుడను పేరుగల ఒక బీద బ్రాహ్మణుడు స్వామివారికి భిక్ష చేయవలయునను కోరికతో గణగాపురము వచ్చి భక్తితో స్వామివారి పాదములకు సాష్టాంగముగ వందన మాచరించెను. బీద వాడగుటచే ముగ్గురకు మాత్రము సరిపోవు తండులములను మిగిలిన పదార్థములను పై ఖర్చుకుగాను తగినంత ద్రవ్యమును తన వస్త్రమున మూటగట్టుకొని వచ్చి మఠమున నివసించెను. ఆ దినమున సమారాధనము చేయువారలచే నాహ్వానింపబడి అందరితో పాటు తానును భుజించి రాత్రికాలమున స్వస్థముగ మఠముననే నిద్రించెను. ఇట్లెన్ని దినములో గడచెను. అతనికి తాను తెచ్చిన స్వల్ప పదార్థముతో స్వామివారికి భిక్ష చేసెదనని చెప్పుటకు గూడ సిగ్గగుచుండెను.

స్వామివారి శిష్యులు ఇతని వలన ఇతని అభిప్రాయమును గ్రహించి అతనిని పరిహసించి ఒక్కరికైన సరిపోని పదార్థముతో శిష్యసమేతముగ స్వామివారికి భిక్ష ఎట్లు చేయగలవు? అట్లు

Scanned by CamScanner

చెప్పుటకు నీకు సిగ్గయిన లేదా? రేపు నీవు తెచ్చిన పదార్థమువండి బీదవారికి మాధూకరము పెట్టుమనిరి. ఇటుల మూడునెలలు జరిగెను. నిత్యము స్వామివారితో పాటు తానును సమారాధనమున భుజించి రాత్రి తాను తెచ్చిన సామాగ్రి మూట తలక్రింద నిడుకొని నాకు స్వామివారి భిక్షచేయు భాగ్యము లేకపోయె గదా! అందరు నన్ను పరిహసించుచున్నారు. దైవహీనుడ నేనేమి చేయుదునని విచారించుచు నిద్రించుచుండెను.

గురుమూర్తి సర్వజ్ఞులుగాన భాస్కరుని భక్తికి సంతసించి ఒక దినమున నతనిని పిలిచి రేపు నీవే మాకు భిక్షయొనర్చుము. శుచిగ పాక మొనర్చుము. అన అతడు ఆనందభరితుడై మరునాడు పణ్యవీధికి వెళ్లి తన వద్దనున్న ద్రవ్యముతో నెయ్యి శాకములు తెచ్చి స్నాన మొనర్చి పాకముచేయ ప్రారంభించెను. అదే దినమున మరియొకరు స్వామిని భిక్షకు ప్రార్థించ స్వామివారు ఈ దినమున భాస్కరుడు భిక్షచేయునుగాన వీలు లేదనిరి. బ్రాహ్మణులందరు హా దైవమా! నిత్యము స్వామి వారితోపాటు మృష్టాన్నము భుజించుచుంటిమి. నేడీ బీద బ్రాహ్మణుడెట్లు తటస్థమయ్యెనని చింతించుచుండ గురుమూర్తి అది గ్రహించి వారలతో మీరందరు నిత్యమువలె కుటుంబ సమేతముగా వచ్చి నావద్దనే భుజింపుడని యనిరి. గ్రామస్థులు స్వామివారివద్ద శిష్యులచే నివ్వబడిన పదార్థము చాల గలదు గాన మనకందరకు గూడ పాకము చేయింతురని భావించి వెళ్ళిరి.

Scanned by CamScanner

గురుమూర్తి భాస్కరుని పిలిచి ఈ దినము ఎక్కువ మంది బ్రాహ్మణులు భోజనమున కేతెంచెదరు. కాన శీఘ్రముగ పాకము చేయుమన నాబ్రాహ్మణుడు పాకము సిద్ధమయ్యెననెను. స్వామి వారు బ్రాహ్మణునితో నీవు నదివద్దకు వెళ్లి బ్రాహ్మణులతో పాకము సిద్ధమైనది గుర్వాజ్ఞ అయ్యెను గాన మీరందరు శీఘ్రముగ భోజనమునకు రండని పిలువుమని చెప్ప నా బ్రాహ్మణుడు నదికి వెళ్ళి బ్రాహ్మణులతో పాకము సిద్ధమయినది మిమ్ముల భోజనమునకు రమ్మని గురుమూర్తి చెప్పిరని యన వారు నీవు చేసిన పాకముతో స్వామివారికి భిక్షయొనర్చుము, స్వామివారు మాకందరకు వంట చేయించెదరు. ఆలస్యము కాగలదు. ఇప్పుడే వచ్చి ఏమి చేసెదము? కాన రామని నిరాకరించిరి.

అప్పుడా బ్రాహ్మణుడు గురుమూర్తితో స్వామీ భిక్షకు దయచేయుడు. బ్రాహ్మణులు నేడు మా గృహములందే భుజించెదమని ఏమేమో చెప్పుచు పరిహసించుచున్నారని చెప్ప స్వామివారు నేను బ్రాహ్మణులందరితో కలసి భిక్ష చేయుదును కాని ఒంటరిగ నీ భిక్ష స్వీకరించువాడను కాను అని యన బ్రాహ్మణుడు స్వామి వారి మహిమ తెలిసిన వాడగుటచే వారి వాక్యము కామధేనువని మనస్సున విశ్వసించియు స్వామి వారితో స్వామీ! మీయాజ్ఞకు నేను బద్ధుడను. కాని నా వాక్యమును వారు విశ్వసించుట లేదు నేనేమి చేయుదునన స్వామి వారు తన శిష్యుని పిలిచి నీవు వెళ్ళి బ్రాహ్మణులనందర వెంటనే భోజనమున


Scanned by CamScanner

కాహ్వానింపుము అని పంప అతడు గురుమూర్తి ఆజ్ఞను వారలతో చెప్ప వారందరు స్నానము లొనర్చి మఠమునకు వచ్చిరి.

అప్పుడు స్వామివారు బ్రాహ్మణునితో నీవు వీరల నందరను కుటుంబ సమేతముగ నిచ్చట భుజింపుడని ప్రార్థించు మన నతడట్లొనర్చెను. అచటచేరిన బ్రాహ్మణులు అతనిని పరిహసించిరి. నీవు వండిన పదార్థము ఇంతమందికి ఏమి సరిపోవును? ఒక్కొక్కరకు ఒక్క మెతుకైన రాదుకదా! మమ్ముల నాహ్వానించుటకు నీకు సిగ్గయిన లేదా! అని అనుచుండిరి. గురుమహిమ తెలిసిన వృద్ధులు మాత్రము అతనిని పరిహసించకుడు గురుమూర్తి చెప్పమన్న రీతిని అతడు పలికెను. అతనిదేమి దోషమనిరి. బ్రాహ్మణులు వరుసలుగ కూర్చుండిరి. విస్తళ్లు వేయబడెను. భాస్కరుడు గురుమూర్తికి భక్తితో షోడశోపచారములతో పూజ యొనర్చి నీరాజన మిచ్చెను.

గురుమూర్తి భాస్కరునితో నీవు చేసిన పాకమును పాత్రలతో సహ తెచ్చి నా సమక్షమున నుంచుమనెను. అతడట్లొనర్చెను. తన శాటీ వస్త్రమును ఇచ్చి దానితో నా పాకమును కప్పుమన నతడట్లొనర్చెను. స్వామివారప్పుడు తన కుండలములోని ఉదకమును చేత తీసికొని మంత్రించి ఆ ఉదకమును పాకముమీద చల్లి నీవు వస్త్రమును తీయక పాత్రాంతరములతో పదార్థముల తీసికొని యథేష్టముగ వడ్డింపుమని యాజ్ఞాపించిరి. భాస్కరుడ

Scanned by CamScanner



ట్లొనర్చెను. తీసిన కొలదియు పదార్థములు నిండుచుండెను. ఆ ఆశ్చర్యము చూచి అనేక మంది బ్రాహ్మణులు వడ్డనకు లేచిరి. ఏ పదార్థము ఏ పాత్ర నుండి ఎంత తీసిన తత్క్షణమే ఆ పాత్రము పూర్వమువలె పూర్తిగ నుండెను. వడ్డన పూర్తి అయ్యెను. అందరును భుజించుటకు ప్రారంభించిరి. భాస్కరుడు బ్రాహ్మణుల

Scanned by CamScanner

స్వస్థమనస్కులై భుజించుడు కావలసిన పదార్థముల యథేష్టముగ నడుగుడని ప్రార్థించెను. బ్రాహ్మణులు కంఠము వరకు తింటిమి ఇట్లెన్నడును భుజింపమైతిమనిరి. అందరును భుజించి హస్తముల కడుగుకొనిరి. అందరికి తాంబూలము లివ్వబడెను. భుజించిన వారి విస్తళ్ల తీసివేయబడి స్థలము శుద్ధము చేయబడెను. అప్పుడు గురుమూర్తి గ్రామములో ఇంకెవరైన బ్రాహ్మణులు, స్త్రీలు, బాలురు గూడ భుజించకనున్న వచ్చి భుజింపుమని ఆజ్ఞ నీయనట్లే గ్రామస్థులైన బ్రాహ్మణులు స్త్రీలు, బాలురు, అందరు భుజించి వెళ్లిరి.

స్వామివారు గ్రామస్థులైన శూద్రులను అంత్యజులను స్త్రీ పుత్ర సమేతముగ పిలిపించి వారలకు గూడ భోజనమిడుమని ఆజ్ఞనీయ బ్రాహ్మణుడట్లొనర్చెను గురుమూర్తి బ్రాహ్మణునితో అందరు భుజించిరా! గ్రామములో నెవరైన భుజించని వారున్నచో వచ్చి భుజించుమని డంగోరా (దండోరా, చాటింపు) వేయించమని ఆనతిచ్చిరి. బ్రాహ్మణు డట్లొనర్చెను. అందరును భుజించినందున ఎవ్వరును రారయిరి. అప్పుడు గురుమూర్తి నీవు భుజించుమని బ్రాహ్మణునకు చెప్పిరి. అతడును భుజించెను. అప్పుడు గురుమూర్తి పాత్రముల మీద కప్పిన శాటీ తీయుమనెను. బ్రాహ్మణుడట్లేతీసి చూడ వండిన పదార్థమంతయు నట్లే యుండెను. అప్పుడు గురుమూర్తి బ్రాహ్మణునితో నీవు ఈ పదార్థమును భీమా నదిలో పడవేసి రమ్ము. అందలి చేపలు గూడ నీ పదార్థముల

Scanned by CamScanner

భుజించగలవని చెప్ప ఆ బ్రాహ్మణుడును నట్లొనర్చెను.

ఆ దినమున జరిగిన ఈ గురులీలను చూచి అందరు ఆశ్చర్యమందిరి. స్వల్పపదార్థముచే గురుమూర్తి నాలుగువేల మందికి పైగా అన్నదానము చేసిరి. గురుమూర్తి బ్రాహ్మణుని భక్తి శ్రద్ధలకు సంతసించి నీవు లక్ష్మీసంపన్నుడవై పుత్ర పౌత్రాభివృద్ధి నొందుమని ఆశీర్వదించిరి.

కొంతమంది విజ్ఞులు గురుమూర్తి అన్నపూర్ణను స్మరించెను గాన అన్నము అక్షయమయ్యెననిరి. మరికొందరు పూర్వము దూర్వాసుడు శిష్యసమేతముగ పాండవుల పరీక్షింప రాగా ద్రౌపది కృష్ణుని స్మరింప కృష్ణుడేతెంచి ద్రౌపదిని సంకటము నుండి రక్షించుట వింటిమి. గురుమూర్తి భాస్కరుని అవమానము నుండి రక్షించి కాపాడుట నేడు చూడగలిగితిమి అనిరి, స్వామివారు మనుష్యమాత్రులుగారు. త్రిమూర్త్యవతారులే గాకున్న నింతటి సామర్థ్య మెవ్వరికైన కలుగునా! ఇట్టి శ్రీవారి మహిమ నెన్న నెవ్వరి తరము. ఇట్టివారిని మనుష్యునిగా తలచువారు తప్పక నధోగతి పాలగుదురు.

ముగ్గురకు సరిపోని పదార్థముతో నాలుగువేల మందికి అన్నదానమొనర్చిరి. మరణించిన వానికి ప్రాణములిచ్చిరి. ఈ చిత్రముల కనులార గాంచితిమి. త్రివిక్రమ భారతికి విశ్వ రూపము జూపిరి. గ్రామ మధ్యమున గొడ్డుబోతు బఱ్ఱెతో పాలు

Scanned by CamScanner

పితికించుటయును చూచితిమి. హీనజాతి వానిచే వేదముల పలికించిరి. భక్తునకు కాశీ గయా ప్రయాగల నొకే రోజున దర్శింపజేసిరి. ఇట్టి అమితములైన మహిమ లెన్నియో కనులార చూచితిమి. ఇట్టి సామర్థ్యము ఈశ్వర స్వరూపులైన వారికే తప్ప మరి యెక్కడ గాంచము. ఎంతయో శ్రమపడిననే ఆరాధించిననే దేవతలు ప్రసన్నులగుదురు. గురుమూర్తి అట్లుగాక దర్శనమాత్రముననే భక్తుల కామముల పూర్తి చేయుచున్నారు. అని అందరును గురులీలల వెయ్యి నోళ్లతో కొనియాడిరి, ఇట్లు గురుమూర్తి ఖ్యాతి సర్వత్ర విఖ్యాతి నొందెను. ఎందరో గురుమూర్తికి శిష్యులగుచుండిరి. నానా రాష్ట్రముల నుండి గురుమూర్తిని సేవింప వచ్చుచుండిరి. శిష్యమనోభావన ననుసరించి గురువు వారల పట్ల ప్రసన్నుడగుచుండునని ఇట్టి గురుచరిత్రమును సిద్ధముని నామధారకునకు చెప్పెను.

ఇది గురుచరిత్రమున ముప్పది ఎనిమిదవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ త్రిపుంపర్యాప్తపాకేన భోజయామాసయో నృణాం ।
సిద్ధశ్చతుస్సహస్రాణి శ్రీదత్తశ్శరణం మమ ॥

భా॥ ఒక బీద బ్రాహ్మణుని యందు దయగల వారై స్వామి అతను తెచ్చిన కొద్ది పదార్థముచే వేలమందికి అన్నదాన మొనర్చుట.

Scanned by CamScanner

శ్రీ గు రు చ రి త ము

ముప్పది తొమ్మిదవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

గురుదేవదత్త శ్రీగణపతయే నమః శ్రీ సరస్వత్యై నమః

జయ జయ శ్రీ నృసింహ సరస్వతీ

సిద్ధముని నామధారకునితో ఓ నామధారకా! గురుమూర్తి అనుగ్రహమువలన అరువది (60) సంవత్సరముల వనితకు సంతతి కలిగెను. అట్టి అపూర్వమగు గురుమహాత్మ్యమును చెప్పెద సావధానుడవయి వినుము.

గణగాపురమున శౌనకగోత్రీయుడు ఆపస్తంభ యజుర్వేద శాఖీయుడయిన సోమనాథుడను బ్రాహ్మణుడు కలడు. అతడు వేదశాస్త్ర ప్రమాణముగ నిత్యము సత్కర్మలనాచరించుచుండును. అతనికి పతివ్రతయగు 'గంగ' యను భార్య కలదు. ఆమెకు అరువది సంవత్సరములు వచ్చినను సంతానము లేనందున గొడ్రాలను వాడుక ఆమె విషయమున వచ్చెను. ఆమె నియమముతో పతి సేవ చేయుచుండును. అటుల నిత్యము గురుమూర్తియైన నృసింహ సరస్వతీస్వామి వారి మఠమున కేతెంచి స్వామివారికి

Scanned by CamScanner

నమస్కరించి, పూజచేసి, నీరాజనమిచ్చి పోవుచుండెడిది. ఇట్లు కొంత కాలము జరుగ నొక రోజున ఆమె తన దర్శనమునకు రాగా ఆమె భక్తికి శ్రద్ధకు సంతసించి నవ్వుచు నావృద్ధురాలితో నిట్లనిరి! ఓ గంగాబాయీ! నీవు నిత్యము నా దర్శనమునకు వచ్చి నీరాజనమిచ్చి పోవుచున్నావు. కాని నీ కోరిక ఏదియో ఇంతవరకు వెల్లడించవైతివి. నేడు నేనడుగుచుంటిని గాన సంశయింపక నీ మనోవాసన ఏమియో చెప్పుము పరమేశ్వరుడు నీ యభీష్టమును సిద్ధింప చేయును అని అనిరి. గురుమూర్తి వాక్యమును విని ఆమె దోసిలియొగ్గి నమస్కరించి ఇట్లనుచున్నది.

స్వామీ! పుత్రులు లేని స్త్రీకి గతి లేదనియు, అట్టి స్త్రీ ముఖము చూడరాదనియు వేదములందు గలదని పెద్ద లందురు. నేను పాపినగుటచే నా గర్భము ఫలించనందున నా జన్మ వ్యర్థమయ్యెను. పుత్రులు లేని గృహము అరణ్యముతో సమానము. నిత్యము స్త్రీలు పిల్లల నెత్తుకొని నదీ స్నానమున కేతెంచెదరు. నేనట్టి భాగ్యమును చేసికొననైతిని. సంతానహీనురాలగు స్త్రీ యొక్క పితరులు గూడ పిండోదకము లిచ్చువారు లేకపోవుటచేత నధోగతి పాలగుదురట. నాకు ఇప్పటికి అరువది సంవత్సరములు వచ్చెను. ఇట్లీజన్మ సంతానరహితమై వ్యర్థమాయెను. మీ యనుగ్రహము వలన ముందు జన్మలోనైన పుత్రవంతురాలను కావలయునను మనోవాసనతో మీ సేవ చేయుచుంటిననెను.

Scanned by CamScanner

స్వామివారు ఆమెతో నీ సేవకు సంతసించితిని. ముందు జన్మసంగతి ఎవరు చెప్పగలరు. ఒక జన్మ విషయము రెండవ జన్మలో స్మృతిలో నుండుటయు అసంభవము. ఈ జన్మలో నీవు నన్ను సేవించితివి గాన ఈ జన్మయందే నీకు ఒక పుత్రికయు పుత్రుడును గూడ కలుగ గలరని యాశీర్వదించిరి. స్వామివారి వాక్యములు విని ఆమె లోపల విశ్వసించి వారితో స్వామీ! నాకు అరువది సంవత్సరములు వచ్చెగదా! బహిష్టు కాలము గూడ దాటిపోయెను. నాకు సంతానము కలుగు మార్గమేమియో గోచరించుటలేదు. నేనెన్నియో వ్రతముల నాచరించితిని. తీర్థయాత్రలు చేసితిని. అశ్వత్థ ప్రదక్షిణల నాచరింపుమని అందరు చెప్ప నింత పర్యంతము ఈ జన్మలో గాకున్న ముందు జన్మకైన పుత్రవంతురాల నగుదునను ఆశతో నశ్వత్థ ప్రదక్షిణల నాచరించుచున్నాను. నేటికి నాకు ఈ జన్మయందే సంతానము కలుగునట్లు ఆశీర్వదించితిరి. మూర్ఖురాలనై ఇంత పర్యంతము అశ్వత్థమును సేవించితినన స్వామివారు నవ్వుచు నామెతో నిట్లనుచున్నారు.

అశ్వత్థమును నిందింపకుము. అశ్వత్థ సేవ కడు పుణ్యప్రదము. నీవు ఇక మీద సంగమమున నేను అనుష్ఠాన మొనర్చు అశ్వత్థమునకు ప్రదక్షిణ మొనర్చుము. నీకు సంతానము కలుగును. పురాణములందు అశ్వత్థ వృక్షము యొక్క మాహాత్మ్యము విస్తరించి చెప్పబడెను. అశ్వత్థ వృక్షము నారాయణ స్వరూపమగుటచే

Scanned by CamScanner

నేనును అశ్వత్థ వృక్ష సమీపముననే నివసింతును అని గురుమూర్తి చెప్పగా ఆమె అశ్వత్థ వృక్ష మాహాత్మ్యమును విస్తరించి చెప్పుడు నా మనస్సు స్థిరపడును అని యడుగ స్వామివారు ఆమెతో బ్రహ్మాండ పురాణమున అశ్వత్థ మహిమ వర్ణింపబడెను. ఆ విషయమే చెప్పుచున్నాను వినుము అని ఇట్లు చెప్పుచుండిరి.

బ్రహ్మపుత్రుడైన నారదుడు బ్రహ్మవలన అశ్వత్థ వృక్ష మాహాత్మ్యమును విని భూలోకమందలి ఋషుల ఆశ్రమమునకు రాగా ఆశ్రమవాసులగు ఋషులు అతనికి స్వాగతము చెప్పి అశ్వత్థ మాహాత్మ్యమును ప్రశ్నించ నారదుడు ఋషులకు నీ క్రింది విధముగా నశ్వత్థ మాహాత్మ్యమును చెప్పెను.

ఋషులారా! నేను లోకముల పర్యటించుచు బ్రహ్మ లోకమునకు పోయి బ్రహ్మకు నమస్కరించి తండ్రీ! అందరు అశ్వత్థ వృక్షము విష్ణు స్వరూపమందురు. అట్టి వృక్షము నెట్లు సేవించవలెనో అట్టి అశ్వత్థ మాహాత్మ్యమును నాకు విస్తరించి చెప్పుడని ప్రార్థించ చతుర్ముఖుడు నాతో నేమి చెప్పెనో ఆ విషయమే మీతో చెప్పుచున్నాను వినుడు.

అశ్వత్థ మూలమున బ్రహ్మ నివసించును. మధ్య భాగమున విష్ణువు, అగ్రమున రుద్రుడు నివసింతురు. దక్షిణ శాఖలందు శూలపాణియు, పశ్చిమ శాఖలందు విష్ణువు, ఉత్తర శాఖలందు బ్రహ్మయు నివసింతురు. ఇంద్రాది దేవతలు తూర్పు

Scanned by CamScanner

శాఖలనుందురు. బ్రాహ్మణులు, ఋషులు, గోవులు, వేదములు, యజ్ఞములు, మూలాంకురములనుందురు నదులు సప్తసముద్రములు, శాఖలందుండును. అకారము మూలముగను, ఉకారము స్కంధముగను, మకార మగ్రముగను ఇట్లు అశ్వత్థమును ప్రణవముగ తెలిసికొని ఉపాసింపవలెను. అశ్వత్థము కల్పవృక్షము భక్తులకు సమస్తకామనల నిచ్చుట యందు సమర్థమైనది అని నారదుడు చెప్ప ఋషులు అశ్వత్థ సేవావిధానమును విస్తరించి చెప్పుమని ప్రార్థించిరి. అప్పుడు నారదుడిట్లు చెప్పుచున్నాడు.

ఋషులారా! వినుడు. ఆషాఢ, పుష్య, చైత్రమాసము లందును, గురు,శుక్ర మౌఢ్యము వచ్చినప్పుడు, చంద్రానుకూల్యము లేనపుడు, అశ్వత్థ సేవ నారంభించరాదు. శుభ దినమున శుచియై యశ్వత్థ ప్రదక్షిణల నారంభించవలయును. రాత్రి, అపరాహ్ణము మొదలగు నిషిద్ధ కాలములందు అశ్వత్థ వృక్షమును స్పృశింపరాదు.

అశ్వత్థ సేవచేయువారు అబద్ధములాడరాదు. జూదమాడరాదు. ఇతరుల నిందించరాదు. శిరఃస్నాన మొనర్చవలయును. శుభ్రమైన వస్త్రముల ధరించి అశ్వత్థసేవ నారంభించవలయును. రెండు కలశములతో ఉదకము తెచ్చి గంగా యమునల నందాహ్వానించి, సంకల్పమొనర్చి ఆ ఉదకముతో ఏడు పర్యాయములు అశ్వత్థమును తడుపవలెను. తిరిగి స్నానమొనర్చి శుచియై షోడశోపచారములతో వృక్షమును పూజించవలెను. ఎనిమిది

Scanned by CamScanner

భుజములుగల శ్రీమహావిష్ణువుగ ధ్యానింపవలెను. లక్ష్మీ సమేతుని, పీతాంబరునిగ, భుజముల శంఖము, చక్రము, వరముద్ర ఖడ్గము, చాపము, అభయముద్ర మొదలగునవి ధరించియున్నటుల ధ్యానించవలెను. వస్త్రముతోగాని, దారముతోగాని వృక్షమును చుట్టి ప్రదక్షిణల నాచరించవలెను. మందగతిగ మౌనముగ గాని భగవంతుని నామముచ్చరించుచు గాని ప్రక్షిణల చేయవలయును. ప్రతి ప్రదక్షిణకు నమస్కరించవలయును. రెండు లక్షల ప్రదక్షిణముల నొనర్చిన బ్రహ్మహత్య నశించును.

అశ్వత్థ ప్రదక్షిణల వలన వ్యాధులు నశించును. ఋణబాధలు తొలగును. గ్రహబాధలు తొలగును. వుత్రకాములు మనోవాక్కాయములతో నశ్వత్థ ప్రదక్షిణల చేసిన తప్పక వారలకు సంతానప్రాప్తియగును. చతుర్విధ పురుషార్థముల నొసంగెడి అశ్వత్థసేవ పుత్రప్రదమనుటలో ఆశ్చర్యమేమియులేదు. శనివారమును అశ్వత్థము స్పృశించుచు మృత్యుంజయ మంత్రమును జపించుచో కాలమృత్యువుగూడ తొలగును. అపమృత్యువు మాట చెప్పనేల. శని చాలనివారు "కోణస్థః, పింగళో, బభ్రుః, కృష్ణః, రౌద్రః, అన్తకః, యమఃసౌరిః, శనైశ్వరః, మందః, పిప్పలాదేన సంస్తుతః." అని శని నామముల పఠించుచు అశ్వత్థసేవ చేసిన శనిపీడ తొలగును. దృఢమనస్సుతో సేవచేయువారు సర్వకామనల నొందగలరు, అశ్వత్థపు నీడను అమావాస్య గురువారములందు స్నాన మొనర్చిన బ్రహ్మహత్య

Scanned by CamScanner

తొలగును. ఆవృక్షము క్రింద చేయబడిన జపము అనంతఫల ప్రదమగును. అశ్వత్థ వృక్షమును నాటినవారి పితరులు శాశ్వతస్వర్గము నందెదరు. అశ్వత్థ వృక్షమును ఛేదించువారు వారి పితరులతో సహ నరకమనుభవింతురు. ప్రదక్షిణ పూర్తి చేసి ఉద్యాపన మాచరించవలయును. బంగారు అశ్వత్థమును బ్రాహ్మణునకు దానము చేయువలెను. తెల్లనిగోవును దానమియ్యవలెను అని ఇట్లు నారదుడు ఋషులకు చెప్పెనని గురుమూర్తి ఆ గంగయను వృద్ధ స్త్రీకి చెప్పి ఆమెతో నీవు సంగమమున నున్న అశ్వత్థమును సేవించుము. నీకు సంతానము కలుగునని చెప్పెను.

గురుమూర్తి వాక్యము విని ఆమె స్వామీ నాకు అరువది సంవత్సరములు వచ్చినవి. జన్మవంధ్యనని లోకమున పేరు గాంచితిని. అయినను గురువాక్యము కామధేనువని శృతిస్మృతులు చెప్పుచున్నవి గాన మీ వాక్యము విశ్వసించి మీరు చెప్పినటుల నడుచుకొనెదనని చెప్పి వారి యాజ్ఞవడసి సంగమమున కేగి షట్కాలములయందును స్నానమొనర్చి మూడు దినములు అశ్వత్థముతో పాటు గురుమూర్తికి గూడ ప్రదక్షిణలు, పూజలు చేసెను. మూడవరోజు రాత్రి ఆమెకు స్వప్నములో నొక బ్రాహ్మణుడు కనబడి అభయమిచ్చి నీకోరిక నెరవేరును. రేపు ఉదయము గణగాపురముననున్న గురునాథుని వద్దకు పోయి ప్రదక్షిణ నమస్కారముల గావింపుము. నీకు వారేమిత్తురో దానిని

Scanned by CamScanner



భుజింపుము. నీ కార్యము తొందరగా ఫలించును, అని చెప్పెను. ఆమెయు స్వప్నము నుండి మేల్కొని సంతసించి ఉదయమగుట తోడనే స్నానమొనర్చి అశ్వత్థమును సేవించి గణగాపురము వచ్చి గురుమూర్తికి ప్రదక్షిణ నమస్కారముల గావించెను. గురుమూర్తి నవ్వుచు ఆమెకు రెండు ఫలముల నిచ్చి ఈ ఫలముల భుజించుము.

Scanned by CamScanner

నీకు ఒక పుత్రికయు ఒక పుత్రుడు గూడ కలుగునని చెప్ప ఆమె సంతసించి ఆ ఫలముల భక్షించి వ్రతసమాప్తి గావించెను.

ఆ సాయంకాలమునకే ఆమె ఋతుమతి అయ్యెను. మూడు దినములు నియమము ప్రకారము శ్వేతవస్త్రము ధరించి హవిష్యాన్నము తిని నాల్గవ దినమున స్నానమొనర్చి గురుదర్శన మొనర్చి అయిదవ దినమున భర్తతో సహ గురుమూర్తి సన్నిధానమున కేగి వారిని పూజించెను. గురుమూర్తి పుత్రవతివి కమ్మని ఆశీర్వదించిరి. ఆమె గురుమూర్తి వాక్య ప్రభావము వలన గర్భవతి యయ్యెను.

గ్రామస్థులందరు ఆశ్చర్యపడి సోమనాథుడు ఎంతటి భాగ్యవంతుడు. గంగాబాయి ఎంత అదృష్టవంతురాలు. ఇంత వృద్ధాప్యమున స్త్రీ గర్భవతియగుట ఎందేని గలదా! అని అనుకొనుచుండిరి. సోమనాథుడు సంతోషముతో పుంసవనము సీమంతము అను గర్భవతికి చేయదగిన సంస్కారముల గావించెను. గంగాబాయి గురుమూర్తి ఆజ్ఞ ప్రకారము ముత్తైదువులకు వాయనములిచ్చెను.

గ్రామస్థులు ఆమె నెరిసిన తలకట్టుతో సంతోషముగ వాయనము లొసంగుట చూచి ఇట్లను కొనుచుండిరి. ఈమె ఎంత అదృష్టవంతురాలు. గురుమూర్తి ఈమెకు ప్రసన్నుడయ్యెను. త్రిమూర్తిస్వరూపులగు దత్తాత్రేయులవారు నృసింహ సరస్వతీ రూపమున భక్తుల నుద్ధరించుట కవతరించిరి. గురుమూర్తిని

Scanned by CamScanner

భక్తితో నర్చించువారికి చతుర్విధ పురుషార్థములు సులభ సాధ్యములనుటలో సందియము లేదు అని అందరు చెప్పుకొనుచుండిరి. ఆమెయు స్త్రీలకు వాయనములిచ్చి గురుమూర్తిని సమీపించి నమస్కరించి స్వామీ! మీ యనుగ్రహము వలన పవిత్రురాలనైతిని. మీరు అనాథులకు నాథులు. త్రిమూర్తి స్వరూపులు. విభో! జయ జయ అని స్తుతించి వారి యనుమతి నొంది గృహమున కేగెను. కొంతకాలమునకు ఆమెకు నవమాసములు నిండ ఒక శుభ దినమున ఒక శుభ సమయమున ఆడశిశువు జన్మించెను. జ్యోతిష్కులు జన్మలగ్నము చూచి ఈ కన్యక అష్టపుత్రులు కలదగును. ఈమె వలన వంశాభివృద్ధి కాగలదు అనిరి. సోమనాథుడు వారల సత్కరించెను. సూతకము వెళ్ళగా స్నానమొనర్చి భార్యాభర్తలు కుమార్తెను వెంటనిడుకొని గురుమూర్తిని సమీపించి గురుమూర్తి పాదముల సమీపమున పుత్రికనుంచి భక్తిభావముతో సాష్టాంగవందన మాచరించిరి. గురుమూర్తి వారల నోదార్చిరి. అప్పుడు ఆమె స్వామీ! మీ యాజ్ఞ ప్రకారము సరస్వతి ఉదయించెను. పుత్రునిగూడ ననుగ్రహించుడన గురుమూర్తి ఆమెతో సంశయింపకుము. పుత్రుడు గూడ మీకు కలుగగలడని ఆశీర్వదించిరి. ఆ కన్యను తీసుకొని దంపతులతో అచ్చటి వారలు వినుచుండ నా కన్యాలక్షణములు ఇటుల చెప్పుచున్నారు.

ఈమె దీర్ఘ సుమంగళియై పుత్రపౌత్రుల గాంచును. వేదపారగుడై జ్ఞానియైన భర్త ఈమెకు లభించును. వంశము ఐశ్వర్యముతో

తులతూగును. ఈమె పాతివ్రత్యము ధర్మశీలత చూచి దక్షిణదేశపు చక్రవర్తి ఈమె దర్శనము చేయగలందులకు రాగలడు. అని చెప్ప ఆమె స్వామీ! నాకు పుత్రునిగూడ ననుగ్రహించుడన గురుమూర్తి ఆమెతో యోగ్యుడగు అల్పాయుష్మంతుడైనవాడు కావలయునా? లేక మూర్ఖుడైన దీర్ఘాయువు గావలయునా చెప్పుమనిరి. ఆమె స్వామీ! నాకు యోగ్యుడు కుమారుడు కావలయును. అతనికి అయిదుగురు సంతాన ముండవలయును. అనియన స్వామి వారు నవ్వి అట్లే కాగలదని అనుగ్రహించిరి. దంపతులు గురుమూర్తి అనుమతి నొంది గృహమునకు పోయిరి. వారికి అచిరకాలముననే ఒక పుత్రుడు కలిగెను. గురుమూర్తి ఆశీర్వదించినరీతిని అతడు వేదశాస్త్రపారంగతుడై అయిదుగురు పుత్రులు గలవాడయ్యెను. ఆ కన్యకుగూడ విద్వాంసుడు జ్ఞానియగు దక్షితుడు అనువాడు భర్తగ లభించెను. ఇట్లందరు గురుమూర్తి కృపకు పాత్రులగుటచే నైహికముగ సర్వసుఖముల ననుభవించిరి. కాన ఓ నామధారకా! గురుకృప యన నిట్టిది. ఎవ్వరికి మనోనిశ్చయము దృఢముగ నుండునో వారికి ఫలసిద్ధి తక్షణమే లభించును. గాన ప్రతివారును నిర్వ్యాజమైన భక్తితో గురుసేవ జేసి ధన్యులు కావలసినదని నామధారకునితో సిద్ధముని గురుచరిత్రము నందలి ముప్పది తొమ్మిదవ అధ్యాయమును చెప్పెను.

ఇది గురుచరిత్రమున ముప్పది తొమ్మిదవ
అధ్యాయము సమాప్తము

Scanned by CamScanner

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ అశ్వత్థ సేవామాశ్రిత్య పుత్రో యో దా త్ఫలప్రదః
చిత్రకృత్ వృద్ధ వంధ్యాయై శ్రీ దత్తశ్శరణంమమ ॥

తా॥ 60 ఏండ్ల గొడ్రాలి భక్తికి సంతసించి ఆమెకు సంతాన మొసగుట.

ఈ యధ్యాయ పారాయణముచే సంతానము లేనివారికి సంతాన ప్రాప్తి కాగలదు.

శ్లో॥ సున్దరే సున్దరోరామః, సున్దరే సున్దరీ కథా ।
సున్దరే సున్దరీ సీతా, సుందరే సుందరం వనమ్ ।
సున్దరే సున్దరం కావ్యం, సున్దరే సున్దరం కపిః ।
సున్దరే సున్దరం మంత్రం, సుందరేకింన సుందరమ్?॥
- శ్రీ మద్వాల్మీకి రామాయణము సున్దరకాండము

తా॥ సుందరకాండమున పరమాత్ముడగు శ్రీ రాముడు సుందరుడు. కథ సుందరమైనది. జగజ్జనని శ్రీ సీతామాత సుందరమైన మహిళారత్నము. శ్రీసీతారాములు కడు ప్రేమతో జీవితము గడపిన వనము సుందరము. కావ్య రచన సౌందర్యము గలది శ్రీ సీతా శోకనివారణ దక్షుడగు శ్రీ హనుమంతుడు అతి సుందరుడు. ఈ కాండములో మంత్రము సహితము సుందరము. వేయేల, సుందరకాండమున సుందరము కానిది ఏదియును లేదని భావము.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

నలుబదియవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

శ్రీ సద్గురు పరబ్రహ్మణేనమః శ్రీ గురుదేవదత్త జయ ఓం

ఓ నామధారకా గురుమూర్తి ప్రభావము వలన శుష్కకాష్టము వృక్షమయ్యెను. అట్టి అపూర్వమగు కథను చెప్పుచున్నాను వినుము.

గురుమూర్తి గంధర్వపురమున నుండ యజుర్వేదమునకు సంబంధించిన గార్గ్యగోత్రజుడైన నరహరియను పేరుగల బ్రాహ్మణు డొకడు కుష్ఠురోగముచే పీడింపబడి గురుమూర్తి వద్ద కేతెంచి భక్తి భావముతో ప్రణమిల్లి చేతులు జోడించుకొని ఇట్లు ప్రార్థించు చున్నాడు.

గురుదేవ! జయజయ. మీరు భక్తవత్సలురు. మీ ఖ్యాతి దిగంతఖ్యాతిగాంచి యున్నది. పరంజ్యోతి స్వరూపులు. నేను భూమియందు జన్మించితిని గాని నా జన్మ పాషాణము వలె వ్యర్థమయ్యెను. కుష్ఠురోగినని అందరు నన్ను నిందించుచున్నారు. వేదమును పఠించితిని. అయినను అంగహీనుడనగుటచే

Scanned by CamScanner

నన్నెవ్వరును భోజనమునకైనను పిలుచుటలేదు. ప్రొద్దునలేచి ఎవ్వరును నా ముఖమైన వీక్షించరు. ఇట్టి నేను బ్రతికి ఏమి ప్రయోజనము. వెనుకటి జన్మమున ఏదియో పాప మొనర్చి యున్నందున ఇట్టి వ్యాధిచే బాధ నొందుచున్నాను. వ్రతములు ఆచరించి, తీర్థములు సేవించి, దేవతల గొలిచితి గాని వ్యాధి శమించనయ్యేను. తమ ఖ్యాతి విని తమ వద్దకు వచ్చితిని. తమరు ఈ దీనుని యందు కృప చూపరేని నిశ్చయముగ ప్రాణముల విడచెదననెను.

అప్పుడు భక్తవత్సలుడగు గురుమూర్తి అతనిని కరుణించి ఇట్లు చెప్పిరి.

ఓ బ్రాహ్మణా! నీ దోషము నశించి నీ దేహము దివ్య దేహము కాగలదు. అందుకు నేనొక ఉపాయము చెప్పెద. ఆచరించుమని యనుచుండ నా మార్గమున నొకడు నాలుగు సంవత్సరముల క్రింద నరకబడి ఎండిన మేడికొమ్మ నొకదానిని తీసికొనిపోవుచుండ గురుమూర్తి వీక్షించి ఆ బ్రాహ్మణునితో నీవతనివద్ద నుండి ఆ కాష్ఠమును కొని తీసికొని సంగమముననున్న సంగమేశ్వరుని ఎదుట పాతి నిత్యము స్నానమొనర్చి జలపూర్ణములైన రెండు కలశములతో త్రికాలములందును ఈ మేడికొమ్మకు అభిషేక మొనర్చుము. ఇట్లు చేయుచుండ నే దినమున ఈకట్టె పల్లవించి వృక్షమగునో ఆనాటికి నీ పాపము నిశ్శేషముగ నశించును. నీవు అప్పుడు శోభనాంగుడ వయ్యెదవు అనిరి.

Scanned by CamScanner

ఆ బ్రాహ్మణుడు గురుమూర్తి వాక్యమును శిరసా వహించి ఆ ఎండిన మేడికఱ్ఱను కొని తీసికొనిపోయి సంగమము చేరి సంగమేశ్వరుని ఎదుట పాతి గురుమూర్తి చెప్పినటుల నిశ్చలమైన భక్తితో ఆహారమును గూడ త్యజించి ఆ కాష్ఠమునే సేవించుచుండెను. ఇట్లేడు దినములు గడచెను.

అతని ఘోరమైన దీక్షను చూచి అచ్చటి బ్రాహ్మణులు అతనితో నిట్లనిరి. ఓయీ! ఈ ఎండిన కట్టె నిట్లెందుకు తడుపుచున్నావు. ఈ కట్టె వృక్షమగునా? గురుమూర్తి దయాస్వరూపుడు గాన నీలో నీ వ్యాధి కుదురునది కాదని చెప్పజాలక ఈ ఎండుకట్టెను సేవించుమని చెప్పెగాని ఈ కఱ్ఱ వృక్షమగుట కల్ల. నీ వ్యాధి నశించుటయు కల్ల. వ్యర్థముగా శ్రమ చేసెదవేల యన వారి మాటలు విని ఆ బ్రాహ్మణుడిట్లనుచుండెను.

గురువాక్యము కామధేనువు. గురుమూర్తి సత్య సంకల్పుడు. వారి వాక్యమెన్నడు వ్యర్థము కాజాలదు. నాకట్టి నిశ్చయము కలదు. ఈ కాష్టము తప్పక వృక్షము కాగలదు. నా ప్రాణములున్నంత దనుక గురుమూర్తి ఆజ్ఞ ప్రకారము నడచెదను. ఇది నా దృఢ నిశ్చయము అని చెప్పి ఆ శుష్క కాష్ఠమునే గురూక్త రీతిన భక్తితో సేవించుచుండెను.

ఒక దినమున స్వామివారి శిష్యులు గురుమూర్తిని సమీపించి స్వామీ తమరు ఆ బ్రాహ్మణునకు శుష్కకాష్టమును సేవించమని

Scanned by CamScanner

ఆజ్ఞ నిచ్చితిరి. అతను 'ఉపవాస వ్రతముతో నీరైన త్రాగక నాకాష్టమునే సేవించుచున్నాడు. మేము వద్దని నివారించిననునాకు గురువాక్యమే ప్రమాణము. గురుమూర్తియే వారి వాక్యమును సత్యము చేసికొనగలరు కాన నా ప్రాణములున్నంతవరకు నా కర్తవ్యమును మాననని చెప్పుచున్నాడని యనిరి. శిష్యుల వాక్యము విని గురుమూర్తి ఎవరికి ఎట్టి భావము కలదో వారికి వారి భావము ననుసరించియే ఫలసిద్ధి కలుగుచుండును. గురువాక్యమందలి విశ్వాసమే శిష్యునకు కార్యసిద్ధికి హేతువగును. ఈ విషయము మీకు తెలియగలందులకుగాను స్కాంద పురాణమందలి ఒక కథను చెప్పెద వినుడు.

పూర్వము నైమిశారణ్యమున ఋషులు సూతుని గురుభక్తి ప్రభావమును గూర్చి ప్రశ్నించ సూతులవారు వారితో నిట్లు చెప్పుచున్నారు.

ఋషులారా! వినుడు గురుభక్తితో సమమగు సంసారము నుండి తరింపచేసెడి సాధనము మరియొకటి లేదు. గురువు యోగ్యుడా అయోగ్యుడా యని విమర్శ శిష్యుడు చేయరాదు. గురువును బ్రహ్మస్వరూపముగ భావించి భక్తితో సేవించ వలయును. దృఢభక్తి కలవారికి సర్వము క్షణకాలములో సిద్ధించును. గురువు నెవ్వరు మనుష్య బుద్ధితో చూడక త్రిమూర్తి స్వరూపముగ భావించి సేవింతురో వారిపట్ల శూల పాణి ప్రసన్నుడగును.

Scanned by CamScanner

మంత్రము, బ్రాహ్మణుడు, దేవుడు దైవజ్ఞుడు, వైద్యుడు, గురువు వీరలయం దెవ్వరికెట్టి భావన యుండునో వారికి తదనురూపముగ ఫలసిద్ధికాగలదు. ఇందులకు నిదర్శనముగ మీకొక ఇతిహాసమును చెప్పెద వినుడు.

పూర్వము పాంచాల నగరమున సింహకేతువను రాజు గలడు. అతనికి ధనంజయుడను పుత్రుడు కలడు. ధనంజయు డొకనాడు అడవికి వేటకు పోయెను. నిర్మానుష్యమైన కీకారణ్యమున నొక కిరాత దూతతో సహ వేటాడి తిరిగి వచ్చుచూ అచ్చట నొక జీర్ణమైన శివాలయమును గాంచెను. శబరు డచ్చట పడియున్న శివలింగమును తీసికొని రాజకుమారుని సమీపించి అతనితో నాకు శివపూజ చేసుకొనవలయునని కోరిక కలదు. తమరినే గురువుగ స్వీకరించుచున్నాను. పూజించు విధానమును సెలవిండన రాజు అతనితో నిట్లు చెప్పుచున్నాడు.

ఓ శబరుడా! ఈ లింగమును గృహమునకు గొని పోయి శుచియగు స్థానమున నుంచి భార్యా సమేతుడవై నిత్యము సావధానముగ గంధపుష్పాద్యుపచారములచే పూజించి ధూప దీపము లర్పించి స్మశానమందలి చితాభస్మమును శివునకు నివేదించి మహానివేదన మర్పించి భార్యతో సహ శివుని ప్రసాదమును స్వీకరించుము. అట్లు చేసితివేని శివుడు ప్రసన్నుడగును అని చెప్ప శబరుడు రాజకుమారుని గురువుగ భావించి అతని ఉపదేశములు

Scanned by CamScanner

శిరసావహించి గృహమున కేగి భార్యా సమేతుడై నిత్యము శివలింగమును గురూపదిష్ట మార్గమున పూజించుచుండెను. నిత్యము స్మశానమున కేగి చితాభస్మమును తెచ్చి శివునకు భక్తితో పూజించు చుండెను. శబరియు భర్తతో కలిసి నిత్యము శివుని పూజించుచు శివుని ప్రసాదమును భక్తితో స్వీకరించుచుండెడిది ఇట్లుండ నొకనాడు అతనికి స్మశానమున చితాభస్మము కనుపించదయ్యెను. చుట్టు ప్రక్కల గ్రామము లందలి స్మశానముల శోధించెను గాని ఎందును అతనికి చితాభస్మము లేశమైనను లభించదయ్యెను. అప్పుడతడు ఖిన్నుడై ఇంటికి చనుదెంచి భార్యతో నేనేమి చేయుదును. నాకీనాడెచ్చటను చితాభస్మము లభించదయ్యె గురువు చెప్పినరీతిని నేను నేడు శివపూజ నాచరించనైతిని. ఇక బ్రతికి ఏమి ప్రయోజనము. గురువాక్య ముల్లంఘించు వారికి నరకము దారిద్ర్యము, అధోగతియు సిద్ధించును. కాన నేను ప్రాణముల త్యజించెదనన శబరి అతనితో నిట్లనుచున్నది.

మీరు వ్యర్థముగ నెందుకు చింతించెదరు. మీకు నేను చితాభస్మ మిచ్చెద. నన్ను దగ్ధమొనర్చి అట్టి భస్మమును శివున కర్పించుడు. వ్రతభంగము మాత్రము చేయరాదు. నేను సంతోషముతో చెప్పుచున్నాను. ఉత్పన్నమైన ఈ దేహ మెన్నటికైన నశించునదియే కాన శివుని ప్రీతిగ ఈ దేహమర్పించి ధన్యురాల నయ్యెదనన భార్య మాటలు విని ఆ శబరుడు బాధపడి ఇట్లనుచున్నాడు. ప్రాణప్రియా! నీ ప్రాణముల నేనెట్లు హరించెద.

Scanned by CamScanner

సూర్యచంద్రులు సాక్షిగ నిన్ను వరించితిని. నీ తల్లిదండ్రులు నన్ను స్త్రీ హంతకుడని దూషింపరా! శరీరము లుండినగదా ధర్మము లాచరించుట. నిన్ను దగ్ధ మొనర్చిన నాకుపాపమే ఘటించును. గాని శివుడు సంతసించునా! అనియన ఆ శబరి భర్తతో మీరు మాయామోహములో పడి ఇట్లు విలపించుట ధర్మము కాదు. మీ కింత అజ్ఞానమేల. ఈ శరీరము స్వప్నదృష్ట శరీరమువలెను, జలబుద్బుదములవలెను నశ్వరమైనది. జన్మించు వారెప్పటికైనను మరణించుటయే నిశ్చయము. నా తల్లిదండ్రు లెప్పుడు నన్ను మీకర్పించిరో అప్పుడు మీకు అర్ధాంగినైతిని. అట్టి నాయందు భిన్న భావమేల! కానభేదభ్రమ విడిచి నా దేహమును భస్మ మొనర్చి శివుని పూజింపుడు. శివుడు ప్రసన్నుడు కాగలడని చెప్పి భర్త ఎంత బోధించినను వినక గృహము ప్రవేశించి ద్వారము బంధించుకొని గృహమును దగ్ధ మొనర్చుడని చెప్ప ఆ శబరుడు సంతసించి ధీరుడై గృహమును ప్రజ్వలింపజేసెను. క్షణమాత్రమున గృహము భస్మమయ్యెను.

అప్పుడతను నిత్యము వలె శివుని పూజించి ఆనంద నిమగ్నుడై భార్య దగ్ధమయ్యెనను మాట మరచి చితాభస్మమును శివున కర్పించి శివప్రసాదమును చేతపూని నిత్యము ప్రసాదము స్వీకరించు నిమిత్తము భార్యను పిలుచు వాడుక రీతిని ఆనాడును శబరీ వచ్చి ప్రసాదము గొనిపొమ్ము అని అనెను. వెంటనే కృపానిధియగు శివుడు ప్రసన్నుడయ్యెను. గృహము గృహగమునే ఉండెను.

Scanned by CamScanner

అందుండి శబరి నిజరూపముతో వచ్చి ప్రసాదము గ్రహించెను. శబరుడు విస్మితుడై భార్యతో నేను నిన్ను స్వయముగ దగ్ధమొనర్చితినిగదా! తిరిగి ఎట్లు జీవించితివని యడుగ నామె మీరు గృహమున కెప్పుడు నిప్పు పెట్టితిరో ఆ క్షణముననే నాకు గాఢమగు నిద్రపట్టెను. ఇప్పుడు మీ పిలుపు విని నిద్రనుండి లేచి వచ్చితిని, ఇదియంతయు శివలీలయై యుండును అని చెప్పుచుండ శివుడచట ప్రత్యక్షమయ్యెను. దంపతులు శివుని పాదముల మీద పడి నమస్కరించిరి. శివుడు వారి భక్తికి సంతసించి ఇహలోకమున నఖండసౌఖ్యమును పరత్ర సద్గతియు ననుగ్రహించెను.

కాన ఓ ఋషులారా! గురూక్తియందు విశ్వాసముంచు వారికి మనోరథము తప్పక సిద్ధించునని సూతుడు శౌనకాదిమహర్షులకు చెప్పెనని గురుమూర్తి శిష్యులతో గురుభక్తి ప్రభావమును చెప్పి, ఆ బ్రాహ్మణుడు నావాక్యమందు విశ్వాసముంచి, శుష్కకాష్టమును భజించుచున్నాడు. కార్యసిద్ధి భావము మీద ఆధారపడియుండును. కాన అతనికి కార్యసిద్ధికాగలదు అని చెప్పి దయాసముద్రుడగు గురుమూర్తి సంగమమునకు వెళ్ళి అతని భక్తికి అచ్చెరువంది కమండలోదకమును చేతబూని ఆ శుష్కకాష్టమును ప్రోక్షించ అది క్షణమాత్రమున పల్లవించి అద్భుతముగ ఉదుంబర వృక్షమయ్యెను. అదేక్షణమున ఆ కుష్టురోగియు సువర్ణాంగుడయ్యెను. ఇది అంతయు ఓ నామధారకా! నేను కనులారా చూచితిని, అప్పుడా బ్రాహ్మణుడు సంతసించి ప్రణమిల్లి పులకితాంగుడై ఆనందాశ్రువుల

Scanned by CamScanner



కార్చుచూ ఈ క్రింది విధముగ స్తుతించెను.

శ్రీ నృసింహ సరస్వతీ స్తోత్రం.

శ్లో॥ ఇందుకోటి తేజకీర్ణ సింధు భక్తవత్సలం
నందనాత్రి సూనుదత్త మిందిరాక్ష శ్రీగురుం।

Scanned by CamScanner

గంధమాల్య అక్షతాది బృంద దేవవందితం
వందయామి నారసింహ సరస్వతీశ పాహిమాం ॥

శ్లో॥ కోట్యర్కంభం కోటిసుచంద్రకాంతం
విశ్వాశ్రయం దేవగణార్చి తాంఘ్రిం ।
భక్తప్రియం త్వత్రిసుతం వరేణ్యం
వందే నృసింహేశ్వర పాహి మాం త్వ ం ॥

తా॥ కోటిసూర్యులు కోటిచంద్రులతో సమమగు కాంతి కలిగి విశ్వాశ్రయమై, దేవతలచేతను పూజింపబడెడి భక్తిప్రియుడై, భక్తులకు వరము లొసగెడి అత్రి అనసూయలకు తనయుడై యుండి, కలియుగమున ధర్మసంస్థాపనకు గాను అవతరించిన ఓ నృసింహసరస్వతీస్వామీ నీకు వందనము, నన్ను రక్షింపుము.

(౭)మోహపాశ అంధకార జాతదూర భాస్కరం
ఆయతాక్షపాహిశ్రియా వల్లభేశనాయకం ।
సేవ్యభక్తబృంద వరద భూయభూయ నమామ్యహం
వందయామి నారసింహ సరస్వతీశ పాహిమాం ॥

(౭)మాయాతమోల్కం విగుణం గుణాఢ్యం
శ్రీవల్లభం స్వీకృత భిక్షువేషం ।
సద్భక్త సేవ్యం వరదం వరిష్ఠం
వందేనృసింహేశ్వర పాహిమాం త్వం॥

Scanned by CamScanner

తా॥ మాయాపాశమును అంధకారములోనున్న భక్తులకు సూర్యుడవై నట్టియు, విశాలములైన నేత్రములు కలిగి లక్ష్మీపతివై సేవించు భక్త బృందమునకు శ్రేష్టములైన వరంబు లొసగెడి ఓ నృసింహసరస్వతీస్వామీ నీకు మాటి మాటికి నమస్కారము. నన్ను రక్షింపుము.

(౩) చిత్తజాతవర్గషట్క మత్తవారణాం కుశం
సత్యసారశోభితాత్మ దత్తశియావల్లభం ।
ఉత్తమావతార భూత కర్తృ భక్తవత్సలం
వందయామి నారసింహ సరస్వతీశ పాహిమాం ॥

(౩) కామాదిషణ్మత్త గజాంకుశం త్వాం
ఆనందకందం పరతత్వరూపం ।
సద్ధర్మగుప్త్యైర్విధృ తావతారం
వందే నృసింహేశ్వర పాహి మాం త్వం ॥

తా॥ చిత్తమందుదయించెడి కామ, క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యములనెడి మదపుటేనుగలకు అంకుశమైనట్టియు, భక్తునందలి వాత్సల్యముతో శుద్ధసత్వము నుపాధిగ స్వీకరించి అత్యద్భుతమగు యత్యవతారము ధరించిన ఓ నృసింహ సరస్వతీస్వామీ ! నీకు వందనము.

(౪) వ్యోమవాయుతేజ ఆప భూమి కర్తృమీశ్వరం
కామక్రోధ మోహరహిత సోమసూర్యలోచనం।

Scanned by CamScanner

కామితార్థ దాతృభక్త కామధేను శ్రీగురుం
వందయామి నారసింహ సరస్వతీశ పాహిమాం ॥

(౪) సూర్యేందుగుం, సజ్జనకామధేనుం
మృషోద్యపంచాత్మక భూతమస్మాత్ ।
ఉదేతియస్మిన్ రమతేస్త మేతి
వందేనృసింహేశ్వర పాహిమాం త్వం ॥

తా॥ పంచభూతాత్మకమైన జగమునకు కర్తలై యుండియు రాగద్వేషములు లేని భక్తులకు కామధేనువై వారికి కామితార్థముల నొసగెడి సూర్యచంద్రులు నేత్రములుగా గల ఓ గురుమూర్తీ! నృసింహసరస్వతీ! ఈశ్వరా! నీకు వందనము. నన్ను రక్షింపుము.

(౫) పుండరీక ఆయతాక్ష కుండలేందు తేజసం
రిండదురిత ఖండనార్థ దండధాం శ్రీగురుం ।
మండలీకమౌళి మార్తాండ భాసితాననం
వందయామి నారసింహ సరస్వతీశ పాహిమాం ॥

(౫) రక్తాబ్జపత్రాయత కాంత నేత్రం,
సద్దండకుండీ పరిహాపితాఘం ।
శ్రితస్మితజ్యోత్స్న ముఖేందు శోభం
వందే నృసింహేశ్వర పాహిమాం త్వం ॥

తా॥ కమలములవలె విశాలములైన నేత్రములు కలిగి, చంద్రునివలె నాహ్లాదకరమైన ముఖారవిందముతో నొప్పుచు భక్తుల

Scanned by CamScanner

ప్రచండ దురితముల పారదోలుటకా యనునటుల దండమును ధరించి కమండలమును హస్తమున గలిగి యతి వేషముననున్న ఓ శ్రీహరీ! నృసింహసరస్వతీ! స్వామీ! నీకు వందనము నన్ను రక్షింపుము.

(౬) వేదశాస్త్ర స్తుత్యపాద మాదిమూర్తి శ్రీగురుం
నాదబిందుకళాతీత కల్పపాదసేవ్య యం ।
సేవ్యభక్తబృంద వరద భూయభూయ నమామ్యహం
వందయామి నారసింహ సరస్వతీశ పాహిమాం ॥

(౬) నిత్యంత్రయీ మృగ్యపదాబ్జధూళిం
వినాదసద్బిందు కళాస్వరూపం ।
త్రితాప తప్తాశ్రిత కల్పవృక్షం
వందేనృసింహేశ్వర పాహిమాం త్వం ॥

తా॥ వేదశాస్త్రములచే స్తుతింపబడు పాదపద్మముల గలవాడవై, నాదబిందుకళలు స్వరూపముగా గలవాడై యుండియు వాటి కతీతుడవై, తాపత్రయములచే పీడింపబడుచు సేవించెడి భక్తులకు కల్పవృక్షమై విరాజిల్లెడి ఓ నృసింహ సరస్వతీ స్వామీ! మాటిమాటికి నమస్కృతులు గావించెద. నన్ను రక్షింపుము.

(౭) అష్టయోగతత్వ నిష్ఠతుష్టజ్ఞాన వారిధిం
కృష్ణవేణీ తీరవాస పంచనదీసంగమం ।
కష్టదైన్యదూక భక్త తుష్టకామ్యదాయకం
వందయామి నారసింహ సరస్వతీశ పాహిమాం ॥

Scanned by CamScanner

(౭) దైన్యాదిభీకష్టదవాగ్ని మీడ్యం
యోగాష్టక జ్ఞానసమర్పణోత్కం
కృష్ణానదీ పంచసరిద్యుతిస్థం
వందేనృసింహేశ్వర పాహిమాం త్వం ॥

తా॥ జ్ఞానాంబుధివై భక్తులు స్మరించినంతనే సంతసించి వారలకు అష్టాంగయోగసిద్ధి ననుగ్రహించుచు, అష్టకష్టములతో బాధనొందుచు దీనులై శరణునొందిన భక్తులకు సమస్త కామ్యముల నొసంగుచు కృష్ణానదీతీరమందలి నరసింహవాడి (అమరపురము) క్షేత్రమున నివసించి భక్తుల నుద్ధరించిన శ్రీ నృసింహసరస్వతీ స్వామీ! నీకు వందనము. నన్ను రక్షింపుము.

(౮) నారసింహసరస్వతీశ అష్టకంచ యః పఠేత్
ఘోర సంసారసింధు తారణాఖ్యసాధనం ॥
సారజ్ఞాన దీర్ఘ ఆయురారోగ్యాది సంపదాం
చారువర్గకామ్యలాభ నిత్యమేవ యః పఠేత్ ॥
(౮) అనాదిమధ్యాంత మనంతశక్తిం
అతర్క్యభావం పరమాత్మసంజ్ఞం ।
వ్యతీతవాగ్బుద్ధ్యపృథ మద్వితీయం,
వందేనృసింహేశ్వర పాహిమాం త్వం ॥

తా॥ అనంత శక్తి కలవాడై జగముయొక్క ఆది మధ్యాంతముల యందు ఏకరూపమున విరాజిల్లుచూ అవాఙ్మన గోచరుడవైన ఓ

Scanned by CamScanner

నృసింహ సరస్వతీ! సద్గురుమూర్తీ! నీకు వందన మాచరించెదను. నన్ను రక్షించుము.

ఫలశ్రుతి! యో నృసింహసరస్వత్యా అష్టకం పఠతీహ సః
దీర్ఘాయుసంస్కృతిం తీర్త్వాభీష్టం లబ్ధ్వామృతంలభేత్ ॥

ఫలశ్రుతి : ఘోరమైన సంసారము నుండి తరింపజేయ సమర్థమైన ఈ అష్టక స్తోత్రము నెవ్వరు నిత్యము పఠింతురో వారు చతుర్విధ పురుషార్థములను, దీర్ఘాయుష్యమును, ఆరోగ్యమును, సంపత్తును గూడ బడయుదురు.

ఇట్లు నరహరియను ఆ బ్రాహ్మణుడు గురుమూర్తిని స్తుతించి భక్తితో నమస్కరించెను. గురునాథుడాతని భక్త్యుద్రేకమునకు సంతసించి జ్ఞానరాశివి కమ్మని యాశీర్వదించిరి. ఎండిన కాష్టము వృక్షమగుటయు, కుష్ఠరోగియగు బ్రాహ్మణుడు దివ్యాంగుడగుటయు నచటి జనులు చూచి విస్మయము నొంది గురుమూర్తిని భక్తిభావనలతో ననేకవిధముల నస్తుతించిరి గురుమూర్తి అందరితోడను కలిసి సంగమము నుండి గణగాపురమునందలి తన నిర్గుణ మఠము ప్రవేశించిరి. అందరు వారిని భక్తితో పూజించిరి. నరహరి బ్రాహ్మణుడు సంతోషముతో ఆ గ్రామమందలి యావన్మంది స్త్రీ పురుషులకు సంతర్పణ చేసెను. అప్పుడు గురుమూర్తి అతనిని దగ్గరకు పిలిపించి నీవు నా భక్తుడవు. నీకు ఐహికాముష్మిక సుఖముల ననుగ్రహించితిని. నీ సంతానము

Scanned by CamScanner

లోకమున విస్తృతిగాంచును అని ఆశీర్వదించి అతనికి అష్టాంగయోగ ముపదేశించి యోగీశ్వరుడని నామకరణ మొనర్చిరి. నీవు చింతించకుము. నేను చెప్పినట్లు చేయుము. నీ కుష్ఠురోగము పోయెను గాన శీఘ్రముగ గృహమున కేగి దారాపుత్రాదుల తీసికొనివచ్చి నా సన్నిధినే నివసించుము. నీకు శుభమగును, నీకు పుత్రులు కలిగెదరు. వారు నన్నర్చింతురు. మీ వంశము వారందరు నాకు భక్తులై యుందరు అని చెప్పి అతనికి మంత్రరాజమైన విద్యా సరస్వతీ మంత్రము నుపదేశించిరి. నరహరియను బ్రాహ్మణుడు గురుమూర్తి చెప్పినటుల ఆచరించి గురుకృపకు పాత్రుడయ్యెను.

ఇది గురుచరిత్రమున నలుబదియవ అధ్యాయము సమాప్తము

శ్రీ దత్తాత్రేయస్సుప్రీణాతు.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ కారయిత్వా శుష్కకాష్ఠ సేవాంతద్వృక్షతాం నయన్ ।
విప్రకుష్ఠం జహారాసౌ శ్రీదత్తశ్శరణం మమ ॥

భా॥ ఎండిన మేడి కట్టెకు నీరుపోయించి కుష్ఠురోగి యొక్క రోగమును నివారింపజేయుట.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

నలుబదియొకటవ అధ్యాయము

జయ జయ శ్రీనృసింహ సరస్వతీ

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓం

నామధారకుడు బద్ధాంజలియై సిద్ధమునితో యోగి పుంగవ! జయ జయ. మీ వలన రసవంతమైన గురు చరిత్రమును విని ధన్యుడనైతిని నేనిప్పుడొక ప్రశ్న వేయుచున్నాను. మా పూర్వీకుడైన సాయందేవుడు గురుమూర్తిని భక్తితో సేవించెనని వింటిని. అతనెటుల స్వామివారికి శిష్యుడై వారిని సేవించెనో సెలవిండని ప్రశ్నించ సిద్ధముని ఇట్లను చున్నాడు.

నామధారకా! సావధానుడవయి విస్తరించి నే చెప్పు గురుచరితమును వినుము. పూర్వము నా వలన నీగురుచరిత మందు గోదావరీతీరమున వాసరక్షేత్రమున మీ పూర్వీకుడైన సాయందేవుడు గురుమూర్తిని భక్తితో పూజించుటయు, గురుమూర్తి ప్రేమకు పాత్రుడగుటయు వింటివి. స్వామివారు ఆ తరువాత అనేక దేశముల పర్యటించి అచటి భక్తులనుద్ధరించి

Scanned by CamScanner

గంధర్వనగరము చేరిన తదుపరి వారి కీర్తి దశదిశల వ్యాపించెను. సకాములై భక్తులు వచ్చి పూర్ణకాములగు చుండిరి. గంధర్వ నగరమున స్వామివారు కలరను ఖ్యాతిని విని మీ పూర్వీకుడైన సాయందేవుడు ఆనందభరితుడై భక్తితో వారిదర్శనార్థ మొక దినమున గంధర్వ నగరమున కేతెంచెను. దూరముగ గంధర్వనగరమును కని సాష్టాంగముగ నమస్కృతులుగావించుచు గ్రామము ప్రవేశించి మఠమును సమీపించి పరాత్పర పరబ్రహ్మస్వరూపుడైన స్వామివారిని దర్శించెను. సాష్టాంగముగ పాదములకు నమస్కరించి తన శిరోజములతో స్వామివారి పాదముల ధూళి తుడిచెను. చేతులు జోడించి ఇట్లు స్తుతించెను.

స్వామీ! మీరు త్రిమూర్తి స్వరూపులు. మీ దర్శనము వలన నేను ధన్యుడనైతిని. మా పితరులు కృతార్థులైరి. మీ పాదదర్శనము వలన కోటి జన్మార్జిత పాపము నశించెను. సర్వవ్యాపక ! హేసద్గురో! జగజ్జ్యోతిస్వరూప! శ్రీ నృసింహ సరస్వతీ! జయజయ! ఓ భక్తవత్సల! నీపాదమహిమ వర్ణింప నేనెంతవాడను, మీ చరణములందే కోటి తీర్థములు కలవు. మీరు బ్రహ్మమే యనదగియున్నారు. అమృతపూర్ణ కమండలమును హస్తమున ధరించి అందలి ఉదకమును ప్రోక్షించి మృతుల జీవింపజేయుచున్నారు. స్వామీ! మీరు దండమును ధరించి విష్ణుస్వరూపులై భక్తులయొక్క దైన్యమును దురితమును నశింపజేయుచున్నారు. మీరే శివ స్వరూపులై భస్మరుద్రాక్షలను ధరించి భక్తుల పాపముల నశింపజేయుదురు. మీ భక్తులకు

Scanned by CamScanner

మీరు చతుర్విధ పురుషార్థముల నిచ్చుచున్నారు. జగద్గురో! నృసింహసరస్వతీ! మీరు భవరోగమును నశింపచేయ సమర్థులు. మీ పాదములందే సర్వతీర్థములు కలవు. మీరు భక్తులపాలిటి కామధేనువులు మీరు ఉదకము ప్రోక్షించి శుష్కకాష్ఠమును వృక్షముగ, నొనర్చితిరి. గొడ్డుబోతుబఱ్ఱెను పాలిచ్చునట్లు చేసితిరి. వంధ్యకు సంతానము నిచ్చితిరి. అన్నపూర్ణ మీ సమక్షముననే కలదు. త్రివిక్రమభారతికి విశ్వరూపప్రదర్శన మిచ్చితిరి. మీ మహిమ అపారము, మీరు త్రిమూర్తి స్వరూపులై భక్తుల నుద్ధరించుచున్నారు ఇట్లు గద్గదధ్వనితో నుతించుచు ఆనందాశ్రువులతో, రోమాంచముతో మిగుల భక్తిచేసెను.

గురుమూర్తి అతని భక్తికి సంతసించి నీవు పరమభక్తుడవని చెప్పుచు అఘహరమైన హస్తమునతని శిరమున నుంచిరి. నీ భక్తికి సంతసించితిని. మీ వంశము వారందరు నాకు భక్తులు కాగలరు నీవు నాకు అతిప్రియమగు భక్తుడవు. తొందరగ సంగమమునకేగి స్నానమొనర్చి అశ్వత్థమును పూజించి మఠమునకు భోజనమునకు రమ్మనిరి సాయం దేవుడును సంగమమున కేగి స్నానము చేసి అశ్వత్థమును పూజించెను. స్వామివారు అతనిని అందరి శిష్యుల కన్న మిక్కిలి ప్రేమతో భిక్షా సమయమున తమ ప్రక్కనే యుంచుకొనిరి.

భోజనమైన తరువాత సాయందేవుని స్వామివారు తమ వద్ద

Scanned by CamScanner

కూర్చుండబెట్టుకొని ఇట్లు ప్రశ్నించిరి. నీవు ప్రస్తుతమెక్కడ కుటుంబ సమేతముగా నుంటివి? అందరు క్షేమమా అన అతడు స్వామివారితో వినయముగా స్వామీ! మీ అనుగ్రహము వలన ఉత్తర కాంచీగ్రామమున సకుటుంబముగ క్షేమముగనే యున్నాను. పుత్రులు బంధువులు సంసారమును దిద్దుకొనగలరు. మీ సేవచేయుచు మీ వద్దనే యుండి ధన్యుడ కాదలచితిననెను. అతని వాక్యము విని స్వామి వారిట్లనుచున్నారు భక్తాగ్రేసరా! నే నొకచోట నుండువాడను కాను. ఇట్టి నా సేవ చేయుట కఠినము. ఒకచోట అరణ్యముననో మరియొక సమయమున గ్రామముననో ఇచ్ఛ వచ్చినటుల సంచరించుచుందును. నా సేవ వలన నీకు కష్టమే కలుగును అనిరి. అప్పుడు సాయందేవుడు స్వామీ! నేను మిమ్ము సర్వాత్మనా శరణు పొంది వచ్చితిని. నన్ను విడనాడకుడు. గురు సేవవలన గదా మానవుడు కృతార్థుడగుట. చతుర్విధ పురుషార్థముల నొసగు గురుసేవ సుఖప్రదముగాని దుఃఖప్రదమెట్లు కాగలదు. గురుసేవ చేయువారికి నరకమే లేనప్పుడు దుఃఖమెట్లు రాగలదు. కాన నన్ను నిరాకరించక నా సేవను స్వీకరించి నన్ను ధన్యునిగా చేయుడని మిక్కిలి భక్తితో ప్రార్థించ గురుమూర్తి నీ కంతటి దృఢ దీక్షయున్నచో నీ యిష్టప్రకారము నావద్ద నుండి దాస్యమొనర్చుమని చెప్పిరి. సాయందేవుడును సంతసించి భక్తితో వారిని సేవించుచుండెను. ఇట్లు మూడు నెలలు గడచెను. ఒక దినమున గురుమూర్తి అతని దృఢ భక్తిని పరీక్షింపగోరి సాయంకాల సమయమున శిష్యులనందర రావద్దని నిరాకరించి సాయందేవుని

Scanned by CamScanner



మాత్రము వెంట నిడుకొని సంగమమునకు వెళ్ళిరి. సంగమము చేరి అశ్వత్థ సమీపమున గురుశిష్యులిద్దరు సుఖాలాపములు జరుపుచుండిరి ఇంతలో సూర్యుడస్తమించెను. అప్పుడు సాయం దేవుని భక్తినిష్ఠను స్వామివారు పరీక్షింపదలచిరి.

Scanned by CamScanner

స్వామివారి సంకల్ప మాత్రముచే గొప్ప ఝుంఝూ మారుతము వీచసాగెను. వృక్షములు పడిపోవసాగెను. ముసలముల వంటి ధారలతో వర్షము కురియసాగెను. సాయందేవుడు చలించని భక్తితో తనపై వస్త్రమును కప్పి స్వామి వారిని రక్షించుచుండెను. ఇట్లు రెండు జాములు వర్షముతో తడియుచు గూడ స్వామి వారిని సేవించుచుండెను. ఇంతలో వర్షము తగ్గి గొప్ప శీతవాతము వేయసాగెను. అప్పుడు స్వామివారు సాయందేవునితో చలిగాలి బాధించుచున్నది. నీవు గ్రామమున కేగి నిప్పుపట్టుకొనిరమ్ము. పోవునపుడుగాని, తిరిగి వచ్చునపుడు అని పార్శ్వ భాగములు (ప్రక్కల) చూడకు మనిరి గుర్వాజ్ఞను శిరసావహించి ఆ చీకటిలో బురదలో త్రోవ కనబడకున్నను గురుమూర్తి పాదముల ధ్యానించుచు బురదలో పడుచు లేచుచు ఎట్లో గ్రామము ప్రవేశించి గ్రామస్థుల నుండి కొంతనిప్పునొక భాండమున తీసికొని, దానిని నెత్తిమీద పెట్టుకొని సంగమమునకు తిరిగి వచ్చుచు గురుమూర్తి ప్రక్కల చూడవద్దనిరి. ఎందులకనియో అని విచారించుచు నొకప్రక్క చూడ ఐదు ఫణములతో నొక సర్పము తన వెంట వచ్చుచున్నటుల చూచి భయపడి మరియొక ప్రక్క చూడనటువైపున గూడ నొక గొప్ప సర్పము వెంట వచ్చుట నతడు చూచి మిక్కిలి భయపడి పరుగెత్తుచు ఎంట్లో సంగమము చేరెను.

అతనికి సంగమమున ననేక దీపముల ప్రకాశము, గొప్ప వేద ధ్వనియు వినబడెను. గురు సమక్షమునకు రాగ నదియంతయు

Scanned by CamScanner



అదృశ్యమై గురుమూర్తి యొక్కడే అక్కడ అతనికి గోచరించెను. ఆకసము నిర్మలమై చంద్రునిచే శోభిల్లుచుండెను. స్వామివారి ఎదుట నగ్నిని ప్రజ్వలింపజేసి భయకంపితుడగుచు వారి ఎదుట నిలువబడెను.

Scanned by CamScanner

అతని వెంట వచ్చిన సర్పములు స్వామివారి వద్దకు వచ్చి వారి యాజ్ఞగైకొని వెడలిపోయెను. అప్పుడు స్వామి వారు అతనితో నీ రక్షణ కొరకే ఈ సర్పముల నీ వెంట నంపితిని వ్యర్థముగ నెందులకు భయపడెదవని ఓదార్చుచు భయపడకుము, గురుభక్తి కఠినమని చెప్పితిగదా! విచారించియే గురువును సేవింపవలెను. దృఢ నిష్టతో గురువును సేవించువాడు కలి వలనగాని, కాలము వలన గాని భయపడ నవసరముండదని చెప్ప సాయందేవుడు గురుమూర్తి పాదములకు నమస్కరించి స్వామీ నాకు గురుభక్తి దృఢముగ నిలువగలందులకు గురుభక్తి ప్రభావమును బోధించుడని ప్రార్థింప గురుమూర్తి సంతసించి సాయందేవునితో గురుభక్తి ప్రభావము నీ క్రింది విధముగ చెప్పుచున్నారు. సాయందేవా! బ్రహ్మముహూర్తమునకు ఇంకను కొంత వ్యవధి కలదు. అంత దనుక నీకు గురుభక్తి ప్రభావమును బోధించు కథ నొక దానిని చెప్పుచున్నాను సావధానుడవై వినుము.

పూర్వమొక సమయమున కైలాస శిఖరమున పార్వతీ సమేతుడై శివుడు కూర్చొని యుండెను. అట్టి సమయమున పార్వతి శివుని గూర్చి గురుభక్తిని విస్తరించి చెప్పుడని ప్రార్థింప శివుడు పార్వతితో నిట్లు చెప్పుచున్నాడు.

గురుభక్తిచే సర్వము సిద్ధించును. శివుడే గురువను దృఢభావముతో శిష్యుడు గురువును సేవించవలయును. గురుభక్తి

Scanned by CamScanner

ప్రభావము తెలియగలందులకు ప్రాచీనమైన ఇతిహాసమును చెప్పెద వినుమని శివుడు పార్వతితో నిటుల చెప్పుచున్నాడు.

జపములు అనుష్ఠానములు చిరకాల మనుష్ఠించిననే ఫలించును. గురుభక్తి అట్లుగాక తత్కాలముననే ఫలించును. తపములు, అనుష్ఠానములు, యజ్ఞములు, దానములు ఒక సమయమున ఫలములేక పోగా విఘ్నములచే కొట్టబడుటయు సంభవించును గురుభక్తి అట్లుగాక తప్పక ఫలమిచ్చును అంతయుగాక గురుభక్తి యొనర్చువారికి యజ్ఞములు, దానములు చేసిన ఫలముగూడ రాగలదు. గురుభక్తి సులభము ప్రయాసములేనిది. కాని మనస్సును స్థిర పఱచుకొని దృఢ భక్తితో గురుకుల వాస మొనర్చవలయును. ఇందులకు నిదర్శనముగా నొక కథను చెప్పెద వినుము.

పూర్వము త్వష్టృయను బ్రహ్మకొక కుమారుడు కలడు. ఆ బాలుడు ధర్మశీలుడు, సుందరాంగుడు. అతనికి తండ్రి ఎనిమిదవ సంవత్సరమున ఉపనయన మొనర్చి ఒక గురువు వద్ద గురుకుల వాసము చేయ నియమించెను. ఇట్లుండ ఒక దినమున గొప్ప గాలి వాన వచ్చి గురువుగారి పర్ణశాల కూలిపోయెను. అప్పుడు ఆ గురువు తన శిష్యుని పిలిచి నాకు నివసించుటకు ఒక చక్కని భవనము నిర్మించుము. ఆ గృహము సుందరముగ నుండవలయును. గృహమునకు కావలసిన సౌకర్యములన్నియు

Scanned by CamScanner

అందుండవలయును అనెను, ఇంతలో గురుపత్ని వచ్చి యా బాలునితో నా కొక మంచి రవిక కావలయును. అది దారములతో నేయబడరాదు. నా శరీర ప్రమాణమునకు తగి మంచి రంగులు కలదై యుండవలయును అనెను. గురుపుత్రుడు అతనితో నాకొక పాదరక్షల జత కావలయును. అవి పాదములకు సరిపోవలయును, వాటిని బురద అంటరాదు. నీటి మీద గూడ నడచుటకు వీలుగ నుండవలయును, వాటిని ధరించి ఎక్కడకు పోవలయునని కోరుకొనిన వెంటనే అచ్చటికి తీసికొని పోవుటకు తగియుండవలయును అనెను. ఇంతలో గురుపుత్రి ఆ బాలుని చేయిపట్టుకొని నాకు మంచి అందమైన కర్ణాభరణములు కావలయును. ఇంతియుకాక ఆడుకొనుటకు ఒకే ఏనుగు దంతముతో చెక్కబడిన సుందరమైన బొమ్మరిల్లు తెచ్చిపెట్టుము, వంట చేసికొనుటకు పాత్రసామాను తెచ్చిపెట్టుము. వాటిలో వంటచేసినను మసికాకూడదు అని కోరెను.

శిష్యుడు వారల కోరికల తీర్చ గలందులకు వారివద్ద సెలవు తీసికొని అరణ్యమార్గమున పోవుచు ఇటుల చింతింపసాగెను. నేను బ్రహ్మచారిని. ఏమియు తెలియని వాడను, నా గురువు, గురుపత్ని, గురు పుత్రుడు, గురు పుత్రికయు కోరిన వాటిని నేనెట్లు సమకూర్చగలను? భోజనపత్రముల కూడ కుట్టుట చేతగాని నేను ఆ కార్యము లనెట్లు చేయసమర్థుడను? నా కెవరు ఆధారము? గురువు కోరినటుల చేయనిచో గురువు కోపించునుగదా!

Scanned by CamScanner

నే నెవ్వరి శరణు వేడుదును! నాకు గురువే రక్షకుడు. ఆయనయే నాకు గతి, కృపానిధియగు గురుకరుణ నాయందుండిననే ఈ కార్యము సిద్ధించగలదని అనన్య భక్తితో గురుమూర్తినే శరణుపొంది ప్రాణమర్పించియైన గురు కార్యమును సాధింప నుద్యుక్తుడై అరణ్య మార్గమున పోవుచుండ ఆ బాలునకొక అవధూత గోచరించెను.

ఆ అవధూత బాలుని సమీపించి నాయనా! నీ వెక్కడకు పోవుచున్నావు? నీ ముఖము చింతాక్రాంతమై యున్నది కారణమేమి? విస్తరించి చెప్పుమన ఆ బాలుడు ఆ అవధూతకు నమస్కరించి స్వామీ! మీరు నన్ను రక్షించుడు. చింతా సముద్రమున మునిగియున్నాను. మీ దర్శనమువలన నాకు ఆనందము లభించినది. చకోరములకు చంద్రుడు కనబడినటుల నాకు మీ దర్శనమయ్యెను. నా పూర్వ పుణ్యము మంచిదిగాననే నేడు మిమ్ముల చూడగలిగితిని. ఓ దయా సముద్ర! మీ పేరేమి? తమరెక్కడనుండి వచ్చుచున్నారు. ఈ నిర్మానుష్యమైన అరణ్యమున మిమ్ములచూడ నాకు మీరు ఈశ్వరుడే కావచ్చునని తోచుచున్నది. మీదర్శనముచే నా మనస్సు స్థిరపడినది నన్ను మీ దాసునిగ భావించి ఓ దయాసముద్ర! నన్ను రక్షించి కాపాడుడని చెప్పి యా బాలుడు అవధూత పాదముల శిరముంచి నమస్కరించెను. ఆ అవధూతయు దయగలవాడై ఆ బాలుని లేపి ఆలింగన మొనర్చి ఓదార్చి అతనివలన జరిగిన విషయమంతయు విని

Scanned by CamScanner

చింతాక్రాంతుడైన ఆ బాలునకు అభయమిచ్చి ఆ బాలునితో ఓ బాలక! నేనొక విషయము చెప్పెద. నీవు నేను చెప్పినట్లాచరించితివేని నీ కార్యము సిద్ధించుననని ఇట్లు చెప్పెను.

కాశీపట్టణమున విశ్వేశ్వరుడు గలడు. అట్టి విశ్వేశ్వరుని ఆరాధనము వలన సర్వాభీష్టములు సిద్ధించగలవు. కాశీ క్షేత్రము అయిదు క్రోసుల విస్తారముగలదై యుండును. అచ్చట బ్రహ్మ విశ్వేశ్వరుని ఆరాధించి సృష్టిచేయు సామర్థ్యమును బడసెను. విష్ణువుగూడ విశ్వేశ్వరుని ఆరాధించి జగమును పరిపాలించు సామర్థ్యము గడించెను. నీవు సందేహము విడనాడి కాశీపట్టణమునకు పొమ్ము. నీ మనోరథము నెరవేరును నీవే విశ్వకర్మవు కాగలవు. శివుని అనుగ్రహముండిన చతుర్విధ పురుషార్థములు అయత్నమున సిద్ధించగలవు.

శివుడు దయాస్వరూపుడు. ఉపమన్యుడను ఒక భక్తుడు కొలది పాలకొరకు, సేవించి అతనికి క్షీర సముద్రము మీదనే ఆధిపత్యము నొసగెను. కాశీకి ఆనందకాననమనియు పేరు గలదు. అచ్చట శివుని ఉపాసించువారు పూర్ణమనోరథులై ఆనందమున తులతూగుదురు. కాననే దానికి ఆనందకాననమని సార్థకనామమేర్పడెను. కాశి సమస్త ధర్మములకు రాసి, జీవులకది మోక్షస్థానము కాశీక్షేత్రమున నివసించినవారిని చూచిననే సమస్త దోషములు నశించును అట్టి క్షేత్రమహిమ వర్ణింప నెవ్వరితరము? అట్టి క్షేత్రముండ బాలుడా నీకు చింతయేమిటికి? కాశీక్షేత్రమునకు

Scanned by CamScanner

తీర్థయాత్ర పోవువారికి అడుగునకు అశ్వమేధఫలము వచ్చును. ధర్మ, అర్థ, కామ, మోక్షములను చతుర్విధ పురుషార్థములు లభించును. సందేహింపనవసరము లేదు. అన ఆ బాలుడు వారితో స్వామీ నేనా అరణ్యమున నున్నాను. కాశీ ఎక్కడ నున్నదో తెలియదు. ఈ సంసార సాగరమున మునిగిపోవుచున్న నాకు మీరు తారకులుగ దర్శన మిచ్చితిరి. నాకు జ్ఞాన ముపదేశించి రక్షింపుడు తరింపజేయుడు బాలుడను, ఏమియు తెలియని వాడను. తమరు దయయుంచి నన్ను కాశీక్షేత్రమునకు కొనిపొండు, అని వారి పాదముల మీద పడెను.

అప్పుడా అవధూత బాలునితో నీ వలన నాకు కాశీవాసము లభించునుగాక నిన్ను తప్పక కాశీకి తీసుకొని పోయెదను అని చెప్పి బాలుని చేయి పట్టుకొని క్షణకాలములో మనోవేగముతో కాశీ సమీపించి బాలునితో మనము కాశీకి వచ్చితిమి. నీవు యాత్ర సలుపుమన నా బాలుడు వారితో స్వామీ నేను ఏమియు తెలియని వాడను. కాశీయాత్ర నేవిధముగ చేయవలయునో సెలవిండని ప్రార్థింప నాయవధూత కాశీయాత్ర విధానమును ఈ క్రింది విధముగ చెప్పుచున్నాడు.

ప్రథమమున మణికర్ణికయందు స్నానమొనర్చి వినాయకుని దర్శించి పాంచాలేశ్వరునకు నమస్కరించి తరువాత విశ్వేశ్వరుని దర్శింపవలెను. తిరిగి గంగకు వెడలి మణికర్ణికేశ్వరుని పూజించి

Scanned by CamScanner

కమలేశ్వరుని దర్శించి అనంతరము వాసుకేశ్వరుడు, పర్వతేశ్వరుడు, గంగాకేశవుడు, లలితా దేవి జరాసంధేశ్వరుడు, సోమనాథుడు, శూలకంతేశ్వరుడు, వరాహేశ్వరుడు, బ్రహ్మేశ్వరి, అగస్త్యేశ్వరుడు, హరిహరేశ్వరుడు, వైద్యనాథుడు, ధ్రువేశ్వరుడు, గోకర్ణేశ్వరుడు, హాటకేశ్వరుడు, వీరలను దర్శించి పూజించుము, అనంతరము చిత్రగుప్తేశ్వరుడు, పశుపతేశ్వరుడు, చంద్రేశ్వరుడు, అగ్నీశ్వరుడు, నాగేశ్వరుడు హరిశ్చంద్రేశ్వరుడు, వీరలను పూజింపుము. చింతామణి వినాయకుని, సోమనాథ వినాయకుని దర్శించి పూజించుము. చతుర్వక్త్రేశ్వరుడు, బ్రహ్మేశ్వరుడు, చండీశ్వరుడు వీరలను పూజింపుము. భవానీశంకరుని పూజించి డుంఢిరాజుకు నమస్కరించి రాజరాజేశ్వర, లాంగూలేశ్వర, నకులేశ్వరులను పూజించుము. గంగేశ్వరుని పూజించి జ్ఞానవాపియందు స్నానమొనర్చి జ్ఞానేశ్వరుని పూజించి, నందికేశ్వరునకు నమస్కరించి, మార్కండేశ్వరుని, తారకేశ్వరుని, మహాకాళేశ్వరుని, దండపాణిని, మోక్షేశ్వరుని, వీరభద్రేశ్వరుని పూజించి, అవిముక్తేశ్వరుని సమీపించి భక్తితో పూజించుము.

పంచ వినాయకుల పూజించి భైరవుని పూజించి, మహా ద్వారమునకు వచ్చి విశ్వనాథుని పూజించుము. ఈ విధమున అంతర్గృహయాత్రనొనర్చి ముక్తి మండపము ప్రవేశించి, శివా! నేను నీ ప్రీతికొరకు అంతర్గృహ యాత్ర సలిపితి. న్యూనాతిరిక్తముల క్షమించి ప్రసన్నుడవు కమ్మని ప్రార్థించుము. అచ్చట కొంచెము

Scanned by CamScanner

విశ్రమించి అచ్చట నుండి లేచి విశ్వనాథుని నమస్కరించి దక్షిణ మానసయాత్ర సలుపుము, అది ఎట్లన మణికర్ణికకు వెళ్ళి ఉత్తరవాహినయైన గంగయందు స్నానమొనర్చి పంచ వినాయకులను నమస్కరించి డుంఢిరాజును పూజించి, భవానీశంకరులకు నమస్కరించి, ధర్మకూపమున స్నానముచేసి అచ్చట తీర్థశ్రాద్ధము చేసి ధర్మేశ్వరుని పూజించుము. గంగా కేశవులను పూజించి లలితాదేవిని పూజించుము.

జరాసంధేశ్వరునకు నమస్కరించి సోమనాథుని దర్శించి వరాహేశ్వరుని పూజించి దశాశ్వమేధ తీర్థమున స్నాన మొనర్చుము. సీతలేశ్వరుని దర్శించి బందీదేవిని పూజించి తిలభాండేశ్వరుని పూజించుము. రేవాకుండమునను, మానస సరోవరమునను స్నానము చేయుము. అచ్చట శ్రాద్ధ మొనర్చి మానసేశ్వరుని పూజించుము. నీ మనోరథము నెరవేరును. కేదారకుండమున స్నానమొనర్చి కేదారేశ్వరుని పూజించుము. గౌరీకుండమున స్నానమొనర్చుము వృద్ధకేదారేశ్వరుని, హనుమంతేశ్వరుని పూజించుము. రామేశ్వరుని దర్శించి కృమికుండమున స్నానము చేసి శ్రాద్ధమొనర్చుము. సిద్ధేశ్వరుని పూజించి స్వప్నకుండమున స్నానమొనర్చి స్వప్నేశ్వరుని పూజించి తరువాత సంగమేశ్వరుని పూజించి లోలార్క కూపమున స్నానమొనర్చుము. తరువాత గతిప్రదేశేశ్వరుని దర్శించుము.

Scanned by CamScanner

అర్కవినాయకుని, పరాశరేశ్వరుని పూజించుము. కురుక్షేత్ర కుండమున స్నానము చేసి సువర్ణదానము మొదలగు దానములొనర్చుము అమృతకుండమున స్నానము చేసి దుర్గా వినాయకుని పూజించి దుర్గాదేవిని పూజించి అనంతరము (64) అరవదినాలుగు యోగి గణముల దర్శించి నమస్కరింపుము. తరువాత కుక్కుటద్విజునకు నమస్కరింపుము. కాశీలో దక్షిణభాగమున కుక్కుటద్విజుని దర్శించి పూజించువారికి దుస్వప్నములు సుస్వప్నములు కాగలవు. తరువాత గౌరిదేవిని దర్శించి అచ్చట (7) ఏడు గవ్వలనుంచుము. తరువాత రేణుకను దర్శించుము.. శంఖోద్ధారకుండమున స్నానముచేసి కామాక్షిని పూజించుము. అయోధ్యాకుండమున స్నానముచేసి అచ్చటనున్న లక్ష్మిని పూజించుము. లక్ష్మీకుండమున స్నానముచేసి లక్ష్మీనారాయణుల పూజింపుము. సూర్యకుండమున స్నానముచేసి అచ్చట శ్రాద్ధమాచరించి సూర్యుని పూజించి వైద్యనాథకుండమున స్నానమొనర్చి వైద్యనాథేశ్వరుని పూజించుము. గోదావరీ కుండమున స్నానము చేసి గౌతమేశ్వరుని భక్తితో పూజించుము. అగస్తీ కుండమున స్నానమొనర్చి అగస్తీశ్వరుని పూజించుము. శుక్రకూపములో స్నానముచేసి శుక్రేశ్వరుని పూజించుము. అప్పుడు అన్నపూర్ణను సమీపించి భక్తి భావముతో నమస్కరింపుము. ఢుండిరాజును పూజించి జ్ఞానవాపిలో స్నానమొనర్చి జ్ఞానేశ్వరుని పూజించి దండపాణిని పూజింపుము ఆనంద భైరవుని పూజించి మహాద్వారమున సాష్టాంగముగ నమస్కారము చేసి విశ్వనాథుని

Scanned by CamScanner

దర్శించుము. ఇట్లు చేయుటచే దక్షిణమానసయాత్ర చేసినవాడ వగుదువు. ఇకనిప్పుడు ఉత్తర మానసయాత్రవిధిని చెప్పుచున్నాను వినుము.

సంకల్ప మొనర్చి పంచగంగయందు స్నానము చేయవలయును. అందుచే కోటిజన్మల పాపము నశించును. కిరణ, ధూతపాపి, పుణ్య సరస్వతి, గంగ, యమున ఇవియే పంచగంగలు. కృతయుగమున ధూతపాపయనియు, ద్వాపరమున బిందుతీర్థమనియు, కలియుగమున నదియే పంచగంగయని పిలువబడుచున్నది. ప్రయాగయందు మాఘమాసమున స్నానమొనర్చిన పుణ్యముకన్న కోటిరెట్ల ఫలము పంచగంగా స్నానము వలన సిద్ధించును. అట్టి పంచగంగలో స్నానమాడి బిందుమాధవుని దర్శించి గోపాలకృష్ణుని పూజించి నృసింహ భవనమునకు వెళ్ళి నృసింహుని దర్శించి తరువాత మంగళగౌరిని చూచి గభస్తీశ్వరుని, మధురాదిత్యుని దర్శించి తిరిగి విశ్వనాథుని దర్శించవలెను. అనంతరము ముక్తిమంటపమునకు వెళ్ళవలెను. ఆదిత్యుని పూజించి కేశవేశ్వరుని, పాపభక్షేశ్వరుని, నవగ్రహములను, కాలభైరవుని, క్షేత్రపాలకుని, అర్చించవలెను. కాలకూపమున స్నానమొనర్చి కాలేశ్వరుని పూజించి, హంసతీర్థమున స్నానమొనర్చి అచ్చట పితరులకు శ్రాద్ధమొనర్చి, కృత్తివాసేశ్వరుని చూచి అచ్చట నుండి వెడలి శంఖవాసియందు స్నానమొనర్చి ఆచమనము చేసి రత్నేశ్వరుని, సత్యేశ్వరుని, దక్షేశ్వరుని, చతుర్వక్త్రేశ్వరుని వరుసగ పూజించవలెను.

Scanned by CamScanner

వృద్ధకాలకూపములో స్నానమొనర్చి కాలేశ్వరుని పూజించి తరువాత అపమృత్యు ఈశ్వరుని పూజించుము. మందాకినిలో స్నానముచేసి, మధ్యమేశ్వరుని, జంబుకేశ్వరుని, వక్రతుండ గణపతిని పూజించి దండఖాతకూపమున స్నానము చేసి శ్రాద్ధమొనర్చుము. తరువాత భూతభైరవుని, ఈశానేశ్వరుని చూచి జైగీషవ్యగుహను దర్శించి నమస్కరించి ఘంటాకుండమున స్నానముచేసి వ్యాసేశ్వరుని కందుకేశ్వరుని, భక్తితో పూజించుము. జ్యేష్ఠవాపియందు స్నానము చేసి జ్యేష్ఠేశ్వరుని పూజించి సప్తసాగర తీర్థమునకు వెళ్ళి స్నానము చేసి వాల్మీకేశ్వరుని పూజించి భీమాతటముననున్న భీమేశ్వరుని పూజింపుము. మాతృపిండకుండ మందు పితృశ్రాద్ధ మొనర్చి పిశాచమోచక తీర్థమున స్నానమాడి కపర్ధేశ్వరుని పూజించి కర్కోటక వాటియందు స్నానము చేసి కర్కోటేశ్వరుని భక్తితో పూజించి ఈశ్వరగంగకు వెళ్లి అచ్చట స్నానదానము లాచరించవలెను. అగ్నీశ్వరుని పూజించి చక్రకుండమున స్నానము చేసి శ్రద్ధతో శ్రాద్ధమాచరించుము. ఉత్తరార్కుని పూజించి మత్స్యోదరియందు స్నానము చేసి ఓంకారేశ్వరుని, కపిలేశ్వరుని పూజించుము ఋణమోచన తీర్థమునను, పాప విమోచన తీర్థమునను స్నానమాచరించుము. అట్లే కపాలమోచన తీర్థమున గూడ స్నానమొనర్చి కులస్తంభమునకు వెళ్లి నమస్కరించి వైతరణీ తీర్థమున స్నానము శ్రాద్ధము గోదానమును గూడ నొనర్చుము. అచ్చట, నుండి కపిలధారకు వెళ్లి స్నానము చేసి వత్సతో కూడిన గోదానము బ్రాహ్మణునకు చేయుము.

Scanned by CamScanner

వృషభధ్వజుని పూజించి జ్వాలానరసింహునకు నమస్కరించి వరుణాసంగమమునకు వెళ్ళి స్నానము శ్రాద్ధము చేసి కేశవాదిత్యుని, ఆదికేశవుని గూడ పూజించుము. ప్రహ్లాద తీర్థము కలదు. అచ్చటగూడ స్నానదానాదుల నాచరించవలెను. కపిలధారయను తీర్థమందును స్నానము చేయుము. త్రిలోచనేశ్వరుని అసంఖ్యాలేశ్వరుని పూజించి మహాదేవుని సమీపించి భక్తితో పూజించి ద్రుపదేశ్వరుని గూడ పూజించుము. గంగా యమునా సరస్వతియను మూడు లింగములు కలవు. వాటిని పూజించుము. కామ్యతీర్థము దర్శించి కామేశ్వరుని పూజించి తిరిగి పంచ గంగకు వెళ్లి స్నానము చేయుము. తిరిగి మణికర్ణిక యందు స్నానముచేసి జలశాయిని పూజించి హనుమంతునకు నమస్కరించి మోదాది పంచ వినాయకుల పూజింపుము. అన్నపూర్ణను పూజించి దుంఢిరాజును దర్శించి జ్ఞానవాపియందు స్నానము చేసి జ్ఞానేశ్వరుని పూజింపుము. దండపాణిని మోక్ష లక్ష్మీవిలాసుని పంచపాండవుల, ద్రౌపదీ ద్రుపదుల దర్శించి, ఆనందభైరవుని, అవిముక్తేశ్వరుని దర్శించి పూజించి విశ్వనాథుని సమ్ముఖమునకు వెళ్లి స్వామీ! నీ ప్రీతికొరకు ఉత్తర మానసయాత్ర సలిపితిని, ప్రసన్నుడవు కమ్మని ప్రార్థించవలెను. సాష్టాంగముగ విశ్వనాథునకు నమస్కరించి అనంతరము పంచక్రోశయాత్ర సలుపవలెను. ఇట్టి గురుచరిత్రను శ్రద్ధతో వినువారు చతుర్విధ పురుషార్థముల నొందగలరు. అని సిద్ధముని నామధారకునకు చెప్పెను.

ఇట్లు గురుచరిత్రమందు నలుబది ఒకటవ అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

Scanned by CamScanner

శ్లో॥ భజన్తం కష్టంతోప్యాహసాయం దేవంపరీక్ష్యయః ।
గురుసేవావిధానం స శ్రీదత్తశ్శరణంమమ .॥

తా॥ సాయందేవుడు జడివానలో తడియుచు తన వస్త్రము గురువుగారి మీద కప్పి గురువును సేవించుట.

పరమసంత్ శ్రీ కబీర్‌దాస్ గారి సూక్తులు!

1) భగవన్నామము విశ్వమంతటను నిండియున్నది. ఎఱిగినవానికి అది కరతలామలకము. ఎఱుగని వానికది గగన కుసుమము.

2) కంటిలోని పాపనలెనే భగవంతుడు హృదయములో నున్నాడు. మూర్ఖుడు దీని నెఱుంగజాలక బయట నెక్కడనో భగవంతుని వెదకుచున్నాడు.

3) పండితుడు వాద గహ్వారములలో దగుల్కొని చెంతనున్న పరమార్థమునే మఱచును. పాపము! దివ్యజ్యోతి తన యంత రంగమున దేదీప్యమానముగ ప్రకాశించుచుండ దానిని బయట వెదకుచుండును.

4) విత్తునందు జెట్టును, జెట్టునందు విత్తును నిమిడియున్నట్లే బ్రహ్మమునందు ప్రపంచమును, ప్రపంచమునందు బ్రహ్మమును భేదములేక యిమిడియున్నవి.

5) పృథ్వీతలమునొక కాగిదముగను, వృక్షరాజిని లేఖినిగను, సప్త సముద్రములను సిరాబుడ్డిగ నొనర్చినను, భగవన్మహిమ నభివర్ణింపజాలము.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

నలుబది రెండవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

శ్రీ గణేశ్వరా నమస్కారము.

సిద్ధముని నామధారకునితో నిట్లు చెప్పుచున్నారు. గురుమూర్తి సాయందేవునితో సాయందేవ! వినుము. అవధూత బ్రహ్మచారితో కాశీ యాత్ర విధానమును తిరిగి ఇట్లు చెప్పుచున్నారు.

బాలకా! వినుము. సంకల్ప మొనర్చి స్వర్గద్వార భువనమున కేగి అచ్చట గంగాకేశవుల పూజించి హరిశ్చంద్ర మంటపమున కేగుము. హవిష్యాన్నమును భుజించి మరునాడు ప్రాతఃకాలమున గంగాస్నాన మొనర్చుము. ధుండిరాజుకు పూజచేయుము. గంగకు నమస్కరించి విశ్వనాథుని దర్శించి భవానీశంకరుల పూజింపుము. ముక్తిమండపము ప్రవేశించి నమస్కరించి తిరిగి ధుండిరాజు వద్దకు పొమ్ము. తిరిగి మహాద్వారమున కేగి విశ్వేశ్వరుని పూజింపుము. మోదాది పంచ వినాయకులకు నమస్కరించి దండపాణిని దర్శించి నమస్కరించుము. ఆనందభైరవుని పూజించి మణికర్ణికకు తిరిగి వెళ్ళి ఈశ్వరుని సిద్ధి వినాయకుని పూజింపుము. గంగాకేశవుల

Scanned by CamScanner

పూజించి సిద్ధి వినాయకునికి నమస్కరించి రాజసిద్ధేశ్వరుని ధ్యానించి దుర్లభేశ్వరుని పూజింపుము. సోమనాథుని శూల కంఠేశ్వరుని, వారాహేశ్వరుని దర్శించి దశాశ్వమేధ ఘట్టమునకు పొమ్ము.

బందీదేవిని పూజించి సర్వేశ్వరునికి నమస్కరించి కేదారేశ్వరుని, హనుమంతేశ్వరుని గూడ పూజయొనర్చుము. సంగమేశ్వరుని, లోలార్కుని అర్కవినాయకుని పూజించి దుర్గాకుండమున స్నానమొనర్చుము.. దుర్గాదేవిని పూజించి దుర్గా గణేశ్వరుని దర్శించి, విష్వక్సేనేశ్వరుని దర్శించి కర్దమతీర్థమున స్నానము చేసి కర్దమేశ్వరుని పూజింపుము. కర్దమకూపమున కేగి అచ్చట సోమనాథుని పూజించి తరువాత విరూపాక్ష లింగమునకు పూజ యొనర్చుము. నీలకంఠుని పూజించి కర్దమేశ్వరుని పూజించుము. నాగనాథుని పూజించి చాముండాదేవిని మోక్షేశ్వరుని, వరుణేశ్వరుని భక్తితో పూజింపుము. వీరభద్రుని పూజించి వికటాక్షాదేవిని పూజింపుము. ఉన్మత్త భైరవుని, విమలార్జునుని, కాలకూటదేవిని పూజింపుము. మహాదేవుని నందికేశ్వరుని, భైరవుని, గణప్రియుని, విరూపాక్షుని, యజ్ఞేశ్వరుని, విమలేశ్వరుని, భీమాచండీ వినాయకుని, రవిని, రక్తాక్షగంధర్వుని పూజింపుము. జ్ఞానేశ్వరుని అమృతేశ్వరుని, భీమాచండిని నరసముద్రము నుండి తరించుటకు పూజించుము. ఏకపాద వినాయకుని, భైరవుని, సంగమేశ్వరుని పూజింపుము. భూతనాథుని సోమనాథుని కౌలనాథుని పూజించి కపర్దేశ్వరుడను శివలింగమును పూజించుము.

Scanned by CamScanner

నాగేశ్వరుడు, కామేశ్వరుడు, గణేశ్వరుడు, విశ్వేశ్వరుడు, చతుర్ముఖ వినాయకుడు, దేహళీవినాయకుడు, ఉద్దండ గణపతి వీరల పూజించుము. ఉత్కలేశ్వరుని, ఏకాదశ రుద్రులను, పూజించి తపోభూమియను చోటికి పొమ్ము. అచ్చట రామేశ్వరుని, సోమనాధుని, భరతేశ్వరుని, లక్ష్మణేశ్వరుని, శత్రుఘ్నేశ్వరుని, భూమీదేవిని, నహుషేశ్వరుని, రామేశ్వరుని పూజించుము. అసంఖ్యాత తీర్థమునకు నమస్కరించి, అసంఖ్యాత లింగమునకు పూజచేయుము. సిద్ధేశ్వరుడను గొప్ప లింగమునకు పూజచేసి పరశుపాణి వినాయకుని పూజించి పృథ్వీశ్వరునకు నమస్కరించి, సరయూకూపమున స్నానమొనర్చి కపిలోద్ధారమను తీర్థమునను స్నానమాచరింపుము. ఋషభధ్వజుని పూజించి జ్వాలానృసింహ స్వామి పాదములకు నమస్కరించి, వరుణా సంగమ స్నానము చేసి పితరులకు శ్రాద్ధము పెట్టుము. సంగమేశ్వరుని పూజించి, వినాయకుని కేశవుని ప్రహ్లాదేశ్వరుని పూజించి, కపిలతీర్థమున స్నానముచేసి త్రిలోచనేశ్వరుని పూజింపుము.

అనంతరము బిందుమాధవుని పూజింపుము. మంగళగౌరిని పూజించి, వశిష్ఠవామదేవుల పూజించి పర్వతేశ్వరుని పూజించుము. అనంతరము సిద్ధి వినాయకుని పూజించి సప్తవర్ణేశ్వరుని, సర్వగణేశ్వరుని పూజించి, మణికర్ణిక కేగి అచ్చట స్నాన మొనర్చి విశ్వేశుని స్మరించి, మహాదేవుని పూజించి ముక్తి మంటపమున కేగి విష్ణుమూర్తిని, దండపాణిని, ధుంఢిరాజును పూజింపుము.

Scanned by CamScanner

ఆనందభైరవుని పూజించి ఆదిత్యేశ్వరునకు నమస్కరించి, మోదాది పంచవినాయకుల పూజించుము. తరువాత విశ్వేశ్వరుని పూజించి మోక్షలక్ష్మీ విలాసమునకు నమస్కరించి, విశ్వేశ, విశ్వాత్మ కాశీనాథ! నీ యనుగ్రహము వలన పంచక్రోశయాత్ర చేసితిని. కాశీక్షేత్ర ప్రదక్షిణముచే అనేక జన్మార్జిత పాపములు నశించినవని చెప్పి శివుని ధ్యానించవలెను.

అనంతరము ముక్తిమంటపమునకు, స్వర్గమంటపమునకు, ఐశ్వర్యమంటపమునకు, జ్ఞానమంటపమునకు, మోక్షలక్ష్మీ విలాసస్థానమునకు, ముక్తి మంటపమునకు ఆనంద మంటపమునకు, వైరాగ్యమంటపమునకు, వెళ్ళి ఈ ఎనిమిది స్థానములకు నమస్కార మొనర్చుము. ఇట్టి కాశీయాత్రా విధానము నీకు చెప్పితిని. మరియొక విధముగ గూడ కాశీయాత్ర చేయు విధము చెప్పెదను ఓ బాలుడా! వినుమని అవధూత చెప్పుచున్నాడు.

ముందుగ సచేలస్నానము చేసి తరువాత చక్రపుష్కరిణిలో స్నానమొనర్చి, దేవపితృతర్పణము గావించి, బ్రాహ్మణుల పూజింపుము. అచ్చట నుండి బయలుదేరి ద్రుపదాదిత్యేశ్వరుని పూజించి, దంపత్యేశ్వరునకు నమస్కరించి, ఆ సమీపముననున్న విష్ణుమూర్తిని పూజించి, దండపాణిని, మహేశ్వరుని పూజింపుము. ధుంఢిరాజును పూజించి జ్ఞానవాపియందు స్నానమొనర్చి, నందికేశ్వరుని పూజించి తారకేశ్వరుని పూజించుము.

Scanned by CamScanner

మహాకాళేశ్వరుని దర్శించి దండపాణివినాయకుని పూజించి విశ్వేశ్వరుని దర్శింపుము. ప్రతిపత్తునాడు మత్స్యోదర తీర్థమున స్నానముచేసి ఓంకారేశ్వరుని పూజించుము. త్రిలోచన మహాదేవులను రెండు లింగముల విదియ, తదియల వరుసగ నర్చింపుము. చవితినాడు కాంచీవాస లింగము నర్చించుము. పంచమినాడు రత్నేశ్వరుని, షష్ఠినాడు చంద్రేశ్వరుని పూజించుము. సప్తమినాడు కేదారేశ్వరుని పూజించుము. అష్టమినాడు విశ్వేశ్వరుని ఆరాధించి దశమినాడు కామేశ్వరుని, ఏకాదశినాడు తిరిగి విశ్వేశ్వరుని ద్వాదశినాడు మణికర్ణికేశ్వరుని, త్రయోదశియందు అవిముక్తేశ్వరుని, చతుర్దశినాడు విశ్వేశ్వరుని పూజించవలయును. కాశీయందు నివసించువారు ఈ విధమున యాత్ర చేయనిచో వారి యాత్రకు విఘ్నము వాటిల్లును. ఇక కృష్ణ పక్షమున నెటుల కాశీయాత్ర సలుపవలయునో చెప్పెద వినుము.

వరుణానదియందు స్నానమొనర్చి శైలేశ్వరుని దర్శించి సంగమస్నాన మొనర్చి సంగమేశ్వరుని పూజించవలయును. స్వర్గతీర్థమున స్నానమొనర్చి స్వర్గేశ్వరుని పూజించవలయును. మధ్యమేశ్వరుని మందాకినియందు స్నానమొనర్చి పూజించ వలయును. మణికర్ణికా స్నానమొనర్చి ఈశానేశ్వరుని పూజించుము. హిరణ్యగర్భమను రెండు లింగములు గలవు. వాటిని పూజించుము. ధర్మకూపమున స్నానము చేసి గోపద్మేశ్వరుని పూజించుము. కపిలధారాతీర్థమున స్నానమొనర్చి ఋషభధ్వజలింగమునకు పూజగావింపవలయును. ఉపశాంతి కూపమున స్నానమొనర్చి

Scanned by CamScanner

ఉపశాంతేశ్వరుని ఆరాధించుము. పంచచూడా ప్రవాహమనుచోట స్నానముచేసి జ్యేష్టేశ్వరుని నర్చించుము. చతుస్సముద్రకూపమున స్నానముచేసి సముద్రేశ్వరుని సేవించుము. తరువాత దినమున శుక్లేశ్వరుని పూజించుము. దంఢఖాత తీర్థమున స్నానముచేసి 'వ్యాఘ్రేశ్వరుని' పూజించుము.

శౌనకేశ్వర తీర్థమున స్నానమొనర్చి శౌనకేశ్వరుని పూజించుము. జంబుతీర్థమున స్నానమొనర్చి జంబుకేశ్వరు నారాధించుము. శుక్లపక్షమునను కృష్ణ పక్షమునను విశేషించి మోక్షేశ్వరుని, పర్వతేశ్వరుని, పశుపతేశ్వరుని, గంగేశ్వరుని, నర్మదేశ్వరునిగూడ పూజించవలయును. అనంతరము భక్తేశ్వరుని, గభస్తేశ్వరుని, మధ్యమేశ్వరుని, తారకేశ్వరుని పూజింపుము. అగ్నిధ్రువేశ్వరుడు, ఊర్వశీశ్వరుడు, నకులేశ్వరుడు, ఆషాఢేశ్వరుడు, భారభూతేశ్వరుడు, లాంగులేశ్వరుడు, త్రిపురాంతకేశ్వరుడు, మనఃప్రకామేశ్వరుడు, ప్రీతేశ్వరుడు. మందాలికేశ్వరుడు, తిలపర్ణేశ్వరుడు గలరు. వీరలగూడ పూజించుము. ఇక శక్తి యాత్ర చెప్పెద వినుము.

శుక్లపక్ష తదియనాడు గోప్రేక్ష తీర్థములో స్నానమొనర్చి ఫాలనేత్రయను శక్తిని పూజించి, జ్యేష్ఠవాపిలో స్నానమొనర్చి జ్యేష్ఠాదేవిని అర్చించుము. అట్లే జ్ఞానవాపి యందు స్నానముచేసి శృంగార సౌభాగ్యగౌరిని ఆరాధించుము. విశాలగంగయందు స్నానమాడి విశాలగంగా దేవిని పూజించుము. లలితాతీర్థమున

Scanned by CamScanner

స్నానముచేసి లలితాదేవిని ఆరాధించుము. భవానీ తీర్థమున స్నానమాడి భవాని అమ్మవారిని పూజించుము. బిందు తీర్థమున స్నానముచేసి మంగళగౌరిని అర్చించుము. ఇట్లు శక్తుల పూజించి లక్ష్మీదేవిని ఆరాధించుము. ఇట్లు తదియయందు పూజలు చేసి చతుర్థియందు చేయవలసిన యాత్రవిధానము చెప్పెద వినుము.

గౌరిపుత్రుడయిన గణేశునకు మోదకములర్పించుము. ఇట్లు చేసినచో తీర్థయాత్ర చేయువారికి ఎట్టి విఘ్నములు రాజాలవు. మంగళ ఆదివారముల యందు భైరవుని, సప్తమీ ఆదివారము సూర్యుని ఆరాధించుము. అష్టమి, నవమి తిథుల యందు చండీ అమ్మవారిని పూజించుము. ప్రతి నిత్యము అంతర్గృహయాత్రను తప్పక చేయవలయును. ఈ కాశీ యాత్రా విధానము స్కాంద పురాణములో కాశీ ఖండములో కలదు. అదియే నేను నీకు చెప్పితిని. ఓ బ్రహ్మచారీ! నీవిటుల యాత్రచేసి నీ పేరుతో సోమేశ్వరుడను పేరుగల లింగమును స్థాపింపుము. నీవిటుల నాచరించితివేని నీ మనోరథము నెరవేరును. నీ చిత్తములో గురుభక్తి దృఢముగ గలదు. శంకరుడు తప్పక ప్రసన్నుడు కాగలడు. తప్పక గురుస్మరణ నిత్యము నిరంతరము చేయుచుండుమని చెప్పి ఆ అవధూత అక్కడనే అదృశ్యుడయ్యెను.

అప్పుడా బ్రహ్మచారి ఆశ్చర్యపడి అతనే తన గురువై యుండవచ్చునని నిర్ణయించుకొని గురువు కృపామూర్తి గాననే

Scanned by CamScanner

నిర్హేతుకముగ వారి యనుగ్రహము నాయందు లభించెను. నేను ధన్యుడనైతిని. తప్పక నా కార్యము సిద్ధించును. నేను ఈశ్వరునియందు భక్తిలేని వాడనైనను గుర్వనుగ్రహము వలన నాకు ఈశ్వరానుగ్రహము గూడ సిద్ధించునని భావించి కాశీ ప్రవేశించి గురువు చెప్పిన విధానమున తాను భక్తితో కాశీ యాత్రను సాంగోపాంగముగ నాచరింప ఈశ్వరుడు ప్రత్యక్షమై బాలకా! వరము కోరుకొనుమన, నా బ్రహ్మచారి తన గురువు, గురుభార్య, గురుపుత్రుడు, గురుపుత్రికయు కోరినవాటి నన్నిటిని చెప్పి అవి చేయు సామర్థ్యము తనకిమ్మని ప్రార్థించెను. అప్పుడు ఈశ్వరుడు బాలునితో ఓ బాలకా! నీవు సర్వవిద్యా పారంగతుడ వగుదువు. ఇంతియ కాక నీవు ఇక మీద విశ్వకర్మయను పేరుతో వెలయగలవు. ఓత్వష్టృ కుమారా!నీకు సంకల్పమాత్రముననే సృష్టి చేయగల సామర్థ్య మనుగ్రహించితిని అని చెప్పి శివుడు అంతర్ధానము నొందెను. అప్పుడు బ్రహ్మచారి శివుని వలన వరమునొంది, తన పేరుతో లింగ స్థాపన గావించి తన గ్రామము చేరి శివుని వరప్రసాదముచే గురువు వారి భార్యా పుత్ర పుత్రికలు కోరిన వాటినెల్ల రచించి గురువును సమీపించి, గురుచరణములకు నమస్కరించి వారు వారు కోరిన వస్తువులనెల్ల వారల కర్పించి నిలువబడెను.

గురువు సంతోషముతో శిష్యుని ఆలింగన మొనర్చి శిష్యాగ్రేసరా! నీ భక్తికి సంతసించితిని, నీవు గురుభక్తిచే త్రిమూర్తుల

Scanned by CamScanner

వశపరచుకొంటివి. సర్వ విద్యాకుశలుడవై అష్టయిశ్వర్యములతో తులతూగుచు సుఖముగ నుండుచు, చిరంజీవివయి ఆచంద్రార్కము లోకోపకార మొనర్చు చుండుము. మీ వంశము అష్టసిద్ధులతో తులతూగుచుండును మీ వంశమువారికి చింతలు కష్టములు కూడ నుండవు. మీ వంశము వారందరు చతుష్షష్టికళలయందు ఆరి తేరి యుందురు! అని గురువు శిష్యుని ఆశీర్వదించి పంపివేసెనని శివుడు పార్వతికి చెప్పి తిరిగి ఓ పార్వతీ! గురుభక్తి ఎట్టిదో తెలిసికొంటివా. ఏక భావముతో గురువును భజించవలెను. భవసాగరమును దాటవలయుననిన గురుభక్తియే ఆధారము.

గురువును త్రిమూర్తులయొక్క అవతారముగ భావింపవలయును. వేద శాస్త్రములు "యస్యదేవే పరాభక్తిః యథా దేవే తథా గురౌ ! తస్మైతే కథితా హ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః." దేవునియందు ఎంత భక్తియో అంతభక్తి గురువునందు ఉంచవలయును. అట్టివానికే గురువు చెప్పిన బోధ అనుభవమునకు రాగలదు. అని ఇట్లు గురుభక్తియే జన్మసంసిద్ధికి ముఖ్యకారణముగ చెప్పినవని" గురుభక్తి మాహాత్మ్యమును శివుడు పార్వతికి చెప్పెనని గురుమూర్తి సాయందేవునకు చెప్పెను. ఇంతలో సూర్యోదయ మయ్యెను. అంధకారము నశించెను. సాయందేవుడు సంతసించి గురుమూర్తి పాదములకు నమస్కరించి, స్వామీ! అట్టి దృఢ భక్తి సర్వకాలములయందు నాకుండునటుల చేయుమని ప్రార్థించుచు,

Scanned by CamScanner

స్వామీ, తమరు నాకు కాశీయాత్రా విధానమును చెప్పుచున్నప్పుడు ఏమి అద్భుతమోగాని తమతో కలసి నేను కాశీ క్షేత్రములో నున్నటుల నాకనుభవమయ్యేను. అది స్వప్నమో ఏమియో నాకు తెలియుటలేదు. కాశీక్షేత్రమును ప్రత్యక్షముగ చూచితి, అని చెప్పి భక్తితో ప్రణమిల్లి ఇట్లు స్తోత్రము చేసెను.

సాయందేవుని స్తోత్రము.

జయజయ పరమపురుషా ! పరాత్పరా ! పరమహంసా.
భక్త జన మానసహంసా ! శ్రీ నృసింహ సరస్వతీ!

(౧) ఆదౌ బ్రహ్మ త్వమేకమేవ జగతాం
వేదాత్మమూర్తిం విభో
పశ్చాతోక్షణితలే వినాశి దితిజే కృత్వావతారం విభో
హత్వాదైత్యమనేక ధర్మ చరితం భూత్వాత్మజో
త్రేర్గృహే
వందే హం నర కేసరి సరస్వతీ శ్రీపాద యుగ్మాంబుజమ్॥

శ్లో॥ ప్రాగ్బ్రహ్మత్వమజో క్రియో పి బహుళం
స్వామిత్య భూర్థీన్తయా
సృష్ట్వయివాండభువంతతో జగదిదం సృష్ట్వాస ధర్మంగుణైః
స్త్యైస్స్వం భో రమయన్ విహంసి
సదరీ నత్రావ తీర్యానిశం
వందే శ్రీ నృహరే సరస్వతీ వరం తే శ్రీ పదాబ్జద్వయమ్.

Scanned by CamScanner

తా॥ సృష్టికి పూర్వము ఒక్కడవై సృష్టికాలముకాగా సంకల్ప మాత్రముచే బ్రహ్మాండరూపుడవై, స్థితి కాలమందు నీ రూపమైన జగమును నీవే పాలించి దుర్మార్గుల సంహరించి భక్తుల రక్షించుటకుగాను అవతరించిన ఓ నృసింహసరస్వతీ నీ పాదద్వంద్వములకివే వందనములు.

(౨) భూదేవాఖిల మానుషం విదుజనా బాధాయమానం కలిం
వేదాదుష్య మనేక వర్ణమనుజా భేదాది భూతోన్నతిం,
చేత్తా ధర్మ తమాంధ కారహరణం జ్ఞాన ప్రదీపోజ్వలం,
వందే హం నరకేసరీసరస్వతీ శ్రీ పాదయుగ్మాంబుజమ్.

శ్లో॥ కల్యాకృష్ణ హృదుజ్ఝితక్రతు నరత్రస్తాధ్వరాశీర్ముదే
ప్రాతస్సూర్య ఇవోదితో స్యజ మహా మోహాంధకారం గ్రసన్
సద్ధర్మాశ్రమ సేతుమత్ర శిథిల ప్రాయం సుధార్ద్యంనయన్
వందే శ్రీనృహరే సరస్వతివరం తే శ్రీపదాబ్జద్వయమ్.

తా॥ కలిచే ధర్మము నశించి యజ్ఞయాగములు లోపించగా దేవతల ప్రార్థన ననుసరించి, భూమిని అవతరించి శిథిలమైన ధర్మసేతువుల బాగుపరచి, జ్ఞాన జ్యోతిస్సును లోకమున కనుగ్రహించుచున్న ఓ నృసింహ సరస్వతీ ! నీపాద కమలమున కివే వందనములు.

(3) ధాతస్త్వం హరిశంకరాదిగురవో జాతాగ్రజన్మం విభో
హేతుః సర్వవిభోజనాయతరణం జ్యోతిః స్వరూపం జగత్,

Scanned by CamScanner

చాతుర్ధా శ్రమస్థాపితం క్షితితలే పాతుస్సదా సేవ్యయం
వందే హం నరకేసరీ సరస్వతీ శ్రీ పాదయుగ్మాంబుజమ్.
సర్వానంద విధానరూపమమలం
సత్యం సుఖం మూర్తిమత్
ప్రాదుష్కృత్య జనత్రయాంతర
మృగ క్రీడావనం పావనం
సంసార వటమగ్నముద్ధరసిభో
స్వీకృత్య తుర్యాశ్రమం,
వందే శ్రీ నృహరే సరస్వతీ వందే శ్రీపదాబ్జద్వయమ్.

తా॥ సంసార సముద్రమున మునిగి దరిగానకయున్న భక్తజనుల తరింపజేయగలందులకు అవతరించి, తురీయాశ్రమమును స్వీకరించి, లోకుల నుద్ధరించుచున్న ఓ నృసింహ సరస్వతీ! మీ పాద ద్వంద్వమునకు నమస్కారములు.

(౪) చరితం చిత్రమనంత కీర్తిమతులం పరిభూత భూమండలే
మూకం వాక్య దివాంధకస్య నయనం వంధ్యాంచ
పుత్రందదత్
సౌభాగ్యం విధవా చ దాయక శ్రీయం దత్వా చ భక్తం జనం
వందేహం నర కేసరీ సరస్వతీ శ్రీపాదయుగ్మాంబుజం.
శ్లో॥ మూకే గాంధృశమన్ధకే సుతనయం
వంధ్యాసు చాసూనృతే

Scanned by CamScanner

సౌభాగ్యం విధవాను పల్లవమహో దత్తం
సుశుష్కేంధనే
ఏవం భూతఇయాన్ తవైష మహిమా త్రైలోక్య
సంస్థాక్షమో
వందే శ్రీనృహరే సరస్వతీ వరంతే శ్రీపదాబ్జద్వయమ్.

తా॥ స్వామీ! మీ చరితము లోకాతీతము. మూగ వారికి మాటలాడు శక్తి ననుగ్రహించితిరి. గ్రుడ్డి వానికి నేత్రము లిచ్చితిరి. గొడ్రాలికి సంతాన మిచ్చితిరి. ఎండిన కట్టెను పల్లవింప చేసితిరి. మీ మహిమను నేనెంత వర్ణింప సమర్థుడను? మీ పాదకమలములకు నమస్కరించెద. స్వామీ! ఓ నృసింహ సరస్వతీ!

(౫) దురితా ఘోర దరిద్రదావ తిమిర హరణం జగజ్యోతిషం
సుర ధేను సురపాదపాజితజనా కరుణాబ్ధి భక్తార్తి హా,
నరసింహ సరస్వతీశ్వర విభో! శరణాగతం రక్షణం
వందేహం నరకేసరీ సరస్వతీ శ్రీపాదయుగ్మాంబుజమ్
ముక్తావాసి ముముక్షు కల్పవిటపిన్ భో కామినాం
కామధుక్
దారిద్రానలమేఘ! దుష్కృ పదవాగ్నే ! తాపితారామ తే
ప్రత్యన్విష్ట రజఃపదం శ్రుతవివాదాతీతత్వం మహత్
వందే శ్రీ నృహరే సరస్వతీ వరం తే
శ్రీపదాబ్జద్వయమ్.

Scanned by CamScanner

తా॥ దురితమును దారిద్ర్యమును పోగొట్టి జగత్తుకు జ్ఞానజ్యోతిస్సు నొసంగుచు కామధేనువు, కల్పవృక్షములవలె భక్తుల కోరికలనెల్ల సఫలమొనర్చుచు ముక్తులకు ముముక్షువులకు సహిత మాధారమై వేదములకు గూడ గోచరించని స్వరూపముగల ఓ నృసింహ సరస్వతీశ్వర ప్రభోః నీ పాదారవిందద్వంద్వమున కివే సహస్రవందనములు.

(౬) గురుమూర్తి చరణారవింద యుగళస్మరణే కృతే నిత్యశః
చరితం క్షేత్రమనేక తీర్థసఫలం సరిదాది భాగీరథీ
తురగా మేధ సహస్రకోవిదుజనాః సమ్యగ్దదన్ తత్ఫలం
వందేహం నరకేసరీ సరస్వతీ శ్రీపాదయుగ్మాంబుజమ్.

శ్లో॥ భో యోగీశ్వర భావితం తవ పదం తీర్థాశ్రయంసజ్జనా
జీవం కామిసుదైవతం చ కమలాలీలాస్పదం నిర్మలం.
విద్వద్వాదకరండకం సుకృతసంస్థానం మహత్పావనం
వందే శ్రీనృహరే సరస్వతివరం తే
శ్రీ పదాబ్జద్వయమ్.

తా॥ ఓ యోగీశ్వర ! నీ పాదములు తీర్థములతో సమము, సత్పురుషులకు జీవనాధారము, కామముతో సేవించు వారికి నీ పాదములే వారలకు కామములనివ్వ సమర్థములు, మిక్కిలి పావనములు. లక్ష్మికి నివాసస్థానములు. ఓ నరసింహ సరస్వతీ అట్టి నీ పాదద్వంద్వమునకు నమస్కృతులు గావించెద.

Scanned by CamScanner

(౭) నోశక్యం తవనామమంగళస్తవం వేదాగమాగోచరం
పాద ద్వంద్వ హృదయాబ్జ మంతరనిధాయ
త్వాం భూమిపం,
భూయో భూయ స్మర న్నమామి మనసా
శ్రీ సద్గురుం పాహిమాం
వందే హం నరకేసరీ సరస్వతీ శ్రీపాద యుగ్మాంబుజమ్.
వేదాగోచర తే చరిత్ర మమలం
శక్తో త్ర కః కృత్స్నశ
వక్తుం వహ్న్యాభినేందు భూ ఖ పవనా
త్మేతీహ మూర్త్యష్టకం,
ఏతద్విశ్వమయం న చాన్యదిహ వా ఓంకార రూపేశితః
వందే శ్రీనృహరే సరస్వతీ వరంతే శ్రీపదాబ్జద్వయమ్.

తా॥ వేదములకు గూడ గోచరముగాని నీ చరిత్ర మెవ్వరు వర్ణింప సమర్థులు ? నీవు ఓంకార స్వరూపుడవు. పంచభూతములు, సూర్యచంద్రులు, జీవాత్మ ఇవి ఎనిమిది నీ రూపములు గాన నీవు విశ్వరూపుడవు. అట్టి నీ పాదారవిందముల హృదయమున నిలిపి నిన్ను స్మరింతును. ఓ నరకేసరి ! సరస్వతీ ! సద్గురో ! నీ పాదారవిందములకు నమస్కారము.

శ్లో॥(౮) కుండీ దండ ధరం ప్రశాంతమమలం సన్యాసి రూపం తవ
శ్రీ భీమామరజాయతి స్థితమజధ్యేయం శరణ్యాంమయి,

Scanned by CamScanner

జ్ఞానంతారకమీశ సత్యమనిశం బ్రహ్మాస్థిరీకుర్వదో
వందే శ్రీ నృహరే సరస్వతీ వరం తే
శ్రీపదాబ్జద్వయమ్.
భక్తానాం తరణార్ధ సర్వజగతాం
దీక్షాందదన్యోగినాం
సుక్షేత్రం పురగాణగస్థితి ప్రభో
దత్వాచతుష్కామదం,
స్తుత్వా భక్తి సరస్వతీ గురుపదం
జీత్వాద్య దోషాదికం
వందే హం నరకేసరీ సరస్వతీ
శ్రీపాదయుగ్మాంబుజమ్.

తా॥ కలియుగమున భక్తుల నుద్ధరించగలందుల కవతరించి భీమా అమరజాసంగమమున గణగాపురమున నివసించి దండకమండలముల ధరించి యతీశ్వర రూపమున నున్న దత్తాత్రేయ! శ్రీ నృసంహ సరస్వతీ! నీ పాదారవిందములకు నమస్కారము. నా దోషముల పోగొట్టి నాకు స్థిరమైన జ్ఞానము ననుగ్రహించుము. నన్ను రక్షించుము.

(౯) ఏవం శ్రీగురు నాయకాష్టక మిదం స్తోత్రం పఠేన్నిత్యశః
సప్రాప్నోతి బలం శ్రియంచ సుధియం తేజోవపుఃపాటవం,
వర్చః పుత్రకళత్రమిత్రజసుఖం దీర్ఘాయురారోగ్య తాం
సంప్రాప్యైహిక సౌఖ్య మనిశం చాంతే సముక్తిం వ్రజేత్

Scanned by CamScanner

స్తవం శ్రీగురునాథ మష్టక మిదం స్తోత్రం పఠేన్నిత్యశో
తేజోదర్పబలోన్నతిం శ్రియకరం ఆనందవర్ధం వపుః
పుత్రాపత్యమనేక సంపద శుభదీర్ఘాయురారోగ్యతాం
వందే హం నరకేసరీ సరస్వతీ శ్రీపాదయుగ్మాంబుజం.

తా॥ నిత్యము ఈ గురునాథాష్టకమును శ్రద్ధతో పఠించువారికి గురునాథుడు తేజస్సును ఐశ్వర్యమును ఆరోగ్యమును, పుత్రపౌత్రాభి వృద్ధిని, దీర్ఘాయుష్యమును, ఐహిక సౌఖ్యమును, అంతమందు మోక్షమును గూడ ప్రసాదించును. అట్టి గురుమూర్తి శ్రీనృసింహసరస్వతీ పాదారవిందములకు నమస్కారములు.

ఇట్లు స్తుతించుచు సాష్టాంగ వందన మాచరించి రోమాంచముగలవాడై గద్గదమైన కంఠస్వరముతో త్రిమూర్త్యవతారా ! జగద్గురో ! మీరు దయామూర్తులు, మాకు మానవ రూపమున నగుపడుచున్నారు. కాని మీరు మానవమాత్రులు కారు. మీరే విశ్వనాథులు. కాశీపురము మీయందే గలదు. మీరు కాశీక్షేత్రము గూర్చి చెప్పునప్పుడు నేను స్వప్నమో ఏమియో గాని కాశీక్షేత్రము చూడగలిగితి. దేవా నాభాగ్యమేమని వర్ణించగలనని స్తుతించ శ్రీ గురుమూర్తి సంతసించి అతనితో నీకు నేను కాశీక్షేత్రము దర్శింపచేసితిని, మీ వంశము ఇరువది యొక్క తరములవారికి గూడ కాశీయాత్ర పలము నేడు సిద్ధించెను. నీవు

Scanned by CamScanner

నిజమైన భక్తుడవు గాన నీవు నాసేవ చేయుచు నావద్దనే యుండుము. ఇక మీదమ్లేచ్ఛ సేవచేయక దారాపుత్రుల తీసికొనివచ్చి నావద్దనే నివసించుము. అని చెప్పి సాయందేవునితో సహ గణగాపురములోని మఠమునకు వచ్చిరి. ఆపై ననేమిజరిగెనని నామధారకుడడుగ సిద్ధముని పై కథను క్రింది విధముగ చెప్పుచున్నారు.

సాయందేవుడు గురుమూర్తి ఆజ్ఞననుసరించి తన గ్రామమున కేగి గురుమూర్తికి తనయందు కలిగిన అనుగ్రహమును వారలతో చెప్పి, వారల వెంటనిడుకొని మహానందముతో గణగాపురము చేరి గురుమూర్తికి సాష్టాంగవందన మాచరించి చేతులు జోడించుకొని ఇటుల స్తోత్రము చేసెను.

ఓం నమోజీ! చంద్రమౌళి! మీరు త్రిమూర్తి స్వరూపులు. అజ్ఞానుల దృష్టికి మనుష్యులుగ కనబడుచున్నారు. మీ మహిమ అపారము కాన ఎవరికిని వర్ణింపతరముగాదు చకోరమునకు చంద్రదర్శన మైనటుల నాకు దయానిధులైన తమ దర్శనము లభించెను. పూర్వమునాచే చేయబడిన పాప రాసులన్నియు భస్మమయ్యెను. నేను పునీతుడనైతిని. గంగా స్నానముచే పాపము నశించేను. చంద్రుడు తనకిరణములచే తాపమును పోగొట్టును. కల్పవృక్షము దైన్యమును పోగొట్టును. సద్గురుచరణ దర్శనముచే పాపములు, తాపములు దైన్యము గూడ నశించును. గురునాథుడు

Scanned by CamScanner

తన దర్శనముననే చతుర్విధ పురుషార్థముల నీయ సమర్థుడు. అది నావిషయమున సార్థకమయ్యెనని చెప్పి ఈ క్రింది విధమున కర్ణాటక భాషలో రాగయుక్తముగ కీర్తించెను.

క॥ (౧) కండేనిందు భక్తజనర భాగ్యనిధియా,
భూమండల దోళగె నారసింహ యతిరాయా! పల్లవి
సం॥ భక్తజన సుభాగ్యోదయాకారః మహీతలే యతీశ్వరః
దృష్టో మయా విశ్వతారః నరసింహ సరస్వతీ యతీశ్వరః

తా॥ భూమండలమున భక్తజనులకు భాగ్యనిధియై అవతరించిన శ్రీ నృసింహ సరస్వతిని నేడు చూడగలిగితిని.

(౨) కండేనిందు దృష్టియింద వారిజాదళ పాదవన్ను
హృదయ కమల దల్లి భజిసి సుఖవనీవ జగత్పతీయా,
అను పల్లవి
సం. దృష్టో దృక్కమలయుగేన త్వత్పద
కమలద్వంద్వమనేన.
నష్టం స్మరతో ఘం క్షణేన, సుఖదోషా నోజగత్పతిః

తా॥ హృదయమున భక్తితో ధ్యానించు వారికి సుఖమునిచ్చు జగత్పతియగు మీ చరణ కమలముల నేడు కనులార చూడగలిగితిని.

(3) భక్తజనరిగె కామ్యఫలగళిత్తు సలహుతిరువ.
యోగినియరొడయ నారసింహ సరస్వతియ పాద కండే ॥

Scanned by CamScanner

సం॥ దీనబంధుః పూరయతీష్టం భోజనానాం దయాబ్ధిరిష్టం
యోగిజనానాంవందే శిష్టం నృసింహసరస్వతీ గరిష్ఠం

తా॥ సంసారమున బాధపడుచున్న భక్తులకు అభీష్టముల నిచ్చి రక్షించుచు యోగులకు ప్రభువై యోగసిద్ధి ననుగ్రహించెడి నరసింహ సరస్వతీ గరిష్ఠుని నేడు చూచు భాగ్యము లభించెను.

(४) వాక్యాకారణ నాగి జగదొళు దండ కమండలను ధరిసి
సగుణనెనిసి సుజనరిగె బలిద శ్రీగురుయతివరన్నా,
కండేనిందు

సం॥ లక్ష్యో నాక్యైరాత్మా దండకమండలు ధృక్త్వం స యతిః
సగుణ బ్రహ్మత్వం సత్రీతిః న్యాసిశ్రేష్ఠో వై గురుమూర్తిః

తా॥ మహావాక్య ప్రతిపాద్యమైన పరతత్వమే సగుణమై దండ కమండలముల ధరించి సత్పురుషుల ఇట్టి రూపముతో నుద్ధరించుచున్న ఓ నరసింహ సరస్వతీ! యతి సార్వభౌమ! నేడు మిమ్ము నేత్రానందముగ పొడగంటిని.

(५) ధరెగె గాణగాపుర కైలాస హరిదాస రొడెయ నెనిసి
కరుణది వరవిత్తు పొరెవ అనుదిన గురుచరణవన్ను
కండే నిందు.

సం॥ హరిదాసప్రియ తరుణానిలయ స్వభక్తపాలక ప్రేమాతిశయ,
చరణస్పర్శాత్తే కైలాసో భూద్గంధర్వపురమ్

తా॥ మీ చరణ స్పర్శ వలన నీ గంధర్వ పురము భూకైలాస

Scanned by CamScanner

మయ్యెను. దయకు సముద్రవై ప్రేమతో భక్తులను పరిపాలించుటకుగాను అవతరించిన మీ పాదముల నేడు కంటిని.

క॥ (౪) నేపద: కండెనమ్మా ఇందుకండేనమ్మా, భూమండల
దొళగె యతివర రాయచంద్రాయన్నా. ॥పల్ల॥
సం. భక్తసుభాగ్యో దయాకారః మహీతలే యతీశ్వరః,
దృష్టో మయా విశ్వతారః నరసింహసరస్వతీ యతీశ్వర :

తా॥ యతులను నక్షత్రములలో చంద్రునివలె ప్రకాశించు మిమ్ముల నేడు కన్నులతో చూచుచున్నాను. భక్తజనుల భాగ్యమే సాకారమై వెలసినటుల భూమియందు యతీశ్వరుని రూపమున నున్న మిమ్ముల చూచితిని.

కం. తత్వబోధయ ఉపనిషత్తత్వ చరితనా, వ్యక్తవాద
పరబ్రహ్మమూర్తినెనిసువనా ॥కండే॥
జయ జయ భూమన్ సద్గురుమూర్తే జగద్ధేతో ధృతనరమూర్తే

తా॥ ఉపనిషత్ప్రతిపాదిత తత్వమునకు ఆదర్శకమైన చరిత్రమును లోకమునకు ప్రదర్శించే మీ పాదముల నేడు చూచుచున్నాను. భక్తుల రక్షించుటలో జాగుచేయనటువంటి దయాఘన నీకు జయ జయ.

కం. శేషశయన పరవేషకాయకనా లేసుకృపేయ నిమేష
వెంబ భాషాపాలంనా! కండెనిందు.

Scanned by CamScanner

తా॥ శేషశాయియే మీరు ఇట్టి యతీశ్వర దేహం ధరించితిరి. మీ కృపాకటాక్షము ఎవరియందు ప్రసరించునో వాడే కడు ధన్యుడు. అట్టి మిమ్ముల నేడు చూచితిని.

కం. గంధపరిమళదింద శోభితానంద సాగరనా! ఛందవుళ్ళ
యోగీంద్ర గోపీవృంద వల్లభనా కండెనమ్మా.

తా॥ ఆనందమునకు సముద్రుడవై గంధపరిమళములచే శోభిల్లుచు యోగీంద్రులకు ప్రియమును ఘటింపజేయు నవతరించిన గోపీజన ప్రియుడైన కృష్ణుని ఈ రూపమున చూచుచున్నాను.

కం. కరిరాయనెని వంగె వరద, గురురాయనా, నరసింహ
సరస్వత్యంబ నారీ పురుషనామకనా. కండెనమ్మా.

తా॥ కరిరాజైన గజేంద్రునికి మోక్షము నొసంగిన శ్రీమహావిష్ణువే (స్త్రీ, పురుష) ప్రకృతి పురుషుల కభేదమును నరసింహ×సరస్వతి యను పేరుతో సార్ధక మొనర్చి జగద్గురు రూపమున సంచరించుచున్న మిమ్ముల నేత్రానందముగ చూచితిని.

ఇవ్విధమున ఓ నామధారకా మీ పూర్వీకుడైన సాయందేవుడు గురుమూర్తిని కన్నడిభాషయందు స్తుతించగా గురుమూర్తి మిక్కిలి సంతసించి అతనిని ఓదార్చిరి. తల్లి పిల్లల దగ్గరకు తీయునటుల సాయందేవుని కుటుంబమును తన దగ్గర కూర్చుండబెట్టుకొని వారలయందు నిరుపమానమగు ప్రేమను కనబరచెను.

Scanned by CamScanner

నామధారకా! ఆ దినమెంత ధన్యమో గదా! గురుమూర్తి వారల క్షేమసమాచార మడుగ సాయందేవుడు క్షేమము చెప్పి తన ఇద్దరు పుత్రుల వారి పాదముల మీద పడవేసెను. ఇద్దరిలో పెద్దవాడగు నాగనాథుని శిరమున గురుమూర్తి కృపతో తమ దివ్యహస్తముంచి సాయందేవునితో ఈ నీ పుత్రుడు పూర్ణాయుష్మంతుడు కాగలడు. మీ వంశము వృద్ధిగాంచును ఈనాభక్తుడు లక్ష్మీసంపన్నుడు కాగలడు. ఇకమీద మీరు మ్లేచ్ఛసేవ చేయనవసరము లేదు. నా సేవ చేయుచుండుడు. నాయనుగ్రహమువలన మీ వంశమునకు కీర్తి రాగలదు. మీరు సంగమమునకు వెళ్లి స్నానమొనర్చి అశ్వత్థమునకు పూజగావించిరండని జెప్ప సాయందేవు డటులనే యొనర్చి గురుసమక్షమునకు వచ్చెను. ఆదినము భాద్రపదశుద్ధ చతుర్దశిగాన భక్తులందరు గురుమూర్తి వద్దకు వచ్చి వారినే అనంతస్వరూపముగ భావించి పూజలు చేయుచుండిరి. గురుమూర్తి సాయందేవునితో ఈ రోజు అనంతవ్రతము చేయు దినము. భక్తులందరు అనంతుని పూజించుచున్నారు నీవును ఈ దినమున అనంతవ్రత మాచరించుమని యన సాయందేవు డిట్లనుచున్నాడు.

స్వామీ! మీరే మాకు అనంతులు. మీపాదసేవయే మాకు అనంతవ్రతమని యన గురుమూర్తి ఇట్లు అనుచున్నారు. పూర్వము కౌండిన్యుడను ఋషి ఆదరముతో నీ వ్రత మాచరించెను. నీవును కౌండిన్య గోత్రము వాడవు గాన నీవ్రత మాచరించుము. అన సాయందేవుడు గురుమూర్తితో స్వామీ! ఈ వ్రతము కౌండిన్యుడేవిధమున ఆచరించెనో ఈ వ్రతాచరణము వలన

Scanned by CamScanner

ఫలమేమియో దయయుంచి విస్తరముగ సెలవిండని ప్రార్థింప గురుమూర్తి సాయందేవునితో పై అధ్యాయమున అనంత వ్రతమును చెప్పగలరు.

ఇట్లు గురుచరిత్రమున నలుబది రెండవ అధ్యాయము సమాప్తము

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ బంధముక్త్యతీ - తం పరంసుఖం
విందతీ హజీ - వస్తుదైవిక ః
శ్రీ ఉపదేశసారము - ౨౯ "భగవాన్ శ్రీరమణ మహర్షి"

తా॥ దైవికుడగు పుణ్యచరితుడు అనగా తన్నుదానెఱిగ పుణ్యాత్ముడు బంధముక్తులు లేని పరసుఖ సిద్ధిని బొందును. పరసుఖసిద్ధియందు బంధముగాని ముక్తిగాని యుండదు. అది ఆత్మసుఖము, సహజము. ఆత్మ ఆద్యంతరహితము, సచ్చిదానంద స్వరూపము, నిత్యము అగుటచేత ఆత్మకు బంధముక్తులు లేవు. దేహమో పంచభూత నిర్మితంబైన జడపదార్థము, అట్టిదానికి బంధముక్తులు కలవనుట యసంగతము. ఇక బంధముక్తులన నేమి యనిన, తన స్వరూప మెఱుంగకుండుటయే బంధము, దాని నెఱుంగుటయే ముక్తి. అది సహజమైన పిమ్మట బంధము యొక్క స్మరణ పోవును. బంధస్మరణ పోయిన తక్షణమే ముక్తి స్మరణము పోవును. అట్టి స్థితి బంధముక్త్యా తీతమైయుండును.

Scanned by CamScanner

శ్రీ గు రు చ రి త ము

నలుబది మూడవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

అనంత వ్రతము

గణాధిపా నమస్కారము. గురుమూర్తి సాయందేవునితో ఇట్లు చెప్పుచున్నారు. పూర్వము నుండియు అనేకమందిచే ఆచరింపబడిన అనంత వ్రతమును చెప్పుచున్నాను, శ్రద్ధతో వినుము. పూర్వము పాండు పుత్రుడైన ధర్మరాజు ఈ వ్రతమాచరించి నష్టమైన రాజ్యమును తిరిగి పొందెను. కాన ఈ వ్రతము సర్వోత్తమ మైనది.

ధర్మరాజు కపటజూదములో కౌరవుల వలన రాజ్యమును గోలుపోయి సోదరులతోడను భార్యయైన ద్రౌపదితోడను సమేతుడై పన్నెండు సంవత్సరములు అరణ్యము నివసించెను. అంత కష్టముననుభవించుచున్నను కృష్ణుని స్మరణ మానిన వారు కారు. కౌరవులు పాండవుల నరణ్యములకంపియు తృప్తి నొందక దూర్వాసుని వారల పరీక్షించ శిష్య సమేతముగ పాండవుల వద్దకు ఆతిథ్యమునకు పంపిరి. అట్టి సమయమున శ్రీకృష్ణుని

Scanned by CamScanner

సాహాయ్యముచే పాండవులు దూర్వాసుని శాపమునకు గురికాకుండ రక్షింపబడిరి. అరణ్యవాస మొనర్చుచు నానాతీర్థముల పర్యటించుచు, అనేక వ్రతము లాచరించుచు ఎంతయో కష్టమనుభవించుచుండ శ్రీకృష్ణుడు తన భక్తుల కష్టముల గ్రహించి భక్తవత్సలుడు గాన నొక దినమున పాండవులున్నచోటికి వచ్చెను. ధర్మరాజు కృష్ణున కెదురేగి పరబ్రహ్మస్వరూపుడైన శ్రీ కృష్ణునకు సాష్టాంగ వందన మాచరించి తన శిరోజములతో కృష్ణుని పాదములను శుభ్రపరచెను. పాద్యము అర్ఘ్యము మొదలగు ఉపచారములతో శ్రీ కృష్ణుని భక్తితో పూజించి తన జన్మ ధన్యమయ్యెనని తలచెను. ఇట్లు స్తుతించెను..

నారాయణ! హృషీకేశ, భక్తవత్సల, జయజయ, క్షీరాబ్ధివాస పరంజ్యోతిః స్వరూప! నీవు విశ్వమును సృజింతువు. రక్షింతువు. సంహరింతువు. స్థూలమందు సూక్ష్మమందు గూడ నీవు నివసించి యున్నావు. ఓ హృషీకేశ! నీ పాదకమలములకు నమస్కారములు. నీవు దుష్టుల నిగ్రహించి సాధువుల రక్షించ గలందులకు అవతరించితివని శృతి స్మృతులు చెప్పుచున్నవి. నీవు భూమికి భారమైన వారిని సంహరింతువని విందుము. అట్లయినచో మేమును ఈ భూమికి భారమైతిమి మమ్ముల నెందుకు సంహరింపవు. నీవు పాండవులు నా ప్రాణసములని అందువు. అట్లయినచో మమ్ము ఇట్లు అరణ్యవాసములో నెందుకు పడవైచితివి! నీవే మమ్ముల నుపేక్షించినచో నికమేమింక జీవించి ప్రయోజనమేమి అని! ఇట్లు

దీనుడై స్తుతించెను. భీముడు వచ్చి కృష్ణుని పాదములు పట్టుకొని కృష్ణప్రభో! భక్తులమైన మమ్ముల నిట్లుపేక్షించుచున్నావేమని యడిగెను. అర్జునుడు వచ్చి కృష్ణుని పాదముల శిరముంచి నమస్కరించి కృష్ణా! మా యందు నీకు కృపయేయుండిన ఈ వనవాసము ఇంత కష్టము మేమనుభవింతుమా! పాండవులు నాకు ప్రాణసములని నీవు లోకములో సంపాదించిన బిరుదును మా కష్టముల తొలగించి సార్థకము చేసికొనుమనెను. మాద్రీసుతులైన నకుల సహదేవులు కూడ వచ్చి కృష్ణునకు నమస్కరించి రక్షింపుడని ప్రార్థించిరి. ద్రౌపదియు వచ్చి కృష్ణుని పాదములపైబడి నమస్కరించి ప్రభో! నీవు మాకు చక్రరక్షకుడవు. మేము అరణ్యవాసము చేయుచున్నాము. మా బంధువులు రాజ్యము చేయుచున్నారు. నీవు ఛత్రమువలె రక్షకుడవైయుండ మాకింత కష్టమేల. కాన మా కష్టములు తొందరగ పోవు ఉపాయము సెలవిండని ప్రార్థించెను.

అప్పుడు కృష్ణుడు దయగలవాడై ధర్మరాజుతో ఓ పాండుసుత! ధర్మరాజా! నీకు ఒక వ్రతము చెప్పెద నాచరించుము. శీఘ్రముననే మీకు రాజ్యము రాగలదు. వ్రతములలోని కెల్ల అనంతవ్రతము శ్రేష్ఠమైనది. కాన నావ్రతము నాచరించుము.

సర్వత్ర పరిపూర్ణుడనై యుండుటచేత నన్నే అనంతుడందురు. కాన అనంతుని వ్రతము చేయుటయనిన నన్ను పూజించుటయే,

నేను కాలస్వరూపుడనై అహోరాత్రములు, పక్షములు, మాసములు, సంవత్సరములు, యుగములు. కల్పములు అన్నిటియందు వ్యాపించియున్నాను. భూత వర్తమాన భవిష్యత్తులయందు వ్యాపించియున్న నారాయణుడను నేనే. అట్టి నేను దుష్టుల సంహరించి భూమిని రక్షించు నిమిత్తము యదుకులమున వాసుదేవుడనై అవతరించితి. ధర్మరాజా! సంశయించకుము. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు నా స్వరూపులే. రాసులు గ్రహములు, భువనములు, ద్వాదశరుద్రులు, అష్టవసువులు సప్తసముద్రములు, పర్వతములు. పాతాళాది అధోలోకములు, తృణములు, వృక్షములు, ఆకాశము, దిక్కులు సర్వము వ్యాపించియున్నాను. విశ్వాత్మకుడనైన నాకన్న నితరమగు వస్తువే లేదు. ఇట్లుండియు నిర్వికారుడను, అవ్యయుడను, అజుడను, అట్టి నేను అనంతుడను గాన నా వ్రతమే అనంతవ్రతము. అట్టి అనంతవ్రతమును విధివిధానముగ నాచరించుము అని చెప్ప ధర్మరాజు కృష్ణునితో అట్టి అనంతవ్రత మెట్లు చేయవలయునో, ఏ దినమున చేయవలెనో పూర్వ మెవ్వరైన నీ వ్రత మాచరించి ఫలము నొందిరా చెప్పుడని ప్రశ్నించ కృష్ణ పరమాత్మ ఈ క్రింది విధమున చెప్పుచున్నారు.

ఈ అనంతవ్రతము భాద్రపద శుక్ల చతుర్దశి మధ్యాహ్నమున నాచరించవలెను. శ్రద్ధతో నీవ్రత మాచరించితివేని శీఘ్రముగ రాజ్యప్రాప్తి మీకు కలుగును. పూర్వము ఈ వ్రతము నొక ఋషి యాచరించెను.

Scanned by CamScanner

పూర్వము వశిష్ఠగోత్రమున సుమంతుడను నొక ధర్మనిష్ఠగల బ్రాహ్మణుడుండెను. అతడు భృగుగోత్రమందుద్భవించిన దీక్షయను భార్యను పెండ్లాడెను. వారికి సుశీలయను నొక పుత్రిక జన్మించెను. కొలది కాలమునకే సుమంతుని భార్య మరణించెను. మాతృహీనయైన సుశీల తండ్రివద్దనే పెరుగుచుండెను. చిన్నతనమైనను ఆ బాలిక గృహశుద్ధి చేయుచు ముగ్గులు పెట్టుచు భగవద్భక్తిగలదై యుండెను. సుమంతుడు భార్యహీనుడై నందున, భార్య లేనివాడు యజ్ఞాదికర్మలచేయు ననర్హుడుగాన, నతడు కర్మనిష్ఠ గలవాడు గాన, తిరిగి వివాహము చేసికొనెను. కాని దైవవశమున నామె కలహశీలము దుశ్శీలము దురాచారము నగుట తటస్థించెను. ఆమె సుశీలయందు ద్వేషభావముగలదై భర్తకు గూడ విచారమునే కలిగించుచుండెను.

ఇంతలో సుశీలకు వివాహయోగ్యమగు వయస్సు రాగా యుక్తవయస్సున కుమార్తెకు వివాహము చేయుట ధర్మమని తలచి కౌండిన్యుడను నొక ఋషికి ఆమెనిచ్చి వైదిక విధానముగ వివాహము చేసెను. సుమంతుడు పుత్రిక యందలి మమకారముతో కౌండిన్యుని తన యింటియందే ఉంచుకొనెను. సుమంతుని భార్య తన భార్యను ద్వేషించుట కౌండిన్యుడు గమనించి రెండు నెలలు గడచిన తరువాత మామగారితో నేను నా భార్యను తీసికొనివెళ్ళి మరియొకచోట నాశ్రమ మేర్పరచుకొందు ననెను.

Scanned by CamScanner

సుమంతుడు తన భార్య దుష్టురాలైనందులకు తన పుత్రికకు తనకు వియోగమగుచున్నదని తలచి ఇట్లు విచారించెను. హా పరమేశ్వరా! ఈమె నాకు భార్య కాదు. శత్రువు. ఇట్టి పాపాత్ముౘరాలి వలన నా కుమార్తెతో నాకు వియోగము సంభవించుచున్నది. ఎవ్వనికి శాంత స్వభావము గల భార్య లేదో వానికి గృహము వనముతో సమానము. సంసార సముద్రమున మునిగిపోతిని. ఈ భార్య నాకు కర్మానుష్ఠానమునకు గాని తపస్సునకు గాని యెాగ్యురాలు కాకపోయెను. ఏమి చేయుదును అని విలపించుచుండ కౌండిన్యుడు మామగారితో నిట్లనెను.

మీరు విచారపడకుడు. తపస్సు చేయువారు కలసి యుండక వేరు వేరుగ నుండుటయే శాస్త్రసమ్మతము. నేను కొలది దూరముననే ఆశ్రమము నేర్పరచుకొందును. అప్పుడప్పుడు మిమ్ముల చూచుటకు రాగలను అని ధైర్యము చెప్ప సుమంతుడు కౌండిన్యునితో పన్నెండు రోజులు మాత్రమిచ్చుట నుండి త్రయోదశి సర్వసిద్ధప్రదము గాన నా దినమున మీరు ప్రయాణము చేయుడన కౌండిన్యుడందుల కంగీకరించెను.

త్రయోదశి రోజున కౌండిన్యుడు భార్యతో సహా ప్రయాణము చేయబోవుచుండ సుమంతుడు భార్యతో మన కుమార్తె సుశీల అత్తవారింటికి జనుచున్నది. గాన దారిబత్తెము క్రింద నేమియైన ఆహార పదార్థము నిచ్చి పంపమన నామె కోపముతో నేనేమియు

Scanned by CamScanner



ఇవ్వనని చెప్పి ఇంటిలోనికేగి తలుపులు బిగించుకొని యుండెను. సుమంతుడు అయ్యో! దైవమా నేనేమి చేయుదునని విలపించుచుండ సుశీల తండ్రితో మీరు విచారపడకుడు. ఏమియు ఈయనవసరములేదు, అని చెప్పెను. కాని సుమంతుడు పాకశాలలోనికి పోయి చూడనక్కడ కొంత గోధుమపిండి కనుబడ

Scanned by CamScanner

అదియొక మూటగట్టి కుమార్తెకిచ్చెను. సుశీలయు కౌండిన్యుడును ఒక శకటము మీద కూర్చొని మామగారి యాజ్ఞను తీసికొని ప్రయాణమైరి. వారు మధ్యాహ్నమున ఒక నదీతీరమునకు చేరిరి.

కౌండిన్యుడు అచ్చట శకటమునాపి నదియందు స్నానమొనర్చి అనుష్ఠానము చేయ ప్రారంభించెను. సుశీల నది యొడ్డున కొంతమంది స్త్రీలు దీక్షావస్త్రముల ధరించి భక్తితో వేరువేరుగ కలశస్థాపనము చేసి పూజలు చేయుచుండ చూచి వారల సమీపించి అమ్మలారా! మీరు ఏమి వ్రత మాచరించుచున్నారు? అని ప్రశ్నించ వారు సుశీలతో నిట్లనుచున్నారు. మేము సర్వాభీష్టముల నొసంగు అనంతవ్రత మాచరించుచున్నాము అని చెప్ప సుశీల ఆ వ్రతమెట్లు చేయవలయునో చెప్పుడన వారిట్లను చున్నారు.

భాద్రపదమాసమందు శుద్ధ పక్షములో చతుర్దశితిథి నాడు ఇట్టి అనంతవ్రత మాచరించవలయును. పదునాలుగు ముళ్లుగల ఎఱ్ఱని తోరమును సిద్ధపరచుకొని నదీ స్నానమొనర్చి పసుపు కుంకుమ ధరించి రక్త వస్త్రమును కట్టుకొని శుచియై రెండు కలశములనిండ నీరుపోసి పంచపల్లవములను, రత్నములను అందుంచి ఆ కలశముల పూజించి అచ్చట పూర్ణపాత్ర మీద వస్త్రముంచి అందు అష్టదళకమలమును గంధముతో వ్రాయ వలయును. దర్భతో శేషుని స్థాపించి పూజించవలయును. చతుర్భుజములతో శంఖచక్రములతో కూడిన అనంతుని అందు

Scanned by CamScanner

భావించి ధ్యానించవలెను. ఇట్లు పూజించి నూతన తోరమును కుడిచేతికి మంత్రముతో కట్టుకొని పాత తోరమును తీసివేయవలయును తోరమును ధరించి ప్రస్థగోధుమ అపూప వాయనము దక్షిణతోసహ బ్రాహ్మణునకు దానమొనర్చి ఇష్టజనులతో సహా భుజించవలయును. ఇట్లు పదునాలుగు సంవత్సరములు ఆచరించి ఉద్యాపన మొనర్చవలెను. ఉద్యాపనమునకుగాను పదునాల్గు కలశములతో మంటపారాధన మొనర్చి ఆ పదునాలుగు కలశములను బ్రాహ్మణులకు దాన మొనర్చవలెను అని సుశీలతో చెప్పి ఈ రోజు చతుర్దశిగాన నీవును మాతో కలసి వ్రతమాచరింపుమని చెప్పి వారు ఆమెకు ఒక తోరమును గూడ నిచ్చిరి. అప్పుడు సుశీల ఆ స్త్రీలతో కలసి వ్రతమాచరించి తండ్రిగారు ఇచ్చిన ఆ గోధుమ పిండిని బ్రాహ్మణునకు వాయనమిచ్చి అనంతుని తోరమును చేతికి కట్టుకొని ఆ స్త్రీలకు నమస్కరించి తన భర్త అనుష్ఠాన మొనర్చు స్థలమునకు వచ్చెను.

తరువాత భార్యాభర్త లిరువురును శకటము నధిష్ఠించి కొంతదూరము వెళ్ళుసరికి వారికి అమరావతితో సమమగు ఒక నగరము కనబడెను. ఆ గ్రామస్థులు కౌండిన్యునకు ఎదురు వచ్చి స్వామీ! మీరు తపోధనులుగనున్నారు. ఈ గ్రామమున నుండుడు అని ప్రార్థించి కౌండిన్యుడు ఆ గ్రామమున మిక్కిలి సుఖముగ కాపురముండ నొకరోజున దైవవశమున తన భార్య చేతికి ధరించిన ఎఱ్ఱని తోరమును చూచి నీవు నన్ను వశము చేసికొనుటకు ఇట్టి

Scanned by CamScanner

ఎట్టిని సూత్రమును కట్టుకొంటివా? యని యధిక్షేపించెను. అప్పుడు ఆమె వినయముతో అది అనంతుని తోరమనియు, దాని మహిమవలననే తమ కంతటి సంపద లభించెననియు చెప్ప కౌండిన్యుడు కోపముతో మండిపడి అనంతుడెవడని చెప్పుచు ఆ తోరము తెంచి నిప్పులో పడవైచి ఈ ఐశ్వర్యము నా తపోబలము వలన సంప్రాప్తించ నీవు అనంతుడనుచున్నావు. నన్ను వశపరచుకొనుటకే ఈ తోరమును ధరించితివి. ఇదిగో చూడుము తోరమును నిప్పులో పడవేసితిని అని గర్వముతో పలికెను అప్పుడా సుశీల భర్త అట్లు చేయుట చూచి హాహాకార మొనర్చి నిప్పులో పడిన తోరమును తీసి ఆవు పాలలో నుంచెను.

అనంతుని దూషించి తోరమును నిప్పులో వేసిన దోషముచే వెంటనే అందరు శత్రువులైరి. ఐశ్వర్యము నష్టమయ్యెను. గోవులను దొంగలు హరించిరి. గృహమూ దగ్ధమయ్యెను. కౌండిన్యునకు దీనత్వము సంప్రాప్తమయ్యెను. అప్పుడు కౌండిన్యుడు తనకు ఆకస్మికముగ వచ్చిన దారిద్ర్యమునకు కారణము అనంతుని దూషించిన పాపమేయని గ్రహించి సర్వమును త్యజించి అనంతుని దర్శనమగు పర్యంతము అన్న పానీయములు గూడ తీసికొననని దీక్షపూని హాఅనంత అనంతయని అనంతుని వెదకుచు అరణ్యమార్గమున పోవుచుండ నచట పుష్పించిన ఫలించిన ఒక మామిడిచెట్టును చూచెను. ఆ వృక్షమున ఫలములున్నను ఒక పక్షిగాని, కీటముగాని ఆ ఫలముల ముట్టకుండుట చూచి

ఆశ్చర్యపడి ఆ వృక్షముతో నీకు అనంతుడు తెలియునా? చూచితివా? యని యడుగ నా వృక్షము నాకు అనంతుడు తెలియదు. నీకు అనంతుడు కనబడుచో వారితో నాస్థితిని విన్నవించుడనెను. తిరిగి కౌండిన్యుడు కొంత దూరము పోగా అతనికొక ఆవు దూడతో సహా నిండు గడ్డితో గూడిన పొలములో నుండుట చూచెను. ఆ గోవు గడ్డిలోనున్నను గడ్డిని మాత్రము తినక కృశించుట చూచి ఆశ్చర్యపోయి నీకు అనంతుడు తెలియునా యనియడుగ ఆ గోవు నాకు తెలియదు. నీవు అనంతుని చూచినచో నా స్థితిని గూర్చి వారితో మనవి చేయుడనెను.

తిరిగి కౌండిన్యుడు పోవుచు ఒక ఎద్దును చూచి దానిని గూడ అనంతుడు తెలియునా యని యడుగ నదియు వెనుకటి వాటివలెనె తనకు తెలియదనెను, తిరిగి పోవుచు కౌండిన్యుడు రెండు సరస్సులు చూచెను. ఆ సరస్సులు రెండును నీటి తోడను కమలముల తోడను శోభిల్లుచు ఒక దానితో నొకటి కలసి యుండెను. కాని ఆ సరస్సు వద్ద నొక్క పక్షియు లేకుండుట చూచి వాటితో మీకు అనంతుడు తెలియునాయని యన మాకు తెలియదనెను తిరిగి పోవుచు కౌండిన్యుడు ఒక గాడిదను ఏనుగును గూడ చూచి అనంతుని గూర్చి ప్రశ్నించెను. అవి గూడ వెనుకటి వాటివలెనె మాకు అనంతుడు తెలియదనిరి. అప్పుడు కౌండిన్యుడు అనంతుని దర్శనము కానందున హాహాకార మొనర్చుచు ప్రాణ త్యాగమొనర్చ సమకట్టి అట్లే క్రింద పడి మూర్ఛనొందెను. అదే

Scanned by CamScanner

సమయమున భక్తవత్సలుడైన అనంతుడే వృద్ధ బ్రాహ్మణ వేషమున అచ్చటకు వచ్చి ఓ బ్రాహ్మణుడా లెమ్ము! అనంతా! అనంతా! అని అరచుచున్నావు. లెమ్ము! అనంతుని చూపెదనని అతని చెయ్యి పట్టుకొని అరణ్యములో కొంతదూరము పోగా అచ్చటనొక గొప్ప నగరము కనబడెను. అందొక భవనములోనికి బ్రాహ్మణుని తీసికొని పోయి అచట నున్న రత్నసింహాసనమున ఆ వృద్ధ బ్రాహ్మణుడు కూర్చొని అనంతరూపముతో దర్శనమిచ్చెను. కౌండిన్యుడు భగవంతుడి అద్భుత రూపమును పొడగాంచి పాదములమీద పడి! బద్ధాంజలియై వినయముతో నిటుల స్తోత్రమొనర్చెను.

సచ్చిదానందస్వరూపా! గోవిందా! శ్రీవత్సాంకిత నీకు నమస్కారము. మీ దర్శనమాత్రముచే నా పాపము దుఃఖము నశించెను. మీరు త్రిమూర్త్యాత్మకులు, మిమ్ము శరణుపొందుచున్నాను. నారాయణా! శ్రీనివాస! జగద్వ్యాపక! వైకుంఠవాస! నిన్ను శరణుపొందుచున్నాను. అనంత బ్రహ్మాండనాయక! పాపిని. భక్తిరహితుడనగు నా యపరాధము క్షమించి రక్షించుడు. మీరు శరణాగతరక్షకులు. మీరేగతి మిమ్మేనమ్మితిని. మీరే శరణు రక్షింపుడు అని భక్తితో ప్రార్థించ భక్తులకు చింతామణియగు అనంతుడు ప్రసన్నుడై కౌండిన్యునకు దారిద్ర్య నాశనము, ధర్మసమృద్ధి, శాశ్వత వైకుంఠము అను మూడు వరముల నొసంగెను. అప్పుడు కౌండిన్యుడు అనంతునితో ప్రభో! మిమ్ము వెదకుచు వచ్చుచుండ ఒక మామిడిచెట్టు ఒక

Scanned by CamScanner

ఆవు, ఒక ఎద్దు, రెండు కొలనులు, గాడిద, ఏనుగు వీటిని చూచితిని. మిమ్ము గూర్చి యడుగ నవి మాకు తెలియదని చెప్పెను. అవియేమిటో దయతో చెప్పుడు. అనంతుడు కనబడలేదని ప్రాణత్యాగము చేసికొన పోవ ఒక వృద్ధ బ్రాహ్మణుడు కనబడి నన్ను ఇచ్చటకు గొనివచ్చెను. మూఢుడా! ఏమియు తెలియనివాడను. కాన దయయుంచి వారెవరో సెలవిండని ప్రార్థింప అనంతుడు కౌండిన్యునితో నిటుల చెప్పుచున్నాడు.

కౌండిన్య! వినుము. ఒక బ్రాహ్మణుడు వేదశాస్త్రములు పూర్తిగ చదివియు విద్యాభిమానముతో నెవ్వరికి చెప్పకుండెను. ఆ పాపముచే నతడు మరణించి మామిడి వృక్షమై జన్మించెను. పూర్వము విద్యాదానము చేయని పాపమున ఆ వృక్షము యొక్క ఫలముల నెవ్వరును ముట్టుటలేదు. ఫలించని భూమిని దానము చేసిన పాపముచే నొకడు గోవుజన్మ నొందియు గడ్డితినలేక బాధపడుచున్నాడు. ధనికుడై యుండియు దాన ధర్మములు చేయని పాపముచే నొకడు ఎద్దైబాధపడుచున్నాడు. ఇద్దరు అక్కచెల్లెండ్రు పరస్పరము వారిలో వారే దానము చేసుకొనుటచే జంట కొలనులై జన్మించిరి. ఆ పాపము వలన నా ఉదకముగాని అందలి పుష్పములుగాని ఎవరికిని ఉపయోగపడకున్నవి. ఒకడు గొప్ప క్రోధము గలవాడై ఖరమై జన్మించెను. ఒకడు మదముతో గర్వించినందున ఏనుగయి జననమందెను. నీకు గలిగిన పశ్చాత్తాపమునకు సంతసించి నేనే వృద్ధ బ్రాహ్మణుడనై నీకు

Scanned by CamScanner

దర్శన మిచ్చితిని. నీవు చూచిన వాటికన్నిటికి నీ యందలి దయతో నేను ముక్తి నొసంగితిని. ఓ కౌండిన్య నీవు ఈ శరీరాంతమున పునర్వసు నక్షత్రమందు నివసింతువుగాక.

ఓ ధర్మరాజా! ఈ విధమున కౌండిన్యుడు అనంతుని వలన వరమొంది ఇహలోకమున నఖండ సౌఖ్యమునంది వ్రతప్రభావము వలన శాశ్వత స్వర్గమునందెను. కాన నీవును ఈ వ్రత మాచరించుము. నీ కష్టములు పోయి తొందరగ రాజ్యప్రాప్తి నొందగలవని కృష్ణుడు చెప్ప ధర్మరాజు తన సోదరులతో కలసి ఈ అనంతవ్రత మాచరించి వ్రత ప్రభావము వలన శత్రువుల సంహరించి నష్టమైన రాజ్యము పొందెను. అట్లెందరో మహర్షులు ఈ అనంతవ్రత మాచరించి ధన్యులైరి. ఎవ్వరు ఈ వ్రత మాచరింతురో వారు తప్పక చతుర్విధ పురుషార్థముల నొందెదరు. కాన ఓ సాయందేవా! ఈ దినము చతుర్దశిగాన కౌండిన్యునిచే నాచరింపబడిన వ్రతమును నీవును నీకుమారుడైన నాగనాథునితో గూడ నాచరింపుము. నీవు కౌండిన్య గోత్రమున జన్మించితివి గాన ఈ వ్రతమును నీవు తప్పక ఆచరింపుమని గురుమూర్తి చెప్పిరి.

అప్పుడు గురుమూర్తి ఆజ్ఞ ప్రకారము సాయందేవుడు ఆ దినమున గురుమూర్తిని అనంతుని పూజించి బ్రాహ్మణ సమారాధన గావించెను. గురుమూర్తి ఆజ్ఞబడసి తన కుటుంబమును గ్రామమున దిగవిడిచి శ్రీగురుమూర్తిని సేవించుచు వారివద్దనే నివసించు

Scanned by CamScanner

చుండెను. ఓ నామధారకా! మీ పూర్వీకుడైన సాయందేవుని విషయమున శ్రీగురుమూర్తి ప్రసన్నుడైన వృత్తాంతమును చెప్పితిని. అట్టి భక్తుని వంశమున జన్మించినందున నీవును కడు ధన్యుడవని సిద్ధముని నామధారకునితో చెప్పెను.

ఇట్లు గురుచరిత్రమందు నలుబది మూడవ అధ్యాయము సమాప్తము

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ కౌండిన్య ధర్మవినతం అనన్తవ్రతమాహయః
కారయామాస తద్యోపి శ్రీదత్తశ్శరణంమమ ॥

అనంతవ్రత మహాత్మ్యము

శ్లో॥ సత్సంగత్వే నిస్సంగత్వం,
నిస్సంగత్వే నిర్మోహత్వం ।
నిర్మోహత్వే నిశ్చల తత్త్వం,
నిశ్చల తత్త్వే జీవన్ముక్తిః ॥

- శ్రీ ఆదిశంకర భగవత్పాదాచార్యులు

తా॥ సత్పురుషుల సహవాసము వలన నిస్సంగమును, దాని వలన మోహము తొలగుటయు, మమత, మోహము తొలగగానే నిరూఢమైన బోధయు, అట్టి నిరూఢ బోధచే జీవన్ముక్తావస్థయు చేకూరును. అట్టి జీవన్ముక్తావస్థకు ప్రథమ సోపానము సత్సంగతి. కావున సత్సంగము తప్పక చేయుచుండవలయునని భావము.

Scanned by CamScanner

శ్రీ గు రు చ రి త ము

నలుబది నాలుగవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

గణాధిపః నమస్కారము

నామధారకుడు సిద్ధమునితో ఆపైన నేమిజరిగెనో చెప్పుడని ప్రార్థించెను. అప్పుడు సిద్ధముని ఇట్లు చెప్పుచున్నాడు.

నామధారకా! వినుము. గణగాపురమున తంతుకుడను నొక సాలెవాడు కలడు. వాడు స్వామివారియందు భక్తిగల వాడగుటచే నిత్యము తన గృహకృత్యముల తీర్చుకొని స్వామివారి మఠమునకు వచ్చి దూరము నుండి నమస్కరించి, స్వామివారి మఠమును ఊడ్చుచు నీళ్ళు చల్లుచు స్వామి వారి సేవ నతి భక్తితో చేయుచుండెను. ఇట్లు కొంతకాలము జరుగ శివరాత్రి పర్వకాలము సమీపించెను.

అతని బంధువులందరు శ్రీశైలయాత్రకు పోవుచు అతనిని కూడ రమ్మనిరి. అప్పుడా సాలెవాడు వారలతో మీరు వ్యర్థముగ నంతదూరము పోవుచున్నారు. శ్రీశైల మల్లికార్జునుడు గురు

Scanned by CamScanner

రూపమున మనవద్దనేయుండ మీరు మూర్ఖులై తెలిసికొనలేక పోవుచున్నారు. నేను మాత్రము రాజాలను. నాకు గురుమూర్తియే శ్రీశైలమల్లికార్జునుడు. వారి నివాసస్థానమే నాకు శ్రీశైలమని చెప్ప నతనిని మూర్ఖునిగా భావించి అతని బంధువులందరు శ్రీశైలయాత్రకు వెడలిరి. ఆ సాలె భక్తుడు నిత్యమువలె సంగమమున కేగి గురుమూర్తికి నమస్కరింప గురుమూర్తి అతనితో ఏమిరా! నీ బంధువులందరు శ్రీశైలమున కేగిరిగదా! నీవెందులకు పోలేదని యడుగ వాడు స్వామీ! మీ పాదములయందే సర్వతీర్థములు కలవు. మూర్ఖులు గాన వారు మీ మాహాత్మ్యమును గ్రహింపజాలక అంత దూరము పాషాణమును దర్శించబోయిరి అని చెప్పి నమస్కరించి ఇంటికి పోయెను. కొన్ని రోజులకు మాఘబహుళ చతుర్దశి శివరాత్రి పుణ్యకాలము వచ్చెను. ఆనాడు ఆ సాలెభక్తుడు శివరాత్రి ఉపవాసమునకు సంకల్పమొనర్చి మాధ్యాహ్నిక స్నాననిమిత్తము సంగమమున కేగి స్నానమొనర్చి నిత్యమువలె బద్ధాంజలియై గురుమూర్తికి నమస్కరించి కూర్చుండెను. అప్పుడు గురుమూర్తి అతనితో ఓరీ! నీకు శ్రీశైల యాత్ర ఘటించలేదుగదా!' నీ బంధువు లందరు యాత్రవెళ్ళిరి. నీవెప్పుడయిన శ్రీశైలము చూచితివా! యని యడుగగ వాడిట్లనుచున్నాడు.

స్వామీ! మీ పాదములు తప్ప నింకేమియు నాకు తెలియదన నతని భక్తికి సంతసించి ఓరీ! నీకు నేడు శ్రీశైలము చూపెద. నీవు నేత్రములు మూసికొని చేతులతో నా పాదుకల గట్టిగ పట్టుకొనుము

Scanned by CamScanner

అన నతడట్లొనర్చెను. గురుమూర్తి క్షణములో నతనిని శ్రీశైలమందలి పాతాళ గంగ సమీపమునకు చేర్చి ఓరీ నేత్రముల తెరువుమనిరి. వాడు నేత్రములు తెరచి చూడ శ్రీశైలము అతనికగుపడెను. ఇది స్వప్నమా యేమియని వాడాశ్చర్యపడుచుండ ఓరీ పిచ్చివాడవై అటుల చూచుచుంటివేమి? నిన్ను శ్రీశైలమునకు తెచ్చితిని. నేనిక్కడ నుండెద నీవు క్షౌరకర్మ చేసికొని స్నానమొనర్చి శ్రీశైల మల్లికార్జునుని పూజించి రమ్మని చెప్పిరి. వాడు అచ్చట తన గ్రామస్థులను చూచెను. వారును అతనితో ఓరీ మాతో రమ్మన రాక పోయితివి. ఎట్లు వచ్చితివని ప్రశ్నింపవాడు ఈ దినమున మధ్యాహ్నము బయలుదేరి గురుమూర్తితో సహ నొక ఘడియలో వచ్చితినన కొందరు అతను అబద్ధమాడుచున్నాడనియు, తమ వెంటనే కనబడకుండ చాటుగ వచ్చి యుండెననియు భావించిరి.

తంతుకుడు క్షౌరము గావించుకొని స్నాన మొనర్చి గంధపుష్పాది పూజాసామగ్రుల గొని శ్రీశైలమల్లికార్జునుని దర్శనార్థము దేవాలయమున ప్రవేశించ నచట నతనికి లింగమునకు బదులు గురుమూర్తియే గోచరించెను. అందరును గురుమూర్తినే పూజించుచున్నటుల గాంచి తన గురువు సాక్షాత్తు శంకరుడని దృఢపరచుకొనెను. అచ్చట పూజ గావించుకొని ప్రసాదము తీసికొని గురుమూర్తి సమక్షమునకు వచ్చి నమస్కరించ గురుమూర్తి అతనితో ఏమిరా! యాత్ర చేసికొంటివా? ఇంక కొంతకాల మిచ్చట నుందువా!

Scanned by CamScanner



లేక వచ్చెదవాయని యడుగ వాడు గురుమూర్తితో నిటులను చున్నాడు.

స్వామీ! నేను చూచిన చిత్రమును చెప్పుచున్నాను. నేను దేవాలయములోనికి పోగా అచ్చట మిమ్ములనే అందరు పూజించుచుండునటుల గాంచితిని. లింగము నాకు గోచరమే

Scanned by CamScanner

కాలేదు. సమీపముననున్న మిమ్ము గుర్తించలేక మూఢులు ఇంత దూరము ఎందులకు వచ్చుచున్నారో బోధపడుట లేదనియన గురుమూర్తి అతనితో ఓరీ! ఈశ్వరుడు అంతట నొకడే కలడు. కాని స్థలవిశేషమును బట్టి మాహాత్మ్యము గూడ నుండును అని చెప్పవాడు స్వామీ! మీరు పరిపూర్ణ బ్రహ్మస్వరూపులు. ఈ క్షేత్రము యొక్క స్థానమాహాత్మ్యమును నాకు విస్తరించి చెప్పుడని ప్రార్థించ గురుమూర్తి నవ్వుచు ఓరీ స్కాంద పురాణమున నీ క్షేత్రమహిమ విస్తరించి చెప్పబడెను. ఆ విషయమే నీకు సంక్షేపముగ చెప్పుచున్నాను. శ్రద్ధతో వినుమని ఇట్లు చెప్పుచున్నారు.

మాఘ మాసమున శివరాత్రి దినమున శ్రీశైలమున గొప్ప మహోత్సవము జరుగును. ఈ క్షేత్రమాహాత్మ్యము అపారము. నీకు తెలియగలందులకు ఒక పురాతన ఇతిహాసమును చెప్పెద వినుము. పూర్వము కిరాత దేశములను విమర్షణుడను పేరుగల రాజొకడు పరిపాలించుచుండెను. అతడు బుద్ధిమంతుడు. బలాఢ్యుడు, నీతిశాస్త్ర నిపుణుడయి యుండియు పరస్త్రీలంపటుడై గ్రాహ్యాగ్రాహ్య భక్ష్యాభక్ష్య విచారణలేక దురాచారుడై యుండెను. అట్లుండియు నిత్యము నీశ్వరుని భక్తితో పూజించుచుండును. శివరాత్రి మహోత్సవము గీతావాద్యములతో నీశ్వరప్రీతిగ గొప్ప వైభవముతో జరుపుచుండును. అతనికి కుముద్వతియను పతివ్రతారత్నము భార్యగాగలదు. ఆమె నా భర్త దురాచారుడయ్యు శివుని కడుభక్తితో పూజించుచుండును. ఇందుల కేమి కారణమో యని తలచి

యొక దినమున నేకాంతముగా తన భర్తను సమీపించి ప్రాణనాథా! నేనొక ప్రశ్న చేయుచున్నాను. మీరన్యథా తలంచక నాకు తగు సమాధానము చెప్ప వేడెదను. మీరు దురాచారముగ నుందురు. పరస్త్రీవ్యసనము గలవారు. సర్వభక్షకులుగా నుందురు. ఇట్లుండిన మీకు శివుని యందు అంత భక్తి కలుగుటకు కారణమేమియో గోచరించుట లేదు. ఈ విషయమును మీ వలన వినగోరితినని ప్రశ్నింప ఆ రాజు సంతసించి ప్రియురాలా మంచి ప్రశ్న వేసితివి, నాకు పూర్వజన్మజ్ఞానము గలదు. కాన పూర్వజన్మ వృత్తాంతము చెప్పెద వినుము.

పూర్వము నేనొక గొల్లవాని యింటకుక్కనై జన్మించితిని అట్లుండ నొకనాడు శివరాత్రి సంప్రాప్తమయ్యెను. ఆ గ్రామబాహ్యమున నొక శివాలయము గలదు. జనులందరు శివుని పూజించుట కచ్చట గుమికూడిరి. నేనును ఆకలిగొని అచట నేమైనా భోజ్యపదార్థము లభించు నేమోయనునాశతో శివాలయము సమీపించితిని. జనులు గీత వాద్యములతో ప్రదక్షిణములు. అభిషేకములు కడునుత్సాహముతో చేయుచుండిరి. నేనును వినోదముగా ఆ శివాలయము ప్రవేశించితిని. నన్ను చూచి అచ్చటి వారందరు కుక్క దేవాలయములోనికి వచ్చెను. కొట్టుడు కొట్టుడు అని అరచిరి. కొంతమంది నన్ను చంపుటకు ఉద్యుక్తులైరి. నేను ఎటుపోవుటకు దారిగానక ఆ శివాలయము చుట్టూ మూడు పర్యాయములు పరుగెత్తితిని. భయముతో (గర్భగుడి) ఆలయము

Scanned by CamScanner

ప్రవేశించి అచ్చట శివుని దర్శించితిని. జనులు ద్వారము బిగించి నన్ను శస్త్రములతో చంపి బయట పారవేసిరి. శివరాత్రి దినమున తెలియక శివునకు ప్రదక్షిణమొనర్చి శివుని దర్శించిన పుణ్య విశేషముచే నీ జన్మమున రాజునై జన్మించితిని.

శివరాత్రి దినమున ఆహారము లభింపనిచే నుపవాసము ఘటించెను. శివుని దర్శనమయ్యెను. అచట వెలిగించబడిన దీపములగూడ చూచితిని. శివుని చూచుచు ప్రాణముల విడిచితిని. ఇట్టి పుణ్యసముదాయము దైవవశమున కుక్కనై యుండ లభించిన విశేషముచే నీ జన్మమున నింతటి వైభవము గలవాడనైయుంటిని. ఇక నా దురాచారమునకు కారణము చెప్పెద వినుము. పూర్వము కుక్కనైయుంటిని గాన నాజాతికి భక్ష్యాభక్ష్య విచారము లేకపోవుట, స్త్రీలంపటత్వము సహజముగా నుండును గాన పూర్వప్రకృతి ఈ జన్మయందును నన్ను వదలకయున్నది అని రాజు చెప్పగా రాణి విని నాథా! మీరు మీ పూర్వజన్మమును గూర్చి జెప్పితిరి. మీరు సర్వజ్ఞులు నా పూర్వజన్మవృత్తాంతము తమకు తెలిసిన సెలవిండని ప్రార్థింప నా రాజు తన భార్యతో నిట్లనుచున్నాడు.

నీవు పూర్వజన్మమున నొక అరణ్యమున ఆడపావురముగా నుంటివి. ఒక దినమున ఆహారము కొరకు తిరుగుచు నొక మాంసశకలమును నోట కరచుకొని ఆకాశమార్గమున నీవు వచ్చుచుండ నొక గ్రద్ద నిన్ను వెంబడించెను. నీవు ప్రాణభయముతో

నెగిరి ఎగిరి దైవవశమున శ్రీశైలశిఖరమును సమీపించి గ్రద్ద చంపునను భయముతో నా శిఖరము చుట్టు మూడు పర్యాయములు తిరిగి శిఖరముపై కూర్చొని యుండగ్రద్ద వచ్చి నిన్ను సంహరించెను. ఆ దినము శివరాత్రి పర్వకాలమయ్యెను. శివరాత్రి యందు మల్లికార్జునునకు మూడు ప్రదక్షిణములు చేసి దేవాలయ సమీపమున ప్రాణత్యాగము ఘటించిన పుణ్యవిశేషముచే నీ జన్మమున నాకు భార్యవై యింతటి వైభవము ననుభవించు చున్నావు అని చెప్ప ఆమె తిరిగి ప్రాణనాథా! ఇప్పుడు ఈ జన్మమున మనము శివుని ఆరాధించుచుంటిమి గదా ఇక రాబోవు జన్మమున జరుగబోవునది మీ వలన వినగోరుచున్నానన, రాజు ఇట్లు చెప్పుచున్నాడు.

రాబోవు జన్మమున నేను సింధుదేశపు రాజునై జన్మించగలను నీవు శృంజయదేశ రాజుకు పుత్రికవై నన్ను వరించగలవు. మూడవ జన్మమున సౌరాష్ట్రదేశమున కధిపతినై నేను జన్మించెదను. నీవు కళింగదేశపురాజుకు కుమార్తెవైనన్ను వరించెదవు. నాల్గవ జన్మమున నేను గాంధారదేశాధిపతిని కాగా నీవు మగధరాజు కూతురువైనన్ను చేపట్టగలవు. అయిదవ జన్మమున అవంతిదేశాధిపతినగు నన్ను దశార్ణ దేశాధిపతికి పుత్రివగు నీవు వరింపగలవు. ఆరవజన్మమున అనంతుడను రాజుగ పుట్టెదను. నీవు యయాతివంశమున జన్మించి నన్ను చేపట్టెదవు. ఏడవ జన్మమున పాండ్యదేశరాజునై నేను జన్మించెదను, పద్మవర్ణుడని నా పేరుండును. నీవు వైదర్భకులమున

Scanned by CamScanner

సుమతియను పేరుతో పుట్టి స్వయం వరమున దమయంతి నలుని వరించినటుల నన్ను వరింతువు. మన మాజన్మమున యజ్ఞముల నాచరింతుము ధర్మపరాయణులమై దైవద్విజాతుల నారాధించి వృద్ధాప్యము రాగా కుమారునకు రాజ్యమిచ్చి అగస్త్యుని వలన బ్రహ్మజ్ఞానోపదేశము పొంది ఆత్మ సాక్షాత్కారముగలవాడనై దేహావసాన కాలము రాగా పునరావృత్తిరహితమగు ముక్తి పొందగలను. ఇది మన భవిష్యద్వృత్తాంతమని రాజు భార్యతో చెప్పి భార్యాభర్తలిరువురు శ్రీశైలయాత్రకు వెడలిరి. కావున నోతంతుకా! క్షేత్రమహాత్మ్యము వింటివా. క్షేత్ర ప్రభావము వలన సామాన్యమైన నొక మానవుడు ఏడు జన్మల చక్రవర్తియై జన్మించెను. నీవు ఈశ్వరు నారాధించుము. మన గంధర్వనగరమున కల్లేశ్వరుడు గలడు.

మల్లికార్జుననకు కల్లేశ్వరునకు భేద మింతైనను లేదు. సంగమమున సంగమేశ్వరుడుకలడు. సంగమమునకు వెళ్ళి అచ్చటనున్న కల్లేశ్వరుడను పేరుగల సంగమేశ్వరుని అహర్నిశముల పూజించి ధన్యుడవుగమ్ము అని చెప్ప నా సాలెభక్తుడు గురుమూర్తితో మీరు సంగమేశ్వరుని పూజించుము, కల్లేశ్వరుని పూజించుము అని చెప్పుచున్నారు. నేను మల్లికార్జున స్వామి పూజ చేయబోగనచ్చట మిమ్ములనే గాంచితిని. మీరు సర్వవ్యాపకులు. మీకన్న సంగమేశ్వరుడు వేరుగ గలడా! అనియన స్వామివారు నవ్వుచు ఓరీ పాదుకల గట్టిగా పట్టుకొని కన్నులు మూసికొనుమనిరి.

Scanned by CamScanner

క్షణకాలమున భక్తునితో సమేతముగా గురుమూర్తి సంగమము చేరిరి.

గణగాపురమున గ్రామస్థులందరు శివరాత్రిగాన స్వామివారిని దర్శించుటకుగాను సంగమమునకు వచ్చిరి. స్వామివారు అచ్చట లేనందున వారు విభ్రాంతి నొందిరి. గురుమూర్తి సంగమము ప్రవేశించి తంతుకుని శిష్యులకు తమ రాక తెలుపుమని గ్రామమునకు పంపిరి. వాడు గ్రామ ప్రవేశ మొనర్చి అచ్చటి వారితో స్వామివారు సంగమమున నున్నారు రండనెను. గ్రామస్థులు తంతుకుని చూచి ఓరీ నీవెక్కడికే తెంచితివి? క్షౌర మెచ్చట చేయించుకొంటివి? అని ప్రశ్నింప వారలతో గురుమూర్తితో కలసి నేను శ్రీశైలమునకు పోయి వచ్చితిని. ఇదిగో దేవుని ప్రసాదము. విభూతి, చూడుడు అని చెప్ప నచటివారు రెండు జాముల పర్యంత మిక్కడనేయుంటిరి గదా! శ్రీశైలమునకు వెళ్ళుట ఎట్లు! వచ్చుటెట్లు! అని శంకింప గురుమూర్తి నన్ను వాయువేగమున క్షణకాలమున తీసికొని వెళ్ళెనని అతడు చెప్పెను. అప్పుడు వారు సంతోషముతో మహోత్సవముతో సంగమము సమీపించి అచ్చట నున్న గురునాథుని భక్తితో పూజించిరి. సిద్ధముని నామధారకునితో నిట్లనుచున్నారు.

గురునాథుని ప్రభావము తెలిసి కొనక విశ్వసించనివారు మహాపాతకము నొందెదరు. ఇట్లు పదునైదు దినములు జరుగగా

Scanned by CamScanner

శ్రీశైలయాత్రకు వెడలిన గ్రామస్థులందరు తిరిగి వచ్చిరి. వారి వలన తంతుకుడు శివరాత్రి దినమున శ్రీశైలమునకు వచ్చిన సంగతి నిర్ధారితమయ్యెను. అందరును గురుమూర్తి మానవమాత్రుడు కాడనియు, ఈశ్వరావతారమనియు తెలిసికొని ఆనంద భరితులయిరి. ఇట్టి గురు మహిమను అమృతము వలె నెవరు గ్రోలెదరో వారు గురుమూర్తి యొక్క కృపకు పాత్రులు కాగలరని సిద్ధముని నామధారకునితో చెప్పెను.

ఇట్లు గురుచరిత్రమందు నలుబది నాలుగవ
అధ్యాయము సమాప్తము
దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ శ్రీశైలం తంతుకాయా సోయోగగత్యా వ్యదర్శయత్ ।
శివరాత్రి వ్రతాహేష శ్రీదత్తశ్శరణంమమ ॥

భా॥ ఒక సాలె భక్తుని స్వామివారు క్షణకాలములో శ్రీశైలమునకు తీసికొనిపోవుట.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

నలుబది అయిదవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

శ్రీ గణేశాయనమః శ్రీ దత్త

సిద్ధముని నామధారకునితో నామధారకా ! నీ భాగ్యమేమని చెప్పుదును. నీకు గురుచరిత్ర శ్రద్ధతోవిన ఆసక్తి కలుగుచున్నది. అన నామధారకుడు సిద్ధమునితో మీరు పరబ్రహ్మస్వరూపులైన శ్రీ గురుమూర్తి లీలల స్వయముగ చూచితిరి. మీ భాగ్యమే భాగ్యము. మీ వలన గురుచరిత్ర వినుటచే నా కష్టములన్నియు నశించి నా అభీష్టము సిద్ధించెను. గురుమూర్తి యొక్క పై చరిత్రను గూడ నాకు వినిపించి నన్ను ధన్యునిగా నొనర్చుడని ప్రార్థింప సిద్ధముని ఇట్లనుచున్నాడు. ఓ వత్స నామధారకా! వినుము.

నందియను పేరుగల ఒక బ్రాహ్మణుడు కలడు. అతడు శ్వేతకుష్ఠురోగముచే పీడింపబడి తులజాపురమునకు వెళ్ళి రోగ నివృత్తి కొరకు పరమేశ్వరుని ఆరాధించనామె చందలా పరమేశ్వరిని సేవింపమన నతడు చందలా పరమేశ్వరీ క్షేత్రమునకు వెళ్ళి ఏడునెలలు తపమొనర్చ నా దేవి నీవు గణగాపురమునకు పొమ్ము

Scanned by CamScanner

అచ్చట త్రిమూర్త్యవతారమైన జగద్గురువు నరరూపమున గలడు. అచ్చట నీ రోగము నివర్తించగలదని స్వప్నములో చెప్పెను. అప్పుడతడు నీకు నా రోగము పోగొట్ట శక్తిలేనిచో మొదటనే ఎందులకు చెప్పవైతివి. నీవు గొప్ప దేవతవని తులజాపరమేశ్వరి చెప్పగా వచ్చితి. ఏడు నెలలు కష్టపడి ఉపవాసము లొనర్చితిని. ఇప్పుడు నీవు మనుష్యమాత్రుని యొద్దకు పొమ్మనుచున్నావు. అట్లనుటకు నీకు సిగ్గయినలేదా? నీవు నారోగనివృత్తి చేసిన చేయుము. నా ప్రాణమైన నిచ్చట నర్పింతునుగాని మరియొక చోటికి మాత్రము పోనని దేవితో చెప్పి మొండిపట్టుపట్టి అచ్చటనే దీక్షపూని యుండ మరునాడుగూడ అట్టి స్వప్నమే అతనికి వచ్చెను.

ఇంతియుగాక అచ్చటి పూజారులకు స్వప్నములో దేవి యగుపడి ఆ బ్రాహ్మణుని అచ్చట నుండి తరమి వేయమని యాజ్ఞాపింప వారు ఆ నందియను బ్రాహ్మణుని సమీపించి నీవు దేవి యాజ్ఞప్రకారము ఇచ్చట నుండి వెడలిపొమ్ము. లేనిచో నిన్ను ఆలయములోనికి రానివ్వమనిరి. అప్పుడు వాడు చేయునది లేక అంతటితో తన దీక్షను వదిలి పారణ మొనర్చి బయలుదేరి గణగాపురము వచ్చి మఠమున గురుమూర్తి గలరా? అని ప్రశ్నింప స్వామివారి పరిచారకులు గురుమూర్తి సంగమమున గలరు. నిన్న శివరాత్రి గాన సంగమమునకు వెళ్ళిరి. అచ్చటనే యున్నారు. మధ్యాహ్నమునకు పారణకు ఇచ్చటకు రాగలరని చెప్పిరి.

Scanned by CamScanner

మధ్యాహ్నకాలమునకు గురుమూర్తి సంగమము నుండి మఠమునకు వచ్చిరి. నందియును గురుమూర్తిని దర్శింపపోగా శిష్యులు దూరముగ నుండుమని నిషేధించి గురుమూర్తి వద్దకు వెళ్ళి వారితో స్వామి! మీ దర్శనార్థమొక బ్రాహ్మణుడు వచ్చి బయట నిలువబడియున్నాడు. అతని శరీరమంతయు కుష్ఠరోగముతో వ్యాప్తమైయున్నదనిరి. అప్పుడు గురుమూర్తి వారితోనాకు తెలియును. వాడు సంశయాక్రాంతమైన మనస్సుతో వచ్చెను. అయినను వానిని ఇచ్చటకు పిలుచుకొనిరండనెను వెంటనే శిష్యులు వేగముగా నా బ్రాహ్మణుని గురుసమక్షమునకు తీసికొనిరాగా నా బ్రాహ్మణుడు దూరమునుండియే నేలమీదపడి నమస్కరించెను. అప్పుడు గురుమూర్తి వానితో ఓయీ సందేహము పెట్టుకొని నీ వెందుల కిచటకు వచ్చితివి. దేనివలన కానిపని మానవులవలన యగునా! సంశయాత్మునకు కార్యసిద్ధి ఎటుల కాగలదు, అనిరి.

స్వామివారి వాక్యములు విని తన మనోభావమును స్వామివారు గ్రహించుటచే వారియందు మనుష్యమాత్రులు కారను భావమేర్పడి ఇట్లనుచున్నాడు. స్వామీ! క్షమించుడు. నేను తమోంధుడనైతిని. అజ్ఞానాంధకారములోపడి పర బ్రహ్మస్వరూపులగు మిమ్ముల గుర్తించ లేకపోతిని. నేడు సుదినముగాన మీ దర్శన మయ్యెను. పునీతుడనైతిని. పాపకర్ముడ, పాపాత్ముడ, పాపసంభవుడ, మీరు భక్తాధారులు. మిమ్ముల శరణుపొందుచున్నాను. ఓ నృసింహ

Scanned by CamScanner

సరస్వతీ! మీరు శరణాగతులకు వజ్రపంజరమని మీ బిరుదు జగద్విఖ్యాత్యమై విరాజిల్లుచున్నది. నేటితో నా దుష్కర్మ నశించెను. పరబ్రహ్మను నేత్రముతో చూడగలిగితిని. యతిరాజా! నేటికి నా మనోరథము నెరవేరినది. మీరు త్రిమూర్తి స్వరూపులు. భక్తజనులకు కామధేనువులై యున్నారు. మీ మహిమ ఎంత వారికిని అగోచరము. సగరచక్రవర్తి కుమారుల తరింప చేయ గంగ వచ్చినటుల భక్తుల తరింవచేయుగలందులకు గాను మనుష్యదేహములో నవతరించితిరి. పాషాణమైన అహల్యను పాదస్పర్శతో శాపవిముక్తి నొందించిన శ్రీరామచంద్రులే మీరు. నాకు వివాహమైన తదుపరి ఈ వ్యాధి ప్రారంభమయ్యెను.

నా భార్యయు నన్ను స్పృశించ వెరచి పుట్టినింటికి చేరెను. తల్లిదండ్రులు గూడ నన్ను విడనాడిరి. దుఃఖముతో సంసారము విడిచి వచ్చితిని. తులజాపురము వెళ్ళి తపమాచరింప నా దేవి నీవు పాపివిగాన నిచ్చట నీకు రోగనివృత్తి కాదు. చందలాదేవి వద్దకు పొమ్మని ఆజ్ఞాపించ నచ్చట గూడ తపమాచరింప నా దేవి తమ వద్దకు పొమ్మని ఆదేశింప నిచటకు వచ్చితిని. అంగహీనుడనగుటచే నా ముఖ మెవ్వరును చూడరు. ఇక జీవించి ప్రయోజనమేమి. ఈ రోగము నివృత్తియగునో కాదో తమరు దయయుంచి తెలుపుడు. రోగమునివృత్తి కాని పక్షమున మీ వద్దనే ప్రాణములు విడచెద. మీరే రక్షకులని మిమ్ముల శరణు పొందితిని. తులజాదేవి, చందలాదేవివారల వలె మీరు గూడ ముందు ఆశలు కల్పించి

Scanned by CamScanner

తరువాత విడనాడకుడు. అని దీనుడై ప్రార్థింప గురుమూర్తి నవ్వుచు సోమనాథుడను బ్రాహ్మణుని పిలిచి ఇట్లనిరి.

సోమనాథా! నీవు ఈ బ్రాహ్మణుని సంగమమునకు తీసికొనిపోయి సంకల్పపూర్వకముగ స్నానము చేయించుము. అశ్వత్థ ప్రదక్షిణ చేయించి పాత వస్త్రమును పారవేయించి నూతన వస్త్రమును ధరింపచేసి నా వద్దకు తీసికొనిరమ్మనిరి.

సోమనాథుడు. ఆ బ్రాహ్మణుడు కలసి సంగమమునకు వెళ్ళిరి. బ్రాహ్మణుడు సంగమమున స్నానమొనర్చెను. స్నానము చేయుసరికి అతని శరీరము మారిపోయెను. అనంతరము అశ్వత్థ ప్రదక్షిణము చేయ శరీరమునకు సువర్ణఛాయ వచ్చెను. సోమనాథుడిచ్చిన నూతన వస్త్రమును ధరించి పాతవస్త్రమును దూరముగ పారవేయ ఆ చోటు కమిలిపోయి చెవిటి నేల అయ్యెను. బ్రాహ్మణుని వెంటనిడుకొని సోమనాథుడు మఠమున కేతెంచెను.

అచటి వారందరును ఆ బ్రాహ్మణుని చూచి విస్మితులైరి. నందియను బ్రాహ్మణుడు స్వామివారికి నమస్కరించెను. సంతోషముతో స్తోత్రము చేయుచు పాదముల మీద పడి సాష్టాంగ వందన మాచరించెను. స్వామివారు అతనితో నీ మనోరథము నెరవేరెనా? శరీరమంతయు శోధించుకొని చూడుమన వాడు చూడ శరీరమంతయు బాగుగ ఉండెను. కాని కాలి పిక్కలో


Scanned by CamScanner

కొంచెము కుష్ఠశేషముండెను. వాడది చూచి భయపడి స్వామీ! మీ కృపాదృష్టి వలన శరీరమంతయు స్వచ్ఛమాయెను. కాని కాలిమడతలో మాత్రము కొంచము వ్యాధి శేషించెను. ఇందులకు కారణమేమియో తెలియదు. నా యందు కృపయుంచి ఈ కొంచెము శేషము గూడ లేకుండ చేసి రక్షించుమడని ప్రార్థించెను.

గురుమూర్తి అతనితో నీవు మనుష్యమాత్రుని వలన నేమికాగలదను సంశయముతో వచ్చినందున నిశ్శేషముగ నీ వ్యాధి నశించక కొంచెము శేషించెను. అదియు పోగలందులకు నీ కొక యుపాయము చెప్పెద. నీవు నా మీద కవిత్వముతో స్తుతి యొనర్చుము. అట్లు చేసితివేని నీ వ్యాధి నిశ్శేషముగ పోవునన నా బ్రాహ్మణుడు స్వామి వారి పాదముల మీదపడి లేచి చేతులు జోడించుకొని స్వామీ! నేను నిరక్షర కుక్షిని. కావ్యవ్యుత్పత్తి ఎంత మాత్రము లేదు. కవిత్వము ఎట్లు చెప్పగలనని దీనుడై పలుకగ స్వామివారు అతనిమీద దయగలవారై నోరుతెరువుమని చెప్పి కొంత విభూతిని అతని నాలుకమీద చల్లగా అతనికి జ్ఞానోదయమై కవిత్వము చెప్పు సామర్థ్యము వచ్చెను. అప్పుడు అతను అందరు చూచుచుండ ఈ క్రింది విధమున స్వామివారిని స్తుతించుచు అద్భుతముగ కవిత్వం చెప్పదొడగెను.

నంది బ్రాహ్మణుడు చెప్పిన కవిత్వసారము:-

Scanned by CamScanner



స్వామీ! మాయలోపడి సంసారసాగరములో మునిగి తేలుచు మిమ్ము స్మరింపజాలక దూరమైతిని. మందమతినై మీ నామము స్మరింపజాలనైతిని. అందుచే స్వేదజములు, అండజములుగ పుట్టితిని. పశుజన్మలగూడ నెత్తితిని. అట్టి నీచ జన్మలయందు నిన్ను స్మరించు అవకాశమే లేకపోయెను. అన్ని జన్మలలోనికి

Scanned by CamScanner

మానవజన్మ ఉత్తమమైనది. అందును బ్రాహ్మణ జన్మ శ్రేష్ఠమైనది. అప్పుడును సద్గురువును భజించక మూర్ఖుడై కాలమును గడిపినచో నదియు వ్యర్థమే కదా! జీవుడు పైలోకము నుండి వర్షధారల ద్వారా అన్నమై తండ్రి యందు రేతోరూపమై ఋతుకాలమున తల్లి గర్భములో ప్రవేశించి ఆమె రక్తములో కలిసి అయిదు దినములకు ఒక బుడగరూపము నొందును. పదునైదు దినములకది గట్టిపడును. ఒక మాసమున కది మాంస పిండాకారము నొందును. రెండు నెలలకు శిరస్సు రెండు పాదములు ఏర్పడును. కాని అట్టి స్థితిలో జీవుడు నిన్ను స్మరించ జాలకున్నాడు. మూడు నెలలకు సర్వావయవములు, నవద్వారములు ఏర్పడును. ప్రాణము గూడ నందు ప్రవేశించును. కాని అప్పుడుకూడ మిమ్ముల స్మరించు సామర్థ్యము లేనివాడుగనే యుండును.

అయిదవ నెలలో చర్మము, రోమములు ఏర్పడును. ఆరవ నెలలో ఉచ్ఛ్వాస నిశ్వాసముల విడుచును. ఏడవ నెలలో శ్రోత్రమును జిహ్వ ముక్కు ఏర్పడి తొమ్మిది నెలల వరకు తల్లి గర్భములో మలమూత్రముల మధ్య కష్టపడును. తల్లి భుజించిన కారము మొదలగు తీక్షణ పదార్థముల వలన గర్భములో జీవుడు మితిలేని బాధ నొందును. ఆ బాధలో జీవుడు నిన్ను స్మరించజాలడు. ప్రసవకాలమురాగా ఎంతయో కష్టముతో తల్లి గర్భము నుండి జన్మించును. జన్మించిన తరువాత గూడ మానవుని జీవితములో సగభాగము నిద్రలో వ్యర్థమగుచున్నది. మిగిలిన సగము బాల్యము,

Scanned by CamScanner

యౌవనము, వార్ధక్యముగా మూడు విధముల విభజింప బడుచున్నది. బాల్యావస్థలోని కష్టముల చెప్ప నెవరితరము.

తల్లి ఉయ్యేలలో పరుండబెట్టును. బాలుడు మలమూత్రము లలో పొరలుచు అజ్ఞానముతో తన మలమునే తాను భక్షించుచుండును. బాల్యములో పడిన బాధ స్మరించిన నెంత వారికి హృదయము కంపించును, ఉదరబాధతో బాలుడు బాధనొందుచుండ తల్లి తెలిసికొనజాలక ఆకలి అయ్యేనని పాలనిచ్చును. ఆకలితో నేడ్చుచుండ కడుపునొప్పితో బాధ పడుచున్నాడనుకొని లేనిపోని మందుల పోయును, అప్పటికి ఏడ్చుచుండ నా బాలుని ఉయ్యేలలో పరుండబెట్టి ఊపుచు నిద్రపుచ్చ ప్రయత్నించునుగాని వాని ఆకలిబాధ గుర్తించ జాలదు భయపడెనేమోయని రక్షల గట్టించును. ఒక సమయమున ప్రక్కలో తేలుకుట్టి బాలుడు ఏడ్చుచుండ తల్లి తెలిసికొనలేక పాలిచ్చి ఏడ్పుమాన్ప యత్నించును. కాని తేలు కుట్టినట్లు తెలిసికొనజాలదు. పై పెచ్చు మరల నాతేలుగల ఉయ్యేలలోనే పరుండబెట్టును. బాలుడు ప్రాణాంతక బాధ నొందునుగాని చెప్పజాలడు. ఇట్టి బాల్యములో జీవుడు నిన్నెట్లు స్మరించ సమర్థుడు?

క్రమముగ జీవుడు బాల్యముదాటి ఎంతో కష్టము ననుభవించి నిన్ను స్మరించక ఆటపాటలతో కాలము జరుగ యౌవనదశలో నడుగిడును. కామాంధకారములోపడి తల్లి దండ్రుల మరచును.

Scanned by CamScanner

పెద్దల తిరస్కరించును. వారవనితల కామించును. వృద్ధులను వెక్కిరించును. ఇంద్రియలోలుడై మిడుత దీపముమీద పడినటుల స్త్రీల రూపమును చూచి భ్రమించి వ్యభిచరించును. పరద్రవ్య మపహరించును. పెద్దల బోధ చెవిని పెట్టడు. మహాత్ముల నిందించును. ఇట్లు నిన్ను స్మరించక మదించి కాలము వ్యర్థ పుచ్చును. ఇంతలో వృద్ధాప్యము వచ్చి మీదపడును. అప్పుడు అతను భార్యాపుత్రులకు గూడ భారమై తోచును. కఫము ప్రారంభమగును. శరీరము వణకసాగును. వెంట్రుకలు తెల్లనగును. దంతములు ఊడిపోవును. చెవులు వినబడవు.

స్వామీ! ఈ విధమున మానవుని జీవితము నిన్ను స్మరించు భాగ్యము లేక నానా కష్టముల పాలగుచున్నది. ప్రభో! నా యందు దయయుంచి నన్ను సంసారసాగరము నుండి దరిచేర్చుడు. మందమతినై మీ చరణ సత్త నెరుగ నైతిని. మీరు కేవలము నారాయణావతారమై యున్నారు. నరవేషము ధరించి విశ్వమును తరింపజేయ నవతరించితిరి. మీరు విశ్వపాలకులు. పామరులు దివాంధులవలె మిమ్ముల గుర్తించజాలరు. నేను మీ కింకరుడ, సంసారసాగరము నుండి తరింపజేయుడు అని ఇట్లు నందియను బ్రాహ్మణుడు అద్భుతముగ కవిత్వము చెప్పుచుండ జనులందరు ఆశ్చర్యపోవుచుండిరి. అప్పుడు అచటి జనులతో నంది ఇట్లనుచున్నాడు.

Scanned by CamScanner

ఓ జనులారా! వినుడు! ఈ గురుమూర్తి కేవలము పరబ్రహ్మము వీరి దర్శనముచే నా పాపము లన్నియు నశించెను. దావాగ్నిచే తృణము దగ్ధమగురీతిని గురుకృప ఎవ్వరి యందు ప్రసరించునో వారి పాపములన్నియు నటుల నిస్సంశయముగ నశించును. గురువుకన్న వేరు దేవుడేలేడు. కాన సద్గురుచరణముల భక్తితో భజించుడు. గురుచరణము కడు పవిత్రము. గురుచరణ స్పర్శచే బ్రహ్మచే లిఖింపబడిన ఫాలమందలి దుష్టాక్షరపంక్తియు మారిపోగలదు. నిధివలె గురుమూర్తి సమక్షమున నున్నను మనము గుర్తింపజాలకున్నాము. శ్రీ నృసింహసరస్వతి మనపాలిటి కామధేనువు. కాన భజించి ధన్యులుకండు. గురుమూర్తి ఇహలోకమున సౌఖ్యము, పరత్ర సద్గతి ననుగ్రహించ సమర్థుడు. ఈ మాట సత్యము ముమ్మాటికి సత్యము నమ్ముడు.

ఇట్లుపన్యసించుట చూచి గురుమూర్తి మిక్కిలి సంతసించి అచ్చటి వారితో ఈ బ్రాహ్మణునకు కవీశ్వరుడని బిరుదము నిచ్చితిని. మీరిక మీద నితనిని కవీశ్వరుడని పిలువుడనిరి. కవీశ్వరుడైన నంది అప్పుడు తన శరీరమందు విమర్శించి చూడ మిగిలియున్న ఆ కొద్ది కుష్ఠురోగము గూడ నివృత్తి చెందెను. అప్పటి నుండియు నంది కడు సంతోషముతో స్వామివారికి నమస్కరించి వారిసేవ చేయుచు వారి సమక్షముననే నివసించుచుండెను. ఓ నామధారకా! గురుమూర్తి యొక్క అద్భుతమైన మహిమను వింటివి. స్వామివారి వద్ద నంది

Scanned by CamScanner

కవీశ్వరుడేగాక నరహరియను మరియొక కవియు గలడు. అతనెటుల గురుకృపకు పాత్రుడయ్యేనో ఆ విషయమును నీవు పై అధ్యాయములో వినగలవని సిద్ధముని నామధారకునితో చెప్పెను.

ఇట్లు గురుచరితమందు నలుబది అయిదవ
అధ్యాయము సమాప్తము
దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

"ఈ కలియుగమున, హరి భజనమే ముక్తిదాయకమైనది. ఇంతకంటె సులభమైన మార్గము మరియొకటి లేదు. భూత దయ గలిగియుండి హింసను విడువవలెను సత్యనిష్ఠులై యుండవలెను. అందరి యందును భగవద్విలాసములు గుర్తించుచు అందరి యెడలను ప్రేమతో మసలుకొనవలెను. అహంకార, మమకారములు నిర్జింపవలెను. శ్రీకృష్ణ నామకీర్తనము చేయుచు, భజన సేయుచు సకాలమున రాధ వలె శ్రీకృష్ణుని కర్పింపవలెను. ఇదియే తరణోపాయము, ఇదియే మోక్షప్రాప్తికి సాధనము."

"హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
హరే రామ హరే రామ రామ రామ హరే హరే."

ఇదియే మహా మంత్రము. ఇదియే ఆనందమును కలిగించును.

- శ్రీ గౌరాంగస్వామి చైతన్య మహాప్రభువు గారు

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

నలుబది ఆరవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓం

శ్రీ గణేశాయనమః నామధారకుడు సిద్ధమునితో ఓ మునీంద్రా స్వామివారి వద్ద నందికవిగాక మరియొక కవి గలడని చెప్పితిరి అతనెవడు? ఎటుల స్వామివారికి శిష్యుడయ్యెనో కృపతో అమృత సమమగు గురు చరిత్రమును నాకు వినిపించి నన్ను ధన్యుని గావింపుడని ప్రశ్నించ సిద్ధమునీంద్రు లిట్లు చెప్పుచున్నారు.

నామధారకా! నిరుపమానమగు గురుచరితమును వినుము. గురుమూర్తి గణగాపురమున నుండ నందియను కవి గురుకృపకు పాత్రుడైన సంగతి వినియుంటివి. నందిచే రచింపబడిన కవిత్వము నలుదిక్కుల వ్యాపించెను. అందరును అతని కవిత్వమును పఠించి ధన్యులగుచుండిరి.

ఇట్లుండ హిప్పరగయను గ్రామవాసులు గురుమూర్తి ఖ్యాతిని విని వారి వద్దకు వచ్చి ప్రార్థించి వారిని తమ గ్రామమునకు కొనిపోయిరి. గొప్పగా పూజామహోత్సవముల నాచరించిరి. ఆ

Scanned by CamScanner

గ్రామమున గొప్ప కల్లేశ్వరశివాలయము గలదు. ఆ దేవాలయమున నరహరి యను బ్రాహ్మణుడు శివుని పూజించుచుండును. ఆ బ్రాహ్మణుడు విద్వాంసుడగుటచే నిత్యము అయిదు నూతన పద్యములు శివుని మీద రచించి శివుని ఆరాధించుచుండును. అతడు ఏకాగ్రముగ శివుని మాత్రమే ధ్యానించును. పూజించును. నుతించునుగాని స్వప్నమందైన ఇతర దేవతల చూడడు. పూజించడు. స్తుతించడు.

ఇట్లుండ నా గ్రామస్థులు నరహరి వద్ద కేగి అతనితో బ్రాహ్మణోత్తమా! కవీశ్వరా! గురుమూర్తి మన గ్రామమున కేతెంచిరి. వారికి కవిత్వమన్న కడు ప్రేమ. కావున నీవు గూడ వచ్చి వారిమీద మంచి కవిత్వము చెప్పి వారిని సంతోషపరచుమన నతడు వారితో నిట్లనెను. నేను నాజిహ్వాను కళ్ళేశ్వరున కమ్మివైచితిని. ఇతర దేవతల నేను స్తుతించను. అట్టి నేను నరస్తుతి ఎట్లు చేయుదును. కావున మీరు కోరినపని నా వలన గాదు అనెను.

అదే దినమున నతడు స్నానమొనర్చి శివుని పూజించ శివాలయము ప్రవేశించెను. పూజించుటకు శివుని ముందు కూర్చొనెను. ఇంతలో గాఢనిద్ర వచ్చెను. ఆ నిద్రలో నతనికి తాను శివుని ముందు కూర్చున్నటులును తన ముందర గల లింగము అదృశ్యమై దాని స్థానములో గురుమూర్తియే కూర్చున్నటుల. అట్టి గురుమూర్తిని తాను హర్షముతో పూజించుచున్నటుల స్వప్నము

Scanned by CamScanner

వచ్చెను. ఆ స్వప్న మందు స్వామివారు అతనితో నీవు నరుల స్తుతించవట గదా! నన్నెందులకు పూజించి స్తుతించుచున్నావని యడిగిరి. అతను మాత్రము నిశ్చల భక్తితో గురుమూర్తిని స్వప్నమందు పూజించి నిత్యము వలెనే పంచపద్యములతో స్తుతించెను. ఇంతలో స్వప్నము నుండి మెలకువ వచ్చెను.


అప్పుడతను విస్మితుడై గురుమూర్తి మానవమాత్రుడు కాడనియు అవతార పురుషుడనియు అట్టివారి మహిమ గ్రహించలేక పోతినని పశ్చాత్తాపము నొంది భక్తితో గురుసమక్షమునకు అడుగడుగున సాష్టాంగ వందనము లాచరించుచు వచ్చి గురుమూర్తి పాదముల మీదపడి నమస్కరించి స్వామీ! మీ స్వరూపము గ్రహింపలేక పోతిని నాయందు కృపయుంచుడు. మీరు మానవమాత్రులుగారు శివస్వరూపులు అజ్ఞానములోపడి మీ మహిమ తెలిసికొన నైతిని, మీరు విశ్వమునకు ఆధారమైనవారు. మీరే కల్లేశ్వరులు. మీ చరణకమలముల యందు నేనిక భ్రమరమై యుండెదను మీరు శరణాగతులకు వజ్ర పంజరమువంటివారు. నిధి యింట నుండ కట్టెపుల్లల కొరకు అడవిని వెతుక ప్రయాస మెందులకు, మీరు భక్తులకు కామధేనువులై యున్నారు. పూర్వము మానవులు ఎంతో కాలము తపమాచరించినను వారికి మీ సాక్షాత్కారము కాకుండెను. నేడు మాకు ఎట్టి శ్రమలేకనే మీ రూపమున కల్లేశ్వరుడు మాకు ప్రత్యక్షమయ్యెను, మాకు నిధి లభించెను. మా కోరిక నెరవేరెను. నాయందు దయ యుంచుడని

Scanned by CamScanner

చెప్పుచు గురుమూర్తి పాదములపై పడి భక్తితో నమస్కరించ గురుమూర్తి అతనితో నీవు నిత్యము మమ్ముల నిందించుచున్నావని వినుచున్నాను. నీకు నేడేల మా మీద నింత భక్తి కలిగెనని యడుగ నా బ్రాహ్మణుడిట్లను చున్నాడు.

స్వామీ! ఇంత పర్యంతము అజ్ఞానాంధకారములో పడి యుంటిని, క్షమించుడు. నేను ఇంత పర్యంతము చేసిన పుణ్యము వలననే నేడు మిమ్ముల చూడగలిగితిని. నేడు నేను శివుని పూజించుచుండ లింగమునకు మారుగా మిమ్ములనే గాంచితిని. నా సంశయము నశించెను. నన్ను కూడ తమ శిష్యులలో నొకడుగా స్వీకరించుడని చెప్పి స్వామివారికి భక్తితో పూజ సల్పి స్వప్నములో చెప్పిన విధమున నూతన పద్యములను గూడ స్వామి వారి మీద రచించి స్తుతించెను. స్వామివారు అచ్చటి వారితో నితడు నన్ను కల్లేశ్వరాలయమున గూడ ప్రత్యక్షముగ పూజించియు స్వప్నములో పూజించితినని చెప్పుచున్నాడు. ఇప్పుడు నన్ను మీ సమక్షమున ప్రత్యక్షముగ పూజించుచున్నాడు, అని పలికి అతనిని తన శిష్యునిగా చేసికొని నూతన వస్త్రముల బహూకరించి నీవు కల్లేశ్వరుని పూజించుచుండుము. కల్లేశ్వరుని పూజించుటయన నన్ను పూజించుటయే అనిరి. అప్పుడు అతను స్వామి! ప్రత్యక్షముగ నున్న మిమ్ముల విడిచి ఆ కల్లేశ్వరునితో నాకేమి ప్రయోజనము, నేను కల్లేశ్వరునియందు మిమ్ములనే గాంచితిని. మీరే కల్లేశ్వరులు, త్రిమూర్త్యవతారులు, ఇది సత్యము.

Scanned by CamScanner



మిమ్ముల విడిచి యుండజాలనని పలికి గురుమూర్తికి శిష్యుడయ్యెను. అతనితో కలసి గురుమూర్తి గణగాపురము వచ్చిరి. నందియను కవివలె నీ నరహరికవియును గురుమూర్తి మీద ననేక విధముల కవిత్వము చెప్పుచు గురుసేవ చేయుచుండెను.

Scanned by CamScanner

ఓ నామధారకా! ఎవ్వరు గురుభక్తి చేయుదురో గురుమూర్తి వారి యింటిలోని కల్పవృక్షమై సర్వాభీష్టముల నొసంగు చుండును.

ఇట్లు గురుచరితమందు నలుబది ఆరవ
అధ్యాయము సమాప్తము

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ నరకేసరిణే స్వప్నేస్వం కల్లేశ్వరలింగగం,
దర్శయిత్వానుజగ్రాహ శ్రీదత్తశ్శరణం మమ.

నరహరియను కవీశ్వరునకు స్వామివారు దర్శనమిచ్చుట.

"భారతీయులు, మహమ్మదీయులు, క్రైస్తవులు, బౌద్ధులు మున్నగువారు అందరును గూడ ఆ పరబ్రహ్మము కొరకే వెదకుచున్నారు; కాని విశ్వాసములు వేరు, మార్గములు వేరు అయిననేమి? ఫలమొక్కటియే. ఉపాధి భేదము వలన రుచి భేదము గలిగినట్లే జాతి భేదముల ననుసరించి మత భేదములు గలిగినవి. ఇది ప్రకృతి విరుద్ధము గాదు ప్రపంచ మంతయు నద్వైతమును ధృవపరుచుచున్నది. ప్రపంచము నెరుగని వారు భేదమును, ద్వేషమును బెంచెదరు."

- శ్రీ రామకృష్ణ పరమహంస గారు

Scanned by CamScanner

శ్రీ గురు చరితము


నలుబది ఏడవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓం

శ్రీ గణేశ! నమస్కారము సిద్ధమునిని నామధారకుడుపై కథావృత్తాంతమును చెప్పుడని ప్రార్థింపవారు ఇట్లు చెప్పుచున్నారు. నామధారకా! శ్రీ గురుచరిత్రను మిక్కిలి ఉత్సాహముతో వినుచున్నావు. నీవు పుత్రపౌత్రాభివృద్ధిగలిగి శ్రీమంతుడవగుదువు. గురుచరి తము వినిన పతితులు గూడ పవిత్రులగుదురు. అట్టి గురు చరిత్రమును వినుము.

గురుమూర్తి గణగాపురమున నుండ దీపావళి పండుగ సమీపించెను. ఏడు గ్రామములనుంచి శిష్యులు స్వామివారిని తమ గ్రామమునకు పండుగకు భిక్షకు తీసికొనిపోవు సంకల్పముతో గణగాపురము వచ్చిరి. వారకందరకు గురుమూర్తియందు ఒకరికన్న మరియొకరికి ఎక్కువ ప్రీతి. వారందరను గురుమూర్తిని సమీపించి వారి పాదముల మీదపడి నమస్కరించి తమ తమ గ్రామములకు పండుగకు భిక్షకు దయచేయుడని ప్రార్థించిరి.

Scanned by CamScanner



అప్పుడు స్వామి వారితో నేనొక్కడను, ఏడు గ్రామముల
కెట్లురాగలను. నేను శిష్యుల కధీనుడను. మీలో మీరు సమాధాన
పరచుకొని ఈ పండుగకు ఎవరి గ్రామమున కాహ్వానించిన
నచ్చుటికి వచ్చెదమనిరి. వారు అన్యోన్యము సంప్రదించుకొనిరి.
ప్రతి వారును మా స్వామిని మా గ్రామమే తీసికొనిపోయెదమని

Scanned by CamScanner

తగువులాడ సాగిరి. గురుమూర్తి వారితో నేను మీకందరికి సముడనే మీరు వివాద పడకుడు. నేను పండుగకు నాకు బుద్ధిపుట్టిన గ్రామమున కేతెంచదమనిరి. స్వామివారి వాక్యములు విని శిష్యులు స్వామీ! తమరు పక్షపాతము చూపరాదు. శ్రీమంతులు, దరిద్రులు అను భేదము చూపి మాగ్రామమునకు రానిచో మేము గంగాప్రవేశము చేయుదుము. భక్త వత్సలుడైన కృష్ణుడు చక్రవర్తియైన దుర్యోధనుని ఇంటికిపోక బీదవాడగు విదురుని ఇంటికి వెళ్ళినటుల మా గ్రామమునకే తమరు దయచేయ వలయును. తమరు మీ గ్రామము వచ్చెదమని ఎవరితో చెప్పిన వారు ముందుగా తగిన ప్రయత్నము చేసికొనుటకు వీలు కలుగునని పల్కి గురుమూర్తి పాదములకు సాష్టాంగ వందనమాచరించిరి. గురుమూర్తి తప్పక మీ గృహములకేతెంచెద విశ్వసించుడు చింతించకుడు అనిరి. అప్పుడు వారు స్వామీ మీరు అందరితోను వచ్చెద ననుచున్నారు. మేము ఎవ్వరము మీ మాట నమ్మి వెడలిపోయి ప్రయత్నము చేసికొందము? కాన తమరు మాతో నిర్ధారణగ మీ గ్రామము వచ్చెదనని సెలవిచ్చిన సంశయ నివృత్తికాగలదనిరి.

అప్పుడు గురుమూర్తి శిష్యులు అజ్ఞానులు గాన తమ సామర్థ్యమును గుర్తించలేరని గ్రహించి ఒక్కొక్కరిని ఏకాంతమునకు పిలిచి అతని చెవిలో రహస్యముగ మీ యింటికే రాత్రికి వచ్చెద. ఈ సంగతి ఎవ్వరికి చెప్పక నీ గ్రామమునకు వెళ్లి ప్రయత్నము చేసికొనుమని చెప్పి పంపివేసిరి. అట్లేతక్కిన వారితో ఏకాంతమున

Scanned by CamScanner

చెప్పి అందరిని పంపివేసిరి. అప్పుడు గ్రామస్థులందరు గురుమూర్తిని సమీపించి స్వామీ! మీరు దీపావళి పండుగకు మమ్ము విడిచి గ్రామాంతరము పోవలదని చేతులు జోడించుకొని దీనులై ప్రార్థించవారితో నీ నిచ్చటనే యుండెద నమ్ముడని వారల నోదార్చిరి. ఇంతలో దీపావళి సంప్రాప్తమయ్యెను. త్రయోదశి రాత్రి స్వామివారు ఎనిమిది రూపములు దాల్చి ఒక రూపమున గణగాపురములో నుండి ఏడు రూపములతో ఏడు గ్రామము లందును ప్రత్యక్షమైరి. ఆయా గ్రామస్థులు స్వామివారు తమయందలి ప్రేమతో తమ గ్రామమునకే ఏతెంచిరని సంతసించి స్వామివారికి మంగళ స్నానము చేయించి షోడశోపచారములతో స్వామివారిని గొప్పగ పూజించిరి.

స్వామి వారందరి చేతను పూజింపబడి తిరిగి ఆరూపముల నుపహరించి తమ నిజరూపమున గణగాపురములో నుండిరి. ఈ రహస్య మెవ్వరును తెలిసికొన జాలరైరి. ప్రతివారును తమ గ్రామమునకే స్వామి వారు వచ్చిరనియు, తమ పూజయే గ్రహించిరనియు భావించిరి. ఇంతలో కార్తీక పున్నమినాడు స్వామివారిని దర్శించి కార్తీక దీపమాలల నర్పింప నుద్దేశముతో నాయా గ్రామస్థులందరు గణగాపురము వచ్చి స్వామివారి పాదములకు నమస్కరించి తమరు మా గ్రామము దీపావళికి వచ్చి మమ్ములనానందింపజేసితిరి. అందుచే ధన్యులమైతిమి. తిరిగి పది దినములకు మిమ్ము దర్శింపవచ్చితిమనిరి. మా

Scanned by CamScanner

గ్రామము పండుగకు వచ్చిరి మేము పూజించి స్వామివారికి వస్త్రము అర్పించితిమి. మీ గ్రామమెట్లు వచ్చిరి అసత్య మెందుకు పలికెదరని ఇట్లు అన్యోన్య మందరు కలహించసాగిరి గ్రామస్థులు మీరందరు అసత్యము పలుకు చున్నారు. స్వామివారు మా గ్రామముననే దీపావళి పండుగ చేసి మమ్ముల నానందింప జేసిరి. అనిరి. కాని స్వామివారి వద్ద గ్రామస్థులొసంగిన వస్త్రములేకాక మిగిలిన ఏడుగురు గ్రామవాసులొసంగిన వస్త్రములన్నియు గుర్తుగ నుండుట చూచి ఆశ్చర్యచకితులై స్వామివారు నారాయణమూర్తియేగాని నరమాత్రులు గారని నిశ్చఇంచుకొని భక్తితో స్వామీ! మీ మహిమ తెలిసికొన మేమెంత వారము. వేదమూర్తీ! విశ్వపాలకా! గురునాథా! మీరు త్రిమూర్తి స్వరూపులు. అని స్తుతించి స్వామివారి యెదుట దీపారాధనలు చేసి బ్రాహ్మణులకు పక్వాన్నములతో సమారాధనలు జరిపిరి.

సిద్ధముని నామధారకునితో నామధారకా! గురు మహిమ ఇట్లు దినదినమునకు వ్యాప్తమయ్యెను. శ్రీనరసింహ సరస్వతీ స్వామివారి ప్రభావము జగద్విఖ్యాత మయ్యెను.

కల్పవృక్షము సమీపమునసున్నను దురదృష్టుడు తెలిసికొనలేనట్లే గురుమూర్తి సమక్షమున నున్నను భక్తిలేని వారు మాత్రము వారిని గుర్తెరుగ జాలరు. ఓ భక్తులారా గురునాథుని భజించుడు. గురునాథుడు తప్పక మీ మనోరథముల సమకూర్చ

Scanned by CamScanner

సమర్థుడు. ఈ మాట నేననుభవించి చెప్పుచున్నాను. విశ్వసించుడని గంగాధరసరస్వతి గురుచరిత్రమున చెప్పుచున్నాడు. అమృతమును వదలి ఉప్పు నీటిని మూర్ఖుడు గూడ త్రాగునా? జ్ఞానవంతులారా! గురునామామృతమును పానమెునర్చుడు గురుమూర్తిని సేవించుడు. గురుమూర్తి త్రిమూర్తి స్వరూపుడుగాని మనుష్యుడు కాడని ఢంకా వాయించి చెప్పుచున్నాను. సంసారమునుండి తరించుటకు గురువు కన్న వేరుగతిలేదు. గురుభక్తి లేని మానవుడు రాబోవుజన్మమున సూకరమై జన్మించునని వేదశాస్త్రములు చెప్పుచున్నవి. సంసారమను ఎడారి యందు గురువను చలివేంద్రము నిర్మింపబడియున్నది. అట్టి గురుమూర్తి కథామృతపానమొనర్చి అమరత్వము నొందుడు. గణగాపురమున ప్రత్యక్షముగ నరసింహసరస్వతి గురురూపమున నవతరించి యున్నారు. కాన నచ్చటకు పోయి వారిని సేవించుడు మీ మనోరథములు తప్పక నెరవేరగలవు. ఎట్టి అనుమానము పడనవసరము లేదు. దేవుడు అచ్చట ప్రత్యక్షముగ గలడు. మీ హితము చెప్పితిని, విని విశ్వసించి గురుమూర్తిని సేవించుడు.

ఇట్లు గురుచరితమందు నలుబదిఏడవ
అధ్యాయము సమాప్తము

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

Scanned by CamScanner

శ్లో॥ అష్టమూర్తి ధరోప్యష్టగ్రామగో భక్తవత్సలః
దీపవళ్యుత్సవేభూపః శ్రీదత్తశ్శరణం మమ॥

గురుమూర్తి ఎనిమిది రూపములతో ఎనిమిది గ్రామములందు ఏకకాలమున దీపావళినాడు పూజింపబడుట.

దోహా॥ కామిహినారి ప్యారిజిమి లోభిహి ప్రియజమిదామ్।
తిమి రఘునాథ నిరంతర ప్రియలాగహు మోహిరామ్॥

శ్రీరామచరితమానసము ఉత్తరకాండము-130(ఖ)
శ్రీ సంత్ తులసీదాసుజీ మహారాజుగారు

తా॥ కామీపురుషుడుయే ప్రకారము యెల్లప్పుడు తనప్రియురాలి స్మరణచేయుచుండునో, మరియు లోభియగువాడు యే ప్రకారము ధనముపైననే ప్రీతికలిగియుండునో, అదే ప్రకారము ఓ రఘునాథా! ఓరామా! సర్వకాల సర్వావస్థలయందును. అనగా నిరంతరము నీవు నాకు ప్రియుడవై నా చిత్తము నీ చరణకమలముల యందే లగ్నమగునటుల వరమొసంగుము అనగా అనన్యభక్తి నొసంగుము అని భావము.

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

నలుబది ఎనిమిదవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓం

శ్రీ గణేశాయనమః నామధారకా! గురుచరిత్రము నీకు చెప్పుచున్న కొలదియు నాకు సంతోషమగుచున్నది. ఒక అపూర్వమైన విషయము చెప్పుచున్నాను. శ్రద్ధతో వినుము. గురుమూర్తి నివసించుటచే గణగాపురమునకు అపూర్వమైన ఖ్యాతి వచ్చెను. ఆ గ్రామమున నొక శూద్ర భక్తుడుగలడు. వ్యవసాయముచే జీవించువాడు అతని కథ చెప్పెద వినుము. స్వామివారు గణగాపురమఠము నుండి ఉదయముననే బయలు దేరి సంగమమున కేగి అచ్చట ననుష్ఠానమొనర్చుకొని మధ్యాహ్నమునకు మఠమునకు భిక్షకువచ్చెడివారు. శూద్రభక్తుడు వ్యవసాయ మొనర్చు పొలము స్వామివారు పోవు మార్గమునకు కొలది దూరమునగలదు. స్వామివారు సంగమమునకేగు చుండ వాడు నిరీక్షించి వెంటనే పరుగెత్తి వచ్చి వారికి దూరము నుండి సాష్టాంగముగ నమస్కరించును. అదే రీతిని వారు తిరిగి గణగాపురమువచ్చుచుండ వాడు అట్లే వచ్చి వారి పాదములకు వందన మాచరించుచుండును.

గురుమూర్తి వానితో మాట్లాడక ఊరకవానిభక్తి చూచుచుండెడివారు. వానికి స్వామివారియందు దినదినము భక్తి వృద్ధియగు చుండెను.

ఇట్లు కొంతకాలము జరుగ నొక దినమున వాడు నిత్యమువలె నమస్కరింప స్వామివారు అతనితో ఓరీ! నీవు కష్టపడి నిత్యము నాకు నమస్కరించుచున్నావు. నీ మనస్సులో ఏమి కోరికయో చెప్పుమన వాడు స్వామీ! తమ అనుగ్రహము వలన మా వ్యవసాయము చక్కగ అక్కరకు వచ్చి మా పొలము చక్కగ పండిన మేము సుఖముగ జీవింతుము. ఇంత కన్న వేరు కోరిక ఏమియు లేదన స్వామివారు వానితో నీ పొలములో ఈ సంవత్సరము ఏమి పైరు వేసితివన వాడు స్వామీ జొన్నపైరు వేసితిని. పైరు వృద్ధియగుచున్నది. కంకులుపడు సమయము వచ్చినది. మీ యనుగ్రహము వలన మంచిగ పండిన పండవచ్చును. నా ప్రార్థన ఒకటి గలదు. ఏమన తమరు నా యందు దయయుంచి మా పొలము తమ పాదధూళితో పవిత్ర మొనర్చిన సంతోషించెదనన నాతని భక్తికి సంతసించి అతనితో కలసి అతని పొలము సమీపించి పొలము చూచి ఓరీ భక్తుడా! నేనొకటి చెప్పదలచితిని. చేసెదవాయని యడిగిరి. అప్పుడు వాడు స్వామీ! మీరు నాకు గురువులు. మీ వాక్యము నాకు ప్రమాణము. మీరు ఏమి చెప్పిన అటుల నాచరించుటకు సంసిద్ధుడను గాన సంశయ ముంచక నేనేమి చేయవలయునో అజ్ఞాపింపుడనెను.

Scanned by CamScanner

గురుమూర్తి అతనితో ఓరీ! నేనిప్పుడు సంగమమునకు వెళ్ళుచున్నాను. మధ్యాహ్నమునకు తిరిగి మఠమునకు భిక్షకు పోవుదును. ఇంతలో నీవు నీ పొలమును మొత్తము మొదటికి కోసివేయుము అని చెప్పి గురుమూర్తి సంగమమునకు వెళ్ళిరి.

ఆ శూద్రభక్తుడు మనస్సులో గురువాక్యమే నాకు ప్రమాణము గాన వారు చెప్పినట్లు చేయుటయే నా ధర్మమని నిశ్చయించుకొని గ్రామములోనికి పోయి క్షేత్ర యజమానితో తనకు కౌలుపత్రము వ్రాసియిమ్మన నతడు ఈ సంవత్సరము పైరు అధికముగ పండవచ్చును కాన నిరుటివలె నేను వ్రాసి యివ్వనన శూద్రుడు యజమానితో వెనుకటికన్న రెండు రెట్లు ధాన్యమిచ్చెద నాకు పత్రము వ్రాసియిండన వాడు అటులే వ్రాసి యిచ్చెను. యజమానివలన ప్రమాణపత్రము తీసికొని కూలీలను పిలుచుకొనివెళ్ళి వారలతో పొలమును కోయించ నారంభించెను. ఈ విషయము తెలిసికొని అతని ద్వారా పుత్రాదులు నిషేధించరాగా వారల రాళ్ళతో గొట్టి వెళ్ళగొట్టెను. వారు క్షేత్రయజమాని వద్దకు వెళ్ళి కాపువానికి పిచ్చిఎక్కినది. ఎవరో సన్యాసి చెప్పినాడని నెలలో పంటకు వచ్చుపైరును మొదటికి కోసి వేయించుచున్నాడు. అటుల చేయవద్దని మేము ఆటంకపరచబోగా మమ్ముల రాళ్ళతో గొట్టుచున్నాడు. అని చెప్ప నాక్షేత్రపతి వారలతో నేనేమి చేయగలను. నాకు పత్రము వ్రాసియిచ్చినాడు అని చెప్పియు అటుల చేయవద్దని చెప్పుటకు తన సేవకుని పంపెను. అతను వెళ్ళి యజమాని



పంపగా వచ్చితిని. పొలము కోయించ వద్దని నిషేధించ నా శూద్రుడు నేను వెనుకటికన్న రెట్టింపు ధాన్యమిచ్చెదనని పత్రము వ్రాసియిచ్చితిని. యజమానికి భయమున్న నా యింట ధాన్యముగలదు. నేడే ధాన్యము కొలిచి యిచ్చెద. అట్లు కానిచో నా ఎద్దులనైన నతనికిచ్చెద. నేను కోయించుట మాననని చెప్ప

Scanned by CamScanner

నానౌకరువెళ్ళి కాపువాని మాటలను క్షేత్రపతితో చెప్పెను. క్షేత్రపతి కాపువానియింట ధాన్యము సమృద్ధిగ గలదని తెలిసియున్నందున నతడు ధైర్యముతో నేమియైన కానిమ్మని యనుకొనెను.

శూద్రుడు తన పొలమంతయు గురువు చెప్పినటుల కోయించి గురుమూర్తి రాకకై నిరీక్షించుచుండ మధ్యాహ్నము గురుమూర్తి సంగమము నుండి వచ్చుచుండ నెదురేగి నమస్కరించి వారితో స్వామీ! మీ యాజ్ఞ ప్రకారము పొలము కోయించితినన గురుమూర్తి అతనితో ఓరీ! నేను పరిహాసమున కట్లంటిని. నీవు నా మాటలనమ్మి అట్లెందుకొనర్చితివన స్వామీ! మీ వాక్యమే నాకు కామధేనువు నాకెట్టి సంశయములేదు. అన నతని నిష్ఠకు గురుమూర్తి సంతసించి ఓరీ చింతపడకుము నీకే అధిక ఫలము సిద్ధించును. అని ఆశీర్వదించి మఠమునకేగిరి.

గురుభక్తుడైన శూద్రుడు ఇంటికిపోగా గ్రామస్థులందరు వచ్చి మూఢుడవై పొలము కోయించితివెందులకు అనిరి. భార్య ఏడువసాగెను. శూద్రుడు అందరిని ఓదార్చి చింతించకుడు నేను మూఢుడనుగాను. గురువాక్యము కామధేనువు. వారి అనుగ్రహముండిన ఒక గింజకు వెయ్యి గింజలురాగలవు. మీరు మూఢులుగాన గురుమూర్తి మహిమనెరుంగరు. గురుమూర్తి నరుడుకాడు. శివుడు. గురుకృపకు పాత్రుడైనవానికి దైన్యమెన్నడు నుండదు. అని దూరదృష్టిగలవాడుగాన భార్యాపుత్రుల గ్రామస్థుల

Scanned by CamScanner

నోదార్చెను. ఇట్లుండ ఒకవారము దినములు గడిచెను. ఇంతలో ఒక సుడిగాలివీచి గ్రామములోని పైరంతయు నేలవాలెను. సూర్యుడు మూలా నక్షత్రములో ప్రవేశించుటచే అఖండమైనవర్షముచే పైరులన్నియు నీటమునిగి కుళ్లిపోయెను. శూద్రుని పొలము ముందుగనే కోయబడెనుగాన వర్షముతగ్గి భూమి ఆరినకొలదియు అతనిపొలములో కోయబడిన మొదళ్ళనుండి అద్భుతముగ నొక్కొక్కదానికి పదిపదకొండు అంకురములు బయలువెడలెను. కొద్దిరోజులలో నతని పొలము పైరుచే క్రిక్కిరిసి నేత్రములకు ఆనందకరముగ నుండెను. గ్రామస్థులందరు ఆశ్చర్యచకితులైరి.

శూద్రునిభార్య తన పొలము పైరుతో నిండియుండుట చూచి ఆనందమునొంది భర్తను సమీపించి. పాదములకు నమస్కరించి ఓ ప్రాణనాథా! నేను అజ్ఞానినై మిమ్ములను గురుమూర్తిని అనరాని మాటలాడి నిందించితి క్షమించుడని ప్రార్థించెను. భార్యాభర్తలిరువురు క్షేత్రదేవతకు పూజ లొనర్చి గురుమూర్తిని సమీపించి భక్తితో పూజించిరి. గురుమూర్తి ఏమి కారణము? ఎందులకు అకస్మాత్తుగవచ్చి నాకు పూజచేసెదరన శూద్రుడు భక్తితో స్వామీ! జయజయ. మీరు మాకు కులదేవతలు. మీరు కామధేనువులై యున్నారు. మీవాక్యము అమృతము మీ పాదము చింతామణి మామనో రథము నెరవేరెను. మీరే మాకు శరణు. భక్తవత్సల! మీ బిరుదావళులు మా విషయములో

సార్థకములయ్యేను. అని చెప్పుచు భార్యాభర్తలిద్దరును స్వామివారి పాదములమీదపడి నమస్కరించిరి, పూజించి నీరాజనమిచ్చిరి స్వామివారు సంతసించి మీరు అఖండైశ్వర్యము నొందగలరని ఆశీర్వదించిరి. గురుమూర్తి ఆజ్ఞనొంది శూద్రదంపతులు వారిగృహమునకు వెళ్లిరి.

ఒక నెలరోజులలో పైరుపెరిగి కంకులు అద్భుతముగ బయలువెడలెను. గురుమూర్తి అనుగ్రహమువలన నాశూద్రునికి వెనుకటి సంవత్సరముకన్న నూరురెట్లుగ ధాన్యముపండెను. శూద్రుడు సంతోషముతో ధాన్యము సిద్ధపరచి క్షేత్రయజమానిని సమీపించి అతనితో నీ సంవత్సరము నాకు ధాన్యము అధికముగ పండెను. అందులోసగము మీకిచ్చెదనన అతను వానితో ధర్మహానివలదు. నీవు గురుభుక్తుడవు. గురుప్రసాదము వలన వచ్చిన దానిని నీవే అనుభవించుము. అని చెప్పెను. శూద్రుడు ఇంటికివచ్చి యజమానికి ఇవ్వవలసినది యిచ్చి బ్రాహ్మణులకు సహితము తనధాన్యము పంచిపెట్టెను. అది మొదలు గురుమూర్తి కృపవలన శూద్రుడు శ్రీమంతుడై సుఖముగ నుండెను.

ఓ నామధారకా! చిత్రమైన గురుచరిత్రను వింటివా! గురుమూర్తి యందు ధృఢభక్తిగలవారి కెన్నడును దైన్యముండదని గ్రహించుము. సర్వాభీష్టప్రదమైన గురుచరిత్రనెవ్వరు నిత్యము భక్తితో పఠింతురోవారి గృహమునలక్ష్మి తననైసర్గిక చాంచల్యమును విడనాడి

Scanned by CamScanner

స్థిరనివాసమొనర్చును. కాన భావికులు నిత్యము గురుసేవచేసిన ఐహికాాముష్మిక సుఖమును సంపదను పొందగలరు.

ఇది గురుచరితమున నలుబది ఎనిమిదవ యధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

"సమస్త సంశయములను ద్రోసిపుచ్చి, సుస్థిరచిత్తులై మీ గుర్వాజ్ఞను బాలింప కంకణముగట్టుకొనుడు! అస్ఖలిత బ్రహ్మచర్యము నవలంబింపుడు. ఇదియే పారమార్థిక జీవనరహస్యము హనుమంతుని గనుడు, అతదెట్టి భగవత్సేవకుడో! ఆదర్శమూర్తియో, తనయఖండ బాహు బలముచే రావణుని, రాక్షససైన్యములను హాహాకారమెత్తింప గల్గిన మహావీరుడాతడు. మరియొక వైపున రామపద పంకజార్చకులలో నద్వితీయుడు నాతడే, రామచంద్రుని సేవించుటయే, యాతని జీవితేచ్ఛ. అందులకై యాతడు తనజీవితము ధారపోయ సమకట్టెను. బ్రహ్మపదప్రాప్తిని సహితము లక్షింపలేదాతడు అట్టి నిశ్చలమైన భక్తియే దేశమున కిపుడావశ్యకము"

- "శ్రీవివేకానందస్వామీజీ"

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

నలుబది తొమ్మిదవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

నామధారకుడా సిద్ధముని పాదములకు నమస్కరించి చేతులు జోడించి ఇట్లు ప్రశ్నించుచున్నాడు.

త్రిమూర్త్యవతారమైన గురుమూర్తి భారతదేశమున నెన్నియో క్షేత్రములుండ గంధర్వనగరముననే చాలాకాలము నివసించుటకు ఏమికారణము? దయయుంచి ఆక్షేత్రమహాత్మ్యమును నాకు సమగ్రముగ సెలవిండని ప్రార్థించ సిద్ధముని ఇట్లు చెప్పుచున్నాడు. శ్రోతలారా! శ్రద్ధతో గంధర్వనగర మహిమను వినుడు.

ఒక సంవత్సరము ఆశ్వయుజ బ॥ చతుర్దశి దీపావళి మహోత్సవము సమీపించెను. గురుమూర్తి శిష్యుల బిలిచి మనము కాశీ, గయా, ప్రయాగలను త్రిస్థలములకు యాత్రకు పోదమనిరి. శిష్యులు గురుమూర్తి వాక్యమువిని స్వామీ! మేము సకుటంబముగా వచ్చెదము. యాత్రకుతగిన సన్నాహము చేసికొందుమనిరి. అందుకు స్వామివారు నవ్వి మన గ్రామముననే కాశి గయా ప్రయాగలు

Scanned by CamScanner

కలవు. మీరు యాత్రకు వేరునేమియు ప్రయత్నము చేయనవసరములేదు. రండని స్వామివారు శిష్యసమేతముగ సంగమమునకు వెళ్లి స్నానమొనర్చి శిష్యులతో ఈ సంగమము ప్రయాగతో సమానము. భీమానదిలో అమరజానది కలియుటచే నీక్షేత్రము గంగాయమునలు కలసిన తీర్థరాజమువలె అంతటి మహిమకలది. ఇచ్చట అమరజానది ఉత్తర వాహినియగుచే నిదికాశీతో సమానము. ఈ క్షేత్రమున నెనిమిది తీర్థములు గలవు. ప్రత్యేకము ప్రతి తీర్థముయొక్క మహిమ ఎంతవారికి సమగ్రముగా చెప్పశక్యముకాదు అనిరి. స్వామివారి వాక్యము విని స్వామీ ! ఈ అమరజానది ఎట్లు ఉద్భవించెను. ఈనదికి అమరజానదియని పేరెందుకు వచ్చెనో సెలవిండని యడుగ గురుమూర్తి శిష్యులతో నిట్లు చెప్పుచున్నారు. శిష్యులారా! మంచి ప్రశ్న చేసితిరి. వినుడు.

పూర్వము జాలంధరుడను రాక్షసుడు దేవతలనందర యుద్ధమున పరాభవించెను. అనేకమంది దేవతలు అతనిచే సంహరింపబడిరి. ఇంద్రుడు చేయునదిలేక కైలాసమునకేగి ఈశ్వరునితో దేవా! జాలంధరునిచే దేవతలు సంహరింపబడిరి. నాస్వర్గస్థానమునుగూడ అతడు అపహరించెను. మేము రాక్షసులనంహరించినను వారిరక్తబిందువులలో నుండి అసంఖ్యాకముగ రాక్షసులు పుట్టి మాతో యుద్ధమొనర్చుచున్నారు. లోకమంతయు రాక్షసులచే వ్యాప్తమయ్యెనుగాన మిమ్ముల శరణు పొందుచున్నాను. దయయుంచి రాక్షసులసంహరించి మమ్ము

Scanned by CamScanner

కాపాడుడు. మరణించిన దేవతల తిరిగి యేయుపాయము చేతనయిన జీవింప జేయుడని ప్రార్థించెను. ఈశ్వరుడు కరుణించి రాక్షసుల దునుమాడ తాను రౌద్రరూపము దాల్చి బయలుదేరుచు ఇంద్రునకు అమృతరసపూరితమైన ఒక ఘటమును ఇచ్చిఇందలి అమృతమును మృతులైన దేవతల మీద ప్రోక్షించుము. వారలు బ్రతుకగలరని చెప్పెను.

ఇంద్రుడు అందలి అమృతమును మృతులైన దేవతల మీద చల్లవారు జీవించిరి. మిగిలిన అమృతము ఇంద్రుని హస్తముననున్న ఘటమునుండి భూమిపైపడెను. అదియే మహాప్రవాహమై అమరజా యను నదిరూపమున ప్రసిద్ధిగాంచినది. ఇట్టినది యందు ఎవ్వరు భక్తితో స్నానమొనర్చెదరో వారికి కాలమృత్యువులేదు. ఇక అపమృత్యువు ఎట్లురాగలదు. ఈనదిని స్నానమొనర్చిన దుఃఖములు రోగములు బ్రహ్మహత్యాది పాతకములు నశించును. ఇట్టి సంజీవినీ నది భీమా నదితో కలిసి సంగమమయ్యెనుగాన నీక్షేత్రము ప్రయాగతో సమమని వేరుగ చెప్పనవసరములేదు. వైశాఖ, కార్తీక మాఘమాసము లందిచ్చట స్నానమొనర్చువారు ఇహలోకమున సుఖమునొంది అంతమున మోక్షమునొందుదురు. సూర్య చంద్ర గ్రహణములందు, సంక్రాంతులు, పర్వకాలములు ఏకాదశి మొదలగు తిథులందు స్నానముచేయువారు. అనంత ఫలము నొందగలరు. ఘటించిన సర్వకాలములందును స్నాన మొనర్చుట ప్రశస్తము.

Scanned by CamScanner

ఇవ్విధమున గురుమూర్తి శిష్యులతో నమరజానది మహాత్మ్యమును చెప్పి అచ్చటికి ఉత్తరముగ కొలది దూరముననున్న అశ్వత్థవృక్షము వద్దకు శిష్యసమేతముగ వచ్చి శిష్యులారా! ఈ అశ్వత్థము కల్పవృక్షము. ఇచ్చటి తీర్థము మనోహరతీర్థమనబడును. ఈ తీర్థమున స్నానమొనర్చి అశ్వత్థమునకు పూజలు ప్రదక్షిణములు చేయువారికి వారి మనోరథములన్నియు నెరవేరగలవు. నేనెప్పుడు నీఅశ్వత్థవృక్షమందు నివసించెద. నన్ను ఎవ్వరు నీ అశ్వత్థ వృక్షమందు ధ్యానించి పూజింతురో వారికి ఈ కలియుగమందును దర్శన మిచ్చెద. అని చెప్పి అచటనున్న సంగమేశ్వర శివాలయమునకు శిష్యుల తీసికొనిపోయి వారితో శ్రీశైలమున మల్లికార్జునునివలె నీక్షేత్రమున సంగమేశ్వరుడు భక్తులకభీష్టములివ్వ సమర్థుడు.

ఓ శిష్యులారా! ఈశ్వరునకు ప్రదక్షిణ మొనర్చువారికి అనంతఫలము సిద్ధించును. ప్రథమమున నందీశ్వరునకు నమస్కరించి అచ్చటినుండి చండీశ్వరుని వద్దకు పోవలెను. చండీశ్వరునకు నమస్కరించి అచ్చటినుండి మరలి సవ్యముగ నందీశ్వరుని చూచి అచ్చటనుండి సోమసూత్రము సమీపించి తిరిగి నందీశ్వరునివద్దకు వచ్చి అచ్చటినుండి సోమసూత్రము చండీశ్వరుని దర్శించి శివుని వద్దకు రావలెను. ఇట్లు చేయు ప్రదక్షిణము శివప్రదక్షిణమనబడును. ఇట్లు మూడు ప్రదక్షిణములొనర్చుటచే పాపములన్నియు పోగలవు. నందీశ్వరుని వృషణములమీద నెడమచేతినుంచి కుడిచేతి అంగుష్ఠతర్జనులతో

Scanned by CamScanner

నందియొక్క రెండు కొమ్ముల స్పృశించి మధ్యనుండి శివుని చూడవలయును. ఇట్లు శివుని దర్శించువారు పుత్రపౌత్రాభివృద్ధిని, ధనధాన్య సమృద్ధిని గూడ నొందగలరు. అని ఇట్లుసంగమేశ్వరుని మహిమ చెప్పి శిష్యులతో గూడ అచటికి కొలదిదూరమునగల వారణాసియను తీర్థము సమీపించి శిష్యులతోనిట్లనెను. ఈ తీర్థము ఇచ్చటికి అర్ధక్రోశమునగల నాగేశమను గ్రామమునుండి బయలుదేరెను. దాని వృత్తాంతము చెప్పెదవినుడు.

పూర్వము భరద్వాజగోత్రపు బ్రాహ్మణుడొకడు గలడు. అతడు గొప్ప విరాగియు శివభక్తుడు అగుటచే లోకమునకు పిచ్చివానివలె దేహస్మృతిలేక ఆనందముతో తిరుగుచుండును. అతనికి ఈశ్వరుడనియు, పాండురంగడనియు నిద్దరు సోదరులు కలరు. సోదరులిద్దరును ఒక సమయమున కాశీయాత్రచేయ సంకల్పించి ప్రయాణమగుచు విరక్తుడై అంతర్ముఖుడైయున్న తమసోదరునితో ఓ పిశాచమా! మాతోకాశీవచ్చెదవా! అని యడిగిరి. పామరులకు బ్రహ్మవిదులు పిశాచములవలెను. పిచ్చివారివలెను గోచరించుట సహజము. సోదరులవాక్యములు విని ఆ బ్రహ్మ విదుడు విశ్వేశ్వరుడు నావద్దనేగలడనెను. అప్పుడు సోదరులు ఇచ్చటనే విశ్వేశ్వరుడున్న కాశీకిపోవలసిన పనిఏమి? నీవిచ్చట శివునిచూపగలవా? అని అడిగిరి. అప్పుడతను స్నానమొనర్చి శివునిధ్యానింప నచ్చట శివుడు ప్రత్యక్షముగ నావిర్భవించెను. ఆ భక్తుడు శివా! నన్ను అనుగ్రహించి ఈ క్షేత్రము కాశీక్షేత్రముగ

Scanned by CamScanner

నొనర్చుమన ఈశ్వరుడు సంతోషించెను. అచ్చట మణికర్ణిక గుండము ఏర్పడెను. కాశీక్షేత్రమందలి చిహ్నాము లన్నియు నచ్చట అగుపడెను. అదిచూచి అతని సోదరులు ఆశ్చర్యపడిరి. అప్పుడతను మీకు కాశీకిపోనవసరములేదు. ఇచ్చట స్నానమొనర్చుడు. విశ్వేశ్వరుని పూజించుడు. నా పేరుగోస్వామియందురు. మీరు ఇచ్చట శివుని పూజించుడు. మీరుపండరీపురమువెళ్లి అచ్చట ఆరాధ్యులను పేరుతో పండరీనాథుని పూజించుడు. ప్రతి సంవత్సరము ఇచ్చటకు వచ్చి ఈశ్వరుని పూజించుచుండుడని తన సోదరులకు ఆజ్ఞఇచ్చెను. అప్పటి నుండియు ఈక్షేత్రమువారణాసీ తీర్థమనుపేర ప్రసిద్ధిగాంచినది. ఈ తీర్థము భీమానదిలో కలియుటచే నీక్షేత్రము కాశీక్షేత్రముతో సమానముగాన నిచ్చట స్నానమొనర్చుడని గురుమూర్తి చెప్ప శిష్యులందరు స్నానమొనర్చి శివుని పూజించిరి. అచ్చటనుండి గురుమూర్తి శిష్యులతో కలసి కొలదిదూరమున నున్న పాపవినాశమను తీర్థమునకు వచ్చిరి. ఏ తీర్థము స్నానమాత్రము చేతనే అగ్ని తృణరాశిని దగ్ధమొనర్చురీతిని సమస్త పాపరాశుల దగ్ధమొనర్చునో అట్టి తీర్థమును వారు శిష్యసమేతులై వచ్చుసరికి స్వామివారి పూర్వాశ్రమపు సోదరి రత్నాబాయి అచ్చటకు వచ్చెను. స్వామివారు ఆమెతో నీవునన్ను దర్శింపవచ్చితివి. నీవు పూర్వముచేసిన పాపముల తెలిసి కొంటివా. యనిరి. అప్పుడామే స్వామివారి పాదములకు నమస్కరించి స్వామీ! అజ్ఞానురాలను, మూఢురాలను. పూర్వజన్మమునుగుర్తెరుగు శక్తినాకెక్కడిది. తమరు సర్వజ్ఞులుగాన నా పూర్వార్జితమును చెప్పిన తెలిసికొందుననెను.

Scanned by CamScanner

స్వామివారు ఆమెతో నీవు పూర్వజన్మమున ఒక పాపమొనర్చితివి. అదియేమన ఒకపిల్లి నీళ్ళకాగులో నైదు పిల్లలపెట్టెను. నీవు చీకటిలో తెలియక కాగులోనీరుపోసి కాచుటచే నా అయిదు పిల్లికూనలు మరణించెను. ఇంకను కొన్ని పాపములు చేసితివి. అవి నేనిదివరకే నీకు తెలిపితిని. ఆ మాట వినుట తోడనే ఆమె శరీరము కుష్ఠురోగముచే వ్యాప్తమయ్యెను. ఆమె భయపడి స్వామివారికి నమస్కరించి గురునాథ దయాబ్ధే! రక్షించుడు. పాపనివృత్తి కాంక్షించియే మీదర్శనార్థము వచ్చితిననెను. ఆమె వాక్యమువిని ఆమెతో నీవు ఈ పాపఫలము ఈ జన్మలో ననుభవించెదవా! లేక వచ్చు జన్మలో ననుభవించెదవా! అనిఅడిగిరి. స్వామీ, నాకు జన్మ రాహిత్యమే కావలెను. నాకిక జన్మలేకుండ చేయుడని ప్రార్థించెను. అప్పుడు స్వామివారు కరుణించి ఆమెతో నీవు ఈ పాపనాశన తీర్థమున స్నానమొనర్చుము. నీపాపము నశించును. నీవిచ్చటనే నివసించి నిత్యము ఈపాపవినాశన మందు స్నానమొనర్చుచుండుము. ఈ తీర్థమున స్నానమొనర్చుటచే సప్తజన్మార్జిత పాపములే భస్మములు కాగలవు. నీ కుష్ఠురోగము నశించు విషయములో సంశయమేలయనిరి. స్వామివారి వాక్యము విని ఆమె ఆ తీర్థమున స్నానమొనర్చగా కుష్ఠురోగము తత్క్షణమే నివర్తించెను. ఈ విషయము నేను స్వయముగ చూచితినని సిద్ధముని నామధారకునితో చెప్పెను.

రత్నావతియు పాపవినాశన తీర్థమహాత్మ్యమున కచ్చురువంది

Scanned by CamScanner

అచ్చటనే మకాము నిర్మించుకొని నిత్యము అచ్చట స్నానమొనర్చుచు జీవితమును ధన్యమొనర్చుకొనెను. అటుమీద గురుమూర్తి అచ్చటకు మరికొంత దూరముననున్న కోటితీర్థమునకు వచ్చి శిష్యులతో జంబూద్వీపమున నెన్ని తీర్థములుగలవో అన్ని తీర్థములును ఈ తీర్థమున గలవు. కాననే దీనికి కోటితీర్థమని సార్థకనామధేయము వచ్చెను. సూర్యచంద్రగ్రహణములు, పూర్ణిమ, అమావాస్య, సంక్రాంతులు ఇట్టి పుణ్యకాలములందిచ్చట స్నానమొనర్చిన అనంతఫలమువచ్చును. ఇచ్చట చేయబడిన గోదానము మొదలగు దానములు కోటిదానములఫలమొసంగును. అని గురుమూర్తి శిష్యులతో చెప్ప శిష్యులు అచ్చట స్నానదానము లాచరించిరి. గురుమూర్తి అచ్చటనుండి శిష్యుల రుద్రపాదమను పేరుగల తీర్థమునకు గొనివచ్చిరి. శిష్యులతో ఇచ్చట రుద్రపాదముల నర్చించుటచే కోటి జన్మార్జిత పాపములు గూడ నశించును. ఈ తీర్థముగయతో సమము అని చెప్పి అచ్చటనుండి శిష్యుల చక్రతీర్థమునకు గొనివచ్చిరి. అచ్చట కేశవ దేవాలయము గలదు. శిష్యులతో నీతీర్థమున స్నానమొనర్చి కేశవుని పూజించువారు జ్ఞానవంతులగుదురు. ఈతీర్థమున వేయబడిన అస్థులు (ఎముకలు) చక్రాంకితములగును. ఈ తీర్థము ద్వారకతో సమమని చెప్ప శిష్యులచ్చట స్నానదానము లాచరించిరి. అచ్చటనుండి గురుమూర్తి శిష్యులను గ్రామమునకు పూర్వభాగముననున్న మన్మథతీర్థమునకు గొనివచ్చిరి. అచ్చట కల్లేశ్వరుడను శివాలయము గలదు.

Scanned by CamScanner

ఈకల్లేశ్వరుడు శ్రీశైల మల్లికార్జునునితోడను, గోకర్ణమందలి మహాబలేశ్వరునితోడను సముడని శిష్యులతో చెప్పిరి. ఈ మన్మథ తీర్థమున స్నానమొనర్చి కల్లేశ్వరుని పూజించువారు అష్టఐశ్వర్యములతో తులతూగగలరు. శ్రావణమాసమున అఖండాభిషేకము కార్తీకమాసమున దీపమాలికలచే కల్లేశ్వరుని పూజించుటచే అక్షయమగుపుణ్యము లభించును. అని ఈ విధమున నాదినమున శిష్యులకు గణగాపురమునందలి అష్టతీర్థముల నెరుక పరచిరి. శిష్యులందరు నానందభరితులైరి. స్వామివారితో మేమిచ్చట నివసించియు ఇంతకాలము వరకు ఈ క్షేత్రమహిమను గుర్తెరుగమైతిమి. తమకృపచే నేటికి తెలిసికొంటిమి అని చెప్పి ఆ దినమున శిష్యులందరు గొప్ప ఉత్సవముతో స్నానదానము లాచరించిరి. బ్రాహ్మణ సమారాధనచేసిరి. ఇవ్విధమున గురుమూర్తి శిష్యుల కృతార్థులగావించుచు గంధర్వపురమున నివసించిరని సిద్ధమునినామధారకునకు చెప్పెను.

ఇట్లు గురుచరితమందు నలుబది తొమ్మిదివ
అధ్యాయము సమాప్తము.

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

తన పూర్వాశ్రమ భగినియైన రత్నాబాయిని పాపవినాశన తీర్థము యొక్క మహిమచే కుష్ఠరోగమునుండి విముక్తురాలను చేయుట.

Scanned by CamScanner

శ్రీ గురుచరితము

ఏబదియవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

సిద్ధముని నామధారకునితో ఓ నామధారకా! నీకు ఈ గురుచరిత్రమందు (9) వ అధ్యాయమున ఒక రజకుడు గురుమూర్తి అనుగ్రహమునకు పాత్రుడైన విషయము, అతనిని గురుమూర్తి రాబోవు జన్మమున నీవు మ్లేచ్ఛకులమున చక్రవర్తివై జన్మింపుమని ఆశీర్వదించిన విషయము నీవు వినియుంటివి. వాడు గురుమూర్తి ఆజ్ఞ ప్రకారము వైధూర్యనగర (బీదర్) మున మ్లేచ్ఛకులమున రాజై జన్మించెను. అష్టైశ్వర్యములతో తులతూగుచు పుత్ర పౌత్రాదులతో సమేతుడై జాతిహీనుడైనను పూర్వ సంస్కారమునుబట్టి పుణ్యకర్మలందును దానధర్మములందును ఆసక్తి కలవాడై యుండెను. ఇంతియకాక బ్రాహ్మణులందు భక్తిగలవాడై దేవాలయములకు తీర్థక్షేత్రములకు నుపద్రవముచేయక చక్కగ రాజ్యమేలుచుండెను. అతని పురోహితులు రాజుతో ఓ రాజా! నీవు మ్లేచ్ఛుడవు అయినను హిందువుల ద్వేషింపక వారలతో మైత్రిచేయుచున్నావు. ఇట్లు చేయుట మనజాతికి విరుద్ధము.

Scanned by CamScanner

అట్లొనర్చిన నీకు పాపము రాగలదు. ఎవ్వరిధర్మము ప్రకారము వారు నడువవలయును. హిందువులు తెలివిలేనివారు గాననే రాతిబొమ్మలను కట్టె బొమ్మలను దేవతలని కొలుచుచుందురు. గోవు నీరు నిప్పులను గూడ దేవుడని కొలుచుచుందురు. నీవిక మీద మ్లేచ్ఛధర్మము ప్రకారము నడచుటమంచిదని హితబోధచేయ ఆ మ్లేచ్ఛరాజు తనమ్లేచ్ఛ స్నేహితులతో నిట్లనుచున్నాడు.

మీరు చెప్పినది సరికాదు. దేవుడు ప్రతి అణువునందును తృణము నందును. సర్వత్రకలడు. పరమేశ్వరుడు తనసంకల్పముతో నీజగద్రూపమై ప్రతివస్తువునందును లోపల నంతర్యామియై ఇమిడియున్నాడు. గోవులు వేరైనను పాలు ఒకటియైనటుల ఆభరణములు వేరుగనున్నను సువర్ణమొక్కటియైనటుల జగత్తులోని పదార్థములు వేరువేరుగ కనబడుచున్నను అన్నిటి యందును నున్న పరమాత్ముడొక్కడే. కుండలు వేరు వేరుగ నున్నను అందలి ఆకారమునకు భేదములేదుగదా! నామరూపాత్మకమైన జగత్తంతయు సూత్రము మీద మణులున్నటుల పరమాత్మమీద ఓతప్రోతమైయున్నది. జాతులు వేరైనను అన్ని జాతులచే నారాధింపబడు దేవుడొక్కడే అట్టి దేవుడు ఆకాశమువలె సర్వవ్యాపకుడు. అట్టి నిరాకారమై సర్వవ్యాపకమైన పరమాత్మను తెలిసికొనుటకు చిత్తశుద్ధి అవసరముగాన చిత్తమును నిలుపగలందులకు గాను హిందువులు, విగ్రహములను, గోవులను పూజింతురు. వారుగూడ చిత్తశుద్ధి గలిగిన తరువాత

Scanned by CamScanner

విగ్రహారాధనమాని నిరాకారమైన తత్వమునే ధ్యానింతురు. వారివారి భావనను బట్టి భగవంతుడు వారివారికి ఫలముల నొసంగును. భగవంతునకు అందరును సమానముగాన మీరు ఇకమీద హిందువుల దూషింపకుడు. ఎవ్వరికి ఏ ధర్మము విహితమోవారు ఆధర్మము నాచరించుటవలన శ్రేయస్సునేపొందెదరు ఎవరిమతము ప్రకారము వారునడచుకొనవలెనని తనపురోహితులకు హితముచెప్పితాను యథాపూర్వముగ దేవబ్రాహ్మణభక్తిగలవాడై పుణ్యకర్మల నాచరించుచుండెను. ఇట్లుండ ఆ మ్లేచ్ఛరాజు రాజ్యమేలుచుండ దైవయోగముచే నతని తొడమీద నొకవ్రణము లేచుట సంభవించెను. ఎన్నియోచికిత్సలు చేసిరిగాని వ్రణబాధ తగ్గకపోగా దినదినమునకు ఎక్కువగుచుండెను.

ఇట్లుండ గంధర్వనగరమున గురుమూర్తి సర్వజ్ఞులుగాన మ్లేచ్ఛ రాజు తనదర్శనమునకు రాగలడు. అతడు వచ్చిన బ్రాహ్మణులకు బాధ కలుగును. నా అవతార ప్రయోజనము పూర్తి అయినది, కలియుగమగుటచే నేను అంతర్ధానమొందుటయే ఉచితము లేనిచో నికమీద మ్లేచ్ఛులుగూడ నాదర్శనార్థము రాగలరు. బహుధాన్య సంవత్సరము బృహస్పతి సింహరాశిలోనికి రాబోవుచున్నాడు గాన గౌతమీ తీర్థయాత్ర యను మిషతో నేను గణగాపురము వదలి వెళ్లెద నని భావించి శిష్యులతో నేనిచ్చటనుండిన ఇక మీద మ్లేచ్ఛులు గూడ నా వద్దకు వత్తురు. అందుచే మా ధర్మములకు కష్టము రాగలదు. కాన నేను గౌతమీ

Scanned by CamScanner

నదికియాత్రగ పోదలచితిని అనిరి. శిష్యులు గురుమూర్తి వాక్యమువిని ఏమి చేయవలయునో తోచక మ్లేచ్ఛులు వచ్చినను శ్రీదత్తదేవుడే తమను రక్షించగలడని నమ్మకముతో నుండిరి.

మ్లేచ్ఛరాజు వ్రణముచే బాధపడుచుండెను. ఎన్ని చికిత్సల చేసినను ప్రయోజనము లేకపోయెను. అప్పుడు రాజు బ్రాహ్మణుల పిలిచి నాకీవ్రణము తగ్గు ఉపాయమేమియైన నుండిన చెప్పుడని ప్రార్థింప బ్రాహ్మణులు అతనితో నిట్లను చున్నారు.

ఓ రాజ! వినుము పూర్వజన్మములో చేసిన పాపముల వలననే వ్యాధులువచ్చును. తీర్థయాత్రలు, దేవతలపూజలు, దానములు ఆచరించుటచేత, వ్యాధులు పోగలవు. సత్పురుషుల దర్శనముచే అరువది (60) జన్మల పాపములుగూడ నశించ గలవు. నీవు సత్పురుషుల దర్శించితివేని నీ పాపము నశించును. నీ వ్రణము ఉపశమించి నీకు ఆరోగ్యము వచ్చుననిరి. బ్రాహ్మణ వాక్యములు విని భక్తితో ఓ మహాత్ములారా! నేను మ్లేచ్ఛుడనని ఉపేక్షించకుడు. నేను మీసేవకుడను. పూర్వజన్మములో నేను గురుసేవ చేసియుండుట చేతనే ఈ జన్మలో రాజునైతిని. పాపవశమున మ్లేచ్ఛ కులమున జన్మించితిని. మహాత్ముల దర్శనము వలన ఎవ్వరికైన రోగనివృత్తి అయ్యేనా! నాకు విశ్వాసము కలుగ గలందులకు ప్రశ్నించుచున్నాను అని రాజు అడుగ నా బ్రాహ్మణులు అతనితో నీ ప్రశ్నలకు రహస్యస్థలమున సమాధానము చెప్పెదము

Scanned by CamScanner

నీవు ఏదియో ఒక నిమిత్తమును కల్పించుకొని మీ నగరసమీపమున పాప వినాశనమను తీర్థముకలదు. అచ్చట ఒంటరిగ రమ్ము. అచ్చట నీకు సత్పురుష దర్శనము వలన గలుగు ఫలమును తెలియపరచెదమనిరి.

రాజుబ్రాహ్మణుల వాక్యము శిరసావహించి ఒకదినమున పరివారమును విడనాడి ఒంటరిగా పాపవినాశన తీర్థమునకేగి అచ్చట స్నానమొనర్చి కూర్చుండెను. అప్పుడు ఒక బ్రాహ్మణయతి అచ్చటకు వచ్చెను. రాజు ఆ యతికి నమస్కరించి తన వ్రణముచూసి అది శమించు నుపాయమేమియైన నుండిన చెప్పుడని వినయముతో ప్రార్థింపనాయతి ఆ రాజుతో నిట్లనుచున్నాడు. ఓ రాజా! వినుము సాధువుల దృష్టిపడిన మాత్రముననే నీవ్రణము శమించి నీకు ఆరోగ్యము కలుగును. ఇందుకుగాను నీకొక ఇతిహాసమును చెప్పెద వినుము.

పూర్వము అవంతినగరమున నొక దురాచారుడగు బ్రాహ్మణుడుండెను. అతను జాతికి బ్రాహ్మణుడైనను బ్రాహ్మణధర్మమును విడనాడి పరస్త్రీలోలుడై స్నానసంధ్యాదుల త్యజించి దురాచారుడై పింగళయను వేశ్య యింటనే నివసించుచు అచ్చటనే భుజించుచు అహోరాత్రులు దానితో క్రీడించుచుండెను. ఇట్లుండ ఋషభుడను నొక మహాయోగి దైవయోగమున నొకదినము సాయంకాలమునకు ఆ పింగళ యింటివద్దకురాగా

Scanned by CamScanner

నానీచ బ్రాహ్మణుడు ఆ ఋషికి ప్రణమిల్లి ఆహ్వానమొనర్చి ఇంటిలోపలికి గొనిపోయి ఆసనమున కూర్చుండబెట్టి షోడశోపచారములతో వేశ్యాసమేతుడై పూజించి, ఆ ఋషీశ్వరుని పాదతీర్థమును తానును ఆవేశ్యయును గ్రహించి వారికి పక్వాన్నములతో భోజనమిడెను. అనంతరము వారి హస్తములు పాదుకలు కడిగి తుడిచి తాంబూలమిడి మంచిమృదువైన తల్పమున పరుండబెట్టి ఆవేశ్యయుతానును ఆ ఋషీశ్వరుని పాదసంవాహన మొనర్చిరి. ఇట్లువారిచే పూజింపబడి ఆరాత్రి వారియింట సుఖముగ నిద్రించి తెల్లవారుట తోడనే ఆఋషీశ్వరుడు యధేష్టముగా తన త్రోవను తాను పోయెను.

కొంతకాలమునకు ఆ బ్రాహ్మణుడు ఆవేశ్యయును వార్ధక్యమురాగా మరణించిరి. ఒక దినము మాత్రమే సాధు సేవచేసి పుణ్యవశమున ఆ బ్రాహ్మణుడు దశార్ణదేశమునకు రాజైన వజ్రబాహు మహారాజుయొక్క పెద్దభార్యయగు సుమతి గర్భమున ప్రవేశించెను. రాజు తనపెద్ద భార్యగర్భవతియైనందుకు కడుసంతసించి పుంసవనాది సంస్కారములను గొప్ప వైభవముతో గావించెను. ఇట్లుండ నారాజుయొక్క చిన్న భార్య తనకు సంతానములేక తన సవతికి సంతానము కలిగిన రాజుకు తనయందు ప్రేమతగ్గునని భావించి అసూయతో సుమతికి తీవ్రమగు గరళమును భోజనముతో కలిపి యొసంగెను. సుమతి శరీరమంతయు విషముతో వ్యాప్తమయ్యెను గాని దైవయోగమున

Scanned by CamScanner

మరణించకుండెను. నవమాసములు నిండ కష్టముతో ప్రసవించెను గాని బాలుడుగూడ విషము జీర్ణించుటచే తల్లివలెశరీరమంతయు విషవ్రణములు గలవాడై జన్మించెను వ్రణబాధతో నాబాలుడు రాత్రిందినములు నిద్రాహారములు లేక నేడ్చుచుండెను. రాజు, తన భార్యయు కుమారుడును విషవ్రణములతో దుఃఖపడుచుండుట చూచి చింతాక్రాంతుడై అనేక మంది వైద్యులపిలిచి ఎన్నియో చికిత్సల చేయించెను గాని విషవ్రణములు శమింపవయ్యెను. తల్లికి కుమారునకు గూడ వ్రణములనుండి చీము పురుగులు గూడ పడుచుండెను ఇట్లురాణియు బాలుడును కడుదుఃఖము ననుభవించుచుండిరి. నిద్రాహారములు లేక కృశించుచుండిరి. ఇట్లుండరాజు వారలచూచి "ఎన్నిచికిత్సలు చేయించినను వీరల వ్యాధి తగ్గుటలేదు ఏమిచేయుదు వీరలబాధచూచి సహించుటగూడ దుర్భరముగనున్నది. వీరు పూర్వజన్మమున మహాపాపమాచరించిరి. వారిపాపము వారు అనుభవించియే తీరవలయును. ఇక మీదవారల చూడజాలనని భావించి తన సూతుని పిలిచి అతనితో నీవు రాణిని ఆమెకుమారుని రథము మీద గొనిపోయి నరసంచారములేని కీకారణ్యమున వదలి రమ్మని యాజ్ఞాపింప నా సూతుడట్లేచేసివచ్చెను. నగర మందలి ప్రజలందరు రాజుచేసిన ఘోరకృత్యము చూచి హాహాకారము లొనరించి రాజును దూషించిరి. రాజు ఈ విషయమును ఇతర భార్యలతో చెప్ప వారు సంతసించిరి. రాజు ఇతర భార్యలతో సుఖించుచుండెను.

Scanned by CamScanner

రాణి బాలునితో సహాఅరణ్యములో అన్నోదకములు లేక ఎంతయో కష్టమునొందుచు నడచుటకు మార్గమైన లేనందున నటు నిటు ముళ్లకంపలలోను రాళ్లగుట్టలలోను మెల్ల మెల్లన తిరుగుచు వ్యాఘ్రములు సర్పములచూచి భీతిల్లుచు దప్పికయైనను త్రాగుటకు నీరు లేక బాధపడుచు దైవవశమున అరణ్యమార్గమున కొంతమంది వైశ్యులు గోవుల తోలుకొని పోవుచుండ వారల సమీపించి ఇచ్చట ఎక్కడనైనా ఉదకము దొరుకునాయని అడిగెను. అప్పుడు వారు ఈ సమీపముననే ఒక గ్రామము గలదు. మా వెంటరమ్ము అని ఆమెను వెంటనిడుకొని వారి గ్రామమున కామెను గొనిపోయిరి. ఆ గ్రామమును పద్మాకరుడను వైశ్యుడు పరిపాలించుచుండెను. అతడు పుణ్యాత్ముడు. దయాళువు నగుటచే నతడు రాణిని ఆదరించి ఆమె పూర్వవృత్తాంతము తెలిసికొని ఆమె నివాసమునకొక గృహమిచ్చి అన్నపానములు గూడ యథేచ్ఛగ నొసంగుచు పోషించుచుండెను.

కొంతకాలమట్లు జరుగుచుండెనుగాని వ్రణములు మాత్రము ఎన్ని చికిత్సలు చేసినను ఉపశమింపకుండెను. ఇట్లుండ నొకదినమున నామె కుమారుడు వ్రణపీడితుడై మృతినొందెను. అప్పుడు రాణి పుత్రుని మరణమును చూచి మూర్ఛనొంది లేచి పుత్రునిగూర్చియు, తన పూర్వస్థితిని స్మరించియు మిక్కిలి దుఃఖించెను. వైశ్యుని భార్యయు ఇతర స్త్రీలును ఎంతయో ఓదార్చిరిగాని ఆమెదుఃఖముశమింపదయ్యెను. హాకుమారా!

Scanned by CamScanner

భర్తయు బంధువులు గూడ విడనాడినను నిన్ను చూచి బ్రతుకుచుంటిని నన్నువదలి నీవెట కేగితివి! నీవునన్ను రక్షింతువనుకుంటిని. నీవు మరణించితివి. ఇక నాకు రక్షకులెవ్వరు ? నేనును ప్రాణము విడిచెద. అని ఇట్లు రాజు భార్య శోకించుచుండ నానగర మందలి వారందరును దుఃఖింప సాగిరి.

అట్టిస్థితిలో ఋషభయోగి ఆపిల్లవాడు పూర్వజన్మమున తనకు ఒక దినము రాత్రిచేసిన పరిచర్యను స్మరించి ఆబాలుడు మరణించి పడియున్న స్థలమునకు వచ్చెను. వైశ్యుడు ఆయోగీంద్రున కర్ఘ్యపాద్యముల నిచ్చి పూజించెను. అప్పుడా యోగియు వైశ్యునితో ఏమియు తెలియనివాడివలె ఆమె ఎవ్వరు? ఎందులకు ఏడ్చుచున్నది. అనియడుగ నావైశ్యుడు ఆమెవృత్తాంతమంతయు చెప్పెను. అప్పుడా ఋషభయోగి ఆమెను సమీపించి ఇట్లనెను.

ఓరాణి! ఎందులకు మూఢురాలవై శోకించెదవు! పుట్టున దెవరు చచ్చునదెవరు! ఆత్మకా పుట్టుక లేదు. చచ్చుటలేదు. ఆత్మ ఎవ్వరికి గోచరమగునదే కాదు. దేహమా? ఇది పాంచభౌతికము, పుట్టుటకు పూర్వములేదు మధ్యన కొంత కాలము నీటిలో తరంగ ఫేన. బుద్బుదములవలె కొంతకాలము కనబడి నశించును. పంచభూతముల చేరికవలన నేర్పడిన శరీరమందు జీవుడు సూక్ష్మశరీరసమేతు డైకర్మమునననుసరించి సంచరించి కర్మ తీరిన తోడనే దేహమును విడనాడును. అప్పుడు ఈ స్థూల శరీరము జడమైపడిపోవును. ఆత్మకు నాశమేలేదుగాన నీకు శోకము తగదు.

Scanned by CamScanner

జీవుడు ప్రకృతి గుణములకులోనై కర్మబంధములోపడి సత్వగుణమును బట్టి దేవత్వమును, రజోగుణమువలన మనుష్యత్వమును తమోగుణమువలన తిర్యక్త్వమును పొందును. ఎప్పుడు గుణములక తీతుడగునో అప్పుడు జీవుడు జన్మమరణ పరంపరల నుండి విముక్తి గాంచును. ఏ గుణము ప్రబలముగ నుండజీవుడు మరణించునో వచ్చు జన్మ ఆగుణముననుసరించియే వచ్చును. ఈ సంసారమున జన్మించు ప్రతిజాతియు సుఖదుఃఖములను, జన్మమరణములను కర్మననుసరించియే పొందుచుండును కోటికల్పముల ఆయుష్యముగలవారైనను చివరకు మరణించ వలసినదేకదా! ఇక స్వల్పాయుష్యముగల మనవంటి వారల విషయము చెప్పనేల. ఈ విషయము తెలిసిన విజ్ఞులు జన్మయందు మోదమును. మరణమందు విషాదమునుపొందరు. జీవుడెప్పుడు గర్భమున ప్రవేశించెనో మృత్యువు అప్పటి నుండియు అతనినాశ్రయించేయున్నది. కొందరు బాల్యముననను, కొందరు తారుణ్యముననను మరికొందరు వృద్ధాప్యముననను మరణింతురు. ఏజీవి ప్రారబ్ధము ప్రకారమాజీవి జన్మమరణములనొందు చుండును. ఇట్లుండ తత్వము తెలిసికొనలేక పుత్రుడు భార్యయని మోహముతో మానవులు బంధము నొందుచున్నారు. బ్రహ్మలలాటమున లిఖించిన వ్రాతను మార్చగల శక్తి దేవతలకుగూడ లేదు. పూర్వజన్మలో నీవు ఎవ్వరికి తల్లివో ఎవ్వరికి భార్యవైతివో. అప్పుడు నీచుట్టములెవ్వరో విచారించుము వారల గూర్చి నీవు దుఃఖించుచుంటివా! కాన

Scanned by CamScanner

నేచెప్పినరీతిని విచారించి శోకమువిడనాడి ఈశ్వరుని శరణుపొందుము. కృతార్థురాలవు కాగలవు. అని ఋషి చెప్ప నారాణితిరిగి వారితో నిట్లనుచున్నది.

ప్రభో! ఋషిపుంగవా! నేను రాజభ్రష్టురాలనగుటయే గాన ఇట్టి స్థితి నొందితిని. ఈ పుత్రుడు జీవించగలడను ఆశతో తల్లిదండ్రుల నందరగూడ విడనాడితి. ఇట్టిస్థితిలో నాప్రాణ ప్రియుడగు పుత్రుడే మరణించ నిక నేనుజీవించి ఏమిప్రయోజనము! నేనును మరణించెదనని చెప్పి మరణోన్ముఖురాలై యాఋషి పాదములమీద పడెను. అప్పుడు ఆయోగీంద్రులు ఆ బాలుడు పూర్వజన్మమున తనకు చేసిన సేవను స్మరించి ప్రసన్నుడై కొంచెము భస్మము మంత్రించి కొంతబాలుని మీద చల్లి కొంత నోటిలోనుంచ వాడు నిద్రపోయినవానివలె లేచి కూర్చుండెను. ఆబాలుని శరీరము దివ్య కాంతివంతమయ్యెను. వ్రణబాధ నివర్తించెను. మరికొంత భస్మము నా రాణిమీద ప్రోక్షించ నామెయు వ్రణ బాధపోయి సువర్ణ కాంతిగల శరీరము కలదయ్యెను. యోగీశ్వరుడు వారలకు వరములననుగ్రహించెను. ఆబాలునకు భద్రాయువను నామమిడి ఈ బాలుడు కీర్తిమంతుడై గుణసంపన్నుడై తండ్రివలె చిరకాలము రాజ్యమేలగలడని ఆశీర్వదించి వెడలిపోయెను. భద్రాయువను బాలుడు ఋషభయోగీంద్రుల ఆశీర్వచన బలమున నిహలోకమున నఖండసౌఖ్యము ననుభవించెను.

Scanned by CamScanner

కాన నోరాజా ! సత్పురుషుల సేవించుటచే సర్వవ్యాధులు తప్పక నివర్తించగలవు. కాన నీవు చింతింపక సత్పురుషుల దర్శింపుము. నీకు వ్రణమునివర్తించునని చెప్ప నా తురుష్కరాజు ఆ యతికి నమస్కరించి ప్రస్తుత కాలములో నెవ్వరైనా అట్టి సత్పురుషులు ఉన్నదయతో సెలవిండు. నేను సత్వరమువెళ్లి వారిని దర్శించెద. వారిదర్శన మాత్రముచేతనే నా వ్యాధి నయమగునని నమ్మకము నాకుగలదు అని ప్రార్థించ నాయతి ఓ రాజా! భీమాతీరమున, గంధర్వపత్తనమునపరమ పురుషుడు. భగవంతుడు నృసింహ సరస్వతియను నామముతో వెలయు చున్నారు. నీవు వారినిదర్శించితివేని తప్పక నీకు ఆరోగ్యము కలుగును అనిచెప్పి పోయెను.

వెంటనే ఆతురక రాజు విశ్వాసము గలవాడై చతురంగ బలముల వెంటనిడికొని గంధర్వనగరము సమీపించి గ్రామస్థులతో ఈ గ్రామమున నొకతాపసి సన్యాసిరూపముననున్నారని వింటిని. వారెక్కడనున్నారో చెప్పుడని యడుగ గ్రామస్థులు తురుష్కుడు వచ్చెను ఏమిచేయునోయని భీతిల్లిరి రాజు తిరిగి వారలచూచి స్వామివారిని చూడవచ్చితిని మీరుచెప్ప రెందులకని కోపముతో బలుక వారు స్వామివారు అనుష్ఠానమునకు సంగమమునకు వెళ్లిరి. మధ్యాహ్నమునకు గ్రామమునకు భిక్షకురాగలరని చెప్పిరి. వారివాక్యమువిని తనపరివారము నచ్చటనే ఉంచి తాను ఆందోళిక నధిష్ఠించి సంగమమునకు వెళ్ళి దూరముననే ఆందోళిక నుండి

Scanned by CamScanner

దిగి పాదచారియై స్వామి వారిని సమీపించి నమస్కరించెను.

స్వామి వారు రాజును చూచి ఓరీ! చాకలీ! వచ్చితివా! ఎంతకాలమునకు నిన్ను చూడగలిగితిననిరి. స్వామి వారి వాక్యము వినుట తోడనే అతనికి పూర్వజన్మ జ్ఞానము కలిగి సాష్టాంగముగ నేలపై బడి నమస్కరించి భక్తిపరవశుడై ఆనందాశ్రువుల కార్చుచు నేలపై పొరలుచు లేచి ఏడ్చుచు తన పూర్వజన్మను స్మరించి గద్గదధ్వనితో నిట్లనుచున్నాడు. స్వామీ! నన్ను మీరు ఉపేక్షచేసితిరి. గృహస్థకూపమున పడిపోతిని. మదించి మీచరణముల మరచితి. దుష్టబుద్ధినై సంసారసాగరమున మునిగితి. మాయాజాలములో చిక్కుకొని మీపాదముల స్మరించనైతిని. మతిహీనుడనై మీసాన్నిధ్యమును విడనాడితిని. మీరు అజ్ఞానుల నుద్ధరించువారై యుండియు నన్నెందులకు ఉపేక్షించి అజ్ఞానమహాసముద్రమున పడవేసితిరి. నన్నుదయయుంచి జన్మపరంపరలో తిరిగి పడకుండ నుద్ధరించుడని దీనుడై ప్రార్థించెను. గురుమూర్తి సంతసించి రాజుతో నీకోరిక ఫలించుగాక యని యాశీర్వదించిరి.

అప్పుడు రాజు స్వామివారితో తొడమీద నొక రాచపుండు లేచి అపరిమితమైన బాధపడుచున్నాననెను. అప్పుడు స్వామివారు వానితో ఓరీ! అబద్ధమాడుచున్నావు. ఏది చూపుము చూచెదననిరి. వాడు స్వామివారి వాక్యములువిని ఆశ్చర్యపడి కట్టువిప్పి చూడ తొడమీద వ్రణముయొక్క గుర్తైనలేకపోయెను. అప్పుడతడు

Scanned by CamScanner

ఆశ్చర్యము నొంది సంతసించి స్వామివారి పాదముల మీద పడి నమస్కరించి స్వామీ! మీ ప్రసాదమువలన రాజ్యమునొందితిని. ఐశ్వర్యమునకామితిలేదు. పుత్రపౌత్రాదులుగలరు. నా మనస్సు తృప్తినొందెను. కాని ఒక కోరిక కలదు, తమరు దయయుంచి నారాజ్యమునకు వచ్చి నా ఐశ్వర్యమును తిలకించుడు. అటుపిమ్మట నేను ఈ సంసారభారము విడనాడి మీపాదదాసుడనై యుండెద ఇదియే నాకోరిక అనెను.

ఆ రాజుమాటవిని స్వామివారు ఓరీ! నేను సన్యాసిని. మీరుతురకలు మీ గ్రామములో గోహత్యలు జరుగుచుండును. తురుష్కులు మహాపాపము లాచరింతురు. అట్టి మీ నగరమునకు నేనెట్లు రాగలను అనిరి. అప్పుడు ఆరాజు దీనుడై నేను ప్రస్తుతము నీచజాతిలో తురుష్కరాజునై జన్మించినను పూర్వము మీదాస్యమొనర్చిన చాకలినే గదా! మీయనుగ్రహముచే రాజునై ఈజన్మలో సమస్తసుఖముల ననుభవించితిని. తమరు వచ్చి నా పుత్రపౌత్రాదిసంపద వీక్షించిన నాకు సంతోషమగును. అనంతరము సర్వము విడనాడి మీపాదసేవ యొనర్చెదననెను. ఇటుల ఆ రాజుదీనుడై మాటి మాటికి ప్రార్థించ గురుమూర్తి తనమనమున నిట్లు విచారించిరి.

నేనిక మీద నీలోకమున నుండదగదు. ఉంటినేని నీచులుగూడ నన్ను వచ్చి ఆశ్రయింతురు. కలి ప్రబలుచున్నది. కాననేను

Scanned by CamScanner

గౌతమీయాత్రయను మిషతో నీక్షేత్రమువిడనాడి మ్లేచ్ఛుని మనోరథము తీర్చి సింహరాశిలోనికి బృహస్పతి వచ్చేనుగాన గౌతమీపుష్కర స్నానమొనర్చి ఈ లోకముననిక నదృశ్య రూపముననుండెద. అనిభావించి రాజుతో కొలది శిష్యులతోసహ బయలుదేరిరి.

మ్లేచ్ఛరాజు గురుమూర్తిని పాలకియందు కూర్చుండ బెట్టి వారి పాదుకల శిరసావహించి పాదచారియై నడుచుచుండెను. స్వామివారాతనితో నీవురాజువు గాన గుఱ్ఱమునధిష్ఠించుము. లేనిచో సేవకుడనైన రజకుడనేగద! పరశువేదిచే లోహము సువర్ణ మైనరీతిని మీయనుగ్రహముచే రాజునైతిని. మీరే రాజులు నేను మీ సేవకుడను అనుచు స్వామివారితో సహపాదచారియై గణగాపురము సమీపించి అచ్చటనున్న తనరథగజ తురగాది సైన్యమునంతను గురుమూర్తికి ప్రదర్శింపచేసెను. గురుమూర్తి అతని సంపదచూచి సంతసించి అతనితో చాలా దూరము ప్రయాణము చేయవలయునుగాన నాయాజ్ఞననుసరించి గుఱ్ఱమునధిష్ఠంచుమన నారాజు గురుమూర్తి శిష్యుల నందరను ప్రత్యేకపు గుఱ్ఱములమీద నెక్కించి తానుగూడ గుఱ్ఱమునధిష్ఠించెను. ఆరాజుతనకు గురుదర్శన భాగ్యమబ్బెనని సంతోషములో పరవశుడై యుండెను. స్వామివారాతనిపిలిచి ఓరీ! నీవు నీచకులమున పుట్టినను నీభక్తికి సంతసించితిని, నేనొక మాట చెప్పెద వినుము, మేముతాపసులము. నేను నీ వెంట వచ్చుచో మాకు అనుష్ఠాన భంగమువాటిల్లును. నేనుముందుగ

Scanned by CamScanner

వెళ్ళి పాపవినాశనము వద్దనుందును. నీవు పరివారముతో సహామెల్లగ వచ్చి అచ్చటనన్ను దర్శించుము అని చెప్పి శిష్యసమేతముగ నంతర్ధానమొంది. వైడూర్య నగరమునకు కొలదిదూరమున నున్న పాపవినాశనము చేరి అనుష్ఠానమొనర్చుచుండిరి. స్వామి వారచ్చటకువచ్చుట వైడూర్యనగర ప్రాంతమున కాపురమున్న సాయందేవుని కుమారుడు నాగ నాథుడు విని స్వామి వారిని శిష్యసమేతముగ తనగృహమునకు కొనిపోయి షోడశోపచారములతో మహాపూజగావించి భిక్షచేసెను. స్వామివారు నాగనాథునితో మ్లేచ్ఛరాజు నాదర్శనము కొరకు సాయంకాలమునకు పాపనాశనమునకు రాగలడు. నేనిచ్చట నుంటినేని నా కొరకు అతడు మీగృహమునకు వచ్చునో మీయాచార ధర్మములకు భంగము వచ్చును, గాన నేనచ్చటకు పోయెదనని చెప్పి శిష్యసమేతముగ పాపనాశనముచేరి అచ్చట అనుష్ఠాన మొనర్చుచుండెను.

తురుష్కరాజు గురుమూర్తి శిష్యసమేతముగ అంతర్ధాన మొందుటచూచి ఎంతయువిచారించి గురుమహిమ తెలిసిన వాడగుటచే తనమనమున నిట్లు అనుకొనెను. గురుమూర్తి మహిమ నెవ్వరు తెలిసికొనగలరు? నా భాగ్యము మంచిది గాననే వారి చరణదర్శనమయ్యెను. వ్రణమను మిషచే వచ్చి వారిని దర్శించితిని. వారిదర్శనమాత్రముననే వ్రణము అదృశ్యమయ్యెను. “నేను ముందువెళ్ళి పాపనాశనముననుందు” మనిరి గదా! వారు

మనోవేగమున నచ్చట కేగియుందురని ఆరాజు నిశ్చయించుకొని వేగమునపోగల గుఱ్ఱమునెక్కి నలుబది నాలుగుకోసుల దూరము దినమంతయు ప్రయాణమెనర్చి సాయంకాలమునకు పాపవినాశనము సమీపించి అచ్చట స్వామివారిని దర్శించెను. స్వామివారికి నమస్కరించి తన నగరమునకు దయచేయుడని ప్రార్థించి నగరమంతయు ముత్యాలతోరణములతోడను, పతాకములతోడను అలంకరింప చేసి స్వామివారిని దివ్యమైన పల్లకిలో కూర్చుండబెట్టి తాను పాదచారియై నగరమంతయు ఊరేగింపుచేసెను. నగరస్థులు స్వామివారికి ఇంటింట రత్నాలహారతులనిచ్చిరి. మ్లేచ్ఛజాతి వారున్నూమాత్రము ఈరాజుజాతి ధర్మమువిడిచి విప్రుల పూజించు చున్నాడు. ఎవరిముఖము చూడరాదో అట్టివారి సేవచేయుచున్నాడు. ఇతను జాతి భ్రష్టుడయ్యెనని నిందించుచుండిరి. మంచివారు మాత్రము రాజుయొక్క మంచిస్వభావము చూచి వేయినోళ్ల పొగడుచు రాజును ఆశీర్వదించిరి.

నగరములోని వారందరు స్వామివారి పల్లకి వద్దకు వచ్చి నమస్కరించి ఈ మహానుభావుడు భగవంతుడు గాననే ఈ రాజుమ్లేచ్ఛుడయినను వారిసేవచేయుచున్నాడని భావించిరి. నానావిధముల వాద్యములు మ్రోగుచుండెను. స్వామివారికి బిరుదావళులు వందిమాగధులు పఠించుచుండిరి. రాజు ఆనంద నిర్భరుడై బీదలకు వస్త్రములు పంచిపెట్టిభిక్షుకుల సంతోషపెట్టెను.

Scanned by CamScanner

పల్లకి రాజభవనము సమీపించ స్వామివారి పాదములు నేలకు ఆనకుండమార్గమంతయు దివ్యాంబరములపరచిరి పల్లకి నుండి స్వామివారిని దింపి ఆమ్లేచ్ఛరాజు తన రాజభవనమునకు గొనిపోయి మహాసింహాసనమున వారిని కూర్చుండబెట్టెను. రాజు భార్యలు హారతులనిచ్చిరి. రాజభవనము చక్కగనలంకరింపబడెను గురుమూర్తియు వారిముఖ్యశిష్యులమైన నాతో నలుగురు మాత్రమే రాజభవనమును చూచితిమి. మిగతా జనమంతయు భవనమునకు వెలుపలనే ఆపబడిరి. రాజు తన పుత్రపౌత్రులచే గురుమూర్తికి నమస్కారముచేయించెను. గురుమూర్తి వారిని ఆశీర్వదించిరి కుశల ప్రశ్నగావించిరి తరువాత గురుమూర్తినవ్వుచు నీమనోరథమునెరవేరెనా? ఇంకనేమైనా కోరికలు గలవా? చెప్పుమనిరి అప్పుడు ఆరాజు స్వామీ! ఈ విభవములలో పడి మీకు దూరమైతిని. బుద్ధివచ్చెను. మీ పాదసేవ చేయుటతప్పనిక నేకోరికయు కోరననెను. గురుమూర్తి కొంతకాలమునకు నీవునన్ను శ్రీశైలమున కలిసికొనగలవు. నీవు నీపుత్రునకు రాజ్యమప్పగించి నావద్దకు రమ్మని చెప్ప వాడు నాకుజ్ఞానమును అనుగ్రహించుడని కోరెను. అట్లే అతనికి జ్ఞానదానము చేసి శిష్యసమేతముగ వెడలి గౌతమిస్నానమొనర్చి గణగాపురము ప్రవేశించిరి స్వామి వారిని దర్శించి అచ్చటి వారందరు ఆనంద భరితులైరి. ప్రజలందరు హారతులనిచ్చిరి అప్పుడు స్వామి వారుశిష్యుల నందర రావించి వారలతో నిటుల చెప్పిరి.

Scanned by CamScanner

మాకీర్తి లోకమంతటా ప్రకటమైనది. యుగధర్మము కఠినముగనున్నది ఇకమీద ప్రకటరూపమున నున్న తురుష్కులుగూడ నావద్దకు వత్తురు. నిజమైన భక్తిలేక అనేక కామనలతో ఎందరో వారి వారి మనోరథములను సఫలము గావించు కొనగలందులకు రాగలరు. కాన నేనికమీద నదృశ్యరూపమున గుప్తముగనుండెద. శ్రీశైల యాత్రయను మిషతో నీక్షేత్రము నుండి బాహ్యమునకు వెళ్లినటుల కనబడుదునేగాని నా సాన్నిధ్యమిచ్చటనే ఉండును. ఇచ్చట నదృశ్యరూపమున నుండి భక్తుల కాపాడు చుందుననిరి.

సిద్ధముని నామధారకునితో నిట్లనుచున్నారు. నామ ధారకా గురుమూర్తి ఇప్పటికి ప్రత్యక్షముగ గణగాపురమున కలరు. భక్తితోభజించు వారికి దర్శనమిచ్చెదరు. సందేహింపకుడు. ఇట్టిగురుచరితమును భక్తితో నియమముతో పఠించు వారికి వారిమనోరథముల గురుమూర్తి యొసంగి రక్షించుచుండును. నామధారకుడిట్లనుచున్నాడు. శ్రోతలారా! గురుమూర్తి లోకదృష్టికి అవతారము చాలించిరేగాని భక్తితో ధ్యానించువారికి గణగాపురమున నిప్పటికి దర్శనమిచ్చెదరు. నేను అనుభవించిచెప్పితిని సంశయింపక గణగాపురమువెళ్ళి గురుమూర్తిని దర్శించి కృతార్థులు కండు.

ఇట్లు సిద్ధనామధారక సంవాదాత్మకమగు గురుచరితమున ఏబదియవ అధ్యాయము సమాప్తము

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

Scanned by CamScanner

శ్రీ గురు చరితము

ఏబదియొకటవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

శ్రీ గణేశాయనమః నామధారకుడు సిద్ధమునితో స్వామీ! ఆపైననేమి జరిగెనో చెప్పుడన సిద్ధమునితో ఇట్లనుచున్నాడు.

గురుమూర్తి మ్లేచ్ఛనగరము నుండి బయలువెడలి గౌతమీస్నాన మొనర్చి గణగాపురము వచ్చినతరువాత తమమనమున నిట్లనుకొనిరి. నా మహిమ లోక విఖ్యాతమయ్యెను. ఇకమీదనేను గుప్తరూపమున నుండెద. లేనిచో నానాజాతి వారును నా వద్దకు రాగలరని భావించి శిష్యులపిలిచి వారలతో తమ సంకల్పము చెప్పి శ్రీశైలయాత్రకు వెడలసన్నద్ధులైరి. అందరు స్వామివారి వియోగమును సహింపజాలక విలపింపసాగిరి. స్వామివారు వారలతో నవ్వుచు. మీరు చింతించకుడు. నేను ఈ గ్రామముననే యుందును. నిత్యము అమరజా సంగమమున స్నానమాడి మధ్యాహ్నమున నిచ్చటిమఠమునకు భిక్షకు వచ్చెద. నేను గుప్తరూపమున నున్నను నిజమైన భక్తులకు ప్రత్యక్షముగగూడ దర్శనమిచ్చెద. మఠమున మీపూజగగూడ గుప్తరూపమున

Scanned by CamScanner


స్వీకరింతును. మీరెంత మాత్రము సందేహింపవలదు. ఇచ్చట నా నిర్గుణపాదుకల నుంచెద. ఎవ్వరు సంగమస్నాన మొనర్చి అచ్చటి అశ్వత్థమును పూజించి మఠమున నున్న నిర్గుణపాదుకల శ్రద్ధతో భక్తితో నర్చింతురో వారి మనోరథములన్నియు తప్పక నెరవేరగలవు. ఇచ్చట చింతామణి వినాయకుని పూజించువారి సర్వకార్యములు నిర్విఘ్నముగ కొనసాగగలవు. ఇచ్చటి అష్టతీర్థములందు స్నానమొనర్చుడు. అట్లొనర్చువారు నాయనుగ్రహమునకు పాత్రులయ్యెదరు. నానిర్గుణపాదుకలకు త్రికాలములయందు హారతులనిచ్చు వారికి వారి మనోరథములన్నియు తప్పక నెరవేరగలవని శిష్యుల సమాధాన పరచి స్వామివారు గ్రామము నుండి బయలువెడలిరి. గ్రామస్థులు స్వామివారిని ప్రయాణము చేయించి తిరిగి వచ్చి మఠము ప్రవేశించచూడ నచ్చట స్వామివారు ప్రత్యక్షముగ వారికి కనబడిరి. లోకులందరు నప్పుడు స్వామివారు మనుష్య మాత్రులు కారనియు త్రిమూర్తి స్వరూపులనియు నిశ్చయించిరి. ఇట్టి స్వామివారిని మనుష్యులనియు తలచువారు తప్పక యమపురము నొందగలరని భావించిరి. స్వామివారు క్షణమాత్రమున తిరిగి యదృశ్యులయిరి.

స్వామివారు నలుగురు శిష్యులతో కలసి శ్రీశైల మందలి పాతాళగంగను సమీపించి శిష్యులతో మీరు అరటి ఆకులతోను పుష్పములతోను ఒక ఆసనమును సమకూర్చుడు. అందు నేను కూర్చుని మల్లికార్జునితో నైక్యము కాగలందులకు పోవలయునని

Scanned by CamScanner

యాజ్ఞాపించిరి. శిష్యులు చేమంతి, మాలతి, కల్హారాది పుష్పములు తెచ్చి అరటి ఆకులతోడను పుష్పముల తోడను ఒక ఆసనమును సిద్ధపరచి ఆయాసనమును ప్రవాహమున నుంచ స్వామివారు వారలతో మీరు మీ గృహములకు శీఘ్రముగపొండు. నేను గణగాపురముననే గుప్తరూపమున నుండెద. భక్తులకు దర్శనమిచ్చెద. అభావికులకు ఇకమీద కనబడకుండ నుండగలందులకు గాను నేను గుప్తమగుచున్నాను. ఇది నిశ్చయము. నేను నిర్ధారణగ భక్తుల గృహములనుండెదననిరి. శిష్యులు గురుమూర్తి పాదముల శిరముంచి నమస్కరించ వారి నాశీర్వదించి గురుమూర్తి పుష్ప విమానముమీద కూరుచుండిరి. స్వామివారు శిష్యులతో మీరు మీ గృహములకు పొండని ఆజ్ఞాపింప శిష్యులు నిర్విణ్ణులై దుఃఖించుచుండిరి. అప్పుడు స్వామివారు శిష్యులతో మీరు వేరుభావన చేయకుడు బాహ్యమునకు లేనట్లుకనబడుదును. భావికులకు నేను దర్శనమిచ్చుచుండెద. నేను నా భక్తుల గృహములందే నివాస మొనర్చెద. దుఃఖించకుడని ఓదార్చిరి. అప్పుడు శిష్యులు గురుమూర్తి పాదములకు నమస్కరించిరి. స్వామివారు వారల నాశీర్వదించి ఆనందముతో పుష్పాసనమున కూర్చొనియుండిరి. బృహస్పతి కన్యారాశికి వచ్చెను. బహుధాన్య సంవత్సరము ఉత్తరాయణము మాఘమాసము కృష్ణపక్షము, శుక్రవారము పుణ్యదినముగాన నీ రోజున నేను నా స్థానమునకు పోవుచున్నాను. మీకు నేను ప్రసాద పుష్పముల పంపెద. మీరు వాటిని గ్రహించి పూజించుడు. మీరు లక్ష్మీ సంపన్నులు కాగలరు.

Scanned by CamScanner



నాకు గానమన్న కడుప్రీతిగాన నిత్యము మీ గృహముల భగవంతుని గాన మొనర్చుడు. అట్టి గృహముల నేను నివసించెద. వారి యింట వ్యాధులుగాని. దారిద్ర్యముగాని ఉండజాలదు. వారు దీర్ఘాయుష్మంతులై పుత్రపౌత్రాభివృద్ధి గాంచగలరు. నా చరిత్రను పఠించువారు దీర్ఘాయుష్మంతులై లక్ష్మీసంపన్నులై యుండెదరు. ఈ విషయమున నెట్టి సంశయము లేదని శిష్యులతో చెప్పి స్వామివారు అంతర్ధానమొందిరి.

శిష్యులు గురుమూర్తి వియోగమును సహించలేక విచారపడుచుండిరి. ఇంతలో కొంతమంది పల్లెవాండ్రు అచ్చటికి వచ్చి మీ గురుమూర్తిని మేము చూచితిమి. దండము ధరించి యతీశ్వరరూపమున నున్నారు. వారు మాతో "నాపేరు

Scanned by CamScanner

నరసింహసరస్వతి. నేను నా నిజస్థానమునకు పోవుచున్నాను. అయినను గణగాపురముననే నిత్యము నివసింతును. అని మీతో చెప్పుమనిరి. మీ గురుమూర్తి స్వర్ణపాదుకల ధరించియుండిరి. వారు మీతో మీ గ్రామములకుపోయి నా యందు భక్తి సల్పుచు సుఖముగ నుండుడు. మీకు ప్రసాద పుష్పముల పంపుచున్నాను. వాటిని తీసికొనిపొండు." అని చెప్పిరని పల్లెవారు చెప్పుచుండ ప్రవాహములోనుండి నాలుగు పుష్పములు శిష్యులున్న స్థానమునకు కొట్టుకొని వచ్చెను. ఆ పుష్పములను స్వామివారి శిష్యులు గ్రహించిరి. అని సిద్ధముని చెప్పనామధారకుడు స్వామీ! స్వామివారి కైలాస యాత్ర సమయమున వారి సమీపముననున్న ముఖ్య శిష్యులెవరో సెలవీయుడని ప్రార్థింప సిద్ధముని ఇట్లనుచున్నారు. నామధారకా! స్వామివారికి ఎంతోమంది శిష్యులు కలరు. కొంతమంది గణగాపురముననున్నారు. స్వామి వారికి శిష్యులైన యతీశ్వరులు కృష్ణసరస్వతి, బాలసరస్వతి, ఉపేంద్ర మాధవసరస్వతి మొదలగువారు స్వామివారియాజ్ఞ ననుసరించి తీర్థయాత్రలుచేయ వెడలిరి. స్వామివారు శ్రీశైలయాత్రకు వచ్చునపుడు నలుగురు ముఖ్య శిష్యులు మాత్రమే వారివెంట వచ్చిరి. అందులో మొదటివాడు సాయందేవుడే, నంది నరహరి అను ఇద్దరు కవీశ్వరులు, నాలుగవవాడను నేను. మేము స్వామివారి పుష్పముల స్వీకరించితిమి. అని తనవద్ద నున్న ప్రసాదపుష్పమును చూపెను. దానిని చూచి ఆనంద భరితుడై నామధారకుడు నమస్కరించెను. సిద్ధముని నామధారకా! నీకు నిరుపమానమగు గురుచరిత్రను సంక్షేపముగ చెప్పితిని.

Scanned by CamScanner

గురుచరిత్ర భక్తులకు కామధేనువు. ఇట్టి దీనినిపఠించువారు వినువారు దుఃఖము దారిద్ర్యములేక లక్ష్మీవంతులై పుత్రపౌత్రాభివృద్ధి గలిగి సుఖింతురు. దీనిని పఠించువారు ధర్మార్థ కామమోక్షముల నొందగలరు. ఈ పుస్తకమును స్వయముగా నెవరు లిఖింతురో వారు సర్వసిద్ధుల నొందగలరు. అని సిద్ధమునిచెప్ప నామధారకుడు సంతసించెనని గంగాధర సరస్వతి మహారాష్ట్రభాషలో నిట్టి పవిత్రమైన గురుచరిత్రను రచించెను. గురుచరిత్రను శ్రద్ధతో వినువారు సంసారసముద్రమును అవలీలగ దాటగలరు. అట్టివారికి పరమార్థము కరతలామలకము. అమృతముతో సమమగు నిట్టి గురుచరిత్ర భావికులగు సజ్జనులకు మాత్రమే రుచించును. గురుచరిత్రను శ్రద్ధతో వినువారిని గురునాథుడు శ్రీ నరసింహసరస్వతి వంశపరంపరగ రక్షించుచుండును. శ్రోతలారా! నమస్కారములు. మనోహరమగు ఈ గురుకథ సకలాభీష్టములను ఈయసమర్థము. కాని ఫలము పఠించువారి మనోభావమునుబట్టి యుండును. కాన ప్రేమతో పఠించుడు. అందలి అర్థమును మననమొనర్చుడు. గురుమూర్తిని భక్తితో ధ్యానించుడు. నృసింహ సరస్వతి మిమ్ముల రక్షించును. ఇట్టి పవిత్రమైన గ్రంథమును శుద్ధమైన వస్త్రమున కట్టి గృహమున ఉంచి నిత్యము పూజగావించుడు. గురుమూర్తి మిమ్ముల రక్షించును.

Scanned by CamScanner

ఇట్లు గురుచరిత్రమున ఏబది ఒకటవ

అధ్యాయము సమాప్తము

దిగంబరా దిగంబరా శ్రీపాదవల్లభ దిగంబరా

శ్లో॥ శ్రీశైలయాత్రామిషేణవరదః పుష్పపీఠగః।
కతౌతిరోభవద్యస్సః శ్రీదత్తశ్శరణం మమ॥

శ్రీశైలమున స్వామివారు పుష్పాసనము నధిష్ఠించి అంతర్ధాన మొందుట.

ఆ. సేవజేసి గురుని స్థిరభావమందెడు
త్రోవనంటి జ్ఞప్తి దొలగనీక
భావమందె పరము బరికించిచూడరా
విశ్వదాభిరామ వినురవేమ.

-"వేమనయోగి"

తా॥ గురుసేవజేసి స్థిరభావము నొందవలసిన త్రోవనంటి జ్ఞప్తిని తొలగద్రోయక భావములోనే పరతత్త్వమును పరికించి చూడుము. ఇదియే ముక్తి సాధనము.

Scanned by CamScanner

శ్రీ గురుచరితము

ఏబది రెండవ అధ్యాయము

ఓమ్ అవధూత చింతనం శ్రీగురుదేవదత్త జయ ఓమ్

ఓం శ్రీగణేశాయనమః ఓం గురుదేవ శ్రీదత్తాత్రేయాయనమః

శ్లో॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురురేవ పరం బ్రహ్మతస్మై శ్రీ గురువేనమః

శ్రోతలారా వినుడు. పావనమైన గురుచరిత్రమును సిద్ధమునివలన విని నామధారకుడు ఆనందనిమగ్నుడై దేహభావము విడిచి సమాధినిష్ఠుడయ్యెను. అప్పుడు సిద్ధముని నామధారకుని కొలదిసేపటికి సమాధినుండి బహిర్ముఖునిగావించి ఆలింగనమొనర్చి అతనితో బాలకా! నీవు తరించితివి. అయినను నీవిట్లు సమాధిలోనుండిన లోకులు తరించుట ఎట్లు? మనసును గురుచరణములయందు లగ్నముచేసి బాహ్యమునకు లోకాచారమునకు అనుకూలముగ ప్రవర్తించవలెను. నీ వలన నాకు గురుచరిత్రములు సమగ్రముగా స్మరించి చెప్పుభాగ్యము లభించెను. అనెను. నామధారకుడు సిద్ధముని పాదములకు నమస్కరించి చేతులు జోడించుకొని గురునాథ! మీ వలన

Scanned by CamScanner

భవసాగరమును దాటగలిగితిని. గురుచరిత్రను వింటిని, తృప్తి అయ్యెను. మనసుస్థిరపడెను. కాని గురుచరిత్ర కథాను క్రమణికను నాకుదయుచేసి సెలవిండు. అని ప్రార్థించ సిద్ధముని నామధారకునితో నీ క్రింది విధముగ అధ్యాయ అనుక్రమణిక చెప్పుచున్నాడు.

మంగళాచరణము, ఇష్టదేవతా స్మరణము సద్గురు దర్శనము, గురుమహాత్మ్యము, దీపకునికథ, అంబరీషునికథ దత్తాత్రేయుని జన్మ వృత్తాంతము, గోకర్ణమహిమ, శ్రీపాదులవారి జన్మ, శనిప్రదోషవ్రత మహాత్మ్యము. రజకునకు వరము నొసంగుట, కురువపురమహిమ. నృసింహసరస్వతి జన్మ వృత్తాంతము. వారి సన్యాసస్వీకారము. సాయందేవుని అనుగ్రహించుట, తీర్థయాత్ర మహిమ మందమతికి విద్యనొసంగుట. దరిద్రునకు ధననిధిని చూపుట, స్వామివారు అమరపురమున నివసించి అచ్చుటిభక్తుల నుద్ధరించిన వృత్తాంతము స్వామివారు గణగాపురము చేరుట అచ్చట వారు చూపిన అద్భుత అతిమానుషలీలలు ఇవి ఈ గురుచరిత్రయందు విస్తరించి నిరూపింపబడినవి.

కలియుగమున అధర్మము వృద్ధినొందుటచూచి స్వామివారు అదృశ్యమైరి. కాని భక్తిగలవారికి వారి దర్శనమగుచునే యుండును. గురుచరిత్రమును సప్తాహపారాయణము భక్తితో చేయువారికి గురునాథుడు వారి మనోరథము తీర్చును. సప్తహపారాయణము చేయువారు మంచిదినము చూచుకొని స్థలశుద్ధియొనర్చుకొని

Scanned by CamScanner

దీపము వెలిగించి నియమపూర్వకముగా గ్రంథమును పూజించి ప్రథమదినమున 7అధ్యాయములు 2వ దినము 18వ అధ్యాయము పూర్తి. 3వ దినమున 29వ అధ్యాయముపూర్తి. 4వ దినమున 35 వ అధ్యాయము పూర్తి. 5వ దినమున 38వ అధ్యాయము పూర్తి. 6వ దినమున 43వ అధ్యాయముపూర్తి 7వ దినమున గ్రంథసమాప్తి పర్యంతము పఠింపవలెను. చివరకు గ్రంథమునకు పూజగావించి యథాశక్తి బ్రాహ్మణ సువాసినీ సమారాధన జరుపవలెను. ఇట్లు శ్రద్ధతో సప్తాహ మొనర్చు వారికి గురునాథుడు దర్శనము ఇవ్వగలడు. వారి మనోరథము నెరవేరగలదు. అని సిద్ధముని నామధారకునకు చెప్పెనని గంగాధర సరస్వతి గురుచరిత్రను వ్రాసెను. ఇట్టి గురుచరిత్రము యథాశక్తి శ్రీదత్తఅవధూతచే ఆంధ్రమున అనువదింపబడెను. సిద్ధమునికి వందనములు. నామధారకునకు వందనములు

ఇతినారాయణ స్మరణమ్.

గురుశిష్య స్వరూపానారాయణా, జయ జయ. జయదేవ జయదేవ జయసద్గురు దత్తా. హారతి ఓంవాళితా హారతి భయచింతా.

:పరాభవ విజయదశమి:

లేఖకుడు, మ.సు. శర్మ. తేది 18-10-71 విరోధికృత్ ఆశ్వీయుజ దీపావళి. సోమవారము.

Scanned by CamScanner

శ్రీదత్త

శ్రీ సత్యదత్త వ్రత పూజావిధానము

సత్యనారాయణ వ్రతమునకువలెనే పూజాద్రవ్యముల సమకూర్చుకొనవలెను. ఆసనమునందు కూర్చొని ఆచమనము చేసి, ప్రాణాయామ మాచరించవలెను. సుముఖశ్చైక దంతశ్చ అని దేశకాలసంకీర్తనము చేసి మమసమస్త సంభావిత దురితక్షయ పూర్వకసకలమనో వాంఛితఫల సిద్ధ్యర్థం యథామిళితోపచారైః (పురుష సూక్తాదిమంత్రైః) శ్రీసత్య దత్తస్య సాంగస్య సపరివారస్య పూజానం కరిష్యే॥ అని సంకల్పము చేయవలెను.

తత్రాదౌ నిర్విఘ్నతా సిద్ధ్యర్థం గణపతి పూజనం కలశాద్యారాధనం. శరీర శుద్ధ్యర్థం షడంగన్యాసాంశ్చ కరిష్యే॥ అని సంకల్పించి పూజాపీఠమందు గణపతిపూజ మున్నగునవి చేయవలెను. (తరువాత ఆదిత్యాది నవగ్రహములను లోకపాలకులను పూజించవలెను.

తరువాత (తూర్పున) పీఠప్రాగ్ద్వారే ఓం లక్ష్మీనారాయణాభ్యాంనమః (దక్షిణమునందు) దక్షిణే ఓం పార్వతీ, పరమేశ్వరాభ్యాంనమః (పశ్చిమమున) పశ్చిమే ఓం రతీకందర్పాభ్యాంనమః (ఉత్తరమున) ఉత్తరే ఓం భూవరాహా

Scanned by CamScanner

భ్యాంనమః (మధ్య) మధ్యే ఓం నమోభగవతే దత్తాత్రేయాయ అని సత్యదత్తదేవుని యంత్రమునందుగాని, విగ్రహమునందుగాని, గురుపాదుకలయందు కాని, శాలిగ్రామము మున్నగు వాటి యందుగాని ఆవాహనము చేయవలెను. తరువాత పూజ ఇట్లు జరిపించవలెను.

శ్రీదత్తం ఖేచరీముద్రాముద్రితం యోగిసద్గురుం। సిద్ధా
సనస్థం ధ్యాయే భీవరప్రదకరం హరిమ్ ఇతి ధ్యానం॥

"ఓం సహస్రశీర్షా...॥ దత్తాత్రేయాహ్వాయామ్యత్ర పరివారైః సహార్చనేః

శ్రద్ధాభక్త్యైశ్వరాగచ్ఛ ధ్యాతధామ్నాంజసా విభో! ఇత్యావాహనం॥

ఓం పురుష ఏవేదగ్ం ...॥సౌవర్ణం రత్నజడితం కల్పితం

దేవతామయం రమ్యం సింహాసనం దత్త తత్రోపవిశ యంత్రితే ఇత్యాసనం॥

ఓం ఏతావానస్య...॥ పాద్యం చందన కర్పూర సురభి స్వాదు

వారితే। గృహాణ కల్పితం తేన దత్తాంఘ్రీ క్షాళయామితే

॥ఇతి పాద్యం॥

ఓం త్రిపాదూర్ధ్వ....। గంధాబ్జ తులసీబిల్వ శమీపత్రాక్షతా

న్వితం సాంబర్ఘ్యం స్వర్ణపాత్రేణకల్పితం దత్తగృహ్యతాం

।ఇత్యర్ఘ్యం।

ఓం తస్మాద్విరాడజాయత॥ సుస్వాద్వాచమనీయాంబు

Scanned by CamScanner

హైమపాత్రేణ కల్పితం । తుభ్య మాచమ్యతాం దత్త మధుపర్కం గృహాణ చ ఇత్యాచమనీయం మధుపర్కంచ సమర్పయామి॥

ఓం యత్పురుషేణ......॥ ప్రవచనాదిసుదుర్లభతా శృతేస్త్ర్యధిపతే త ఇహ శ్రుతివిశ్రుతే పరమభక్తి సుశీతల సజ్జలం వపుషి సిక్త మధాప్లుత యేస్త్వలం । ఇతిస్నానం।

ఓం ఆప్యాయ..... కామధేను ఇతిపయఃస్నానం పురుషసూక్తము, రుద్రము, పవమాన శ్రీసూక్తములు మున్నగువాటిచే నభిషేకము చేయువలెను. స్నానము తరువాత దేవుని పీఠముననుంచవలెను.

తం యజ్ఞం....... భక్త్యా దిగంబరాచాంతజలేదం దత్త కల్పితం కాషాయపరిధానం తద్ గృహాణైణేయ చర్మచ। ఇతి వస్త్రం॥

ఓం తస్మాద్య..... సంభృతం............॥ నానాసూత్రాఢ్య॥ రైతేతే బ్రహ్మసూత్రే ప్రకల్పితే గృహాణ దైవతమయే శ్రీదత్త నవతంతుకే॥ ఇతియజ్ఞోపవీతం॥

ఓం తస్మా...బుద..........॥ భూతిమృత్స్నుసుక స్తూరి కేశరాన్విత చందనం రత్నాక్షతాః కల్పితస్త్వామలం కుర్వేథ దత్తతైః ఇతి చందనం అక్షతాంశ్చ॥

ఓం హరిద్రా హరిద్రారంజిత....॥ ఇతిహరిద్రాం। కుంకుమం కామదం... ఇతికుంకుమం నానాపరిమళద్రవ్యాణిచ

Scanned by CamScanner

ఓం తస్మాదశ్వా.....॥ సచ్ఛమీ బిల్వ తులసీపత్రై॥ సౌగంధికైః సుమై మనసా కల్పితై ర్నానావిధై ర్దత్తార్చయామ్యహమ్ ఇతి పుష్పాణి॥ తరువాత అష్టోత్తర శతనామములతో పూలు, తులసి మారేడుపత్రి, జమ్మిపత్రి మున్నగు వాటిచే నర్చించవచ్చును. దీని తరువాత ఆవరణ పూజ చేయవలెను.

అద్య తిథౌ శ్రీసత్యదత్త వ్రతాంగత్వేన ఆవరణ దేవతా పూజనం కరిష్యే॥ అని సంకల్పించి ఆయాదేవతలను పూజింపవలెను.

ఓం శిక్షాయైనమః ఓం కల్పాయనమః ఓం వ్యాకరణాయనమః ఓం నిరుక్తాయనమః ఓం జ్యోతిషాయ నమః ఓం ఛందసే నమః ఓం వహ్నాయే నమః ఓం ఈశాయ నమః ఓం రక్షసే నమః, ఓం వాయవే నమః

శ్లో॥ దయాబ్ధే త్రాహిసంసార సర్పాన్మాం శరణాగతం।
భక్త్యా సమర్పయే తుభ్యం ప్రథమావరణార్చనమ్ ।౧।
అని ప్రతిపర్యాయము అక్షతలు నీళ్ళు విడువవలెను.

2వ ఆవరణ: ఓం ఋగ్వేదాయ నమః ఓం యజుర్వేదాయ నమః, ఓం సామవేదాయ నమః, ఓం అథర్వణాయనమః, ఓం ఇతిహాస పురాణేభ్యోనమః ఓం మీమాంసాయై నమః, ఓం న్యాయాయ నమః॥

శ్లో। దయాబ్ధే.... ద్వితీయావరణార్చనం.. ॥౨॥

3వ ఆవరణ: ఓం సరస్వత్యైనమః ఓం గణపతయేనమః
ఓం శుకాయ నమః ఓం సుమంతవే నమః

Scanned by CamScanner

ఓం జైమినయే నమః ఓం వైశంపాయనాయ నమః ఓం పైలాయ నమః ఓం గోభిలాయ నమః॥

శ్లో॥ దయాబ్ధే...... తృతీయావరణార్చనం ।3।

4వ ఆవరణ: ఓం కశ్యపాయ నమః, ఓం అత్రయే నమః, ఓం భరద్వాజాయనమః ఓం విశ్వామిత్రాయ నమః ఓం గౌతమాయనమః, ఓం జమదగ్నయే నమః ఓం వశిష్టాయ, నమః, ఓం వ్యాసాయ నమః

శ్లో॥ దయాబ్ధే..... చతుర్థావరణార్చనం ।౪।

5వ ఆవరణ: ఓం అణిమాయై నమః ఓం మహిమాయై నమః, ఓం గరిమాయై నమః, ఓం లఘిమాయై నమః, ఓం ప్రాప్త్యై నమః, ఓం ప్రాకామ్యాయ నమః ఓం ఈశత్వాయనమః, ఓం వశిత్వాయ నమః

శ్లో॥ దయాబ్ధే...... పంచమావర ణార్చనం ।౫।

6వ ఆవరణ: ఓం నందనాథాయ నమః ఓం మత్స్యేంద్రాయ నమః ఓం దలేంద్రాయ నమః ఓం గోరక్షాయ నమః ఓం గణేశ్వరాయ నమః ఓం నాగార్జునాయ నమః మేఘనాదాయ నమః ఓం భుజంగాయ నమః ఓం కురునాయకాయ నమః ఓం భైరవాయనమః ఓం కురునాయకాయ నమః ఓం భైరవాయ నమః

శ్లో॥ దయాబ్ధే.... షష్ఠమావరణార్చనం ।౬।

Scanned by CamScanner

7వ ఆవరణ: ఓం ఇంద్రాయ నమః ఓం అగ్నయే నమః ఓం యమాయ నమః, ఓం నిర్బతయేనమః ఓం వరుణాయ నమః ఓం వాయవేనమః, ఓం కుబేరాయ నమః ఓం ఈశాయ నమః

శ్లో॥ దయాబ్ధే..... సప్తమా వరణార్చనం ।7।

అనేన ఆవరణ దేవతాపూజనేన.... శ్రీ దత్తస్సుప్రీణాతు.

ఓం యత్పురుషం.... లాక్షాసితాభ్ర శ్రీవాస శ్రీఖండాగరుగుగ్గలైః! యుక్తో గ్ని యోజితో ధూపో హృదా స్వీకురు దత్తతం ఇతిధూపం ఓం బ్రాహ్మణోస్య...... స్వర్ణపాత్రే గోఘృతాక్తవర్తి ప్రజ్వలితం హృదా దీపం దత్త సకర్పూరం గృహాణ స్వప్రకాశక. ఇతిదీపం. ఓం చంద్రమా... సషడ్రసంషడ్విధాన్నం నైవేద్యం గవ్యసంయుతం. కల్పితం హైమపాత్రే తేభుంక్ష్వ దత్తాంబ్వదః పిబ. ఇతినైవేద్యం. త్రీశతేద్యపరభక్తి వీటికా। పంచమైకపురుషార్థసాధికా। నిర్వికల్పక సమాధితః పురారంజికాస్తు భవభంజికావరా। ఇతితాంబూలం. హిరణ్యగర్భేథి దక్షిణాం, ఇదంఫలమితి ఫలాని. ఓం శ్రియోజాతః కర్పూరేణ మనోహరే... ఇతి నీరాజనం. ఓం నాభ్యా..... స్వప్రకాశః ప్రకాశాత్మా పరమాత్మా పరాత్పరః ఇతి ప్రదక్షిణాః

ఓం సప్తాస్యా..... నమోగురుభ్యో గురుపాదుకాభ్యోనమః పరేభ్యః పరపాదుకాభ్యః। ఆచార్యసిద్ధేశ్వరపాదుకాభ్యో నమో స్తు లక్ష్మీపతి పాదుకాభ్యః॥ ఇతి నమస్కారాన్.

ఓం యజ్ఞేన రాజాధిరాజాయ.... ఓం దిగంబరాయ విద్మహే, అవధూతాయ ధీమహి తన్నో దత్త! ప్రచోదయాత్

Scanned by CamScanner

మంత్రవ న్నిహితోమూర్ధ్ని దత్తతే కుసుమాంజలిః

కల్ప్యంతే మనసాగీతవాద్యనృత్యోపచారకాః॥
ఇది మంత్రపుష్పాంజలిం రాజోపచారాంశ్చ సమర్పయామి.

అథప్రార్థనా

త్వత్ప్రేమభక్త్యైవ సద్యామదాత్మా
ధియాధియందృష్టిమపీశ దృష్ట్యా
అంగైః సదాంగాని దృఢం దయాబ్ధే
హరేనిబధ్నంత్వితి మే స్తి యాచ్ఞా
అసకృదభిహితా తే నేకజన్మాప్తపుణ్యైః
ప్రణతివితతి రేషా ద్వైత శేషావిశేషా
త్వయి వినిహితమేతన్మే ద్య సర్వంస్వకీయం
త్వ్యధిప జయతు పూజా త్వదృశో మాలినీయం
మంత్రహీనం.......॥

యస్మృత్వా..... ఇతి ప్రార్థనా అనేన యథోక్త పూజనేన శ్రీసత్యదత్తః సాంగః సపరివారః ప్రీయతామ్ ఇతి పూజావిధిః॥

సత్యదత్త వ్రత కథ

ఓం శ్రీగణాధిపతయే నమః శ్రీదత్త జయ

దీపకుడను భక్తుడు వేదధర్ముడను గురువును సేవించి వారి అనుగ్రహమునకు పాత్రుడై ఇట్లు వారిని ప్రశ్నించుచున్నాడు.

Scanned by CamScanner

సిద్ధులచేత నుతింపబడు దత్తాత్రేయ చరిత్రము వారి మహాత్మ్యము సర్వోత్తమమని పెద్దలు చెప్పెదరు. తమరు దయయుంచి వారి మహాత్మ్యమును సెలవిండు అని ప్రార్థింప వేదధర్ముడు దీపకునితో నిట్లు చెప్పదొడగెను. దీపకా! నీకు దత్తాత్రేయ మహాత్మ్యమును విన సంకల్పమైనది సంతోషము. నీవు ధన్యుడవు. నీకు సత్యదత్తవ్రతము నుపదేశించుచున్నాను. దాని నాచరించుటచే సర్వము తత్కాలమున సిద్ధించును.

పూర్వము కలియుగ ప్రారంభమున నైమిశారణ్యమున శౌనకాదులు సత్రయాగమొనర్చుచుండ సూతులవారచ్చటకు వచ్చిరి. ఋషులు సూతుని సత్కరించి స్వాగత మొనర్చి వారినిట్లు ప్రశ్నించుచున్నారు.

దత్తాత్రేయులవారి భక్తులు వారివలన సర్వాభీష్టముల నొందిరని వింటిమి. అట్టి సర్వానందదాయకమై సర్వసిద్ధిప్రదమైన శ్రీదత్తాత్రేయ వ్రతమును మాకుపదేశించి మమ్ముల ధన్యులజేయుడని ప్రార్థింప సూతుల వారిట్లనుచున్నారు.

మహర్షులారా! మీరందరు భక్తులగుటచే దత్త మహాత్మ్యము నేను వినినంత చెప్పెద వినుడు. త్రిగుణాతీతుడుగాన "అత్రి" యని సార్థకనామధేయుడై బ్రహ్మ మానస పుత్రుడైన అత్రి భార్యా సమేతుడై తపమాచరించు నిమిత్తము "ఋక్ష" మను కులాద్రికి వెళ్ళెను. నూరు సం॥లు భగవంతునితో సముడగు సంతానము నపేక్షించి త్రిగుణాత్మకమైన మాయాశబలబ్రహ్మము నుద్దేశించి

Scanned by CamScanner

అచ్చట జితేంద్రియుడై వాయుభక్షణమైన మాయాశబలబ్రహ్మము నుద్దేశించి అచ్చట జితేంద్రియుడై వాయుభక్షణ మొనర్చుచు, , తపమాచరించెను. అత్రి తపమునకు ఫలమొసంగగలందులకు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు అతనివద్దకు వచ్చి వరమడుగుమనిరి. అత్రి, నేను ధ్యానించిన దేవుడు మీలో ఎవ్వరో చెప్పుమనిన మాకు ముగ్గురకు ఆకారములు మాత్రమే వేరుగాని స్వరూప మొక్కటే. నీవు మా వంటికుమారుడు కావలయునని తపమాచరించితివి. గాన మేము మమ్ములనే నీకు దత్తముచేసితి మని వారంతర్హితులైరి. అప్పుడు వారి యెదుట చతుర్భుజుడై దత్తదేవు డావిర్భవించెను. తాను ఆప్తకాముడైనను భక్తిపరాధీనతను. ప్రకటించుటకు గాను ఇట్లు అత్రిఅనసూయలకు పుత్రుడై వారల సంతోష పరచుచుండెను.

ఇట్లుండ ఒక బ్రాహ్మణుడు అన్ని శాస్త్రములు చదివి నను మనశ్శాంతి కుదరనందున మనశ్శాంతి నుద్దేశించి దత్తదేవుని ఆరాధించుచుండ నొకనాడు దత్తాత్రేయులవారు ఆ బ్రాహ్మణుని యెదుట ప్రత్యక్షమై నీవు విచారముగ నుండ కారణమేమని అడిగిరి. అప్పుడా బ్రాహ్మణుడు స్వామీ చదివిన కొద్దియు సంశయములు పెరుగుచున్నవి. ఏమి చేయవలయునో తోచకున్నదనెను. అప్పుడతనితో దత్తాత్రేయులవారిట్లనుచున్నారు. స్వధర్మమును ఈశ్వరారాధనమును బుద్ధితో నాచరించవలెను. ఈశ్వరానుగ్రహముచే ఈశ్వరుడే గురురూపమున రాగలడు. గురుసేవవలన ప్రతిబంధక పాపక్షయము దుష్టవాసనాతిరస్కారము

తద్వారా జ్ఞానము కలుగ గలదు. అన్ని మతములు అన్ని శాస్త్రములు సత్యస్వరూపుడనై, సత్యవ్రతుడనై, సత్యమునకు సత్యమైన నన్నే ప్రతిపాదించుచున్నవి. నన్ను ధ్యానించి కృతార్థుడవు కమ్మనిచెప్పి దత్తాత్రేయుల వారిట్లు తిరిగీ ఆ బ్రాహ్మణునితో చెప్పుచున్నారు. దేవతలందరు నా సచ్చిదానందాంశముతో కూడినవారే నా వారి భక్తులకు స్వాధికారాను రూపముగ ఫలముల నొసంగెదరు. కాని నిర్గుణోపాసన వలన మనోమాలిన్యము నశించును. అప్పుడు వాడు నా ప్రసాదమునకు పాత్రుడగును. నా యనుగ్రహముచే అతని అజ్ఞానమును నశించును. అప్పుడు అతనికి ముక్తి లభించును. కాన సర్వధర్మముల విడనాడి నన్ను భజించుము. నన్నుసర్వాత్మ నా శరణు పొందితివేని శాశ్వతమైన శాంతి నొందగలవు. నన్నారాధింపుము. నీకు క్షేమమగుగాక యని చెప్పి దత్తాత్రేయులవారంతర్ధాన మొందిరి.

సత్యదత్త వ్రత కథ ఒకటవ అధ్యాయము
సమాప్తము.

రెండవ అధ్యాయము

సూతులవారు ఇట్లు మహర్షులతో చెప్పుచున్నారు. మానవుడు తరించవలయునన్న యావజ్జీవము వేదాంత విచారము, గురుసేవ, విడువరాదు. జ్ఞానసిద్ధి దేవతారాధనము కొరకు ముందుగను జ్ఞానసిద్ధియైన తదుపరిగూడ కృతఘ్నుత్వము రాకుండుటకై

Scanned by CamScanner

వేదాంతశాస్త్ర విచారము, గురుభక్తి, ఈశ్వరారాధనము ప్రతివారును అవశ్య మాచరింపవలయును.

ఆ బ్రాహ్మణుడు భక్తితో సత్యదత్తవ్రతము ప్రతిపూర్ణిమ సంక్రాంతి, గురువారములందాచరించెను. సప్తావరణములతో కూడిన దత్తదేవుని కల్పోక్తవిధిని పూజించెను. గోధుమపిండి, నెయ్యి, పంచదార క్షీరము, ద్రాక్షపండ్లు ఎలక్కాయలపొడి ఇవి అన్నియు కలిపి ప్రసాదముగ నైవేద్యమర్పించెను. యథాశక్తి బ్రాహ్మణ సమారాధన గావించెను. ఇట్లు చేయుటచే నా బ్రాహ్మణుడు క్రమముగ జ్ఞానియై పునరావృత్తి రహితమైన కైవల్యము నొందెను.

సత్యదత్త వ్రతకథ రెండవ అధ్యాయము

సమాప్తము

మూడవ అధ్యాయము

ఋషులు సూతుని గూర్చి సత్యదత్తవ్రత మహాత్మ్యము చెప్పవలసినదని ప్రార్థించ సూతుడిట్లు చెప్పుచున్నాడు. పూర్వము చంద్రవంశమున ఆయురాజు అను ఒక క్షత్రియుడు కలడు. అతనికి సంతానము లేనందున తపించుచు తనగురువగు శౌనకుని పుత్రార్థియై శరణుపొందెను.

శౌనకుడు ఆయురాజుతో నీవు సత్యదత్తవ్రతమును ఆచరించుము. నీకు సంతానము కలుగగలదనెను. ఆరాజు అట్లే శాస్త్రోక్త విధిని సత్యదత్త వ్రతమాచరించెను. అప్పుడు వ్రతముచే

Scanned by CamScanner

సంతుష్టుడై దత్తదేవుడు అతని భార్యకు స్వప్నమందు ముత్యములతో కలిసిన క్షీరమునొక శంఖముతో నామె శరీరమున చల్లెను. ఆ సంగతి ఆమె తెల్లవారుట తోడనే భర్తతో చెప్పెను. రాజు ఆ స్వప్నమును గూర్చి శౌనకుని ప్రశ్నించ శౌనకుడు దత్తదేవుడే అట్లొనర్చెను. మీకు శీఘ్రకాలముననే దత్తభక్తుడై సోమవంశమునకు కీర్తితేగల పుత్రుడు పుట్టగలడని చెప్పెను. కొలది కాలమునకే రాజు భార్య గర్భవతిఅయ్యెను. ఈ విషయము తెలిసి స్వర్గోద్యానములో చారణులు ఆయురాజు భార్యగర్భవతి అయ్యెను. వారి పుత్రునిచేతిలో హుండా సురుడు హతము కాగలడని చెప్పకొనుచుండ చెలికత్తెలతో వనవిహార మొనర్చుచున్న హుండాసురునికుమార్తె ఆ మాట విని హుండాసురునికా వృత్తాంతము చెప్పెను.

హుండాసురుడదివిని ఆమె గర్భము పోగొట్ట ప్రయత్నించెను గాని అయ్యది దత్తరక్షితమగుటచే నతని ప్రయత్నము విఫలమయ్యెను.

నవమాసములు నిండ ఆయురాజు భార్యయైన ఇందుమతి శుభముహూర్తమున నొక బాలుని కనెను. అప్పుడు హుండాసురుడు మోహినీ విద్యతో నందర వశపరచుకొని ప్రస్వాపినీ విద్యతో నందర నిద్రపోవునట్లొనర్చి ఒక పరిచారిక రూపమున పురిటింట ప్రవేశించి బాలుని అపహరించి కాంచనమను తన పట్టణమేగి తన భార్యతో ఈ బాలుని వలన నాకు మరణము రాగలదని దేవతలను కొనుచున్నారు. కావున నీ బాలుని ముక్కలుగా కోసి నాకు

ఫలహారముగ చేయించుమని ఆజ్ఞాపించెను. రాణి వంటవానికి ఆ బాలుని అప్పగించి భర్త చెప్పిన సంగతి చెప్పి కార్యాంతరాసక్తి కలదయ్యెను.

వంటవాడు, దాసియు ఆ బాలునివంట ఇంట బల్లమీద ఉంచి కత్తితో తెగవేయబోగా కత్తి విరిగెనేగాని దత్తాత్రేయులవారు బాలునిమీద తన సుదర్శన చక్రమును త్రిప్పుచుండుటచే బాలుడు నవ్వుచునే ఉండెను.

అదిచూచి వారు దయగలవారై ఆ బాలుడు దైవముచే రక్షింపబడియున్నాడని గ్రహించి బాలుని దూరముగ నిర్జనారణ్యముననుంచ పంపి ఏదియో మాంసము పక్వముచేసి హుండాసురునకు మీ ఆజ్ఞ ప్రకారమే చేసితిమని చెప్పిరి. హుండాసురుడు సంతసించెను. వంట ఇంటి పరిచారిక, ఆ బాలుని యందు దయగలదై వశిష్ఠమహర్షి యొక్క ఆశ్రమ సమీపమున ఒక పొదచాటున ఆ బాలుని పడవేసి పోయెను. వశిష్ఠుల వారు తెల్లవారుజామున తన కాలకృత్యముల తీర్చుకొనుటకు అదే మార్గమున పోవుచు ఆ బాలుని అచ్చట చూచి విస్మితుడై యోగదృష్టితో ఆ బాలుని వృత్తాంతము తెలిసికొని అచటి మహర్షుల పిలిచి వారితో నిట్లు చెప్పెను. ఈ బాలుడు సోమవంశమునకు రాజైన ఆయురాజునకు దత్తాత్రేయుని ప్రసాదముచే కలిగిన పుత్రుడు. హుండాసురుడు ఈ బాలుని వలన తనకు మరణము సంప్రాప్తమగునని విని ఈ బాలుని చంప ప్రయత్నించెనుగాని దత్తాత్రేయుల కృపచే రక్షింపబడి ఇచటకు

Scanned by CamScanner

తేబడెను అని చెప్పి తన చేతులతో ఆ బాలుని ఎత్తుకొని తన ఆశ్రమము సమీపించి తన భార్యయైన అరుంధతికి ఆ బాలుని ఒప్పగించెను. దేవతలు పుష్పవర్షము కురిపించిరి. గంధర్వులు గానము చేసిరి. ఋషులు ఈ బాలుడు దీర్ఘాయుష్మంతుడగుగాక యని ఆశీర్వదించిరి. వశిష్ఠుడు ఆ బాలునకు నహుషుడని నామమిడెను. అరుంధతి ఆ బాలుని ఔరసపుత్రునివలె ప్రేమతో పోషించుచుండెను. పదకొండవ సంవత్సరమున వశిష్ఠుడు ఆ బాలునకు ఉపనయన మొనర్చి వేదవేదాంగములందు పారంగతునిగ చేసెను. ఇంతేగాక ధనుర్వేదము, జానశాస్త్రము, రాజనీతి ఇవి అన్నియు బోధించెను. నహుషుడు వినయవిధేయతలు కలవాడై మనోవాక్కాయములతో వారినే తల్లిదండ్రులుగా భావించుచుండెను. ఇట్లు నహుషుడు వశిష్ఠుల వారి ఆశ్రమమున సకల విద్యాపారంగతుడయ్యెను.

సత్య దత్తవ్రత కథయందు మూడవ అధ్యాయము
సమాప్తము.

నాల్గవ అధ్యాయము

సూతులవారిట్లు చెప్పుచున్నారు. భగవంతుడు తన భక్తులను కష్టకాలమున తప్పకరక్షించి కాపాడును. నహుషుడు ఈ విధమున వశిష్ఠుని ఆశ్రమమున క్షేమముగనుండెను. ఋషులారా! హుండాసురుడు బాలుని అపహరించి వెడలిన కొలది కాలమునకు

Scanned by CamScanner

రాక్షసుని మంత్రప్రభావము తగ్గిపోయి నందున అచ్చటివారందరును నిద్రనుండి లేచినవారివలె మేలుకొనిరి. ఇందుమతి తన ప్రక్కలో కుమారునికానక విలపించెను. ఆయురాజుకు ఆ వృత్తాంతము తెలిసి పురిటింటికి వచ్చి ఇట్లు విలపింపసాగెను. హా! దైవమా దత్తాత్రేయుని ప్రసాదము వలన కలిగిన పుత్రరత్నము ఏమయ్యెను. ధర్మమునకు తపస్సునకు: దానమునకు ఫలమేలేదా! దీనవత్సలా, మమ్ముల రక్షించి కాపాడుము అని పరి పరి విధముల విలపించుచుండ దత్తాత్రేయులవారి ప్రేరణచే నారదుల వారచ్చటికి వచ్చి, అతనిని ఓదార్చి ఇట్లు చెప్పెను. నీవు దుఃఖించకుము. హుండాసురుడు నీ బాలుని తన మాయాశక్తితో అపహరించి వెళ్ళెను. ఆ బాలుని సంహరింప యత్నించెను. కాని దైవయోగమున అతని ప్రయత్నము విఫలమయ్యెను. నీ కుమారుడిప్పుడు ఒక మునివర్యుని ఆశ్రమమున సురక్షితముగ నున్నాడు. కొంత కాలమునకు ఆ రాక్షసుని సంహరించి భార్యాసమేతుడై క్షేమముగ రాగలడు. ఎంతమాత్రము విచారింపకుము అని చెప్పి నారదుడు వెడలెను. ఆ దంపతులు నారదుని వాక్యము విని దుఃఖము విడనాడి దత్తాత్రేయుల వారి పూజను భక్తిచే జరుపుచు కాలము గడుపుచుండిరి.

ఇట్లుండ ఒక దినమున వశిష్ఠులవారు నహుషుని పిలిచి నీవు ఆయురాజు పుత్రుడవు హుండాసురుడు నీవలన తనకు మరణము రాగలదని తెలిసి నిన్ను పుట్టింటనుండి అపహరించి

తెచ్చెను. కాని దైవకృపచే నీవు ఆ ఆపదనుండి రక్షింపబడి మా ఆశ్రమమునకు రాగలిగితివి. నీవు క్షత్రియుడవు గాన హుండాసురునితో యుద్ధమొనర్చి అతనిని సంహరింపుము. దత్తాత్రేయుడు నిన్ను సర్వవిధముల రక్షించి కాపాడగలడు అని చెప్పెను. వశిష్ఠుని వాక్యమువిని తనను తల్లి గర్భము ప్రవేశించినది మొదలు రక్షించి కాపాడిన అత్రినందనుడైన దత్తాత్రేయుని యుద్ధమున తనకు జయము సిద్ధించు కొరకు మనసారా ప్రార్థించి యుద్ధమునకు సన్నద్ధుడయ్యెను. దేవతలు పుష్పవర్షము కురిపించిరి. మహర్షులు ఆశీర్వదించిరి. అదే సమయమునకు దేవేంద్రుడు తన రథమును మాతలి అనుసారథినిచ్చి నహుషుని నిమిత్తము పంపెను. దేవతలందరు వారి వారి ఆయుధములతో నహుషునికి సహాయులై ఏతెంచిరి. ఇట్లు గొప్ప అట్టహాసముతో నహుషుడు హుండాసురుని పట్టణము ముట్టడించెను. హుండాసురుడు దూతల ద్వారా ఆయురాజు కుమారుడు యుద్ధమునకు వచ్చెనని విని భయకంపితుడై తన భార్యతో నీవు నేను తెచ్చిన బాలుని చంపితివా లేదా అని అడిగెను. మేము ఆనాడే ఆ బాలుని చంపి మీకు ఫలహారముగా పెట్టితిమి గదా అని అబద్ధమాడెను. నహుషునకు హుండాసురునకు ఘోరమైన యుద్ధము జరిగెను. ఎట్టకేలకు హుండాసురుని నహుషుడు ఇంద్రాయుధముతో సంహరించెను. నహుషుడు జయించెను. అప్పుడు అశోక సుందరి అను కన్యారత్నమును రంభ అను అప్సర నహుషుని వద్దకు తీసుకొని వచ్చి ఈమెను నీవు ధర్మపత్నిగా స్వీకరించు మని ప్రార్థించెను.

Scanned by CamScanner

నహుషుడు మా గురు అనుమతి బడసిన తదుపరి ఈమెను వరించెదననెను. అందరును రథమధిష్ఠించి వశిష్ఠుని ఆశ్రమము చేరిరి. వశిష్ఠులవారు సంతసించి అశోకసుందరితో నహుషునకు వివాహ మొనర్చెను. మాతలి తనరథముతో సహ స్వర్గము వెడలెను. వశిష్ఠులవారు నహుషుని భార్యా సమేతముగ తల్లిదండ్రులవద్దకు పంపిరి.

ఆయురాజు కడు సంతసించి నహుషునకు పట్టాభిషేక మొనర్చి తాను భార్యాసమేతముగ వానప్రస్థాశ్రమము సలిపి చివరకు దత్తాత్రేయుల వారితో సాయుజ్యము నొందెను.

సూతులవారు ఋషులతో ఋషులారా! సత్యదత్త వ్రతమహిమ వింటిరిగదా. ఈ వ్రతమొనర్చువారు అర్థార్థి అర్థమును, ముముక్షువు ముక్తిని పొందగలరు. ఈ వ్రతమాచరించువారికి ఎట్టి కష్టములు రాజాలవు, అని చెప్పిరి.

ఇట్లు సత్యదత్త వ్రతకథయందు
నాలుగవ అధ్యాయము సమాప్తము.

ఐదవ అధ్యాయము

సూతులవారు శౌనకాదులతో నిట్లనుచున్నారు. ఈ సత్యదత్త వ్రతము భక్తితో చేయువారికి సర్వాభీష్ఠముల నొసంగును. ఇట్టి వ్రతముయొక్క మహాత్మ్యమును తిరిగి చెప్పుచున్నాను శ్రద్ధతో వినుడు.

Scanned by CamScanner

గోదావరీ తీరమున హరిశర్మయను బ్రాహ్మణుడు కలడు. అతనికొక కుమారుడు కలడు. అతనికి వివాహమైనది మొదలు, గుల్మరోగము, క్షయరోగము, జలోదరము, జీర్ణజ్వరము, అతిసారము మొదలగు వ్యాధులు సంభవించెను. వాతపిత్త శ్లేష్మములు ప్రకోపించి అతని జీవితము ప్రమాదకరముగ నుండెను. అతని భార్య 16 సం.ల వయస్సు గలది. ఆమె ఆ కాలమున దత్తభక్తుడని ప్రసిద్ధిగాంచిన విష్ణుదత్తుని శరణుపొంది పతిభిక్ష పెట్టుమని ప్రార్థించెను. ఆ విష్ణుదత్తుడను భక్తుడు ఆమెయందు దయగలవాడై ఆమె ఇంటికి వచ్చి ఆమెచే వరుసగ సత్యదత్త వ్రతముల నాచరింప జేసెను. ఒక్కొక్క వ్రతము చేసినంత ఒక్కొక్క వ్యాధి తగ్గసాగెను. అప్పుడు ఆ భక్తుడు దత్తాత్రేయ మంత్రముతో మంత్రించిన భస్మముతో నతని హృదయము స్పృశించెను. అట్టి వ్రతప్రభావముచే ఆ బాలుడు ఆరోగ్యవంతుడై, పుత్రులబడసి గొప్ప యశస్సు సంపాదించెను. ఆముష్మికముగగూడ సద్గతి నొందెను.

సత్యదత్త వ్రతము పాపముల నశింపజేయును. పుష్టిని భుక్తిని ముక్తిని గూడ నివ్వ సమర్థమైనది.

వేదధర్ముడు దీపకునితో నిట్లనుచున్నాడు. సూతుల వారి వలన శౌనకాది మహర్షులు సత్యదత్త మహాత్మ్యమును విని వారందరు కలిసి ఇట్టి వ్రతమాచరించిరి. తదుపరి దత్తాత్రేయుల వారి దర్శనము కావలయునని ఏకాగ్రమైన మనస్సుతో ధ్యానించిరి.

అప్పుడు చక్కని, చల్లని సుగంధపూరితమగు వాయువు వీచెను. వారియెదుట కోటిసూర్యులతో సమానమైన కాంతి ప్రకాశించెను. మహర్షులు అట్టితేజః పుంజమును చూడజాలక కన్నులుమూసి ఓ దేవా! మీ సౌమ్యమైన రూపమును మాకు చూపుమని ప్రార్థించిరి. అప్పుడు మీరు కన్నులు తెఱచుడని ఆకాశమున వాక్కువినబడెను. అప్పుడు స్వామివారు వారియెదుట అవధూత రూపమున దర్శనమిచ్చిరి. ఋషులు స్వామిని స్తుతించిరి. అప్పుడు దత్తాత్రేయులవారు తనలో విశ్వమును ప్రదర్శింపజేసిరి. వారితో నిటుల చెప్పిరి. మీభక్తికి తపస్సులకు సంతసించితి. ఏమియైన వరము కోరుకొనుమనిరి. వారు స్వామివారిని గూర్చి మాకు మీయందు దృఢమైన భక్తిని అనుగ్రహించుడని ప్రార్థించిరి. స్వామివారు వారితో మీరు ఇహలోకమున సర్వసౌఖ్యముల నొంది దేహాంతమున నాసాయుజ్యము నొందగలరని చెప్పి. ఈ నావ్రతమెవ్వరు చేయుదురో వారికి సన్నిపాతము. అక్షి రోగము. కుష్ఠురోగము, క్షయ మొదలగు వ్యాధులు నశించును. వంధ్య ఆచరించిన పుత్రవతి కాగలదు. భయగ్రస్తుడు భయరహితుడగును. దరిద్రుడు ధనవంతుడు కాగలడు రోగి ఆచరించిన ఆరోగ్యము నొందగలడు. ముముక్షువు ఈ వ్రత మాచరించిన జన్మరాహిత్యము నొందగలడు అని చెప్పి అదృశ్యులైరి. మహర్షులందరు స్వప్న దృష్టమైన వస్తువువలె భగవంతుడు అదృశ్యమగుట చూచి ఆశ్చర్యచకితులైరి. కాన దీపకా! దత్తదేవుడు శరణాగత వత్సలుడు.

భగవంతుడైన దత్తాత్రేయులవారిని సత్యదత్త వ్రతముతో పూజించి నీవు ధన్యుడవు కావలసినదని వేదధర్ముడు దీపకుని ఆశీర్వదించి పంపివేసెను.

సత్యదత్త వ్రత కథయందు

ఐదవ అధ్యాయము సమాప్తము

సర్వం శ్రీదత్తాత్రేయార్పణమస్తు

శుభంభూయాత్

మాకశ్చిద్దుఃఖ మాప్నుయాత్

ఓం తత్సత్

Scanned by CamScanner



శ్రీ దత్తాత్రేయ కవచమ్

ఈ కవచమును శ్రద్ధతో పఠించువారిని దత్తాత్రేయుల వారు రక్షించి కాపాడెదరు.

శ్రీపాదః పాతుమేపాదౌ ఊరూ సిద్ధాసనస్థితః।
పాయాద్దిగంబరో గుహ్యం నృహరిః పాతు మే కటిం
నాభిం పాతు జగత్స్రష్టా ఉదరం పాతు దలోదరః
కృపాలుః పాతు హృదయం షడ్భుజః పాతు మే భుజః
స్రక్కుండీశూలడమరు శంఖచక్రధరః కరాన్
పాతు కంఠం కంబుకంఠః సుముఖః పాతు మే ముఖం॥
జిహ్వాంమే వేదవాక్పాతు నేత్రంమే పాతు దివ్యదృక్
నాసికాం పాతు గంధాత్మా పాతు పుణ్యశ్రవాః శుచీః॥
లలాటం పాతు హంసాత్మాశిరం పాతు జటాధరః।
కర్మేంద్రియాణి పాత్వీశః పాతు జ్ఞానేంద్రియాణ్యజః॥
సర్వాంతరోం తఃకరణం ప్రాణాన్మే పాతు యోగిరాట్ ॥
ఉపరిష్టా ధస్తాచ్ఛ పృష్ఠతః పార్శ్వతో గ్రతః।
అంతర్బహిశ్చ మాం నిత్యం నానారూపధరో వతు।
వర్జితం కవచేనా వ్యాత్స్థానం మే దివ్య దర్శనః
రాజతః శత్రుతో హింస్రాత్ దుష్ప్రయోగాదితో మతః॥

Scanned by CamScanner

ఆధివ్యాధి భయార్తిభ్యో దత్తాత్రేయస్సదావతు।
ధనధాన్య గృహక్షేత్ర స్త్రీపుత్ర పశుకింకరాన్॥
జ్ఞాతింశ్చ పాతుమే నిత్య మనసూయానన్దవర్ధనః।
బాలోన్మత్త పిశాచాభోద్యునిట్ సంధిషు పాతుమామ్॥
భూతభౌతిక మృత్యుభ్యో హరిఃపాతు దిగంబరః।
య ఏతద్దత్త కవచం సన్నహ్యాత్ భక్తిభావితః॥
సర్వానర్థ వినిర్ముక్తోగ్రహపీడా వివర్జితః॥
భూతప్రేతపిశాచాద్యైః దేవైరప్యపరాజితః।
భుక్త్వాత్రదివ్యాన్ భోగాన్సః దేహాన్తే త్పదం వ్రజేత్ ॥ ౧౨

ఇతి శ్రీ పరమహంస పరివ్రాజక
శ్రీవాసుదేవానంద సరస్వతీ విరచితం
దత్తకవచమ్ సంపూర్ణమ్

బాలాశిషః

స్వాం శేనేదం తతం యేన సత్వమీశాత్రినందన।
ముంచ ముంచ విపద్భ్యోముం రక్షరక్షహరే శిశుమ్॥
ప్రాతర్మధ్యందినే సాయం నిశిచాప్యవ సర్వతః ।౧।
దుర్దృగోధూలిభూతార్తి గృహమాతృగ్రహాదికాన్॥
ఛింది ఛింద్యఖిలారిష్టం కమండల్వరిశూలధృక్।
త్రాహి త్రాహివిభో నిత్యం త్వద్రక్షాలంకృతం శిశుమ్॥
సుప్తం స్థితం చోపవిష్టం గచ్ఛంతం క్వాపి సర్వతః।

Scanned by CamScanner

భో దేవావశ్వినావేష కుమారో వామనామయః।
దీర్ఘాయురస్తు సతతం సహఓజోబలాన్వితః॥ ౫

ఇతి బాలాశిషః

పిల్లలకు ఆరోగ్యముగా లేనప్పుడు ఈ పై శ్లోకములు 10 సార్లు పఠించి మంత్రించిన భస్మము రాయవలెను. ఆరోగ్యము కలుగగలదు.

"పరమేశ్వరునియందు, భగవద్గీతయందు, నీగురువుయందు అచంచల భక్తి కలిగియుండుము. భగవంతునికి సంపూర్ణ ఆత్మార్పణముచేసి "నీ సంకల్పమే కొనసాగుగాక, నాకేమియు వలదు" అని ప్రార్థించుము. భగవత్సంకల్పమునకు సకల సంఘటనలలోను ప్రశాంతతతో" కట్టుబడుము.

"సకల జీవులలో భగంతుని దర్శించి, వారిని నీ స్వయమాత్మగా నెంచి ప్రేమించుము ఎవ్వరిని ద్వేషింపకుము"

"ప్రార్థన హృదయమును వికసింపజేయును. ప్రార్థన హృదయమును పవిత్రమొనర్చును. ప్రార్థనశక్తివంతమైన ఆధ్యాత్మిక చికిత్స అది హృదయమును మహాశక్తితోడను, బలము తోడను నింపును. బ్రహ్మానంద రాజ్యకవాటముల దెఱచుటకు ప్రార్థన ముఖ్యమైన బీజము. బ్రహ్మములో లీనమగుటకు ప్రార్థన భక్తునకు సాయమొనర్చును. ప్రార్థనచే ఈశ్వర ప్రసాదమును, దివ్య జ్యోతియు నవరోహణమగును.'

-శ్రీస్వామి శివానంద మహారాజ్‌గారు.

Scanned by CamScanner

శ్రీ దత్తస్తవ స్తోత్రం

నమస్తే భగవన్ దేవదత్తాత్రేయ జగత్ప్రభో:
సర్వబాధాప్రశమనం, కురుశాన్తిం ప్రయచ్ఛ మే॥ 1
అనసూయాసుత శ్రీశ, జనపాతకనాశన!
దిగంబర నమో నిత్యం తుభ్యం మే వరదో భవ॥ 2
భూతప్రేత పిశాచాద్యా! యస్య స్మరణమాత్రతః!
దూరాదేవ పలాయంతే దత్తాత్రేయం నమామి తమ్॥ 3
యన్నామస్మరణాద్దైన్యం పాపం తాపశ్చ నశ్యతి!
భీతిగ్రహార్తి దు!స్వప్న దత్తాత్రేయం నమామి తం॥
దద్రుస్ఫోటకుష్టాది మహామారీవిషూచికాః।
నశ్యన్త్యన్యే పి రోగాశ్చ దత్తాత్రేయం నమామి తమ్॥ 5
సంగజా దేశకాలోత్థా! అపి సాంక్రామికా గదాః।
శామ్యంతి యత్స్మరణతో, దత్తాత్రేయం నమామి తం॥ 6
సర్పవృశ్చికదష్టానాం విషార్తానాం శరీరిణాం।
యన్నామ శాంతిదం శీఘ్రం దత్తాత్రేయం నమామి తం॥ 7
వైర్యాదికృతమంత్రాది, ప్రయోగా యస్య కీర్తనాత్।
శామ్యన్తి, దేవబాధాశ, దత్తాత్రేయం నమామి తమ్॥ 8
యచ్ఛిష్య స్మరణాత్సద్యోగత నష్టాది లభ్యతే।
య ఈశః సర్వతస్త్రాతా దత్తాత్రేయం నమామి తం॥ 9

కార్త వీర్యార్జున మంత్రం

కార్తవీర్యార్జునోనామ రాజా బాహూసహస్రవాన్।

Scanned by CamScanner

తస్యస్మరణ మాత్రేణ గతం నష్టం చ లభ్యతే ॥
జయలాభయశః కామదాతుర్దత్త స్య యః స్తవం।
భోగమోక్షప్రదస్యేమం పఠేత్ దత్తప్రియో భవేత్॥ 10

శ్రీ పరమహంస వాసుదేవానంద సరస్వతీ విరచితం
శ్రీదత్తస్త వస్తోత్రం సంపూర్ణమ్

దత్త భజనం

స్మరాసద్గురుదత్తా లావూనియా తద్వదిచిత్త
గురుదత్త, నివారీపాప్ గురుదత్త నివారితాప్
గురుదత్త, పరబ్రహ్మ, నేణతీ మత్త గురుదత్త కల్పతరుజాణ్
త్యావిణ్ సోడరీల్కోణ్ హోవూ నకో మత్త
జధి కాల్యే జబర్ కుఠే రాహిల్ తుఝే ఘర్ దార్
కోణ్కోణాచే పుత్రపరివార్ కాయసేవిత్త
అంతలీనయేకోణ కామూసి వ్యర్థకసి యేథ్భూల్ఘెసి
మృగజల్వత్ మానీ భోగాంసి అరవీదత్త
స్మరా సద్గురుదత్త లావూనియా తత్పది చిత్త
ఓం శివం మహత్ ఓం స్వస్తి

ప్రార్థన

అనసూయాత్రిసంభూత దత్తాత్రేయ మహామతే।
సర్వదేవాధిదేవ త్వం మమచిత్తం స్థిరీకురు॥
సర్వమంగళమాంగళ్య సర్వాధివ్యాధిభేషజ।
సర్వసంకటహారిన్ త్వం మమ చిత్తం స్థిరీకురు।
సర్వపాపక్షయకరః తాపదైన్య నివారకః
యో భీష్టదః ప్రభుః సత్వం మమచిత్తం స్థిరీకురు॥

Scanned by CamScanner



49వ అధ్యాయము

తన పూర్వాశ్రమ భగినియైన
రత్నాబాయిని పాపవినాశన తీర్థము
యొక్క మహిమచే కుష్ఠరోగము
నుండి విముక్తురాలను చేయుట

Scanned by CamScanner



50వ అధ్యాయము

శ్లో॥ పూర్వదత్త వరాయాదాత్ రాజ్యం స్ఫోటకరుగ్హరః
మ్లేచ్ఛాయదృష్టిం చేష్టంసః శ్రీదత్తశ్శరణంమమ
మ్లేచ్ఛరాజుచే స్వామివారు పూజింపబడుట.

ఈ అధ్యాయ పారాయణము నిత్యము చేసిన క్యాన్సర్ మొదలగు వ్యాధులు నశించగలవు.

Scanned by CamScanner

భూలోక కల్పతరువు

(రావి చెట్టు)

రావి చెట్టు మొదట బ్రహ్మ, మధ్య విష్ణువు, చివర ఈశ్వరుడు నివసించి యుందురు. కొమ్మలు, ఆకులు, వ్రేళ్ళు మొదలగు వానియందు, సర్వ దేవతలు, ఋషులు, సిద్ధులు వసించి యుందురు. అశ్వత్థ వృక్షము యొక్క దర్శనము, ప్రదక్షిణము, పూజ, నమస్కారముల వలన గ్రహబాధలు, సర్వవిధ కష్టములు, సర్వ రోగములు తొలగును. మరియు సర్వైశ్వర్యములు ప్రాప్తించును. సత్సంతానము, సర్వ తీర్థ ఫలము కలుగును. ఋణ బాధలు తీరును. పంచ మహాపాపములు నశించును. అపమృత్యుభయ ముండదు. వేయేల! భక్తులకు సర్వ కామ్యముల నిచ్చు భూలోక కల్పవృక్షమని బ్రహ్మ నారదునకు చెప్పెను!

– శ్రీ గురుచరితము. 39 అ.

Scanned by CamScanner